# అభివృద్ధి ఆర్థికశాస్త్రం

## బి.ఏ. - అర్థశాస్త్రం :: రెండవ సంవత్సరం - సెమిస్టర్ 3


రచయితలు

**డా॥ షేక్ అమీర్**
అకడమిక్ కౌన్సిలర్,
అర్థశాస్త్రం, దూరవిద్యా కేంద్రం,
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

**డా॥ పి.మేర్సి కుమారి**
అకడమిక్ కౌన్సిలర్,
అర్థశాస్త్రం, దూరవిద్యా కేంద్రం,
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

**డా॥ కె.నిర్మలా**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
అర్థశాస్త్రం,
పి.జి సెంటర్, ఒంగోలు
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

**డా॥ యమ్. భవాని శంకరరావు**
లెక్చరర్,
అర్థశాస్త్రం,
జె.కె.సి కళాశాల,
గుంటూరు,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

Director
**Dr. NAGARAJU BATTU**
M.B.A., M.H.R.M., L.L.M., M.Sc. (Phy), M.A. (Soc.), M.Ed., M.Phil., Ph.D.
Dept. of HRM



**దూర విద్యా కేంద్రము**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.
Ph: 0863-2293299, 2293356 (08645), 211023, 211024 (Study Material)
Cell : 98482 85518
E-mail : Info@anucde.ac.in
Website: www.anucde.ac.in (or) www.anucde.info

**B.A. Economics :** **DEVELOPMENT ECONOMICS**

Edition:

No. of Copies:

(C) Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of Distance Education, Acharya Nagarjuna University and this book is meant of limited circulation only.

Published by:

**Dr. NAGARAJU BATTU**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయణిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2016 నాటికి NAAC చే A గ్రేడును సంపాదించుకొని, దేశంలోనే ఒక ప్రముఖ విశ్వ విద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు, ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి. మరియు పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా 'జీవన నైపుణ్యాలు' అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూరవిద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాల పై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి, ముమ్ముందు మరింత నిర్దిష్టంగా, అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే గాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది, ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో-ఆర్డినేటర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**
ఉప కులపతి
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం.

SEMESTER – III

ACHARYA NGARJUNA UNIVERSITY

DEPARTMENT OF ECONOMICS

B.A. ECONOMICS

306ECO21- DEVELOPMENT ECONOMICS

NO. OF CREDITS: 4

**LEARNING OUTCOMES FOR THE COURSE**

At the end of the course, the student is expected to demonstrate the following cognitive abilities and psychomotor skills.

1. Remembers and states in a systematic way (Knowledge)
Various concepts and definitions and indicators relating to economic growth and Development including recent developments

2. Explains (understanding)
a. Distinction between growth and development with examples
c. Characteristics of developing and developing economies and distinction between the two
d. factors contributing to development, Choice of Techniques and a few important models and strategies of growth

3. Critically examines using data and figures (analysis and evaluation)
a. the theoretical aspects of a few models and strategies of economic growth
b. role and importance of various financial and other institutions in the context of India's economic development

4. Draws critical diagrams and graphs.
a. to explain the models and strategies
b. to highlight empirical evidences to support the strategies

**Module 1: Economic Growth and Development**

Economic Development as a Branch of Study of Economics Scope and Importance - Distinction between Economic Growth and Economic Development -Measures of Economic Development and their limitations three core values of economic development : Sustainability, Self-esteem Freedom Economy and Environment: Concepts of sustainable development and inclusive growth

**Module -2: Modern Economic Growth**

Characteristics of Underdeveloped Countries World Bank and IMF Classification of countries - Obstacles to economic development -Factors of economic growth: Economic and Non-economic - Capital Formation - Foreign and Domestic capital, Debt and Disinvestment.

**Module-3: Theories of Development and Underdevelopment**
Classical Theory: Adam Smith, Ricardo and Malthus -Marxian Theory - Rostow%µ%s Stages of Economic Growth -Harrod-Domar two sector model - Robinson%µ%s Golden Age

**Module - 4: Strategies of Economic Development**
Strategies of Economic Development - Big Push -Balanced Growth -Unbalanced Growth - Capital Intensive Technology vs Labour Intensive Technology -Role of Infrastructure in Economic Development

**Module - 5: Institutions and Economic Development**
Role of State in Economic Development -Public sector vs Private sector - Economic Federalism - Financial Institutions and Economic Development -Role of International Institutions-IBRD, ADB, IMF -Foreign Trade FIIs and FDIs

**Reference Books:**

1. Dhingra, I.C., Indian Economy, Sultan Chand, New Delhi, 2014.
2. Gaurav Datt and Ashwani Mahajan, Datt and Sundharam%µ%s Indian Economy, S.Chand& Co., 2016.
3. G. M. Meier, Leading Issues in Economic Development, Oxford University Press, New York, 3/e.
4. M. P. Todaro and Stephen C. Smith, Economic Development, 10/e, Indian Edition Published by Dorling Kindersley India Pvt. Ltd. 2012.
5. M. L. Koncham, Economic development and planning, Himalaya publications 6. S.K.Misra&V,K,Puri, Indian Economy, Himalaya Publishing House, 2015.
7. R.S.Rao, V.Hanumantha Rao &N.Venu Gopal (Ed.), Fifty Years of Andhra Pradesh (1956-2006), Centre for Documentation, Research and Communications, Hyderabad, 2007.
8. G. Omkarnath, Economics - A Primer for India - Orient Blackswan, 2012.
9. Economic development and growth, Spectrum Publishing House, Hyderabad, 2016

**Recommended Co-curricular Activities:**

1. Assignments on the models and the strategies of economic development adopted in Indian economy
2. Student Seminar on development oriented themes relating to Indian economy
3. Quiz to test critical understanding of the fundamental concepts pf growth and development and the growth models and strategies
4. Group discussion on the effectiveness of the roles played by various institutions in India%µ%s economic development
5. Group project work to examine specific aspects of growth like poverty, unemployment, human development, gender development as Indian experience in the context of economic development preferably at the state and local level
6. Poster presentation

**B.A DEGREE EXAMINATION, NOVEMBER**

Fist Year- Second Semester

Part-II - Economics

Paper II- DEVELOPMENT ECONOMICS

Tiem: Three hours Maximum : 75 marks

SECTON A - (5 X 5 = 25)

Answer any FIVE questions

1. Three core values of economic development?
   ఆర్థికవృద్ధి మూడు ప్రధాన విలువలను గురించి వ్రాయండి?
2. Sustainable development
   స్థిరమైన అభివృద్ధి
3. Capital formation
   మూలధన సంచయనం
4. Foreign Capital
   విదేశి మూలధనం
5. Marxiam Theory
   మార్క్స్ సిద్ధాంతం
6. UnBalanced growth Theory
   అసంతులీత వృద్ధి సిద్ధాంతం
7. Funettons of IBRD
   IBRD యొక్క విధులు
8. Public Sector
   ప్రభుత్వరంగం

SECTION B - (5 X 10 = 50 marks)

Answer any FIVE of the following questions.

9. (a) Define Economic Growth. Distinguish between Economic growth and Economic Development
   ఆర్థికవృద్ధిని నిర్వచింపుము. ఆర్థికవృద్ధి మరియు ఆర్థికాభివృద్ధికి మధ్య గల తేడాలను వివరింపుము.

   Or

   (b) Define the Concerts of sustainable development?
   స్థిరమైన వృద్ధి భావనలను గురించి విశదీకరింపుము.
10. (a) Brief explain the characteristics of under developed countries?
   అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థల యొక్క లక్షణాలను వివరించండి?

   Or

   (b) Discuss the nature and function of disinlestment?
   పెట్టుబడులు ఉపసంహరణ స్వభావం మరియు విధులను వివరించండి?

11. (a) Explain Rostows stages theory of economic growth

రోస్టో యొక్క దశలవారి ఆర్థిక వృద్ధి సిద్ధాంతం గురించి వివరించండి?

Or

(b) Critically examine Robinson's Golden Age.

రాబిన్సన్ ప్రతిపాదించిన స్వర్ణయుగం నమూనా గురించి వ్రాయండి?

12. (a) Explain the significatnce of Balanced Growth strategy to a developing country

ఒక అభివృద్ధి చెందుతున్న దేశంలో సంతులిత వృద్ధి వ్యూహం యొక్క ప్రాముఖ్యతను వివరింపుము.

Or

(b) Examine the role of Intrastructure in Economic Development?

ఆర్థికాభివృద్ధిలో అవస్థాపన సౌకర్యాల పాత్ర గురించి వివరింపుము?

13. (a) Discuss the nature, scope and impotance of Private sector?

ప్రైవేట్‌రంగం యొక్క స్వభావం, పరిధి మరియు ప్రాధాన్యతను వివరింపుము.

Or

(b) Briefly explain the role of international instritutions?

అంతర్జాతీయ ఆర్థిక సంస్థల పాత్రను విశదీకరించండి?

## విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | ఆర్థికాభివృద్ధి | 1.1 - 1.10 |
| పాఠం | 2. | అభివృద్ధి కొలమానము | 2.1 - 2.5 |
| పాఠం | 3. | కీలక విలువలు స్థిరత్వం, ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛ | 3.1 - 3.8 |
| పాఠం | 4. | సుస్థిర అభివృద్ధి - సమ్మిళిత వృద్ధి | 4.1 - 4.14 |
| పాఠం | 5. | అభివృద్ధి చెందుతున్న దేశాలు | 5.1 - 5.7 |
| పాఠం | 6. | పెట్టుబడుల ఉపసంహారణ | 6.1 - 6.13 |
| పాఠం | 7. | ఆడమ్ స్మిత్ మరియు డేవిడ్ రికార్డో | 7.1 - 7.14 |
| పాఠం | 8. | రికార్డో సిద్ధాంతం | 8.1 - 8.11 |
| పాఠం | 9. | మాల్థస్ | 9.1 - 9.11 |
| పాఠం | 10. | కార్ల్ మార్క్స్ | 10.1 - 10.13 |
| పాఠం | 11. | రోస్టో ఆర్థికవృద్ధి దశలు | 11.1 - 11.7 |
| పాఠం | 12. | హేరడ్ - డోమర్ వృద్ధి నమూనా | 12.1 - 12.6 |
| పాఠం | 13. | జోన్ రాబిన్‌సన్ వృద్ధి నమూనా | 13.1 - 13.11 |
| పాఠం | 14. | బిగ్ పుష్ సిద్ధాంతము | 14.1 - 14.8 |
| పాఠం | 15. | సంతులిత, అసంతులిత సిద్ధాంతాలు | 15.1 - 15.11 |
| పాఠం | 16. | మూలధన సాంద్రత - శ్రమ సాంద్రత పద్ధతులు | 16.1 - 16.12 |
| పాఠం | 17. | అవస్థాపన సౌకర్యాలు - ఆర్థికాభివృద్ధి | 17.1 - 17.14 |
| పాఠం | 18. | ప్రభుత్వరంగం | 18.1 - 18.13 |
| పాఠం | 19. | ప్రైవేట్ రంగం | 19.1 - 19.12 |
| పాఠం | 20. | అంతర్జాతీయ ఆర్థిక సంస్థల పాత్ర | 20.1 - 20.17 |


-----

పాఠం - 1

# ఆర్థికాభివృద్ధి

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

1) ఆర్థికాభివృద్ధి అర్థము, నిర్వచనాలు

2) ఆర్థికవృద్ధి, ఆర్థికాభివృద్ధి తేడాలు

3) అల్ప అభివృద్ధి, లక్షణాలు

4) ఆర్థికాభివృద్ధి దోహదకాలు

5) ఆర్థికాభివృద్ధికి అవరోధాలు

6) ఆర్థికాభివృద్ధిని, దానికి సంబంధించిన వివిధ అంశాలను విశ్లేషించుట.

**ముఖ్యాంశాలు :**

1.0 ఆర్థికాభివృద్ధి

1.1 ఆర్థికవృద్ధి - ఆర్థికాభివృద్ధి

1.2 ఆర్థికాభివృద్ధి

1.3 అల్ప అభివృద్ధి

1.3.1 మొదటి, రెండవ, మూడవ ప్రపంచ దేశాలు

1.3.2. ఆర్థిక వ్యవస్థ స్వరూపం

1.3.3. అవస్థాపనా పెట్టుబడుల కొరత

1.3.4 తక్కువ అభివృద్ధి రేటు

1.3.5 తక్కువ స్థాయి జీవన ప్రమాణాలు

1.3.6. పొదుపు పెట్టుబడుల కొరత

1.3.7. అల్ప సాంకేతిక పరిజ్ఞానం

1.3.8. అల్ప ఉత్పాదకత

1.3.9. తక్కువస్థాయి పారిశ్రామికీకరణ

1.3.10. ముడి సరుకుల కొరత

1.3.11. నిరుద్యోగిత - ప్రచ్ఛన్న నిరుద్యోగిత

1.3.12. ఆర్థిక ద్వైవిధ్యం

1.3.13. అధిక జనాభా

1.3.14. ఆదాయ సంపద వినియోగాలలో అసమానతలు

1.3.15. జనన, మరణాల రేట్లలో వ్యత్యాసాలు

1.3.16. చారిత్రక కారణాలు

1.4. ఆర్థికాభివృద్ధికి దోహదకారి అంశాలు

1.4.1. అపార శ్రామికశక్తిని ఉపయోగించుట

1.4.2. మూలధన సంచయనాన్ని పెంపొందించుట

1.4.3. సాంకేతిక పరిజ్ఞానం - ఉద్యమిత్వ నైపుణ్యం పెంపు
1.4.4. ముడి సరుకుల సద్వినియోగం
1.4.5. వ్యవస్థా పూర్వక మార్పులు
1.5. ఆర్థికాభివృద్ధికి అవరోధాలు
1.5.1. పేదరిక విషవలయం - మూలధనం కొరత
1.5.2. సాంకేతిక విజ్ఞానలోపం - సనాతన ఉత్పత్తి పద్ధతులు
1.5.3. తక్కువ స్థాయి మూలధన సంచయనం
1.5.4. జనాభా విస్ఫోటనం
1.5.5. ద్వంద్వ ఆర్థిక వ్యవస్థలు
1.5.6. వ్యవస్థా పూర్వక నిరోధకాలు
1.5.7. ఉద్యమిత్వ నైపుణ్యం లేకపోవటం
1.5.8. చారిత్రక నిరోధకాలు
1.6. సమీక్ష
1.7. ముఖ్య పదాలు
1.8. స్వయం సమీక్ష ప్రశ్నలు
1.9 చదువవలసిన గ్రంధాలు

**1.0 ఆర్థికాభివృద్ధి :**

నేటి ప్రపంచంలో ఆర్థికాభివృద్ధి అనే భావన అందరికీ సంబంధించినదే. ప్రజలు, పాలకులు, విధాన తీర్మానం చేయువారు, మొ॥ వారందరూ కూడా ఈ భావనను గురించి ఆలోచిస్తున్నారు. అయితే ఆర్థికాభివృద్ధి గురించి ఒక స్పష్టం అయిన, సార్వజనీనం అయిన నిర్వచనం కష్టమే. అయినప్పటికీ అనేక మంది ఆర్థికవేత్తలు అనేక విధాలుగా నిర్వచనం చేశారు. 1960 వ దశకం వరకు ఆర్థికాభివృద్ధిని, ఆర్థికవృద్ధి అనే భావనకు పర్యాయపదంగా భావించేవారు. అయితే ప్రస్తుతం ఆర్థికాభివృద్ధిని, ఆర్థికవృద్ధిని పర్యాయపదాలుగా వాడటం లేదు. ఒకదేశ అభివృద్ధిని విశ్లేషించుటలో అభివృద్ధి అర్ధశాస్త్రవేత్తలు ఆ దేశ స్థూల దేశీయోత్పత్తిని మాత్రమే పరిగణించుటలేదు. ఇటీవల కాలంలో మహబూబ్ - ఉల్ - హక్ దేశ ప్రగతిలో మానవాభివృద్ధి సూచికను కూడా పరిగణిస్తున్నారు.

**1.1 ఆర్థికవృద్ధి - ఆర్థికాభివృద్ధి :**

ఆర్థికాభివృద్ధిని గురించి తెలుసుకునే ముందు, ఆర్థికవృద్ధి మరియు ఆర్థికాభివృద్ధి అనే భావనల వ్యత్యాసాలను గమనించాలి. జెరాల్డ్-ఇ-మీర్ అభిప్రాయం ప్రకారం దీర్ఘకాలంలో ఒక దేశ వాస్తవిక తలసరి ఆదాయం పెరుగుదలను తెలిపే ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అనవచ్చు.” అనగా జాతీయోత్పత్తి, తలసరి ఆదాయం పెంచడానికి కావలసిన ఆధునిక సదుపాయాలు - వ్యవస్థా పూర్వం అయిన, సాంకేతిక పరం అయిన వసతులు - లభిస్తున్నాయని తెలుస్తుంది. అభివృద్ధి చెందిన దేశాలలో ఈ పరిస్థితిని గమనించవచ్చు.

**1.2 ఆర్థికాభివృద్ధి :**

అల్పాభివృద్ధి గల దేశాలు ప్రగతి సాధించే ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అంటారు. ఆర్థికవ్యవస్థలు వ్యవస్థ పూర్వకం అయిన,సాంకేతిక పరం అయిన మార్పులతో కూడిన గుణాత్మకం అయిన మార్పును సాధించే ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అనవచ్చు. ఉత్పాదకత పెరుగుదల, సాంఘీక - ఆర్థిక సమానత్వం, సంస్థలతో మరియు వ్యక్తుల ప్రవర్తనా తీరులో మార్పు,

సాంఘిక వ్యవస్థలోని వెనుకబడినతనాన్ని తెలిపే పర్థితులను తొలగించి, విధాన సాధనాలను సూచించే హేతుబద్ధ మున్వయ వ్యవస్థను నెలకొల్పటం మొ॥ అన్నీ ఆర్థికాభివృద్ధిని తెలియచేస్తాయని C.E. బ్లాక్ భావించారు.

"దీర్ఘకాలంలో ఒక వేగవంతం అయిన లేదా చురుకైన విధానం ద్వారా వస్తుసేవల రూపంలో నిజ జాతీయాదాయం పెంపొందించే ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అనవచ్చునని" మీర్, బాల్డ్విన్ భావించారు.

"ఆర్థిక సంక్షేమాన్ని పెంపొందించడాన్ని ఆర్థిక ప్రగతి" అని కొలిన్ క్లాక్ భావించారు.

"సాంకేతిక, రాజ్యాంగ, విధానాలలో మార్పుల ద్వారా వస్తుసేవల ఉత్పత్తిలో పెంపుదలను సాధించుట ఆర్థికాభివృద్ధి" అని, కిండెల్ బర్గర్ భావించారు.

"ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతూ, దేశంలో వస్తుసేవల తలసరి ఉత్పత్తిని పెంచే శక్తిని పెంపొందించే ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అనవచ్చునని" లైబెన్ స్టీన్ భావించెను.

"సాంఘీక వ్యవస్థ ప్రజా దృక్పథం, జాతీయ వ్యవస్థలలో ప్రముఖం అయిన మార్పులే కాకుండా, ఆర్థికవృద్ధి పెంపుదల, అసమానతల తగ్గింపు, పేదరిక నిర్మూలనలను సాధించే ఒక బహుముఖ ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అనవచ్చునని "మైఖేల్ తొడారో" పేర్కొనెను. ఇంతేకాకుండా తొడారో ఆర్థికాభివృద్ధి కేంద్ర విలువలను గూర్చి కూడా ప్రస్తావించెను. జీవనాధార అవసరాలు (ఆహారము, ఆరోగ్యము, నివాసము, సంరక్షణ), Self esteem (ఆత్మగౌరవము, పరువు, ప్రతిష్ఠ, మానము, గుర్తింపు, మర్యాద) స్వేచ్ఛ (అజ్ఞానము, దయనీయస్థితి, ప్రకృతి, మూఢనమ్మకాలనుండి స్వేచ్ఛ) - ఈ మూడింటినీ ఆర్థికాభివృద్ధికి మూల విలువలుగా తొడారో భావించెను.

### 1.3 అల్ప అభివృద్ధి :

రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలం నుండి, ప్రపంచంలోని ఆర్థికంగా వెనుకబడిన దేశాలను గూర్చి పాశ్చాత్య దేశాల మరియు మూడవ ప్రపంచదేశాల అర్థశాస్త్రవేత్తలు నిశితమైన విశ్లేషణ చేయటం ప్రారంభించారు. అయినప్పటికీ సార్వజనీనం అయిన నిర్వచనం ఇవ్వడం కష్టమే. ఈ సందర్భంలో మొదటి ప్రపంచ, రెండవ ప్రపంచ, మూడవ ప్రపంచ దేశాలను గుర్తించటం ఉపయోగకరం.

### 1.3.1 మొదటి, రెండవ, మూడవ ప్రపంచ దేశాలు :

ఆర్థికంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలయిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు (U.S.A), కెనడా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, నార్వే, స్వీడన్, జర్మనీ, ఫ్రాన్స్ మొ॥ వాటిని మొదటి ప్రపంచదేశాలుగా (First World) వ్యవహరిస్తారు. పూర్వ తూర్పు ఐరోపాలోని సామ్యవాద దేశాలు, సోవియట్ యూనియన్ మొ॥ వాటిని రెండవ ప్రపంచ దేశాలుగా పిలుస్తారు. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా ఖండాలలోని 157 దేశాలను మూడవ ప్రపంచ దేశాలుగా పేర్కొంటారు. U.S.A., U.K, ఫ్రాన్స్, ఇటలీ,జర్మనీ, జపాన్ మొ॥ దేశాలు అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు కాగ, లాటిన్ అమెరికా మరియు మధ్య ప్రాచ్య దేశాలు అల్ప అభివృద్ధి దేశాలుగా పేర్కొనవచ్చు. ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, చైనా, ఇండోనేషియా మొ॥ దేశాలలో జనసాంద్రత ఎక్కువ. కొంతమంది ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం, ఈ దేశాలలో అధికజనాభా ఉండటం వలన, అల్ప అభివృద్ధి ఉన్నదని పేర్కొంటారు. నేడు మూడవ ప్రపంచదేశాలలో పరిస్థితిని విశ్లేషించటం కష్టం అయిన పని. అయినప్పటికీ కొన్ని పరిస్థితులను అల్ప అభివృద్ధికి లక్షణాలుగా పేర్కొనవచ్చు.

### 1.3.2. ఆర్థిక వ్యవస్థ స్వరూపం :

ఆర్థికవ్యవస్థను వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలుగా వర్గీకరించవచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగం అతి ప్రధాన రంగంగా ఉంటుంది. ఈ దేశాలలో జాతీయాదాయంలో వ్యవసాయరంగం వాటా 25% పైగానూ, పరిశ్రమలు, సేవారంగాలు 75% గానూ వాటాను కలిగి ఉంటాయి. ఈ దేశాలలో దాదాపు 60% పైగా ప్రజలు వ్యవసాయరంగంపైనే ఆధారపడి ఉంటారు. అదే అమెరికాలో, ఇంగ్లాండ్ 4% ప్రజలు మాత్రమే వ్యవసాయ రంగం పై

ఆధారపడి జీవస్తూ ఉంటారు. వ్యవసాయరంగంలో విక్రయం కాగల మిగులు, ఉత్పాదకత తక్కువగానే ఉంటాయి.

**1.3.3. అవస్థాపనా పెట్టుబడుల కొరత :**

ఏ దేశ అభివృద్ధి అయినా అవస్థాపనా సౌకర్యాలపైనే ఆధారడి ఉంటుంది. రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఇంధనం, విద్య, వైద్య రంగాలను అవస్థాపనా సౌకర్యాలంటారు. ఈ సౌకర్యాలను కల్పించుటకు పెట్టే పెట్టుబడులను అవస్థాపనా పెట్టుబడులంటారు. ఈ పెట్టుబడులు అధికంగా ఉంటాయి. వీటి లాభాలు దీర్ఘ కాలంలో వస్తాయి. కావున వీటిపై పెట్టుబడికి ప్రయివేట్ రంగం ముందుకురాదు. కావున ప్రభుత్వమే ముందుకురావాలి. కానీ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అల్ప మూలధనం కారణంగా అవస్థాపనా సౌకర్యాలను పెంపొందించలేకపోవుట వలన త్వరితగతిన అభివృద్ధి చెందలేకపోతున్నాయి.

**1.3.4 తక్కువ అభివృద్ధి రేటు :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతీయ, తలసరి ఆదాయాల పెరుగుదల అల్పంగా ఉంటాయి. భారతదేశంలో తలసరి ఆదాయం 1.5% కి మించి పెరగటం లేదు. అదే జపాన్ లాంటి దేశాలలో 9% కి పైగా పెరుగుతొంది. జాతీయఆదాయం వేగంగా పెరగక పోవటం వలన, జనాభా అధికంగా పెరగటం వలన ఈ దేశాలతో తలసరి ఆదాయం అల్పంగా పెరుగుతున్నది.

**1.3.5 తక్కువ స్థాయి జీవన ప్రమాణాలు :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో తలసరి ఆదాయాలు తక్కువగా ఉండటం వలన ప్రజల జీవన ప్రమాణాలు కూడా తక్కువగానే ఉంటాయి. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో తలసరి ఆదాయం 430 డాలర్లు ఉండగా, అభివృద్ధి చెందిన దేశాలలో 25,000 డాలర్లకు పైగా ఉన్నది. అందువల్లన అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజల జీవన ప్రమాణం గణనీయంగా వృద్ధి చెంది ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో దాదాపు 25% ప్రజలు దారిద్ర్యరేఖక అడుగున జీవిస్తూ ఉండటం వలన వారి జీవన ప్రమాణాలు చాలా అల్పంగా ఉన్నాయి.

**1.3.6. పొదుపు పెట్టుబడుల కొరత :**

ఈ దేశాలలో జాతీయ, తలసరి ఆదాయాలు అల్పంగా ఉండటం వలన పేదరికం అధికంగా ఉండటం వలన ప్రజలతో పొదుపు చేసే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. అత్యధిక ప్రజల ఆదాయాలు, వ్యయాల కన్నా తక్కువ ఉంటాయి. అత్యంత ఆదాయాల వారు కొద్దిమంది తమ పొదుపులను ఉత్పత్తిని పెంచే విధంగా పెట్టుబడి చేయకుండా విలాస వస్తువులపై వినియోగిస్తున్నారు. ఈ దేశాలలో ద్రవ్య సంస్థలు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. అందువలన పెట్టుబడి పెరగటం లేదు.

**1.3.7. అల్ప సాంకేతిక పరిజ్ఞానం :**

దేశాల వ్యవసాయ, పారిశ్రామిక రంగాల నిర్వచనాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమును అల్పంగా వినియోగిస్తున్నారు. పొదుపు, మూలధనాల కొరతవలన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కావటం లేదు. వ్యవసాయం, పరిశ్రమల రంగాలతో పాత పద్ధతులలోనే ఆధునిక పనిముట్లను వినియోగించకుండా ఉత్పత్తి కొనసాగుతుంది.

**1.3.8. అల్ప ఉత్పాదకత :**

ఈ దేశాలలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పాదకత అల్పంగా ఉంటుంది. ఆధునిక, సాంకేతిక పరికరాలను ఉపయోగించక పోవటం వలన ఉత్పాదకత తగ్గుతుంది. ఈ దేశాలు పరిశోధనలపై చేసే పెట్టుబడి అల్పంగా ఉండుట వలన కూడా ఉత్పాదకత తక్కువగా ఉంటుంది. నిరక్షరాస్యత, అల్పమూలధనం ఉత్పాదకతా స్థాయిని తగ్గిస్తాయి.

**1.3.9. తక్కువస్థాయి పారిశ్రామికీకరణ :**

ఈ దేశాలలో అవస్థాపనా సౌకర్యాల కొరత వలన, మూలధనం కొరత వలన అల్ప పారిశ్రామికీకరణ జరిగి ఉంటుంది. పారిశ్రామికీకరణ మొదటి దశలో ముడి పదార్థాలను మెరుగు పరచటం, రెండవ దశలో 'అత్యధికంగా

వినియోగవస్తువుల ఉత్పత్తి, మూడవ దశలో అత్యధికంగా మూలధన వస్తువుల ఉత్పత్తి ఉంటాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 1,2 దశలు మాత్రమే పారిశ్రామికీకరణ ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశాలలో పారిశ్రామికీకరణ 3 దశలో ఉంటుంది.

**1.3.10. ముడి సరుకుల కొరత :**

అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ వ్యవసాయ ఉత్పత్తులను కాని, సహజవనరులను కానీ పరిశ్రమలలో ముడి పదార్థాలుగా వాడకుండా ఇతర దేశాలకు విదేశీమారకం కోసం ఎగుమతి చేయటం వలన ఆ దేశాలతో ముడి పదార్థాలు కొరతగా ఉంటాయి. ఈ ప్రాథమిక సరుకులను దిగుమతి చేసుకున్న దేశాలు అభివృద్ధి చెందాయి.

**1.3.11. నిరుద్యోగిత - ప్రచ్ఛన్న నిరుద్యోగిత :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనాభా ఎక్కువగా ఉండటం వలన నిరుద్యోగిత పెరుగుతుంది. జనాభాలో అధికశాతం వ్యవసాయరంగంపై ఆధారపడుటవలన వ్యవసాయేతర రంగాలు అభివృద్ధి చెందక పోవటం వలన వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత పెరుగుతుంది.

**1.3.12. ఆర్థిక ద్వైవిధ్యం :**

అల్ప అభివృద్ధి దేశాలలో ఆర్థిక వ్యవస్థలో రెండు విభిన్న రంగాలుంటాయి. అవి 1) ఆధునిక రంగం (2) జీవనాధార రంగం. ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పద్ధతులతో, ఆధునిక వ్యవస్థలతో, బ్యాంకింగ్ రంగంతో, సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక దృక్పథంతో కూడిన వ్యక్తులు ఆధునిక రంగంతో ఉంటాయి. రెండవ రంగం దీనికి విరుద్ధం. వ్యవసాయ రంగంపై ఆధారపడటం, సనాతన పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తూ సాంప్రదాయ దృక్పథాలు అసంఘటిత ద్రవ్య మార్కెట్ మొ॥ జీవనాధార రంగంలో ఉంటాయి.

**1.3.13. అధిక జనాభా :**

ఈ దేశాలలో జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉంటుంది. ఈ దేశాలలో జనాభా పెరుగుదల వలన తలసరి ఆదాయం, జీవన ప్రమాణస్థాయి తగ్గుతుంది. ఉత్పాదక సామర్థ్యం తక్కువగా ఉండటం వలన అనేక అవాంఛనీయ ఫలితాలు కలుగుతాయి.

**1.3.14. ఆదాయ సంపద వినియోగాలలో అసమానతలు :**

ఈ దేశాలలో ఆదాయ సంపద వినియోగాలలో అసమానతలు అధికంగా ఉంటాయి. జాతీయాదాయ పంపిణీ సక్రమంగా ఉండదు. ఈ దేశాల జనాభాలలో అధిక ఆదాయస్థాయి కల్గిన పై 20% ప్రజలు 50% జాతీయదాన్ని పొందగా, క్రింది 20% ప్రజలు 5% జాతీయాదాన్ని మాత్రమే పొందగలుగుతున్నారు. ఈ విషయాన్ని ఈ క్రింది లారెంజ్ వక్రరేఖ ద్వారా చూపవచ్చు.




OB సరళరేఖకు లారెంజ్ వక్రరేఖ ఎంత దూరంగా ఉంటే అసమానతలు అంత ఎక్కువగా ఉన్నట్లు.

**1.3.15. జనన, మరణాల రేట్లలో వ్యత్యాసాలు :**

ఈ దేశాలలో జనసాంద్రత, జననాలరేట్లు, శిశు మరణాలు అధికంగా ఉంటాయి. మరణాల రేటు, సగటు జీవితకాలం, తక్కువగా ఉంటాయి. ఈ దేశాలలో జననాల రేట్లు ప్రతి 1000 మందికి 30కి పైగా ఉండగా, అభివృద్ధి చెందిన దేశాలలో 15కి లోపు ఉన్నది. మరణాల రేటు ఈ దేశాలతో 10 కి లోపు ఉండగా, అభివృద్ధి చెందిన దేశాలలో 5 కి లోపు ఉన్నది. శిశు మరణాలరేటు ప్రతి 1000 కి ఈ దేశాలలో 50కి పైగా ఉండగా, అభివృద్ధి చెందిన దేశాలలో 10కి లోపుగా ఉన్నది.

**1.3.16. చారిత్రక కారణాలు :**

ప్రస్తుతం అల్ప అభివృద్ధి దేశాలు అన్నీ కూడా ఒకప్పుడు వలస ఆదిపత్యంకు గురి అయినవే. ఈ దేశాలన్నీ రెండు మూడు శతాబ్దాల పాటు సామ్రాజ్యవాదుల దోపిడీకి గురి అయినవే. వలసపాలన వలన ఈ దేశ శ ఆర్థికాభివృద్ధి కుంటుబడింది.

**1.4. ఆర్థికాభివృద్ధికి దోహదకారి అంశాలు :**

అల్పాభివృద్ధి దేశాలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ధృఢ సంకల్పంతో ఉంటాయి అయితే ఆర్థికాభివృద్ధి సాధించటం "మ్యాజిక్" వంటిది కాదు. ఈ ప్రక్రియ ప్రారంభించటానికి, కొనసాగించటానికి, వేగం పుంజుకోవటానికి అనుకూలం అయిన పరిస్థితులు ఉండాలి, లేకపోతే కల్పించాలి. ప్రొ॥ లెవిస్ పేర్కొన్నట్లుగా, ఆర్థికవృద్ధి సాధించటానికి పూర్తి ఫలితాన్ని పొందే విధంగా వనరులను వినియోగించుట, విషయ పరిజ్ఞానం పెంపొందించి, వస్తు ఉత్పత్తులు ఉపయోగించుట, తలసరి మూలధనం మరియు ఇతర ఉత్పాదకాలను, పెంచుట వంటి దోహదం అవుతాయి.

ప్రొ॥ కెయిర్న్ క్రాస్ అభిప్రాయంలో ఆర్థికాభివృద్ధి మానవ వనరులతోనూ సాంఘిక వైఖరి, రాజకీయ వైఖరి మొ॥ వాటితో పాటుగా మానసిక, సాంఘిక, సాంస్కృతిక అంశాలపై కూడా ఆధారపడి ఉంటుందని వివరించారు.

ఈ క్రింది అంశాలు ఆర్థికాభివృద్ధికి ప్రధాన దోహదకారి అంశాలుగా గుర్తిస్తారు.

**1.4.1. అపార శ్రామికశక్తిని ఉపయోగించుట :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అధికజనాభా ఉండి, అధిక నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఉంటాయి. ఆర్థర్ లూయిస్ అనే ఆర్థికవేత్త ప్రకారం అధిక జనాభా అధిక నిరుద్యోగిత ఉన్న దేశం వాటి ద్వారానే మూలధన సంచయనం సాధించగలదు. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిని ఉపయోగించి ఉపాధి సౌకర్యాలను పెంపొందించవచ్చు. మానవ వనరులను అభివృద్ధి పరచి వారి నైపుణ్యాన్ని పెంచి విదేశాలలో ఉద్యోగాలు పొందుట ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించవచ్చును.

**1.4.2. మూలధన సంచయనాన్ని పెంపొందించుట :**

రగ్నార్ నర్క్స్ అభిప్రాయం ప్రకారం "పేదరిక విషవలయం" వలన ఆర్థికాభివృద్ధి జరగటం లేదు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మూలధన సంచయనం అల్పంగా ఉండటం వలన దాని ప్రభావం ఇతర అంశాల మీద పడి మరలా మూలధన సంచయనం తగ్గుదలకు దారి తీస్తుంది. కావున మూలధన సంచయనాన్ని ప్రధాన్యతా రంగాలలో పెట్టుబడి చేసి వినియోగ వస్తు రంగంలో శ్రమ సాంద్రత పద్ధతులను వాడి ఉత్పత్తులను పెంచవచ్చు. తద్వారా మూలధన సంచయనంపెరుగుతుంది.

**1.4.3. సాంకేతిక పరిజ్ఞానం - ఉద్యమిత్వ నైపుణ్యం పెంపు**

సాంకేతిక విజ్ఞానం దేశ ఆర్థికాభివృద్ధిని నిర్ణయిస్తుంది. ఆధునిక సాంకేతిక విజ్ఞానం వలన దేశంలో లభ్యం అయ్యే సహజవనరులు, శ్రమలను ఉపయోగించి అధికోత్పత్తిని సాధించవచ్చు. దేశంలో సాంకేతిక విజ్ఞాన స్థాయిని బట్టి ఆర్థికాభివృద్ధిని సాధించుటం జరుగుతుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వలన దేశ ప్రగతి త్వరిత గతిన సాధించవచ్చు.

సాధారణ విద్యావ్యాప్తి, సాంకేతిక విద్యాలయాలు, జాతీయ సాంకేతిక సంస్థలు మొ॥ స్థాపించి ప్రోత్సహించుట ద్వారా సాంకేతిక విజ్ఞానం ప్రోత్సహించవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వలన వనరులను అభిలషనీయాలుగా

ఉపయోగించి అధికోత్పత్తి సాధించు ప్రక్రియలో ఉపయోగపడును.

దేశంలో లభించే సహజ వనరులు, మానవ వనరులు, దేశీయ, విదేశీ మూలధనంతో పాటుగా అతి ముఖ్యం అయిన ఉత్పత్తి దోహదకారి ఉద్యమిత్వం.

వస్తూత్పత్తి నిర్ణయించుటలో, వివిధ ఉత్పత్తి కారకాలను వస్తూత్పత్తికి సేకరించి మేళవించుటలో ఉద్యమిత్వ నైపుణ్యం ఎంతో అవసరం. సాధారణ విద్య, వ్యాపార విజ్ఞానము, వ్యాపార శాస్త్ర శిక్షణా కేంద్రాలు మొ॥ స్థాపించి అభివృద్ధి చేయటం ద్వారా ఉద్యమిత్వలోపాలు తొలగించవచ్చు. ఆర్థికాభివృద్ధికి దోహదపడవచ్చు.

**1.4.4. ముడి సరుకుల సద్వినియోగం :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో సహజ సంపదను వస్తూత్పత్తి ప్రక్రియలో వాడుకోవాలి అలాకాక, ముడి సరుకులను ఎగుమతి చేస్తు తయారయిన వస్తువులను దిగుమతి చేసుకుంటే ఆ సమాజం పురోగమించదు. ఈ దేశాలలో లభ్యమయ్యే ముడిసరుకులను ఆయాదేశాలు ఉత్పత్తి ప్రక్రియలో వాడుకున్నట్లయితే ఉత్పత్తి పెరుగుతుంది. ఉపాధి అవకాశాలుమెరుగు అవుతాయి.

**1.4.5. వ్యవస్థా పూర్వక మార్పులు :**

మానవ వనరుల గమనశీలతను పెంచటం, గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు తగ్గించటం అక్షరాస్యత, వైద్యం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పల్లె ప్రాంతాలకు విస్తరింపచేసి వారిలోని మూఢ నమ్మకాలను తొలగించుట, కుల వృత్తులను పాటించేవారు కూడా ఆధునిక, సాంకేతిక పద్ధతులను అవలంభించేటట్లు చేయటం మొ॥ వ్యవస్థా పూర్వక మార్పులు తీసుకొని రావటం ద్వారా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయవచ్చు. వ్యవసాయ రంగం నుండి ప్రజలను వ్యవసాయేతర రంగాలను మళ్ళించటం ద్వారా సామాజిక వర్గాల నిర్మాణంలో సంస్కరణలను తేవటం సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను తగ్గించవచ్చు. తద్వారా ప్రజల వైఖరులలో మార్పులు తేవచ్చు.

**1.5. ఆర్థికాభివృద్ధికి అవరోధాలు :**

అల్పాభివృద్ధి దేశాల ఆర్థికాభివృద్ధి ఒక క్లిష్టమైన ప్రక్రియ. అన్ని దేశాల అల్పాభివృద్ధి ఒకే విధంగా ఉండదు. అందువలన అల్పాభివృద్ధి దేశాల ఆర్థికాభివృద్ధికి అవరోధకాలను నిర్ధిష్టంగా గుర్తించటం ఒకింత క్లిష్టమైన పని. అయినప్పటికీఅల్పాభివృద్ధి దేశాల ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో అవరోధాలను అధ్యయనం చేయగా, స్థూలంగా ఈ క్రింది అంశాలు ప్రస్ఫుటం అవుతాయి.

**1.5.1. పేదరిక విషవలయం - మూలధనం కొరత :**

"ఒక దేశం పేదది కావటానికి దాని పేదరికమే కారణం" అని ప్రముఖ ఆర్థికవేత్త రగ్నార్ నర్క్స్ పేర్కొన్నాడు. అభివృద్ధికి అవరోధం కలిగించే కారణాలలో ప్రధానం అయినది పేదరికం. మూలధన సప్లయి, మూలధన డిమాండ్ లోపం వలన ఆర్థికాభివృద్ధి ఋణాత్మకంగా ప్రభావితం అవుతుంది. ప్రజల ఆదాయాలు తక్కువగా ఉండి పొదుపుచేసే శక్తిఅల్పంగా ఉండటం వలన మూలధనం ఉత్పన్నం కావటం లేదు. మూలధనం తగ్గటం వలన ఉపాధి అవకాశాలు తగ్గి, ఉత్పత్తి స్థాయి తగ్గి, ఉత్పాదకత తగ్గి, జాతీయాదాయం తక్కువగా ఉండటానికి దారితీస్తుంది. తక్కువ జాతీయాదాయం మరలా తక్కువ పొదుపుకు దారితీస్తుంది. ఈ విధంగా విషవలయం కొనసాగుతుంది.

వస్తుసేవలకు డిమాండ్ అధికంగా ఉన్నప్పుడే ఉత్పత్తిని పెంచటానికి ఉత్పత్తిదారులు ప్రయత్నిస్తారు. అయితే పేద దేశాలలో పేద ప్రజల వినియోగ సామర్థ్యం అల్పంగా ఉంటుంది. వినియోగ సామర్థ్యం అధికంగా గల ధనవంతులు ప్రముఖ ఆర్థికవేత్త డ్యూసెన్ బెర్రీ ప్రతిపాదించిన ప్రదర్శనా ప్రభావమునకు లోనవుతారు. వీరు అభివృద్ధి చెందిన దేశాల ప్రజల విలాసవస్తు వినియోగ అలవాట్లుకు లోనవుతారు. తద్వారా వారి పొదుపు స్థాయి కూడా తగ్గుతుంది. మూలధన కొరత వలన శ్రామిక ఉత్పాదకత సామర్థ్యాలు తగ్గుతాయి. తద్వారా వస్తుసేవల డిమాండ్ తగ్గి పెట్టుబడికి ప్రోత్సాహకాలు తగ్గుతాయి.

**1.5.2. సాంకేతిక విజ్ఞానలోపం - సనాతన ఉత్పత్తి పద్ధతులు :**

సాంకేతిక విజ్ఞానలోపం వలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో పాతబడిన సనాతన సాంప్రదాయ పద్ధతులు వాడుతూ ఉంటారు. ఈ దేశాలలో జనాభా ఎక్కువగా ఉండటం వలన శ్రమ సాంద్రత పరిశ్రమలు వాడుతూ ఉంటారు. పాత ఉత్పత్తి పద్ధతుల వలన ఉత్పత్తి తగ్గును. నిరక్ష్యరాస్యత వలన తక్కువ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం అమలులో ఉంటుంది. ఉన్నత శిక్షణ పొందిన శ్రామికులు తక్కువ స్థాయిలో ఉంటారు. ఈ పరిస్థితులు ఆర్థికాభివృద్ధికి ఆటంకంగా పరిణమిస్తాయి.

**1.5.3. తక్కువ స్థాయి మూలధన సంచయనం :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో మూలధన సంచయనం రేటు చాలా అల్పంగా ఉంటుంది. ఇది చాలా దేశాలలో 25% కన్నా తక్కువే ఉన్నది. ఈ మూలధన సంచయనాన్ని కూడా ఉత్పాదక కార్యకలాపాలలో పెట్టుబడి పెట్టరు. బంగారం, వెండి, వంటి నగలను కొనటానికి, ఆస్థులను పెంపొందించుకోవటానికి వెచ్చిస్తారు. కావున ఈ దేశాలలో మూలధనం కొరతతోపాటుగా మూలధన సంచయనం కూడా సరిగా లేక పోవటంతో ఆర్థికాభివృద్ధికి అవరోధం.

**1.5.4. జనాభా విస్ఫోటనం :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనాభా విస్ఫోటన ఆర్థికాభివృద్ధికి ఒక పెద్ద అవరోధం. ఆ దేశ జనాభాలో 14 సం॥ల లోపు వారు మరియు 60 సం॥లు పైబడిన వారు 45% మంది మాత్రమే ఉన్నారు. వీరు పని చెయ్యని ఇతరుల పై ఆధారపడే జనాభా. అధిక జనాభా నిరక్ష్యరాస్యులను, నిరుద్యోగులను, పేదలను పెంచుతుంది. జనాభా పెరుగుదల ప్రచ్ఛన్న నిరుద్యోగితకు దోహదమిస్తుంది. తద్వారా శ్రామికశక్తి ఉపాంత ఉత్పాదకత తగ్గుతుంది. వీటి ఫలితంగా ప్రజల తలసరి ఆధాయం తగ్గి వినియోగస్థాయి కూడా తగ్గుతుంది. పేదరికం, పౌష్టికాహరలోపం, నిరాశా నిస్పృహలు, తదితర అవాంతరాలు ఏర్పడతాయి.

**1.5.5. ద్వంద్వ ఆర్థిక వ్యవస్థలు :**

అభివృద్ధి చెందుతున్న దేశాలతో ఆధునిక రంగం, మరియు జీవనాధార రంగము ఉంటాయి. ఆధునిక రంగం ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పద్ధతులను కలిగి ఉండగా జీవనాధార రంగం సాంప్రదాయ ఉత్పత్తి పద్ధతులను కలిగి ఉంటుంది. ఆధునిక రంగం పట్టణ ప్రాంతాలలోనూ, జీవనాధార రంగం గ్రామీణ ప్రాంతలలోనూ ఉంటుంది. "పట్టణ జీవనం ఆర్థికాభివృద్ధికి దోహదకారి అని, పల్లె జీవనం నిరోధకారి అని రాబర్డ్ రెడ్ ఫీల్డ్ పేర్కొన్నాడు. మూఢనమ్మకాలు, మూఢ ఆచారాలు, సంకుచిత భావాలు, నిరక్ష్యరాస్యత, కులవృత్తులు, గమనశీలత లేకపోవటం లాంటి లక్షణాలుగ్రామీణ జీవనంలో దర్శనమిస్తాయి. ఇవి ఆర్థికాభివృద్ధిని నిరోధిస్తూ ఉంటాయి.

**1.5.6. వ్యవస్థా పూర్వక నిరోధకాలు :**

ఆర్థికాభివృద్ధిని నిరోధించే ముఖ్యమయిన అంశాలలో వ్యవస్థా పూర్వక కారకాలు ప్రధానం అయినవి. ఇవి ఆర్థికేతరం అయినవి. కుటుంబ వ్యవస్థ, సామాజిక వర్గాల నిర్మాణంలను వ్యవస్థ పూర్వక కారకాలుగా పేర్కొనవచ్చు.

**(1) కుటుంబ వ్యవస్థ :** అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అమలులో ఉంటుంది. ఈ వ్యవస్థ కొన్ని సుగుణాలు ఉన్నప్పటికీ ఎన్నో లోపాలు కనిపిస్తాయి. ఈ వ్యవస్థలో శ్రమించాలనే కోరిక తక్కువగా ఉంటుంది. తద్వారా ఉపాంత ఉత్పాదకత తగ్గుతుంది. పొదుపు చేసే శక్తి తగ్గుతుంది. గమనశీలత తగ్గుతుంది. ఈ దేశాలతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అభివృద్ధి నిరోధకంగా పనిచేస్తుంది.

**(2) సామాజిక వర్గాల నిర్మాణం :** ఈ దేశాలలో నెలకొని ఉన్న సామాజిక వర్గాల నిర్మాణం వృత్తి గమన శీలతను పరిమితం చేస్తుంది. వర్గాల మధ్య అంతరాలు అధికంగా ఉంటాయి. బలహీన వర్గాలు తమ తమ వృత్తులనే పాలిస్తూ

బలమైన వర్గాల వారికి సేవలు చేస్తూ ఉంటారు. వస్తు మార్పిడి పద్ధతి అమలులో ఉంటుంది. అల్ప వేతనాలు లభిస్తాయి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉండదు. అందువల్లనే అభివృద్ధి చెందుతున్న దేశాలలో సామాజిక వర్గాల నిర్మాణం అభివృద్ధి నిరోధకంగా పనిచేస్తుంది.

**1.5.7. ఉద్యమిత్వ నైపుణ్యం లేకపోవటం :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉద్యమిత్వ నైపుణ్యం లేకపోవటం ఒక పెద్ద అవరోధంగా పరిణమించింది. విద్యాస్థాయి అల్పంగా ఉండటం, సాంకేతిక విద్య తక్కువగా ఉండటం, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అనుకూలంగా లేకపోవటం మొ॥ కారణాలు ఉద్యమిత్వ నైపుణ్యంను పెంపొందించలేక పోతున్నాయి. మానవవనరులలో పెట్టుబడిని హెచ్చించుట ద్వారా ఆర్థికాభివృద్ధిని పెంపొందించవచ్చునని షుల్జ్, A.K. సేన్ అనే ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

**1.5.8. చారిత్రక నిరోధకాలు :**

నేడు అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ ఒకనాడు పాశ్చాత్యదేశాలలో వలస రాజ్యాలుగా ఉండేవి. 3,4 శతాబ్దాల పాటు సామ్రాజ్య వాదుల పాలనలో ఉండటం వలన ఆర్థికాభివృద్ధి కుంటుపడింది. పాశ్చాత్య దేశాలు వారికి అవసరం అయినా రోడ్డు, నౌకా మార్గాలు అభివృద్ధి చేశారే కానీ వలస దేశాలలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు రంగాలును ప్రోత్సహించలేదు.

**1.6. సమీక్ష :**

ప్రపంచంలో అభివృద్ధి చెందిన, చెందుతున్న అనే రెండు రకాలైన దేశాలున్నాయి. సాధారణంగా ఆర్థికాభివృద్ధిని జాతీయాదాయంతోనూ, తలసరిఆదాయంతోనూ గుర్తిస్తారు. అభివృద్ధి చెందిన దేశాలను వాటి లక్షణాలతోనూ, అల్పాభివృద్ధి దేశాలను అందుకు భిన్నం అయిన లక్షణాలతోనూ, అల్పాభివృద్ధి దేశాలను అందుకు భిన్నం అయిన లక్షణాలతోనూ గుర్తిస్తారు. అభివృద్ధి చెందిన దేశాలలో జాతీయాదాయం, ప్రజల తలసరి ఆదాయం, జీవన ప్రమాణం, ప్రజల ఆర్థిక సంక్షేమాన్ని అక్కడి పరిస్థితులను బట్టి తెలుసుకోవచ్చు.

అల్పాభివృద్ధి దేశాలు ఇతర లక్షణాలు కలిగి ఉంటాయి. వీటిలోని లోపాలను తొలగించి, ఆర్థికాభివృద్ధికి అవరోధాలను నిర్మూలించి, ఆర్థికాభివృద్ధికి దోహదకాలను గుర్తించి, వాటిని ప్రోత్సహించి ఈ దేశాలు ఆర్థికాభివృద్ధిని సాధించటానికి ప్రయత్నిస్తాయి.

**1.7. ముఖ్య పదాలు :**

**(1) ఆర్థికాభివృద్ధి :** దీర్ఘకాలంగా ఒకదేశ వాస్తవిక తలసరి ఆదాయం పెరుగుదలను తెలిపే ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అంటారు.

**(2) అల్ప అభివృద్ధి :** జనాభా అధికంగా ఉండి, ఆర్థికాభివృద్ధికి సాంఘిక, రాజకీయ, మతపరం అయిన ఆర్థిక నిరోధకాలు ఉండి, అల్ప తలసరి ఆదాయాలు ఎక్కువ పేదరికం మరియు ఆర్థిక అసమానతలున్న పరిస్థితిని అల్ప అభివృద్ధి అనవచ్చు.

**1.8. స్వయం సమీక్ష ప్రశ్నలు :**

(1) ఆర్థికాభివృద్ధి నిర్వచించుము. అర్థికాభివృద్ధిని కొలుచుటకు వివిధ అంశములను పరిశీలించుము.

(2) ఆర్థికాభివృద్ధి, ఆర్థికవృద్ధి మధ్యగల తేడాలను గుర్తింపుము

(3) అల్పాభివృద్ధి అనగానేమి ? లక్షణాలను పేర్కొనుము.

(4) ఆర్థికాభివృద్ధికి దోహదకారి అంశాలను విశదీకరించుము.

(5) ఆర్థికాభివృద్ధికి అవరోధాలను వివరించుము.

**1.9 చదువవలసిన గ్రంథాలు :**

(1) Meier and Baldwin : " Economic Development, Theory, History and Policy"
(2) C.P. Kindle berger : "Economic Development"
(3) M.P. Todaro : "Economic Development"
(4) J.K. Mehta : "Economic Development, Principles and Problems"
(5) Colin Clark : " The Conditions of Economic progress"

పాఠం - 2

# అభివృద్ధి కొలమానము

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

1. జాతీయాదాయం, తలసరి ఆదాయం - ఆర్థికాభివృద్ధికి సూచికలు
2. UNRISD వారి అధ్యయనం
3. భౌతిక జీవన ప్రమాణ సూచిక
4. మానవాభివృద్ధి సూచిక
5. నికర ఆర్థిక సంక్షేమం

**ముఖ్యాంశాలు :**

2.1 జాతీయాదాయం - ఆర్థికాభివృద్ధి సూచిక

2.2 తలసరి ఆదాయం -ఆర్థికాభివృద్ధి సూచిక

2.3 UNRISD అధ్యయనం

2.4 ఇతర అధ్యయనం

2.5 భౌతిక జీవన ప్రమాణ సూచిక

2.6 మానవాభివృద్ధి సూచిక

2.7 నికర ఆర్థిక సంక్షేమం

2.8 సమీక్ష

2.9 ముఖ్యపదాలు

2.10 స్వయం సమీక్షా ప్రశ్నలు

2.11 చదువవలసిన పుస్తకాలు

## 2.1 జాతీయాదాయం - ఆర్థికాభివృద్ధి సూచిక :

దీర్ఘకాలంలో జాతీయాదాయంలోను ఇతర అంశాలలోనూ పెరుగుదల ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అటారు. ఆర్థికాభివృద్ధిని కొలుచుటకు చాలా ప్రాతిపదికలు ఉన్నప్పటికినీ, ఏ ఒక్కటి సార్వజనీనం అయిన, తృప్తికరం అయిన ప్రాతిపదిక లేదనే లోపం అందరికీ విదితం. R.G. లిప్సే ప్రకారం, "ఒక దేశ అభివృద్ధిని కొలవటానికి తలసరి ఆదాయం, అనుత్పాదక వనరుల శాతము, తలసరి మూలధనము, తలసరి పొదుపు, సాంఘీక మూలధనం మొ॥ వాటిని ఉపయోగించవచ్చును. అయితే స్థూజాతియోత్పత్తిని ఉపయోగిచుటలో అనేక సమస్యలున్నాయి.

1) స్థూల జాతీయోత్పత్తి ఆర్థిక సంక్షేమానికి సరైన సూచికకాదు. జాతీయాదాయం పెరుగుతూ ఉండవచ్చు. కానీ ఆదాయ పంపిణీలు అసమానతలు ఉండవచ్చు.

2) వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అయిన మార్కెట్లోకి పంపించబడని ఆహార వస్తువుల విలువ జాతీయోత్పత్తిలో లెక్కించబడదు.

3) అంతేకాక స్త్రీల పని విలువ జాతియోత్పత్తిలో లెక్కించరు.

4) జాతీయోత్పత్తి విలువ పెరుగుదల ఆర్థికాభివృద్ధికి సూచిక కాదు. జాతీయోత్పత్తిలో యుద్ధ సామాగ్రి పెరుగుదల వలన జాతీయాదాయం పెరుగవచ్చునేమో కానీ ప్రజల సంక్షేమం పెరగదు.

5) జాతియోత్పత్తి లెక్కించటం సాంఘిక త్యాగాన్ని కొలువలేదు. అనగా నిజవ్యయాలు లెక్కించుట జరుగదు.

6) జాతీయాదాయ లెక్కలలో ఆదాయ పంపిణీ మరియు సంక్షేమానికి సంబంధించిన అంశాలను జాతీయాదాయ లెక్కలు పరిగణించవు.

**2.2 తలసరి ఆదాయం - ఆర్థికాభివృద్ధి సూచిక :**

ఒక దేశ జాతీయాదాయాన్ని జనాభాచే భాగించగా తలసరి ఆదాయం వచ్చును. దేశంలోని జనబాహుళ్యం యొక్క జీవనప్రమాణం పెరగకపోతే ఆర్థికవృద్ధి భావనకే అర్థం లేదు. అందువలన, దీర్ఘకాలంలో నిజ తలసరి ఆదాయం పెరుగుదలను సాధించే ప్రక్రియనే ఆర్థికాభివృద్ధి అనవచ్చు. ఆర్థికాభివృద్ధికి తలసరి ఆదాయం కొలమానంగా వాడవచ్చునని భావించినవారిలో లైబెన్ స్టీన్, రాస్టో, బుకానెన్ మొ॥ ఉన్నారు. అయితే తలసరి ఆదాయా ఆర్థికాభివృద్ధికి కొలమానంగా సూచించటంలో అనేక ఇబ్బందులున్నాయి.

1) తలసరి ఆదాయం సమాజంలోని సంపద పంపిణీ గురించి తెలియచేయును. దేశ తలసరి ఆదాయం పెరగవచ్చును కానీ అసమానతలు కూడా పెరగవచ్చు.

2) జాతీయాదాయా, తలసరి ఆదాయాలలో పెరుబదల బహుముఖ అంశాల కలయిక వలన ఏర్పడే ఫలితం. విద్య, ఆరోగ్యం, తీరిక సమయం, మొ॥ వాటిని తలసరి ఆదాయంలో చొప్పించే అవకాశం లేదు.

3)గణాంకాల లోపం, మరియు అలభ్యత వలన జాతీయాదాయం, తలసరి ఆదాయం లెక్కించుట కష్టం.

**2.3 UNRISD అధ్యయనం :**

1970 లో UNRISD అనే అనుబంధ సంస్థ మొదటి సారిగా మిశ్రమ సాంఘిభివృద్ధి సూచికను నిర్మించింది. మొదటి ఐక్యరాజ్య 73 సూచికలను పరిశీలించారు. అటు పిమ్మట 9 సాంఘిక సూచికలను, 7 ఆర్థిక పరమైన సూచికలను తీసుకున్నారు. ఈ సాంఘిక, మిశ్రమ అభివృద్ధి సూచిక సాంఘిక, ఆర్థిక సూచికలతో సంబంధం కలిగి ఉన్నది. అట్లాగే తలసరి ఆదాయంతో సంబంధంలేదు.

**2.4 ఇతర అధ్యయనం :**

మరొక అధ్యయనంలో సాంఘీక ఆర్థిక, రాజకీయ అంశాల మధ్య వ్యతిచర్యనముతో అభివృద్ధిని కొలవటానికి ప్రయత్నించారు. 74 అభివృద్ధి చెందుతున్న దేశాలను వర్గీకరించారు. కారక విశ్లేషణను ఉపయోగించి సాంఘిక, రాజకీయ, చరాలకు ఆర్థికాభివృద్ధి స్థాయికి అంతర్ సంబంధాన్ని విశ్లేషించారు. ఈ ప్రధాన అధ్యయనాలపై విమర్శ ఉన్నదిప్రజా సంక్షేమాన్ని గురించి కాకుండా వ్యవస్థా పూర్వకం అయిన మార్పుల ద్వారా ఆర్థికాభివద్ధి అధ్యయనం చేస్తారు. అల్పాభివృద్ధి దేశాలు అభివృద్ధి చెందిన దేశాల పథంలో ప్రగతిని సాధించాలనే అంతర్లీనం అయిన ప్రమేయం ఉన్నది. అభివృద్ధి ఆర్థికాభివృద్ధి యొక్క లక్ష్యాలు ఉత్పత్తులు, ఆయుర్ధాయం, అక్షరాస్యత కాగా, పై సూచికలలో ఆరోగ్యం అనగా డాకర్ల సంఖ్య, హాస్పటల్లో పడకల సంఖ్య అనియు, విద్య అనగా పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య అని కొలువటం జరిగింది. ఈ వ్యస్థలకీ స్పందనగా, అనేక మిశ్రమ సూచికలను ఆర్థికాభివృద్ధిని కొలువటానికి ప్రతిపాదించారు. వాటిలో ముఖ్యమయినవి.

1) భౌతిక జీవన ప్రమాణ సూచిక (PQLI)

2) మానవాభివృద్ధి సూచిక (H.D.I)

**2.5. భౌతిక జీవన ప్రమాణ సూచిక (PQLI)**

భౌతిక జీవన ప్రమాణ సూచిని మోరిన్. డి. మోరిస్ ప్రతిపాదించాడు. ఈ సూచీ నిర్మాణంలో మోరిస్కి సూచికలను (Indicators) ను ఉపయోగించి ఒక సాధారణ మిశ్రమ సూచీ తయారు చేసాడు.

అవి : 1) ఒక సంవత్సరం వయస్సు వద్ద ఆయుర్థాయం 2) శిశు మరణాల రేటు 3) అక్షరాస్యత

ఒక్కొక్క సూచికను 1 నుండి 100 స్కేల్పై ఒక్కొక్క దేశం యొక్క నిష్పాదన (Performance) సూచించారు. ఒక్కొక్క అంశము యొక్క స్కేల్లో 1 కనిష్ఠ నిష్పాదనం, 100 గరిష్ఠ నిష్పాదనమును సూచిస్తుంది. ఆయుర్ధాయంలో 77 సంవత్సరాలకే గరిష్ఠ నిష్పాదన 100 ను, 28 సంవత్సరాలకు కనిష్ఠ నిష్పాదన 1ని ఆపాదించారు. ఈ అవధులలో ఒక్కొక్క దేశం యొక్క ఆయుర్దాయాల విలువకు 1 నుండి 100 దాకా ర్యాంకులను ఇస్తారు. ఉదాహరణకు 52 సంవత్సరాల ఆయుర్ధాయం కలిగి ఉన్న దేశాలలో (ఇది 77 సం॥ 28 సం॥ మధ్య ఉన్నది) 50 రేటింగ్ ఇస్తారు. అదే విధంగా శిశు మరణాలను, గరిష్ఠ పరిమితిని 1000 కి 9 గాను, కనిష్ఠ విలువను 1000 కి 229 గానూ నిర్ణయించారు. అక్షరాస్యత శాతాలను 1 నుండి 100 వరకు ప్రత్యక్షంగా కొలుస్తారు. ఆయుర్ధాయా, శిశుమరణాలు, అక్షరాస్యత ఒక దేశం యొక్క నిష్పాదనను 1 నుండి 100 వరకు గల స్కేల్ పై నిర్ధారించిన తరువాత, ఆమూడింటి రేటింగ్ల యొక్క సగటును సమాన బరువులతో లెక్కిస్తారు. దీనినే 'సాధారణ మిశ్రమ సూచీ' అంటారు.

ఈ సూచీలో అల్ప తలసరి ఆదాయం దేశాలకు తక్కువ PQLI ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలనే హెచ్చు PQLI ఉన్నప్పటికినీ; స్థూల జాతీయోత్పత్తికినీ, PQLI కి మధ్య సహసంబంధం. దగ్గరగా లేదు. ఎందువలన అనగా హెచ్చు తలసరి ఆదాయాలు గల కొన్ని దేశాలలో PQLI తక్కువగా ఉన్నది. కొన్ని దేశాలలో, తక్కువ తలసరి ఆదాయం ఉన్నప్పటికీ PQLI హెచ్చు స్థాయిలో ఉన్నది. తలసరి ఆదాయంలో పెరుగుదల రాక మునుపే ప్రజా బాహుళ్యం యొక్క జీవన ప్రమాణం పెరగవచ్చు. అధిక తలసరి ఆదాయం ఉన్నప్పటికీ ప్రజల జీవన ప్రమాణం ఎక్కువగా ఉండక పోవచ్చును. ఈ విధంగా ఒకే స్థాయిలో తలసరి ఆదాయం ఉన్నప్పటికీ PQLI లో తేడాలున్నవి.

### 2.6. మానవాభివృద్ధి సూచిక (H.D.I)

ఉద్యోగిత, ఉత్పాదకత, పేదప్రజల వేతనాలు, విస్తృతం అవుతూ దేశంలోని వనరులు మానవాభివృద్ధికి ఉపయోగపడుతుంటే అటువంటి ఆర్థికాభివృద్ధి పేదరిక తగ్గింపులో సహాయపడుతుంది. ఆర్థికవృద్ధి శ్రమను వాడుకునే విధంగానూ, ఉద్యోగితను పెంచే విధంగానూ, ఉంటేనే ఆర్థిక వృద్ధి మరియు మానవాభివృద్ధి ఒకదానినొకటి ప్రోత్సహించుకుంటూ ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుంది. ఈ భావనలను 1997 మానవాభివృద్ధి రిపోర్ట్ పేర్కొన్నారు.

మానవాభివృద్ధి అనే భావనకు కేంద్రస్థానంలో ప్రజల జీవన స్థితి, వారికి లభ్యమవుతున్న అవకాశాలు ఉన్నాయి. ప్రజలకు ఆరోగ్యవంతం అయిన దీర్ఘకాలిక జీవనాన్ని గడిపే అవకాశం, జ్ఞానాన్ని సముపార్జించే అవకాశం హేతుబద్ధం అయిన జీవన ప్రమాణంను పొందటానికి కావలసిన వనరులు కలిగి ఉండే అవకాశం ముఖ్యం అయినవి. అంతే కాకుండా సృజనాత్మకంగానూ, ఉత్పాదకత పెంచుకునే విధంగానూ మానవ హక్కులను రక్షించుకునే విధంగానూ రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సమానత్వము కలిగి ఉండటాన్ని ప్రజలు ఇష్టపడతారు.

1997 మానవాభివృద్ధి రిపోర్టులో పొందుపరచిన మరికొన్ని భావనలు, జనబాహుళ్యం పొందాలనుకునే అనేకాంశాలలో ఆదాయం ఒకటి. ఇది ముఖ్యం అయినదే కానీ, వారి జీవితం మొత్తం దీనిపై ఆధారపడి ఉండదు. మానవాభివృద్ధి లక్ష్యం అయితే, ఆదాయం ఒక సాధనం.

మానవాభివృద్ధి రిపోర్టుల కేంద్రస్థానంలో మానవాభివృద్ధి సూచీ ఉన్నది. మహబుల్-ఉల్-హక్ ఆధ్వర్యంలో 1990 మానవాభివృద్ధి నివేదిక నుండి మానవాభివృద్ధి కొలుచుటకు ప్రయత్నం నిరంతరం జరుగుతున్నది.

మానవాభివృద్ధి సూచికలో 3 ప్రాధమిక అంశాల సగటు సాధనంను తీసుకుంటారు.

(1) పుట్టినప్పుడు ఆయుర్ధాయం ద్వారా కొలువబడిన దీర్ఘ మరియు ఆరోగ్యవంతం అయిన జీవనం.

(2) ప్రాథమిక, మధ్యమ, స్థూల నమోదు నిష్పత్తి, మరియు వయోజన అక్షరాస్యతా నిష్పత్తి ద్వారా కొలువబడిన జ్ఞానము.

(3) తలసరి స్థూల జాతీయోత్పత్తి (P.P.P. - U.S $) చే కొలువబడిన ఆమోద యోగ్యం అయిన జీవన ప్రమాణం.

మానవాభివృద్ధి సూచి కనుగొనే ముందుగా ఈ మూడు అంశాలలో ఒకొక్క దానికి సూచికను తయారు చేస్తారు. దాని కొరకు ఈ క్రింది పట్టికలో చూపిన విధంగా ఒక్కొక్క అంశానికి గరిష్ఠ - కనిష్ఠ విలువలను ఇస్తారు.

అంశాలకు గరిష్ఠ కనిష్ఠ విలువలు

| అంశము | గరిష్ఠ విలువ | కనిష్ఠ విలువ |
|---|---|---|
| పుట్టినపుడు ఆయుర్ధాయం | 85 | 25 |
| వయోజన అక్షరాస్యత | 100 | 0 |
| స్థూల నమోదు నిష్పత్తి | 100 | 0 |
| తలసరి స్థూలజాతీయోత్పత్తి (P.P.P.US) | 40,000 | 100 |

ఒక్కొక్క అంశాలు నిష్పాదనము అన్న నుండి 1 వరకు ఈ క్రింది సూత్రం ద్వారా లెక్కిస్తారు.

$$\text{అంశము సూచిక} = \frac{\text{నిజ విలువ - కనిష్ఠ విలువ}}{\text{గరిష్ఠలువ - కనిష్ఠ విలువ}}$$

పై విధముగా ఒక్కొక్క అర్ధానికి వచ్చిన సూచికలను సాధారణ సగటు లెక్కించి, మానవాభివృద్ధి సూచిని నిర్ణయిస్తారు.

మానవాభివృద్ధి సూచిని బట్టి ప్రపంచదేశాలను 3 గ్రూపులుగా విభజించవచ్చు.

1. అధిక మానవాభివృద్ధి గ్రూపులు : 0.8 మరియు అంతకంటే ఎక్కువ విలువ H.D.I కలిగిన దేశాలను అధిక మానవాభివృద్ధి గ్రూపు అంటారు. 2002 సంవత్సరానికి ఈ గ్రూప్లో నార్వే, U.S.A, కెనడా, జపాన్, ఇంగ్లాండ్ మొదలగు దేశాలున్నాయి.

2) మీడియం మానవాభివృద్ధి దేశాలు : మానవాభివృద్ధి సూచి విలువ 0.5 ఉండి 0.8 వరకు గల దేశాలు మీడియం మానవాభివృద్ధి దేశాలు. ఇందులో రష్యా, చైనా, ఇండియా, శ్రీలంక, మొదలగు దేశాలున్నాయి. 197 దేశాల మానవాభివృద్ధి ర్యాంకులో భారతదేశం 127 వ స్థానంలో ఉన్నది.

3) అల్ప మానవాభివృద్ధి దేశాలు : మానవాభివృద్ధి సూచి 0.5 కంటే తక్కువ ఉన్నట్లయితే ఆ దేశాలను అల్పమానవాభివృద్ధి దేశాలంటారు ఈ గ్రూప్ పాకిస్థాన్, నైజీరియా, బంగ్లాదేశ్ మొదలగు దేశాలున్నాయి.

మానవాభివృద్ధి సూచిలో భారతదేశం అల్ప మానవ అభివృద్ధి సూచీ నుండి మీడియం మానవ అభివృద్ధికి చేరుకుంది. అయినా ఇంకా సాధించవలసి ఉన్నది.

## 2.7. నికర ఆర్థిక సంక్షేమం (శ్రేయస్సు) (Net Economic Welfare)

ఆర్థికాభివృద్ధిని సాధించే సమయంలో సామాజిక లక్ష్యాలను నెరవేర్చటంలోనూ, సామాజిక అంశాలను ప్రామాణీకరించటంలోనూ, ఇబ్బందులు ఎదురవుతాయి. జీవన ప్రమాణానికి సంబంధించిన వివిధ అంశాలను గణించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆదాయ సూచీని మెరుగుపరచి ఆర్థిక శ్రేయస్సు కొలమానంను విలియానర్దవుస్, జేమ్స్ టోబిన్లు ప్రతిపాదించారు. పాల్ శ్యామ్యూల్ సన్ దీనినే 'నికర ఆర్థిక శ్రేయస్సు' అని పేరు మార్చారు.

జాతీయాదాయానికి విశ్రాంతి సమయపు విలువను గృహిణులు సేవల విలువను కలపటం ద్వారా, ఆధునిక పట్టణీకరణ, కాలుష్యం వంటి అసౌకర్యాల వ్యయాలను మినహాయించటం ద్వారా, జాతీయాదాయాన్ని తిరగరాసి నికర ఆర్థిక శ్రేయస్సును పొందవచ్చును. విశ్రాంతి సౌకర్యాలు పెరిగితే తలసరి నికర ఆర్థిక సంక్షేమం పెరుగుతుంది. పట్టణీకరణ వలన ఏర్పడే కాలుష్యం అసౌకర్యాన్ని తలసరి నికర ఆర్థికసంక్షేమాన్ని మెరుగుపరచుకోవటానికి సమాజం ఎంత మేరకు జాతీయాదాన్ని త్యాగం చేయాలో ఒక ప్రశ్న. ధనిక దేశాలలో తక్కువపని చేసి ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటారు. దీనివలన జాతీయాదాయం తగ్గిన నికర ఆర్థిక సంక్షేమం పెరుగుతుంది. ఈ విధంగా ఉన్నత జీవన ప్రమాణానికి వస్తు సేవల ఉత్పత్తిలో కొంత భాగం వదులుకోవచ్చు.

జాతీయాదాయం కంటే నికర ఆర్థిక సంక్షేమ సూచి ఎక్కువ అర్థవంతం అయినది.

**2.8. సమీక్ష :**

20 వ శతాబ్దంలో అనేక దేశాలు ఆర్థికాభివృద్ధి ప్రగతిని సాధించుటకు చేసే ప్రయత్నంలో భాగంగా, ఏ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఆర్థికాభివృద్ధిని నిర్ణయించాలని, ఏ ఏ అంశాలను పరిగణించి వివిధ దేశాల ఆర్థికాభివృద్ధిని పొల్చవచ్చునో ఈ పాఠంలో చర్చించటం జరిగింది.

జాతీయాదాయం ఆర్థికాభివృద్ధి సూచికగా పరిగణించినప్పుడు అందులో అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. ఆర్థిక అసమానతలు ఎక్కువగా ఉన్నప్పటికినీ జాతీయాదాయం, తలసరి ఆదాయం ఎక్కువగా ఉండే పరిస్థితి కనిపించింది. అందువలన వివిధ సమయాలలో వివిధ అధ్యయనాలు, భావనలు ఉత్పన్నం అయ్యాయి.

UNO వారు UNRISD వివిధ దేశాల అభివృద్ధిని పోల్చుటకు వివిధ అంశాలను పరిగణించారు. అటుపిమ్మట దానికంటే మేలైన భౌతిక జీవన ప్రమాణ సూచికను మారిస్ ప్రతిపాదించాడు. ఒకే స్థాయిలో తలసరి ఆదాయం ఉన్నప్పటికీ మారిస్ ప్రతిపాదించిన PQLI సమానంగా ఉండవచ్చునని తేలింది.

అటుపిమ్మట UNDP ఆధ్వర్యంలో మానవాభివృద్ధి సూచికను ప్రతిపాదించారు. వివిధ దేశాల మానవాభివృద్ధి సూచికను లెక్కించేటప్పుడు ప్రజల ఆయుర్దాయా, అక్షరాస్యత రేటును, తలసరి స్థూలజాతీయోత్పత్తిని పరిగణించి, ప్రస్తుతం వివిధ దేశాల మానవాభివృద్ధి సూచికను నిర్ణయిస్తున్నారు.

**2.9 ముఖ్యపదాలు :**

1) భౌతిక జీవన ప్రమాణ సూచిక : మోరిస్. డి.మోరిస్ భౌతిక జీవన ప్రమాణ సూచికను ప్రతిపాదించాడు. బిడ్డ ఒక సం॥ వయస్సు వద్ద ఆయుర్ధాయా, శిశు మరణాలరేటు, అక్షరాస్యతలను పరిగణించి భౌతిక జీవన ప్రమాణ సూచికను తయారుచేసారు.

2) మానవాభివృద్ధి సూచిక : UNDP వారు మానవాభివృద్ధి రిపోర్టులో ప్రతి సంవత్సరం వివిధ దేశాల మానవాభివృద్ధి సూచికను లెక్కిస్తారు. ఈ ప్రక్రియలో పుట్టినప్పుడు ఆయుర్ధాయం, అక్షరాస్యత రేటు, తలసరి జాతీయోత్పత్తిని పరిగణిస్తారు.

**2.9. స్వయం సమీక్షా ప్రశ్నలు :**

(1) ఆర్థికాభివృద్ధికి ముఖ్యమయిన సూచిక పేర్కొనుము

(2) ఆర్థికాభివృద్ధికి సూచికగా జాతీయాదాయం, తలసరి ఆదాయాల లోపాలను తెలియచేయుము.

(3) భౌతిక జీవన ప్రమాణ సూచికను వివరించండి.

(4) మానవాభివృద్ధి సూచికలో అంశములను విపులంగా వివరించుము.

(5) నికర ఆర్థిక సంక్షేమం గూర్చి వ్రాయుము.

**2.10. చదువవలసిన గ్రంథాలు :**

(1) %M.P. Todaro : " Economic Development "

(2) Moier and Baldwin : " Economic Development Theory, History and Policy"

(3) C.P. Kindleberger : " Economic Development"

(4) J.K. Mehta, : Economic Development, Principles and Problems

(5) S.K. Misra and V.K Puri : Indian Economy

పాఠము - 3

# కీలక విలువలు స్థిరత్వం, ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛ

3.0 ఉద్దేశ్యాలు

3.1 పరిచయం

3.2 కీలక విలువలు - అర్థం

3.2.1 స్థిరత్వం

3.2.2 ఆత్మగౌరవం

3.2.3 స్వేచ్ఛ

3.3 స్థిరత్వం అనగానేమి?

3.3.1 పర్యావరణ సమతౌల్యత మరియు సుస్థిరత

3.3.2 ఆర్థిక స్థిరత్వం

3.3.3 సామాజిక స్థిరత్వం

3.4 స్థిరత్వం యొక్క మూడు స్తంభాలు

3.5 ఆత్మగౌరవం అనగానేమి?

3.6 ప్రభుత్వ విధానం

3.7 ఆత్మగౌరవాన్ని కొలిచే పద్ధతులు

3.8 జీవిత కాలంలో ఆత్మగౌరవం అభివృద్ధి

3.9 స్వేచ్ఛ అర్థ వివరణ

3.10 స్వేచ్ఛ యొక్క భావన

3.11 ముగింపు

3.12 మాదిరి పరిక్షా ప్రశ్నలు

**3.0 ఉద్దేశ్యాలు**:

సుస్థిరత అనునది చాలాకాలం పాటు భూమిపై సురక్షితంగా సహజీవనం చేసే వ్యక్తుల సామర్థ్యానికి సంబంధించిన సామాజిక లక్ష్యం.

సుస్థిరతకు బహుళ అర్థాలున్నాయి. ఇతర విషయాలతో పాటు పర్యావరణ, సామాజిక మరియు ఆర్థిక స్థిరత్వాన్ని సూచిస్తుంది.

ఆత్మగౌరవం అనునది ఒకరి స్వంత విలువలు లేదా సామార్థ్యాలపై విస్వాసం. ఆత్మగౌరవం అనునది తన గురించిన నమ్మకాలను అదేవిధంగా విజయం, నిరాశ, గర్వం, అవమానం లాంటి భావోద్వేగ సిద్ధులను కలిగి ఉంటుంది.

ఒక వ్యక్తి జీవితంలో అనుభవాలు ఆత్మగౌరవం ఏవిధంగా అభివృద్ధి చెందుతాయో తెలియచేస్తుంది.

ఒక సంఘం స్వేచ్ఛ మరియు అంగీకార సూత్రాలపై స్థాపించబడుతుంది.

ప్రతి ఒక్కరికి ప్రపంచాన్ని సానుకూలంగా శాశ్వతంగా మార్చేటటువంటి అన్నింటికన్నా అత్యున్నతమైన మంచి కోసం ప్రత్యేకంగా దృష్టి సారించి జీవిస్తున్నప్పుడు ప్రజలు తమను తాము స్వేచ్ఛగా భావించే ప్రదేశాన్ని సృష్టించడం.

**3.1 పరిచయం**:

అభివృద్ధి అనునది సామాజిక నిర్మాణాలు, జనాదరణ పొందిన వైఖరులు మరియు జాతీయ సంస్థలలో ప్రధాన మార్పులు, అదేవిధంగా ఆర్థికవృద్ధిని వేగవంతం చేయడం, అసమానతలను తగ్గించడం మరియు సంపూర్ణ పేదరిక నిర్మూలనతో కూడిన బహుళ ప్రక్రియగా భావించాలి. అభివృద్ధి దాని సారాంశంలో మొత్తం సామాజిక వ్యవస్థ, ఆ వ్యవస్థలోని వ్యక్తులు మరియు సామాజిక సమూహాల యొక్క విభిన్న ప్రాథమిక అవసరాలు మరియు కోరికలకు అనుగుణంగా అసంతృప్తికరమైనదిగా విస్తృతంగా భావించబడిన జీవిత స్థితి నుండి దూరంగా కదులుతున్న మార్పు యొక్క మొత్తం స్వారూపాన్ని సూచిస్తుంది. ఇది భౌతికంగా మెరుగైన జీవిత పరిస్థితి. కీలకమైన విలువలను కనీసం మూడు ప్రాథమిక భాగాలుగా అభివృద్ధి యొక్క అంతర్గత అర్థాన్ని అర్థం చేసుకోవడానికి సంభావిత ప్రాతిపదికగా మరియు ఆచరణాత్మక మార్గదర్శకాలుగా ఉండాలి. ఈ ప్రధాన విలువలు జీవనోపాధి, ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛ అనునవి వ్యక్తులు మరియు సమాజాలు కోరుకునే ఉమ్మడి లక్ష్యాలను సూచిస్తాయా? అవి అన్ని సమయాలలో దాదాపు అన్ని సమాజాలలో మరియు సంస్కృతులలో తమ వ్యకీకరణను కనుగొనే ప్రాథమిక మానవ అవసరాలకు సంబంధించవి.

**3.2 కీలక విలువలు అర్థం**:

గత దశాబ్దాలలో అభివృద్ధి అనే పదానికి నిర్వచనం మరియు అవగాహన నాటకీయంగా మారిపోయింది. సాంప్రదాయకంగా, అభివృద్ధి అనునది ఆర్థిక వ్యవస్థ యొక్క స్థూల జాతీయ ఆదాయంలో పెరుగుదలగా పరిగణించబడుతుంది. ప్రత్యామ్నాయంగా, దేశం లేదా ఆర్థిక వ్యవస్థ యొక్క అభివృద్ధిని కొలవడానికి తలసరి ఆదాయం మరియు స్థూల జాతీయాదాయం లాంటి చర్యలు ఉపయోగించబడినాయి. అయితే, ఈ చర్యలు జాతీయాదాయం లేదా తలసరి ఆదాయంలో పెరుగుదల స్వయంచాలకంగా ప్రజానీకానికి చేరుకుంటుందని సూచించే ట్రికిల్-డౌన్ ఎఫెక్ట్ యొక్క ఊహపై ఆధారపడి ఉన్నాయి. ఇది అసమానతను పరిగణనలోకి తీసుకోలేదు మరియు సంపద పున:పంపిణి అవసరాన్ని విస్మరించింది. పేదరికం, నిరుద్యోగం లేదా పేదల జీవన నాణ్యతలో ఎలాంటి మార్పు లేకుండా దేశాలు తమ వృద్ధి లక్ష్యాలను తరచుగా చేరుకుంటాయని ఆర్థికవేత్తల అనుభావిక పరిశీలనలు సూచించాయి.

పునర్విభజనపై నిర్దిష్ట దృష్టి లేకుండా వృద్ధి అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెరుగుతున్న అసమానతలతో కూడి ఉన్నాయి.

అభివృద్ధి అనే పదం యొక్క నిర్వచనం మార్చబడినది. వృద్ధితో పాటు, అసమానతలను తగ్గించడానికి, పేదరికాన్ని తగ్గించడానికి మరియు నిరుద్యోగాన్ని తగ్గించడానికి సంపద పునర్విభజన పాత్ర నొక్కిచెప్పారు. తలసరి ఆదాయంలో కేవలం వృద్ధి నుండి వృద్ధితో పాటు అనేక రకాల సామాజిక మరియు రాజకీయ మార్పుల వైపు దృష్టి సారించింది. అభివృద్ధికి అవసరమైన కొన్ని భాగాలను చేర్చడానికి అభివృద్ధి యొక్క బహుమితీయ భావన ఉద్భవించింది. దీనిని డెనిస్ గౌలెట్ అనే ఆర్థికవేత్త, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి అవసరమైన మూడు ప్రధాన విలువలను సూచించారు. వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

### 3.2.1 స్థిరత్వం (Sustenance):

స్థిరత్వం అనేది మానవుని యొక్క ప్రాథమిక అవసరాలను సూచిస్తుంది, అది లేకుండా మనుగడ సాధ్యం కాదు. వీటిలో ఆహారం, ఆశ్రయం, భద్రత మరియు మంచి ఆరోగ్యం ఉన్నాయి. ఈ అవసరాలలో ఏవైనా కొరత ఆర్థిక వ్యవస్థ యొక్క తీవ్రమైన అభివృద్ధిలో లేని పరిస్థితిని సూచిస్తుంది. అందువలన అభివృద్ధి ఈ కొరతను తగ్గించడానికి దారి తీయాలి మరియు జనాభా యొక్క ఈ ప్రాథమిక అవసరాలను తీర్చాలి. వృద్ధి యొక్క ప్రయోజనాలు ఈ సంపూర్ణ పేదరిక పరిస్థితిని తగ్గించడంతో పాటు ఉండాలి. ఫలితంగా, ఆర్థిక వ్యవస్థలో మొత్తం జీవన నాణ్యతలో మెరుగుదల ఏర్పడుతుంది.

### 3.2.2 ఆత్మగౌరవం (Self-Esteem):

ప్రతి వ్యక్తి స్వీయ విలువ లేదా ఆత్మగౌరవ భావానికి అర్హులు. ఆత్మగౌరవం యొక్క స్వభావం సమాజం లేదా ఆర్థిక వ్యవస్థతో మారినప్పటికీ, ప్రాథమిక ఆలోచన అలాగే ఉంటుంది. ప్రజలందరికీ గౌరవంగా మరియు గౌరవంగా జీవించే హక్కు ఉన్నది. అయితే, గౌరవం తరచుగా సంపదతో ముడిపడి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందపోవడం ప్రజల ఆత్మగౌరవంపై భారం కావచ్చు. అందువలన స్వీయ విలువలను ప్రోత్సహించడానికి, అభివృద్ధి అనునది మొత్తం ఆర్థికవ్యవస్థ అంతటా విస్తరించాలి.

### 3.2.3 స్వేచ్ఛ(Freedom):

స్వేచ్ఛ అనునది బానిసత్వం నుండి మాత్రమే కాకుండా వివక్ష, అణచివేత నమ్మకాలు మరియు అభ్యాసాల నుండి కూడా స్వేచ్ఛను రాజకీయ పరిస్థితుల యొక్క ప్రతి అంశంలో సమాన అవకాశం మరియు స్వేచ్ఛ ప్రతి వ్యక్తికీ అవసరం. ప్రతి ఒక్కరూ తమ స్వంత జీవితం మరియు చర్యలను ఎంచుకునే స్వేచ్ఛను కలిగి ఉండాలి. అనేక దేశాలలో స్వేచ్ఛ లేని పెరుగుదల గమనించబడినది, ఇది అభివృద్ధి యొక్క ప్రయోజనాన్ని దెబ్బతీస్తుంది.

## 3.3 స్థిరత్వం అనగానేమి?

ఆర్థిక వృద్ధి, పర్యావరణ సంరక్షణ మరియు సామాజిక శ్రేయస్సుల మధ్య సమతుల్యతను నిర్ధారిస్తూ, భవిష్యత్ తరాల అవసరాలను నెరవేర్చడం సుస్థిరత. ఉదాహరణకు, ప్లాస్టిక్ వినియోగ వస్తువులు మహా సముద్రాలకు తీవ్రమైన సమస్యను కలిగిస్తాయి. ఐక్యరాజ్య సమితి డేటా ప్రకారం దాదాపు 3 మిలియన్లకు పైగా ప్రజలు తమ జీవనోపాధి కోసం సముద్రాలపై ఆధారపడతారు. అందువలన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDGలు) లక్ష్యల సంఖ్య 14ను చేరుకోవాలంటే ప్రస్తుత పరిస్థితి మారాలి. సముద్రాలు మరియు సముద్ర వనరులను సుస్థిర అభివృద్ధి కోసంఘిరక్షించాలి మరియు స్థిరంగా ఉపయోగించుకోవాలి.

ఏ రకమైన స్థిరత్వం ఉన్నది? అంతర్గత ప్రభుత్వ ప్యానేల్ వాతావరణ మార్పు (IPCC) నివేదికలో పేర్కొనట్లుగా, ప్రస్తుతం గ్రీన్ హౌస్ వాయువులు సమూలంగా తగ్గిపోయినప్పటికీ, సమీప భవిష్యత్తులో సగటు భూతాపం 1.5$^0$C కంటే ఎక్కువగా ఉంటుంది. ఈ విధంగా ఉష్ణోగ్రత పెరుగుదల వలన హిమానీనదులు కరగడం, జంతు మరియు వృక్ష జాతులు అదృశ్యం, అడవి మంటలు మరియు కరువు లాంటి వినాశకమైన పరిమాణామాలను కలిగిస్తుంది. అందువలన ప్రజలు మరియు వ్యాపారాలు రెండూ వాతావరణ మార్పులతో పోరాడడంలో మరియు స్థిరత్వానికి మద్దతు ఇచ్చే చర్యలను నడపడంలో ప్రాథమిక పాత్ర పోషిస్తాయి. అయితే, సుస్థిరత అనునది పర్యావరణాన్ని మాత్రమే సూచించదు, ఇది అనేక ఇతర మార్గాలలో కూడా అమలు చేయబడాలి. ఈ కోణంలో స్థిరత్వం యొక్క వివిధ రూపాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

### 3.3.1 పర్యావరణ సమతౌల్యత మరియు సుస్థిరత:

పర్యావరణ సమతుల్యత, పర్యావరణ సుస్థిరత అనునది ఆర్థిక మరియు సామాజిక పురోగతిని మినహాయించకుండా, జీవవైవిధ్య పరిరక్షణపై దృష్టి పెడుతుంది. పర్యావరణ సుస్థిరత యొక్క పునాదులు వీటిని రక్షించడం, శక్తిని ఆదా చేయడం, వ్యర్థాలను తగ్గించడం, పునర్వినియోగపరచదగిన ప్యాకేజింగ్ ఉపయోగించడం, ప్లాస్టిక్‌ల వినియోగాన్ని పరిమితం చేయడం లేదా తొలగించడం, కాగితాన్ని తిరిగి ఉపయోగించడం, వృక్షజాలం మరియు జంతువులను రక్షించడం.

పర్యావరణ సుస్థిరతకు గొప్ప ఉదాహరణ స్టాక్‌హోం నగరం. ఇక్కడ స్థిరమైన అవస్థాపన సౌకర్యాలలో పెట్టుబడులు పెట్టడం, తక్కువ ఉద్గారాలు మరియు అద్భుతమైన వాయు నాణ్యతను కలిగి ఉండటం, కాలుష్య స్థాయిలు సగటు దాని కంటే చాలా తక్కువగా ఉన్నాయి. తద్వారా నగరం ఆర్థికాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించింది. మరో ఉదాహరణ, బింబో గ్రూప్, ఇది సున్నా కార్బన్ ఉద్గారాలతో పునరుత్పత్తి వ్యవసాయం, పునరుత్పాదక శక్తి వినియోగం మరియు వ్యర్థాలను తగ్గించడం ద్వారా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

### 3.3.2 ఆర్థిక స్థిరత్వం:

ఒక పరిశ్రమను ఏర్పాటు చేసినప్పుడు వ్యయాలు మరియు ఆదాయాలను కలిగి ఉన్న ఒక నిర్మాణం సృష్టించబడుతుంది. రెండు కారకాల మధ్య సమతుల్యత ఏర్పడిన తరువాత ఆ పరిశ్రమ లాభం పొందుతుంది. ఆర్థిక సుస్థిరత అనునది సంస్థ యొక్క వనరులను నిర్వహించగల సామర్థ్యాన్ని సూచిస్తుంది మరియు దీర్ఘకాలికంగా బాధ్యతయుతంగా లాభాలను పొందుతుంది.

ఈ రకమైన సుస్థిరతకు ఉదాహరణగా యూనిలివర్ కంపెనీ 2010వ సంవత్సరంలో స్థిరత్వం మరియు కంపెనీ ఆర్థిక పనితీరుల మధ్య సమతుల్యతను సాధించడానికి ఒక వ్యూహాన్ని రూపొందించింది. ఆ విధంగా చేయడానికి, ఇది అనేక చర్యలను అమలు చేసింది, అవి: ప్యాకేజీ, రీసైక్లింగ్‌ను పెంచడం, రీసైకిల్ చేసిన పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించడం మరియు భాధ్యతాయుతమైన వినియోగ అవగాహన ప్రచారాలు.

ఈ విధమైన మార్పు సూయోజ్ కంపెని విషయంలో కూడా చూడవచ్చు. దాని సుస్థిర అభివృద్ధి రిపోర్ట్ 2020వ సంవత్సరంలో అది పునరుత్పాదక శక్తిని కొనుగోలు చేయడం మరియు ఉత్పత్తి చేయడం ద్వారా విద్యుత్ వినియోగానికి సంబంధించిన ఉద్గారాలను 95.0 శాతం తగ్గిందని వెల్లడించింది. ఇది శక్తి సామర్థ్య చర్యలను అమలు చేసిందని మరియు అదనంగా, సహజ ఆవాసాల పరిరక్షణ పరంగా, దాని సౌకర్యాలలో 81.5 శాతం పురుగుమందులు మరియు పంట రక్షణ రసాయనాలు లేనివి.

### 3.3.3 సామాజిక స్థిరత్వం:

ఒక నిర్దిష్ట వాతావరణంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించడే ఏ సంఘంలోనైనా పర్యావరణ, ఆర్థిక మరియు సామాజిక స్థిరత్వాలు ఉంటాయి. అయితే ప్రత్యేకించి సామాజిక స్థిరత్వం అనునది నిర్దిష్ట సామాజిక సమూహాల ఐక్యత మరియు స్థిరత్వాన్ని బలపరిచే లక్ష్యం. ఉదాహరణకు ఏదైన ఒక సంస్థ సంఘం యొక్క సామాజిక అభివృద్ధికి దోహదపడేందుకు, ఆ సంస్థ శ్రామికులకు గృహాలను అందిస్తుంది. మరియు స్వీయ నిర్మాణ కార్యక్రమాలు మరియు అనుకూలమైన యాక్సెన్ పరిస్థితులలో రుణాల ద్వారా శ్రామికులకు రుణ సౌకర్యాలను కల్పిస్తుంది. దానితో పాటు శ్రామికుల పిల్లల కోసం పాఠశాలల ఏర్పాటు మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆరోగ్య సేవలను కల్పిస్తుంది. ఆవిధంగా అనేక సామాజిక కారణాలకు నిధులు మరియు వనరులను అందచేస్తాయి.

### 3.4 స్థిరత్వం యొక్క మూడు స్తంబాలు (Pillars):

స్థిరత్వం యొక్క మూడు స్తంభాలను ఈ క్రింది రేఖాచిత్రం ద్వారా వివరించవచ్చును.

రేఖాచిత్రం 3.1



స్థిరత్వం తరచుగా రేఖాచిత్రంలో వలె సూచించబడుతుంది. ఇందులో ఆర్థిక సాధ్యత, పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక సమానత్వం అనే మూడు స్తంభాలు సుస్థిరతను కలిగి ఉన్నాయని సూచిస్తున్నాయి. ఇతర కోణాలను సూచించినప్పుడు, ఉదాహరణకు, రాజకీయ చట్టబద్దత మరియు సంస్థాగత సామర్థ్యం లాంటి మూడు స్తంభాలపై ఉంటుంది.

### 3.5 ఆత్మగౌరవం అనగానేమి?

ఆత్మగౌరవం అనునది ఒకరి స్వంత విలువ లేదా సామార్థ్యాలపై విశ్వాసం. ఆత్మగౌరవం అనునది తన గురించిన నమ్మకాలను అలాగే విజయం, నిరాశ, గర్వం మరియు అవమానం లాంటి భావోద్వేగ స్థితిని కలిగి ఉంటుంది. స్మిత్ మరియు మాకీ 2007వ సంవత్సరంలో దీనిని నిర్వచించారు. స్వీయ గౌరవం, దాని గురించి మనం ఎలా భావిస్తున్నామో అలాగే స్వీయ యొక్క సానుకూల లేదా ప్రతికూల మూల్యాంకనాలు.

ఆత్మ గౌరవం యొక్క భావన 18వ శతాబ్ధంలో దాని మూలాన్ని కలిగి ఉన్నది. దీనిని మొదట స్కాటిష్ ఆలోచన పరుడు డేవిడ్ హ్యూమ్ యొక్క రచనలలో వ్యక్తికరించబడినది. ప్రజలు తమ పూర్తి సామార్థ్యాన్ని అన్వేషిచడానికి వీలు కల్పించే ప్రేరేపిత పనితీరును అందించడం వలన తమను తాము విలువైనదిగా భావించడం మరియ ఆలోచించడం చాలా ముఖ్యం అని డేవిడ్ హూమ్ అభిప్రాయపడ్డాడు. స్వీయ గౌరవాన్ని ఒక ప్రత్యేకమైన మానసిక నిర్మాణంగా గుర్తించడం అనునది తత్త్వవేత్త, మానవ శాస్త్రవేత్త విలియం డేమ్స్ యొక్క మూలాలను కలిగి ఉన్నది. 1960 మధ్యకాలంలో, సామాజిక మనస్తత్వవేత్త యోరిస్ రోసెన్ బర్గ్ స్వీయ గౌరవాన్ని స్వీయ విలువ భావనగా నిర్వచించారు.

20వ శతాబ్ధం ప్రారంభంలో ప్రవర్తనావాద ఉద్యమం మానసిక ప్రక్రియలు, భావోద్వేగాలు మరియు భావాల యొక్క ఆత్మ పరిశీలన అధ్యయనాన్ని తగ్గించింది, పర్యావరణానికి సంబంధించి గమనించిన ప్రవర్తనలపై ప్రయోగాల ద్వారా ఆత్మ పరిశీలనను అధ్యయనంతో భక్తి చేసింది. ప్రవర్తనావాదం మానవుడిని బలపరిచే జంతువుగా భావించింది. స్వీయ గౌరవం యొక్క భావన నూతన అంశాలను పరిచయం చేయడానికి దారితీసింది. ఇందులో ప్రజలు ఎందుకు

తక్కువ యోగ్యత కలిగి ఉంటారు మరియు ప్రజలు ఎందుకు నిరుత్సాహానికి గురి అవుతారు లేదా స్వయంగా సవాళ్లను ఎదుర్కొనలేకపోతున్నారు. 1997వ సంవత్సరం నుండి ప్రధాన స్వీయ మూల్యంకన విధానం స్వీయ గౌరవాన్ని నాలుగు కోణాలలో ఒకటిగా చేర్చింది. ఇది ఒకరిని తాను ప్రాథమికంగా అంచనా వేసుకోవడం, నియంత్రణ, న్యూరోటిజం మరియు స్వీయ సమర్థతతో పాటుగా ఉంటుంది.

**3.6 ప్రభుత్వ విధానం:**

ఆత్మగౌరవం యొక్క ప్రాముఖ్యత 1970వ సంవత్సరం నుండి కొన్ని ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సమూహాల నుండి ఆమోదం పొందింది. అనగా ఒకరు ఆత్మగౌరవం ఉద్యమం గురించి మాట్లాడవచ్చు. ఉద్యమం యొక్క ప్రముఖ వ్యక్తి, మనస్తత్వ వేత్త నథానియల్ బ్రాండెన్ ప్రకారం, ఒక్క మానసిక సమస్య గురించి ఆలోచించలేను. ఆందోళన మరియు నిరాశ నుండి, సాన్నిహిత్యం లేదా విజయానికి భయపడటం.

**3.7 ఆత్మ గౌరవాన్ని కొలిచే పద్ధతులు:**

అత్యంత విస్తృతంగా ఉపయోగించే సాధనాలలో ఒకటి, రోసెన్‌బర్గ్ సెల్ఫ్ గౌరవ స్కేల్ అనునది 10 అంశాల స్వీయ ప్రకటనలతో వారి ఒప్పంద స్థాయిని సూచించాలి. ఒక ప్రత్యామ్నాయ కొలమానం, కూపర్ స్మిత్ ఇన్వెంటరీ వివిధ అంశాలపై 50 ప్రశ్నల బ్యాటరీని ఉపయోగిస్తుంది. వారు ఎవరినైనా తమతో సమానంగా లేదా అసమానంగా రేట్ చేస్తారు అని సబ్జెక్ట్‌లను అడుగుతుంది. ఒక విషయం యొక్క సమాధానాలు దృఢమైన స్వీయ గౌరవాన్ని ప్రదర్శిస్తే, స్కేల్ వాటిని సర్దుబాటు చేసినట్లుగా పరిగణించబడుతుంది. ఆ సమాధానాలు కొంత అంతర్గత అవమానాన్ని బహిర్గతం చేస్తే, అది వారిని సామాజిక విచక్షణకు గురిచేస్తుంది. అదేవిధంగా 1980వ సంవత్సరంలో స్వీయ గౌరవం యొక్క అవ్యక్త చర్యలు ఉపయోగించడం ప్రారంభమైనది. ఇవి నేమ్ లెటర్ హస్కి మరియు ఇంప్లిసిట్ అసోసియేషన్ టాస్క్‌తో సహా అవ్యక్త స్వీయ గౌరవంతో అనుసంధానించబడిన కాగ్నిటివ్ ప్రాసెసింగ్ యొక్క పరోక్ష చర్యలపై ఆధారపడతాయి.

**3.8 జీవిత కాలంలో ఆత్మగౌరవం అభివృద్ధి:**

ఒక వ్యక్తి జీవిత కాలంలోని అనుభవాలు ఆత్మ గౌరవం ఎలా అభివృద్ధి చెందుతుంది అనునది ప్రధాన మూలం. పిల్లల జీవితంలోని ప్రారంభ సంవత్సరాలలో, తల్లిదండ్రుల ఆత్మగౌరవం పై గణనీయమైన ప్రభావాన్ని చూపుతారు. దీనిలో పిల్లలకి కలిగే సానుకూల మరియు ప్రతికూల అనుభవాలకు ప్రధాన మూలంగా పరిగణించవచ్చు. తల్లిదండ్రుల నుండి బేషరతు ప్రేమమ పిల్లల సంరక్షణ మరియు గౌరవం యొక్క స్థిరమైన భావాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఈ భావాలు పిల్లలు పెద్దయ్యాక ఆత్మగౌరవంపై తదుపరి ప్రభావాలకు అనుసరిస్తాయి. ఆర్థిక ఆత్మగౌరవాన్ని కలిగి ఉన్న ప్రాథమిక పాఠశాలలలోని విద్యార్థులు తమ పిల్లల కోసం స్పష్టమైన ప్రమాణాలను నిర్దేశించే మరియు నిర్ణయం తీసుకోవడంలో వారి అభిప్రాయాన్ని తెలియచేయడానికి అనుమతించే శ్రద్ధగల, మద్దతు నిచ్చే పెద్దలను కలిగి ఉండాలి. ఆరోగ్యకరమైన ఆత్మగౌరవానికి దోహదపడే చిన్నపాటి అనుభవాలు వినడం, గౌరవంగా మాట్లాడటం, తగిన శ్రద్ధ మరియు ఆప్యాయతలను పొందడం మరియు విజయాలు సాధించడం, వైఫల్యాలను అంగీకరించడం లాంటివి ఉంటాయి.

పాఠశాల వేళ్లు వయస్సు గల బాలబాలికలలో విద్యా విషయక సాఫల్యం స్వీయ గౌరవ అభివృద్ధికి గణనీయమైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా నిలకడగా విజయం సాధించడం లేదా నిలకడగా విఫలమవడం విద్యార్థుల వ్యక్తిగత ఆత్మగౌరవంపై బలమైన ప్రభావాన్ని చూపుతుంది.

**3.9 స్వేచ్ఛ అర్థ వివరణ:**

స్వేచ్ఛ అనునది నిర్భందం లేకుండా వ్యవహరించగల లేదా మార్చగల సామార్థ్యాన్ని కలిగి ఉండటం లేదా ఒకరి ప్రయోజనాలను అడ్డంకి లేకుండా నెరవెర్చడానికి శక్తి మరియు వనరులను కలిగి ఉండటం అని అర్థం. స్వాతంత్ర్యం తరచుగా స్వేచ్ఛ మరియు స్వయం ప్రతిపత్తితో తమ స్వంత చట్టాలను తనకు తానుగా ఇవ్వడం అనే అర్థంలో ముడిపడి ఉంటుంది. ముఖ్యంగా ఛార్లెస్ టేలర్ స్వేచ్ఛ యొక్క సానుకూల మరియు ప్రతికూల సిద్ధాంతాలను వేరుచేసే సమస్యలలో ఒకదానిని పరిష్కరిస్తాడు. ప్రతికూల స్వేచ్ఛ అనునది రాజకీయ తత్వశాస్త్రంలో తరచుగా ఉపయోగించే ఒక భావన. స్వేచ్ఛ అనగా బాహ్య అడ్డంకులు లేకుండా తాను కోరుకున్నది చేయగల సామార్థ్యం అనే భావన. వ్యక్తిగత స్వీయ సాక్షాత్కారం యొక్క ప్రాముఖ్యతను తగ్గించడానికి ఈ భావన చాలా సరళమైనదిగా ఉపయోగించబడుతుంది. సానుకూల స్వేచ్ఛ అనునది ఒకరి ప్రయోజనాలను నేరవేర్చగల సామర్థ్యం.

**3.10 స్వేచ్ఛ యొక్క భావన:**

నాగరిక సమాజంలో వ్యక్తి స్వేచ్ఛకు పరిమితులు ఏమిటి? అపరిమితమైన వాక్ స్వాతంత్ర్యాన్ని సహించాలా? బలవంతం ఎప్పుడు ఆమోదయోగ్యమైనది? అన్ని చట్టాలు స్వేచ్ఛకు అడ్డంకులుగా ఉన్నాయా, లేదా వాటిని సాధించే పరిస్థితి ఉన్నదా? మనం కొన్ని పర్యాయాలు ప్రజలను స్వేచ్ఛగా ఉండమని బలవంతం చేయాలా లేదా అది వైరుధ్యమా? ఇలాంటివి తీవ్రమై ప్రశ్నలు. తత్త్వవేత్తలు సౌకర్యవంతమైన చేతులు కుర్చీలలో ఉండి ఆలోచించడానికి అవి కేవలం వైరూప్య పజిల్స్ కాదు. అవి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడానికి సిద్ధంగా ఉన్న సమస్యల రకాలు. ముఖ్యంగా వీరు వాటిని విస్మరించడానికి ఎందుకున్నప్పటికి, ఇతర వ్యక్తులు ఈ ప్రశ్నలకు సమాధానమిచ్చే విధానం మీ జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. కనీసం ప్లేటో కాలం నుండి తత్త్వవేత్తలు వాటికి సమాధానాలను ముందుకు తెచ్చారుసమాజయంలో జీవించాలంటే అన్ని రకాల సహకారం అవసరం. సాధారణంగా దీని అర్థం ఇతరుల ప్రయోజనాలకు అనుగుణంగా మన స్వార్థపూరిత కోరికలను అరికట్టడం. ఇది మానవ పరిస్థికి సంబంధించిన అంశం. మన యొక్క కోరికలు తరచూ విభేదిస్తున్నందున, మనం చేసే పనులపై ఎలాంటి పరిమితులు విధించని సమాజంలో మనం జీవించడం అసాధ్యం. మన చర్యల వలన ఎవరు ప్రభావితమైన మన ఇష్టానుసారం ఏదైనా చేయడానికి మనందరికి పూర్తి హక్కు ఉండాలని వాదించడం అసంబద్ధం.

స్వేచ్ఛ అనే పదం శక్తివంతమైన భావావేశ శక్తిని కలిగి ఉంటుంది, అనగా బలమైన భావోద్వేగాలను రేకెత్తించే శక్తిని కలిగి ఉంటుంది. దీని యొక్క అర్థాలు దాదాపుగా సానుకూలంగా ఉంటాయి. స్వేచ్ఛ అనునది సాధారణంగా తటస్థ పదం కాదు. స్వేచ్ఛ గోప్పది మరియు విలువైనదిగా కనిపిస్తుంది. ఎవరైనా దీనిని ప్రాథమికంగా ఊహించడం కష్టం. చాలామంది వ్యక్తులు స్వేచ్ఛ లేదా స్వేచ్ఛ పేరుతో తమ జీవితాలను అర్పించారు. అయినప్పటికి, స్వేచ్ఛ అనునది చాలా భిన్నమైన మరియు కొన్ని పర్యాయాలు అనుకూల విషయాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగించబడుతుందనే వాస్తవాన్ని మనం కోల్పోకూడదు. ఒక పదం ఉపయోగించబడినందున, అది సూచించే విషయం ఒకటి ఉన్నదని అది అనుసరించదు. స్వేచ్ఛ గురించిన తాత్విక రచనను పరిశీలించినట్లయితే, స్వేచ్ఛ పేరుతో సమర్థించబడిన రాజకీయ జీవితానికి సంబంధించిన అనేక రకాల విధానాలు బహిర్గతమౌతాయి.

**3.11 ముగింపు:**

ఈ మూడు కీలక విలువలను ప్రాథమిక అవసరాలను తీర్చగల సామర్థ్యం అని కూడా అంటారు. ప్రజలందరి మనుగడకు అవసరమైన కొన్ని ప్రాథమిక అవసరాలు ఉంటాయి. అవి ఆహారం, ఆశ్రయం, ఆరోగ్యం మరియు

రక్షణను కలిగి ఉంటాయి. ఏదైనా ఆర్థిక వ్యవస్థలో వాటిలో ఏదైనా ఒకటి లేకుంటే లేదా కొరతగా ఉన్నట్లయితే అది అభివృద్ధి చెందని స్థితిని సూచిస్తుంది. అందువలన, ఆహారం, నివాసం, ఆరోగ్యం మరియు రక్షణ లేకపోవడం వలన తలెత్తే ప్రజల నిస్సహాయత మరియు దు:ఖాన్ని తొలగించడానికి సాధ్యమయ్యే ప్రయత్నాలు చేయడం ఆర్థికాభివృద్ధి మరియు ఆర్థిక కార్యకలాపాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఆత్మగౌరవం అనగా, వ్యక్తిగా ఉండటానికి, మంచి జీవితంలో రెండవ సార్వత్రిక భాగం ఆత్మగౌరవం, ఇతర వ్యక్తులు అతన్ని తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోలేరని అర్థం. ప్రతివ్యక్తికి తగిన గౌరవం మరియు తగిన హక్కు ఇవ్వాలి అని కూడా దీని అర్థం. ప్రతివ్యక్తి తన ప్రతిష్ట, గుర్తింపును కోరుకుంటాడు. అయితే ఇలాంటి విలువలన్నీ దేశం నుండి దేశానికి మరియు సమాజం నుండి సమాజానికి భిన్నంగా ఉంటాయి. దేశంలో ఆర్థికాభివృద్ధి ప్రక్రియ ప్రారంభమౌతుంది ఆదాయ పంపిణిలో అసమానతలు పెరుగుతాయని గమనించవచ్చును. ఈ విధమైన అసమానత వలన ధనికవర్గం పేదల కంటే తనను తాను ఉన్నంతగా భావిస్తుంది. అదే విధంగా ఆర్థికాభివృద్ధికి అవసరమైన మూడవ విలువ మానవ స్వేచ్ఛకు సంబంధించినది. స్వాతంత్ర్యం అనగా భౌతిక జీవన పరిస్థితుల నుండి మరియు సామాజిక దాస్యం నుండి ప్రకృతి, అజ్ఞానం, ఇతర వ్యక్తులు, కష్టాలు, సంస్థలు మరియు విశ్వాసాల నుండి విముక్తి పొందడం అని భావించాలి.

### 13.12 మాదిరి పరిక్షా ప్రశ్నలు:

1) కీలక విలువల అనగానేమి? వివరించండి?

2) స్థిరత్వం, ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛ భావనల గురించి వివరించండి?

**Dr. P. Mercy Kumari**

పాఠము - 4

# సుస్థిర అభివృద్ధి - సమ్మిళిత వృద్ధి

4.0 ఉద్దేశ్యాలు

4.1 పరిచయం

4.2 స్థిరమైన అభివృద్ధి యొక్క నిర్వచనం

4.3 సుస్థిరత యొక్క భావన

4.4 సుస్థిరత భావన అభివృద్ధి

4.5 సుస్థిరత యొక్క కొలతలు

4.6 సుస్థిర అభివృద్ధి మార్గాలు

4.6.1 స్థిరమైన అభివృద్ధి వైపు పురోగతిని కొలవగల సామార్థ్యాలు

4.6.2 స్థిరమైన నగరాల పర్యావరణ లక్షణాలు

4.6.3 భూమి వినియోగం మార్పులు - వ్యవసాయం మరియు ఆహారం

4.6.4 మినరల్స్ (ఖనిజ పదార్థాలు) మరియు వ్యర్థాలు

4.6.5 జీవవైవిధ్యం - పర్యావరణ వ్యవస్థ సేవలు

4.6.6 మానవ వినియోగం ప్రభావాల నిర్వహణ

4.7 ఆర్థిక మరియు సామాజిక అంశాలలో మెరుగుదల

4.8 సుస్థిర అభివృద్ధి గోల్స్

4.9 సమ్మిళిత వృద్ధి అర్థం

4.10 సమ్మిళిత అభివృద్ధికి సంబంధించిన అంశాలు

4.10.1 నైపుణ్యాభివృద్ధి

4.10.2 ఆర్థిక సుస్థిరత

4.10.3 సాంకేతికాభివృద్ధి

4.10.3.1 వ్యవసాయం

4.10.3.2 తయారీ రంగం

4.10.3.3 విద్య

4.11 ఆర్థిక వృద్ధి

4.12 సామాజిక అభివృద్ధి

4.13 సమ్మిళిత వృద్ధిని సాధించడంలో సవాళ్లు

4.13.1 పేదరికం

4.13.2 నిరుద్యోగం

4.13.3 వ్యవసాయరంగం అభివృద్ధి చెందకపోవడం

4.13.4 సామాజిక అభివృద్ధికి సంబంధించన సమస్యలు

4.13.5 ప్రాంతీయ అసమానతలు

4.14 సమ్మిళిత వృద్ధిని కొలిచే సూచికలు

4.14.1 సమ్మిళిత అభివృద్ధి సూచిక (IDI)

4.14.2 సామాజిక ప్రగతి సూచిక (SPI)

4.14.3 గ్లోబల్ బానిసత్వ సూచిక (GSI)

4.15 సమ్మిళిత వృద్ధిని సాధించుటకు భారతదేశం ప్రయత్నాలు.

4.15.1 మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA)

4.15.2 ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (PMEGP)

4.15.3 ముద్రాబ్యాంక్ పథకం

4.15.4 పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (DDU-GKY)

4.15.5 దిన్‌దయాళ్ అంత్యోదయ యోజన జాతీయ పట్టణ జీవనోపాదుల మిషన్ (DAY-NULM)

4.15.6 సర్వశిక్షా అభియన్ (SSA)

4.15.7 జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (NRHM)

4.15.8 స్వచ్ఛ భారత్ మిషన్

4.15.9 మిషన్ ఆయుష్మాన్

4.15.10 ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (PMJDY)

4.16 ముగింపు

4.17 మాదిరి పరిక్ష ప్రశ్నలు

4.18 ఆచూకి గ్రంథాలు

**4.0 ఉద్దేశ్యాలు :**

సమ్మిళిత వృద్ధి ఆర్థిక వ్యవస్థ మరియు ఆర్థిక వృద్ధి యొక్క స్థూల ఆర్థిక మరియు సూక్ష్మ ఆర్థిక నిర్ణయాధికారుల మధ్య ప్రత్యక్ష సంబంధాలను సూచిస్తుంది.

సమ్మిలిత వృద్ధి అనగా ఉపాధి అవకాశాలను సృష్టించే మరియు పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడే ఆర్థిక వృద్ధి.

పేదలకు ఆరోగ్యం మరియు విద్యలో అవసరమైన సేవలను పొందడం. అనగా సమాన అవకాశాలను అందించడం విద్య మరియు నైపుణ్యాభివృద్ధి ద్వారా సాధికారత కల్పించడం.

స్థిరమైన వృద్ధితో దీర్ఘకాలిక దృక్పథం.

ఆర్థిక వైవిధ్యం కోసం అన్ని రంగాలలో విస్తృతంగా విస్తరించింది.

సమ్మిళిత వృద్ధి మార్కెట్ యాక్సెస్, వనరులు మరియు వాణిజ్యం, వ్యాపారం కోసం సమాన వాతావరణానికి సంబంధించిన పెద్ద శ్రామిక శక్తిని కలిగి ఉండాలి.

సమ్మిళిత వృద్ధి అనగా ఉపాధికల్పన, ఆదాయ పంపిణి మరియు పేదల అనుకూల వృద్ధికి అనుగుణంగా ఉండే సమగ్ర విధానం.

**4.1 పరిచయం :**

స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడానికి ఒక వ్యవస్థ పరమైన సూత్రం. అలాగే మానవ ఆర్థిక వ్యవస్థలు మరియు సమాజంపై ఆధారపడిన సహజ వనరులు మరియు పర్యావరణ వ్యవస్థ సేవలను అందించడానికి సహజ వ్యవస్థల సామార్థ్యాన్ని కొనసాగించడం. సహజ వ్యవస్థ యొక్క సమగ్రత మరియు స్థిరత్వాన్ని అణగదొక్కకుండా మానవ అవసరాలను తీర్చడానికి జీవన పరిస్థితులు మరియు వనరులు ఉపయోగించబడే సమాజ స్థితి ఆశించిన ఫలితం. స్థిరమైన అభివృద్ధి అనునది 1987వ సంవత్సరంలో బ్రాట్‌ల్యాండ్ నివేదికలో భవిష్యత్తు తరాల వారి స్వంత అవసరాలను తీర్చుకునే సామార్థ్యాన్ని రాజీ పడకుండా ప్రస్తుత తరం అవసరాలను తీర్చే అభివృద్ధిగా నిర్వచించబడుతుంది. సుస్థిర అభివృద్ధి భావన పరిపక్వం చెందడంతో, భవిష్యత్ తరాల కోసం ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ వైపు దృష్టి సారించింది.

సుస్థిరమైన అభివృద్ధి అనునది సుస్థిరత యొక్క సూత్ర ప్రాయ భావనతో ముడిపడి ఉంటుంది (UNESCO) ఈ క్రింది విధంగా రెండు భావనల మధ్య వ్యత్యాసాన్ని రూపొందించింది, సుస్థిరత అనునది దీర్ఘకాలిక లక్ష్యంగా భావించబడుతుంది, అయితే స్థిరమైన అభివృద్ధి అనునది దానిని సాధించడానికి అనేక ప్రక్రియలు మరియు మార్గాలను సూచిస్తుంది. స్థిరమైన అభివృద్ధి నమూనా వివిధ మార్గాలలో విమర్శించబడినది. కొందరు దీనిని విరుద్ధమైనదిగా చూస్తారు మరియు అభివృద్ధిని స్వాభావికంగా నిలకడలేనిదిగా భావిస్తారు. మరికొందరు ఇప్పటివరకు సాధించిన పురోగతి లేకపోవడంతో నిరాశ చెందారు. స్థిరమైన అభివృద్ధికి ఆరు కేంద్ర సామర్థ్యాలు అవసరం. 1992వ సంవత్సరంలో రియోడి జనీరోలో జనిగిన ఎర్త్ సమ్మిట్‌లో ప్రారంభించబడిన రియో ప్రక్రియతో సుస్థిర అభివృద్ధి మొదట సంస్థాగతీకరించబడినది. 2015వ సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సుస్థిర అభివృద్ధి గోల్స్ (2015వ సంవత్సరం నుండి 2030వ సంవత్సరం వరకు) ఆమోదించబడినది. ప్రపంచ స్థాయిలో స్థిరమైన అభివృద్ధిని సాధించడానికి లక్ష్యాలు ఎలా సమగ్రంగా మరియు విడదీయబడవు అని వివరించింది. ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి సాధారణ అసెంబ్లి యొక్క 17 లక్ష్యాలు పేదరికం, అసమానత, వాతావరణ మార్పు, పర్యావరణ క్షీణత, శాంతి మరియు

న్యాయంతో సహా ప్రపంచ సవాళ్లను పరిష్కరిస్తాయి.

**4.2 సుస్థిరమైన అభివృద్ధి యొక్క నిర్వచనం :**

1987వ సంవత్సరంలో యునైటెట్ నేషన్స్ వరల్డ్ కమిషన్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ రిపోర్ట్ అని పిలుస్తారు. ఈ నివేదికలో స్థిరమైన అభివృద్ధి యొక్క నిర్వచనం ఉన్నది, దీనిని ప్రస్తుతం విస్తృతంగా ఉపయోగించబడుతుంది.

సుస్థిర అభివృద్ధి అనునది భవిష్యత్ తరాల వారి స్వంత అవసరాలను తీర్చుకునే సామర్ధ్యాన్ని రాజీ పడకుండా ప్రస్తుత అవసరాలను తీర్చే అభివృద్ధి.

అవసరాలు అనే భావన, ప్రత్యేకించి ప్రపంచంలోని పేదల యొక్క ముఖ్యమైన అవసరాలు, వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రస్తుత మరియు భవిషత్తు అవసరాలను, తీర్చగల పర్యావరణ సామార్ధ్యంపై సాంకేతికత మరియు సామాజిక సంస్థ యొక్క స్థితి విధించిన పరిమితుల ఆలోచన.

**4.3 సుస్థిరత యొక్క భావన :**

సుస్థిరత అనునది చాలాకాలం పాటు భూమిపై సురక్షితంగా సహజీవనం చేసే వ్యక్తుల సామార్ధ్యానికి సంబంధించిన సామాజిక లక్ష్యం. స్థిరత్వం యొక్క నిర్ధిష్ట నిర్వచనాలు అంగీకరించడం కష్టం, సుస్థిరత అనునది సాధారణంగా మూడు కోణాలు. పర్యావరణ కోణాన్ని చాలా ముఖ్యమైనదిగా పేర్కొన్నాయి. ఈ కారణంగా, రోజువారీ ఉపయోగంలో, వాతావరణ మార్పు, జీవవైవిధ్యం కోల్పోవడం, పర్యావరణ వ్యవస్థ సేవల నష్టం, భూమి క్షీణత మరియు గాలి మరియు నీటి కాలుష్యం లాంటి ప్రధాన పర్యావరణ సమస్యలను ఎదుర్కొవడంపై సుస్థిరత తరచుగా దృష్టి సారిస్తుంది. ముఖ్యంగా ప్రపంచ, జాతీయ మరియు వ్యక్తిగత భావనను ఉపయోగించవచ్చు.

**4.4 సుస్థిరత భావన అభివృద్ధి :**

17వ మరియు 18వ శతాబ్దాలలో ఐరోపాలో అభివృద్ధి చేయబడిన స్థిరమైన అటవీ నిర్వహణకు సంబంధించిన ఆలోచనలలో స్థిరమైన అభివృద్ధి దాని మూలాలను కలిగి ఉన్నది. ఇంగ్లాండ్‌లో కలప వనరుల క్షీణతపై పెరుగుతున్న అవగాహనకు ప్రతిస్పందనగా, జాన్ ఎవెలిన్ తన గ్రంథంలో సహజవనరులపై విధ్వంసకర మితిమీరిన దోపిడిని ఆపడానికి చెట్లను విత్తడం మరియు నాటడం ప్రతి భూస్వామి యొక్క జాతీయ విధిగా పరిగణించాలి. ఎవెలిన్ మరియు ఫ్రెంచ్ మంత్రి జీన్ బాప్టెస్ట్ కోల్బర్ట్ ఆలోచనల ఆధారంగా వాన్ కార్లోవిట్జ్ స్థిరమైన దిగుబడి కోసం అడవులను నిర్వహించే భావనను అభివృద్ధి చేశాడు వీరి ప్రభావం చివరికి అటవీ శాస్త్ర అభివృద్ధికి దారి తీసింది. ఇది, అమెరికా అటవీ సర్వీస్ యొక్క మొదటి అధిపతి అయిన రిఫోర్డ్ పిన్‌చాట్ లాంటి వ్యక్తులను ప్రభావితం చేసింది. అటవీ నిర్వహణలో అతని విధానం వనరులను తెలివిగా ఉపయోగించాలనే ఆలోచనతో నడపబడినది మరియు పర్యావరణ అభివృద్ధిలో భూమి నీతి ప్రభావవంతమైన ఆల్డ్ లియో పోల్డ్ 1960వ సంవత్సరంలో ఉద్యమం ప్రాధానమైనది.

1962వ సంవత్సరంలో రాచెల్ కార్సన్ యొక్క సైలెంట్ స్ప్రింగ్ ప్రచురణ తరువాత, అభివృద్ధి చెందుతున్న పర్యావరణ ఉద్యమం ఆర్ధికవృద్ధి మరియు పర్యావరణ క్షీణత మధ్య సంబంధాన్ని దృష్టిని ఆకర్షించింది.

1966లో కెన్నెత్ E. బౌల్డింగ్, తన ప్రభావవంతమైన గ్రంథంలో ది ఎకనామిక్స్, ఆఫ్ ది కమింగ్ స్పేస్‌షిప్ ఎర్త్‌లో, ఆర్ధిక వ్యవస్థ దాని పరిమిత వనరులతో పర్యావరణ వ్యవస్థకు సరిపోయే అవసరాన్ని గుర్తించారు.

1980వ సంవత్సరంలో అంతర్జాతీయ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ ప్రపంచ పరిరక్షణ వ్యూహాన్ని ప్రచురించింది. ఇందులో ప్రపంచ ప్రాధాన్యతగా స్థిరమైన అభివృద్ధికి సంబంధించిన మొదటి సూచనలలో ఒకటి సుస్థిర అభివృద్ధి అనే పదాన్ని ప్రవేశపెట్టింది.

**4.5 సుస్థిరత యొక్క కొలతలు** (Dimensions) :

సుస్థిర అభివృద్ధిని మూడు కోణాలను పిల్లర్ (స్తంభాలు), డొమైన్‌లు, అంశాలు, గోళాలు మరియు ప్రపంచీకరణ మొదలగునవి అని కూడా పిలుస్తారు) వీటిని ముఖ్యంగా పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ మరియు సమాజం అంటారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం వెడ్డింగ్ కేక్ నమూనా, ఇది సమూహ వృత్తం రేఖా చిత్రం వలే ఉంటుంది. ఇందులో పర్యావరణ పరిమాణం లేదా వ్యవస్థ ఇతర రెండు కోణాలకు ఆధారం స్థిరత్వం యొక్క మూడు విభిన్న ప్రాంతాలు సాధారణంగా వేరు చేయబడతాయి. పర్యావరణం, సామాజిక వ్యవస్థ మరియు ఆర్థిక వృద్ధిలో ఈ భావన కోసం అనేక పదాలు వాడుకలో ఉన్నాయి. అవి పిల్లర్స్, కోణాలు, దృక్కోణాలు, కారకాలు లేదా లక్ష్యాలు మొదలగున్నవి కానీ విటిన్నింటి అర్థం ఒకటే. ఈ మూడు కోణాల నమూనా యొక్క ఆవిర్భావం కొన్ని సైద్ధాంతిక పునాదులను కలిగి ఉన్నది.

**4.6 సుస్థిర అభివృద్ధి మార్గాలు** :

స్థిరమైన అభివృద్ధిని విజయవంతంగా కొనసాగించేందుకు ఆరు పరస్పర ఆధారిత సామార్థ్యాలు అవసరమని భావించారు. వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**4.6.1 స్థిరమైన అభివృద్ధి వైపు పురోగతిని కొలవగల సామార్థ్యాలు** :

ఒక తరం నుండి మరోక తరం మధ్యగల ఈక్విటిని ప్రోత్సాహించాలి ముఖ్యంగా షాక్‌లు మరియు ఆశ్చర్యాలకు అనుగుణంగా, వ్యవస్థను మరింత స్థిరమైన అభివృద్ధి మార్గాలలోకి మార్చడం, స్థిరత్వం కోసం చర్యతో జ్ఞానాన్ని లింక్ చేయడం మరియు ప్రజలందరు కలిసి పనిచేయడానికి అనుమతించే పాలన ఏర్పాట్లను రూపొందించడం.

**4.6.2 స్థిరమైన నగరాల పర్యావరణ లక్షణాలు** :

స్థిరమైన నగరం అనునది పట్టణ కేంద్రం, ఇది పట్టణ ప్రణాళిక మరియు నిర్వహణ ద్వారా పర్యావరణ ప్రభావాన్ని, మెరుగుపరుస్తుంది. పర్యావరణ నగరం యొక్క నిర్వచనం ప్రకారం, పార్కులు మరియు పచ్చని ప్రదేశాలు, సౌరశక్తితో పనిచేసే భవనాలు, పైకప్పు తోటలు మరియు కార్ల కంటే ఎక్కువ పాదచారులు మరియు సైకిళ్లతో కూడిన నగరాన్ని ఊహించుకోండి. ఇది భవిషత్తు కలకాదు. పచ్చటి పట్టణ పర్యావరణ వ్యవస్థలు మరియు మెరుగైన పర్యావరణ నిర్వహణ వైపు స్మార్ట్ నగరాలు చురుకుగా కదులుతున్నాయి.

పర్యావరణ స్థిరత్వం అనునది సహజ పర్యావరణానికి సంబంధించినది మరియు అది ఎలా భరిస్తుంది, విభిన్నంగా మరియు ఉత్పాదకంగా ఉంటుంది. సహజ వనరులు పర్యావరణం నుండి ఉద్భవించినందున గాలి, నీరు మరియు వాతావరణం యొక్క స్థితి ప్రత్యేక ఆందోళన కలిగిస్తుంది. పర్యావరణ సుస్థిరతకు సమాజం యొక్క జీవన సహాయక వ్యవస్థలను సంరక్షిస్తు మానవ అవసరాలను సంరక్షిస్తూ మానవ అవసరాలను తీర్చడానికి కార్యకలాపాలను రూపొందించడం అవసరం. ఉదాహరణకు, నీటిని నిలకడగా ఉపయోగించడం - పునరుత్పాదక శక్తి మరియు స్థిరమైన పదార్థాల సరఫరాలను ఉపయోగించడం. సహజ మూలధనం తిరిగి భర్తీ చేయగలిగే దానికంటే వేగంగా ఉపయోగించబడినప్పుడు నిలకడలేని పరిస్థితి ఏర్పడుతుంది. మానవ కార్యకలాపాలు ప్రకృతి వనరులను సహజంగా తిరిగి నింపగలిగే రేటుతో మాత్రమే ఉపయోగించాలి.

**4.6.3 భూమి వినియోగం మార్పులు - వ్యవసాయం మరియు ఆహారం** :

వ్యవసాయం యొక్క పర్యావరణ ప్రభావం పారిశ్రామిక వ్యవసాయం మరియు, వ్యవసాయ వ్యాపారంతో ముడిపడి ఉన్న పర్యావరణ సమస్యలు ఇప్పుడు స్థిరమైన వ్యాపార పద్ధతులు లాంటి విధానాల ద్వారా

పరిష్కరించబడుతున్నాయి. అటవీ నిర్మూలన, స్థిరమైన అటవీ నిర్వహణ మరియు అటవీ నిర్మోలనను తగ్గించడం లాంటివి అత్యంత వ్యయంతో కూడుకున్న వాతావరణ మార్పుల ఉపశమన ఎంపికలు. వివిధ ఆహార విధానాల యొక్క పర్యావరణ ప్రభావాలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి, వీటిలో వినియోగించే జంతు మరియు మొక్కల ఆహారాల నిష్పత్తి మరియు ఆహార ఉత్పత్తి విధానం ఉన్నాయి.

**4.6.4 మినరల్స్ (ఖనిజ పదార్థాలు) మరియు వ్యర్థాలు :**

ప్రపంచ జనాభా మరియు సంపద పెరిగినందున, వివిధ పదార్థాల వినియోగ పరిమాణం, వైవిధ్యం మరియు రవాణా దూరం పెరిగింది. ముడి పదార్థాలు, ఖనిజాలు, సింథటిక్ రసాయనాలు, తయారు చేసిన ఉత్పత్తులు, ఆహారం, జీవులు మరియు వ్యర్థాలు ఉన్నాయి. 2050వ సంవత్సరం నాటికి సహజ వనరుల వినియోగం రేటు నుండి ఆర్థిక వృద్ధి రేటును విడదీయకపోతే మానవాళి సంవత్సరానికి 140 బిలియన్ టన్నుల ఖనిజాలు, శిలాజ ఇంధనాలు మరియు బయోమాస్ వినియోగించుకోవచ్చని అంచనా. అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు సంవత్సరానికి సగటున 16 టన్నుల తలసరి కీలక వనరులను వినియోగిస్తారు, కొన్ని అభివృద్ధి చెందిన దేశాలలో ప్రతివ్యక్తికి 40 లేదా అంతకంటే ఎక్కువ టన్నుల వరకు వనరుల వినియోగ స్థాయిలు స్థిరంగా ఉండే అవకాశం కంటే ఎక్కువగా ఉంటాయి. దీనితో పోల్చి చూస్తే, నేడు భారతదేశంలో సగటు వ్యక్తి సంవత్సరానికి నాలుగు టన్నులు వినియోగిస్తున్నాడు.

ఖనిజాల యొక్క స్థిరమైన ఉపయోగం డిమెటీరియలైజేషన్ ఆలోచనను లక్ష్యంగా చేసుకుంది. పదార్థాల యొక్క సరళ మార్గాన్ని వృత్తాకార మెటిరియల్ ప్రవాహంగా మార్చడం, ఇది ప్రకృతిలో సైక్లింగ్ మరియు వ్యర్థాల పునర్వినియోగం లాంటి వాటిని వీలైనంత ఎక్కువగా తిరిగి ఉపయోగిస్తుంది. పారిశ్రామిక జీవావరణ శాస్త్రం, పర్యావరణ రూపకల్పన ఆలోచనల ద్వారా డీమెటీరియలైజేషన్ ప్రోత్సాహించబడినది. ఈ ఆలోచనా విధానం వృత్తాకర ఆర్థిక వ్యవస్థ భావనలో వ్యక్తికరించడినది, ఇది పునర్వినియోగం, భాగస్వామ్యం, మరమ్మత్తు, పునరుద్ధరణ, పునర్మాణం మరియు రీసైక్లింగ్‌ని ఉపయోగించి క్లోజ్ టాప్ వ్యవస్థను రూపొందించడం, వనరుల ఇన్‌పుట్‌ల వినియోగాన్ని తగ్గించడం మరియు వ్యర్థాలు, కాలుష్యం, కార్బన్ ఉద్గారాలను సృష్టించడం, విద్యుత్తు వాహనాలను నిర్మించడం లాంటివి స్థిరమైన అభివృద్ధి రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన మార్గాలలో ఒకటి, పునర్వినియోగ శక్తిని ఉపయోగించడం మరియు వ్యర్థాలను తగ్గించడం లాంటివి స్థిరమైన అభివృద్ధిలో ఒక దృక్పధాన్ని అందించాయి.

**4.6.5 జీవవైవిధ్యం - పర్యావరణ వ్యవస్థ సేవలు :**

2019వ సంవత్సరంలో జీవవైవిధ్యం మరియు పర్యావరణ వ్యవస్థ సేవలను సంబంధించిన అతిపెద్ద, అత్యంత సమగ్రమైన అధ్యయనం యొక్క విధాన రూపకర్తల సారాంశాన్ని జీవవైవిధ్యం మరియు పర్యావరణ వ్యవస్థ సేవలపై ఇంటర్ ప్రభుత్వ సైన్స్ విధానం ప్లాట్‌ఫారమ్ ప్రచురించింది. మానవ నాగరికతలో స్థిరమైన వ్యవసాయం, వినియోగం మరియు వ్యర్థాలలో తగ్గింపులు మరియు సహకార నీటి నిర్వహణతో సహా పరివర్తనాత్మక మార్పు అవసరమని సిఫార్సు చేసింది. ముఖ్యంగా క్షీణిస్తున్న మన జీవవైవిధ్యం రేటును తగ్గించడానికి అదనపు వ్యూహాలను అందిస్తుంది. సహజ పర్యావరణ వ్యవస్థలు, అగ్ని మరియు నేల నిర్వహణ, భూమికోసం పోటిని తగ్గించడం లాంటివి మన పర్యావరణంపై సానుకూల ప్రబావాలను సృష్టించగలవని మరియు స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని నివేదిక సూచిస్తుంది.

**4.6.6 మానవ వినియోగం ప్రభావాల నిర్వహణ :**

వ్యర్థాల ఉత్పత్తి, ఒక వ్యక్తికి రోజుకు కిలో గ్రాములలో కొలుస్తారు, ఒక సమాజం లేదా మొత్తం మానవజాతి

యొక్క పర్యావరణ ప్రభావం జనాభా మరియు ప్రతివ్యక్తి యొక్క ప్రభావం రెండింటిపై ఆధారపడి ఉంటుంది, ఇది ఏ వనరులు ఉపయోగపడుతున్నాయి, ఆ వనరులు పునరుత్పాదకమైనవి కాదా మరియు సాపేక్షంగా మానవ కార్యకలాపాల స్థాయిపై ఆధారపడి ఉంటుంది. ప్రమేయం ఉన్న పర్యావరణ వ్యవస్థల మోసే సామర్థ్యం వరకు. వ్యవసాయం, తయారీ మరియు పరిశ్రమల లాంటి ఆర్థిక రంగాల నుండి పని సంస్థలు, గృహాలు మరియు వ్యక్తుల వినియోగ విధానాలు మరియు వ్యక్తిగత వస్తువులు, సేవల వనరుల డిమాండ్ వరకు అనేక ప్రమాణాలలో జాగ్రత్తగా వనరుల నిర్వహణను అన్వయించవచ్చు.

పర్యావరణంపై ప్రత్యక్ష మానవ ప్రభావాల యొక్క అంతర్లీన డ్రైవర్ మానవ వినియోగం. తక్కువ వినియోగించడమే కాకుండా ఉత్పత్తి, వినియోగం మరియు పారవేయడం యొక్క పూర్తి చక్రాన్ని మరింత స్థిరంగా చేయడం ద్వారా ఈ ప్రభావం తగ్గుతుంది. వ్యక్తిగత జీవనశైలి ఎంపికలు మరియు గృహ విధానాల ప్రభావాలతో ప్రారంభించి, నిర్దిష్ట వస్తువులు మరియు సేవల వనరుల డిమాండ్, ఆర్థిక ప్రభావం, జాతీయం ద్వారా వినియోగ గొలుసు ద్వారా వస్తువులు మరియు సేవల వినియోగాన్ని అన్ని ప్రమాణాలతో విశ్లేషించవచ్చు మరియు నిర్వహించవచ్చు

### 4.7 ఆర్థిక మరియు సామాజిక అంశాలలో మెరుగుదల :

కార్పోరేట్ స్థిరత్వం మరియు స్థిరమైన వ్యాపారం, గ్రామీణ పేదరికం మరియు అధిక దోపిడి కారణంగా పర్యావరణ వనరులను సహజ మూలధనంగా పిలిచే ముఖ్యమైన ఆర్థిక ఆస్తులుగా పరిగణించాలని సూచించబడినది. ఆర్థికాభివృద్ధికి సాంప్రదాయకంగా స్థూల దేశీయోత్పత్తిలో పెరుదల అవసరం. అపరిమిత వ్యక్తిగత మరియు GDP వృద్ధి యొక్క ఈ నమూనా ముగిసిపోవచ్చు. స్థిరమైన అభివృద్ధి అనునది చాలామందికి జీవన నాణ్యతలో మెరుగుదలలవ కలిగి ఉంటుంది కానీ వనరుల వినియోగంలో తగ్గుదల అవసరం కావచ్చు. వృద్ధి సాధారణంగా సామాజిక సంక్షేమం పై పర్యావరణం చూపే ప్రత్యక్ష ప్రభావాన్ని విస్మరిస్తుంది, అయితే అభివృద్ధి దానిని పరిగణనలోకి తీసుకుంటుంది.

1999వ సంవత్సరం నుండి ప్రపంచ బ్యాంక్ అధ్యయనం నిజమైన పొదుపు సిద్ధాంతం ఆధారంగా విధాన రూపకర్తలు స్థిరత్వాన్ని పెంచడానికి అనేక సాధ్యమైన జోక్యాలను కలిగి ఉన్నాయి. 2002వ సంవత్సరంలో ఒక మెటా సమీక్ష పర్యావరణ మరియు ఆర్థిక విలువలను పరిశీలించింది మరియు ఆచరణలో సుస్థిరత విధానాలు ఏవి పొందవచ్చే దానిపై ఖచ్చితమైన అవగాహన లేకపోవడాన్ని గుర్తించింది. ప్రపంచంలో అనేక ప్రాంతాలలో సహజ మూలధనం యొక్క క్షీణతకు జ్ఞానం, తయారీ మరియు మానవ మూలధనం భర్తీ చేయలేదని 2007వ సంవత్సరంలో ఒక అధ్యాయనం నిర్ధారించింది.

ప్రపంచ వ్యాపార కౌన్సిల్ ఫర్ సుస్థిర అభివృద్ధి 2021వ సంవత్సరంలో విజన్ 2050 డాక్యుమెంట్‌ను ప్రచురించింది. ప్రపంచానికి అవసరమైన పరివర్తనలను వ్యాపారం ఎలా నడిపించగలదు. 2050వ సంవత్సరం నాటికి గ్రహాల సరిహద్దులలో 9 బిలియన్ల కంటె ఎక్కువ ప్రజలు చక్కగా జీవించగలిగే ప్రపంచాన్ని మేము ఊహించుకుంటున్నాము అని విజన్ 2050 ప్రకటించింది.

### 4.8 సుస్థిర అభివృద్ధి గోల్స్ :

సుస్థిర అభివృద్ధి గోల్స్ (SDG's) లేదా గ్లోబల్ గోల్స్ అనునవి ప్రస్తుతం మరియు భవిషత్తులో ప్రజలు మరియు గ్రహం కోసం శాంతి మరియు శ్రేయస్సు కోసం భాగస్వామ్య బ్లూప్రింట్ వలే రూపొందించబడిన '17' ఇంటర్ లింక్డ్ లక్ష్యాల సమాహారం. SDGలు, పేదరికం లేదు, సున్నా ఆకలి, మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, స్వచ్ఛమైన నీరు మరియు స్వచ్ఛమైన శక్తి, మంచి పని మరియు ఆర్థికవృద్ధి, పరిశ్రమ,

ఆవిష్కరణ మరియు మౌళిక సదుపాయాలు, తగ్గిన అసమానతలు, స్థిరమైన నగారాలు వాతావరణ చర్య, నీటి క్రింద జీవితం, భూమిపై జీవితం, శాంతి, న్యాయం మరియు బలమైన సంస్థలు లక్ష్యాల కోసం భాగస్వామ్యాలు, SDGలు వాటి కేంద్రంలో స్థిరత్వాన్ని ఉంచడం ద్వారా స్థిరమైన అభివృద్ధి యొక్క పరస్పర అనుసంధానమైన పర్యావరణ, సామాజిక మరియు ఆర్థిక అంశాలను నొక్కి చెబుతాయి.

SDGలు 2015వ సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి సాధారణ అసెంబ్లీ ద్వారా 2015 అభివృద్ధి అజెండాలో భాగంగా రూపొందించబడినాయి, ఇది ఆ సంవత్సరం ముగిసిన మిలీనియం అభివృద్ధి గోల్స్‌ను విజయవంతం చేయడానికి భవిష్యత్ ప్రపంచ అభివృద్ధి ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి ప్రయత్నించింది. అది అధికారికంగా వ్యక్తీకరించబడినాయి మరియు 2030 ఎజెండా అని పిలువబడే ఐక్యరాజ్య సమితి సాధారణ అసెంబ్లి రిజల్యూషన్‌లో ఆమోదించబడినాయి, దీనిని వ్యావహారికంగా ఎజెండా 2030 అని పిలుస్తారు. అదేవిధంగా 06-07-2017న, ప్రతి లక్ష్యానికి నిర్దిష్ట లక్ష్యాలను గుర్తిస్తుంది. పురోగతిని కొలవడానికి సూచికలను అందించే తీర్మానాలను SDGలు మరింత క్రియాశీలం చేయబడ్డాయి. చాలా లక్ష్యాలను 2030 నాటికి సాధించాలి.

### 4.9 సమ్మిళిత వృద్ధి అర్థం :

సమ్మిళిత వృద్ధి అనునది ఆర్థికవృద్ధి, ఇది సమాజంలో చాలావరకు పంపిణి చేయబడుతుంది, మరియు అందరికీ అవకాశాలను సృష్టిస్తుంది. సమ్మిళిత వృద్ధిని మరియు దానికి సంబంధిచిన సవాళ్లను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు మరియు మానవ శ్రేయస్సు మరియు శ్రేయస్సుపై దాని ప్రభావాల కారణంగా సమిళిత వృద్ధి భావన ఆర్థిక అభివృద్ధికి కీలకంగా మారింది. సమ్మిళిత వృద్ధి అనునది సమగ్రత మరియు స్థిరత్వం యొక్క లక్ష్యాలను చేరుకోవడానికి ఉద్దేశించబడినది. సమ్మిళిత వృద్ధి అనునది కేవలం నినాదం కాకూడదని, సుస్థిర అభివృద్ధికి ప్రాథమిక చోదక శక్తి అని మాజీ రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ పేర్కొన్నారు. సమ్మిళిత వృద్ధి అనునది పేదరికం తగ్గింపు మరియు స్థిరత్వానికి అవసరమైన మరియు కీలకమైన పరిస్థితి అయిన పర్యావరణ అనుకూల ఆర్థిక వ్యవస్థపై దృష్టి పెడుతుంది.

### 4.10 సమ్మిళిత వృద్ధికి సంబంధించిన అంశాలు :

సమ్మిళిత వృద్ధికి సంబంధించిన అంశాలను ఈ క్రింది రీతిలో వివరించవచ్చును. అవి:

#### 4.10.1 నైపుణ్యాభివృద్ధి :

పనిచేసే వయస్సు జనాభా యొక్క ఉపాధి, అలాగే వారి ఆరోగ్యం, విద్య, వృత్తి శిక్షణ మరియ నైపుణ్యాలు, జనాభా వయస్సు వారి విభజనను సంగ్రహించడంలో పాత్ర పోషిస్తాయి. ఇందులో నైపుణ్యాభివృద్ధి కీలకం. నైపుణ్యాభివృద్ధికి సంబంధించి భారతదేశం రెండు ముఖ్యమైన అడ్డంకులను ఎదుర్కొంటుంది. అవి:

నైపుణ్యం కలిగిన శ్రామికుల కొరత.

సంప్రదాయబద్ధంగా చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కరువయ్యాయి.

ఆర్థిక సర్వే 2017వ సంవత్సరం ప్రకారం, భారతదేశంలోని యువకులలో దాదాపు 30.0శాతం మంది నిరుద్యోగులు అదే విధంగా, UNICF 2019వ సంవత్సరం ప్రకారం, 2030వ సంవత్సరంలో కనీసం 47.0 శాతం మంది బారతీయ కౌమార దశలో ఉపాధికి అవసరమైన విద్య మరియు నైపుణ్యాలు లేవు.

#### 4.10.2 ఆర్థిక సుస్థిరత :

ఆర్థిక సుస్థిరత అనునది అట్టడుగు జనాభాకు ఆర్థిక సేవలకు చవకైన యాక్సెస్ ఉండేలా చేసే ప్రక్రియ

సమ్మిళిత వృద్ధి ఆర్థిక చేరిక చాలా అవసరం ఎందుకంటే ఇది పొదుపు సంస్కృతిని ప్రోత్సహిస్తుంది, అదే విధంగా ఆర్థిక చక్రం పురోగతి యొక్క సద్గుణ చక్రాన్ని ప్రారంభిస్తుంది.

**4.10.3 సాంకేతికాభివృద్ధి :**

ప్రపంచం నాల్గవ పారిశ్రామిక విప్లవానికి శరవేగంగా చేరువవుతుంది. ఈ సాంకేతిక పురోగతులు ఎలా అమల చేయబడతాయనే దానిపై ఆధారపడి, అవి అసమానతను తగ్గించగల లేదా మరింత దిగజార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సాంకేతిక పరిజ్ఞానం యొక్క అపరిమితమైన అవకాశాలను ఉపయోగించుకునేలా ప్రభుత్వం డిజిటల్ ఇండియా మిషన్ లాంటి అనేక కార్యక్రమాలను చేపట్టింది. సాంకేతికత ఇతర సమస్యలపై పోరాటంలో కూడా సహాయపడుతుంది. వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**4.10.3.1 వ్యవసాయం :**

రైతు నుండి వినియోగదారునికి వ్యవసాయ విలువ గొలుసు యొక్క సామర్థ్యాన్ని మరియు పోటి తత్వాని మెరుగుపరచడానికి ఆధునిక సాంకేతికత సహయపడుతుంది.

**4.10.3.2 తయార రంగం :**

సాంకేతికత పెట్టుబడి, ముడి పదార్థాలను పొందడం, భూమిని పొందడం మరియు వినియోగదారుడు మార్కెట్‌తో కనెక్షన్‌లను ఏర్పాటు చేయడం లాంటి సమస్యలను నిర్వహించగలదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వలననే GST సాధ్యమైనది.

**4.10.3.3 విద్య :**

వినూత్న డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించి నూతన రకాల ఎంచుకునే మరియు పిల్ లెర్నింగ్‌ని సృష్టించవచ్చు, ఇవి శిక్షకులను మరియు మోంటార్‌లకు యాక్సెస్‌ను అందిస్తాయి, అదే సమయంలో సంబంధిత డేటాను కూడా నిజ సమయంలో అందిస్తాయి. ఆరోగ్య సంబంధిత సాంకేతికతలు, ప్రజారోగ్య సేవలను అందించే విధానాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

**4.11 ఆర్థిక వృద్ధి :**

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో భారతదేశం ఒకటి. అయితే, భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం చక్రియ మరియు నిర్మాణాత్మక సమస్యల కారణంగా మందగిస్తుంది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి "5 ట్రిలియన్' డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండాలనే, భారతదేశ లక్ష్యం దేశంలో అసమానతను తగ్గించడానికి, సామాజిక వ్యయాన్ని విస్తరించడానికి మరియు ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలను అందించడానికి సహాయపడుతుంది.

**4.12 సామాజిక అభివృద్ధి :**

సామాజిక అభివృద్ధిలో SC, ST, OBC, మైనారిటీలు, మహిళలు మరియు లింగమార్పిడి వ్యక్తులు లాంటి అన్ని అట్టడుగు వర్గాలకు సాధికారత ఉంటుంది. ఆసుపత్రులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో ప్రాథమిక సంరక్షణ లాంటి సామాజిక సంస్థలను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా సాధికారతను సాధించవచ్చు. అదేవిధంగా సామాజిక నిర్మాణాలలో పెట్టుబడి స్థూల దేశియోత్పతి (MPI)ని (ఆర్థిక ఉద్దీపన ద్వారా) ఉత్తేజపరచడమే కాకుండా భవిషత్తు కోసం ఆరోగ్యకరమైన మరియు సమర్థవంతమైన శ్రామికశక్తిని తయారు చేస్తుంది.

### 4.13 సమ్మిళిత వృద్ధిని సాధించడంలో సవాళ్లు :

సమ్మిళిత వృద్ధిని సాధించుటలో ఎదుర్కొనే ప్రధానమైన సవాళ్ళను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

#### 4.13.1 పేదరికం :

2018వ సంవత్సరంలో బహుమితీయ పేదరిక సూచిక (MPI) ప్రకారం, భారతదేశం 2005-06 వ సంవత్సరం నుండి 2015-16 సంవత్సరాల మధ్య 271 మిలియన్ల ప్రజలను పేదరికం నుండి బయటకు తరలించింది. పేద ప్రాంతాలు, సమూహాలు మరియు బాలబాలికలు పేదరికంతో సమస్యలను ఎదుర్కొంటున్నారు. జాతీయ స్థాయిలో పేదల అనుకూల ధోరణిని స్పష్టంగా ప్రదర్శిస్తుంది. అపారమైన విజయాలు సాధించబడినప్పటికి, 373 మిలియన్ల భారతీయులు తీవ్రమైన పేదరికంతో బాదపడుతున్నారు. అదే విధంగా జనాభాలో 08.8 శాతం ప్రజలు తీవ్రమైన బహుమితియ పేదరికం (MPI)లో జీవిస్తున్నారు. అయితే 19.3 శాతం ప్రజలు బహుమితియ పేదరికానికి గురి అవుతున్నారు.

#### 4.13.2 నిరుద్యోగం :

NSSO యొక్క పిరియాటిక్ లేబర్ ఫోర్స్ సర్వే (PLFS) ప్రకారం, పట్టణ శ్రామిక శక్తి యొక్క నిరుద్యోగం రేటు 07.8 శాతం కాగా, గ్రామీణ శ్రామికశక్తి రేటు 05.3 శాతంగా ఉన్నది, దేశం మొత్తం నిరుద్యోగిత రేటు 06.1 శాతానికి చేరుకున్నది. నిరక్షరాస్యత మరియు వ్యవసాయంపై అధికంగా ఆదారపడటం వలన, భారతదేశ ఉపాధి నాణ్యత మరియు పరిమాణం తక్కువగా ఉన్నది. నాణ్యమైన ఉపాధి లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది ఎందుకంటే దాదాపు 90.0 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలు అనధికారిక రంగంలో పనిచేయుచున్నారు మరియు విరందరు సామాజిక భద్రత పరిధిలోకి రారు.

#### 4.13.3 వ్యవసాయ రంగం అభివృద్ధి చెందకపోవడం :

భారతదేశంలో వ్యవసాయరంగంలో దాదాపు 44.0 శాతం మంది ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నది, అయినప్పటికి ఇది దేశ స్థూల దేశియోత్పత్తిలో 16.5 శాతం మాత్రమే ఉన్నది, దీని ఫలితంగా విస్తృత పేదరికం ఏర్పడినది. వ్యవసాయరంగంలో కొన్ని సమస్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

తలసరి భూమి లభ్యత తగ్గిపోతున్నది.

కార్మికుల ఉత్పాదకత తక్కువగా ఉంటుంది.

వాతావరణ మార్పులు, నేల క్షీణత మరియు నీటి కొరత ఫలితంగా వ్యవసాయ దిగుబడులు తగ్గుతున్నాయి.

ప్రాంతాలు మరియు పంటల మధ్య పెరుగుదల వ్యత్యాసాలు.

#### 4.13.4 సామాజిక అభివృద్ధికి సంబంధించిన సమస్యలు :

ప్రాంతీయ, సామాజిక మరియు లింగ బేదాలు ముఖ్యమైనవి. ప్రభుత్వ వ్యయం, ముఖ్యంగా ఆరోగ్యం, మరియు విద్యలో, తక్కువ స్థాయిలో మరియు నెమ్మదిగా పెరుగుతుంది. పంపిణి విధానంలో పేలవమైన నాణ్యత, SC, ST, OBC మరియు ముస్లింలు చాలా తక్కువ సామాజిక సూచికలను కలిగి ఉన్నారు. అదే విధంగా బాలల పోషకాహార లోపం - గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో భారతదేశం 102వ స్థానంలో ఉన్నది.

#### 4.13.5 ప్రాంతీయ అసమానతలు :

భారతదేశం యొక్క ప్రాంతీయ విభేదాల ఆందోళనకు ప్రధాన మూలం. కుల వ్యవస్థ, సంపద అంతరం

మరియు ఇతర అంశాలు, ప్రాంతీయ అసమానతలకు దోహదపడతాయి. ఫలితంగా కొన్ని సమూహాలు ఇతరులకన్నా ఎక్కువ అధికారాలను పొందే సమాజం ఏర్పడుతుంది. ప్రాంతీయ అసమానత సమస్యలలో కొన్ని ప్రధానమైనవి.

దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రం కేరళ, ఇక్కడ అక్షరాస్యత రేటు 93.1 శాతం, అయినప్పటికి బీహార్ అక్షరాస్యత రేటు 63.82 శాతం మాత్రమే. తలసరి ఆదాయం ఏకంగా గోవా మొదటిస్థానంలో ఉన్నది అదేవిధంగా బీహార్ తలసరి ఆదాయంలో చివరిస్థానంలో ఉన్నది.

**4.14 సమ్మిళిత వృద్ధిని కొలిచే సూచికలు :**

సమ్మిళిత వృద్ధిని కొలిచే సూచికలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**4.14.1 సమ్మిళిత అభివృద్ధి సూచిక (IDI) :**

సమ్మిళిత అభివృద్ధి సూచిక (IDI)ని ప్రపంచ ఆర్థిక ఫోరమ్ (WEF) సంకలనం చేసింది. సమ్మిళిత అభివృద్ధి సూచిక అనునది చాలామంది ప్రజలు తమ దేశ వృద్ధిని స్థూల దేశియోత్పత్తి (GDP)పై కాకుండా వారి జీవన ప్రమాణాలపై ఆధారపడి ఉంటుందనే ఆలోచనపై ఆధారపడి ఉంటుంది. అదేవిదంగా, ఈ మూడు పారామితుల ఆధారంగా అసమానత యొక్క కోలమానాన్ని ఇస్తుంది, వృద్ధి మరియు అభివృద్ధి చేరిక మరియు ఇంటర్ జనరేషన్ ఈక్విటి మరియు స్థిరత్వం పై ఆధారపడి ఉంటుంది.

**4.14.2 సామాజిక ప్రగతి సూచిక (SPI) :**

ఇది సామాజిక మరియు పర్యావరణ సూచికల యొక్క సమగ్ర సూచిక. ప్రాథమిక మానవ అవసరాలు, శ్రేయస్సు యొక్క పునాది మరియు అవకాశాలు. సామాజిక ప్రగతి సూచిక (SPI) వ్యయం చేసిన డబ్బు ఎంత సమర్థతతో ఉపయోగించబడుతున్నదో కూడా పరిగణనలోకి తీసుకుంటుంది.

**4.14.3 గ్లోబల్ బానిసత్వం సూచిక (GSI) :**

గ్లోబల్ బానిసత్వ సూచిక (GSI) దీనిని వాక్ ఫ్రి ఫౌండేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా విడుదల చేసింది. ఆధునిక బానిసత్వం అనగా ఒక వ్యక్తి మరోక వ్యక్తి యొక్క స్వేచ్ఛను తీసివేసిన పరిస్థితి, వారి శరీరాన్ని నియంత్రించడం తద్వారా వారు దోపిడికి గురి అవుతారు. ఆధునిక బానిసత్వానికి కారణమయ్యే కారకాలు హక్కుల లేమి, భౌతిక భద్రత లేకపోవడం, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు ఆహారం మొదలైన అవసరాలకు మరియు వలసల విధానం మొదలగున్నవి.

**4.15 సమ్మిళిత వృద్ధిని సాధించుటకు భారతదేశం ప్రయత్నాలు :**

సమ్మిళిత వృద్ధిని పరిష్కరించే బహుళ పదాలతో ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. వాటిలో ప్రధానమైన వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**4.15.1 మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ చట్టం (MGNREGA) :**

(MGNREGA) ని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (MNREGA) అని కూడా అంటారు. దీనిని 25-08-2005వ సంవత్సరంలో రూపొందించబడిన (MGNREGA) ద్వార 100 రోజుల ఉపాధి హామిని అందిస్తుంది. చట్టబద్ధమైన కనీస వేతనంతో పబ్లిక్ వర్క్ సంబంధిత నైపుణ్యం లేని మాన్యువల్ పనిచేయడానికి ఇష్టపడే ఏదైనా గ్రామీణ కుటుంబానికి చెందిన పెద్దలకు ఆర్థిక సంవత్సరంలో పని కల్పిస్తారు. గ్రామీణాభివృద్ధి మంత్రత్వ శాఖ, భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఈ పథకాన్ని అమలు చేస్తుంది.

**4.15.2 ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం** (PMEGP) :

జాతీయ స్థాయిలో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తున్న ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ (KVIC) ద్వారా (PMEGY) పథకం అమలు చేయబడుతుంది. రాష్ట్రస్థాయిలో, ఈ పథకం రాష్ట్రస్దాయిలో రాష్ట్ర ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ డైరెక్టరేట్‌లు, రాష్ట్ర ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డులు (KVIBలు), జిల్లాస్థాయిలో జిల్లా పరిశ్రమల బోర్డులు (DICలు) మరియు బ్యాంకుల ద్వారా అమలు చేయబడుతుంది. అటువంటి సందర్భాలలో KVICలు ప్రభుత్వ రాయితీలను నియమించబడిన బ్యాంకుల ద్వారా చివరికి లబ్ధిదారులు లేదా వ్యాపారవేత్తలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలోకి పంపుతుంది.

**4.15.3 ముద్రా బ్యాంక్ పథకం** :

ప్రధానమంత్రి ముద్రా యోజన (PMMY) అనునది 2015వ సంవత్సరంలో కార్పోరేట్, వ్యవసాయేతర చిన్న మరియు సూక్ష్మ పరిశ్రమలకు రూ.10 లక్షల వరకు రుణాలను అందించడానికి ప్రారంభించబడిన పథకం. ఈ రుణాలు PMMY క్రింద ముద్రా రుణాలుగా వర్గీకరించబడతాయి. ఈ రుణాలను వాణిజ్య బ్యాంకులు, RRBలు, SIDBIలు, సూక్ష్మ ఆర్థిక సంస్థలు మరియు బ్యాంకింగ్ యోతర ఆర్థిక సహాయ సంస్థలు (NBFCలు) అందిస్తాయి.

**4.15.4 పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన** (DDU-GKY) :

పేద గ్రామీణ యువతకు నైపుణ్యం కల్పించడం మరియు వారికి సాధారణ నెలవారీ వేతనాలు లేదా కనీస వేతనాలు కంటే అధికంగా ఉద్యోగాలు కల్పించడం దీని లక్ష్యం. గ్రామీణ జీవనోపాదిని ప్రోత్సాహించడానికి ప్రయత్నిస్తున్న భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క కార్యక్రమాల సమూహాలలో ఇది ఒకటి. ఇది జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM) లో ఒకభాగం. పేదరిక నిర్మూలన మిషన్ ఆజీవిక. స్థిరమైన ఉపాధిని అందించడం ద్వారా నైపుణ్యం సాధించడానికి సిద్ధంగా ఉన్న 55 మిలియన్లకు పైగా పేదగ్రామీణ యువతకు ఈ పథకం ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ పథకం పేదరికాన్ని తగ్గించే సామార్థ్యం నుండి, ప్రాముఖ్యతను పొందింది. ఇది ప్రధానమంత్రి "మేక్ ఇన్ ఇండియా" ప్రచారానికి ప్రధాన సహకారం అందించేలా రూపొందించబడినది.

**4.15.5 దిన్‌దయాళ్ అంతోదయ యోజన - జాతీయ పట్టణ జీవనోపాదుల మిషన్** (DAY-NULM) :

పట్టణ నిరాశ్రయులైన వారికి దశల వారీగా అవసరమైన సేవలతో కూడిన ఆశ్రయాలను అందించడం ఈ మిషన్ యొక్క లక్ష్యం. అంతేకాకుండా, అభివృద్ధి చెందుతున్న మార్కెట్ అవకాశాలను యాక్సెస్ చేయడానికి పట్టణ విధి వ్యాపారులకు తగిన స్థలాలు, సంస్థాగత రుణం, సామాజిక భద్రత మరియు నైపుణ్యాలను యాక్సెస్ చేయడం ద్వారా పట్టణ వీధి వ్యాపారుల జీవనోపాధి సమస్యలను కూడా ఈ మిషన్ పరిష్కరిస్తుంది.

**4.15.6 సర్వశిక్షా అభియన్** (SSA) :

సర్వశిక్షా అభియన్ (SSA) అనునది భారతదేశ రాజ్యాంగంలోని 86వ రాజ్యాంగ సవరణ ద్వారా బాలబాలికలకు ఉచిత మరియు నిర్భంద విద్యను అందించడం ద్వారా నిర్దేశించబడిన కాలపరిమితిలో ప్రాథమిక విద్య (UEE) యొక్క సార్వత్రికీకరణను సాధించడానికి భారత ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమం. 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు వర్గం వారికి ప్రాథమిక హక్కుగా విద్యను అందించడం లక్ష్యం.

**4.15.7 జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్** (NRHM) :

భారతదేశంలో గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా బలహీన వర్గాలకు అందుబాటులో ఉండే, సరసమైన మరియు నాణ్యమైన గ్రామీణ ఆరోగ్య మిషన్ (NRHM) ప్రారంభించారు.

**4.15.8 స్వచ్ఛ భారత్ మిషన్ :**

స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా బహిరంగ మల విసర్జన రహిత ప్రవర్తనలు కొనసాగేలా, ఎవరూ వెనుకంజ వేయకుండా, ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా, మిషన్ (SBMG) యొక్క తదుపరి దశ II అనగా ODF వైపు కదులుతున్నది. స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీన్) యొక్క రెండవ దశలో ODF ప్లస్ కార్యకలాపాలు ODF ప్రవర్తనలను బలోపేతం చేస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో ఘన మరియు ద్రవ వ్యర్థాల సురక్షిత నిర్వహణ కోసం జోక్యాలను అందించడంపై దృష్టి సారిస్తాయి.

**4.15.9 మిషన్ ఆయుష్మాన్ :**

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ABDM) దేశంలోని సమికృత డిజిటల్ ఆరోగ్య అవస్థాపన సౌకర్యాలకు మద్దతు ఇవ్వడానికి అవసరమైన వెన్నెముకను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇది డిజిటల్ హైవేల ద్వారా హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్ లోని వివిధ వాటాదారుల మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేస్తుంది.

**4.15.10 ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (PMJDY) :**

ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (PMJDY) అనునది ఆర్థిక సేవలు, ప్రాథమిక పొదుపు, డిపాజిట్ ఖాతాలు, చెల్లింపులు, క్రెడిట్, బీమా, పెన్షన్ మొదలగునవి సరసమైన పద్ధతిలో అందుబాటులో ఉండేలా ఆర్థిక చేరిక కోసం జాతీయ మిషన్. ఈ పథకం క్రింద ఇతర ఖాతాలేని వారు ఏదైనా బ్యాంక్ బ్రాంచ్ లేదా బిజినెస్ కరస్పాండెంట్ (బ్యాంక్‌మిత్ర) అవుట్‌లెట్‌లో ప్రాథమిక పొదుపు బ్యాంక్ డిపాజిట్ ఖాతాను తెరవవచ్చును.

**4.16 ముగింపు :**

సమ్మిళిత వృద్ధి భావన యొక్క లక్ష్యం ఎంచుకున్న సూచికల ఆధారంగా సిఫార్సులను పొందడం, తద్వారా గరిష్ట సంఖ్యలో సామాజిక ఆర్థిక సమూహాలు దేశం యొక్క ఆర్థిక పురోగతి నుండి ప్రయోజనం పొందవచ్చు. ఒకవైపు చోరవ స్థూల దేశీయోత్పత్తి (GDP) తలసరి కంటే ప్రత్యామ్నాయ సంక్షేమ చర్యలపై సుదీర్ఘ చర్చను కొనసాగిస్తుంది. మరోవైపు వృద్ధి మరియు పంపిణి మధ్య సంబంధాలపై చర్చ పుంజుకుంటుంది. ముఖ్యంగా సాంప్రదాయ సమ్మిళిత వృద్ధి భావనలు వృద్ధి సందర్భంలో తక్కువగా పొందుపరచబడినాయి. ముఖ్యంగా సమ్మిళిత వృద్ధి సూచికలు ఫలితాలపై దృష్టి పెడతాయి. అదనంగా, ఫలితం చలంకాల సరఫరా వైపు సూచికలతో మిళితం చేయబడతాయి. అందువలన సాంప్రదాయ భావనలను కార్మిక, విద్య మరియు మూలధన వృద్ధి కారకాలపై దృష్టి సారించి సంస్థ ఆధారిత సమిష్టి వృద్ధి అకౌంటింగ్‌గా మరింత అభివృద్ధి చేయాలి. అదేవిధంగా ఆర్థిక వృద్ధి యొక్క ప్రయోజనాలు మరియు అప్రయోజనాలపై చర్చగత కొంతకాలంగా ఒక కోణంలో జరుగుచున్నది.

సమ్మిళిత వృద్ధి లక్ష్యాన్ని సమర్థవంతంగా గ్రహించడంలో ప్రభుత్వ సామర్థ్యం లేదా అసమర్థత సమాజం సమానమైనదా కాదా అని నిర్ణయిస్తుంది. ఇది సమాజం అంతటా న్యాయమైన పద్ధతిలో పంపిణి చేయబడుతుంది మరియు అందరికి అవకాశాలను సృష్టిస్తుంది. ఆర్థికవృద్ధి సాధించే మార్గంలో నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పురోగతి, ఆర్థిక చేరిక మరియు ఆర్థిక వృద్ధి లాంటి మాధ్యమాలు ఉండవచ్చు. సమగ్ర సమాజాన్ని సాధించడంలో అడ్డంకులు, వ్యవసాయ వెనుకబాటు తనం, నిరుద్యోగం, ప్రాంతీయాసమానతలు మరియు పేదరికం లాంటి అంశాలను కలిగి ఉంటుంది. ప్రపంచ ఆర్థిక ఫోరమ్ యొక్క సమ్మిళిత వృద్ధి సూచిక కలుపుకొని అభివృద్ధి చెందుతున్న 74 దేశాలలో భారతదేశం 62వ స్థానంలో ఉన్నది. భారతదేశం '5' ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి దాని మార్గంలో బాగానే ఉన్నప్పటికి, ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల మాదిరిగానే భారతదేశంలో ఆర్థిక అసమానతలు ఇప్పటికీ

వాస్తవం. సమాజంలో అన్ని వర్గాల వారికి ఒకస్థాయి ప్లేయింగ్ హిల్డ్ ఉండేలా ప్రభుత్వం సంక్షేమ చర్యలు చేపట్టాలి. మరీ ముఖ్యంగా, కోవిడ్-19 వలన సమాజంలో ముందుగా ఉన్న అసమానతలను, ప్రత్యేకించి అసంఘటిత రంగంలో మరింత దిగజారింది. ముఖ్యంగా దీర్ఘకాలిక స్థిరమైన మరియు సమ్మిళిత సమాజం యొక్క దృష్టిని సాధించడానికి, ప్రభుత్వ, ప్రైవేట్ మరియు సామాజిక రంగం బాగా సమన్వయంతో పనిచేయడం చాలా కీలకమని నమ్ముతారు.

**4.17 మాదిరి పరిక్ష ప్రశ్నలు :**

(I) వ్యాసరూప ప్రశ్నలు:-

1. సుస్థిర అభివృద్ధి మరియు సమ్మిళిత వృద్ధి అనగానేమి? వివరించండి?
2. సమ్మిళిత వృద్ధి అనగానేమి? సమ్మిళిత వృద్ధి మార్గాలను వివరించండి?
3. సమ్మిళిత వృద్ధి అనగానేమి, సమ్మిళిత వృద్ధికి సంబంధించిన అంశాలను వివరించండి.
4. సమ్మిళిత వృద్ధిని సాధించుటకు భారతదేశ ప్రయత్నాలను వివరించాలి?

**4.18 ఆచూచిక గ్రంథాలు :**


1. సెర్రా, వాలెరీ (2021). యున్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ఫ్రేమ్‌వర్క్, హౌటు అచీవ్ ఇన్‌క్లూజివ్ గ్రోత్. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి ప్రెస్. పేజి. 1-31.
2. రానియెరి, రాఫెల్, రాయోన్, రాక్సెల్ అల్మేడా (2013). సమ్మిళిత వృద్ధి: బిల్డింగ్ ఆఫ్ ఎ కాన్సెప్ట్. బ్రెజిల్. అంతర్జాతీయ పాలసీ సెంటల్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్.
3. ఆనంద్, రాహుల్ (2013). ఇక్లూజివ్ గ్రోత్ రీవిజిటెడ్: మెజర్‌మెంట్ అండ్ ఎవల్యూషన్, సెంటర్ ఫర్ ఎకనామిక్ పాలసీ రీసెర్చ్.
4. ఎలెనా లండ్‌స్ట్రోమ్ (2009). సమ్మిళిత వృద్ధి అనగానేమి? ప్రపంచ బ్యాంక్.
5. అనురాధ, PS; గనేషన్, G (2010). సుస్థిర అభివృద్ధి మరియు సమ్మిళిత వృద్ధి మైక్రోఫైనాన్స్ ద్వారా భారతదేవంలో వృద్ధి. ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫైనాన్స్ 4(10). పేజీలు 3-7.
6. చక్రవర్తి, K.C. (2010). సమ్మిళిత వృద్ధి: ఆర్థిక రంగం పాత్ర. RBI బులెటిన్ , 64(12), 2425-2443.


**Dr. P. Mercy Kumari**

పాఠం - 5

# అభివృద్ధి చెందుతున్న దేశాలు

**5.1 అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలు**
**5.2 తక్కువ స్థాయి ఉత్పాదకత**
**5.3. అధిక జనాభా మరియు పరాధీనత భారం** (Dependency Burden)
**5.4. అధిక నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత**
**5.5. వ్యవసాయ రంగం మీద ప్రధానంగా ఆధారపడటం**
**5.6. ప్రాథమిక రంగ ఉత్పత్తుల ఎగుమతులపై ఆధారపడటం**
**5.7. పొదుపు పెట్టుబడుల కొరత**
**5.8. అవస్థాపనా పెట్టుబడుల కొరత**
**5.9. అసంపూర్ణ మార్కెట్లు - అసంపూర్తి సమాచారం**
**5.10. అంతర్జాతీయ సంబంధాలలో పరాధీనత, దుర్బలత్వం**
**5.11. ద్వైవిధ్యం** (Dualism)
**5.12. ముగింపు**
**5.13. స్వయం సమీక్షా ప్రశ్నలు**
**5.14. చదువదగిన గ్రంథాలు**

**5.1 అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలు**

అల్పాభివృద్ధి దేశాలను ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పేర్కొంటున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను గురించి వివిధ ఆర్థికవేత్తలు చెప్పిన అంశాలను క్రోడీకరించినట్లయితే ఈ క్రింది వాటిని అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రధాన లక్షణాలుగా పేర్కొనవచ్చు అని:

1. తక్కువ స్థాయి జీవన ప్రమాణాలు
2. తక్కువ స్థాయి ఉత్పాదకత
3. జనాభా పెరుగుదల రేట్లు ఎక్కువ, పరాధీన భారమూ
4. అధిక నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత
5. వ్యవసాయరంగం మీద అధికంగా ఆధారపడటం

దేశాలలో 64 శాతంగాను, అభివృద్ధి చెందిన దేశాలలో 99 శాతం గానూ ఉంది. తృతీయ ప్రపంచ దేశాలలో 300 మిలియన్లపైగా పిల్లలు ప్రాథమిక స్థాయిలోను, మాధ్యమిక స్థాయిలోను బడి మానివేయడం జరిగింది. ఈ దేశాలలోని 842 మిలియన్ల నిరక్షరాస్యులలో 60 శాతం పైగా మహిళలే. అంతేకాక పిల్లలకు పాఠశాలలో చెప్పే చదువు, ఇచ్చే శిక్షణ ఈ దేశాల ఆర్థికాభివృద్ధి అవసరాలకు ఏ మాత్రం సంబంధం లేనిది.

ఇంత వరకు మనం చర్చించిన విషయాల ఆధారంగా ఈ క్రింది లక్షణాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సామాన్యంగా ఉంటాయని గ్రహించవచ్చు.

1. జాతీయాదాయ స్థాయి తక్కువగా ఉండి, పెరుగుదల రేటు తక్కువగా ఉండడం

2. వాస్తవిక తలసరి ఆదాయ స్థాయి తక్కువగా ఉండటం, అనేక దేశాల్లో దాని పెరుగుదల రేటు స్తంభించటం

3. ఆదాయ అసమానతలు తీవ్రంగా ఉండటం - పై స్థాయిలోని 20 శాతం మంది జనాభా క్రింది స్థాయిలోని 40 శాతం కంటే 5 లేక 10 రెట్లు ఆదాయం పొందటం

4. పై కారణంగా తృతీయ ప్రపంచ దేశాలలో అధిక శాతం నిరపేక్ష పేదరికంలో మ్రగ్గటం. సుమారుగా రెండు బిలియన్ల మంది 370 డాలర్ల కంటే తక్కువ వార్షికాదాయంతో బ్రతుకులు వెళ్ళదీయటం

5. ప్రజానీకంలో ఎక్కువ శాతం మంది అనారోగ్యం, పౌష్టికాహార లోపం, కృశింప చేసే వ్యాధులు, అధిక శిశు మరణాల రేట్లతో బాధపడటం

6. అక్షరాస్యతా శాతం తక్కువగా ఉండటం, మధ్యలో బడి మానివేసే వారి రేటు ఎక్కువగా ఉండటం, విద్యా సౌకర్యాల లేమి, సంబంధం లేని, పనికి రాని విషయాలతో కూడిన పాఠ్య ప్రణాళికలు

ఈ ఆరు లక్షణాల మధ్య ఉండే పరస్పర సంబంధం పేదరికం, అజ్ఞానం, అనారోగ్యాల వ్యాప్తిని బలపరచటమేకాక వీటిని శాశ్వతీకరిస్తుంది.

### 5.2 తక్కువ స్థాయి ఉత్పాదకత

అభివృద్ధి చెందుతున్న దేశాలలో శ్రామిక ఉత్పాదకత స్థాయి, అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే చాలా తక్కువ. ఇందుకు తగిన పూరక ఉత్పత్తి కారకాలు(complementary factors) లేకపోవడమో లేక తగినంతగా లేకపోవటమో కారణంగా చెప్పుకోవచ్చు. అంటే భౌతిక మూలధనం, సమర్థవంతమైన యాజమాన్య, నిర్వహణా పద్ధతులను పూరక ఉత్పత్తి కారకాలుగా గుర్తించవచ్చు. వీటితో పాటు అనేక ఇతర అంశాలు కూడా ఉత్పాదకతను ప్రభావితం చేస్తాయి. కార్మికుల, యాజమాన్యం దృక్పథాలు ముఖ్యంగా ప్రయోగం చెయ్యటానికి ఆవిష్కరణలు సాధించటానికి ఆసక్తి, అభ్యుదయేచ్ఛ శారీరక శ్రమ, అధికారం, దోపిడీల పట్ల ఉండే అభిప్రాయాలు ముఖ్యమైనవి. అట్లాగే నిర్వహణా పద్ధతులు ఉత్పాదకత పెంచేందుకు చేపట్టేవ్యవస్థాపరమైన చర్యలు కూడా ప్రధానమైనవే. అలాగే తక్కువ ఆదాయ స్థాయికి తక్కువ ఉత్పాదకతకు మధ్య సహ సంబంధం ఎక్కువగా ఉంటుంది. పౌష్టికాహార లోపం వలన, తగినంత ఆహారం లేకపోవడం వలన - పిల్లల మానసిక శారీరక పెరుగుదల వయసుకు తగినట్లు ఉండదు. వీరు శ్రామికులు అయ్యాక వీరి ఉత్పాదకత మీద వాటి ప్రభావం ఉంటుంది. చేసే పనిలో అలసత్వం కారణంగాను, రోజు వారీ పని ఒత్తిడిని తట్టుకోవటానికి కావలసిన భౌతిక, మానసిక సామర్థ్యం లేకపోవటం వలననూ ఉత్పాదకత తక్కువగా ఉంటుంది.

కనుక తక్కువ జీవన స్థాయి, తక్కువ ఉత్పాదకత ఒక దాన్ని మరొకటి బలపరచేవిగా ఉంటాయి. అల్పాభివృద్ధికి కారణంగాను, అల్పాభివృద్ధి ప్రకటితమయ్యే అంశాలుగాను ఉంటాయి. గున్నార్ మిర్డాల్ తన సిద్ధాంతమైన 'వర్తులాకార సంచిత సకారణత్వం' (circular cumulative casusation) లో తక్కువ జీవన స్థాయికి, తక్కువ ఉత్పాదకతకు మధ్య ఉన్న ఒక దాన్ని మరొకటి బలపర్చుకునే చర్యను గురించి వివరిస్తాడు. అటువంటి చర్యలు అల్పాభివృద్ధికి కారణం అవుతాయని సోదాహరణంగా నిరూపించారు.

### 5.3. అధిక జనాభా మరియు పరాధీనత భారం (Dependency Burden)

ప్రపంచ జనాభాలో 4/5 వ వంతు అభివృద్ధి చెందుతున్న దేశాలలోనూ, 1/5 వ వంతు అభివృద్ధి చెందిన దేశాలలోనూ ఉన్నారు. అంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు అధిక జనాభాతో భాద పడుతున్నాయన మాట. జనన మరణ రేట్లు రెండూ అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య పరస్పరం భిన్నంగా ఉంటాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనన రేట్లు చాలా ఎక్కువగా అంటే ప్రతి వెయ్యికి 30 నుండి 40 వరకూ ఉంటాయి. అదే అభివృద్ధి చెందిన దేశాలలో అందులో సగం కంటే తక్కువగా ఉంటాయి. ప్రతి వెయ్యికి 20 కంటే తక్కువ జనన రేట్లు ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాలు చాలా తక్కువ.

కాని జనన రేట్లు అంతకంటే ఎక్కువ ఉన్న అభివృద్ధి చెందిన దేశం కనపడదు.

మచ్చుకైనా మరణ రేట్లు కూడా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఎక్కువే. అయితే ఇటీవలి కాలంలో మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావటం వలన, అంటు వ్యాధులను కొంతవరకు నియంత్రించినందు వలన మరణ రేట్లలో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య వ్యత్యాసం బాగా తగ్గింది. అందువలన చైనాను మినహాయిస్తే మిగిలిన తృతీయ ప్రపంచ దేశాల జనాభా పెరుగుదల రేటు సగటున 2 శాతం ఉంది. చైనాలో 2.3 శాతంగా ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా పెరుగుదల రేటు సగటున 0.5 శాతం మాత్రమే.

జనన రేట్లు ఎక్కువగా ఉండటం వలన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనాభాలో 15 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారు 40 శాతంగా ఉన్నారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో 15 సంవత్సరాల లోపు వారు 20 శాతం కంటే మించిలేరు. కనుక అభివృద్ధి చెందుతున్న దేశాలలో పనిచేస్తున్నవారు, అభివృద్ధి చెందిన దేశాలలో పనిచేస్తున్న వారి కంటే రెట్టింపు మంది పోషణ భారాన్ని భరించవలసి ఉంటుంది.. అయితే 65 సంవత్సరాలు పై బడిన వారి శాతం అభివృద్ధి చెందిన దేశాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోల్చితే చాలా ఎక్కువగా ఉంటుంది. 15 సంవత్సరాలలోపు వారిని 65 సంవత్సరాల పై బడ్డ వారిని, 15-64 సంవత్సరాల మధ్య వారు పోషించవలసి ఉంటుంది. దీనినే ఆర్థిక పరాధీన భారం (Economic Dependency Burden) గా పిలుస్తారు. ఈ ఆర్థిక పరాధీన భారం అభివృద్ధి చెందుతున్న దేశాలలో 45 శాతంగా ఉంటుంది. తృతీయ ప్రపంచ దేశాలు అధిక జనన రేట్లతో పాటు, అత్యధిక ఆర్థిక పరాధీనతా భారంతో కూడా బాధపడుతూ ఉంటాయి.

### 5.4. అధిక నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత

ఈ దేశాల్లో జీవన ప్రమాణ స్థాయి తక్కువగా ఉండటానికి ముఖ్య కారణం లభ్యమయ్యే శ్రామిక శక్తిని పూర్తిగా వినియోగించుకోలేక పోవటమే. అల్ప ఉద్యోగిత రూపంలోనూ, బహిరంగ నిరుద్యోగిత రూపంలోనూ ఇది వ్యక్తీకరణ అవుతుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పనిచేస్తున్న వారికి వారు చేయగలిగినంత కాలంకంటే తక్కువగానే చేయటాన్ని లేదా వి దొరకటాన్ని అల్ప ఉద్యోగితా అని చెప్పవచ్చు. పనిచేయటానికి సమర్థత ఉండి పనిచేయటానికి ఉత్సుకత చూపిస్తున్నా పని దొరకక పోవటం నిరుద్యోగితగా చెప్పవచ్చు. వీటికి తోడు ప్రచ్ఛన్న నిరుద్యోగిత కూడా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువగా ఉంటుంది.

బహిరంగ నిరుద్యోగితా రేట్లు అభివృద్ధి చెందుతున్న దేశాలలో 8 నుండి 15 శాతం వరకు ఉంటాయి. 15-24 సంవత్సరాల మధ్య విద్యార్హతలు ఉన్న వారిలో బహిరంగ నిరుద్యోగితా రేట్లు పై సగటు రేటుకు రెట్టింపు ఉంటుంది. అల్ప ఉద్యోగితా రేటును, ప్రచ్ఛన్న నిరుద్యోగితా రేటును, బహిరంగ నిరుద్యోగితా రేటుకు కలిపితే శ్రామిక శక్తిలో 35 శాతం మేర వినియోగం జరగటం లేదని అధ్యయనాలు తెలియ చేస్తున్నాయి. ఈ దేశాల జనన రేట్లను కూడా పరిగణనలోకి తీసుకుంటే శ్రామికుల సప్లై ఈ దేశాల్లో రాబోయే కొద్ది సంవత్సరాలలో విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. వారందరికీ ఉపాధి సౌకర్యాలు కల్పించటం ఈ దేశాల ముందున్న పెద్ద సవాలు. పట్టణ ప్రాంతాలకు, గ్రామీణ ప్రాంతాల నుండి ఉపాధి అవకాశాలను వెదుక్కుంటూ పెద్ద పెట్టున వలసలు పెరుగుతున్నాయి. దానితో పట్టణ ప్రాంతాలలో శ్రామికుల సప్లై సంవత్సరానికి 5 నుండి 7 శాతం మేర పెరుగుతున్నది. కాని పెరుగుతున్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగితలను ఎదుర్కొనటానికి, చదువుకున్న నిరుద్యోగులలో పెరుగుతున్న నిరాశ, నిస్పృహలను నివారించటానికి చేపడుతున్న చర్యలు ఈ సమస్యలను పరిష్కరించలేకపోతున్నాయి.

### 5.5. వ్యవసాయ రంగం మీద ప్రధానంగా ఆధారపడటం

అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనాభాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగం మీదే ప్రధానంగా ఆధారపడి గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తుంటారు. ఈ దేశాలలో సగటున 65 శాతం మంది గ్రామప్రాంతాలలో ఉంటే, అభివృద్ధి చెందిన దేశాలలో కేవలం 27 శాతం మంది మాత్రమే గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్నారు. శ్రామికులలో 58 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగంలో ఉంటే, అభివృద్ధి చెందిన దేశాలలో శ్రామికులలో కేవలం 5 శాతం మందే

వ్యవసాయరంగంలో ఉన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా 3 శాతం ఉంటే అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయ రంగం వాటా 15 శాతంగా ఉంటున్నది. ఉత్పాదకతా రేట్లు చాలా తక్కువగా ఉంటాయి. ఆధునిక, సాంకేతిక విజ్ఞాన కొరత, ఆధునిక పనిముట్లు, ర పనిముట్లు, యంత్రాలు అందుబాటులో లేకపోవటం ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఉత్పాదకతను పెంచటానికి, భూమి మీద పెట్టుబడులు పెట్టటానికి అనువైన భూ.. విధానాలు (Land Tenure System) అనుసరించకపోవటము కూడా ఉత్పాదకతో రేట్లు తక్కువ ఉండటానికి కారణం అవుతున్నాయి. చాలా దేశాలలో సగటు కమతాల విస్తీర్ణం ఒకటి నుండి మూడు హెక్టార్ల లోపే ఉంటుంది. ఇంత తక్కువ విస్తీర్ణం గల కనుతాలతో హెక్టారుకు పది లేక పదిహేను మందిని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పోషించటం దుర్లభం అవుతుంది.

### 5.6. ప్రాథమిక రంగ ఉత్పత్తుల ఎగుమతులపై ఆధారపడటం

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అనేకం ప్రాథమిక వస్తూత్పత్తి మీదే ఆధారపడ్డాయి. సహజంగానే వాటి ఎగుమతులు కూడా ప్రాథమిక రంగానికి సంబంధించినవై ఉంటాయి. పెట్రోలియం ఎగుమతి చేసే దేశాలను మినహాయిస్తే ఆసియాయేతర అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులలో 70 శాతం ప్రాథమిక రంగ ఉత్పత్తులే. కేవలం కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలే పారిశ్రామిక వస్తువులను, సేవలను విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. తూర్పు ఆసియా దేశాలు సాధించిన ప్రగతి ఎగుమతుల మీద ఆధారపడ్డవే. చైనా, ఇండియా ఇటీవలి కాలంలో ఎగుమతులలో వైవిధ్యాన్ని సాధించగలిగాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రధాన ఆధారం అవి ఎగుమతి చేసే ప్రాథమిక రంగ ఉత్పత్తులే. అయితే ఈ దేశాల ఎగుమతల అభివృద్ధి రేటు, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా స్వల్పంగా ఉంది. ప్రపంచ వాణిజ్యంలో అతి తక్కువ అభివృద్ధి చెందిన దేశాల వాటా గణనీయంగా పడిపోయింది. అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల వాటా గణనీయంగా పెరిగింది. ఎగుమతుల అభివృద్ధిలో సాధించిన ప్రగతిలో 1970 దశకంతో కొన్ని OPEC దేశాలు 1980, 90వ దశకాలలో నాలుగు తూర్పు ఆసియా దేశాలు మరికొన్ని క్రొత్త పారిశ్రామికీకరణ చెందిన దేశాలు (NIC) లు ఉన్నాయి. కాని అతి తక్కువ అభివృద్ధి చెందిన చాలా దేశాలలో ఎగుమతులు గణనీయంగా పడిపోయాయి.

### 5.7. పొదుపు పెట్టుబడుల కొరత

జాతీయ తలసరి ఆదాయాలు స్వల్పంగా ఉండటం వలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికం ఎక్కువగా ఉంటుంది. కనుక ప్రజలకు పొదుపు చేసే శక్తి తక్కువగా ఉంటుంది. పొదుపు తక్కువైనందున పెట్టుబడులకు కావలసిన మూలధన కొరత ఏర్పడి ఉత్పాదకత తగ్గుతుంది. అందువలన జాతీయాదాయం పెరిగే రేటు కూడా తక్కువగా ఉంటుంది. జనాభాలో పెద్దగా మార్పు లేనపుడు తలసరి ఆదాయం కూడా తక్కువ రేటులో పెరుగుతుంది. అంటే ఈ దేశాలలోపేదరికానికి కారణం పేదరికమే అవుతుంది. ఈ విషయాన్ని సర్కే అనే ఆర్థికవేత్త వివరించాడు. మార్క్ట్ పరిమాణం పరిమితంగా ఉన్నపుడు పెట్టుబడులు పెట్టడానికి ప్రేరణ ఉండదని, మార్కెట్లు పరిమాణం ఉత్పాదకతపైన అది ఉత్పత్తిలో మూలధనం పైన ఆధారపడతాయని పేర్కొన్నారు. మూలధనం తిరిగి మార్కెటు పరిమాణంపై ఆధారపడి ఉంటుందని ఆయన భావించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు డిమాండువైపు, సప్లై వైపు పేదరికపు విషవలయాలలో చిక్కుకొని ఉంటాయని సర్కే సిద్ధాంతీకరించాడు. ఈ పేదరిక విషవలయాలను క్రింద పొందు పరుస్తున్నాం.

సప్లై దిశ




డిమాండు దిశ




**5.8. అనస్థాపనా పెట్టుబడుల కొరత :**

ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే రవాణా, విద్యుచ్ఛక్తి, ఇంధనం, నీరు, మార్కెటు, విద్య, వైజ్ఞానిక, ఆరోగ్యసౌకర్యాలు వంటి వాటిలో అవస్థాపనా పెట్టుబడులు అవసరం. అవస్థాపనా రంగంలో పెట్టుబడులు భారీగా పెట్టవలసి ఉంటుంది. ఈ పెట్టుబడులను ప్రభుత్వమే కల్పించవలసి ఉంటుంది. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవస్థాపనా సౌకర్యాల కొరత వలన అభివృద్ధి కుంటు పడుతుంది.

**5.9. అసంపూర్ణ మార్కెట్లు - అసంపూర్తి సమాచారం**

1980, 90 వ దశకాల నుండి అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు స్వేచ్ఛా వాణిజ్య విధానాలను, సరళీకృత ఆర్థిక విధానాలను తమంతటతాముగానో ప్రపంచ బ్యాంకు షరతులకు ఆదేశాలకు లోబడి అమలు చేస్తున్నాయి. అయితే ఈ విధానల వలన ప్రయోజనం పొందడానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉండాలి. అవి

1. ఒప్పందాలను అమలు పరచగలిగిన న్యాయ వ్యవస్థ అదే విధంగా ఆస్తి హక్కులకు న్యాయ సమ్మతిని ఇవ్వగలిగిన న్యాయ వ్యవస్థ
2. స్థిరమైన నమ్మకమైన జాతీయ కరెన్సీ
3. వివిధ ప్రాంతాల మధ్య వ్యాపార అభివృద్ధికి వీలుగా రవాణా, సమాచారాల వ్యయం గణనీయంగా తగ్గడం
4. వివిధ ప్రాజక్టులకు వాటి లాభదాయకత ఆధారంగా నిధులను, ఋణాలను పంపిణీ చేయగల అభివృద్ధి చెందిన బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, పరపతి మార్కెట్లు
5. ఋణ గ్రహీతల నుండి నిధులను తిరిగి రాబట్టుకునేందుకు కావలసిన నియమ నిబంధనలను అమలు చేయగలిగిన వ్యవస్థను కలిగి ఉండడం
6. వినిమయదారులకు, ఉత్పత్తిదారులకు వస్తువుల గురించి, ఉత్పత్తి కారకాల గురించి, వాటి నాణ్యత, ధరలను గురించిన విశ్వసనీయ సమాచారం లభ్యం కావడం.

అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో పైన పేర్కొన్న వ్యవస్థా పరమైన ఏర్పాట్లు లేవు. మార్కెట్లు అసంపూర్ణంగానూ, సమాచారం అసంపూర్తిగాను ఉండడాన్ని అనేక దేశాలలో గమనించవచ్చు. అసంపూర్ణ మార్కెట్లు, అసంపూర్తి సమాచారం ఆధునిక కాలంలో అల్పాభివృద్ధికి కారణమవుతున్నాయి.

**5.10. అంతర్జాతీయ సంబంధాలలో పరాధీనత, దుర్బలత్వం :**

ప్రపంచంలో రాజకీయంగాను, ఆర్థికంగాను ధనిక దేశాలదే ఆధిపత్యం. అంతర్జాతీయ ద్రవ్య సంస్థలపైన, అంతర్జాతీయ మార్కెట్ల పైన వారిదే పైచేయి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు విదేశీ పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానపు బదిలీలను, విదేశీ ధన సహాయాన్ని, ధనిక దేశాలు ప్రభావితం చేస్తుంటాయి. ఒక దేశానికి కావలసిన నిధులను, పెట్టుబడులను సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ కాకుండా ధనిక దేశాలు నిరోధించగలవు. వారి ఇష్టాను సారం వాటిని బదిలీ చేయగలవు. ఈ కారణంగా అంతర్జాతీయ సంబంధాలలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ముఖ్యంగా అతి తక్కువ అభివృద్ధి సాధించిన దేశాలు దుర్బలంగా ఉంటాయి.

ధనిక దేశాల విలువలు, దృక్పధాలు, జీవన పద్ధతులు, సంస్థలు యొక్క ప్రభావం తృతీయ ప్రపంచ దేశాల మీద బలంగా ఉంటుంది. సాంస్కృతిక, సామాజిక అస్తిత్వాన్ని భాషా వైవిధ్యాన్ని అనేక తృతీయ ప్రపంచ దేశాలు కోల్పోయే దిశలో ఉన్నాయి. తృతీయ ప్రపంచ దేశాలకు అనువుకాని రాజకీయ పాలనా వ్యవస్థ, కార్మిక సంఘాల న్యాయ వ్యవస్థ ప్రాశ్చాత్య దేశాల నమూనాలో వలస పాలనా ఫలితంగా -ఆయా దేశాలలో నెలకొని ఉన్నాయి.

**5.11. ద్వైవిధ్యం (Dualism)**

ద్వైవిధ్యం అనేది అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువగా మనకు కనిపించే లక్షణం. అభివృద్ధి చెందిన ఆధునిక రంగం వెనుక బడిన సాంప్రదాయ రంగాలు ఉంటాయి. ఈ రెండు వైరుధ్యరంగాల సమ్మేళనాన్నే ద్వైవిధ్యంగా పేర్కొనవచ్చు. ఆధునిక సాంకేతిక ఉత్పత్తులు ఆధునిక ద్రవ్య మూలధన మార్కెట్లు, అభివృద్ధి చెందిన బాంకింగ్ రంగం, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక దృక్పధంతో కూడిన వ్యక్తులు మొదటి రంగం యొక్క లక్షణాలు. వ్యవసాయ రంగంపై ఎక్కువగా ఆధారపడడం, అందులో సనాతన పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని సాగు చేయడం, సాంప్రదాయక పద్ధతులతో దృక్పధాలతో కూడిన ప్రజలు ఉండడం,

వడ్డీ వ్యాపారులపై అసంఘటిత ద్రవ్య మార్కెట్పై, వస్తు మార్పిడి పద్ధతిపై ఆధారపడడం మొదలైనవన్నీ మనం రెండవ రంగంలో గమనించవచ్చు. ఈ రంగాన్నే జీవనాధార రంగం అని కూడా అంటారు.

సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాలలో రెండు రకాల ఉత్పత్తి పద్ధతులు ఉంటాయి. సాంప్రదాయక ఉత్పత్తి పద్ధులు, ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పద్ధతులు. మొదటివి శ్రమ సాంద్రత గల ఉత్పత్తి పద్ధతులయితే రెండవవి మూలధన సాంద్రత కల ఉత్పత్తి పద్ధతులు. ఈ ఉత్పత్తి పద్ధతుల సమ్మేళనాన్నే సాంకేతిక ద్వైవిధ్యము(Technological Dualism) అంటాము. అలాగే ఈ దేశాలలో అభివృద్ధి చెందిన బ్యాంకింగ్ రంగం ఒక వైపు వడ్డీ వ్యాపారం, అసంఘటిత ద్రవ్యరంగం మరొకవైపు ఉంటాయి. ఈ మిశ్రమాన్నే ఆర్థిక ద్వైవిధ్యం (Financial Dualism) అనవచ్చు. ఈ దేశాలలో సామాజిక ద్వై విద్యం (Social Dualism) కూడా ఎక్కువగా ఉంటుంది. సాంప్రదాయాన్ని పాటించి, ఉన్న దానితో తృప్తిపడి సామాజిక కట్టుబాట్లను గౌరవించి బ్రతికేవారు ఒక వైపు, ఆధునిక దృక్పథంతో లాభాపేక్షతో ఆదాయ -సంపదలను పెంచుకునేందుకు ఏది లాభసాటో అది చేసే వారు మరొకవైపు ఉంటారు. లాభాపేక్షతో పనిచేసేవారికి మంచి చెడుల, పాప పుణ్యాల మీమాంస ఉండదు. లాభ నష్ట ప్రాతిపదిక మీదే వారి జీవన శైలి ఉంటుంది.

**5.12. ముగింపు :**

అల్పాభివృద్ధిని జాతీయ అంతర్జాతీయ ప్రక్రియగా చూడాలి. పేదరికం, తక్కువ ఉత్పాదకత, జనాభా పెరుగుదల, నిరుద్యోగిత, ప్రాథమిక రంగ ఉత్పత్తుల ఎగుమతి, అంతర్జాతీయ పరాధీనతకు దుర్బలత్వానికి అంతర్గత కారణాలతో పాటు అంతర్జాతీయ కారణాలు కూడా ప్రధానమే. ఆర్థిక సామాజికాభివృద్ధి లక్ష్యసాధన కోసం తృతీయ ప్రపంచ దేశాలుతగిన వ్యూహాన్ని రూపొందించుకోవాలి. దానితో పాటు అంతర్జాతీయ సంబంధాలలో కూడా గణనీయమైన మార్పులు రావాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలకు స్పందించే విధంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ(International Economic Order) లో తగిన మార్పులు వస్తేనే తప్ప అనేక దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళలేవు.

**5.13. స్వయం సమీక్షా ప్రశ్నలు**

1. అల్పాభివృద్ధిని నిర్వచించండి.
2. అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలు వివరించండి

**5.14. చదునదగిన గ్రంథాలు**


(1) Gunnar Myrdal : Asian Drama
(2) Gerald M. Meir : Leading Issues in Economic Development
(3) Benjiman Higgins : Economic Development
(4) Michael P. Todaro : Economic Development

పాఠము - 6

# పెట్టుబడుల ఉపసంహరణ

6.0 ఉద్దేశ్యాలు

6.1 పరిచయం

6.2 పెట్టుబడుల ఉపసంహరణ ప్రమేయాలు

6.3 పెట్టుబడుల ఉపసంహరణ అనగానేమి? అది ఎందుకు అవసరం?

6.4 పెట్టుబడుల ఉపసంహరణ - ప్రైవేటీకరణ అర్థం

6.5 పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలు

6.6 పెట్టుబడుల ఉపసంహరణ రకాలు

6.6.1 మార్కెట్ విభజనను ఏర్పాటు చేయడం

6.6.2 ఉపయోగించని ఆస్తులను వదిలించుకోవడం

6.6.3 సామాజిక మరియు చట్టపరమైన అంశాలను పరిగణలోకి తీసుకోవడం

6.6.4 మైనారిటి పెట్టుబడుల ఉపసంహరణ

6.6.5 మెజారిటి పెట్టుబడుల ఉపసంహరణ

6.6.6 వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ

6.6.7 పూర్తిస్థాయి పెట్టుబడుల ఉపసంహరణ లేదా ప్రైవేటికరణ

6.7 పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యం

6.7.1 ప్రధానమంత్రి శ్రీ. చంద్రశేఖర్ ప్రభుత్వం

6.7.2 ప్రధానమంత్రి శ్రీ. పి.వి. నరసింహారావు ప్రభుత్వం

6.7.3 ప్రధానమంత్రి శ్రీ. ఇంధ్రకుమార్ గుజ్రాల్ ప్రభుత్వం

6.7.4 ప్రధానమంత్రి శ్రీ. అటల్ బిహారి వాజ్‌పేయి ప్రభుత్వం

6.7.5 ప్రధానమంత్రి శ్రీ. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం

6.7.6 ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం

6.7.7 ప్రధామంత్రి శ్రీ. నరేంద్రమోడి ప్రభుత్వం- ప్రస్తుత స్థితి

6.8 పెట్టుబడుల ఉపసంహరణ విధానం - (DIPAM) అర్థం

6.9 పెట్టుబడుల ఉపసంహరణ పద్ధతులు

6.10 పెట్టుబడుల ఉపసంహరణ లాభాలు

6.10.1 మొండి బకాయిలు (NPA)లు ప్రభుత్వం పై భారం

6.10.2 ఇతర రంగాలలో పెట్టుబడి

6.10.3 పోటిదారులను ఎదుర్కోవడం

6.10.4 ప్రైవేట్ యాజమాన్యంలో పెరిగిన సామార్థ్యం

6.10.5 వృత్తిపరమైన నిర్వహణ మరియు తగ్గిన ప్రభుత్వ జోక్యం

6.10.6 పెట్టుబడిని ఆకర్షిస్తుంది

6.11 పెట్టుబడుల ఉపసంహరణ లోపాలు
6.11.1 పూర్తి పెట్టుబడుల ఉపసంహారణ ప్రైవేట్ గుత్తాధిపత్యానికి దారితీస్తుంది
6.11.2 స్వల్పకాలిక ఆర్థికలోటును తీర్చుటకు ఉపయోగపడుతుంది.
6.11.3 జాతీయ భద్రతా ఆందోళనలు
6.11.4 ప్రైవేట్ సంస్థల వలన ప్రభుత్వ ఆస్తులకు నష్టం
6.12 భారతదేశ పెట్టుబడుల ఉపసంహరణ 1991 నుండి 2022 వరకు
6.13 పెట్టుబడుల ఉపసంహరణ విధానంపై విమర్శ
6.14 ముగింపు
6.15 మాదిరి పరిక్షా ప్రశ్నలు
6.16 ఆచూకీ గ్రంధాలు

**6.0 ఉద్దేశ్యాలు :**

- భారతదేశంలో పెట్టుబడుల ఉపసంహారణ భారతప్రభుత్వ విదానం, దీనిలో ప్రభుత్వం ప్రభుత్వరంగఢ్డలలోని తన ఆస్తులను పాక్షికంగా లేదా పూర్తిగా ప్రవేటు రంగానికి అమ్మడం జరుగుతుంది. పెట్టుబడి ఉపసంహరణ నిర్ణయం ప్రధానంగా ఆర్థిక భారాన్ని తగ్గించడం మరియు ప్రభుత్వ లోటును తగ్గించడం కోసం చేయబడుతుంది.
- ప్రైవేటీకరణ మరియు పెట్టుబడి ఉపసంహరణ మధ్య ఉన్న ఒకే ఒక అంశం ఏమిటంటే, ప్రైవేటీకరణలో ప్రభుత్వ కంపెనిలో తన వాటాను 51.0 శాతానికి పైగా మళ్ళిస్తుంది. ఇందులో నిర్వహణ, నియంత్రణ ప్రైవేట్ రంగానికి బదిలీ చేయబడుతుంది.
- ఏదైనా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ యొక్క మెజారిటీ షేర్లను ప్రభుత్వం విక్రయించినప్పుడు ఇది వ్యూహాత్మక విక్రయం.
- పెట్టుబడి ఉపసంహరణ ద్వారా వచ్చే నిధులు ప్రభుత్వ రుణాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**6.1 పరిచయం :**

పెట్టుబడుల ఉపసంహారణ అనగా ప్రభుత్వం, పరిశ్రమ లేదా కంపెనీ విధానంలో మార్పు కోసం లేదా ప్రభుత్వాల విషయంలో కూడా పాలన మార్పు కోసం ఒత్తిడి చేయడానికి ఒక సంఘటిత ఆర్థిక బహిష్కరణను సూచిస్తుంది. దక్షిణాఫ్రికా ప్రభుత్వం వర్ణ వివక్ష విధానాన్ని రద్దు చేయమని ఒత్తిడి తెచ్చేందుకు రుపొందించిన ఒక సంఘటిత ఆర్థిక బహిష్కరణను సూచించడానికి 1980వ దశకంలో ఈ పదాన్ని మొదటిసారి USAలో ఉపయోగించారు. ముఖ్యంగా ఇరాన్, సుడాన్, ఉత్తర ఐర్లాండ్, మయన్మార్, ఇజ్రాయెల్ మరియు చైనాలను లక్ష్యంగా చేసుకొనే చర్యలకు కూడా ఈ పదం వర్తింపచేయబడుతుంది.

భారతదేశంలో పెట్టుబడుల ఉపసంహరణ భారత ప్రబుత్వ విధానం, దీనిలో ప్రభుత్వం ప్రభుత్వ రంగ ఢ్డలలోని తన ఆస్తులను పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేట్ రంగానికి బదిలీ చేస్తుంది. పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయం ప్రధానంగా ఆర్థిక భారాన్ని తగ్గించడం మరియు ప్రబుత్వ ఆదాయ లోటును తగ్గించడం కోసం చేయబడుతుంది. అదేవిధంగా ప్రైవేటీకరణ మరియు పెట్టుబడుల ఉపసంహరణ మధ్య ఉన్న ఒకేఒక అంశం ఏమిటంటే, ప్రైవేటికణలో ప్రభుత్వ కంపెనీలో తన వాటాను 51.0 శాతానికి పైగా మళ్లిస్తుంది. ఇందులో నిర్వహణ నియంత్రణ ప్రైవేట్ రంగానికి

బదిలీ చేయబడుతుంది, పెట్టుబడుల ఉపసంహరణ విషయంలో ప్రభుత్వ రంగ సంస్థలలోని పూర్తి వాటా, లేదా పాక్షికంగా ప్రైవేట్ రంగానికి అమ్మడం జరుగుతుంది.

**6.2 పెట్టుబడుల ఉపసంహరణ ప్రమేయాలు :**

- భారతదేశంలో పెట్టుబడుల ఉపసంహరణ యొక్క ప్రధాన ప్రమేయాలను ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- ప్రభుత్వ రంగంలోని అనారోగ్యంలో ఉన్న మరియు నష్టాలలో ఉన్న ప్రభుత్వరంగ యూనిట్లు (PSU)ల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి.
- ప్రభుత్వ విత్తాన్ని మెరుగుపరచడానికి ఉపయోగడుతుంది.
- పోటి మరియు మార్కెట్ క్రమశిక్షణను పరిచయం చేయడానికి ఉపయోగపడుతుంది.
- అభివృద్ధి, సామాజిక రంగ సంక్షేమానికి నిధులు సమకూర్చడం.
- యాజమాన్యం యొక్క విస్తృత వాటాను ప్రోత్సాహించడానికి ఉపయోగపడుతుంది.
- అనవసర సేవలను రాజకీయ రహితం చేయడానికి ఉపయోగపడుతుంది.

**6.3 పెట్టుబడుల ఉపసంహరణ అనగానేమి? అది ఎందుకు అవసరం? :**

పెట్టుబడి అనునది నగదును సెక్యూరిటీలు, డిబెంచర్లు, బాండ్లు లేదా ఇతర సాధనాలుగా మార్చడాన్ని సూచిస్తునప్పటికి, పెట్టుబడుల ఉపసంహరణ అనగా డబ్బు చెల్లింపులు లేదా సెక్యూరిటీలను నగదుగా మార్చటం, మరొక కోణం నుండి పెట్టుబడుల ఉపసంహరణను నగదు కోసం ఆస్తులను విక్రయించే వ్యూహంగా పేర్కొనవచ్చును. ప్రభుత్వపరంగా, పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహం అనగా ప్రభుత్వ యాజమాన్యంలోని ఆస్తులను ప్రభుత్వం విక్రయించే మార్కెట్ కార్యాచరణ అనగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో ప్రభుత్వానికి యాజమాన్య వాటా ఉ ండవచ్చు. ఇంకా, ప్రభుత్వ ఆస్తులలో ఇతర ప్రాజెక్టుల అండర్ టేకింగ్‌లు మరియు స్థిర ఆస్తులు ఉండవచ్చును. ఆర్థిక భారాన్ని తగ్గించడానికి మరియు ప్రజా అవసరాలను తీర్చడానికి డబ్బును సమీకరించడానికి ప్రభుత్వం పెట్టుబడుల ఉపసంహారణ వ్యూహాన్ని ఎంచుకుంటుంది. పెట్టుబడుల ఉపసంహరణ దేశం యొక్క దీర్ఘకాలిక వృద్ధిని గ్రహించలేదు. పెట్టుబడుల ఉపసంహరణ బహిరంగ మార్కెట్ కల ప్రభుత్వ రంగ సంస్థల (PSU) యాజమాన్యంలో ఎక్కువ వాటాను అందిస్తుంది కాబట్టి ఇది భారతదేశ సంస్థ మూలధన మార్కెట్‌కు పునాదిని ఏర్పరుస్తుంది.

**6.4 పెట్టుబడుల ఉపసంహరణ - ప్రైవేటీకరణ అర్థం :**

ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణను తరచూ ఒకేసారి ఉపయోగిస్తారు. కాని ప్రైమేటీకరణ దీనికి భిన్నం. ఇందులో ప్రభుత్వం తన కంపెనీలోని 51.0 శాతం లేదా అంతకంటే ఎక్కువ వాటాను వేరే ఏదైనా కంపెనికి అమ్మేస్తుంది. దాని వలన కంపెని యాజమాన్యం ప్రభుత్వం నుండి కొనుగోలు చేసిన వారి దగ్గరకు వెళ్ళిపోతుంది. పెట్టుబడుల ఉపసంహరణలో ప్రభుత్వం తన కంపెనిలోని కొంత వాటాను ప్రైవేట్ రంగం లేదా వేరే ఏదైనా ప్రభుత్వ కంపెనికి అమ్మేస్తుంది.

ఉత్పత్తి వ్యాపారం నుండి ప్రభుత్వాన్ని బయటకు తీసుకురావడానికి మరియు ప్రభుత్వ వస్తువులు మరియు ప్రాథమిక ప్రజాసేవలను అందించడంలో దాని ఉనికిని మరియు పనితీరును పెంచడానికి ప్రభుత్వరంగ సంస్థలో తన వాటాను విక్రయించడం లేదా లిక్విడేట్ చేయడం లక్ష్యంగా ప్రభుత్వం చేసే చర్యగా పెట్టుబడుల ఉపసంహరణ నిర్వచించబడుతుంది. అంతేకాకుండా, పెట్టుబడుల ఉపసంహారణ నుండి లభించే నిధులు ప్రజారుణాన్ని తగ్గించడంలో

సహాయపడతాయి. రుణం నుండి GDP నిష్పత్తిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

**6.5 పెట్టుబడుల ఉపసంహారణ లక్ష్యాలు :**

ఒక సంస్థపై నియంత్రణను ప్రైవేట్ రంగానికి వదులుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ఎంపిక చేయడం అనునదియ్యేలో పెట్టుబడుల ఉపసంహరణకు ఒక సాధారణ ఉదాహరణ. అధికరుణ వ్యయాలు, తగని సామర్థ్యం, రుణ సమస్యలు లేదా రాజకీయ పరిగణనలతో సహా అనేక కారణాల వలన పెట్టుబడుల ఉపసంహరణ సంభవించవచ్చును. పెట్టుబడిపై సంస్థ యొక్క రాబడిని పెంచడం పెట్టుబడుల ఉపసంహరణ యొక్క ప్రాథమిక లక్ష్యం. స్టాక్ అమ్మకాలు, ఆస్తులు, విక్రయం, స్పిన్-ఆఫ్‌లు మరియు విభజనలు అన్ని పెట్టుబడుల ఉపసంహరణకు ఉదాహరణలు. పెట్టుబడుల ఉపసంహరణ అసమర్ధమైన ఉత్పత్తి పద్ధతులు, వాడుకలో లేని సాంకేతికత మరియు ఇతర సారూప్య కారకాల ఫలితంగా కూడా సంభవిస్తుంది. సంస్థల లాభదాయకత లేకపోవడం వలన, కార్పొరేషన్ కొన్ని ప్రయత్నాలను వీడదీయడానికి లేదా స్పిన్-ఆఫ్ చేయడానికి ఎంచుకోవచ్చును. ఒక యూనిట్ నష్టపోయే అవకాశం ఉన్నదని మిగిలిన సంస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు డబ్బు మరియు యూనిట్ యొక్క వ్యాపార ప్రణాళిక పూర్తిగా కంపెనీ మొత్తం వ్యూహంతో ఉండదు. ఆ తరువాత కంపెనీ అవసరాలకు సరిపోయే వేరే పెట్టుబడిదారుడికి యూనిట్ విక్రయించవచ్చు. ఇది ఇప్పటికీ ఉన్న వ్యాపార వ్యూహానికి అనుగుణంగా సంస్థను విస్తరించడానిక ఉపయోగించే ద్రవ్యాన్ని ఉత్పత్తి చేస్తుంది. నిర్దిష్ట పరిస్థితులలో, ప్రభుత్వ చట్టాలు నిర్దిష్ట సంస్థ నుండి పెట్టుబడుల ఉపసంహరణను తప్పనిసరి చేయవచ్చు. ఒక దేశం వాణిజ్యానికి దాని విధానాన్ని సర్దుబాటు చేయవచ్చు లేదా దేశంలోకి అనుమతించే క్లిష్టమైన భాగాలు లేదా పదార్ధాల సంఖ్యను తగ్గించవచ్చును. పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని సవరించడం వలన కంపెని కార్యకలాపాలు లాభదాయకంగా మారవచ్చు. దీని వలన కంపెని యాజమాన్యంలో కొంతభాగాన్ని విక్రయించాల్సిన అవసరం ఏర్పడుతుంది.

**6.6 పెట్టుబడుల ఉపసంహరణ రకాలు :**

పెట్టుబడుల ఉపసంహరణ రకాలను ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**6.6.1 మార్కెట్ విభజనను ఏర్పాటు చేయడం :**

కార్పోరేషన్‌లోని ఇతర విభాగాలు అదే స్థాయి వనరులు మరియు వ్యయం అవసరమైనప్పటికి మరింత లాభదాయకతను సృష్టించడం కొనసాగించినప్పుడు, సంస్థ పనితీరు తక్కువగా ఉన్న దాని విభాగంలో పెట్టుబడిని నిలిపివేయాలని నిర్ణయించుకోవచ్చును. ఈ రకమైన పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళిక యొక్క లక్ష్యం కార్పోరేషన్ దృష్టిని తిరిగి కేంద్రీకరించడం విజయవంతమైన విభాగాలు దాని కార్యకలాపాలను విస్తరించడం.

**6.6.2 ఉపయోగించని ఆస్తులను వదిలించుకోవడం :**

సరిపోలని ఆస్తిని కొనుగోలు చేయడం ద్వారా సంస్థ యొక్క దీర్ఘకాలిక ప్రణాళిక రాజీపడినప్పుడు, కంపెనీ ఈ విధానాన్ని అనుసరించడం తప్ప తనకు చాలా తక్కువ ఎంపిక ఉన్న స్థితిలో ఉంటుంది. ఇటీవలే విలీనాలకు సరైన కంపెనీలు కొన్నిసార్లు తమను తాము ఉపయోగించుకునే ప్రణాళికలు లేని ఆస్తులతో కురుకుపోతున్నాయి. దాని ప్రధాన సామార్ధ్యాలపై దృష్టి పెట్టడానికి, ఒకసంస్థ నూతనంగా సంపాదించిన ఆస్తులలో పెట్టుబడిని నిలిపివేయాలని నిర్ణయించుకోవచ్చును.

**6.6.3 సామాజిక మరియు చట్టపరమైన అంశాలను పరిగణలోకి తీసుకోవడం :**

ఒక కార్పోరేషన్ నిర్దిష్ట మార్కెట్ హోల్డింగ్ అడ్డంకిని దాటితే న్యాయమైన పోటి కోసం పెట్టుబడుల ఉ

పసంహరణ అవసరం కావచ్చు. ఒక సంస్థ యొక్క మార్కెట్ హోల్డింగ్‌లు నిర్దిష్ట పరిమితిని మించి ఉంటే, సరసమైన పోటీ వాతావరణాన్ని కొనసాగించడానికి కంపెనీ తన హోల్డింగ్‌లను పెట్టుబడుల ఉపసంహరణ చేయవలసి ఉంటుంది. పర్యావరణ సమస్యల కారణంగా ఇంధన వ్యాపారాలలో పెట్టుబడిని నిలిపివేయాలని నిర్ణయించిన ఎండోమెంట్ నిధి అదనపు ఉదాహరణ కావచ్చు.

**6.6.4 మైనారిటీ పెట్టుబడుల ఉపసంహరణ :**

కంపెనీ యొక్క ప్రాథమిక వాటాదారుగా దాని స్థానాన్ని కొనసాగించడం ద్వారా, వ్యాపారంపై దాని నిర్వహణ ప్రభావాన్ని ఉంచాలని ప్రభుత్వం భావిస్తుంది. ఎందుకంటే ప్రభుత్వరంగం వ్యాపారాలు ప్రజలకు ప్రయోజనాలను ముందుకు తీసుకువెళ్ళడానికి ఈ వ్యాపార విధానాలపై ప్రభుత్వం కొంతస్థాయి ప్రభావాన్ని కలిగి ఉండాలి. చాలా సందర్భాలలో, ప్రభుత్వం మైనారిటీ యాజమాన్యాన్ని సాధ్యమైన సంస్థాగత పెట్టుబడిదారులకు విక్రయించడానికి వేలం నిర్వహిస్తుంది లేదా ఆఫర్ ఫర్ సేల్ (OFS) నీ జారీ చేస్తుంది. అంతేకాకుండా సాధారణ ప్రజలను “OFS”లో పాల్గొనమని ఆహ్వానిస్తుంది.

**6.6.5 మెజారిటీ పెట్టుబడుల ఉపసంహరణ :**

గతంలో ప్రభుత్వంచే నియంత్రించబడిన కార్పొరేషన్‌లో ప్రభుత్వం తన హోల్డింగ్‌లలో ఎక్కువ భాగం వాటాను విడిచిపెట్టింది. విక్రయం ఫలితంగా, ప్రభుత్వ కార్పొరేషన్‌లో కొంతభాగాన్ని మాత్రమే కలిగి ఉంటుంది. ఈ సందర్భంలో, ఎంపిక ప్రభుత్వ వ్యూహం మరియు విధానంపై ఆధారపడి ఉంటుంది. చాలా సందర్భాలలో ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు అనుకూలంగా ఎక్కువ పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతుంది.

**6.6.6 వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ :**

ఒక ప్రభుత్వ రంగ సథ్ధ తరచుగా ప్రభుత్వంతో అనుబంధం లేని ప్రైవేట్ సంస్థకు విక్రయించబడుతుంది. ప్రభుత్వాలు తక్కువ పనితీరు కనబరుస్తున్న సంస్థ యొక్క బాధ్యతను మరింత ఆర్థికంగా ఉన్న ప్రైవేట్ రంగ సంస్థలకు మార్చాలని మరియు దాని వాటాను విక్రయించడం ద్వారా వారి బ్యాలెన్స్ షీట్‌లపై ఆర్థిక ఒత్తిడిని తగ్గించాలని భావిస్తున్నాయి.

**6.6.7 పూర్తిస్థాయి పెట్టుబడుల ఉపసంహరణ లేదా ప్రైవేటీకరణ :**

ప్రభుత్వరంగ సంస్థ (PSU)ల ప్రైవేటీకరణ అనునది ప్రభుత్వ సంస్థలో తన మొత్తం పెట్టుబడిని ఒక ప్రైవేట్ కొనుగోలుదారునకు విక్రయించినప్పుడు జరుగుతుంది. ప్రైవేట్ కొనుగోలుదారుడు వ్యాపారం యొక్క పూర్తి యాజమాన్యం మరియు నిర్వహణను పొందుతారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఆర్థిక, రాజకీయ నియంత్రణ మరియు వ్యూహాత్మక ఆందోళనలతో సహా వివిధ కారణాల వలన పెట్టుబడుల నుండి వైదొలుగుతున్నాయి. తద్వారా లాభదాయకంగా లేని లేదా కంపెనీ మొత్తం ప్రణాళికతో సరిపోని ఆస్తులు లేదా ప్రయత్నాల అమ్మకానికి ఉంచబడాయి. అదే విధంగా, వ్యాపారం లేదా దాని ప్రధాన కార్యాలయం ఉన్న దేశం యొక్క చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.

**6.7 పెట్టుబడుల ఉపసంహరణ విధానం నేపథ్యం :**

1991వ సంవత్సరంలో ప్రారంభించబడిన ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ మరియు నిర్మాణాత్మక సంస్కరణల నేపథ్యంలో ప్రభుత్వ సంస్థలలో ప్రభుత్వ యాజమాన్యంలోని వాటాల శాతాన్ని పెట్టుబడుల ఉపసంహరణ ఒక విధాన ఎంపికగా ఉద్భవించింది.

ప్రారంభంలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రస్తుత ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణగా బావించబడలేదు, కాని బడ్జెట్ లోటును తగ్గించడానికి మరియు ప్రభుత్వరంగ సంస్థల పనితీరును పెంచడానికి మార్కెట్ క్రమశిక్షణను నిర్ధారించడానికి కొన్ని వనరులను పెంచే లక్ష్యంతో ఈక్విటి లేదా షేర్లను పరిమిత అమ్మకాలు చేస్తుంది. వివిధ ప్రధానమంత్రుల కాలలలో పెట్టుబడుల ఉపసంహరణ ఏవిధంగా అమలు చేయబడినదో ఈ క్రింది విధంగా వివరించబడినది.

**6.7.1 ప్రధానమంత్రి శ్రీ. చంద్రశేఖర్ ప్రభుత్వం :**

నవంబర్ - 1990వ సంవత్సరం ప్రారంభంలో, భారతదేశం వ్యాపార చెల్లింపు శేషం (BOP) సంక్షోబాన్ని ఎదుర్కోన్నది. సార్వభౌమ రీపేమెంట్‌లపై డిఫాల్ట్ అయ్యే అపూర్వమైన ప్రమాదాన్ని ఎదుర్కొన్నది. దిగుమతుల నిరుంత్రణ ఒకనెల కన్నా తక్కువ ప్రమాదకర స్థాయికి పడిపోయినందున భారతదేశం అదనపు ఆదాయాన్ని వేగంగా సమీకరించుకోవాలి మరియు వ్యయాన్ని తగ్గించుకోవాలి. ఈ సంక్షోభ సమయంలో ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రభుత్వరంగ సంస్థలలో వాటాలు లేదా ఈక్విటీలను విక్రయించడం ద్వారా వనరులను సమీకరించాలనే ప్రతిపాదన ఉన్నది. కాంపెన్సేటరీ అండ్ కంటెంజెన్సీ ఫైనాన్సింగ్ ఫెసిలిటీ (CCFF) కోసం భారతదేశం అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (IMF)తో చర్చలు జరిపింది. అయితే ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీల ఈక్విటీ విక్రయం ద్వారా సేకరించిన నిధుల వినియోగం విధానం ఒక స్టిక్కింగ్ పాయింట్. ఈ విధంగా లభించే ఆదాయాన్ని బడ్జెట్ లోటు తగ్గించేందుకు వినియోగించాలని ప్రభుత్వం భావిస్తుంది. కాని ప్రారంభంలో అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (IMF) దీనిని వ్యతిరేకించింది. ఎందుకంటే ఆకౌంటింగ్ పరిభాషలో మూలధన రసీదులుగా వర్గీకరించబడిన ఆదాయం, అప్పును మినహాయించుకోవడానికి లేదా ఇతర ఆర్థికంగా సమర్థవంతమైన మార్గాలలో ఉపయోగించబడదు. భారతదేశ ఆర్థిక సవాళ్లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ తరుణంలో, ద్రవ్యలోటును తగ్గిడానికి ఆర్థిక నిర్వహణలు దీనిని ఉపయోగించుకోవడానికి అనుమతించడం మంచిదని భారతదేశం అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (IMF) ను ఒప్పించింది.

**6.7.2 ప్రధానమంత్రి శ్రీ. పి.వి. నరసింహారావు ప్రభుత్వం :**

1991 ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన పి.వి. నరసింహారావు మరియు ఆర్థికశాఖ మంత్రి డా. మన్మోహన్ సింగ్ కలయికలో 1991-92వ సంవత్సరంలో మ్యూచ్యువల్ ఫండ్స్ మరియు సంస్థాగత పెట్టుబడి దారులకు ప్రకుత్వరంగ సంస్థల షేర్లను చిన్నచిన్న కట్టలుగా విక్రయించడం జరిగింది. అయితే అవి కూడా దాని అమలులో చాలా కష్టమైన సమయాన్ని ఎదుర్కొన్నాయి. భారతదేశం సహాయం కోసం చర్చలు జరుపుతున్న, ప్రభుత్వ రంగ కంపెనీల ఈక్విటీ విక్రయం ద్వారా లభించే ఆదాయాన్ని ప్రభుత్వ రుణాలను తగ్గించడానికి మాత్రమే ఉపయోగించాలనే వైఖరీని తీసుకుంది.

1991 నూతన పారిశ్రామిక విధాన ప్రకటన వ్యూహాత్మక మరియు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించడానికి ప్రభుత్వరంగ పెట్టుబడులపై పూర్తి సమీక్ష కోసం అందించబడినది. 1990వ దశకం చివరి భాగంలో, తదుపరి సంకీర్ణ ప్రభుత్వాలు వ్యూహాత్మక మరియు నాన్ - స్ట్రాటజిక్ సంస్థల మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని తీసుకురావడానికి క్రమంగా పెట్టుబడుల ఉపసంహరణ పరిధిని పెంచాయి. తద్వారా పెరుగుతున్న పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నాన్-కోర్ ప్రభుత్వ వాటాను 26.0%నికి తగ్గించింది. లేదా వ్యూహాత్మక సంస్థలలో మెజారిటి వాటా (51.0శాతం) నిలుపుకుంటూ వ్యూహాత్మక విక్రయం.

**6.7.3 ప్రధానమంత్రి - శ్రీ. ఇంధ్రకుమార్ గుజ్రాల్ ప్రభుత్వం :**

నాన్‌కోర్, నాన్-స్ట్రాజిక్ ప్రాంతాల నుండి ప్రభుత్వరంగ ఉపసంహరణను జాగ్రత్తగా అంచనా వేయడానికి,

కార్మికులకు ఉద్యోగ భద్రత, తిరిగి శిక్షణ మరియు తిరిగి ఉపాధికి అవకాశాలను అందించడానికి భారత ప్రభుత్వం 1996వ సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఎయిర్ ఇండియాతో సహ పలు ప్రభుత్వరంగ సంస్థల ఈక్విటీల విక్రయం లేదా పూర్తిగా విక్రయాల ద్వారా లభించే ఆదాయాన్ని విద్య, ఆరోగ్యం, ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసేయందుకు నిధిని ఏర్పాటు చేస్తామని 1996 కేంద్ర బడ్జెట్‌లో హామీ ఇచ్చింది.

**6.7.4 ప్రధానమంత్రి శ్రీ. అటల్ బిహారి వాజ్‌పేయి ప్రభుత్వం :**

నాన్-కోర్, నాన్- స్ట్రాటజిక్ ప్రాంతాల నుండి ప్రభుత్వ రంగ ఉపసంహారణను జాగ్రత్తగా అంచనా వేయడానికి మరియు కార్మికులను ఉద్యోగభద్రత మరియు శిక్షణ మరియు తిరిగి ఉపాధి అవకాశాలను అందించడానికి భారతప్రభుత్వం 1996వ సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహారణ కమీషన్‌ను ఏర్పాటు చేసింది. ఎయిర్ ఇండియా తో సహ పలు ప్రభుత్వరంగ సంస్థల ఈక్విటిల విక్రయం లేదా పూర్తిగా విక్రయించాలని సిఫార్సు చేసింది. ఈక్విటి విక్రయాల ద్వారా లభించే ఆదాయాన్ని విద్య, ఆరోగ్యం, ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసేందుకు నిధిని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

**6.7.5 ప్రధానమంత్రి శ్రీ. అటల్ బిహరీ వాజ్‌పేయి ప్రభుత్వం :**

1998-99వ సంవత్సరపు బడ్జెట్‌లో వ్యూమాత్మకంగా పరిగణించబడే సంస్థలలో మెజారిటీ షేర్లను కొనసాగిస్తూనే, ప్రభుత్వరంగ సంస్థలలో తన వాటాను 26.0%కి తగ్గించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించడంతో పాటు ఉద్యోగులకు నష్టపరిహారం అందించేందుకు పునర్వ్యవస్థీకరణ నిధిని ఏర్పాటు చేస్తామన్న హామి కూడా ఇందులో ఉన్నది.

ప్రభుత్వరంగ సంస్థలలో వ్యూహాత్మక విక్రయాల భావనను కూడా ప్రవేశపెట్టింది, వాటిలో కొన్ని ఆధునిక బేకరీలు, హిందుస్థాన్ జింక్ మరియు బాల్కో విక్రయాలు మొదలగున్నవి. వీటిలో పెట్టుబడుల ఉపసంహారణలు కూడా పెద్ద వివాదాలకు ఆజ్యం పోశాయి. వ్యూహాత్మక విక్రయాల ద్వారా, ప్రైవేటీకరణ వ్యూహాత్మకం కాని ప్రాంతాలలో మాత్రమే ఊహించబడినది. వ్యూహాత్మక సంస్థలలో రక్షణ సంబంధిత, అణుశక్తి సంస్థలు, రైల్వేలను మాత్రమేచేర్చడానికి, అదేవిధంగా, అన్ని ఇతర సంస్థలను వ్యూహాత్మకం కానివిగా పరిగణించేందుకు ప్రభుత్వం 1999వ సంవత్సరంలో సరిహద్దులను పునర్నిర్వచించింది. 2001వ సంవత్సరంలో పూర్తి స్థాయి మంత్రిత్వ శాఖగా అవతరించిన 1999వ సంవత్సరంలో నూతన పెట్టుబడుల ఉపసంమరణ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ఒక విధానాన్ని తీసుకోవాలనే ప్రభుత్వ సంకల్పం ప్రతిబింబించింది.

**6.7.6 ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం :**

వ్యూహాత్మక విక్రయ మార్గాన్ని నడపడానికి ప్రభుత్వం ఆసక్తి చూపలేదు. 2004లో యూ.పి.ఏ. మేనిఫెస్టోలో ప్రైవేటీకరణను ఎంపికచేసి చేపడతామని చెప్పారు. ముఖ్యంగా స్వల్పకాలిక లక్ష్యాలను సాధించడానికి నిధులను సేకరించడం కోసం పెట్టుబడుల ఉపసంహారణ ఉండదు అని ప్రకటించారు. పెట్టుబడుల ఉపసంహారణ ద్వారా లభించే ఆదాయాన్ని నిర్దేశించిన సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తారు. దీనిని అనుసరించి ప్రభుత్వం 2005వ సంవత్సరంలో జాతియ పెట్టుబడి నిధి (NIF)ని ఏర్పాటు చేసింది, పెట్టుబడుల ఉపసంహారణ ద్వారా సేకరించిన నిధులను ఈ NIFలోకి మార్చారు. వృత్తిపరమైన పెట్టుబడి నిర్వహణలచే నిర్వహించబడే నిధి యొక్క ఉద్దేశ్యం, ఆదాయంలో 75.0% విద్య, ఆరోగ్యం మరియు ఉపాధిలో సామాజిక సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చడం.

**6.7.7 ప్రధామంత్రి శ్రీ. నరేంద్రమోడి ప్రభుత్వం- ప్రస్తుత స్థితి :**

UPA ప్రభుత్వం 2009వ సంవత్సరంలో వ్యూహాత్మక విక్రయాలపై మారిటోరియం ఎత్తివేయబడినప్పటికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి, బ్రిటీష్ మాజీ ప్రధాని మార్గరెట్ థాచర్‌ను అనుకరించే ఆలోచన లేదని స్పష్టంగా తెలుస్తున్నది. వ్యాపారంలో ఉండటానికి ప్రభుత్వానికి ఎటువంటి వ్యాపారం లేదని థాచర్ దృఢవిస్వాసం. 1980వ సంవత్సరంలో UK దాని ప్రభుత్వరంగ సంస్థలలో 670 సంస్థలను ప్రైవేటీకరణకు దారితీశాయి. ఈ విధానం ప్రాముఖ్యతను పొందతున్న నూతన ప్రభుత్వ మేనేజ్‌మెంట్ (NPM) సిద్ధాంతానికి అనుగుణంగా ఉంటుంది. థాచేరిజం (ప్రైవేటీకరణ) అనునది ప్రభుత్వ ఆస్తులు మరియు కంపెనీలను ప్రైవేట్ యాజమాన్యానికి బదిలీ చేయడం ద్వారా వ్యాపారం నుండి నిష్క్రమించడమే అయితే, ప్రస్తుతం నూతన పెట్టుబడి ఉపసంహరణ విధానం ప్రభుత్వ రంగ సంస్థలపై ప్రభుత్వ నియంత్రణను పెంచడానికి దారి తీయవచ్చు. ఆ విధంగా నూతన పాలసి ఉద్దేశ్యం ప్రభుత్వరంగాన్ని తగ్గించడం కాదు, ప్రభుత్వ రంగ సంస్థల యొక్క భూమి, మరియు నగదు నిల్వలతో సహా ఆస్తులను దాచిపెట్టి నూతన ప్రాజెక్ట్‌లలో పెట్టుబడి కోసం ఉపయోగించుకునేలా దానిని మార్చడం పెట్టుబడుల ఉపసంహరణ శాఖ పేరును డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మెనేజ్‌మెంట్ (DIPAM)గా మార్చడం నూతన ఆలోచనకు ప్రతిబింబం. ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని ఖాళీ చేయడానికి కాదు, దాని సామార్ధాన్ని పెంపొందించడానికి పెట్టుబడి ఉపసంహరణను అనుసరిస్తుంది అనునది నూతన పెట్టుబడుల ఉపసంహరణ మంత్రం. దీనిని ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- జోక్యాన్ని తగ్గించడం.
- ప్రభుత్వరంగ సంస్థలను వాణిజ్య సూత్రాలతో పాటు పనిచేయడానికి అనుమతించడం.
- నియామకాల లాంటి నిర్ణయం తీసుకోవడంలో నిర్వహాక స్వయం ప్రతిపత్తిని మంజూరు చేయడం.

నూతన విధానం ప్రైవేటీకరణ మరియు పెట్టుబడుల ఉపసంహరణ మధ్య వ్యత్యాసాన్ని స్పష్టంగా హైలైట్ చేస్తుంది. 50.0% కంటే ఎక్కువ ఈక్విటి అమ్మకాలు, బహుశా 100.0% కూడా ప్రైవేటికరణ అయితే అక్కడక్కడ ఏదైనా టింకరింగ్ చేయడం వలన పెట్టుబడుల ఉపసంహరణ అవుతుంది.

పెద్ద ఎత్తున షేర్ల విక్రయం కోసం గతంలో చేసిన ప్రయత్నాలు తరచుగా వివాదాలలో చిక్కుకున్నాయి. ఫలితంగా, అధికారులు వ్యూహాత్మక అమ్మకాల పట్ల ఒక విధమైన విరక్తిని పెంచుకున్నారు. ముఖ్యంగా కోర్సు కరెక్షన్‌లో నూతన పెట్టుబడుల ఉపసంహారణ విధానం విక్రయాలలో చేర్చడానికి మార్కెట్ ధర ప్రకారం భూమిని అంచనా వేయడానికి అందిస్తుంది. ముఖ్యంగా ఇది అద్దెకు తీసుకోవడాన్ని నిరోధించడంలో సహాయపడుతుంది. విచక్షణాధికారాలను తగ్గిస్తుంది తద్వారా యధాతధ స్థితిని తొలగించడానికి బ్యూరోక్రాట్‌లను అనుమతిస్తుంది. నష్టాన్ని కలిగించే యూనిట్లను విక్రయించడం, వాటి ఆస్తుల విలువ, మరియు సాధ్యమయ్యే వ్యూహాత్మక విక్రయాలను నిర్వహించడం గురించి నూతన సిఫార్సులను అందించడానికి NITI అయోగ్‌కు అప్పగించబడినది. అదే విధంగా, ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక పారామితులు, రుణాలు మరియు నిర్వహణ లాభాలు లాంటివి, షేర్ల బైబ్యాక్‌లు అవకాశాలను గుర్తించడానికి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. దీనిని ప్రభుత్వం ఇటీవల ముందుకు వచ్చిన నూతన రకమైన పెట్టుబడుల ఉపసంమరణ.

**6.8 పెట్టుబడుల ఉపసంహరణ విధానం - (DIPAM) అర్థం :**

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు పబ్లిక్ అసెట్ మెనేజ్‌మెంట్ సంక్షిప్త రూపమైన DIPAM అనునది పెట్టుబడుల ఉపసంహరణ శాఖ పేరు మార్చడం మరియు పునర్వ్యవస్థికరణను ఆర్థికమంత్రి తన 2016-17వ సంవత్సరపు బడ్జెట్‌లో ప్రకటించారు. DIPAM యొక్క లక్ష్యం, కేంద్రప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహారణలతో సహ ఈక్విటిలో కేంద్రం యొక్క పెట్టుబడులను సమర్థవంతంగా నిర్వహించడం. అదేవిధంగా కేంద్రప్రభుత్వ రంగ యూనిట్ల ఆర్థిక పునర్వ్యవస్థీకరణ విషయంలో ప్రభుత్వానికి సలహా ఇస్తుంది, మూలధన మార్కెట్ల ద్వారా పెట్టుబడిని ఆకర్షించడం మరియు మూలధన పునర్నిర్మాణం, డివిడెంట్, బోనస్ షేర్లు మొదలైన సమస్యలను పరిష్కరించడం.

DIPAM ప్రధానంగా ప్రభుత్వరంగ సంస్థలలో కేంద్రప్రభుత్వ ఈక్విటి వాటా నిర్వహణకు సంబంధించినది మరియు ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్దేశించిన వార్షిక లక్ష్యాల ప్రకారం పెట్టుబడుల ఉపసంహరణ కార్యకలాపాలను నిర్వహించడం.

ప్రతి సంవత్సరం, ప్రభుత్వం రాబోయే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో పెట్టుబడుల ఉపసంమరణ లక్ష్యాన్ని నిర్ధేశిస్తుంది. మైనారిటి పెట్టుబడుల ఉపసంమరణ లేదా స్ట్రాటజిక్ పెట్టుబడుల ఉపసంహారణను అనుసరించడం ద్వారా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల యాజమాన్యాన్ని ప్రోత్సహించడం.

**6.9 పెట్టుబడుల ఉపసంహరణ పద్ధతులు :**

ప్రభుత్వ సంస్థల ఆస్తులను బదిలీ చేయడానికి ఈ క్రింది పెట్టుబడుల ఉపసంమరణ పద్ధతులు ఉపయోగపడతాయి. అవి:

పబ్లిక్ ఇష్యూ క్రాస్ హోల్డింగ్ ఒక ప్రభుత్వ రంగ సంస్థల ప్లెస్‌మెంట్ విధానం.

పబ్లిక్ అండర్ టేకింగ్‌లు, వేర్‌హౌసింగ్ ద్వారా చేయబడుతుంది. ఆవిధంగా ఒకప్రైవేట్ కొనుగోలుదారుడు వాటిని కొనుగోలు చేయడానికి వచ్చే వరకు పెట్టుబడుల ఉపసంహరణ చేయబడుతుంది.

**6.10 పెట్టుబడుల ఉపసంహరణ లాభాలు :**

పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ఈక్రింది లాభాలను కలిగి ఉన్నది. అవి:

**6.10.1 మొండి బకాయిలు (NPAs) ప్రభుత్వం పై భారం :**

భారతదేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి ప్రదాన కారణం, ప్రభుత్వాన్ని మొండి బకాయిల నుండి మరియు లాభాదాయకం లేని సంస్థలలో మరియు తరచుగా నష్టాలకు గురైయ్యే సంస్థలలో ప్రభుత్వం నింపాల్సిన ద్రవ్యత్వం యొక్క భారాన్ని తగ్గించడమే పెట్టుబడుల ఉపసంహారణ యొక్క ముఖ్య లక్ష్యం.

**6.10.2 ఇతర రంగాలలో పెట్టుబడి :**

ప్రభుత్వం మూలధనాన్ని పెంచడానికి ప్రయత్నిస్తుంది అంతేకాకుండా, పెట్టుబడి అవసరమయ్యే ఇతర రంగాలలో పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఇందులో కంపెనీకి నూతన యంత్రాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం జోడించడం లేదా సంస్థ కోసం విస్తరణ ప్రణాళికలు లేదా ఇతర సామాజిక రంగ పథకాలలో పెట్టుబడి పెట్టడం లాంటివి ముఖ్యమైనవి.

**6.10.3 పోటిదారులను ఎదుర్కోవడం :**

పోటిదారులను ఎదుర్కోవడం కోసం నిర్వహణలోకి ప్రవేశించే నూతన ప్రైవేట్ వ్యవస్థాపకులు తమ విధాన నిర్ణయాలను ప్రవేశపెడతారని ప్రభుత్వం విశ్వసిస్తుంది. పెట్టుబడుల ఉపసంహరణ అది ఆ సంస్థ మార్కెట్‌లో ఉన్న

మార్కెట్ సంస్థలతో సమానంగా వారిని తీసుకువస్తుంది. అదే విధంగా చివరగా నష్టపోతున్న పద్దతులను లాభదాయకంగా మారుస్తుంది.

**6.10.4 ప్రైవేట్ యాజమాన్యంలో పెరిగిన సామార్ధ్యం :**

సాధారణంగా ప్రైవేటీకరించబడిన ప్రతి ప్రభుత్వ సంస్థ గతంలో ప్రభుత్వ సంస్థ ఏవిధంగా పని చేసిందో దానితో పోలిస్తే ప్రైవేట్ యాజమాన్యం నియంత్రణను చేపట్టడం వలన సామర్ధ్యాన్ని పెంచుతుందని పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా గుర్తించబడినది. దీనిలో మెరుగైన వినియోగదారుని సేవ ఉంటుంది. ఇది వినియోగదారునికి మరియు వ్యాపారానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

**6.10.5 వృత్తిపరమైన నిర్వహణ మరియు తగ్గిన ప్రభుత్వ జోక్యం :**

రాజకీయ అవసరాలు మరియు ఇతర అంశాల ఆధారంగా మాత్రమే నిర్ణయాలు తీసుకోబడిన ప్రభుత్వ మద్ధతు ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలకు భిన్నంగా వృత్తిపరంగా నిర్వహించబడే ప్రైవేట్ రంగం మంచి వ్యాపార పద్ధతులపై నిర్ణయాలు తీసుకుంటుంది.

**6.10.6 పెట్టుబడిని ఆకర్షిస్తుంది :**

ప్రభుత్వ యాజమాన్యంలోని అధికార పక్షంగా నిర్వహించబడే సంస్థలతో పోల్చితే మార్కెట్ నుండి ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రైవేట్ యాజమాన్యం, లాభాలతో నడిచే, వృత్తిపరంగా నిర్వహించబడే సంస్థలకు మంచి అవకాశాలుంటాయి. ఆవిధంగా మార్కెట్ నుండి సేకరించిన పెట్టుబడి ఆర్ధిక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరింత సహాయపడుతుంది.

**6.11 పెట్టుబడుల ఉపసంహరణ లోపాలు :**

పెట్టుబడుల ఉపసంహరణ పధకం యొక్క లోపాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**6.11.1 పూర్తి పెట్టుబడుల ఉపసంహారణ ప్రైవేట్ గుత్తాధిపత్యానికి దారితీస్తుంది :**

భారతదేశంలో పూర్తిస్థాయి పెట్టుబడుల ఉపసంహారణ ప్రైవేట్ గుత్తాధిపత్య హెూదాలను అనుభవిస్తున్న ప్రభుత్వ సంస్థలలో ప్రభుత్వం పూర్తి పెట్టుబడుల ఉపసంహారణను ప్రారంభించినప్పుడు అవి ప్రైవేట్ గుత్తాధిపత్యంగా మారె ప్రమాదం ఉంటుంది. ఇది ముఖ్యంగా ఆర్ధిక లోపాలను బ్యాలెన్సు చేసే స్వల్పకాలిక లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం ఆస్తులను విక్రయించే పద్దతి. అదేవిధంగా, ఊహించని అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వానికి రక్షకుడిగా పనిచేసే విలువైన ఆస్తులను విక్రయించడానికి దారితీయవచ్చును.

**6.11.2 స్వల్పకాలీక ఆర్ధికలోటును తీర్చుటకు ఉపయోగపడుతుంది:**

స్వల్ప కాలీక ఆర్ధికలోటును తీర్చడానికి పబ్లిక్ ఆస్తులను విక్రయించే అనారోగ్యకరమైనదిగా ఉంటుంది. ముఖ్యంగా ఆర్ధికలోటును బ్యాలెన్స్ చేసే స్వల్పకాలిక లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వ ఆస్తులను విక్రయించే పద్ధతి. అదేవిధంగా ఊహించని అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వానికి రక్షకుడిగా పనిచేసే విలువైన ఆస్తులను విక్రయించడానికి దారితీయవచ్చును.

**6.11.3 జాతీయ భద్రతా ఆందోళనలు :**

చమురు మరియు రక్షణ లాంటి వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన రంగాలను విక్రయించడం మరియు జాతీయ భద్రత కంటే లాభదాయకత ప్రధానమైన ప్రైవేట్ రంగం చేతిలో జాతీయ భద్రతా ప్రయోజనాలను రాజీ చేసే అవకాశం ఉన్నది.

**6.11.4 ప్రైవేట్ సంస్థల వలన ప్రభుత్వ ఆస్తులకు నష్టం :**

భారతదేశంలో ప్రైవేట్ సంస్థలకు పెట్టుబడుల ఉపసంహరణ సమయంలో విక్రయించబడిన విలువైన ఆస్తులు ప్రైవేట్‌రంగం ద్వారా దుర్వినియోగం చేయబడవచ్చును. దీని వలన మొత్తం దేశానికే నష్టం కల్పించవచ్చును.

**6.12 భారతదేశ పెట్టుబడుల ఉపసంహరణ 1991 నుండి 2022 వరకు :**

**పట్టిక 13.12.1**

**పెట్టుబడుల ఉపసంహరణ**

| క్రమ. సంఖ్య | సంవత్సరం | సాధించవలసిన లక్ష్యం ( రూ. కోట్లలో) | సాధించిన లక్ష్యం ( రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 01 | 1991-92 | 2,500 | 3,038 |
| 02 | 1992-93 | 2,500 | 1,913 |
| 03 | 1993-94 | 3,500 | Nill |
| 04 | 1994-95 | 4,000 | 4,843 |
| 05 | 1995-96 | 7,000 | 362 |
| 06 | 1996-97 | 5,000 | 380 |
| 07 | 1997-98 | 4,800 | 902 |
| 08 | 1998-99 | 5,000 | 5,371 |
| 09 | 1999-2000 | 10,000 | 1,860 |
| 10 | 2000-01 | 10,000 | 1,871 |
| 11 | 2001-02 | 12,000 | 5,632 |
| 12 | 2002-03 | 12,000 | 3,348 |
| 13 | 2003-04 | 14,500 | 15,547 |
| 14 | 2004-05 | 4,000 | 2,765 |
| 15 | 2005-06 | | 1,570 |
| 16 | 2006-07 | 3,840 | 534 |
| 17 | 2007-08 | 41,651 | 36,125 |
| 18 | 2008-09 | 10,165 | 566 |
| 19 | 2009-10 | 1,120 | 24,581 |
| 20 | 2010-11 | 25,000 | 22,744 |
| 21 | 2011-12 | 40,000 | 18,087.63 |
| 22 | 2012-13 | 30,000 | 25,889 |
| 23 | 2013-14 | 40,000 | 15,819.46 |
| 24 | 2014-15 | 43,425 | 24,348.71 |
| 25 | 2015-16 | 41,000 | 21,400.84 |
| 26 | 2016-17 | 56,000 | 21,400.84 |
| 27 | 2017-18 | 72,500 | 87,513 |
| 28 | 2018-19 | 80,000 | 50,294 |
| 29 | 2019-20 | 90,000 | 32,742 |
| 30 | 2020-21 | 2.10 లక్షల కోట్లు | 32,000 |
| 31 | 2021-22 | 1.75 లక్షల కోట్లు | 9,072 |
| 32 | 2022-23 | 65,000కోట్లు | 50,000 కోట్లు |

సేకరణ: పెట్టుబడుల ఉపసంహరణ చారిత్రక డేటా . 2022

పట్టిక 13.12.1లో పెట్టుబడుల ఉపసంహరణ 1991వ సంవత్సరం నుండి 2022వ సంవత్సరం వరకు ఏ

విధంగా ఉన్నదో వివరించబడినది. 1991- 92 ఆర్థిక సంవత్సరంలో 2,500 కోట్లతో ప్రారంభించబడిన ఈ పథకం 2022 - 23వ ఆర్థిక సంవత్సరం నాటికి రూ.65,000 కోట్ల రూపాయల పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవాలని అశించింది, అయితే సాధించాల్సిన లక్ష్యాన్ని రూ. 50,000 కోట్ల రూపాయలకు నిర్ణయించబడినది.

**6.13 పెట్టుబడుల ఉపసంహరణ విధానంపై విమర్శ :**

పెట్టుబడుల ఉపసంహరణ విధానం ఈక్రింది విమర్శలకు సరైనది. వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- 1950వ దశాబ్దంలో, ఉక్కు ఉక్కు లాంటి ప్రాథమిక పరిశ్రమలతో, ప్రభుత్వరంగం విభిన్న పారిశ్రామిక పునాదితో బలమైన ఆర్థిక పునాదులు వేయడానికి సహాయపడినది. స్వాతంత్ర్యం పొందిన మొదటి 4 దశాబ్దలలో, ప్రభుత్వ రంగం ఆర్థిక కార్యకలాపాల యొక్క వేగం ప్రతిరంగంలో విస్తరించింది. తక్కువ సమయంలో ప్రాథమిక మరియు వినియోగ వస్తువుల ఉత్పత్తి యూనిట్లు వేగంగా వృద్ధి చెందాయి.

- గరిష్ట స్వయం ప్రతిపత్తి, బ్యూరోక్రాటిక్ నియంత్రణల నుండి స్వేచ్ఛ మరియు జవాబుదారీగా ఉండే వారిలో చాలామంది తమ గురించి తాము మెరుగైన ఖాతాను అందించి ఉండేవారు. ముఖ్యంగా ఆయిల్ సంస్థలలో ఎంపిక చేసిన PSEల సమూహం యొక్క అత్యుత్తమ పనితీరు ఉన్నప్పటికి వారి నికర లాభం చాలా తక్కువగా ఉన్నది.

- నష్టాలను మూటగట్టుకుంటున్న ప్రభుత్వరంగ యూనిట్లకు నిరంతరం బడ్జెట్ మద్దతును అందించడానికి కట్టుబడి ఉన్న భారతప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక ఆవశ్యకత మాత్రమే కాకుండా, ప్రభుత్వ రంగం మొత్తం సహేతుకమైన వాటిని అందించడంలో విఫలమైన నేపథ్యంలో పెట్టుబడుల ఉపసంహరణ రూపొందించబడినది.

- తూర్ప మరియు ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా, మధ్య మరియు తూర్పు యూరప్‌లోని అభివృద్ధి చెందుతున్న దేశాలు ఉత్పాదక ఆస్తుల యాజమాన్యాన్ని ప్రైవేట్ పెట్టుబడిదారులకు బదిలీ చేయడం ద్వారా ప్రైవేటికరణలో వేగవంతమైన పురోగతిని పరిగణలోకి తీసుకుంటే, మనదేశంలో పెట్టుబడుల ఉపసంహరణ నెమ్మదిగా ఉన్నది.

- ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలలో వాటాలను విక్రయించాలనే ప్రభుత్వ ప్రణాళికలు ఉద్దేశించిన పెట్టుబడుల ఉపసంహారణ లక్ష్యాన్ని నిలకడగా కోల్పోయాయని స్పష్టంగా తెలుస్తుంది.

**6.14 ముగింపు :**

భారతదేశం లాంటి మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలు క్రియాశీలక పాత్రను పోషిస్తాయి. అయితే, దేశ ఆర్థిక వ్యవస్థ సమగ్రంగా ముందుకెళ్లాలంటే ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలు రెండు సమపాళ్లలో ఉండాలి. ప్రభుత్వం ప్రైవేటీకరణపై ఎక్కువ మొగ్గుచూపడం, నిధుల సమీకరణకై ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రభుత్వ వాటాను ప్రైవేటీకరించడం జరుగుతుంది. ప్రైవేటీకరణ అనునది అర్థశాస్త్రంలో, రాష్ట్ర లేద ప్రభుత్వ రంగం చేతిలో ఉన్న ఒక సంస్థ లేదా కార్యకలాపాలను ప్రైవేట్ రంగానికి బదిలిచేయడం ప్రైవేటీకరణ యొక్క ప్రాథమిక లక్ష్యం, ఆర్థిక వ్యవస్థ ప్రకారం స్వేచ్ఛ మార్కెట్ మరియు ఆర్థిక వ్యవస్థలో రాష్ట్రం జోక్యాన్ని తగ్గించడంగా చెప్పవచ్చు. ప్రైవేటీకరణలో ప్రభుత్వ సంస్థలు మరియు ప్రైవేట్ సంస్థల పాత్రలు మరియు బాధ్యతలలో మార్పులు ఉంటాయి. ఇది ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి అమ్మడం మాత్రమే కాదు ప్రైవేటీకరణ అనునది ఒక ముఖ్యమైన ప్రక్రియ, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి అమ్మడం, ప్రైవేట్ సంస్థలచే ప్రభుత్వ వస్తు సేవల నిర్వహణ మొదలగునవి.

కేంద్రప్రభుత్వ రంగ సంస్థలను సాధ్యమైనంత వరకు ప్రైవేటీకరిస్తాయని, అందుకు వీలుపడని వాటిని మూసివేస్తాయని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి అనురాగసింగ్ ధాకుర్ ప్రకటించారు. అదేవిధంగా, 2020-21 బడ్జెట్ సవరించిన అంచనాల ప్రకారం పెట్టుబడుల ఉపసంహారణ ద్వారా రూ.2.10 లక్షల కోట్లు సేకరించాలని లక్ష్యం కాగా, రూ.32,000/- కోట్లు మాత్రమే వచ్చాయని మరియు కోవిడ్ కారణంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితులు పెట్టుబడుల ఉపసంహారణపై తీవ్రప్రభావం చూపాయి. ఆత్మనిర్భల్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి భారతదేశానికి నిధులు సమీకరించాలనే ఉద్దేశ్యంతో, నూతన ప్రభుత్వరంగ సంస్థల విధానాన్ని ఖరారుచేసి అన్ని నాన్‌స్ట్రాటజిక్ స్ట్రాటజిక్ రంగాలలో పెట్టుబడుల ఉపసంహారణకు మార్గసూచిని కేంద్రప్రభుత్వం విడుదల చేసింది.

మనదేశంలో ప్రస్తుతం అన్ని ప్రధాన ప్రభుత్వ సంస్థలైన భీమా, రైల్వే, పెట్రోలీయం, బ్యాంకింగ్, విశాఖపట్నం ఉక్కు మరియు కమ్యూనికేషన్ సంస్థలు ప్రైవేటీకరణ అనే గొడుగు క్రిందకు నెట్టివేయబడుతున్నాయి. అయితే, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం వెనుకగల ప్రదాన కారణం నిర్వహణ వ్యయం తగ్గించుకోవడం, నష్టాల నివారణ, ఉత్పాదకతను గరిష్టం చేయడం మొదలైనవి ప్రభుత్వం చూపెట్టినప్పటికి వాస్తవానికి నిధుల సమీకరణ, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వరంగ సంస్థలపై అజమాయిషి హక్కులపను ప్రసాదింపజేసే ప్రయత్నం అనే చెప్పాలి.

**6.15 మాదిరి పరిక్షా ప్రశ్నలు :**

**(I) వ్యాసరూప ప్రశ్నలు:**

1. పెట్టుబడుల ఉపసంహారణ అనగానేమి? ప్రమేయాలను పెట్టుబడుల ఉపసంమరణ రకాలను గురించి వ్రాయండి?
2. పెట్టుబడుల ఉపసంహారణ గురించి విశ్లేషించండి?
3. పెట్టుబడుల ఉపసంమరణ అనగానేమి? దాని యొక్క లాభాలను గురించి చర్చించండి?

(II) సంక్షిప్త వ్యాసరూప ప్రశ్నలు :

1. పెట్టుబడుల ఉపసంహారణ అర్ధం.
2. పెట్టుబడుల ఉపసంహారణ లక్ష్యాలను వివరించండి?
3. వివిధ ప్రధానమంత్రుల పాలనలో పెట్టుబడుల ఉపసంమరణ తీరును వివరించండి?

**6.16 ఆధూకి గ్రంథాలు:**

1. బ్రాడ్‌షెర్, కీత్ (1999). గ్లోబల్ క్లైమేట్ కోయలిషన్ నుండి ఉపసంహరించున్నట్లు ఫోర్ట్ ప్రకటించింది. ది న్యూయార్క్ టైమ్స్.
2.ఫ్లెక్స్‌రాజ్, జె (2012). భారతదేశంలో పెట్టుబడుల ఉపసంహారణ ట్రైండ్స్, సమస్యలు, రిగల్ పబ్లికేషన్స్.
3. కవితదేవి. యస్; గంగాదర్. వి. (2011). కేంద్రప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహారణ. అసోసియేటెడ్ పబ్లిషర్స్.
4. సంజయ్ తివారి (2006). పెట్టుబడుల ఉపసంమరణ ప్రోగ్రామ్స్. భారతదేశం. సారుప్ అండ్ సన్స్ పబ్లిషర్స్.
5. యాదవ్. బి.యస్; పూనమ్ ఆగర్వాల్ (2006). భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ఉషంహారణ. శ్రీ పబ్లిషర్స్ మరియు డిస్టిబ్యూటర్స్.

డా॥ షేక్ అమిర్

పాఠం-7

# ఆడమ్ స్మిత్ మరియు డేవిడ్ రికార్డో

1. ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

(1) 18 మరియు 19 వ శతాబ్దంలలో చెలరేగిన సామాజిక పరిస్థితులలోని మార్పులు

(2) ఆర్థిక ప్రగతి, ఆర్థిక పంపిణి ధోరణులు - సాంప్రదాయ వాదుల భావము.

పాఠ్య నిర్మాణ క్రమము

7.1. ఆడమ్ స్మిత్

7.2. శ్రమవిభజన

7.3. ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రమ

7.4. ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రమ మరియు మూలధన సంచయనము

7.5. ఆర్థిక ప్రగతి లేక ఆర్థిక వృద్ధి.

7.6. విలువ సిద్ధాంతము

7.7. పంపిణీ సిద్ధాంతము

7.8. స్వేచ్ఛా వాణిజ్య విధానం

7.9. స్వేచ్ఛా వ్యాపార విధానం - ప్రభుత్వ విధానాలు

7.10. పబ్లిక్ ఫైనాన్స్

7.11. వాణిజ్య వాదంపై స్మిత్ చేసిన విమర్శ

7.12. స్మిత్ మరియు వాణిజ్యవాదుల భావనలు - తులనాత్మక పరిశీలన

7.13. ఆడమ్ స్మిత్ - ఒక అంచనా

7.14. విలువ సిద్ధాంతం

7.15. శ్రామిక విలువ సిద్ధాంతాన్ని కలవరపరిచే అంశాలు

7.16. పంపిణీ సిద్ధాంతం

7.17. వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో కారకాల ధరలు మరియు వాటి ఆదాయ వాటాలు.

7.18. నమూనా ప్రశ్నలు

**7.1. ఆడమ్ స్మిత్ :**

ఆడమ్ స్మిత్ (1723 - 1770) అర్థశాస్త్ర పితామహుడుగా ప్రసిద్ధి చెందాడు. అతడు 1723 లో కిర్కార్డ్ అనే చోట జన్మించాడు. కీర్కాల్డీ స్కాట్ ల్యాండ్లో గలదు. తన విద్యాభ్యాసాన్ని గ్లాస్కో (1737 - 1740) మరియు ఆక్స్ఫర్డ్ (1740 - 1746) విశ్వ విద్యాలయాల్లో కొనసాగించారు. 1751 లో గ్లాస్కో విశ్వవిద్యాలంలో తర్కశాస్త్ర ఆచార్యులుగా నియమింపబడ్డారు. 1759 లో నైతిక వేదాంత ఆచార్యులుగా నిమితులయ్యారు. ఆ విభాగంలో బోధనలు సాగించారు. 1754 లో Theory of Moral Sentiments అనే గ్రంథాన్ని ప్రచురించారు. 1764 లో బుర్లాచ్ అను రాజకుమారిని వెంట అతని మార్గదర్శిగా ఐరోపా దేశాల పర్యటనలో పాల్గొన్నారు. అనేక ప్రముఖులతో'. పరిచయాలు పెంచుకొన్నారు. సంభాషణలు సాగించారు. 1776 లో తమ ఉదద్ధాన్ని పచురించారు. అదే "దేశాల సంపద Wealth of Natiors 1778 లో సుంఖాల కమిషనర్ గా

ఎడ్విన్‌బర్లో నియమితులయ్యారు. జీవితాంతం వరకు ఆ పదవిలో కొనసాగారు.

ఆడమ్ స్మిత్ భావాలను, రచనలను అతనికి పూర్వం ప్రాముఖ్యతను వహించిన అనేకులు ప్రభావితం చేశారు. వీరిలో కొందరిని మాత్రమే పేర్కొందాం. వారిని గూర్చి మొదటి ఖండంలో మీరు కొంతవరకు తెలిసికొని ఉంటారు. వాణిజ్యవాదులు (Mercantilists) ప్రకృతి వాదులు (Physiocraty) ఆడమ్ స్మిత్ పై ఎక్కువ ప్రభావాన్ని చూపారు. దేశ సంపదను విదేశీ వర్తక మిగులు ద్వారా పెంచవచ్చని వాణిజ్య వాదులు వాదించారు. వెండి, బంగారు మున్నగు విలువైన లోహాల గనులు లేని దేశాలు, విదేశీ వ్యాపార మిగులు ద్వారా ఈ లోహాల నిల్వను పెంచుకోవచ్చని వివరించారు. కనుక విదేశీ వ్యాపారాన్ని ప్రభుత్వం అనేక విధాలుగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా దిగుమతులను సుంకాల ద్వారా నియంత్రించాలని ఎగుమతులను ప్రోత్సాహ చర్యలద్వారా పెంచాలని వాదించారు. స్వేచ్ఛా వ్యాపారం దేశానికి హాని కల్గిస్తుందని, అందువల్ల వ్యాపారాన్ని నియంత్రించాలని కోరారు. పై వాదనతో ఆడమ్ స్మిత్ అంగీకరించలేదు. దేశ సంపద కేవలము వ్యాపారంపైనే గాక ఉత్పత్తులను పెంచటంపై ఆధారపడి ఉంటుందని ఆయన నిరూపించారు. అయినప్పటికి రెండవ దశలో వెలుగులోనికొచ్చిన వ్యాపార వాణిజ్య వాదుల కోవలోని, పెట్టీ, నార్త్, లాక్, హ్యూమ్ మరియు క్యాంటిలాన్ వంటి వారి రచనలు ఆడమ్ స్మిత్ భావాలను విలువ, వడ్డీ, ద్రవ్య, వ్యాపార, పబ్లిక్ ఫైనాన్స్ మున్నగు అంశాలందు ప్రభావితం చేశాయి.

ప్రకృతి వాదుల దేశ సంపదను వస్తురూపేణా గుర్తించారు. వస్తు సంపదకు మూలకారణం భూమి అని భావించారు. సంపదను పొందుటకు 'నికర ఉత్పత్తిని'ని పొందాలి. వ్యవసాయ రంగంలోనే ఇది సాధ్యపడుతుంది. పారిశ్రామిక వ్యాపార రంగాలందు 'నికర ఉత్పత్తి' వీలుపడదు. కనుక ఈ నికర రంగాలు అనుత్పాదక మైనవని భావించారు. పై పేర్కొన్న తత్వం సహజక్రమం పై నిర్మించబడినది. 'లాక్' ఇందుకు ఆధార భూతమైనాడు. సహజ చట్టాలు మానవ సమాజాన్ని శాశిస్తాయని, మానవ సమాజాభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రభుత్వాల జోక్యం ఉండకూడదని వీరు వాదించారు. స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని వారు సమర్ధించారు. ఆడమ్ స్మిత్ ప్రకృతి వాదంలో అన్ని సుత్రాలతో అంగీకరించపోయినప్పటికి, సహజవాదం, స్వేచ్ఛా వాదం, స్వేచ్ఛా వాణిజ్య వాదంతో ఏకీభవించి, వానిని స్వీకరించారు. దానివల్ల ప్రభావితమైనారు.

### 7.2. శ్రమ విభజన

'శ్రమ విభజన' భావనను ఆడమ్ స్మితక్కు పూర్వం మండెవిల్ల, జోసప్ హారీస్ అను పండితులు ప్రవేశపెట్టారు. ఈ భావనను ఆర్థిక ప్రగతికి కీలకమైన అంశంగా పేర్కొని విశ్లేషించిన వారు ఆడమ్స్మిత్. కనుక ఈ భావన అతని పేరుతో ముడివడినది. శ్రమ విభజన విధుల ప్రత్యేకీకరణ ద్వారా శ్రామికుల ఉత్పాదకతను పెంపొందిస్తుంది. తద్వారా ఆర్థిక ప్రగతికి పునాది వేస్తుంది. శ్రమ విభజన ఒక సంస్థలోనైనా లేక ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలోను జరుగవచ్చు.

మానవులు తమ స్వప్రయోజనాలను పరిరక్షించుకొంటారు. ఒకరితో మరొకరు వ్యాపార లావాదేవీలను ఏర్పరుచుకొని వస్తువుల, సేవల మార్పిడి సాగిస్తారు. తద్వారా శ్రమ విభజన ఏర్పడుతుందని ఆడమ్ స్మిత్ భావించారు. శ్రమ విభజన వల్ల మూడు లాభాలు ఏర్పడుతాయి.

(1) కార్మికులందు నైపుణ్యత పెరుగుతుంది.

(2) వస్తువుల ఉత్పత్తిలో సమయం తగ్గుతుంది.

(3) కొత్త యంత్రాలను కనిపెట్టుటకు అవకాశమేర్పడుతుంది.

### 7.2.1. శ్రమ విభజన ఎలా సాధ్యపడుతుంది ? ఎలా లాభదాయకమౌతుంది ?

శ్రమ విభజన సాధ్యపడుటకు రెండు అంశాలు తోడ్పడతాయి (1) మొదటిది శ్రామికుల సంఖ్య పెరుగుట. శ్రామికుల సరఫరా పెరిగితే వారిమధ్య శ్రమ విభజన జరుగుటకు అవకాశాలు పెరుగుతాయి. వేర్వురు వ్యక్తులు వేర్వేరు పనులను

చేపట్టవచ్చు. ఆ విధంగా విధుల ప్రత్యేకీకరణ ఏర్పడుతుంది.

కార్మికుల సరఫరా ఎలా పెరుగుతుంది? వేతన రేటు కార్మికుల సరఫరాను నిర్ణయిస్తుంది. వేతన రేటు పెరిగితే కార్మికుల ఆదాయం పెరిగి, వారిలో వివాహాలు ప్రోత్సహింపబడి, సంతానం పెరుగుట వలన జనాభా పెరుగుతుంది. తద్వారా కార్మికుల సరఫరా పెరుగుతుంది. అలా కాకుండా వేతన రేటు తగ్గితే, వివాహాలు సన్నగిల్లి, సంతానం తగ్గి జనాభా తగ్గుతుంది. కార్మిక సరఫరా తగ్గుతుంది. ఆడమ్ స్మిత్ జీవనాధార వేతన సిద్ధాంతాన్ని గూర్చి చర్చించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం జనాభా పెరగడానికి ఆస్కారము లేదు. వాస్తవ వేతనం సహజ వేతనంతో సమానమౌతున్నపుడు జనాభా స్థిరంగా ఉంటుయి. వాస్తవ వేతనం వేతన నిధిపై' ఆధారపడి ఉంటుంది. వేతన నిధి మూలధన సంచయనంపై ఆధారపడి ఉంటుంది. మూలధన సంచయనం పెరిగితే, వేతన నిధి పెరిగి తద్వారా వేతనరేటు పెరిగి కార్మికుల డిమాండ్ను పెంచుతుంది. వాస్తవ వేతన రేటు సహజ వేతన రేటు కంటే పెరిగి తద్వారా జనాభా పెరిగి, కార్మిక సరఫరా కూడా పెరుగుతుంది. శ్రమ విభజన జరుగుటకు మార్గమేర్పడుతుంది.

(2) శ్రమ విభజనకు తోడ్పడే రెండవ అంశం మూలధన సంచయనం. మూలధన సంచయనం శ్రమ విభజన జరగక ముందే జరగాలి. మూలధన సంచయనం కార్మికుల డిమాండ్ను మరియు కార్మికుల సరఫరాను పెంచుతుందని పేర్కొన్నాము అంతేకాకుండా యంత్రాంగాన్ని, యంత్ర సామాగ్రిని సమకూర్చుతుంది. మూలధన సాంద్రత పెరుగుటచే కార్మికుల ఉత్పాదకత పెరుగుతుంది. మూలధన లాభసాటి గల వస్తువుల సేవల ఉత్పత్తికి వినియోగించాలి. ఏ వస్తువులకు ఎక్కువగా డిమాండ్ ఉందో వాటిని గుర్తించి ఆ రంగాలలో మూలధన పెట్టుబడి జరగాలి. వస్తువుల డిమాండ్ మార్కెట్ ఫరిధిపై ఆధారపడి ఉంటుంది. మార్కెట్ పరిధి అధికంగా ఉంటే, లాభస్థాయి. హెచ్చుగా ఉంటుంది. లాభస్థాయిహెచ్చుగా ఉంటే ఉత్పత్తి అధికంగా జరుగుతుంది. కార్మికుల డిమాండ్ పెరిగి శ్రమ విభజన అధికంగా జరుగుతుంది. కనుక మార్కెట్ పరిధిని పెంచవలసిన ఆవశ్యతను ఆడమ్ స్మిత్ గుర్తించారు. ఇది రెండు విధాలుగా సాధ్యపడుతుంది. (1) విదేశీ మార్కెట్ను సాధించడం (2) స్వదేశీ మార్కెట్ విస్తరించడం.

శ్రామికుల సంఖ్య పెరగడం ద్వారా మరియు మూలధన సంచయనం ద్వారా శ్రమ విభజన సాధ్యమౌతుంది. మరియు లాభదాయకమౌతుంది. మూలధన సంచయనం లాభదాయక స్థాయిపై ఆధారపడుతుంది. లాభదాయక స్థాయి మార్కెట్ పరిధిపై ఆధారపడుతుంది. కనుక శ్రమ విభజన మార్కెట్ పరిధిపై ఆధారపడియున్నదని గ్రహించవచ్చు.

### 7.3. ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రమ

దేశ సంపదను రెండు మార్గాలద్వారా పెంచవచ్చు. (1) ఉత్పాదక శ్రామికుల సంఖ్య పెంచడం. (2) శ్రామికుల ఉత్పాదకతను పెంచడం. ఈ సందర్భంలో ఉత్పాదక శ్రామికులంటే ఎవరనే ప్రశ్న ఎదురౌతుంది. ఉత్పాదక మరియ అనుత్పాదక శ్రామికుల మధ్యగల తేడాను ఆడమ్ స్మిత్ ద్వంద ప్రమాణం పై పేర్కొన్నారు.

### 7.3.1. మన్నిక మరియు మార్కెట్ గల సరుకు ప్రమాణం

ఈ ప్రమాణం ప్రకారం కార్మికులు ఉత్పత్తి చేయుసరుకులు నిల్వ చేయగల్గి ఉండాలి. వాటి ద్వారా లభించు ప్రయోజనాలకు మన్నిక స్వభావం ఉండాలి. అనుత్పాదక కార్మికుల ఉత్పత్తి చేయు సరుకుల సేవలు మన్నిక కల్గి ఉండవు. ఉత్పత్తి కాబడి వెంటనే వినియోగింపబడతాయి. ఈ ప్రమాణం దృష్ట్యా పాదరక్షల కర్మాగారంలో పనిచేయు కార్మికుడు ఉత్పాదక శ్రామికుడు. ఇంటి పనులు చేయువారు అనుత్పాదకులు.

### 7.3.2 విలువ సమకూర్చు ప్రమాణం

వస్తువుల ఉత్పత్తి ప్రక్రియలలో ఎలాంటి శ్రమ విలువను చేకూర్చునో అటువంటి శ్రమ మాత్రం ఉత్పాదక శ్రమ

అవుతుంది. అంటే అర్థమేమిటి ? ఆడమ్ స్మిత్ దీనికి రెండు అర్థాలు చెప్పారు. ఉత్పాదక శ్రమ ఉత్పత్తి ప్రక్రియలో కోల్పోయిన శ్రమకు తగినంత విలువను సృష్టిస్తుంది. ఎక్కువ ఉండదు. తక్కువ ఉండదు. ఈ భావన చలన రహితమైన ఆర్థిక వ్యవస్థకు వర్తిస్తుంది.

(2) ఉత్పాదక శ్రమ మిగులును సృష్టిస్తుంది. అంటే తనుకోల్పోయిన శ్రమ కంటే ఎక్కువ విలువను సృష్టిస్తుంది. శ్రామికుల పోషణ కంటె ఎక్కువ విలువ సృష్టించబడి, యజమానులకు లాభాలు ఏర్పడతాయి. ఈ భావన గతిశీల ఆర్థిక వ్యవస్థకు వర్తిస్తుంది. ఈ భావనను కార్ల్ మార్క్స్ స్వీకరించి, విశ్లేషించి తన విలువ మరియు మిగులు విలువ సిద్ధాంతాలను రూపొందించారు.

ఆడమ్ స్మిత్ పేర్కొన్న ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రమ భావనలపై అనేక విమర్శలు వచ్చాయి. ఆ విమర్శలు చేసిన వారిలో క్యానన్ మరియు షుంపీటర్ ప్రముఖులు. వారు ఆడమ్ స్మిత్ పేర్కొన్న ద్వంద ప్రమాణంలోని లోపాలను పేర్కొన్నారు. కొంతమంది శ్రామికుల సేవలను నిల్వ చేయకపోయినప్పటికి వాటికి సృష్టింపబడతుందని వారు పేర్కొన్నారు. ఉదాహరణకు హొటల్లో పనిచేయు కార్మికులు.

### 7.4. ఉత్పాదక అనుత్పాదక శ్రమ మరియు మూలధన సంచయనం.

ఆడమ్ స్మిత్ పై పేర్కొన్న భావనలపై వచ్చిన విమర్శలు ఉన్నప్పటికినీ అతడు రూపొందించిన విశ్లేషణ మూలధన సంచయనానికి తోడ్పడుతుందని తర్వాత వెలువడిన రచనలలో బయటపడింది. ఆడమ్ స్మిత్ రూపొందిన ఉత్పాదక శ్రమ భావనలో మూడు విలక్షణమైన అంశాలు గలవు. . (1) తమ ఆదాయం ద్వారా ఆదాచేయు వ్యక్తి తన మూలధనాన్ని పెంపొందించుకొనగలడు. మిగులు విలువ లేక ఆదాయం చేకూరు) శ్రామికులు ఉత్పాదక శక్తులని పేర్కొన్నాముగదా ! అలాగే మిగులు విలువను లేక ఆదాయాన్ని సృష్టించని వారు అనుత్పాదక శ్రామికులవుతారు. అటువంటి వారు యజమానికి లాభాన్ని చేకూర్చలేరు. మూలధన సంచయనం కుంటుపడుతుంది. (2) వార్షిక పొదుపు క్రమంగా వినియోగించబడుతుంది. నిల్వ చేయబడదు. మిగులు విలువ సృష్టించుట వల్ల యజమానికి లాభాలు సమకూరి, మూలధన సంచయనం జరుగుతుంది, తద్వారా కార్మికుల డిమాండ్ పెరుగుతుంది. శ్రమ విభజన జరగుతుంది. మార్కెట్ విస్తరిస్తుంది. ఆర్థిక ప్రగతి కొనసాగుతుంది.

### 7.4.1. అనుత్పాదక కార్మికులు సాధారణంగా సోమరిపోతులు.

సోమరితనాన్ని అనేక విధాలుగా అర్థం చేసుకోవచ్చు. ఈ భావనకు ఉద్యోగిత మరియు నిరుద్యోగిత భావనతో సంబంధంలేదు. ప్రచ్ఛన్న నిరుద్యోగిత భావనకు దీనితో సంబంధమున్నది. ప్రచ్ఛన్న నిరుద్యోగిత అభివృద్ధి చెందుచున్న దేశాలలో ప్రధానమైన సమస్యగా తయారైనది. పేదరికంతో దీనికి సంబంధం గలదు అనుత్పాదక కార్మికులుగా మార్చడం అవసరం. అంటే సోమరితనాన్ని నిర్మూలించాలి. మిగులు విలువను సృష్టించి, మూలధన సంచయనం పెంపొందించాలని దీని అర్థం. అప్పుడు ఆర్థిక ప్రగతి పుంజుకుంటుంది. ఆడమ్ స్మిత్ యొక్క ఉద్దేశ్యం కూడా అదే.

### 7.5 ఆర్థిక ప్రగతి లేక ఆర్థికవృద్ధి

ఇటీవలి కాలంలో ఆర్థిక ప్రగతి అనే మాట కంటే ఆర్థిక వృద్ధి అనే భావన అధిక ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. ఆడమ్ స్మిత్ దేశ సంపదను పెంచు మార్గాలను అన్వేషించారు. ఆర్థిక ప్రగతి సూత్రాలను విశ్లేషించారు. వారురూపొందించిన ప్రగతి సూత్రాలను ఆర్థికవృద్ధి నమూనా రూపంలో వివరిద్దాం. ఆర్థిక ప్రగతి సిద్ధాంతాన్ని క్లుప్తంగా చెప్పడమే నమూనా అని అంటారు.

ఆడమ్ స్మిత్ ఆర్థిక వృద్ధి నమూనాకు శ్రమ విభజన మూలాధారం. శ్రమ విభజన జరగాలంటే కార్మికుల సంఖ్య, ఉత్పాదకత పెరగాలి. మూలధన సంచయనం జరగాలని మనము గ్రహించాము. పై పేర్కొన్న కారకాల పరస్పర ప్రక్రియ

ద్వారా ఆర్థికవృద్ధి జరుగుతుంది. వాటిని వివరిద్దాం.

(1) మూలధన సంచయనం పెరుగుట ద్వారా ఉత్పాదక మరియు అనుత్పాదక కార్మికుల మధ్యగల నిష్పత్తి పెరుగుతుంది. పేర్కొన్న సూత్రాన్ని 5.1 వ పటం ద్వారా నిరూపించవచ్చు.



పటం - 5.1
వివరణ : ఉ.కా = ఉత్పాదక కార్మికులు
కా.స. = కార్మికుల సరఫరా

5.1 పటంలో కొన్ని ప్రమేయాలు గలవు. కార్మికుల వేతనస్థాయి స్థిరంగా ఉంటుంది. అది OW కు సమానం. ఆదాయం నుండి ఏర్పడే పొదుపు మరియు మూలధన రేటు స్థిరంగా ఉంటాయి. ప్రారంభంలో మూలధన నిల్వ OC కి సమానం. ఉత్పాదక కార్మికుల సంఖ్య OM కు సమానం. మొత్తం వేతన చెల్లింపు OW OM కు సమానం. స్థూల ఆదాయం OM QP కి సమానం. నికర ఆదాయం లేక ఆర్థిక మిగులు WPQ కు సమానం. నికర ఆదాయంలోని ఎక్కువ భాగాన్ని పొదుపు చేయడం జరుగుతుంది. తద్వారా మూలధన నిల్వ E నుండి $C_1$ వరకు పెరుగుతుంది. పెరిగిన మూలధన నిల్వ ఉత్పాదక కార్మికుల సంఖ్యను M నుండి $M_1$ వరకు పెంచుతుంది. $P_1$,$Q_1$, కొత్త ఉపాంత ఉత్పత్తి రేఖ అవుతుంది. నికర ఆదాయం $WQ_1P_1$ స్థాయికి పెరుగుతుంది. పెరిగిన నికర ఆదాయం ద్వారా మూలధన నిల్వ $C_1$ నుండి $C_2$ స్థాయికి పెరుగుతుంది. ఉద్యోగిత $M_1$ నుండి $M_2$ స్థాయికి చేరుతుంది. నికర ఆదాయం $WQ_2P_2$ వరకు చేరుకొంటుంది. ఈ విధంగా పెరిగే మూలధన సంచయనం ఉత్పాదక ఉద్యోగితను పెంచుతుంది. తద్వారా ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రామికుల నిష్పత్తి పెరుగుతుంది. ఆర్థిక వృద్ధి పుంజుకుంటుంది. అంటే నికర ఆదాయ పెరుగుతుంది.

2. శ్రామికుల డిమాండ్ పెరుగుటవల్ల జీవనాధార వేతనరేటు కంటే వాస్తవ వేతన రేటు పెరిగి కార్మిక సరఫరాను పెంచుతుంది. ఈ అంశాన్ని శ్రమ విభజన భావనను వివరించు సందర్భంగా పేర్కొన్నాము అందువల్ల ఇచ్చట మరొకసారి వివరించడంలేదు.

3. శ్రామికుల జనాభా పెరిగే కొద్దీ మార్కెట్ పరిమాణం (పరిధి) పెరిగి శ్రమ విభజన విస్తరించుటకు ఆస్కారమున్నది. ఈ అంశాన్ని 5.2 పటం ద్వారా వివరించాం.



పటము 5.2

వివరణ : TED = మొత్తం సార్థక డిమాండ్

మూలధన సంచయనం ద్వారా ఉత్పాదక ఉద్యోగిత పెరుగుతుంది. 5.2 పటంలో చూపినట్లు ఉద్యోగిత OM నుండి OM, స్థాయికి చేరుతుంది. తద్వారా మొత్తం వేతనాల చెల్లింపు పెరుగుతుంది. ఆ ప్రక్రియద్వారా మొత్తం సార్థక డిమాండ్ TED నుండి TED, స్థాయికి పెరుగుతుంది. తర్వాత TED, స్థాయి పుంజుకొంటుంది. అంటే మార్కెట్ పరిమాణం విస్తరిస్తుందని గ్రహించాలి. ఉద్యోగిత పెరిగేకొద్దీ శ్రమ విభజన పెరిగి, నికర ఆదాయం పెరగి, మూలధన కల్పన జరుగుతుంది. తద్వారా ఆర్థికవృద్ధి పుంజుకొంటుంది.

**7.6. విలువ సిద్ధాంతం**

**7.6.1. నీరు - వజ్ర వైపరీత్యం**

వస్తువు విలువ నిర్ణయించే అంశాలపై చర్చ పురాతన కాలం నుంచి చెలరేగింది. ఆడమ్ స్మిత్ కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. అనేక కోణాలనుండి ఈ చర్చను కొనసాగించారు. వస్తువు యొక్క ప్రయోజనం వస్తువు యొక్క విలువను నిర్ణయిస్తుందా ? లేదా ? వస్తువు య్యొ విలువ ఆ వస్తువు యొక్క ప్రయోజనంపై ఆధారపడి ఉండదని నీరు - వజ్రాల వైపరీత్యం ద్వారా నిర్ణయించారు. నీటికి వినియోగ విలువ ఎక్కువ. ఇది తెలిసిన విషయమే! వజ్రానికి వినియోగ విలువ తక్కువ. కానీ నీటికి మారకం విలువ తక్కువ. 'వజ్రానికి మారకం విలువ ఎక్కువని చెప్పనవసరము లేదు. వినియోగం ఎక్కువగా ఉన్న నీటికి మారకం విలువ అతి తక్కువగా ఉండుట ఆడమిస్మిత్ ను ఆశ్చర్యపరచింది. అందుకే దీన్ని వైపరీత్యంగా పేర్కొని, వస్తువు విలువ వినియోగ ప్రయోజనంపై ఆధారపడదని తీర్మానించారు. మారకం విలువను నిర్ణయించే అంశాలు పరిశీలించారు.

**7.6.2. విలువ సారాంశము, కొలమానం**

ఒక వస్తువు యొక్క మారకం విలువను విశ్లేషించుటలో ఆడమ్ స్మిత్ క్రింద పేర్కొన్న మూడు ప్రశ్నలను ఎదుర్కొన్నారు. అవి ఏవనగా :

(1) మారక విలువ యొక్క వాస్తవ కొలమానం ఏది ?

(2) ఈ వాస్తవ ధరలోని భాగాలేమిటి ?

(3) వస్తువుల వాస్తవ ధర వాటి సహజధరతో సమానం కాకుండా ఏర్పడే అవరోధాలేమిటి ?

పై ప్రశ్నలకు ఆడమ్ స్మిత్ వివరించిన సమాధానాలను తెలిసికొందాం.

**7.6.3. విలువ కొలమానం:**

ప్రామాణికమైన కొలమానం కావాలంటే ఆ వస్తువు విలువ స్థిరంగా ఉండాలి. విలువైన లోహాలు (బంగారు, వెండి వంటివి) ధాన్యాలు ఈ ప్రమాణాన్ని సంతృప్తి పరచలేవు. అందువల్ల ఆడమ్ స్మిత్ వాటిని త్రోసి పుచ్చారు. అతని దృష్టిలో విలువ కొలిచేది, దానికి మూలాధారమైనది శ్రమ మాత్రమే. శ్రామికుల శ్రమలో తేడాలు లేవా ? ఎందుకు లేవు ? ఉన్నాయి. అన్ని రకాలైన శ్రమను ఒక సాధారణ కొలమానానికి కుదించాలి. ఇది ఎలా సాధ్యం ? ఆడమ్ స్మిత్ దృష్టిలో ఇది సాధ్యమే. శ్రమ త్యాగం సాధారణ కొలబద్దగా వాడవచ్చని అతడు అభిప్రాయపడ్డాడు. శ్రామిక మార్కెట్లో సంపూర్ణ పోటీఉండటం వల్ల శ్రమత్యాగాన్ని బట్టి శ్రామికుల వేతనం నిర్ణయించబడుతుంది. ఎక్కువ శ్రమ త్యాగం ఉన్న పనులందు (వృత్తులందు) ఎక్కువ ద్రవ్య వేతనం లభించుట వల్ల, తక్కువ శ్రమ త్యాగంగల వృత్తులనుండి కార్మికుల కదలిక జరుగుతుంది. తద్వారా ఎక్కువ శ్రమ త్యాగం చేయువారికి ఎక్కువ తక్కువ శ్రమ త్యాగం చేయువారికి తక్కువ వేతనం లభిస్తుంది. శ్రామికుల ప్రతిఫలం వారి శ్రమ త్యాగానికి సమానమౌతుంది. కనుక ఆడమ్ స్మిత్ దృష్టిలో విలువ కొలమానం శ్రమ పరిమాణం కాదు శ్రమ త్యాగం మాత్రమే. కనుక ఆడమ్ స్మిత్ సమానమైన శ్రమ త్యాగం అన్ని చోట్లా, అన్ని వేళలా సమానమైన ద్రవ్య పారితోషికాన్ని పొందుతుందని వాదించారు. ఈ వాదన వెనుక అనేక ప్రమేయాలున్నాయి. లాక్ అనే తత్వశాస్త్రజ్ఞుడు ప్రవేశ పెట్టిన మానవవాదన ఇందు ప్రముఖమైనది.

**7.6.4. విలువ నిర్ణయాంకాలు**

ఒక వస్తువు సాపేక్ష విలువను ఏ అంశాలు నిర్ణయిస్తాయి ? ఈ ప్రశ్నకు ఆడమ్ స్మిత్ సరైన సమాధాన్ని ఇవ్వలేకపోయారు. తన సమాధానాన్ని రెండు సిద్ధాంతాల ద్వారా పేర్కొన్నారు. (1) మొదటిది శ్రమ వ్యయ లేక శ్రమ పూరితమైన సిద్ధాంతం. (2) రెండవది శ్రమ ఆజ్ఞాపించగల సిద్ధాంతం, వీటిని గూర్చి క్లుప్తంగా వివరిద్దాం.

**7.6.5 శ్రమ పూరిత సిద్ధాంతం :** (Lalour Embodied Theory)

ఈ సిద్ధాంతం వివరణ ఆడమ్ స్మిత్ ఆదిమ ఆర్థిక వ్యవస్థతో మొదలిడతాడు. అలాంటి వ్యవస్థలో ఉత్పత్తి కారకం శ్రమ మాత్రమే మూలధనం లేదు. భూమికి కొరత లేదు. అటువంటి ప్రారంభ దశలో సాపేక్ష విలువ ఆ వస్తువును ఉత్పత్తి చేయుటలో జరుగుశ్రమకు సమానమౌతుంది. ఉదాహరణకు A అను వస్తువును ఉత్పత్తి చేయుటకు 5 యూనిట్లు శ్రమ కావలసివస్తే B అను వస్తువును తయారు చేయుటకు 10 యూనిట్ల శ్రమ కావలసి వస్తే ఒక యూనిట్ B వస్తువుకు 2 యూనిట్ల A వస్తువులు మారకమౌతాయి. కనుక 2A=B. శ్రమ వ్యయం మరియు శ్రమ ఆజ్ఞాపించడం ఒకటే.

ఆదిమ సమాజకాలం నుండి ఆడమ్ స్మిత్ తన సమకాలీన యుగానికి దృష్టిని సారిస్తాడు. ఆయన కాలంలో పారిశ్రామిక విప్లవం ప్రారంభమై విస్తరిస్తున్నది. మూలధన సంకలనం పెరుగుచున్నది. భూమి కొరత సర్వత్రా ఏర్పడింది. కనుక అతడు, శ్రమతో పాటు, మూలధన, భూమి యొక్క పాత్రలను గ్రహించారు. మూలధనానికి లాభం, భూ స్వామికి బాటకం చెల్లించవలసిన ఆవశ్యత గుర్తించబడినది. కార్మికుల వేతనాలను చెల్లించవలసిన అవసరాన్ని ఏనాడో గుర్తించాడు. ఇటువంటి ఆర్థిక వ్యవస్థలో వస్తువు విలువ శ్రమ వ్యయం పై మాత్రమే ఆధారపడదు. మూలధన, భూమి సేవలుఇందులో ప్రవేశిస్తాయి. కనుక వస్తువు యొక్క ధర శ్రమ వ్యయం కంటే హెచ్చుగా ఉంటుంది. అందువల్ల శ్రమ వ్యయం శ్రమ ఆజ్ఞాపన (Labour Command) కంటే తక్కువ. ఈ రెండు సమానం కావు. వేరే మాటల్లో చెప్పాలంటే ఒక వస్తువవు ధర

మొత్తం ఉత్పత్తి వ్యయం (అంటే వేతనాలు, బాటకం, లాభాలు కూడా ఖర్చుగా లెక్కించి) పై ఆధారపడుతుంది. కేవలం కార్మిక శ్రమ మీద మాత్రమే గాదు. కనుక శ్రమ వ్యయం శ్రమ ఆజ్ఞాపించడం కంటే తక్కువ. (మొత్తం వ్యయాన్ని కూడా శ్రమ యూనిట్లలో కొలుస్తారని గమనించాలి).

### 7.6.6. మార్కెట్ ధర మరియు సహజధర

మార్కెట్ ధర డిమాండ్ మరియు సరఫరా శక్తులచే నిర్ణయించబడుతుంది. దీన్నే స్వల్పకాలిక ధర అనికూడా అంటారు. దీర్ఘకాలిక ధర కాలక్రమేణ సమతౌల్య దశకు చేరి స్థిరపడుతుంది. దీన్నే సహజధర అంటారు. మార్కెట్ ధరకు సహజధరకు తేడా ఉంటుంది. అరుదుగా అవి రెండూ సమానమౌతాయి. స్వల్పకాలంలో ధర మార్పు వల్ల మార్కెట్ సమతౌల్యమేర్పడుతుంది. దీర్ఘకాలంలో వస్తుపరిమాణం మార్పు వల్ల సమతౌల్యమేర్పడుతుందని వాల్రాస్ మరియుమార్షల్ పండితులు తర్వాత కాలంలో నిరూపించారు. వీటి పునాదులు ఆడమ్ స్మిత్చే రూపొందింపబడినవే.

ఆడమ్ స్మిత్ రూపొందించిన విలువ సిద్ధాంతంపై అనేక విమర్శలు వచ్చాయి. వాటిలో కొంత వాస్తవం లేకపోలేదు. ఆడమ్ స్మిత్ మార్గాన్ని వేశాడు. తర్వావత వచ్చినవారు ఆ మార్గాన్ని విస్తృత పరచి గట్టిపరచారు. అతడు రూపొందించిన విలువ సిద్ధాంతం ఈ నాటకీ చర్చింపబడుచున్నది.

### 7.7. పంపిణీ సిద్ధాంతం :

ఆడమ్ స్మిత్ యొక్క పంపిణీ సిద్ధాంతం అతని విలువ సిద్ధాంతం నుండి వెలవడినదే. సహజ వేతనం, సహజలాభం, సహజ బాటకం వస్తువుయొక్క సహజ ధరను నిర్ణయిస్తాయి. కనుక సహజవేతనం, సహజ భం సహజ బాటకం ఎలా నిర్ణయింపబడతాయో తెలిసికోవాలి.

### 7.7.1. వేతన సిద్ధాంతం

ఆడమ్ స్మిత్ తన 'దేశాల సంపద' అను గ్రంథంలోని 'వేతనాలు' అను వాటిలో ముఖ్యమైనవి : అధ్యాయంలో అనేక వేతన సిద్ధాంతాలను గూర్చి చర్చించారు. వాటిలో ముఖ్యమైనవి:

(1) వేతన నిధి సిద్ధాంతం

(2) జీవనోధార వేతనం

(3) బేరసారాల సిద్ధాంతం మరియు

(4) ఉత్పాదక సిద్ధాంతం.

పై పేర్కొన్న సిద్ధాంతాలపై చర్చకొనసాగించినప్పటికీ అతడు ప్రధానంగా రెండు సిద్ధాంతాలను లోతుగా స్వల్పకాలిక డిమాండ్ మరియు సరఫరా సిద్ధాంతం. (2) దీర్ఘకాలిక జీవనోధార సిద్ధాంతం.

స్వల్పకాలంలో వేతనాలను డిమాండ్ మరియు సరఫరా శక్తులు ప్రభావితం చేస్తాయి. శ్రామికుల డిమాండ్ను ప్రభావితం చేస్తుంది. వేతనాల నిధి మూలధన పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. కనుక మూలధన నిల్వ పెరిగేకొద్దీ, శ్రామికుల డిమాండ్ పెరుగుతుంది. మూలధన నిల్వ తగ్గితే శ్రామికుల డిమాండ్ తగ్గుతుంది. సరఫరావైపున జనాభా సంఖ్య కార్మికుల సరఫరాను నిర్ణయిస్తుంది.

దీర్ఘకాలంలో వేతనాల స్థాయి జీవనోపాది కంటే తగ్గదు. మూలధన సంచయనం జరుగుటవల్ల, వేతనాల నిధి పెరిగి కార్మికుల డిమాండ్ మరియు వేతన రేటు పెరిగే అవకాశమున్నది. అయితే జనాభా పెరుగుదల తద్వారా కార్మిక సరఫరా పెరగడం వేతనాలను కృంగదీస్తుంది. కనుక దీర్ఘకాలంలో వేతనాల స్థాయి జీవనోపాధికి సమానంగా ఉంటుంది.

పై పేర్కొన్న విశ్లేషణ నిగమన పద్ధతినను సరించి చేయబడినది.

తన సమకాలీన పరిస్థితులందు ఇంగ్లాండులో వేతనాలస్థాయి ఈ ఆడమ్ స్మిత్ ఆగమన పద్ధతిని కూడా అనుసరించారు. జీవనోపాధి కంటే అధికంగా ఉండుటను గమనించారు. కనుక పారిశ్రామికంగా అభివృద్ధి చెందుదేశాలలో వేతనస్థాయి జీవనోపాధి కంటే అధికంగా ఉంటుందని నిరూపించారు.

### 7.7.2) బాటక సిద్ధాంతం :

బాటక స్వభావాన్ని గూర్చి అది అవతరించు విధానాన్ని గూర్చి ఆడమ్ స్మిత్కు ఖచ్చితమైన అభిప్రాయం లేదు. బాటకం వస్తువు ధరను ప్రభావితం చేస్తుందని, కనుక ఆదాయం నుండి దాని వాటాను చెల్లించాలని వాదించారు. మరొక సందర్భంలో బాటకం ధరచే నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. కనుక బాటకం చెల్లించని భూములు సాగుబడిలోనికి రావు. తక్కువ లేక ఎక్కువ బాటకం ధర యొక్క ఫలితమే. వస్తువుల ధర పెరిగితే బాటకం పెరుగుతుంది తగ్గితే తగ్గుతుంది. ఆర్థికాభివృద్ధి జరిగేకొద్దీ వస్తువుల ధర పెరిగి, బాటకం కూడా పెరుగుతుంది. కనుక భూస్వాములు అధిక ప్రయోజనాన్ని పొందుతారని స్మిత్ భావించారు.

### 7.7.3. లాభాల సిద్ధాంతం

మూలధన పెట్టుబడి ద్వారా లభించే ఆదాయాన్ని లాభంగా స్మిత్ పరిగణించారు. ఋణాల ద్వారా వచ్చే ఆదాయాన్ని వడ్డీగాను పెట్టుబడుల ద్వారా లభించు ఆదాయాన్ని లాభంగాను స్మిత్ పేర్కొన్నారు.

లాభాల రేటు మూలధన సంచయనం విలోమరీతిలో ప్రవర్తిస్తాయి. మూలధన పరిమాణం పెరిగే కొద్ది లాభాల రేటు క్షీణిస్తుంది. ఇందుకు మూడు కారణాలను స్మిత్ పేర్కొన్నారు.

(1) పెట్టుబడిదారులలందు మార్కెట్లను కైవసం చేసికొనుటలో పోటీ పెరుగుతుంది.

(2) లాభసాటిగల పెట్టుబడుల అన్వేషణ కష్టసాధ్యమౌతుంది.

(3) శ్రామికుల డిమాండ్ పెరుగుటచే వేతనాలు పెరుగుతాయి. ప్రగతి మార్గంలో పయనించే ఆర్థిక వ్యవస్థలో మూలధన రాశి కార్మికుల డిమాండ్ పెరుగుతుంది. వేతనాలు పెరుగుతాయి. లాభాలు తగ్గుతాయి. ఈ పరిణామం కార్మిక శ్రేయస్సుకు దారి తీస్తుంది. తద్వారా సమాజ శ్రేయస్సు కూడా పెరుగుతుందని. ఆడమ్ స్మిత్ భావించారు. కొత్తగా కనుకొన్న అమెరికా వంటి దేశాలందు ఆర్థికాభివృద్ధితో పాటు వేతనాలు మరియు లాభాలు కూడా పెరుగుతాయి. వాటి మధ్య పోటీ ఉండదని స్మిత్ భావించారు.

### 7.8. స్వేచ్ఛా వాణిజ్య విధానం :

ఆడమ్ స్మిత్ సహజ వాదాన్ని, ఆశావాదాన్ని గట్టిగా విశ్వసించారు. ఆడమ్ స్మిత్ తన Theory of Moral Sentiments (1759) గ్రంథంలో సహజవాదాన్ని వివరించారు. దైవ ప్రసాదమైన మనోభావాల (Sentiments) వల్ల మానవ ప్రవర్తన నిర్దేశించబడి మానవ శ్రేయస్సుకు, సంతోషానికి దారి తీస్తుందని స్మిత్ భావించారు. వారు పేర్కొన్న మనోభావాలందు ముఖ్యమైనవి మూడు.

(a) తన మీద తనకు ప్రేమ మరియు సానుభూతి

(b) స్వతంత్రంగా ఉండాలను కోరిక మరియు హుందాతనం

(c) పనిచేయు అలవాటు మరియు వినిమయ ప్రవృత్తి గల్గి ఉండటం.

పై పేర్కొన్న మనోభాపాల జంటలు మానవ స్వభావాన్ని, ప్రవర్తను వ్యక్తి శ్రేయస్సును, సమాజ శ్రేయస్సు పెంపొందిస్తాయి. న్యూటన్ శాస్త్రజ్ఞుడు ప్రతిపాదించిన భూమ్యాకర్షణ శక్తి సిద్ధాంతం భౌతిక ప్రపంచంలో ప్రశాంతత ఏలా

సృష్టిస్తుందో, ఆడమ్ స్మిత్ ప్రతిపాదించిన మనో భావాలు మానవ సమాజంలో ప్రశాంతతను సృష్టిస్తాయి, ప్రోత్సహిస్తాయి. అందువల్ల సమాజంలో అంతఃకలహాలు ఏర్పడక ప్రశాంత వాతావరణం ఉంటుంది. ఇలాంటి పరిస్థితిని 'అదృశ్యహస్తం' యొక్క ప్రభావమని స్మిత్ భావించారు. స్వేచ్ఛా వాణిజ్య విధానం సహజవాదం మరియు ఆశావాదంపై నిర్మించబడిన భవనం. స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని సమర్థిస్తూ ఆడమ్ స్మిత్ రెండు వాదనలను ప్రతిపాదించారు. అవి (1) మార్కెట్ చట్టాలు (2) కదలిక చట్టాలు వీటిని క్లుప్తంగా వివరిద్దాం.

**7.8.1. మార్కెట్ చట్టాలు :**

మార్కెట్ చట్టాల ఆధారంగా మార్కెట్లోని అంతర్గత శక్తులు పనిచేయుటను స్మిత్ వివరించారు. మార్కెట్ పనిచేయుటకు రెండు శక్తులు అవసరం. అవి (1) స్వయం కృషి ప్రేరణ (2) పోటీ పై రెండు శక్తులు సహజంగా ఏర్పడతాయి. స్వయం కృషి ప్రేరణతోకూడిన వ్యక్తులు వస్తువుల ఉత్పత్తిలో పోటీబడి పనిచేస్తారు. వాటిని పోటీబడి అమ్ముతారు. తద్వారా ధరలు అదుపులో ఉంటాయి. ఎలాంటి బహిర్గత శక్తికి ఇందులో ప్రమేయం లేదు ఇలాంటి పరిస్థితినే 'అదృశ్య హస్తం' యొక్క ప్రతిఫలమని స్మిత్ భావించారు. దీనివల్ల మార్కెట్లో సమతౌల్యత ఏర్పడి సమాజశ్రేయస్సు గరిష్ట స్థాయికి చేరుతుంది.

**7.8.2. కదలిక చట్టాలు :**

ఇందులో రెండు అంశాలు గలవు

(1) మూలధన సంచయన సిద్ధాంతం

(2) జనాభా సిద్ధాంతం.

(1) మూలధన సంచయన సిద్ధాంతాన్ని గూర్చి ఇదివరకే చర్చించాము. ఇది ఆర్థిక వ్యవస్థ గమనశీలతను శాశిస్తుంది. శ్రమ విభజనను పెంచుతుంది. మార్కెట్ పరిమాణాన్ని విస్తరింపజేస్తుంది. వేతనాలు పెరుగుటవల్ల లాభాలు పడిపోతాయి. మూలధనసంచయనం కుంటు పడుతుంది. అయితే నిరాశా జనకం అంతరించి ఆశా కిరణాల జనాభా సిద్ధాంతం ద్వారా ఏర్పడతాయి.

2. వేతనాలు పెరుగుట వల్ల, కార్మిక జనాభా పెరుగుటకు ఆస్కారమున్నది. తద్వారా అంటే కార్మిక సరఫరా పెరగడం వల్ల వేతనాలు తగ్గుతాయి. లాభాలు పెరుగుతాయి. మూలధన సంకలనం పుంజుకుంటుంది. మూలధనసంకలాన్ని పెంచే శక్తులవల్ల ఆర్థిక ప్రగతి పుంజుకుంటుంది.

**7.9. శ్రీ స్వేచ్ఛా వ్యాపార విధానం ప్రభుత్వ విధానాలు :**

స్వేచ్ఛా వ్యాపార విధానం సహజవాదం మరియు ఆశవాదాల పై నిర్మించబడినది. ఈ భవనంపై ఆడమ్స్మిత్ ఆర్థిక ఉదారతతో కూడిన జెండాను ఎగుర వేశారు. తన ఆర్థిక ఉదారవాదాన్ని సమర్థిస్తూ అతడు రెండు వాదనలను చేశాడు. మొదటిది ఋణాత్మకమైనది. రెండవది ధనాత్మకమైనది. ఋణాత్మకమైన వాదనలు ఆర్థిక రంగంలో ప్రభుత్వ జోక్యాన్ని ప్రతిఘటిస్తాయి. ధనాత్మక వాదనలు స్వేచ్ఛా వ్యాపారాన్ని సమర్థిస్తాయి.

**7.9.1. ప్రభుత్వ జోక్యం ఉండరాదు**

ఆర్థికరంగంలో ప్రభుత్వ జోక్యాన్ని ప్రతిఘటించడానికి స్మిత్ పేర్కొన్న వాదనలు ఇలా ఉన్నాయి. మార్కెట్ వ్యవస్థ తన పనిని తాను స్వయంప్రేరిత మానవ మనో భావాల కనుగుణంగా చేసుకుంటూపోతుంది. తద్వారా వయక్తిక, సామాజిక శ్రేయస్సు గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. ఎవరికి కావలసింది వారే సమకూర్చుకొంటారు. అలాంటి పరిస్థితిలోప్రభుత్వజోక్యం

మార్కెట్ వ్యవస్థ పనిచేయు పద్ధతిని ఆటంక పరుస్తుంది. తద్వారా ఆర్థిక ప్రగతి, మానవ శ్రేయస్సు కుంటుపడతాయి.

మార్కెట్ పనిచేయుటలో జోక్యం పుచ్చుకోవడం రెండురకాలుగా ఉంటుంది. మొదటిది మార్కెట్ కార్యకలాపాలను క్రమ బద్ధీకరించడం లేదా సంస్కరించడం రెండవది ప్రభుత్వం స్వయంగా ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొని వస్తువులను, సేవలను ఉత్పత్తి చేయడం. దీన్నే ప్రభుత్వ రంగమంటారు. ఆడమ్స్మిత్ ప్రభుత్వం ఉత్పత్తిరంగంలో దిగరాదనివాదించారు. ఇందుకు వారు పేర్కొన్న కారణాలు ఇలా ఉన్నాయి. వాడడంలో

(a) ఒకరి డబ్బును మరొకరు ఖర్చు చేయడంలో వృధా జరుగుతుంది. ప్రభుత్వం ప్రజలనుండి సేకరించిన డబ్బును కూడా వృధా జరుగుతుంది....

(b) పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వర్తించుటలో, అజమాయిషీ చేయుటలో ప్రభత్వ యంత్రాంగానికి సామర్థ్యత ఉండదు. అలాంటపుడు పారిశ్రామిక,

(c) ప్రభుత్వాలు తాము విధిగా చేపట్టవలసిన కార్యక్రమాలనే నీతివంతంగా సమర్థంగా నడపడంలేదువ్యాపార కార్యకలాలను ఎలా సమర్ధవంతంగా నడపగలవు? ప్రజాధనము దుర్వినియోగమౌతుంది. కనుక ప్రభుత్వాలు ఆర్థిక కార్యకలాపాలను చేపట్టరాదు.

### 7.9.2 స్వేచ్ఛా వ్యాపారవాదన

ఆడమ్స్మిత్ స్వేచ్ఛా వ్యాపారాన్ని సమర్ధించారు. వ్యాపారంపైగల నియమనియంత్రణలను సడలించాలని వాదించారు. స్వేచ్ఛాపూరిత వాతావరణం వయక్తిక, సామాజిక ప్రయోజనాన్ని గట్టిపరచి, పోషిస్తుందని అతడు గట్టిగానమ్మార. అటువంటి వాతావరణంలో మార్కెట్లు సమర్థవంతంగా పనిచేస్తాయి. శ్రమ విభజన పుంజుకొంటుంది. విదేశీ వ్యాపారం మార్కెట్ విస్తరణకు తోడ్పడుతుంది. వ్యక్తుల విషయంలో ఏది వాస్తవమో దేశాల విషయంలో అదే నిజమౌతుంది. స్వేచ్ఛావ్యాపారం సర్వత్రా వాంఛనీయమైనది. వ్యక్తుల దేశాల శ్రేయస్సు గరిష్టస్థాయికి చేరుతుంది. కనుక ప్రభుత్వాలు స్వేచ్ఛావ్యాపారాన్ని ప్రోత్సహించాలి. నియంత్రించరాదు. సేచ్ఛావ్యాపారం వినియోగదారు శ్రేయస్సుకు రక్షణకవచంలాంటిది. ఉత్పత్తిదారు కొంత ఇబ్బందిపడవచ్చు. కానీ వినియోగదారుడు లాభపడతాడు కనుక స్వేచ్ఛావ్యాపారం అభిలషనీయమైనదే.

### 7.10. పబ్లిక్ ఫైనాన్స్

ప్రభుత్వాలు తమ దైనందిన, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి చేయుఖర్చులు, పై ఖర్చులను భరించుటకుభుత్వాలు చేపట్టు వనరుల సేకరణ, ఒకదానితో ఒకదానిని సమన్వయపరచి నిర్వహించు కార్యక్రమాలనన్నింటినీ పబ్లికైనాన్స్' అని పేర్కొంటారు. ఆడమ్స్మిత్ ప్రభుత్వాలు మార్కెట్ రంగంలో జోక్యం పుచ్చుకోరాదని చేసిన వాదనను మనము తెలిసికొన్నాము. అతనిదృష్టిలో ప్రభుత్వాల పరిధి సంకుచితమైనదే.

### 7.10.1. ప్రభుత్వవిధులు

ప్రభుత్వాలుచేపట్టవలసిన విధులను ప్రధానంగా మూడురకాలుగా అతను పేర్కొన్నారు:

1). రక్షణ: దేశ ప్రజలను అంతర్గత, బహిర్గత దుష్టశక్తుల నుండి, కాపాడడం ప్రభుత్వాల ప్రాధమిక కర్తవ్యం సామాన్యంగా అన్ని దేశాలందు సామాజిక విద్రోహచర్యలు, అల్లకల్లోలు ప్రబలతాయి. విదేశీ దండయాత్రలు జరుగుతాయి. వీటిని ఎదుర్కొనుటకు తగినంత రక్షణ సిబ్బందిని నియమించడం, తగినంత రక్షణ సామాగ్రిని కల్గి ఉండడం అవసరం. దేశానికి రక్షణ కల్గించలేని ప్రభుత్వాలు మనలేవు. కనుక సిరిసంపదల కంటే రక్షణ మెరుగైనదని ఆడమ్‌స్మిత్ భావించాడు.

**7.10.2. న్యాయమైన పరిపాలన**

వ్యక్తుల మధ్య, సమాజంలోని సంస్థలమధ్య బేదాభిప్రాయాలు చెలరేగవచ్చు. అటువంటపుడు వాటిని అహింసా మార్గంలో పరిష్కరించాలి. అందుకు న్యాయ వ్యవస్థను ఏర్పరచాలి. సక్రమంగా నడపాలి చట్టం దృష్టిలో అందరూ సమానులే అను భావనను వాస్తవం చేయాలి. న్యాయవ్యవస్థ ధనికుల, దుర్మార్గుల చేతిలో కీలుబొమ్మ కారాదు. అటువంటి న్యాయవ్యవస్థను నడపడం ప్రభుత్వ బాధ్యత సమర్ధవంతమైన, నిజాయతీ గల న్యాయమూర్తులను, న్యాయ స్థానాలను నియమించాలి, నెలకొల్పాలి. ఆ ఖర్చును ప్రభుత్వమే భరించాలి.

**7.10.3. పబ్లిక్ వర్క్స్ మరియు సంస్థలు :**

వ్యక్తులు తమంతకు తామే నిర్మించుకొనలేని, స్థాపించుకొనలేని పనులను, సంస్థలను ప్రభుత్వాలు చేపట్టాలి. ఇట్టి వాటిని సామాజిక వస్తువులంటారు. వీటిని మూడు రకాలుగా విభజించవచ్చు. (%ఖ%) వ్యాపార మరియు వాణిజ్య కార్యకలాపాలను పెంపొందించునవి. ఉదాహరణకు బ్రిడ్జిలు (%ఎ%) యువకుల విధ్యాభ్యాసం, శిక్షణ. (%ఓ%) సార్వత్రిక విద్యా కార్యక్రమాలు. పై పేర్కొన్న అంశాలను బట్టి విద్యారంగానికి ఆడమ్ స్మిత్ ఎంత ప్రాముఖ్యత ఇచ్చాడో గమనించవచ్చు.

**7.10.4. ఆదాయ మార్గాలు : పన్నుల సూత్రాలు**

పై పేర్కొన్న విధులను నిర్వర్తించుటకే ప్రభుత్వాలు ఆదాయ వనరులను రెండు విధాలుగా సమకూర్చుకొంటాయి.

(a) తమ సొంత ఆస్థులపై లభించు

ఉ॥ ప్రభుత్వ భవనాలపై లభించు బాటకం

(b) పన్నుల ద్వారా లభించు ఆదాయం

(c) అప్పుల ద్వారా సమకూరు ఆదాయం

ప్రభుత్వ ఆస్థుల ద్వారా లభించు ఆదాయం తక్కువ. ఎందుకంటే ఆస్థులన్నీ ప్రైవేటు రంగంలోని ప్రభుత్వ ఆస్థులు నామమాత్రమే. ప్రభుత్వాలు అప్పుల ద్వారా ఆదాయాన్ని యుద్ధకాలం లేక అత్యవసర పరిస్థితులలో తప్ప చేపట్టరాదని ఆడమ్ స్మిత్ వాదించారు. కనుక ప్రభుత్వాలు పన్నుల ద్వారా పన్నుల విధింపులో ఆచరించవలసిన సూత్రాలను ఆయన పేర్కొన్నారు.

(1) సమానత్వ సూత్రం: ప్రతి యొక్క వ్యక్తి తన సామర్థ్యానికి తగిన పన్ను చెల్లించాలి.

(2) కట్టవలసిన పన్ను ఖచ్చితమైనదిగా ఉండాలి.

(3) సౌకర్యంగా ఉండాలి. పన్ను చెల్లించువారి సౌకర్యాన్ని పరిగణించాలి. ఉదాహరణకు వ్యవసాయదారులపై వేయుపన్ను పంటకాలంలో ఉండాలి.

(4) చెల్లించేటట్లుగా అర్థవంతంగా, ఆర్థికమైనదిగా ఉండాలి. పన్నుద్వారా లభించు, పన్ను వసూలు చేయు ఖర్చు కంటే తక్కువ ఆదాయాన్ని చేకూర్చినచో అటువంటి పన్ను అర్థరహితమౌతుంది. అటువంటి పన్నులను తొలగించవచ్చు. అసలు వాటిని విధించడమే తప్పు.

పై సూత్రాలను అనుసరిస్తూ ప్రభుత్వాలు తమ పన్నుల విధానాన్ని రూపొందించుకొని, ఆదాయాన్ని చేకూర్చుకొంటూ పరిమితమైన విధులను నిర్వహించాలని స్మిత్ అభిప్రాయపడ్డారు.

**7.11. వాణిజ్య వాదంపై స్మిత్ చేసిన విమర్శ:**

వాణిజ్య వాదం 16 వ శతాబ్దం చివరి నుండి 18 వ శతాబ్దం మధ్య మరి ఐరోపా ఖండమంతటా ప్రబలి, ఆర్థిక,

ఆలోచనా ధోరణులపై చెరగని ముద్రవేసింది. ఈ వాదాన్ని గూర్చి మనము మొదటి ఖండంలో తెలిసికొన్నాము. ఈ వాదనపై ఆడమ్ స్మిత్ గురిపెట్టిన విమర్శను గూర్చి మాత్రమే ప్రస్తుతం తెలిసికొందాం.

వాణిజ్య వాదులు దేశ సంపదను పెంచే మార్గాలను తద్వారా దేశాన్ని బలమైన శక్తిగా మార్చే అంశాలను అన్వేషించారుకాలంలో జాతీయతావాదం అధిక ప్రచారంలో ఉంది. జాతి ఐక్యతను కాపాడాలంటే ప్రభుత్వం గట్టిగా ఉండాలి. ప్రభుత్వం గట్టిగా ఉండాలంటే ప్రభుత్వానికి తగినంత వనరులుండాలి. వాటిని సమకూర్చుకొనుటకు ప్రభుత్వాలు వ్యాపార వ్యవహారాలను కట్టుదిట్టం చేయాలి. ఆర్థిక కార్యక్రమాలలో జోక్యం పుచ్చుకోవాలి. దేశ సంపద డబ్బురూపంలో ముఖ్యంగా విలువైన లోహాల రూపంలో ఉంటుంది. కనుక బంగారం వెండి లాంటి లోపాలు నిల్వను పెంచాలంటే విదేశీ వ్యాపారంలో మిగులు ఉండే విధానాన్ని పాటించాలి. అది ఎలా సాధ్యం ? రక్షణ విధానం అనుసరించాలి. దిగుమతులపై సుంఖాలు విధించాలి. ఎగుమతులను ప్రోత్సహించాలి. అయితే వాణిజ్య వాదుల వాదనతో స్మిత్ ఏకీభవించలేదు. దేశ సంపద విదేశీ వ్యాపారంతో మాత్రమే కాకుండా మార్కెట్ విస్తరణ, శ్రమ విభజన ద్వారా పెరుగుతుందని స్మిత్ వాదించారు. స్వేచ్ఛా వ్యాపారం ఇందుకు సరియైన సాధనమని వాదించారు. రక్షణ విధానం వినియోగదారులకు హానికరమని తద్వారా సంఘశ్రేయస్సు కుంటు పడుతుందని స్మిత్ గట్టిగా వాదించారు.

**7.12. స్మిత్ మరియు వాణిజ్య వాదులు భావనల తులనాత్మక పరిశీలన**

ఆడమ్ స్మిత్ రూపొందించిన ఆర్థిక భావనలు, వాటి వెనుక దాగి యున్న ప్రమేయాలను ఇదివరకు వివరించాము. వాణిజ్య వాదుల భావాలను మొదటి యూనిట్ ని 3 వ భాగంలో తెలిసికొన్నారు. ప్రస్తుతం క్రింద పేర్కొన్న పట్టిక ద్వారా ఒక తులనాత్మక పరిశీలన చేద్దాం.

| వ. సంఖ్య | వాణిజ్య వాదుల భావన | ఆడమ్ స్మిత్ భావన |
|---|---|---|
| 1. | దేశ సంపద డబ్బు ముఖ్యంగా బంగారు, వెండి రూపంలో ఉంటుంది. | వస్తురూపంలో ఉంటుంది. |
| 2. | విదేశీ వ్యాపారం ద్వారా లభించు మిగులు వల్ల సంపదను పెంచవచ్చు. | శ్రమ విభజన మార్కెట్ విస్తరణ వల్ల సంపద పెరుగుతుంది. |
| 3. | రక్షణ విధానాన్ని పాటించాలి. | స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని పాటించాలి. |
| 4. | రాజ్యం బలమైనదిగా ఉండాలి. | మార్కెట్ విస్తృత మయినదిగా ఉండాలి. |
| 5. | వ్యాపారుల శ్రేయస్సు సమాజ శ్రేయస్సును పెంచుతుంది. | వినియోగ దారుల శ్రేయస్సు సమాజ శ్రేయస్సును పెంచుతుంది. |
| 6. | వేతనాలు పెరిగితే శ్రమ సరఫరా తగ్గుతుంది. కారణం ? సోమరితనం పెరగటం వల్ల | వేతనాలు పెరిగితే శ్రమ సరఫరా పెరుగుతుంది జనాభా పెరగటం వల్ల |

**7.13 ఆడమ్ స్మిత్ : : ఒక అంచనా :**

ఆడమ్ స్మిత్ అర్థశాస్త్రాన్ని సంపద శాస్త్రంగా భావించారు. సంపదను పెంచు కారకాల కొరకు అన్వేషించారు. వాటిని విశ్లేషించారు. చాలా వరకు కృతకృత్యులయ్యారు. తనకంటే పూర్వం వెలసిన భావాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాటిపై వ్యాఖ్యానించారు. చాలా భావాలను ప్రక్కకు నెట్టారు. కొన్నింటిని స్వీకరించారు. విస్తృత పరచారు. సవరించారు. అతడు ప్రవేశ పెట్టిన భావాలందు శ్రమ విభజన ప్రముఖమైనది. వ్యక్తుల మనోభావాలను ఆధారంగా చేసుకొనిహేతువాదంతో

కూడిన ఆర్థిక ఉదారవాదాన్ని రూపొందించారు. ఆర్థిక ప్రగతిని గూర్చి సుదీర్ఘంగా విశ్లేషించారు. దాని మూల కారణాలను పేర్కొన్నారు. విలువ సిద్ధాంతాన్ని వృద్ధి సిద్ధాంతానికి అనుబంధంగా రూపొందించారు. పంపిణీ సిద్ధాంతానికి బీజాలునాటారు. పబ్లిక్ ఫైనాన్స్కు పునాదులు కట్టారు. ప్రభుత్వ పరిధిని కుదించారు. వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఆర్థిక ప్రక్రియకు సాధనంగా రూపొందించారు. వ్యక్తి శ్రేయస్సుకు జాతి శ్రయేస్సు పోటీ ఉండదని నిరూపించారు. అతడు గొప్ప అర్థశాస్త్రవేత్త మాత్రమే గాదు. మానవతావాది కూడా.

పాఠం - 8

# రికార్డో సిద్ధాంతం

**8.0. ఉద్దేశ్యాలు**

**8.1. ఉపోద్ఘాతము**

**8.2. విలువ సిద్ధాంతం**

**8.3. శ్రామిక విలువ సిద్ధాంతాన్ని కలవరపరచే అంశాలు**

**8.3.1. పంపిణీ సిద్ధాంతం**

**8.3.2. బాటక సిద్ధాంతం**

**8.4. రికార్డో బాటక సిద్ధాంతంపై గల విమర్శ (13)**

**8.5. వేతనాలు, లాభాలు**

**8.6 వృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థలో కారకాల ధరలు మరియు వాటి ఆదాయ వాటాలు:**

**8.7. ఆర్థికాభివృద్ధిపై రికార్డో భావనలు**

**8.8. రికార్డో ఆర్థికాభివృద్ధి నమూనాపై వ్యాఖ్యలు**

**8.9. యంత్రాల వినియోగంపై రికార్డో భావనలు**

**8.10. తులనాత్మక వ్యయసిద్ధాంతం**

**8.11. వర్తక నిబంధనలు**

**8.12. సారాంశము**

**8.13. ముఖ్య పదాలు**

**8.14. స్వయం సమీక్ష ప్రశ్నలు**

**8.15. చదవవలసిన పుస్తకాలు**

## 8.1. ఉపోద్ఘాతము

రికార్డో యూదుల కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి స్టాక్ బ్రోకర్ (షేర్ల దళారీగా పేరు ప్రఖ్యాతులుగల వారు. రికార్డో క్రైస్తవ యువతిని పెండ్లాడడం వల్ల ఇంట్లో కలతలు ఏర్పడినాయి. అతను తల్లిదండ్రులనుండి విడిపోయి 20 వ సంవత్సరంలో సొంతంగా షేర్ మార్కెట్లో దళారీగా ప్రవేశించారు. అతి కొద్ది కాలంలోనే అతడు కోటీశ్వరుడయ్యాడు. 1819 లో వ్యాపారం నుండి నిష్క్రమించారు. పార్లమెంటు సభ్యుడయ్యారు. 1823 లో అతడు మరణించే వరకపార్లమెంటులో కొనసాగారు. పార్లమెంటు చర్చలో చురుగ్గా పాల్గొనేవారు. 1817లో తన గ్రంధాన్ని రాజకీయ అర్థశాస్త్ర సూత్రాలు ప్రచురించారు.

## 8.2. విలువ సిద్ధాంతం :

ఆదిమ ఆర్థిక వ్యవస్థలో ఒకే ఒక్క ఉత్పత్తి సాధనం ఉంటుందని ఆడమ్స్మిత్ భావించారు. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో భూమి సేవలు ఉత్పత్తి సాధనలో ప్రవేశిస్తాయి. రికార్డో ఈ వాస్తవాలను గుర్తించినప్పటికీ, శ్రామిక విలువ సిద్ధాంతాన్ని వాస్తవ పరిస్థితులకు కూడా వర్తింపజేశారు. అయినప్పటికి తను రూపొందించిన విలువ సిద్ధాంతంతో అతడు సంతృప్తి చెందలేదు. దాని అంతర్గత అతడు జీర్ణించుకోలేక పోయారు.

ఆడమ్స్మిత్ వలె రికార్డో కూడా వస్తువు యొక్క వినియోగ విలువతో కాకుండా మారకపు విలువ తన దృష్టిని మారకపు విలువ ఉండడానికి వస్తువుకు ప్రయోజనం ఉండాలి. కానీ అది దాని విలువను నిర్దేశించలేదు. వస్తువు యొక్క

కొరత మరియు ఆ వస్తువు ఉత్పత్తి చేయుటకు అయ్యే శ్రమ దాని విలువను నిర్దేశిస్తాయి. అరుదైన వస్తువుల విలువ వాటి కొరత వల్లె నిర్ణయించబడుతుంది. వాటిని తిరిగి ఉత్పత్తి చేయలేము. కానీ తిరిగి ఉత్పత్తి చేయగల వస్తువుల విలువవాటిని ఉత్పత్తి చేయుటకు అవసరమయ్యే శ్రమను బట్టి నిర్దేశింపబడును.

వాస్తవ ప్రపంచంలో వస్తువుల ఉత్పత్తి శ్రమతోనే కాకుండా మూలధన సహాయంతో జరుగుతుందని గుర్తించారు. వ్యవసాయరంగంలో భూమి పాత్రను గుర్తించారు. అయినప్పటికి శ్రామిక విలువ సిద్ధాంతానికే కట్టువడి తన వాదనను సాగించారు. ఇందుకు మూడు ప్రమేయాలు గలవు.

(a) స్థిర మూల ధన - శ్రామిక నిష్పత్తిలో మార్పు ఉండదు.

(b) స్థిర మూల ధనకాల పరిమితిలో మార్పు ఉండదు.

(c) ఉత్పత్తి మార్గాలన్నింటిలో ఉత్పత్తి విడుదల సమానంగా ఉంటుంది.

**8.3. శ్రామిక విలువ సిద్ధాంతాన్ని కలవరపరచే అంశాలు :**

రికార్డో ప్రతిపాదించిన విలువ సిద్ధాంతాన్ని కలవ పరచే అంశాలు ఆ సిద్ధాంతపు ప్రమేయాలే. పై పేర్కొన్న స్థిరంగా ఉండవు. ఉదాహరణకు వేతనాల రేటు పెరిగితే మూలధన- శ్రామిక నిష్పత్తిలో మార్పు వస్తుంది. ఉత్పత్తి దారు మూలధన సాంద్రతతో కూడిన ఉత్పత్తి పద్ధతులను అవలంభిస్తాడు. తద్వారా ఉత్పత్తి ప్రక్రియలో శ్రామిక పాత్ర తగ్గుతుంది. మూలధన సాంద్రత హెచ్చుగా గల వస్తువుల ఉత్పత్తి పెరుగుతుంది. వస్తువుల ఉత్పత్తి సగటుకాలం పెరుగుతుంది. దీన్నే "రికార్డో ప్రభావం" అని . ఈ ప్రభావం వస్తువుల సాపేక్ష విలువను మారుస్తుంది.

రికార్డో శ్రామిక విలువ సిద్ధాంతాన్ని కలవర పరచిన రెండో అంశం కార్మికుల నాణ్యతకు సంబంధించినది. అంశాలపై ఆధారపడి అసమానంగా ఉంటుంది. కనుక వారు ఉత్పత్తి చేయు వస్తువుల విలువ కూడా మారుచుంటుంది. ఈ అంశాన్ని రికార్డో గుర్తించాడు. కార్మికులకు లభించు వేతనాలు తేడా దీనికి ప్రతిబింబమని గ్రహించారు. అయినప్పటికీ ఈఆవరింపులను ప్రక్కకు నెట్టారు. ఎలా నెట్టారు ?

ప్రప్రథమంగా ఉత్పత్తి వ్యయంనుండి బాటకాన్ని వెలివేశారు. వ్యవసాయంలో వస్తువు ధర "ఉపాంత భూమి" లేక భూమి" పై జరుగు వ్యయం నిర్ణయిస్తుంది. తర్వాత మూలధనంపై లభించు లాభం వస్తుంది. లాభాలు వస్తువులపై తమ ప్రభావాన్ని సారించలేవు. సారించినా అది నామమాత్రమే. శ్రామిక శక్తి మాత్రమే విలువను ప్రభావితం చేయగలదు. నిర్దేశించగలదు. శ్రామికుల నాణ్యతలోగల తేడాలు కాలాను గుణంగా మారవు. సర్దుకొంటాయి. కనుక దీనిని పట్టించుకొనవలసిన ఆవశ్యకతను రికార్డో గుర్తించలేదు. కనుక శ్రామిక విలువ సిద్ధాంతానికి అతడు కట్టువడినాడు.

**8.3.1. పంపిణీ సిద్ధాంతం:**

రికార్డో దృష్టిలో రాజకీయ అర్థశాస్త్రం సంపద దాన్ని సృష్టించు కారకాల మధ్య ఎలా పంపిణీ అగుతుందో అన్నదే ప్రధానమైనది. జాతీయ సంపద శ్రామికులు, పెట్టుబడిదారులు మరియు భూస్వాముల మధ్య ఎలా విభజింపబడుతుందో వారి వాటాలు ఎలా మారుతాయో విశ్లేషించడమే ఈ శాస్త్రపు ప్రధానోద్దేశ్యం కనుక రికార్డో రూపొందించిన పంపిణీ సిద్ధాంతానికి అధిక ప్రాముఖ్యత గలదు.

**8.3.2. బాటక సిద్ధాంతం :**

రికార్డో రూపొందించిన బాటక సిద్ధాంతం అతని పూర్వీకులైన ఆడమ్ స్మిత్ మాల్తస్ మున్నగువారు ప్రతిపాదించిన వాని కంటే భిన్నంగా ఉంది. రికార్డో బాటక సిద్ధాంతం రెండు సూత్రాల మీద నిర్మించబడింది.

(1) వ్యత్యాస సూత్రం (2) ఉపాంత సూత్రం. మొదటి సూత్రం బాటకపు తేడాను వివరిస్తుంది. రెండవ సూత్రం దాని కొలమానాన్ని తెలియజేస్తుంది. సమానమైన శ్రమ మరియు మూలధన పరిమాణాలు ఒకే రకమైన సారవంతం గల భూమి లేక వివిధ రకాలైన సారవంతంగల భూములపై ప్రయోగించుట వల్ల లభించే ఉత్పత్తి తేడా వల్ల బాటకం ఖిస్తుంది. ఎక్కువ సారవంతమైన భూములు ఎక్కువ బాటకాన్ని కల్గజేస్తాయి. క్షీణ ప్రతిఫల సిద్ధాంతం పనిచేయుటవల్ల కూడా బాటకం ఏర్పడుతుంది. కనుక బాటకం రాబడి మరియు ఉత్పత్తి వ్యయాల మధ్య ఏర్పాడే మిగులు మాత్రమే.

(2) ఉపాంత సూత్రం : రాబడి నుండి ఉత్పత్తి వ్యయాన్ని తీసివేస్తే లభించే మిగులు బాటకమవుతుంది. విస్తృత వ్యవసాయంలో ఉపాంత క్షేత్రంపై, సాంద్ర వ్యవసాయంలో ఉపాంత శ్రమ మరియు మూలధన యూనిట్లపై బాటకం లభించదు. ఎందువల్ల? వాటిపై లభించు రాబడి ఉత్పత్తి వ్యయాలను భరించుటకు సరిపోతుంది. మిగులు దొరకదు. ఈ సూత్రాలన్ని ఈక్రింద పట్టిక ద్వారా విశదీకరిద్దాం.

**వివిధ శ్రేణుల భూములు**

| శ్రమ మరియు మూలధన యూనిట్లు | ఉపాంత ఉత్పత్తి A | B | C | D | మొత్తం ఉత్పత్తి |
|---|---|---|---|---|---|
| 1. | 80 | 70 | 60 | 50 | 260 |
| 2. | 70 | 60 | 50 | | 180 |
| 3. | 60 | 50 | | | 110 |
| 4. | 50 | | | | 50 |
| మొత్తం ఉత్పత్తి | 260 | 180 | 110 | 50 | 600 |

గమనిక : (a) ఉత్పత్తిని బస్తాలలో కొలవడమైనది.

(b) ఒక బస్తా ధర ఒక $

(c) ఒక యూనిట్ శ్రమ మూలధనపు ధర $ 50

(d) శ్రమ మరియు మూలధన యూనిట్లు సజాతీయమైనవి.

విస్తృత వ్యవసాయమందు D శ్రేణి క్షేత్రం ఉపాంత క్షేత్రమౌతుంది. ఆ క్షేత్రం పై లభించు రాబడి $ 50. దానిపై లభించు ఉత్పత్తి వ్యయానికి అంటే $ 50 కి సమానం. అందువల్ల మిగులు లేదు. బాటకం లేదు. అయితే A శ్రేణి క్షేత్రం పై $ 30 (80-50) B క్షేత్రం పై $ 20 (70-50) C శ్రేణి క్షేత్రం పై $ 10 (60-50) బాటకం లభిస్తుంది.

ఆర్థికాభివృద్ధి జరిగిన కొద్దీ బాటకం పెరుగుతుంది. ఇది ఎలా జరుగుతుంది. జనాభా పెరుగుట వల్ల పెరుగుతుంది. పంట పొలాల విస్తీర్ణం పెరుగుతుంది. ఉపాంత క్షేత్ర పరిధి విస్తరిస్తుంది. ఉత్పత్తి వ్యయం పెరుగుట వల్ల ఉత్పత్తుల ధర పెరుగుతుంది. తద్వారా ఇది వరకు ఉపాంత స్థాయిలో ఉన్న క్షేత్రాలపై బాటకం లభిస్తుంది. ఉపాంత స్థాయికి లోబడి ఉన్న క్షేత్రాలపై అధిక బాటకం లభిస్తుంది. ఈ పంథాలో బాటకం ద్రవ్య మరియు ధాన్య రూపంలోను పెరుగుతుంది.

**8.4. రికార్డో బాటక సిద్ధాంతంపై గల విమర్శ (13)**

రికార్డ్ ప్రతిపాదించిన బాటక సిద్ధాంతంపై అనేక విమర్శలు వెలువడినాయి. వాటిలో కొన్నింటిని పేర్కొందాము.

(a) బాటకం మరియు ధరల మధ్య గల సంబంధం : రికార్డ్ బాటకాన్ని అవకలన మిగులుగా విశ్లేషించారు. బాటకం

ధరను నిర్ణయించదు. ధరచే నిర్ణయించబడుతుంది. రికార్డ్ కాలంలో ధాన్యాల ధర పెరుగుచుండేది. భూస్వాములకు లభించే బాటకం కూడా హెచ్చుగా ఉండేది. బాటకం హెచ్చుగా ఉండుటవల్ల, ధాన్యాల ధరలు హెచ్చుగా ఉన్నాయను వాదన కూడా ఉండేది. రికార్డోపై చర్చపై చురుగ్గా పాల్గొన్నారు. పార్లమెంటులోను పార్లమెంటు వెలుపల జరిగిన చర్చలో రికార్డ్ ప్రముఖపాత్ర వహించారు. ధాన్యాలధర హెచ్చుగా ఉన్నందున బాటకం కూడా హెచ్చుగా ఉన్నదని అతడువాదించారు. కనుక ధాన్యాలధర తగ్గాలంటే ధాన్యాల దిగుమతి జరగాలని, దిగుమతికి గల అవరోధాలను తొలగించాలని వాదించారు. తద్వారా ధాన్యాల సరఫరా పెరిగి, ధాన్యాల ధరతగ్గి, బాటకం కూడా తగ్గుతుందని రికార్డో పేర్కొన్నారు. ఈ వాదన స్థూల అర్థశాస్త్ర దృష్టితో చేయబడినది. అయితే సూక్ష్మ అర్థశాస్త్ర దృష్టితో పరిశీలిస్తే ఇది వేరుగా ఉంటుంది. బాటకం సంస్థ వ్యయంగా పరిగణింపబడి ఉత్పత్తి వ్యయం (స్థిర ఖర్చుగా) ప్రవేశిస్తుంది. తద్వారా వస్తువు ధరను నిర్దేశిస్తుంది.

(b) బాటకం భూమి కొరత వల్ల ఏర్పడుతుంది. అవకలన మిగులు మాత్రమే ఇందుమూలమని రికార్డో వాదించారు. భూమిలో శ్రేణులు లేకుండినను, భూమి సజాయితీ గలదైనను, దాని కొరత వల్ల బాటకం చెల్లించవలసి ఉన్నది. ఈ అంశాన్ని రికార్డో విస్మరించారు.

(C) శ్రమను మూలధనాన్ని కలిపి ఒక సజాయితీ యూనిట్గా రికార్డో తన విశ్లేషణను కొనసాగించారు. ఇలాంటి పద్ధతి ఊహా జనితమైనది. వాస్తవమైనది కాదు.

(d) బాటకం భూమి విషయంలోనే కాక ఇతర ఉత్పాదకాలకు కూడా వర్తిస్తుంది. ఉత్పాదకాలకు బదిలీ సంపాదనలు ఉంటాయి. ఉదాహరణకు భూమిని పంటపొలంగా వినియోగించవచ్చు లేక ఇంటి స్థలంగా మార్చవచ్చు. పంట పొలాలను ఇండ్ల స్థలాలుగా మార్చడం వల్ల అధిక సంపాదన లభిస్తుంది. అలాగే వ్యవసాయ కార్మికుడు పారిశ్రామిక కార్మికుడు అధిక సంపాదన పొందుతాడు. ఒక ఉదాహరణ తీసికొందాం. ఒక యూనిట్ భూమిపై వరి పంట వేసినపుడు రూ॥ 2000ఆదాయం లభిస్తుంది అనుకొందాం. అదే భూమిని మిర్చి పంటకు ఉపయోగించినపుడు రూ॥2500 లభిస్తుంది అనుకొందాం. వరిసాగునుండి పొగాకు పంటకు “మార్చడం వల్ల రూ॥ 500 పెరిగింది. ఈ పెరిగిన ఆదాయం ఏలా ఏర్పడింది. పొగాకు ద్వారా లభించిన అధిక ఆదాయం = వాస్తవ ఆదాయం - వరి పంటద్వారా లభించిన ఆదాయం = బదిలీ సంపాదన = రూ. 2500 - 2000 = 500.

(c) కాలాన్ని బట్టి కూడా బాటకం మారుతుందని ఆల్డ్ మార్షల్ తర్వాత కాలంలో నిరూపించారు. రికార్డో ఈ అంశాన్ని విస్మరించారు.

**8.5. వేతనాలు, లాభాలు**

ఆడమ్ స్మిత్ వలె రికార్డో కూడా జీవనోపాద వేతన సిద్ధాంతాన్ని సమర్థించారు. మార్తుసీ జనాభా సిద్ధాంతాన్ని స్వీకరించారు. మార్కెట్ వేతనానికి సహజ వేతనానికి తేడా ఏర్పడినప్పటికి మార్కెట్ వేతనం సహజ వేతనం వైపు మొగ్గు చూపుతుంది. సహజ వేతనం జీవనోపాది. స్థాయికి చేరుకొంటుంది. అయితే స్మిత్ పేర్కొన్న జీవనోపాది వేతన రేటుకు రికార్డో పేర్కొన్న జీవనోపాది వేతనానికి తేడా ఉంది. స్మిత్ జీవన అవసరాలను తీర్చే వేతనాన్ని ప్రతిపాదించారు. రికార్డ్ దృష్టిలో జీవనోపాది వేతనం స్థిరంగా ఉండదు. కాలాను గుణంగా మారుతుంది. ఇది రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి (1) భూమి యొక్క ఉపాంత ఉత్పత్తి (2) ప్రజల అలవాట్లు, కొత్తగా కనుగొన్న ప్రాంతాలలో దేశాలలో వేతనరేటు జీవనోపాది స్థాయికంటే అధికంగా ఉండడానికి అవకాశమున్నదని రికార్డో పేర్కొన్నారు.

లాభాల గురించి రికార్డో ప్రత్యేకమైన సిద్ధాంతాన్ని రూపొందించలేదు. బాటకం మరియు వేతనాలు చెల్లించిన తర్వాత ఏర్పడే మిగులునే లాభంగా రికార్డో గుర్తించారు..

లాభాలు మరియు పంపిణీ యొక్క మూల సిద్ధాంతం :

"వేతనాలు ఎక్కువగా లేక తక్కువగా ఉంటే అదే అనుపాతంలో లాభాలు తక్కువగా లేక ఎక్కువగా ఉంటాయి" అన్నదే రికార్డో ప్రతిపాదించిన పంపిణీ సిద్ధాంతం. ఈ సిద్ధాంతాన్ని కొంత విపులంగా వివరిద్దాం. రికార్డ్ నమూనాలో బాటకం ఉపాంత సూత్రంచే -నిర్ణయించబడుతుంది. ఈ సూత్రం ప్రకారం చలాంశకారకాలు వాటి ఉపాంత ఉత్పత్తిని ప్రతిఫలంగా పొందుతాయి. స్థిర చలాంశానికి మిగులు లభిస్తుంది. రికార్డో భూమిని స్థిర కారకంగాను, శ్రమను మరియు మూలధనాన్ని చలాంశకారకాలుగాను పరిగణించారు. మొత్తం ఉత్పత్తి నుండి బాటకాన్ని తీసివేసిన తర్వాత, మిగిలి ఉత్పత్తి నుండి శ్రమ మరియు మూలధన ప్రతిఫలాలను నిర్ణయించవలసి ఉంది. రికార్డ్ తన పంపిణీ సిద్ధాంతాన్ని స్థూల అర్థశాస్త్ర దృష్టితో పరిశీలించారు. మొత్తం ఉత్పత్తి జాతీయాదాయంతో సమానం. దాన్ని బాటకం, వేతనం, లాభాల వాటాలుగా నిర్ణయించును రికార్డ్ సూత్రం తెల్పుతుంది. మొత్తం ఉత్పత్తినుండి బాటకాలన్ని తీసివేసి, వేతనాలను కూడా తీసివేసిన తర్వాత లభించే శేషమే లాభం. ఉపాంత ఉత్పత్తి స్థిరంగా లేక క్షీణిస్తూ ఉంటే. ఒక కారకపు వాటి పెరిగితే రెండవ కారకపువాట తగ్గుతుంది. కనుక రికార్డ్ నమూనా ప్రకారం వేతనాలు పెరిగితే లాభాలు తగ్గుతాయి. దీన్ని మరియు దీనికి గల అనుబంధ అంశాలను ఈక్రింది పటం ద్వారా వివరిద్దాం.




8.3. వ పటంలో AP మరియు MP సగటు మరియు ఉపాంత రేఖలు, ఉపాంత సూత్రం ప్రకారం చలాంశ మరియు శ్రమ) ఉపాంత ఉత్పత్తిని ప్రతిఫలంగా స్వీకరిస్తుంది. స్థిరకారకం మిగులును పొందుతుంది. సగటు మరియు ఉపాంత రేఖల మధ్యగల అంతరం ఈ మిగులును నిర్ణయిస్తుంది. కనుక బాటకం ABCD లేక PAB లకు సమానం (OMCD - OMBA = ABCD) ప్రస్తుతం ఉపాంత ఉత్పత్తి (OMBA) ని మూలధన మరియు శ్రమ వాటాలుగా విభజించాలి. మొదట వేతనాల వాటాను గమనిద్దాం. వేతనరేటు జీవనోపాదిస్థాయికి సమానంగా ఉంది శ్రమ సరఫరా రేఖ అనంతమైన వ్యాకోచత్వాన్ని గల్గి ఉంటుందని WS రేఖ తెల్పుచున్నది. OW వేతనరేటును సూచిస్తుంది. వేతన బిల్లు లేక వేతనాల వాటా = OMKW అవుతుంది. మిగిలింది లాభం. అది WKBA ఎలా లభిస్తుంది ? ఉపాంత ఉత్పత్తి నుండి వేతనాలను తీసివేస్తే లభించేదే లాభాల వాటా (OMBA OMKW = WKBA) లభిస్తుంది.

**8.6 వృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థలో కారకాల ధరలు మరియు వాటి ఆదాయ వాటాలు:**

వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో బాటకం రేటు పెరుగుతుంది. వేతనరేటు స్థిరంగా ఉంటుంది. లాభాల రేటు తగ్గుతుంది. భూస్వాముల ఆదాయవాటా, శ్రామికుల ఆదాయ వాటా పెరుగుతుంది. పెట్టుబడిదారుల ఆదాయవాటా తగ్గుతుంది. ఈ సూత్రాలను 8.1 వ పటం ద్వారా విశదీకరిద్దాం.

**మొదట కారకాల ధరలు :**

వృద్ధి చెందు ఆర్థిక వ్యవస్థలో జనాభా పెరుగుతుంది. ఆహార ధాన్యాల డిమాండ్ పెరుగుతుంది. క్షీణ ప్రతిఫల సిద్ధాంతం. వర్తిస్తుంది. కనుక మూలధన మరియు శ్రమ కారకాల ఉపాంత ఉత్పత్తి తగ్గుతుంది. కనుక $B^1M^1<BM$ (8.3. పటాన్ని చూడుము) వేతన రేటు స్థిరంగా ఉంటుంది. $KM = K^1M^1$ కనుక లాభ రేటు తగ్గుతుంది. $B^1K^1<BK$ క్షీణ ప్రతిఫల సిద్ధాంతం వర్తిస్తుంది. కనుక AP మరియు MP రేఖల మధ్య అంతరం పెరుగుతుంది. బాటకం రేటు పెరుగుతుంది. $C^1B^1>CB$

**కారకాల వాటాలు :**

కారకాల వాటాలను గూర్చి చర్చించునపుడు మొత్తం ఆదాయం లేక ఉత్పత్తి కారకాల వాటాలకు సమానమని గుర్తించాలి. అంటే.

$Y=W+P+R$

5.3 పటంలోని చతుర్భుజం (OMCD) మొత్తం ఆదాయయాన్ని సూచిస్తుంది = OMKW వేతనాల వాటాను సూచిస్తుంది. WKBA లాభాల వాటాను, ABCD బాటకం వాటాను సూచిస్తాయి.

వేతనాల వాటా = $W/Y = OMKM/OMCM = KM/CM$

KM స్థిరంగా ఉంటుంది. ($KM = K^1M^1$) అయితే అభివృద్ధి జరిగే కొద్దీ అదనపు మోతాదులో మూలధనం మరియు శ్రమ, వినియోగిస్తారు. వాటి ఉపాంత ప్రతిఫలం క్షీణిస్తుంది. కనుక CM తగ్గుతూ $C^1M^1$ స్థాయికి చేరుతుంది. కనుక వేతనాల వాటా (W/Y) పెరుగుతుంది.

బాటకం వాటా = $R/Y = OMCB / OMCM = CB/CM$

CB పెరుగుతంది. CM తరుగుతుంది.

కనుక R/Y అంటే $CB^1/CM^1$ పెరుగుతుంది.

లాభాల వాటా = $P/Y = OMBK/OMCM=BK/CM$

BK మరియు CM తరుగుచున్నాయి.

$CM = KM + BK + CB$

CB పెరుగుతుంది. KM స్థిరంగా ఉంటుంది.

కనుక BK తగ్గుతుంది. అంతేకాదు BK CM కంటే శీఘ్రంగా తగ్గుతుంది. కనుక జాతీయాదాయంలో లాభాల వాటా BK / CM లేక P /Y క్షీణిస్తుంది.

**8.7. ఆర్థికాభివృద్ధిపై రికార్డో భావనలు :**

రికార్డో తన దృష్టి ప్రధానంగా పంపిణీ సిద్ధాంతీకరణ వైపు మళ్ళించారు. ఆర్థికాభివృద్ధిని పూర్తిగా విస్మరించనప్పటికి దానిపై అతడు ఎక్కువ కృషిచేయలేదు. అంతమాత్రన అతడు ఆర్థికాభివృద్ధి భావనకు చేసిన ప్రయత్నాలు నిష్ప్రయోజనం కాలేదు. అతడు ప్రతిపాదించిన ఆర్థికాభివృద్ధి నమూనాను క్రింది పటం ద్వారా వివరిద్దాం.



రికార్డో ప్రకారం ఆర్థికాభివృద్ధి మూడు అంశాలు నిర్దేశిస్తాయి. అది (1) మూలధన సంచయనం (2) జనాభా సిద్ధాంతం. (3) క్షీణ ప్రతిఫల సిద్ధాంతం.

మూలధన సంచయనం, జనాభా పెరుగుదల, క్షీణ ప్రతిఫల సిద్ధాంతం :

మూలధన సంచయనం జరగాలంటే పొదుపు చేయాలి. వ్యక్తుల ఆర్థికశక్తి మరియు సంసిద్ధత పొదుపును నిర్ణయిస్తాయి. మూలధనాన్ని రెండు విధాలుగా సంచయనం చేయవచ్చు. (a) రాబడి పెరుగుటవల్ల (b) ఉన్న రాబడిలో వినియోగాన్ని తగ్గించుట వల్ల పొదుపు పెరిగి సంసిద్ధత మూలధన సంచయనం పెరుగుతుంది. పొదుపు చేయగల శక్తి నికర ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. పొదుపు చేసే సంకల్పం లాభాలరేటుపై ఆధారపడి ఉంటుంది. లాభాలరేటు అధికంగా ఉంటే పెట్టుబడిదారు వినియోగాన్ని తగ్గించి పొదుపు పెంచి పెట్టుబడిగా మారుస్తారు. నికర ఆదాయం స్థిరంగా ఉంటే లాభాలరేటు పెరిగే కొద్దీ పొదుపు పెరుగుతుంది. లాభాల రేటులో మార్పులేకుంటే, నికర ఆదాయం పెరిగే కొద్దీ పొదుపు పెరుగుతుంది. అంటే ఇతర అంశాలందు మార్పులేనపుడు పొదుపుకు లాభాలరేటుకు, మరియు నికర ఆదాయానికి ధనాత్మకసంబంధంగలదు.

8.4. పటం వైపు చూడుము. ఇందు X అక్షం జనాభాను Y అక్షం బాటకం తగ్గించిన ఉత్పత్తిని సూచిస్తాయి. OC రేఖ OQ రేఖ వేతనాలను, ఉత్పత్తిని సూచిస్తాయి. వేతనాలు స్థిరంగా ఉంటాయి గనుక OC సరళరేఖగా ఉంటుంది. క్షీణ ప్రతిఫల సిద్ధాంతం వర్తిస్తుంది. కనుక OQ రేఖ వాలు పెరుగుచున్న క్షీణింపురేటును సూచిస్తుంది. ఆరంభదశలో జనాభా OM కు సమానం. బాటకం లేని ఉత్పత్తి PM కు సమానం. వేతనాల బిల్లు WM కు సమానం వేతనరేటు WM ను OM తో భాగిస్తే లభిస్తుంది. మొత్తం లాభాలు PM కు సమానం ఈ లాభాలు పొదుపును పెంచి మూలధన సంచయనానికి దారి తీస్తాయి. తద్వారా వేతనరేటు జీవనోపాది స్థాయి కంటే పెరుగుతుంది. అందువల్ల జనాభా $OM_1$ స్థాయికి చేరుకుంటుంది. జనాభా పెరుగుదల వేతన స్థాయి కుదిస్తుంది. జీవనోపాది స్థాయికంటే పెరుగుతుంది. అందువల్ల జనాభా $OM_1$ స్థాయికి చేరుకుంటుంది. జనాభా పెరుగుదల వేతన స్థాయి కుదిస్తుంది. జీవనోపాది స్థాయికి అనగా $W_1M_1$ దశకు చేరుతాయి.

ఇపుడు లాభాలస్థాయి $P_1W_1$ కి వస్తుంది. $P_1W_1<PW$ అని గమనించాలి. అంటే లాభాలు కృశించాయి. ఈ తగ్గిన లాభాలు కూడా పొదుపు పెంచి మూలధన సంకలనాన్ని ప్రేరేపిస్తాయి. ఎంతకాలం లాభాలు ధనాత్మకంగా ఉంటాయో అంటే OC మరియు OQ రేఖలను విరామం ఉంటుందో అంతకాలం మూలధన సంచయనం జరుగుతుంది. జనాభా పెరగుతుంది. శ్రామిక సంఖ్య పెరుగుతుంది. ఉపాంత ఉత్పత్తి క్షీణిస్తుంది. తద్వారా లాభాలు తగ్గుతాయి.

చివరకు OC మరియు OQ రేఖల అంతరం పూర్తిగా తొలగిపోతుంది. S బిందువు వద్ద ఇది సాధ్యపడుతుంది. దీన్నే "స్థబ్దత స్థితి" అంటారు. ఇలాంటి స్థితిలో మూలధన సంచయనం ఆగిపోతుంది. జనాభా గరిష్ట స్థాయికి చేరుతుంది. అచ్చట స్థబ్దత స్థితికి చేరుకొంటుంది. వేతనాలు జీవనోపాధి స్థాయిలో స్థిరపడతాయి. ఆర్థికాభివృద్ధి ఆగిపోతుంది.

### 8.8. రికార్డో ఆర్థికాభివృద్ధి నమూనాపై వ్యాఖ్యలు :

రికార్డో ప్రతిపాదించిన ఆర్థికాభివృద్ధి నమూనా చలన ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలంలో అన్వయిస్తుంది. స్వల్ప కాలిక ఒడుదుడుకులను పట్టించుకోదు. ఈ నమూనా సంపూర్ణమైనది కాదు. సంతృప్తికరమైనదికాదు. ఇందు మానవ మూలధన అంశాలు ప్రశంసించబడలేదు. ఇది నిరాశావాదాన్ని రేకెత్తించింది. ఆర్థికాభివృద్ధి నిరంతరం కొనసాగడం అసాధ్యం. దానికొక అంతిమ స్థితి ఉంది. అదే స్థబ్దత స్థితి అని నిరూపింపబడినది. అయితే ఈ విశ్లేషణ వాస్తవానికి దూరంగా ఉంది. ఆర్థికాభివృద్ధి నిరంతం నిర్విరామంగా ఎల్లప్పుడు కొనసాగే ప్రక్రియ దీనికి అంతం లేదు. పాశ్చాత్య దేశాల ఆర్థిక చరిత్ర ఇందుకుతార్కాణం.

పై పేర్కొన్న లోపాలు ఉన్నప్పటికి రికార్డో ప్రతిపాదించిన ఆర్థికాభివృద్ధి నమూనా అభివృద్ధి జెందుచున్న భారత్ లాంటి దేశాలకు చాలావరకు వర్తిస్తుందని గ్రహించాలి. వర్థమాన దేశాలు ఆర్థికాభివృద్ధి పథంలో ప్రయాణిస్తున్నాయి. అనేక అవరోధాలను ఎదుర్కొంటున్నాయి. పేదరికం, తక్కువ ఆదాయం, తక్కువ పొదుపు, తక్కువ పెట్టుబడి, జనాభాపెరుగుదల, అనారోగ్యం మున్నగునవి విషవలయంలా పనిచేయుచున్నవి. ఈ వలయం నుండి బయట పడుటకు సరైన అభివృద్ధి వ్యూహం కావాలి. రికార్డ్ నుండి కొన్ని సూత్రాలను గ్రహించవచ్చు. జాతీయాదాయంలో లాభాల వాటా తగ్గించకుండా పెంచితే పొదుపు పెరిగి, మూలధన సంకలనం జరిగి ఆర్థికాభివృద్ధి పుంజుకొంటుంది. ఆనాటి జనాభా సిద్ధాంతం ఈనాటికి పనిచేయుచున్నది. దీనికి పరిష్కార మార్గం వారు సూచించలేదు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఈ సమస్యకు పరిష్కారాన్ని చేకూర్చవచ్చు. కనుక రికార్డ్ ప్రతిపాదించిన ఆర్థికాభివృద్ధి నమూనా నేటికి అనేక సవరణలతో వర్తిస్తుందని గమనించాలి.

### 8.9. యంత్రాల వినియోగంపై రికార్డో భావనలు:

యంత్రాంగాన్ని ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించడాన్ని రికార్డో మొట్టమొదట సమర్థించారు. యంత్రాంగాన్ని విరివిగా ఉపయోగించుట వల్ల శ్రమ పొదుపు జరుగుతుందని తద్వారా ఆర్థిక ప్రగతి పుంజుకొంటుందని అతడు భావించారు. ఇది ఎలా సాధ్యపడుతుంది. (a) యంత్రాల వినియోగం శ్రామిక ఉత్పాదకతను పెంచుతుంది. (b) తద్వారా లాభాలు పెరిగి, మూలధన సంకలనం ప్రేరేపింపబడుతుంది. (c) క్షీణ ప్రతిఫలాలు కల్గడాన్ని అవరోధిస్తుంది. (d) సమాజంలో అన్ని వర్గాలకు అనగా భూస్వాములకు, పెట్టుబడి దారులకు మరియు శ్రామికులకు మేలు జరుగుతుంది. ఉత్పత్తి, ఉత్పాదకత పెరగటం వల్ల వస్తువుల ధరలు తగ్గుతాయి అందరూ లాభ పడతారు.

కానీ అతను తన గ్రంధాన్ని అంటే "Principles of Political Economy and Taxation" మూడవ సారి ముద్రవేసినపుడు తన భావాలను కొద్దిగా మార్చుకొన్నారు. యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం ద్వారా కార్మికుల శ్రేయస్సు దెబ్బతింటుందని అతడు అభిప్రాయపడ్డాడు. కార్మికులస్థానే యంత్రాలు ఉత్పత్తి ప్రక్రియలో అధికంగా పాల్గొంటేనిరుద్యోగిత ఏర్పడుతుంది. తద్వారా కార్మికులు ఉపాధిని కోల్పోయి దారిద్ర్యాన్ని దుఃఖాన్ని అనుభవించవలసి వస్తుంది. కనుక యంత్రీకరణ

కార్మిక శ్రేయస్సుకు భంగం కల్గిస్తుంది

అయితే రికార్డో అదే అధ్యాయం చివరిలో మనస్సు మార్చుకొంటారు. నిరుద్యోగిత స్వల్పకాలికమైనది. దీర్ఘకాలంలో యాంత్రీకరణ కార్మికుల శ్రేయస్సు భంగం కానేరదని వాదిస్తారు. యాంత్రాంగం వినియోగంపై రికార్డ్ యొక్క నిజమైన అభిప్రాయమేమిటి ? యాంత్రీకరణను వేతనాల నిధినుండి పోషించినచో కార్మికుల డిమాండ్ క్షీణిస్తుంది. సాంకేతిక౯షమైన నిరుద్యోగిత ఏర్పడుతుంది. అలాకాకుండా నూతనంగా ఏర్పడిన పొదుపు ద్వారా యాంత్రీకరణ జరిగితే ఉత్పాదకత పెరిగి ఆర్థిక ప్రగతి పుంజుకొని కార్మిక శ్రేయస్సుకు భంగం వాటిల్లదు.

**8.10. తులనాత్మక వ్యయసిద్ధాంతం :**

విదేశీ వ్యాపారానికి ఆధారభూతమైన సిద్ధాంతాన్ని రూపొందించుటకు. అనేకులు ప్రయత్నాలు చేసినప్పటికి కృతకృత్యులు కాలేదు. ఆడమ్ స్మిత్ కొంతవరకు విజయాన్ని సాధించారు. ఆయన సిద్ధాంతాన్ని గణనీయమైన (%ఖఎంశీ-శ్రీబ్వ%) వ్యయసిద్ధాంతం అంటారు. ఉత్పత్తి వ్యయాన్ని సంప్రదాయ వాదులు శ్రమ యూనిట్లలో కొలిచారు. వారు శ్రమ విలువ సిద్ధాంతాన్ని సమర్థించారు కాబట్టి ఈ విధానం అవలంబించారు రవాణా ఖర్చులను విస్మరించారు. ఉత్పత్తి ఖర్చు మాత్రమే వస్తువు మారక విలువను నిర్ణయిస్తుంది. ఒక దేశంలో ఒక వస్తువు ఉత్పత్తి ఖర్చు తక్కువగా మరొక దేశంలో ఎక్కువగాను, అదే రీతిలో మరొక వస్తువు ఉత్పత్తి ఖర్చు మరొక దేశంలో తక్కువగాను ఇతర దేశంలో ఎక్కువగాను ఉంటే ఆ రెండు దేశాలమధ్య ఆయా వస్తువుల వ్యాపారం సాధ్యమౌతుంది, లాభదాయకమౌతుంది. ఇది ఆడమ్ స్మిత్‌రూపొందించిన విదేశీ వ్యాపార సిద్ధాంతం.

రికార్డో దీన్ని అంగీకరించారు. మెరుగు పరచారు. ఒకే దేశానికి రెండు వస్తువుల ఉత్పత్తిలోనూ గణనీయమగు వ్యయతేడా... ఉన్నప్పటికీ, తులనాత్మక వ్యయతేడా ఉంటే విదేశీ వ్యాపారం సాధ్యమౌతుంది. లాభదాయకమౌతుంది. రికార్డో వాదించారు. సిద్ధాంతాన్ని ఒక ఉదాహరణ ద్వారా వివరిద్దాం..

పట్టిక 8.2.

తులనాత్మక వ్యయ తేడా

ఒక యూనిట్ బట్ట, చక్కెర ఉత్పత్తి చేయుటకు అవసరమగు పనిగంటలు

| దేశం | బట్ట | చక్కెర | స్వదేశీ మారకరేటు |
|---|---|---|---|
| పాకిస్థాన్ | 80 ($a_1$) | 90 ($b_1$) | 1 యూ॥ బట్ట = .9 చ |
| భారత్ | 120 ($a_2$) | 100 ($b_2$) | 1 యూ॥ బట్ట = 1.2 చ |
| వ్యయ నిష్పత్తి ($a_1/a_2$ | $b_1/b_2$) | | |

తులనాత్మక వ్యయతేడా $= a_1/a_2 < b_1/b_2 < 1$

8.2. పట్టికను పరిశీలిద్దాం. బట్టను, చక్కెరను ఉత్పత్తి చేయడంలో పాకిస్తాన్‌ను గణనీయమైన వ్యయతేడా ఉంది. అయినప్పటికి భారత్‌లో పోలిస్తే పాకిస్థాన్ బట్టను తయారుచేయడంలో తులనాత్మక వ్యయ వ్యత్యాసం ఉంది. వాస్తవ వ్యయాన్ని కాకుండా వ్యయ నిష్పత్తులను పరిశీలించాలి, పోల్చాలి. పాకిస్థాన్‌కు బట్ట తయారీలో ఉన్న తులనాత్మకమే చక్కెర తయారీలో పోలిస్తే i.e. 80/120 < 90/100గా ఉంది. బట్ట మాత్రమే పాకిస్థాన్ తయారు చేసి భారత్‌కు ఎగుమతి చేస్తే, బట్ట ఎగుమతి ధర స్వదేశీ మారక ధర అంటే 1 బట్ట = .9 యూనిట్ల చక్కెర కంటే హెచ్చుగా ఉంటే పాకిస్థాన్‌కు లాభాదాయకమౌతుంది. భారత్‌కూడా చక్కెర మాత్రమే ఉత్పత్తి చేసి, దాని స్వదేశీమారకరేటు అంటే 1 బట్ట = 1.2 చక్కెర కంటే హెచ్చు రేటుకు పాకిస్థాన్‌కు ఎగుమతి చేస్తే లాభపడుతుంది.

తులనాత్మక వ్యయ తేడాపై విదేశీ వ్యాపారం జరిగితే ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది. వ్యాపార ప్రారంభానికి ముందు యూనిట్ బట్ట మరియు ఒక యూనిట్ చక్కెర ఉత్పత్తి చేయడానికి 170 (80+90) గంటలు అవసరమయ్యేది. వ్యాపారం మొదలైన తర్వాత 2 బట్ల యూనిట్ల ఉత్పత్తి చేయుటకు 160 (80+80) మాత్రం సరిపోతుంది. అదే రీతిలో భారత్కు

వ్యాపారం ప్రారంభానికి పూర్వం ఒక యూనిట్ బట్టల ఒక యూనిట్లు చక్కెర తయారు చేయుటకు 220 (120+100) గంటలు అవసరమయ్యేది. వ్యాపారం ఆరంభమైన తర్వాత రెండు యూనిట్ల చక్కెర తయారు చేయుటకు 200 (100+100) గంటలు సరిపోతుంది. వ్యాపారం ప్రారంభానికి పూర్వం రెండు దేశాలందు 4 యూనిట్లు బట్ట, చక్కెర తయారు చేయుటకు 390 (170+220) గంటలు అవసరమయ్యేది. వ్యాపారం ప్రారంభమైన తర్వాత అదే నాల్గు. యూనిట్లను తయారు చేయుటకు 360 (160+200) గంటలు సరిపోతుంది. అంటే 4 యూనిటు తయారీలో 30 గంటల సమయం మిగులుతుంది. కనుక వ్యాపారంలో పాల్గొనే దేశాలు వస్తువుల ఉత్పత్తిలో తులనాత్మక వ్యయ సిద్ధాంతం ప్రకారం ప్రత్యేకీకరణ సాధించి, శ్రమను ఆదాచేసి అధిక ఉత్పత్తిని సాధించి, వినియోగాన్ని పెంచి సామాజిక శ్రేయస్సును గరిష్టస్థాయికి చేర్చవచ్చు.

**8.11. వర్తక నిబంధనలు**

తులనాత్మక వ్యయ సిద్ధాంతం వర్తక దిశను సూచిస్తుంది. అంటే ఏ వస్తువు ఏ దేశం నుండి ఏ దేశానికి ఎగుమతి ఏ దేశం దిగుమతి చేసుకొంటుంది. అన్న ప్రశ్నలకు ఈ సిద్ధాంతం జవాబు చెబుతుంది. వర్తక నిబంధనల గూర్చి నిర్దేశించదు. అయితే వ్యాపార నిబంధనలు, పై హద్దును క్రింది హద్దును సూచిస్తుంది. పాకిస్థాన్ బట్ట భారత్లో 1 యూనిటొ 1.2 యూనిట్ల చక్కెరకు ఎగుమతి కాబడితే, వ్యాపార లాభమంతా పాకిస్థాన్కే చెందుతుంది. అదే విధంగా పాకిస్థాన్ బట్ట 1 యూనిట్ 0.9 యూనిట్ల చక్కెరకు ఎగుమతి చేస్తే వ్యాపార లాభమంతా భారత్కు దక్కుతుంది. ఈ రెండు హద్దుల మధ్య వ్యాపార నిబంధనలు నిర్ణయించబడతాయి. రికార్డో దృష్టి ఒక యూనిట్ బట్ట ఒక యూనిట్ చక్కెరకు విక్రయించబడుతుంది. ఈ విధంగా రెండు దేశాలు లాభాన్ని పంచుకొంటాయి. రికార్డ్ ఇంగ్లాడు ఇటలీలను, వైన్ మరియు బట్టను ఉదాహరణగా తీసికొన్నారు. మనము పాకిస్థాన్ను భారత్ను బట్టను, చక్కెరను ఉదాహరణగా తీసికొన్నాం.

రికార్డో ప్రతిపాదించిన తులనాత్మక వ్యయ సిద్ధాంతంపై అనేక విమర్శలు, సవరణలు వచ్చాయి. దాని వెనుక దాగిఉన్న ప్రమేయాలు అవాస్తవమైనవిగా పేర్కొనడం జరిగింది. ఉత్పత్తి వ్యయాన్ని శ్రామిక యూనిట్లలో కొలవడం కూడా ప్రశ్నార్థకమైనది. తర్వాత రంగ ప్రవేశం చేసిన జె.యస్. మిల్, ఈ సిద్ధాంతాన్ని సవరించి మెరుగులు దిద్దు. ఇటీవలికాలంలో హెక్షన్ - వోలింగ్ దీన్ని విస్తృత పరచారు. ఈ సిద్ధాంతానికి ఈ నాటికి అధిక ప్రచారమున్నది. ఆమోదమున్నది.

| | | |
|---|---|---|
| 11. ప్రభుత్వ జోక్యాన్ని (ఆర్థిక రంగంలో) | వ్యతిరేకించారు | ద్రవ్య రంగంలో మాత్రం సమర్థించారు. |
| 12. భావాలకు ఆధారం | సహజవాదం | బెంధం ప్రబోధనలు |
| 13. ఆర్థిక ప్రగతితోపాటు బాటకం | పెరుగుతుంది | పెరుగుతుంది. |

**8.12. సారాంశము :**

వాణిజ్య వాదుల, ప్రకృతి ధర్మవాదుల ఆడమ్ స్మిత్పై పక్కన ప్రభావిన్ని చూపారు. ఆడమ్ స్మిత్ ప్రకృతిసూత్రాలతో అగీకరించకపోయినప్పటికీ, సమాజవాదం, స్వేచ్ఛావాదం, స్వేచ్ఛా వాణిజ్య వాదంతో ఏకీభవించి, వానిని స్వీకరించారు. దానివల్ల ప్రభావితమైనారు. శ్రమ విభజన, ఉత్పాదక, శ్రమత్పాదక శ్రమలు, ఆర్థిక ప్రగతి, విలువ సిద్ధాంతలు, శ్రమ పూరిత సిద్ధాంతం, పంపిణీ సిద్ధాంత అంశాలు ఈ యుగ వాదనలో బహీయమైనవి. ఆడమ్ స్మిత్ వలే రికార్డ్ కూడా వస్తువు యొక్క వినియోగ విలువతో కాకుండా మారకపు విలువ తన దృష్టిని మళ్ళించాడు. మారకపు విలువ సిద్ధాంతాన్ని కలువరపరిచే అంశాలు, పంపిణీ సిద్ధాంతాలు ముఖ్యంగా భాటక సిద్ధాంతము, తులనాత్మక వ్యయ సిద్ధాంతము మొదలగు అంశంపనై తన యొక్క నిర్దిష్ట ప్రజాభిప్రాయాలు వ్యక్తపరచారు.

**8.13. ముఖ్య పదాలు :**

1. శ్రమ విభజన
2. ఉత్పాదక - అనుత్పాదక శ్రమ

3. మార్కెట్ ధర - సహజ ధర

**8.14. స్వయం సమీక్ష ప్రశ్నలు**

(1) ఆడమ్ స్మిత్ ప్రతిపాదించిన విలువ మరియు ఆర్థిక ప్రగతి సిద్ధాంతమును వివరింపుము...

(2) ఆడమ్ స్మిత్ భావాలను క్రింది వానిపై పేర్కొనుము

(ఎ) పబ్లిక్ ఫైనాన్స్.

(బి) ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రమ

(సి) వాణిజ్య వాదం

(డి) వేతనాలు

1. రికార్డ్ పంపిణీ సిద్ధాంతాన్ని వివరించి దానిపై వ్యాఖ్యానింపుము

2. రికార్డో భావనలను క్రింది వానిపై పేర్కొనుము

ఎ. తులనాత్మక వ్యయ సిద్ధాంతం

బి. విలువ సిద్ధాంతం

సి. యాంత్రీకరణ

డి. ఆర్థికాభివృద్ధి.

3. ఆడమ్ స్మిత్ మరియు డేవిడ్ రికార్డో ఆర్థిక భావనలను వివరించి తులనాత్మక పరిశీలన చేయుము.

**8.15. చదవవలసిన పుస్తకాలు**

1. Gide and Rist A History of Economic Doctrines 1948 Chapters 2,3
2. Schanpeter JA. History of Economic Analysis 1954, Chapters 2 nd 3
3. R.R. Paul, History of Economic Thaughts 2002, chapters 4 and 6
4. Gray A The Development of Economic Doctrine, 1933

పాఠం - 9

# మాల్థస్

పాఠ్యనిర్మాణ క్రమం

9.0. ఉద్దేశ్యం
9.1. ఉపోద్ఘాతము
9.2. జనాభా సిద్ధాంతపు ఆధారాలు
9.3. జనాభా సిద్ధాంతము
9.4. మాల్టన్ సిద్ధాంతము వర్తమాన దేశాలకు వర్తిస్తుంది.
9.5. జె.బి.సె వర్తమాన సిద్ధాంతంపై వాదం
9.6. మాల్థస్ యొక్క వస్తు సమృద్ధి సిద్ధాంతం
9.7. మాల్థస్ రికార్డో మరియు ఆడమ్ స్మిత్
9.8. సాహస పూరిత ప్రేమవాదం - మెల్లర్
9.9. మెల్లర్ అంచనా
9.10. సారాంశము
9.11. ముఖ్యపదాలు
9.12. స్వయం సమీక్ష ప్రశ్నలు
9.13. చదవవలసిన పుస్తకాలు

**9.0. ఉద్దేశ్యం**

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు ఈక్రింది అంశాలను తెలుసుకోగలరు.

ఎ) మాల్టస్ ప్రతిపాదించిన ఆర్థిక భావనలు - జనాభా సిద్ధాంతము

**9.1. ఉపోద్ఘాతము :**

ధామస్ రాబర్ట్ మాల్థస్ (1766-1834) ఇంగ్లాండు దేశంలో రాకర్ అనేచోట జన్మించారు. అతని తండ్రి మహామేధావి. పేరు డేనియల్ మాల్టస్ ప్రసిద్ధి చెందిన వేదాంతులైన హ్యూమ్ మరియు రూసో లాంటి వారితో స్నేహం గల్గినవారు కుమారునకు చక్కని విద్య నిప్పించారు. . ప్రసిద్ధి చెందిన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పట్టాను ధామస్ రాబర్ట్ మాల్తస్ పొందారు (1788). 1804 వరకు కేంబ్రిడ్జిలో ఉన్నారు. 1807 లో తూర్పు ఇండియా కంపెనీ వారు నెలకొల్పిన కళాశాలలో చరిత్ర మరియు రాజకీయ అర్థశాస్త్ర ఆచార్యులుగా నియమింపబడ్డారు. చివరి దశవరకు అదే పదవిలో కొనసాగారు. అనేక రచనలు చేసారు. అందులో ముఖ్యమైనవి జనాభా సిద్ధాంతానికి, సిద్ధాంతానికి సంబంధించినవి.

**9.2. జనాభా సిద్ధాంతపు ఆధారాలు :**

మాల్తస్ యుగంలో గాడ్విన్ మరియు కండార్సెట్ వంటి మేధావుల భావాలు విస్తృత ప్రచారంలో ఉండేవి. వారు ఆశావాదులు. సమర్థవంతమైన ప్రభుత్వం పటిష్టమైన విద్య, మెరుగైన ప్రజాసంస్థల ద్వారా దివ్యమైన సమాజాన్ని నెలకొల్పవచ్చని వారి భావన, మాల్తస్ ఈ వాదనను పూర్తిగా త్రోసిపుచ్చారు. సామాజిక మరియు ఆర్థిక సంస్కరణ అసాధ్యమని మాల్టస్ వాదించారు. జనాభా ఉప్పెన ఎలాంటి సత్యాకార్యాలను మెరుగు పరచుకార్యాలను) కూడా తల్లకిందులు చేస్తుందని మాల్తస్ వివరించారు.

ఈ విధంగా నిరాశావాదాన్ని గట్టిపరచారు. పోషించారు.

జనాభా సిద్ధాంతానికి గల వేదాంత పరమైన పునాదిని పరిశీలిద్దాం. మాల్టస్ ప్రకృతి ధర్మాన్ని (%చీఖ్బతీఖశ్రీ శీతీఎవతీ%) గట్టిగా విశ్వశించారు. స్త్రీ సంపర్కాన్ని ప్రకృతి దృష్ట్యా అతడు పరిశీలించారు. మూడు ముఖ్యమైన సూత్రాలను గమనించారు. అది

ఎ) స్త్రీ సంపర్కానికి బిడ్డల పుట్టించడమే ఏకైక ధ్యేయం. ఈ ధ్యేయానికి విరుద్ధంగా జరిగే సంపర్కాన్ని తొలగించాలి. కనుక మాల్టస్ కృత్రిమ పద్ధతులద్వారా జరిగే జనాభా నియంత్రణ పద్ధతులను అక్రమమైన కళలుగా భావించారు.

బి) శిక్షణ మరియు నిగ్రహణ ఉన్నప్పుడే స్త్రీ సంపర్కం సత్ఫలితాలను ఇస్తుంది. వివాహ పూర్వం స్త్రీ సంపర్కలేకుండా, పరిపక్వమైన

ఎంపికతో భార్యనుపొంది, ఇరువురి మధ్యసేవాభావం ఉన్నచో అటువంటి దాంపత్యం సుఖసంతోషాలకు బంగారుబాటవేయగలదు.

సి) స్త్రీ సంపర్కాన్ని సద్వినియోగం చేయవలసిన బాధ్యత భార్యాభర్తపై ఉన్నది. ఈ బాధ్యత ప్రభుత్వంపై లేదు.

ఉదాత్తమై సమాజపు లక్షణాలను మాల్టస్ ప్రకృతి నుండి గ్రహించారు. అటువంటి సమాజం స్వతంత్రను, హేతుబద్ధతను, ప్రగతిని కల్గి ఉంటుంది. అటువంటి సమాజంలోని వ్యక్తులు విద్యావంతులై, శ్రమ జీవులై సద్గుణవంతులై ఉంటారమధ్యతరగతికి చెందిన వారు ఇలాంటి కోవకు చేరుతారని మాల్టస్ భావించారు. పై పేర్కొన్న అంశాలను దృష్టిలో ఉంచుకొని మాస్ తన జనాభా సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

**9.3. జనాభా సిద్ధాంతం :**

ఇందులో రెండు సూత్రాలు గలవు.

మెదటిది : ఆహారాన్ని ఉత్పత్తి చేయు భౌతిక శక్తి కంటే జనాభాను పెంచు జీవశక్తి అధిగమిస్తుంది. అంతులేని జనాభా పెరుగుదల . గరిష్టస్థాయి ఆహార ఉత్పత్తుల పెరుగుదలను అతిక్రమించి అధిక జనాభా పరిస్థితికి దారితీస్తుంది. గణిత నిష్పత్తులద్వారా మాల్టస్ తన జనాభా సిద్ధాంతాన్ని పేర్కొన్నారు. జనాభా రేఖాగణిత పద్ధతిలో (1,2,4,8,16,32లాగా) పెరుగుతుంది. ఆహార సరఫరా సంఖ్యా గణిత పద్ధతిలో (1,2,3,4,5, లాగా) పెరుగుతుంది. కనుక ప్రారంభదశలోని పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ, కాలక్రమేణా ఈ నిష్పత్తుల ప్రభావం వల్ల అధిక జనాభా ఏర్పడుతుంది. ఇది గడ్డు సమస్యగా తయారౌతుంది.

వాస్తవాల ఆధారంగా మాల్టస్ తన జనాభా పెరుగుదల సిద్ధాంతాన్ని వివరించారు. అమెరికాదేశ జనాభా పెరుగుదల ధోరణులను అతడు అధ్యయనం చేశారు. ప్రతి 25 సంవత్సరాలకు జనాభా రెట్టింపుకాబడుతుందని నిరూపించారు. వార్షిక జనాభా పెరుగుదల 3 శాతమౌతుంది. క్షీణ ప్రతిఫల సిద్ధాంత తర్కాన్ని ఆధారం చేసికొని వ్యవసాయరంగంలో ప్రతి ఫలాలు క్షీణిస్తాయని పేర్కొన్నారు. సాంకేతిక విజ్ఞానం పెరిగి, దాన్ని అనుసరించనప్పటికి క్షీణప్రతిఫలాలను ఎదుర్కొనుట అసాధ్యమని అతడు భావించారు.

రెండవది (2) : జనాభా పెరుగుదలను ఆటంక పరచు శక్తులు ఎల్లప్పుడు ఉంటాయి. ఈ శక్తులను మాల్టస్ రెండుగా విభజీకరించారు.

(1) నిరోధక శక్తులు

(2) ధనాత్మక శక్తులు

మొదటిది జననాలరేటును తగ్గిస్తుంది. రెండవది మరణాల రేటును పెంచుతుంది. నైతిక పరంగా వీటిని మూడుగా విభజింపవచ్చు. నైతిక నిగ్రహణ (2) చెడు ప్రవర్తన (3) దుస్థితి (Misery) వీటిని వివరిద్దాం.

**9.2.1. నైతిక నిగ్రహణ :**

జనాభా పెరుగుదల సమస్యను గ్రహించి స్వచ్ఛందంగా దంపతులు నిగ్రహశక్తిని పెంపొందించుకొని జననాలను అరికడతారు. ఈ పద్ధతిని మాల్థస్ ప్రశంసించారు. ఈ పద్ధతి జనాభారేటును తగ్గించడమేగాక ఆహార సరఫరాలపై ఏర్పడే డిమాండ్ను కూడా తగ్గిస్తుంది. ఈ పద్ధతిని అవలంభిచేవారు సాధారణంగా శ్రమజీవులై, సన్మార్గులై ఉంటారు. అయితే నైతిక

నిగ్రహణ ఎంత వరకు ఆచరణ సాధ్యమౌతుందని మాల్థస్ అనుమానపడ్డారు.

**9.2.2. చెడు ప్రవర్తన :**

సంతాన ప్రాప్తి లేకుండా స్త్రీ సంపర్కం పొందే నూతన అలవాట్లు మాల్తస్ కాలంలో అటువంటి అలవాట్లును మాల్టస్ దురలవాట్లుగా పేర్కొన్నారు. వాటిని అక్రమమైన కళలుగా వర్ణించారు. సజాతీయ సంపర్కం (Homosexuality) వ్యభిచారం గర్భస్రావం వంటి పద్ధతులను మాల్తస్ నిరసించారు.

**9.3.3. దుస్థితి :**

నైతిక నిగ్రహణ పద్ధతి యొక్క ఆచరణపై అనుమానం గల్గి, చెడుప్రవర్తను ద్వేషించుటచే గూర్చి చర్చించారు. నైతిక నిగ్రహణ స్వల్పంగా ఆచరించుటవల్ల, చెడుప్రవర్తన సర్వతా లేనందున, జానాభా పెరుగుదల కొనసాగుతుంది. అధిక జనాభా స్థితి సంక్రమిస్తుంది. తద్వారా ప్రజల జీవనస్థాయి క్షీణిస్తుంది. వ్యాధులు, కరువుకాటకాలు, యుద్ధాలు సంభవించుటవల్ల ధనాత్మక శక్తులు పెరిగి జనాబా మరణాలకు గురికాబడి, మరణాలరేటు పెరుగుతుంది.

**9.3.4 జనాభా సమతౌల్య సమస్య :**

మాల్తస్ ప్రతిపాదించిన జనాభా సిద్ధాంతం జనాభా సమతౌల్య సమస్యకు పరిష్కారాన్ని సూచిస్తుంది. జనాభా సమతౌల్య స్థితి అంటే ఏమిటి ? నిర్ణీత కాలంలో జననాల మరియు మరణాల సంఖ్య సమానమై, జనాభా పెరుగుదల ఆగిపోతుంది. అంటే జనాభా పెరుగుదల స్థబ్దత దశకు చేరుతుంది. ఆహార సరఫరా కొరత జనాభా పెరుగుదల నిరోధక శక్తులను మరియు దనాత్మకతను ప్రోత్సహిస్తుంది. ఈ శక్తులు జనాభాను సమతౌల్య దశలో ఉంచాయి. పెరుగుటను, తరుగుటను శాశిస్తాయి.

ఇది ఎలా జరుగుతుంది. పెరుగుచున్న జనాభా (అసమతౌల్య జనాభా) గల పరిస్థితిని గమనిద్దాం. అచ్చట జననాలు మరణాలను అధిగమిస్తాయి. ఈ పరిస్థితి ఎంత కాలమో కొనసాగలేదు. జననాలు నిరోధక శక్తులు తగ్గవచ్చు. ధనాత్మక శక్తుల వల్ల మరణాలు పెరగవచ్చు. పై రెండూ కూడా జరగవచ్చు. మాల్థస్కు ధనాత్మక శక్తులపై అధికనమ్మకం ఉండేది. ఆహార సరఫరాకు మరియు జనాభా పెరుగుదలకు మధ్య ఏర్పడే తేడా రోగాలు, పేదరికం, పస్తుల వ్యాప్తి ద్వారా మరణాల రేటును పెంచును. ఈ విధంగా దుస్తితి జనాభాను తగ్గించి సమతౌల్యాన్ని నెలకొల్పుతుంది. ఈ సమతౌల్యం అధిక జననాల రేటు మరియు అధిక మరణాల రేటు ద్వారా ఏర్పడుతుంది. సాంకేతిక పరమైన మార్పులు కూడా జనాభా పెరుగుదలేపోత్సహిస్తాయి. తద్వారా దుస్తితి పెరుగుతుంది. పై విధమైన వాదనతో మాల్టస్ నిరాశావాదానికి ప్రాణం పోశారు.

**9.3.5. మాల్థస్ యొక్క జనాభా సిద్ధాంతంపై వ్యాఖ్య:**

మాల్తస్ రూపొందించిన జనాభా సిద్ధాంతం అనేక విమర్శలు చెలరేగినవి పొగడ్తలు కూడా లేక పోలేదు. అయినా పొగడ్తలకంటే విమర్శలే ఎక్కువ. విమర్శలలో కొన్నింటిని పేర్కొందాం.

**9.3.5.1. అనుమానాస్పద దత్తాంశాలు, అవాస్తవమైన సారాంశం**

మాల్థస్ అమెరికా దేశపు జనాభా సమస్యను అధ్యయనం చేశారు. అచ్చటి జనన, మరణాల ధోరణులను పరిశోదించుచు. ఐనప్పటికి ఆదేశానికి వలసపోవు జనాభా సంఖ్యను విస్మరించారు. అందువల్ల అతని దత్తాంశాలు అనుమానాస్పదమైనవి. అలాంటి దత్తాంశాలు ఆధారంగా అతడు చేసిన విశ్లేషణ లోపభూయిష్టమైనది కనుక అతని సారాంశం అవాసమైనది. 935

**9.3.5.2. సాంకేతిక ప్రగతి ముందు క్షీణ ప్రతిఫల సిద్ధాంతం వర్తించదు :**

క్షీణ ప్రతిఫల సిద్ధాంతం చలన రహితమైన పరిస్థితులకు వర్తిస్తుంది. సాంకేతిక ప్రగతి సంభవించు చలన పరిస్థితికి ఈ సిద్ధాంతం. వర్తించదు. ఈ తేడాను మాల్థస్ గ్రహించలేదు. అతని విమర్శకులను రెండు వర్గాలుగా విభజింపవచ్చు. మొదటి వర్గానికి చెందినవారు. 19 వ శతాబ్దపు ఎవర్ట్, క్యారే రోజర్స్ మున్నగు వారు వీరు క్షీణ ప్రతిఫల సిద్ధాంతాన్ని త్రోసిపుచ్చారు. వ్యవసాయ రంగమందు మాత్రం ఈ సిద్ధాంతం వర్తిస్తుందని వారు వాదించారు. అంతే కాకుండా పెరుగుచున్న జనాబా శ్రమ విభజనకు ప్రత్యేకీకరణకు దారితీసి ఉత్పాదకతను పెంచుతుందని తద్వారా ఆహార సరఫరా జనాభాను అధికమిస్తుందని వారు వాదించారు.

రెండవ వర్గానికి చెందిన వారు సాంకేతిక ప్రగతి యొక్క స్వభావాన్ని ప్రభావాన్ని వివరించారు. పారిశ్రామిక ఉత్పత్తి ప్రక్రియలో సంభవించే పెరుగు పద్ధతులు, మూలధన సంచయనం వ్యవస్థాపనలో సంభవించు పెరుగుదల, అంతర్జాతీయ రంగంలో ఏర్పడే శ్రమ విభజన తలసరి ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. తద్వారా వ్యవసాయరంగంలో ఏర్పడే క్షీణ ప్రతిఫలాలను అధికమించుట సాధ్యపడుతుంది.

సి) మాల్తస్ జనాభా నిరోధక శక్తులను తక్కువగా అంచనా వేశారు. ధనాత్మక శక్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. నిరోధక శక్తుల ప్రాబల్యాన్ని గుర్తించలేకపోయారు. నిరోధక శక్తుల ప్రభావంపై వెలసిన విమర్శలను మూడు రకాలుగా విభజింపవచ్చు.

(1) సామాన్యులు. జనాభా నిరోధక శక్తులను విస్తృతంగా వినియోగిస్తారని, తద్వారా జనాభా పెరుగుదల అరికట్టబడుతుందని కొందరు వాదించారు. వారి వాదన ఎలాంటి తర్గం మీద ఆధారపడలేదు. అది చాలావరకు ఊహాభరితమైనది. అట్టివారిలో హేట్లెట్, హేమిల్టన్, మోర్టాన్ మరియు వేలాండ్ ప్రముఖులు.

(2) ఆర్థికాభివృద్ధి జరిగే కొద్దీ నిరోధక శక్తుల ఆచరణ విస్తృతమౌతుందని సీనియర్ రెకార్డ్, మరియు అతిసన్లాంటి రచయితలు
పేర్కొన్నారు.

(3) సెన్సర్ లాంటి రచయితలు ఆర్థికాభివృద్ధి జరిగే కొద్దీ సామాజిక మార్పులు సంభవించి చిన్న కుటుంబాల వ్యవస్థ ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు.

**డి) కార్ల్ మార్క్స్ చేసిన విమర్శ:**

మాల్టన్ జనాభా సిద్ధాంతాన్ని తద్వారా ఏర్పడు దుస్థితిని మార్క్స్ అంగీకరించారు. కానీ మాల్తన్ ఇచ్చిన వివరణతో అతడు విభేదించారు. మాల్తస్ చేసిన వివరణపై మార్క్స్ అనేక విమర్శలను చేశారు. మార్క్స్ దృష్టిలో అధిక జనాభాకు తద్వారా ఏర్పడే దుస్థితికి కారణం అధిక సంతానోత్పత్తి కాదు. పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థలోని ఉత్పత్తి ప్రక్రియ అధికజనాభాకు అసలు కారణమని మార్క్స్ వాదించారు. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో శ్రామికుల డిమాండ్ వారి సరఫరా కంటే తక్కువగా ఉంటుంది. తత్ఫలితంగా నిరుద్యోగిత మరియు నిక్షిప్తమైన పారిశ్రామిక సేన పెరుగుతుంది. పై విధంగా అధికజనాభా, నిరుద్యోగిత, దుస్థితి ఏర్పడతాయని మార్క్స్ వివరించారు.

అంతేకాదు. మాల్తన్ అనుసరించిన విధానం అశాస్త్రీయమైనది కూడా విమర్శించారు. మాల్టన్ సిద్ధాంతం కొత్తగా రూపొందించినదికాదని, అదివరకేదాన్ని విశ్లేషించారని అతడు విమర్శించారు. ఆ సిద్ధాంతం సమాజంలోని ధనిక వర్గ శ్రేయస్సును పంచుటకు తోడ్పడి, శ్రామికులకు కీడు చేస్తుందని మార్క్స్ వాదించారు. పేదల దుస్థితికి వారే కారణం. వారిసంతతిని అరికట్టుట మాత్రమే దీనికి పరిష్కారం. ఇతరులు ప్రభుత్వంతో సహా ఈ పరిస్థితి చక్కదిద్దలేరని మాల్టస్ విశ్లేషణతో మార్క్స్ విభేదించారు.

**ఇ) మాల్తస్ జవాభా సిద్ధాంతం:**

ఆర్థిక పరమైన సిద్ధాంతం పై రూపొందింపబడలేదు. ఆర్థిక పరమైన జనాభా సిద్ధాంతం జనాభా పెరుగుదును నిర్దేశించు అంశాలను విశ్లేషించాలి. అవి పిల్లల డిమాండ్ను మరియు సరఫరాను విశ్లేషించాలి. శ్రామికుల డిమాండ్ పెరిగితే పిల్లల డిమాండ్ పెరుగుతుంది. పిల్లల సరఫరా అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. పుట్టుక అయ్యే ఖర్చు పెంపకానికయ్యే ఖర్చు, తల్లి కాన్పు ద్వారా నష్టపోయ్యే ఆదాయం, ఇతర సామాజిక వ్యయాలు మున్నగునవి పరిగణలోని కొస్తాయి. కనుక పిల్లల సరఫరా వ్యయం స్థిరంగా ఉండదు. పెరుగుతుంది. కానీ మాల్టన్ సిద్ధాంతం పిల్లల డిమాండ్ వైపు అంశాన్ని మాత్రమే విశ్లేషిస్తుంది. సరఫరా అంశాన్ని పరిశీలించదు. అంటే పిల్లల పెంపకానికయ్యే వ్యయాన్ని విశ్లేషించదు.

ఇటీవల వెలుగులోనికొచ్చిన జనాభా సిద్ధాంతాలందు పిల్లలను కనడం, పెంచడంలో గల వ్యయాలను పరిగణించి, అంశాన్ని వివరించడం జరుగుతున్నది. కనుక పెరుగుచున్న వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని విశ్లేషణ సాగిస్తే అభివృద్ధి చెందిన దేశాలందు జరిగే తక్కువ రేటు జననాల రహస్యం తేటతెల్లమౌతుంది. జన సాంఖ్యక శాస్త్రం ఆర్థిక పరమైన జనాభా సిద్ధాంతాన్ని సమర్థిస్తుంది.

**9.3.5.6. మాల్థస్ జనాభా సిద్ధాంతం అశాస్త్రీయమైనది.**

శాస్త్రీయ సిద్ధాంతానికి కొన్ని కీలకమైన లక్షణాలుంటాయి. ముఖ్యంగా అధికార్య కారణ సంబంధాన్ని నెలకొల్పాలి. దానికి భవిష్యత్తును పసిగట్టే శక్తి ఉండాలి. మాల్టస్ సిద్ధాంతం జనాభా పెరుగుదలను వివరించింది. కానీ అందుకు గల కారణాలకు జనాభా పెరుగుదలకు మధ్యగల సంబంధాన్ని శాస్త్రీయంగా వివరించలేదు. భవిష్యత్ నిరాశాజనకంగా ఉంటుందనిఈ సిద్ధాంతం ప్రభోదిస్తుంది. ఇది పాశ్చాత్య దేశాల అనుభవాలకు విరుద్ధంగా ఉంటున్నది. అచ్చట ఆర్థిక ప్రగతితో పాటు జనాభా పెరుగుదల తగ్గింది. జీవన ప్రమాణం పెరిగింది. పేదరికం తగ్గింది. ఆశావాదం బలపడింది. జానాభా సమస్యకు సరైన ఔషదమని నిరూపించబడినది. ఇది చారిత్రాత్మక సత్యం.

**9.4 మాల్టన్ సిద్ధాంతం వర్ధమాన దేశాలకు వర్తిస్తుందా ?**

1976 మాల్తస్ ప్రతిపాదించిన జనాబా సిద్ధాంతం పాశ్చాత్య దేశాలకు వర్తించలేదని పేర్కొన్నాము. ఆ దేశాలు పారిశ్రామికంగా ముందంజ జనాభా స్థిరపడింది. కానీ అభివృధి జెందుచున్న అనేక దేశాలు జనాభా సమస్యను వేశాయి. సామాజిక మార్పులు అభివృద్ధి జరిగాయి. ఎదుర్కొనుచున్నవి. అధిక జనాభా సమస్యగా తయారైనది. జనన రేటు తగ్గడంలేదు. మరణ రేటు మాత్రం క్షీణిస్తుంది. ఇందుకు కారణం వైద్య ఆరోగ్య సౌకర్యాలు విస్తరించుట.

భారత్ లాంటి దేశాలందు జానాభా నియంత్రణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినప్పటికీ జననాల రేటు అనుకొన్న రీతిలో తగ్గడంలేదు. శిశు మరణాల రేటు కూడా అధికంగానే (తగ్గుచున్నప్పటికీ ఉన్నది. పేదరికం, నిరక్షరాశ్యత, మూఢనమ్మకాలు అధిక సంతానానికి దారి తీస్తున్నాయి. మాల్తన్ జనాభా సమస్య ప్రభుత్వానికి పనిలేదని, అది దంపతుల పరిధిలోదని వాదించారు. మాల్టస్ వాదన ప్రకృతి ధర్మంపై చేయబడినది. ఈ నాటి పరిస్థితులు వేరు. కీన్స్ తర్వాత వచ్చిన రచనల వల్ల ప్రభుత్వాల పరిధి పెరిగింది. నూతన బాధ్యతలను స్వీకరించవలసి వచ్చింది. జనన నియంత్రణ కార్యక్రమాలను కూడా ప్రభుత్వాలు చేపడుతున్నాయి. అయినా జనాభా సమస్యకు పరిష్కారం కుదరటం లేదు.

**9.5. జెబి. సే మార్కెట్ల సిద్ధాంతంపై వాదం**

జె.బి.సే ఫ్రాన్సు దేశపు అర్థశాస్త్రవేత్త. మార్కెట్లపై అతడు రూపొందించిన సిద్ధాంతం అధిక ప్రాముఖ్యను పొందింది. సంప్రదాయ అర్థశాస్త్రానికి అది పునాది పనిచేసింది. ఆ సిద్ధాంతాన్ని వివరించి తర్వాత ఆ సిద్ధాంతాన్ని మాల్టన్ ఎలా విమర్శించారో తెలుసుకొందాం.

**9.5.1. జె.బి.సే మార్కెట్ల సిద్ధాంతం:**

"సరఫరా తన డిమాండును తనంటతానే సృష్టిస్తుంది" అనునదే జె.బి.సే ప్రతిపాదించిన సిద్ధాంతం. దీని అర్థమేమిటి ? ఏ వస్తువైనా, ఎంత మోతాదునైనా ఉత్పత్తి కాబడినప్పటికీ యధాతథంగా మార్కెట్లో అమ్మబడుతుంది. ఎలాగు ? ఉత్పత్తిని కొనసాగించుటలో ఉత్పత్తి వ్యయాలను భరించవలసి యున్నది. ఉత్పత్తి వ్యయాలు యజమానులకు ఖర్చుగా పరిగణింపబడతాయి. ఉత్పత్తి కారకాలకు అవి ఆదాయాలు. కారకాలకు లభించు ఆదాయాలు తమ అవసరాలకు ఖర్చు చేయబడతాయి. ఆ ఖర్చులు వినియోగంపై కావచ్చు లేక పెట్టుబడిపై కావచ్చు. ఖర్చులు, ఆదాయాలు ద్రవ్య రూపేణా జరుగుతాయి. మారకాన్ని ద్రవ్యం సహకరిస్తుంది. ద్రవ్యం తెరలాంటిది. ద్రవ్యాన్ని నిల్వచేసే వస్తువుగా సంప్రదాయ వాదులు భావించలేదు. ఇలాటి పరిస్థితులందు అధికోత్పత్తి అసాధ్యం. సరఫరా మరియు డిమాండ్ సమానమౌతయి. దీన్నే మార్కెట్ సమతౌల్యత అని తర్వాత వచ్చిన రచయిత పేర్కొన్నారు.

**9.6. మాల్టస్ యొక్క వస్తు సమృద్ధి సిద్ధాంతం.**

సంప్రదాయ వాదులు నమ్మిన జె.బి.సే సిద్ధాంతాన్ని మాల్టస్ ప్రశ్నించారు. దానిపై వివాదాన్ని లేపారు. వస్తువుల అధికోత్పత్తి కార్మికరంగంలో నిరుద్యోగిత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాదించారు. ఐరపా ఖండంలో పారిశ్రామిక విప్లవానంతరం పెట్టుబడిదారి వ్యవస్థ ప్రగతి పథంలో నడిచింది. ఆశావాదం వెలసింది. అయితే నెపోలిన్ చేపట్టిన యుద్ధాలవల్ల పెట్టుబడి ఆర్థిక వ్యవస్థ ఒడుదుడుకులోను గాకుండా సక్రమ పద్ధతిలో నిర్వర్తింపబడుతుందను నమ్మకం సన్నగిల్లింది. మాల్థస్ భావనలు ఇందుకు

బలాన్ని చేకూర్చాయి. వస్తువుల ఉత్పత్తి వాటి డిమాండ్ అధిగమించే అవకాశంవల్ల వస్తు సమృద్ధి ఏర్పడుతుందని అతడు పేర్కొన్నారు. అంటే సార్థక డిమాండ్ యొక్క కొరత ఏర్పడుతుంది. మాల్టన్ ప్రతిపాదించిన వస్తు సమృద్ధి లేక సార్థక డిమాండ్ కొరత సిద్ధాంతం దీర్ఘకాలానికి సంబంధించినది మార్పులను, వ్యాపార చక్రాలు దశలను అది వివరించదు. దీర్ఘకాలంలో ఆర్థిక మాంధ్యం ఏర్పడే అవకాశాలను అది వివరిస్తుంది.

వస్తు సమృద్ధి సిద్ధాంతంపై మాల్థస్ రెండు రకాలైన వివరణలు ఇచ్చారు. ఈ రెండు వివరణలు అల్ప వినియోగ సిద్ధాంతానికి సంబంధించినవే. వాటిని మొరటువాదన మరియు మెరుగువాదనలుగా పేర్కొనవచ్చు. వాటిని వివరిద్దాం.

**9.6.1. మొరటువాదన :**

ఈ వాదనకు ఆధారంగా ఆడమ స్మిత్ రూపొందించిన రెండు భావనలను మాల్టస్ స్వీకరించారు. అది (1) శ్రమ ఆజ్ఞాపన విలువ సిద్ధాంతం (2) ఉత్పాదక శ్రమ అయినప్పటికీ మాల్టస్ ఒక వస్తువు యొక్క విలువను వాటి డామండ్‌మరియు సరఫరా శక్తులు నిర్ణయిస్తాయని వాదించారు. అతడు శ్రమ ఆజ్ఞాపనలను విలువ కొలమానంగా అంగీకరించాడు. ఆ విధంగా స్మిత్ ప్రతిపాదించిన శ్రమ ఆజ్ఞాపన విలువ సిద్ధాంతాన్ని విడనాడలేదు. ఉత్పాదక శ్రమ ఆర్థిక మిగులును సృష్టిస్తుంది. అంటే శ్రమ వ్యయం (వేతనాలు) కంటే ఎక్కువ విలువను కల్గజేస్తుంది. ఆ తేడాయే లాబాలు. మరో విధంగా చెప్పాలంటే ఉత్పాదక శ్రమ వల్ల తయారగు వస్తువుల విలువ వాటిలో నిమగ్నమై ఉన్న విమర్శను అధిగమిస్తుంది. ఈ రెండు భావనల ఆధారంగా మాల్తస్ తన సార్థక డిమాండ్ సిద్ధాంతాన్ని రూపొందించారు. సార్థక డిమాడ్ ఉన్నప్పటి ఉత్పత్తి మార్కెట్లో అమ్ముడుపోతుంది. లాభాలు చేకూరే ధర లభిస్తుంది. లాభాలున్నప్పుడే ఉత్పత్తి కొనసాగుతుంది. ఉత్పాదక శ్రమ లాభాలకు మార్గాన్ని కల్గిస్తుంది. అయితే సార్థక డిమాండ్ తగినంత ఉన్నప్పుడే లాభాలు చేకూరుతాయి. కనుక సార్థక డిమాండ్ ఉన్నప్పుడే ఉత్పత్తి సాధ్యమౌతుంది. సార్థక డిమాండ్ కొరవడితే అధికొత్పత్తి ఏర్పడుతుంది.

ఉద్పాదక శ్రామికులు ఉత్పత్తి చేయు వస్తువులందు శ్రమ వ్యయానికంటే మించిన విలువ ఉంటుంది. శ్రామికులకు లభించేది వేతనాలు మాత్రమే వస్తువు ధరలో వేతనాలు ఒక భాగం మాత్రమే. కనుక కార్మికులు తమవేతనాలతో మార్కెట్లో వస్తువులనన్నింటినీ కొనలేరు. లాభాలు పెట్టుబడిదారులకు చెందుతాయి. వారు పిసినారులు. లాభాలలో అధిక భాగాన్ని పొదుపు చేస్తారు. ఖర్చుపెట్టరు. ఈ విధంగా అమ్మడుపోని వస్తువుల నిల్వ పెరుగుతుంది. ఇదంతా సార్థక డిమాండ్ కొతవల్లే ఏర్పడుతుంది. సాధారణ అధికోత్పత్తికి దారి తీస్తుంది.

పైన పేర్కొన్న మాల్టస్ వాదనతో అతని సమకాలీయులైన రికార్డో మరియు మిల్ ఏకీబవించలేదు. వారు జె.బి.సే సిద్ధాంతాన్ని సమర్థించాడు. పెట్టుబడిదారులు చేయు పొదుపు పెట్టుబడిగా మరుతుంది. కాబట్టి సార్థక డిమాడ్ కొరత ఏర్పడదని వారు వాదించారు. అయితే మాల్టస్ వారి వాదనతో అంగీకరించలేదు. అతడు తన సిద్ధాంతాన్ని ఎలా సమర్థించుకొన్నారో వివరిద్దాం.

**9.6.2 మెరుగు వాదన :**

అధిక ద్వారా అల్ప వినియోగ సిద్ధాంతాన్ని మాల్టస్ సమర్థించారు. పొదుపు పెట్టుబడిగా మారుతుందను భావనను అతడు తిరస్కరించలేదు. పొదుపు రెండు ప్రభావాలను సృష్టిస్తుంది. ఈ రెండు ప్రభావాల వల్ల మార్కెట్లో వస్తువు సరఫరా మరియు డిమాండ్ మధ్య అసమతౌల్యత ఏర్పడుతుంది. ఇది ఎలా జరుగుతుంది. మొదట పొదుపు ద్వారా వస్తువు సార్థక న్న డిమాండ్ అధిక ఉత్పత్తిని స్వీకరించలేదు. అధికపొదుపు పెట్టుబడిని లాభసాటి చేయదు. ఎందుకంటే సార్థక డిమాండ్ కొరత డిమాండ్ తగ్గుతుంది. తర్వాత పొదుపును పెట్టుబడి చేసినప్పుడు వస్తువుల ఉత్పత్తి అధికమౌతుంది. పొదుపుమినహాయింపబడిన సార్థక తద్వారా అధికోత్పత్తి నిరుద్యోగిత సంభవిస్తాయి.

**9.6.3. రేఖా పద్ధతి ద్వారా వివరణ :**

మాల్తస్ రూపొందించిన వస్తు సమృద్ధి సిద్ధాంతాన్ని రేఖా పద్ధతి ద్వారా వివరిద్దాం. 9.1. పటాన్ని పరిశీలించండి $O_1$ మరియు $O_2$ ఇవ్వబడిన మొత్తం శ్రమ శక్తిని పేర్కొంటాయి. ఎడమ వైపు నుండి ఉత్పాద శ్రమ, కుడివైపు నుండి అనుత్పాదక శ్రమ కొలువడమైనది. Z రేఖ $O_1$, స్థానం నుండి ప్రారంభమై ఉత్పాదక శ్రమ ఫలితంగా ఏర్పడే నికర ఉత్పత్తిని సూచిస్తుంది.

రేఖ 0, నుండి ప్రారంభమై అనుత్పాదక శ్రమ వల్ల లభించే మొత్తం సేవలను సూచిస్తుంది X మరియు Z సూచించు వానిని శ్రమ విలువ యూనిట్లలో పేర్కొనడం జరిగింది.

ఆర్థిక వ్యవస్థలోని మూలధన నిల్వలో మార్పులేదని, వేతనరేటు సమతౌల్య దశలో ఉంటుందని భావిద్దాం. $ON_1$ పరిమాణంలో గల ఉత్పాదక శ్రమ $N_1$ K స్థాయి నికర వస్తోత్పత్తిని చేకూర్తుంది. జె.బి.సే సిద్ధాంతం ప్రకారం వస్తువుల డిమాండ్ వస్తువుల సరఫరాకు యథాతథంగా సమానమవ్వాలి. మనము గీసిన పటంలో D రేఖ Z రేఖను K వద్ద ఖండించాలి. రేఖ డిమాండ్ పట్టికను, 2 రేఖ సరఫరా - పట్టిక తెల్పుతాయి. అది K బిందువు వద్ద ఒకదాని కొకటి సమానమై ఉత్పాదక శ్రమ ఉద్యోగిత స్థాయిని సూచిస్తాయి.




అయితే జె.బి.సే. పేర్కొన్నట్లు సరిపోవు డిమాండ్ యథాతథంగా ఏర్పడదు. మనము గీసిన 9.1. వ పటంలో D రేఖ వినియోగ (C) మరియు పెట్టుబడుల (I) సమూహాన్ని తెల్పుతుంది. అందువల్ల D=C+I అవుతుంది. ఆర్థిక వ్యవస్థలో సాధారణ సమతౌల్య దశ ఏర్పడాలంటే వినియోగ డిమాండ్ NT పెట్టుబడిదారుల డిమాండ్ TK పరిమాణంలో ఉత్పాక శ్రామికుల ఉద్యోగిత $ON_1$ పరిమాణంలో ఉత్పాదక శ్రామికుల ఉద్యోగత $O_2N_1$ పరిమాణంలో అనుత్పాదక శ్రామికుల ఉద్యోగిత నెలకొంటాయి. సంపూర్ణ ఉద్యోగిత నెలకొంటుంది. నిరుద్యోగిత ఏర్పడదు. ఈ పంధా యథాతథంగా కొనసాగుతుంది. ఏలాంటి బహిర్గత జోక్యం అవసరం లేదు.

మాల్తస్ పై పేర్కొన్న వివరణతో ఏకీభవించలేదు. వినియోగ వ్యయనిర్ణయాలు, పెట్టుబడి వ్యయ నిర్ణయాలు వేర్వేరు వర్గాల లేక తీసికొంటారు. వారి మధ్య సమన్వయం లోపిస్తుంది. తద్వారా వస్తు సంవృద్ధి స్థితి ఏర్పడుతుంది. 9.1 వ పటం "వ్యక్తులు సంస్థలు వాస్తవ వినియోగ డిమాండ్ NT మాత్రమే. దీన్ని C, రేఖ పేర్కొంటుంది. పెట్టుబడి డిమాండ్ $T_1K_1$ గా ఉంటుంది. ఈ పరిమాణం $D_1=C_1+I$ రేఖ మరియు C రేఖల మధ్యగల తేడా మాత్రమే. సమిష్టి డిమాండ్ $N_1K_1$ కు సమానం $D_1=C_1+I$ దీన్ని సూచిస్తుంది. వస్తు సమృద్ధి పరిమాణం = నికర ఉత్పత్తి - సమిష్టి డిమాండ్. అంటే $KK_1=N_1K-N_1K_1$ $KK_1$ వస్తు సమృద్ధి పరిమాణాన్ని సూచిస్తుంది.

**9.6.4. వస్తు సమృద్ధి సమస్యకు పరిష్కారం**

వస్తు సమృద్ధి సమస్య ఎలా పరిష్కరించాలి.? లేక సార్థక డిమాండ్ను ఎలా పెంచాలి ? వినియోగ డిమాండ్ మరియు డిమాండ్లను పెంచడం ద్వారా ఇది సాధ్యపడుతుంది. పెట్టుబడి డిమాండ్ను పెంచడం సమస్యకు పరిష్కరం కాదని మాల్టస్ భావించారు. ఎందుకంటే పెట్టుబడి ఉత్పాదక శక్తిని పెంచి తద్వారా ఉత్పత్తిని మరింత అధికం చేస్తుంది. తద్వారావస్తు సమృద్ధి పెరుగుతుందే గానీ తరగదు. కనుక వినియోగ డిమాండ్ను పెంపొందించుటకు ప్రయత్నాలు జరగాలి. అందుకు నాల్గు మార్గాలు గలవు.

(1) పెట్టుబడి దారులు విలాస వస్తువుల డిమాండ్ను పెంచడం, ఈ విధానం ఎంతవరకు సఫలీకృతమౌతుందని మాల్థస్ సందేహపడ్డారు. ఎందుకంటే పెట్టుబడి దారులు పొదుపుకు అలవాటు పడ్డారు. విలాసాల మోజు పెంచుకోరు

(2) కార్మికుల వేతనాలను పెంచడం వేతనాలను పెంచడం కూడా అనుమానాస్పద చర్యగానే మాల్టస్ అభిప్రాయపడ్డారు. వేతనాలు పెరిగితే కార్మికుల డిమాండ్ను పెట్టుబడిదారులు తగ్గిస్తారు. తద్వారా సమిష్టి డిమాండ్ తగ్గుతుందేగానీ పెరగదు. మరియు వేతనాలు పెరిగితే లాబాలు తరుగుతాయి. పెట్టుబడిదారుల పెట్టుబడి తగ్గుతుంది. తద్వారా సమిష్టి డిమాండ్ తగ్గుతుంది. కనుక వేతనాల పెంచడం దీనికి పరిష్కారం కాదు.

భూస్వాముల వినియోగాన్ని పెంచడం ఈ మార్గాన్ని మాల్తస్ పోత్సహించారు. బలపరచారు. ఎందుకంటే అనుత్పాదక వినియోగాన్ని భూస్వాములు చేస్తారు. భూస్వాముల ఆదాయం బాటకం ద్వారా లభిస్తుంది. ఇది ఆర్జిత ఆదాయం కాదభూస్వాముల అనేక సేవకులను నియమిస్తారు. వారి సేవలు ఎలాంటి ఉత్పాదకమైనవి కావు ఖర్చును పెంచుతాయి. కనుక వారి వినియోగ డిమాండు పెంచితే సమిష్టి డిమాండ్ పెరుగుతుంది.

(4) ప్రభుత్వ వినియోగ వ్యయాన్ని పెంచడం, ప్రభుత్వాలు నికర వస్తోత్పత్తి పై పన్నులను విధించి, తద్వారా లభించిన రాబడిని అనుత్పాదక సేవలనందించు సైనికుల, నావికుల, న్యాయమూర్తులపై ఖర్చు పెట్టుట ద్వారా సమిష్టి డిమాండ్ పుంజుకుంటుంది.

వేరే మాటల్లో చెప్పాలంటే మాల్థస్ తృతీయ రంగాన్ని విస్తరింపచేయుట ద్వారా సమిష్టి డిమాండ్ను సృష్టించవచ్చునని అభిప్రాయపడ్డారు. ఆనాటి సామాజిక, ఆర్థిక రాజకీయ పరిస్థితులకు అలాంటి పరిష్కారం సమంజసం కావచ్చు. ఈ నాటి వర్థమాన దేశాల పరిస్థితులకు ఇలాంటి పరిష్కారం వర్తిస్తుందా ? పేదరికం, నిరుద్యోగిత, అనారోగ్యం నిరక్షరాశ్యత ప్రబలియున్న భారత్ లాంటి దేశాలకు మాల్థస్ సూచించిన పరిష్కారం ఆచరణ యోగ్యమా? ఈ ప్రశ్నకు సమాధానం క్లిష్టమైనది.ఉదాహరణకు భారతదేశ ఆహార సంస్థ గిడ్డంగుల్లో 60 మిలియన్ టన్నుల తిండి గింజలు నిల్వ ఉన్నాయి. సమిష్టి డిమాండ్ లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. మరొక వైపు ఆకలిచావులు. ఒక వైపు సమృద్ధి మరొక వైపు ఆకలి చావులు పేదరికంలో మగ్గుతున్న వారికి ఆహార ధాన్యాలను కొనే శక్తిలేదు. ప్రభుత్వాలు పనికి ఆహార - పథకాలను చేబడుచున్నవి.. పేదరిక నిర్మూలనా చర్యలను ఉధృతం చేయుచున్నవి కనుక ఈ రంగం ప్రభుత్వ పాత్ర ప్రాముఖ్యతను గుర్తించాలి.

**9.7. మాల్టస్ రికార్డో మరియు ఆడమ్ స్మిత్ :**

మాల్టస్ సంప్రదాయ త్రిమూర్తులలో ఒకరు సంప్రదాయ వాదం అర్థశాస్త్రానికి పునాది. కనుక ఒకరి భావాలనుమరొకరితో చూచిన మన అవగాహన పెరుగుతుంది. ప్రస్తుతం ఆడమ్ స్మిత్, రికార్డో మరియు మాల్థస్ ల బావాలను సిద్ధాంతాలను పోల్చిచూద్దాం.

1. మొట్టమొదట వారు తమ అధ్యయనాలలో అవలంభించిన పద్ధతిని గూర్చి తెలుసుకొందాం. మాల్టస్ తన రచనలలో నిగమన పద్ధతిని ప్రవేశపెట్టారు. అతని జనాబా సిద్ధాంతం వెనుక సుదీర్ఘమైన పరిశోధన దాగియున్నది. అమెరికా దేశపు జనాభా గణాంకాలను అతడు సేకరించి విశ్లేషించి, సిద్ధాంతీకరించారు. సహజవాదాన్ని ప్రాతిపదిక చేసుకొని మానవ నైజాన్నిఅంచనావేసి జనాభా నియంత్ర మార్గాలను సూచించారు. వాటిని నిరోధక ధనాత్మక శక్తులుగా విభజించారు. చాలా వరకు శాస్త్రీయ పద్ధతి ఇందు నిఘూఢమైయున్నది. ఆడమ్ స్మిత్ కూడా నిగమన పద్ధతిని వినియోగించనప్పటికీ అతని వాదనలో ఆగమన పద్ధతిని విరివిగా వినియోగించినప్పటికీ అతని వాదనలో ఆగమన పద్దతి అధికంగా గోచరిస్తుంది. రికార్డో ఆగమన పద్ధతిని విరివిగా వినియోగించి తన తర్క వాదాన్ని బలపరిచినారు.

2. మాల్థస్ జనాభా సిద్ధాంతాన్ని రూపొందించి ప్రసిద్ధి చెందారు. ఆడమ్ స్మిత్ శ్రమ విభజన సిద్ధాంతం ద్వారాపేరుపొందారు. రికార్డో పంపిణీ సిద్ధాంతం ద్వారా కీర్తి ప్రతిష్టలు సాధించారు.

3. మాల్టస్ జె.బి.సే మార్కెట్ల సిద్ధాంతాన్ని తిరస్కరించారు. ఆడమ్ స్మిత్ మరియు రికార్డ్ జె.బి.సే సిద్ధాంతాన్నిస్వీకరించారు.

సంపూర్ణద్యోగిత సాధారణంగా ఉంటుందని ప్రమేయాలు చేశారు.

4. మాల్థస్ వస్తు సంమృద్ధి సమస్యద్వారా ఆర్థికాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని భావించారు. ఆడమ్ స్మిత్ ఆర్థికాభివృద్ధి నిరాటంకంగా కొనసాగుతుందని భావించారు. రికార్డో ఆర్థికాభివృద్ధి స్తబ్దత స్థితి ఏర్పడం ద్వారా ఆగిపోతందని వాదియారు. కనుక మాల్తస్ నిరాశావాదానికి ప్రతినిదులైనారు. ఆడమ్ స్మిత్ ఆశావాదిగా మిగిలారు.

5. మాల్తస్ మరియు రికార్డో తమ రచనలలో స్థూల అర్థశాస్త్ర పద్ధతి అధికంగా గలదు ఆడమ్స్మిత్ విషయంలో సూక్ష్మ విధానాలకు ప్రాముఖ్యత లభించింది. ఈ రెండు పద్ధతులు ఇటీవలకాలంలో అధిక ప్రాముఖ్యతను చేకూర్చుకొన్నాయి. అది మనకు విషయమే.

6. మాల్తస్ మరియు రికార్డో ఆదాయ పంపిణీ పై తమ దృష్టిని కేంద్రీకరించారు. అడమ్ స్మిత్ తన దృష్టిని ఆర్థికాభివృద్ధి పై మళ్ళించారు. రికార్డో పెట్టుబడిదారుల శ్రేయస్సును కాంక్షించారు. లాభాలు పెరగాలని వాదించారు. సార్థక డిమాండ్ను పెంచుటకు భూస్వాముల వినియోగ వ్యయం తోడ్పడుతుందని పేర్కొన్నారు. తద్వారా వారి శ్రేయస్సును సమర్థించారు. ఆర్థికాభివృద్ధి పంథాలో మూలధనపు పాత్ర కీలకమైనది కాబట్టి పెట్టుబడిదారుల శ్రేయస్సును కాంక్షించినట్లు పేర్కొనవచ్చు. అయినప్పటికీ రికార్డో వాదించినట్లుగా వేతనాలు పెరిగితే లాభాలు క్షీణిస్తాయను వాదన ప్రత్యక్షంగాలేదు.

7. ఈ ముగ్గురూ క్షీణ ప్రతిఫల సిద్ధాంతాన్ని, శ్రమ విలువ సిద్ధాంతాన్ని, ఆర్థికాభివృద్ధిలో మూలధన ప్రాధాన్యాన్ని, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతాన్ని పూర్తిగానో లేక కొన్ని సవరణలతోనో స్వీకరించారు. ప్రభుత్వాలు మార్కెట్ వ్యవహారాల్లో జోక్యం పుచ్చుకోరాదని వాదించారు. మనదేశంలాంటి అనేక వర్థమాన దేశాల్లో అనుసరిస్తున్న ఉదారవాదం, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ లాంటి విధానాలు సంప్రదాయ వాదుల సిద్ధాంతాలనుండి స్వీకరించినవే.

**9.8. సాహసపూరిత ప్రేమవాదం మెల్లర్**

ఎ) పుట్టుపూర్వోత్తరాలు : సంప్రదాయ వాదానికి వ్యతిరేకంగా రెండు రకాలైన వాదాలు చెలరేగాయి. (1) సామ్యవాదం (2) జాతీయతావాదం. సాహసపూరిత ప్రేమావాదం (Romanticism) జాతీయతావాదం లోని ఒక భాగమే. ఈ వాదన జర్మనీలో 18 వ శతాబ్దంలో ప్రారంభమైనది. ఫ్రెడరిక్ జెండో (1764 - 1832) ఈ వాదాన్ని ప్రారంభించారు.

ఈ వాదాన్ని బలపరచిన నాయకుడు ఆడమ్ మెల్లర్ (1779 - 1829) ప్రసిద్ధి కెక్కాడు. ఇతడు 1779 లో బెర్లిన్ నగరంలో జన్మించారు. న్యాయశాస్త్రంలో గట్టింజన్ విశ్వవిద్యాలయం నుండి బారిష్టర్ పట్టా పొందారు. తర్వాత ఆస్ట్రియా దేశ కోశాగారం పనిచేశారు. 1805 లో రోమన్ కాథలిసాన్ని స్వీకరించారు. ఆ తర్వాత అతని రచనలలో మత ప్రభావం చోటుచేసుకుంది. అతని రచనలు సంప్రదాయ వాదానికి వ్యతిరేకంగాను మరియు సాహసపూరిత జాతీయవాదం, భక్తి మార్గం మధ్యయుగాల భావపూరితం, క్యాథలిసం ఆచరణ యోగరాజకీయాల సమ్మేళితం. అతను చాలా గ్రంథాలు ప్రచురించారు. అందులో ప్రముఖమైనవి.

1) The Elements of Politics (1809)
2) Theory of State Finance (1812)
3) Anessay on a New Theory of Money (1816)

మిల్లర్ రచనలలోని ముఖ్యమైన భావాల సారాంశాన్ని పేర్కొందాం.

9.8.1. వ్యక్తిగత వాదం, భేదరహిత వాదం : ఆడమ్ స్మిత్ యొక్క వ్యక్తిగత వాదాన్ని మరిభేదరహిత వాదాన్ని Cosmopolitan-ism . మెల్లర్ వ్యతిరేకించారు. వాటి స్థానంలో జాతీయవాదాన్ని ప్రవేశపెట్టాడు. తని దృష్టిలో ఆర్థికాభివృద్ధి జాతీయతా భావంపై ఆధారపడి ఉంటుంది. ఆడమ్ స్మిత్ యొక్క భౌతిక వాదాన్ని మరియు స్వార్థపూరిత వాదాన్ని వ్యతిరేకించి, వాటి స్థానంలో మతము నిస్వార్థ వాదానికి ప్రాధాన్యతనిచ్చాడు.

**9.8.2. రాజ్యం :**

నిర్వచన, పాత్ర రాజ్యమనేది ఒక అమూర్తమైన భావనకాదు. వివిధ అంగాలతోకూడినది. వ్యక్తికూడా ఆ అంగాలలో ఒక భాగమే. రాజ్యమనేది పౌరల సంపూర్ణ జీవన సరళికి సంబందించినది. అతని దృష్టిలో ఇది సర్వాంత్ర్యామి. దీని ప్రధానోద్దేశ్యం

సర్వజనశ్రేయస్సే.' మధ్యయుగాల రాజ్యం అతని దృష్టి ఆదర్శమైనది.

రాజ్యంలో శాంత పరిస్థితులు సదా నెలకొని ఉండడం శ్రేయస్కరం కాదు. అతడు శాంతి విశ్రాంతితోను, యుద్ధాన్ని కదలికతోను పోల్చారు. యుద్ధాన్ని మరియు శాంతిని కూడా వాంచించారు. యుద్ధపూరిత వాతావరణం వల్ల ప్రజలలోఐక్యతాభావం పెంపొంది, తద్వారా శతృవులను ఎదిరించే మనోస్థైర్యం పెరుగుతుంది. యుద్ధం వల్ల జాతీయతా ఉనికి స్థిర పడుతుంది

**9.8.3. రాజకీయ అర్థశాస్త్ర ఉద్దేశ్యం :**

మిల్లర్ ప్రకారం రాజకీయ ఆర్థిక శాస్త్రం ముఖ్యోద్దేశం వస్తువుల మరియు మానవుల ఐక్యత పెపొందించడమే.దేశంలోని కుటుంబాలనన్నింటిని సాంఘికంగా మరియు ఆర్థికంగా ఏకీకరణ చేయాలి. మెల్లర్ ప్రకారం ఉత్పత్తి కారకాలంటే ప్రకృతి మరియు మానవులు, గతమూలధనం (భౌతిక మరియు ఆధ్యాత్మిక) ఆధ్యాత్మిక మూలధనాన్ని విస్మరించినందుకు పూర్వ ఆర్థికవేత్తలపై విమర్శలు గుప్పించారు.

**9.8.4. ద్రవ్య సిద్ధాంతం :**

దేశంలోని వ్యక్తుల ఆర్థిక సంబంధాల కలయికనే ద్రవ్య సిద్దాంతమని భావించారు. లోహ రూపముగల ద్రవ్యాన్ని సార్వత్రికమైనదిగా భావించి కాగితపు ద్రవ్యాన్ని జాతీయమైనదిగా, దేశ భక్తి పూరితమైనదిగా భావించి దాని వాడను సమర్థించారు. అంతేగాక కాగితపు ద్రవ్యం దేశ అప్పును తొలగించడమే కాక ప్రజలు వివిధ వర్గాలుగా విడిపోకుండా కాపాడుతుంది. 9.8.5. వ్యక్తిగత ఆస్తి : వ్యక్తులు మరియు వస్తువులు పెరుగాని విధంగా ఆస్తులను కల్గి ఉండాలి. అలాంటి పరిస్థితిలోనే దేశం సుభిక్షంగా ఉంటుంది. రోమన్ చట్ట ప్రకారం వ్యక్తిగత ఆస్తులను కల్గివుంటే సమాజం నశిస్తుంది. అందువల్ల రోమన్ చట్టాన్ని బ్రిటీష్ మరియు మధ్యయుగపు ఆస్తి చట్టాలతో సమిళితం చేయమన్నారు.

**9.8.6. స్వేచ్ఛా వ్యాపారం పై విమర్శ:**

మెల్లర్ ప్రతి దేశాన్ని సంపూర్ణ అభివృద్ధి చెందిన స్వంతంత్ర వ్యక్తులతో పోల్చడం జరిగింది. అందువల్ల స్వేచ్ఛా వ్యాపారాన్ని విమర్శిస్తూ ఆత్మ నిర్భరత విధానాన్ని సూచించారు. ఆత్మ నిర్భరతనే ఆర్థిక దేశభక్తిగా వర్ణించి వ్యాపార వాదుల సిద్ధాంతాన్ని తిరస్కరించారు. అయితే ఈ సిద్ధాంతం దిగుమతులను పూర్తిగా నిషేదించలేదు. స్వదేశీ వస్తువులపై వ్యామోహం పెంచవలసిన ఆవశ్యకతను గుర్తుచేసింది. ఆర్థిక వ్యవస్థలో ఎల్లప్పుడు ఉత్పత్తి మరియు వినియోగాల మధ్య సమతౌల్యం ఉండేలా చూడాలని పేర్కొంది.

**9.8.7. శ్రమ విభజన:**

ఆర్థిక వ్యవస్థలో వ్యక్తులు వారి మధ్య వస్తుమార్పిడి ఒడంబడిక జరుగుట ద్వారా శ్రమ విభజన ఏర్పడుతుందని ఆడమ్స్మిత్ విశ్లేషించారు. మెల్లర్ ప్రకారం శ్రమవిభజన అనేది మూలధనం నుండి ఉద్భవిస్తుంది. పూర్వానుభవం ద్వారా జాగ్రత్తలు చేపట్టనిచో మానవులు మొదట బానిసలుగా తర్వాత యంత్రాలుగా మారతారు.

**9.8.8. తిరోగమనవాది :**

తిరోగమనవాదియైన మిల్లర్ మధ్య యుగపు జీవన విధానంపై మోజు పెంచుకోవాలని వాదించాడు. అతని ఆర్థిక భావాలు సంప్రదాయ వాదంపై విమర్శ భక్తివ. ర్గ వాదనతోను మధ్యేమార్గాన్ని సూచిస్తాయి. ఆత్మనిబ్బరత మరియు జాతీయ ఏకీకరణలను నొక్కివక్కాణించారు. అతని బావనలు జాతీయవాదాన్ని సమర్థించువారికి చక్కని మార్గదర్శకాలయ్యాయి.మెల్లర్ రచనలు అన్ని రకాల చారిత్రాత్మక పరిశోధనలకు మరియు పూర్వపు నాగరికతను అర్థంచేసుకోవడానికి దోహదం చేశాయి. అతని ఆత్మ, జాతీయ విధి మరియు జాతీయగుణం అనే మూడు భావనలు వెలుగులోనికి వచ్చాయి. ప్రసిద్ధిని పొందాయి.

**9.9. మెల్లర్ పై అంచనా:**

మెల్లర్ దృష్టిలో దేశ సంపద మెల్లర్ భావన ఆడమ్ స్మిత్ ప్రతిపాదించిన స్వప్రయోజనం స్వేచ్ఛావ్యాపార సిద్ధాంతాలకు మరియు వ్యక్తిగత ఆస్థికి పూర్తి వ్యతిరేకం. పౌరుల వ్యక్తిగత సంపదల సమూహం మాత్రమేకాదు,, ఇది జాతీయ నైతిక, మేధాశక్తుల సమ్మేళనం, భూస్వామ్య ఆర్థిక వ్యవస్థను పునః ప్రతిష్ట చేసినట్లయితే జనులందు అత్యున్నతమైన సంతోషాన్నిపొందుతూ ఐక్యతా

భావం అతని దృష్టిలో సమాజానికి మరియు రాజ్యానికి తేడాలేదు. వ్యక్తి రాజ్య అంగాంగాల్లో ఒక భాగమే. మత ప్రభావమత్తులో ఆడమ్ స్మిత్ యొక్క భౌతిక, స్వప్రయోజనను, లౌకిక వాదాన్ని మెల్లర్ విమర్శించారు. ఉత్పాదక కారకాల్లో ప్రకృతి, మానవులు మరియు గతానుభవాలను చేర్చి కొత్త వరవడిని సృష్టించాడు. ఇతని ద్రవ్య సిద్ధాంతం సంప్రదాయ వాదుల ద్రవ్య సిద్ధాంతానికి భిన్నమైనది. ఇతని దృష్టి కాగితపు ద్రవ్యానికి జాతీయ ఐక్యతకు అవినాభావ సంభంధముంది. మెల్లర్ గొప్పరాజకీయ ఆర్థశాస్త్రవేత్తగా పరిగణింపబడినప్పటికీ తర్వాత కాలంలో అతని సిద్ధాంతాలను తక్కువగా అంచనావేయడం జరిగింది. దీనికి ముఖ్య కారణం అతని సిద్ధాంతాలు శాస్త్రీయ పద్ధతిలో రూపొందించక పోవడం మరియు వాటిని చివరి ముగింపు వరకు పొడిగించక పోవడం. ఇతని భావాలు మధ్యయుగాల నాటి నియంతృత్వ రాజ్యాల పాలనను, ఆనాటి ఆర్థిక పరిస్థితులను అనుసరించే విధంగా వర్ణించి, నాజిజం మనుగడ పునాదులు వేసింది. అర్థశాస్త్రాభివృద్ధికి అంతగా తోడ్పడలేదు.

**9.10. సారాంశము**

థామస్ రాబర్ట్ మాల్థస్ చేసిన రచనలో ముఖ్యమైనవి జనాభా సిద్ధాంతానికి, భాటక సిద్ధాంతానికి సంబంధించినవి. రేఖాగణిత పద్ధతిలో పెరుగుతుంది. ఆహార సరఫర సంఖ్యా గణిత పద్ధతిలో పెరుగుతుంది. కనుక ప్రారంభం నుంచి పరిస్థితి ఏలా ఉన్నప్పటికీ, కాలక్రమేణా ఈ నిష్పత్తుల ప్రభావంవల్ల అధిక జనాభా ఏర్పడి సమస్యలు ఏర్పడతాయని వివరింపుతూ తగు నివారణ పద్ధతులను వివరించారు.

**9.11. ముఖ్య పదాలు :**

1. సంఖ్యా గణిత పద్ధతి
2. రేఖా గణిత పద్ధతి

**9.12 స్వయం సమీక్షా ప్రశ్నలు**

(1) మాల్థస్ జానాభా సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.

(2) మాల్థస్ యొక్క వస్తు సమృద్ధి సిద్ధాంతాన్ని క్షుణ్ణంగా వివరించండి.

(3) సంప్రదాయ వాదులైన ఆడమ్-స్మిత్, రికార్డ్ మరియు మాల్తన్ సిద్ధాంతాలపై తులనాత్మక వివరణ ఇవ్వండి.

B) క్రింది అంశాలపై మాల్థన్ భావనలను క్లుప్తంగా పేర్కొనుము

(1) జనాభా పెరుగుదలను ఆటంకపరచు శక్తులు

(2) మాల్తస్ వస్తు సమృద్ధి సమస్యకు చేసిన పరిష్కారం

(3) సాహపూరిత వాదపు ప్రధాన సిద్ధాంతాలు

(4) మెల్లర్ రచనలపై అంచనా వేయండి ?

**9.13. చదవవలసిన పుస్తకాలు**

1. John Fred Bell, A History of Economic Thought, 1967 Chapters 9,13
2. R.R. Paul, History of Economic Thought, Kalyani Publishers, 2002 Chapter 5
3. James Bonar (Ed) Malthus and his work London Macmillan, 1924
4. Griffith, G.T. Population Problems of the Age of Malthus, Cambridge 1926
5. N.W. Senior, Two lectures on Population, London, J. Murray, 1831

పాఠం - 10

# కార్ల్ మార్క్స్

10.0. పాఠ్యనిర్మాణ క్రమం

10.1. కార్ల్‌మార్క్స్

10.2. శ్రమ విలువ సిద్ధాంతం

10.3. వినిమయ విలువ నిర్ణయం

10.4. వస్తు విలువను కొలవడం ఎలా?

10.5. మార్క్స్ విలువ సిద్ధాంతంపై విమర్శ

10.6. మిగులు విలువ సిద్ధాంతం

10.7. సంక్షోభాలు

10.8. మార్క్స్ ఎంత వరకు సాంప్రదాయ వాది

10.9. డేవిడ్ రికార్డో మరియు

10.9.1. **ఆదాయం పంపిణీ**

10.9.2. **అత్యల్ప వినియోగం, అధికోత్పత్తి**

10.9.3. **వేతనాల వస్తువు మరియు లాభాల మధ్య వైరుధ్యం**

10.9.4. ఆర్థికాభివృద్ధి

10.9.5. **యాంత్రీకరణ, సాంకేతిక విజ్ఞాన ప్రగతి**

10.10. సాంప్రదాయ వాదంపై మార్క్స్ విమర్శలు

10.11. మార్క్స్‌పై విమర్శ

10.12. మార్క్స్ ప్రభావం

10.13. సారాంశం

10.14. ముఖ్యపదాలు

10.15. స్వయం సమీక్ష ప్రశ్నలు

10.16. చదవవలసిన పుస్తకాలు

## 10.1. కార్ల్ మార్క్స్ (1818 - 1883)

కార్ల్ మార్క్స్ జర్మనీ దేశంలో ధనిక యూదుల కుటుంబములో జన్మించారు. తర్వాత క్రిష్టియన్ మతములో ప్రొటెస్టెంట్ తెగకు మార్పిడి కాబడినాడు. 1841 లో జెనా విశ్వవిద్యాలయం నుండి Ph.D పట్టాను పొందారు. తిరుగుబాటువాదాన్ని గూర్చి పత్రికల ద్వారా తన రచనలలో ప్రచారం చేశారు. ప్రభుత్వం ఈ రచనలను నిరశించాయి మొదట జర్మనీ నుండి తర్వాత బెల్జియం, ఫ్రాన్సు నుండి రాజ్య బహిష్కారం పొందారు. చిట్టచివరగా 1849 లో లండన్లో స్థిరపడినాడు. న్యూయార్క్ ట్రిబ్యూన్ అను ఇంగ్లీషు పత్రిక ప్రతి నిధిగా తనశేష జీవితాన్ని గడిపారు. అయన జీవితాంతం పేదరికం మరియు భాదల నడుమ గడిపిననప్పటికీ అతని జీవితం ఫలప్రధమైనది. కేపిటల్ అను ఉద్గ్రంధాన్ని 1864 లో ప్రచురించారు. తద్వారా మార్క్సిజం నిర్మాణ కర్తగా పేరొందెను. మార్క్సిజం అనేది కేవలం ఆర్థిక భావనలకు మాత్రమే పరిమితం కాదు. అది సమగ్రమైన ఆలోచనా విధానాన్ని సూచించే సాంఘిక శాస్త్రం. ఇది తత్వశాస్త్రాన్ని మరియు రాజకీయ, ఆర్థిక చారిత్రక శాస్త్రాల అనుసందానం చేస్తుంది. మార్క్సిజం లోని అంశాలు ఒక సాలిగూడు లాంటి వివిధ అంశాలను ఒకదానినుండి మరొక దానిని విడదీయుటకు వీలుగాని

రీతిలో అమర్చబడినవి. అందువల్ల మార్క్సిజాన్ని మార్క్సియన్ అర్థశాస్త్రం నుండి వేరు చేయడం దుర్లభం అయినప్పటికి మార్క్స్ ప్రవేశపెట్టిన ముఖ్యమైన సిద్ధాంతాలను, భావనలను, పేర్కొందాం.

**10.2. శ్రమ విలువ సిద్ధాంతం.**

ఒక వస్తువును తయారు చేయుటకు ఏ మోతాదు శ్రమ అవసరమో దానిని బట్టి ఆ వస్తువు విలువ నిర్ణయించబడుతుంది. మార్క్స్ రెండు రకాలైన వస్తు విలువలను గూర్చి విశదీకరించాడు. మొదటిది వస్తు ప్రయోజన విలువ రెండవది వస్తు వినిమయ విలువ. . వస్తు ప్రయోజన విలువ సిద్ధాంతం ప్రకారం వస్తువులు గుణాత్మక తారతమ్యాన్ని కల్గి ఉంటాయి. ఎందుకంటే వివిధ రకాల ఉపయుక్తమైన శ్రమను వాటి ఉత్పత్తిలో వినియోగించడం జరుగుతుంది. ఉదాహరణకు దర్జీ దుస్తులు కుట్టడం. నేతవాడు నూలు వడకడం. అయితే వినిమయం విలువ సిద్ధాంతం ప్రకారం గుణాత్మకంగా వస్తువులన్నీ సమానమే. ఎందుకంటే అన్నింటిలోను సమానమైన అమూర్త మానవ శ్రమనే వాడడం జరుగుతుంది. అందువల్ల ఆ వస్తువులన్నీ పరిమాణత్మకంగా మాత్రమే అసమానము సమానమైన అమూర్త మానవశ్రమ గల్గిన వస్తువులు ఒకదానికి మరొకటి మార్పుచేయబడతాయి.

ఆడమ్‌స్మిత్, రికార్డ్ మరియు మాల్తస్ లాంటి సంప్రదాయవాదులు పై పేర్కొన్న రెండు సిద్ధాంతాల మధ్య ఒక నిర్దిష్టమైన సంబంధాన్ని ఏర్పరచడంలో విఫలమయ్యారు. కానీ పై రెండు సిద్ధాంతాల మధ్య నిర్ణీత సంబంధాన్ని ఏర్పరచిన ఘనత కార్ల్ మార్క్స్కు దక్కుతుంది. పై రెండు సిద్ధాంతాలనుండి రూపాంతరం చెందినదే శ్రమ విలువ సిద్ధాంతం.

**10.3. వినిమయ విలువ నిర్ణయం**

పెట్టుబడిదారి సమాజం ప్రతి ఉత్పత్తిదారు ఉత్పత్తి కారకాలను కలిగియుండి తన అనంతమైన వాంఛలను వస్తు వినిమయం ద్వారా సంతృప్తి పొందుతాడు. అట్టి సమాజంలో ఉత్పత్తి వినియోగం మరియు వినిమయ విలువలను కల్గి ఉంటుంది. వినియోగ విలువను కల్గియున్నందున ఆ వస్తువు మానవుని కోరికలను కారకాల కలయికవల్ల వస్తోత్పత్తి జరుగతుంది. కనుక ప్రతి వస్తువు తృప్తి పరుస్తుంది. అలాగే ప్రతి వస్తువు వినిమయ విలువ కూడా కల్గి యుండుటవలన దానికి ఇతర వస్తువులతో పరిమాణాత్మక సంబంధం ఏర్పడుతుంది. ఈ పరిమాణత్మక సంబంధం ఒక వస్తువు మారొక వస్తువుతో ఏ నిష్పత్తి వినిమయమౌతుందో నిర్ణయిస్తుంది. కనుక ఒక వస్తువుగా పరిగణింప బడాలంటే ఆ వస్తువు వినియోగ మరియు వినిమయ విలువలను కల్గి ఉండాలి. వస్తువు యొక్క వినిమయ విలువను సామాజిక ప్రయోజన విలువ అనికూడా అంటారు. అలాగే వస్తువు తన యజమాని నుండి వేరుకాగల గుణాన్ని పొందడమే కాక ఇతరుల అవసరాలకు ప్రయోజనకారిగ కూడా ఉండాలి, ఆర్థిక సిద్ధాంత పరిణామాలు

వస్తువు ద్వంద లక్షణాలకు అనుగుణంగా శ్రమలో కూడా రెండు రకాలు గలవు. మొదటిది ఉపయుక్త శ్రమ, ఇది వినియోగ విలువను సృష్టిస్తుంది. రెండవది అమూర్తమానవ శ్రమ. ఇది వినిమయ విలువను సృష్టిస్తుంది. ఉపయుక్తశ్రమ నిర్థిష్టమైంది వస్తువులకు భౌతిక స్వరూపాన్ని ప్రసాదిస్తుంది. గుణాత్మకమైన ప్రత్యేకతను కలిగి మానవ వాంఛలను సంతృప్తి పరుస్తుంది. వివిధ రకాలైన మానవ కొర్కెలను తీర్చుటకు వివిధ రకాలైన ప్రయోజన విలువలు అవసరం. కనుక వివిధ రకాల శ్రమ అవసరమౌతుంది. అయితే శ్రమ వల్ల విలువ ఏర్పడుతుంది. మాత్రమే ప్రయోజన విలువను సృష్టించదు. శ్రమను ముడిపదార్థంతో అనుసంధానం చేయడం కొన్ని సందర్భాలందు శ్రమతో నిమిత్తం లేకుండా. వస్తువు ప్రయోజన విలువను కల్గి ఉంటుంది. ఉదాహరణకు గాలి, నీరు, భూమి అయితే మొదలైనవి.

పదార్థాలను వస్తువులుగా పరిగణించాలంటే వాటికి వినిమయ విలువ ఉండాలి. వినిమయం విలువ చేకూరాలంటే సర్వత్రా ఆమోద యోగ్యమైన కొలమానంతో వాటిని కొలవగలగాలి. మార్క్స్ యొక్క అర్థశాస్త్ర పరిధిలో సర్వత్రా ఆమోదయోగ్యమైన కొలమానమంటే అమూర్త మానవ శ్రమ అని అర్థం. ప్రతివస్తువు నిర్ణీత పరిమాణంలో మానవశ్రమ (మేదస్సు, నరాలు మరియు

కండరాలు)ను కల్గి ఉంటుంది. దీన్నే విలువ సృష్టించు వస్తు పదార్థమంటారు.

**10.4. వస్తువిలువను కొలవడమెలా ?**

వస్తువిలువను దానిలో దాగియున్న అమూర్త శ్రమ పరిమాణాన్ని బట్టి కొలవడం జరుగుతుంది. అమూర్త శ్రమ పరిమాణాన్ని శ్రమ గంటలలో తెలియజేయవచ్చు. (గంటలు, రోజులు, వారాలు, నెలలు) ఇచ్చట రెండు రకాల ఇబ్బందులు ఏర్పడతాయి. మొదటి శ్రమ సాంద్రతకు సంబందించినది. శ్రమ సాంద్రత వక్తుల మధ్య మరియు పనిగంటల మధ్య సమానంగా ఉండదు. రెండవది. శ్రామికుల నైపుణ్యతకు సంబందించినది. శ్రామికులనైపుణ్యత వారి శిక్షణ మరియు అనుబవం ఉంటుంది. పై ఇబ్బందులు ఎదుర్కొనడాన్ని మార్క్స్ 'సామాజిక అవసర శ్రమ' భావనను ప్రవేశపెట్టారు. దీని అర్థమేమిటి ? సగటు గుణాలు గల్గిన శ్రమ, కనిష్ట నైపుణ్యత గల శ్రమ నైపుణ్యంగల శ్రమ అంటే నైపుణ్యత లేని శ్రామికుల గుణకం. ఒక పారిశ్రామిక కార్మికుడు 4 గురు వ్యవసాయ కార్మికులకు సమానం. ఒక లారీ డ్రైవర్ ఇద్దరు క్లీనర్లుకు సమానం. ఇది ఉదాహరణాలు మాత్రమే నని గమనించాలి.

**10.5. మార్క్స్ విలువ సిద్ధాంతం పై విమర్శ**

మార్క్స్ తన సిద్ధాంతాన్ని పరాశ్రయాంశాలు ఆధారంగా కొనసాగించారు. ఆడమిస్మిత్ ప్రవేశ పెట్టి ఆత్మాశ్రయ మాలకాలను (a) శ్రమను అనుపయోగమని విశ్లేషణ నుండి తొలగించుట, (b) విలువను విడనాడారు. రెండు విధాలుగా దీన్ని సాధించారు. వివరించుటలో ప్రయోజన భావనను తొలగించుట.

ఆత్మాశ్రయ మూలకాలను విలువ సిద్ధాంతం నుండి తొలగించుటను విమర్శకులు ప్రశ్నించారు. ఈ మూలకాలు లేకుంటే శ్రమ సజాతీయతకి చెందినదని పేర్కొనలేము. శ్రామికుల సహజ శక్తి (natiural ability) పుట్టుకతో, పెంపకంతో ఏర్పడుతుంది. శిక్షణతో అది మెరుగుపడుతుంది. మార్క్స్ ప్రతిపాదించిన నైపుణ్యతగల మరియు నైపుణ్యత లేని కార్మికుల గుణకం సహజశక్తిని పరిగణించదు. ఎందుకంటే అది మేధస్సు, శారీరక మున్నగువానికి సంబంధించినది. కనుక అన్ని రకాల శ్రమను ఒక సాధారణ శ్రమ ప్రమాణానికి కుదించలేము. సజాతీయ శ్రమ భావను నమ్మశక్యంగాదు.

మార్క్స్ వస్తు ప్రయోజనాన్ని విడినారు. దీర్ఘ కాలంలో స్థిర వ్యయ పరిస్థితులు నెలకొంటాయని ప్రమేయం చేశారు. అందుకు కారణాలేమైనప్పటికీ ఈ అంశాలపై విమర్శలు చెలరేగాయి.

మరియు మార్క్స్ విలువ సిద్ధాంతం సాపేక్ష ధరలను వివరించలేదు. ఈ సిద్ధాంతం పరిమితమై పరిస్థితులకు మాత్రమే వర్తిస్తుంది. అవి ఏమనగా (a) శ్రమ ఒక్కటే ఉత్పత్తి కారకంగా ఉండాలి. (b) శ్రమకు సజాతీయత కల్గి యుండాలి. (c) మార్కెట్ సంపూర్ణ స్పర్ధ ఉండాలి. (d) స్థిరవ్యయ పరిస్థితులు నెలకొని ఉండాలి. ఈ పరిస్థితులు వాస్తవ ప్రపంచానికి దూరంగా ఉంటాయి.

**10.6. మిగులు విలువ సిద్ధాంతం.**

కార్ల్ మార్క్స్ శ్రమ మరియ శ్రమశక్తి మధ్యగల వ్యత్యాసాన్ని గుర్తించాడు. శ్రమ తనంతట తానే విలువను కలిగి ఉండదు. కానీ విలువ కొలువడానికి ఉపయోగపడుతుంది. శ్రమ శక్తి వస్తువుగా రూపాంతరం పొంది విలువ ఆపాదించుకొంది. శ్రమ శక్తియొక్క విలువ ఆ వస్తువును తయారు చేయడానికి కావలసిన శ్రమ మోతాదుపై ఆధారపడి ఉంటుంది. '

'శ్రమ శక్తి యొక్క విలక్షణ గుణం ఏమిటంటే వస్తువు యొక్క ప్రయోజన విలువ దాని వినిమయ విలువకంటే అధికంగా ఉంటుంది. శ్రామికుడు తాను జీవించుటకు అవసరమగు వేతన వస్తువుల తయారీకి కావలసిన వ్యవధి కంటే అధికంగా పనిచేయడం జరుగుతుంది. తద్వారా ఉత్పత్తిలో మిగులు విలువ ఏర్పడుతుంది. కార్ల్ మార్క్స్ ప్రకారం మిగులు విలువకు ఉత్పాదక రాబడి మూలకారణం.

మిగులు విలువ భావనకు పెట్టుబడి దారి వినిమయ విధానం ద్వారా విశదీకరించవచ్చు. దీన్ని ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు. = $M\text{-}C\text{-}M^1$. ఇందు C = వస్తువు = శ్రమశక్తి. దీన్ని ద్రవ్యంతో కొంటారు (M) తర్వాత అదే వస్తువును

ద్రవ్యానికి అమ్ముతారు (M) ఈ వినిమయ ప్రక్రియలో $M^1$ M కంటే అధికంగా ఉంటుంది ($M^1$>M) ఈ అదనపు విలువనే $M^1$-M మిగులు విలువ అంటారు. ఈ ప్రక్రియను రెండు దశలుగా విభజించవచ్చు. మొదటిదశలో (M-C) ద్రవ్యరాశి పెరుగుతుంది. ఈ పెరుగుదల వస్తువు యొక్క ప్రయోజన విలువ వల్ల ఏర్పడుతుంది. రెండవదశలో ద్రవ్యరాశిలో ఎలాంటి మార్పురాదు (C - $M^1$). ఎందువల్ల ? ఈ దశలో తన సహజ సిద్ధమైన రూపం నుండి ద్రవ్యరూపంలోనికి మారుతుంది. శ్రమశక్తి వినిమయ విలువకు మూలాధారమైన ప్రత్యేక గుణాన్ని కలిగి ఉండడంవల్ల మిగులు విలువను కల్గజేస్తుంది.

**10.6.1. మిగులు విలువ - పెంపొందించే మార్గాలు**

మిగులు విలువను రెండు మార్గాల ద్వారా పెంపొందించవచ్చు. 1. పనిగంటల వ్యవధిని పెంచడం ద్వారా. ఈ విధంగా ఏర్పడిన మిగలు విలువను నిరుపేక్ష మిగులు విలువ అంటారు. రెండవ మార్గం వేతనాల తగ్గింపు ద్వారా ఏర్పడుతుంది. అంటే కార్మికునికి జీవనాదార వేతనం మాత్రమే చెల్లించి తక్కిన అవశేషాన్ని పెట్టబడి ఆధీనంలోనికి చేర్చుకోవడం. దీన్నే సాపేక్ష మిగులు విలువ అంటారు. సాపేక్ష మిగులు విలువను పెంచాలంటే శ్రామికుని ఉత్పాదవ స్థాయిని పెంచాలి. సాపేక్ష మిగులు విలువ వల్ల పెట్టుబడిదారుడు సాంకేతికాభివృద్ధిని ప్రవేశపెట్టి, తద్వారా శ్రామికుడి ఉత్పాదకతను పెంచి తన సహజ ఉత్పత్తి దారుల కంటే మిగులు విలువను అనుభవిస్తాడు.

**10.6.2 మిగులు విలువరేటు**

మార్క్స్ మిగులు సిద్ధాంతాన్ని పెట్టుబడిదారి వ్యవస్థ పని తీరును విశ్లేషించుటకు ఉపయోగించడం జరిగింది. మార్క్సుం పద జాలాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకొన్నట్లయితే ఈ వ్యవస్థను సులభంగా అర్థంచేసుకోవచ్చు. ఒక దేశంలో ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఉత్పత్తి కాబడిన వస్తుసేవల విలువల మొత్తాన్ని స్థూల జాతీయోత్పత్తి అంటారు. స్థూల జాతీయోత్పత్తిని కింది కనపరచిన విధంగా కూడా పేర్కొంటారు. GNP = C + V + S ఇందు C అంటే స్థిరమూలధనము (కర్మాగారపు మరియు ముడిసరుకుల వాడిన విలువ) V అంటే చరమూలధనం అంటే శ్రమశక్తి విలువ లేక వేతన మూల్యం. S అంటే మిగులు విలువ అంటే లాభం, వడ్డీ మరియు బాటకం. జాతీయోత్పత్తిని NNP అంటారు. NNP = V + S. ఇందులో అంటే NNP లెక్కింపులో C విలువ పరగణింపబడదు. ఎందుకంటే అది వస్తువు విలువను పెంచక పోగా ఉత్పత్తి ప్రక్రియలో C విలువ తగ్గుతుంది. వస్తువు విలువ మొత్తాన్ని శ్రమశక్తి(V) సృష్టిస్తుంది. స్థూలజాతీ యోత్పత్తిలోని మూడు బాగాలను మూడు నిష్పత్తులను వెలికి తీశారు. అవి 1. మీగులు విలువ రేటు ()=S/V 2. లాభాల రేటు (t) = S/C+V మరియు 3. మూలధన ఆర్గానిక్ మిశ్రమం (q) = C/V

ఈ సమీకరణాల సంబంధానికి క్రింది నిష్పత్తి రూపంలో పేర్కొనడం జరుగుతుంది. r = () / Q+1

ఈ సమీకరణం ద్వారా లాభాల రేటుకు మిగులు రేటుకు మధ్య ప్రత్యక్ష అనుపాతం కలదు. అయితే లాభాల రేటుకు మూలధన మిశ్రమానికి విలోమానుపాతం గలదు.

శ్రమ విలువ సిద్ధాంతం ప్రకారం మిగులు విలువరేటు స్థిరంగా ఉంటుంది. అయితే ఆర్గానిక్ మిశ్రమ కాలానుగుణంగా పెరుగుతుంది. పెట్టుబడి దారులు తమకు లభించు మిగులును తిరిగి స్థిరపెట్టుబడి రూపంలో అధికభాగాన్ని వినియోగించడం ద్వారా ఈ పరిణామంవాటిల్లుతుంది. తద్వారా లాభాలరేటు మరింత క్షీణిస్తుంది. దీన్ని ఎదుర్కొనడానికి మరింత స్థిరమూలధన పెట్టుబడి జరుగుతుంది. ఈ క్రమంలో పెట్టుబడి మిశ్రమంలోని స్థిరమూలధన వాటా పెరిగి లాభాలరేటు క్షీణింపోనసాగుతుంది.

**10.6.3. మూలధన సంచయనం :**

పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థికాభివృద్ధి మూలధన సంచయనం పై ఆధారపడి ఉంటుంది. మూలధన మిగులు విలువపై ఆధారపడి ఉంటుంది. మార్క్స్ ప్రకారం మిగులు విలువ మూలధనంగా మార్చబడుతుంది. తద్వారా మూలధన సంచయనం

ఏర్పడుతుంది. మార్క్స్ సిద్ధాంత రీత్యా పెట్టుబడి ఉత్ప్రేరణకు ఢాకాలేదు లాభాలున్నంత వరకు ప్రతి యొక్కరు పెట్టుబడి పెడతారు. వారికి మూలధన ఉపాంత సామర్థ్యంతో నిమిత్తంలేదు. వడ్డీరేటును పరిగణలోనికి తీసుకొరు పొదుపే పెట్టుబడి.

పెట్టుబడి సంచయనాన్ని ఏ శక్తులు ప్రేరేపిస్థాయి? స్థిర ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారులు సంచయనానికి తప్పని కోవడానికి రెండు కారణాలున్నాయి. (%ఋ%) పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ ఉత్పత్తి ప్రక్రియద్వారా మిగులు ఏర్పడుతుంది. ఆ మిగులు పెట్టుబడి దారుని సంచయనం వైపు మళ్ళిస్తుంది - తద్వారా పునఃపెట్టుబడి జరుగుతుంది ఉత్పత్తి పెరుగుతుంది. ఈ ప్రక్రియ ద్వారా ఎక్కువ మిగులు మరియు ఎక్కువ లాభాలు సమపార్జించుటకు అవకాశమేర్పడుతుంది. (%ఎ%) సర్వత్ర ఉత్పత్తి పెరగడం కార్మికులకు డిమాండ్ పెరుగుతుంది. వేతనాలు పెరుగుతాయి. తద్వారా మిగులు విలువ తగ్గుతుంది. ఈ పరిణామాల పర్యవసానంగా ప్రతి మూలధన సంచయనం వైపు దృష్టిని కేంద్రీకరిస్తారు.

గతిశీల ఆర్థిక వ్యవస్థలో ఎవరైతే ఆధునిక మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్పత్తి ప్రక్రియలో మిగులు విలువ దక్కుతుంది. మార్క్స్ దృష్టిలో సాంకేతిక ప్రగతి అంటే మూలధన సాంద్రతను పెంచడమే. ఈ రకంగా మూలధన సంచయన పోటీ పెట్టుబడిదారుల మధ్య పెరుగుతుంది.

### 10.6.4. మూలధన సంచయనాన్ని పెంచడం ఎలా?

మూలధన సంచయనం పెరుగుదల పెట్టుబడి దారుల మిగులు విలువను పెంచే సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందిరకాలుగా పెంచవచ్చును.

a) వేతన రేటును తగ్గించడం ద్వారా

b) పనిగంటలను పెంచడం ద్వారా

c) శ్రామికుల ఉత్పాదకతనం పెంచడంద్వారా

మొదటి పద్ధతి ద్వారా ఎక్కువకాలం మూలధన సంచయనం చేయడం సాధ్యంకాదు. ఎందుకంటే ఈ పద్ధతి శ్రమ సరఫరాను - తగ్గిస్తుంది. రెండవ పద్ధతిద్వారా మూలధన సంచయనం తాత్కలికంగా మాత్రమే సాధ్యపడుతుంది. ఎందుకంటే పనిగంటలు పెరుగుటవల్ల శ్రామికునికి అలసట పెరిగి సామర్థ్యం తగ్గుతుంది.

కనుక మార్క్స్ మూలధన సంచయనం కోసం మూడవ పద్ధతిని ఎంచుకొన్నాడు. ఈ పద్దతి సాంకేతిక ప్రగతి పై ఆధారపడి ఉంటుంది. మూల ధన సాంద్రతద్వారా మొత్తం ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా మిగులు విలువ పెరుగుతుంది. మిగులు విలువను పెంచుకొనుటకు పెట్టుబడి దారులు తమ విలాస వినియోగాన్ని తగ్గించు కొంటారు. మిగులు విలువలోని అధిక భాగాన్ని పొదుపు చేస్తారు. దాన్ని పెట్టుబడికి వినియోగిస్తారు. తద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞాన ఫలాలను పొందుతారు. సాంకేతిక విజ్ఞానం శ్రామిక ఉత్పాదకతను పెంచడానికి సహకరిస్తుంది. పెట్టుబడి మరియు సాంకేతిక ప్రగతి మధ్య ధనాత్మక సంబంధం ఏర్పడుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుటకు పెట్టుబడి అవసరం. అదేవిధంగా లాభాపేక్ష పెట్టుబడికి సాంకేతిక ప్రగతి కూడా సమాన స్థాయిలో అవసరం. సాంకేతిక ప్రగతి పెట్టుబడిని వినియోగించడమే కాకుండా పెట్టుబడిస్తాయిని పెంచుతుంది.

దీన్నంతటినీ సంక్షిప్తంగా చెప్పాలంటే కేవలం మూలధనమే గాక మూలధనంతో కూడిన సాంకేతిక ప్రగతి తప్పని సరి.

### 10.6.5. మూలధన సంచయన ప్రభావాలు

మూలధన సంచయనం మరియు సాంకేతిక ప్రగతి క్రింద మూడు ధోరణులు ఏర్పడడానికి దోహదపడతాయి. a) మూలధన కేంద్రీకరణ b) పెరిగే శ్రామిక వర్గ కష్టాలు c) క్షీణించు లాభాలరేటు పై వాటిని క్లుప్తంగా వివరిద్దాం. -

a) మూలధన కేంద్రీకరణ,

పెట్టుబడి వ్యవస్థలోని పోటీతత్వం వస్తువుల ధర తగ్గుదలకు దారితీస్తుంది. ఈ పోటీ నిచిన పెట్టుబడిదారులు తట్టుకోలేక

ఉత్పత్తి ప్రక్రియను తొలగింపబడతారు. వారు శ్రమ జీవన స్రవంతిలో కలిసిపోతారు. తద్వారా పెద్ద పెట్టుబడి దారులు మాత్రమే రాణించ గలుగుతారు. ఈ విధంగా మూలధన కేంద్రీకరణ జరుగుతుంది. తత్ఫలితంగా మూడు ప్రభావాలు ఏర్పడుతాయి.

1. వస్తోత్పత్తి తరహా పెరుగుతుంది.

2. పెట్టుబడిదారి మరియు కార్మికవర్గాల మధ్య అఘతాన్ని పెంచుతుంది.

3. ఆస్తిపరమైన సంబందాలు ప్రైవేటు వ్యవహారాలుగా పరిగణింపబడినప్పటికీ ఉత్పత్తి సామాజిక తరహాకు పరివర్తనమౌతాయి.

b) పెరిగే శ్రామిక వర్గ కష్టాలు

మూలధన సంచయనం ద్వారా కార్మికులు నరకయాతన అనుభవిస్తారు. ఇది రెండు విధులుగా సంభవిస్తుంది. 1. పెట్టుబడి దారి ఉత్పత్తి ప్రక్రియద్వారా నిరుద్యోగిత ప్రబలుతుంది. నిరుద్యోగ సేన పెరుగుతుంది. పనిలో చేరే వారికంటే పనినుండి నిష్క్రమించే సంఖ్య పెరుగుతుంది. సాంకేతిక ప్రగతి శీఘ్రంగా జరుగు గతిశీల ఆర్థికవ్యవస్థలో సాంకేతిక పరమైన నిరుద్యోగిత పెరుగుతుంది. వారి

2) మూలధన కేంద్రీకరణ ద్వారా పెద్ద తరహా పెట్టుబడిదారులు చిన్న పెట్టుబడి దారు వ్యాపారాన్ని దెబ్బతీసి తమ వ్యాపారాన్ని పెంచుకొంటారు. అలాంటి పరిస్థితులలో చిన్న పెట్టుబడిదారు రిజర్వుసేనతో కలిసిపోతారు. ఇది డార్విన్‌సిద్ధాంతాన్ని పోలియున్నది.

పై పేర్కొన్న పరిణామాల ద్వారా ఉద్యోగితను కోల్పోయినటువంటి శ్రామికులకూడా అనేక కష్టనష్టాలకు గురికాబడతారం. నిరుద్యోగిత ప్రభలంగా వ్యాపించుటవల్ల వేతనాలు జీవనోపాది దశకు చేరుకుంటాయి. పెట్టుబడి దారులు వేతనాలను తగ్గించడమే కాకుండా పనిగంటలను పెంచుతూ ఎక్కువ మోతాదులో శ్రామికులను పీడించి మిగులు విలువను పెంచుకుంటారు. స్త్రీ మరియు బాలకార్మికులను పనిలోనికి దింపి తద్వారా వేతన స్థాయిని తగ్గిస్తారు.

c) క్షీణించు లాభాలరేటు

మూలధన సంచయనం కూడిన సాంకేతిక ప్రగతిద్వారా శ్రామికులు నరకయాతనకు గురి కావడమేకాక పెట్టుబడి దారులు క్షీణించు లాభాల రేటు చవిచూడవలసివస్తుంది. ఇది రెండు విధాలుగా జరుగుతుంది. 1. మూలధన ఆర్గనిక్ మిశ్రమం పెరుగుట వలన 2. మార్క్స్ స్థిర మిగులు విలువ రేటు ప్రమేయం చేయుటవలన, ఈ రెండు ప్రభావాలవల్ల మూడవప్రభావం ఏర్పడుతుంది.

ఆదే క్షీణించు లాభాలరేటు. క్రింది సమీకరణం అంటే r=()/q+1 దీన్ని పేర్కొంటుంది.

**10.7. సంక్షోభాలు**

మూలధన సంచయన ప్రభావాలలో ముఖ్యమైది సంక్షోభం. దీర్ఘకాలంలో పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ ఆర్థికంగా అభివృద్ధి చెంది చివరకు కూలిపోతుందని మార్క్స్ వాదించారు. ఈ పర్యవసానానికి అనేక కదలిక శక్తుల సిద్ధాంతాలు (Laws of Motion) పని చేస్తాయి. వాటిని ఇదివరకే వివరించాం ఈ సందర్భంలో క్లుప్తంగా పేర్కొందాం.

దీర్ఘకాలంలో మార్క్స్ ప్రకారం ఆర్థిక వ్యవస్థ తనలోని అంతర్గత వైరుద్యాల వల్ల పరిణామం చెందుతుంది. మొదటి దశ ఆదిక వాసులది (Primitive econamy) దీన్నే ఆదిమ కమ్యూనిజం అని కూడా అంటారు. రెండవది బానిసత్వం. మూడవది భూస్వామ్య పెత్తందారి వ్యవస్థ నాల్గవది పెట్టుబడిదారి వ్యవస్థ. ఐదవ దశ సామ్యవాద ఆర్థిక వ్యవస్థ చిట్టచివరిది కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థ. ఇవి సామజంలోని తేడాల వల్ల, వర్గపోరాటం వల్ల కాలక్రమేణా రూపాంతరాన్ని పొందుతాయి.

పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ నుండి సామ్యవాదవ్యవస్థ అవతరించడానికి అనేక అంతర్గత శక్తులు పనిచేయుట, ఘర్షణ పడుట జరుగుతుంది. మొదటగా మూలధన సంచయనం జరుగుతుంది. తద్వారా యాంత్రీకరణ, సాంకేతిక విజ్ఞాన అనుసరణ పుంజుకొంటాయి. ఈ పంథా పెట్టుబడిదారి వ్యవస్థ ఆర్థికంగా పెరగడానికి దారి తీస్తుంది. చివరకు ఆ వ్యవస్తే కూలిపోతుంది.

ఎలా? వివరిద్దాం.

1. పెద్ద తరహాలో వస్తోత్పత్తి జరుగుతుంది.

2. శ్రమశక్తిని ఆదాచేయు పద్ధతులను ప్రవేశపెడతారు.

3. చిన్న తరహా ఉత్పత్తిదారులు పోటీని ఎదుర్కొన లేక శ్రామిక వర్గంలో కలుస్తారు.

4. మూలధన కేంద్రీకరణ జరుగుతుంది. చిన్న తరహా ఉత్పత్తి దారులు ఆస్తులు పెద్ద తరహా ఉత్పత్తిదారుల స్వాధీనంలోనికి చేరుతాయి.

5. శ్రామికులు కష్టనష్టాలకు గురికాబడి నరకాన్ని అనుభవిస్తారు.

6. లాభాలరేటు కూడా క్షీణిస్తుంది.

7. కార్మిక వర్గం సంఘటితమై వర్గ యుద్ధం ప్రారంభమౌతుంది.

8. ఈ యుద్ధంలో విజయం కార్మికులను వరిస్తుంది. తద్వారా సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుంది. ఇదంతా దీర్ఘకాల ప్రక్రియ.

### 10.7.1. ఆర్థిక సంక్షోభాలు

స్వల్పకాలిక పరిస్థితులకు సంభందించినవి. వీటినే వ్యాపార ఒడుదుడుకులు లేక వ్యాపార చక్రాల దశలంటారు. ఆర్థిక సంక్షోభాలు సంభవించడానికి మార్క్స్ ప్రధానంగా మూడు వివరణలను ఇచ్చారు. వాటిని తెలుసుకుందాం.

a) ఉత్పత్తి స్థాయి అసమానుపాతంగా ఉండడం పెట్టుబడి దారి ఆర్థికవ్యవస్థ ప్రణాళికాబద్ధంగా ఉండదు. వివిధ రంగాలందు ఉత్పత్తి అనుపాతంగా చేయబడుతుంది. వివిధ ఉత్పత్తి దారులమధ్య సమన్వయం లేనందున ఆర్థిక మాంద్య కాలంలో ఉత్పత్తి తక్కువగాను పుష్కల (boom) కాలంలో అధికోత్పత్తి జరుగుతాయి. వ్యాపార చక్రంలోని పుష్కల మరియు మాంద్య దశలను క్రింది పటం ద్వారా పేర్కొందాం.



b) ఆర్థిక సంక్షోభానికి రెండవ కారణం అల్పమైన వినియోగం పుష్కల కాలంలో పెట్టుబడిదారి వ్యవస్థ పెరిగిన ఉత్పత్తికి తగినంత కొనుగోలు శక్తిని విడుదల చేయదు. ఇందుకు రెండు కారణాలు గలవు. 1) కార్మికుల పేదరికం 2) పెట్టుబడిదారుల పొదుపు అలవాట్లు ఈ రెండు కారణాల వల్ల ఉత్పత్తి చేయబడిన వస్తువులకు సార్థక డిమాండ్ కొరత ఏర్పడుతుంది. అమ్మకం గాని వస్తువుల రాశి పెరుగుతుంది. లాభాల రేటు క్షీణిస్తుంది. పెట్టుబడిస్థాయి పడిపోతుంది. ఈ క్రమంలో ఆర్థికమాంద్యం ప్రవేశిస్తుంది.

c) మూడవకారణం క్షీణించు లాభాలరేటు ఆర్ధిక పుష్కలకాలంలో ఉద్యోగిత పెరుగుతుంది. సంపూర్ణ ఉద్యోగిత తాత్కాలికంగా ఏర్పడుతుంది. వేతనాలు పెంచబడతాయి. లాభాలు తగ్గుతాయి. తద్వారా లాభాలరేటు క్షీణిస్తుంది. నూతన పెట్టుబడి తగ్గుతుంది. ఆర్ధిక మాంధ్యం అవతరిస్తుంది.

మార్క్స్ దృష్టిలో ఆర్ధిక సంక్షోభాలు మాంధ్యం యొక్క సాంద్రతను లోటు పరుస్తాయి మాంధ్యకాలం కూడా పొడగించబడుతుంది. పుష్కలకాలం తాత్కాలికమైనదిగా ఉంటుంది. ఆర్ధికమాంద్యం నిరుద్యోగితను పెంచుతుంది. లాభాలరేటు పడిపోతుంది. పెట్టుబడిదారు నిరాశా నిస్పృహలకు గురికాబడతారు. పారిశ్రామిక నిలవల సేన(Industrial Reserve Army) పెరుగుతుంది. వర్గపోరాటం తప్ప కార్మికులకు ప్రత్యామ్నాయంలేని పరిస్థితి ఏర్పడుతుది. ఈ విదంగా ఆర్ధిక సక్షోభం (పుష్కలం మరియు మాంద్యం) చివరకు పెట్టుబడిదారి ఆర్ధిక వ్యవస్థ పతనానికి దారితీస్తుంది.

### 10.8. మార్క్స్ ఎంత వరకు సంప్రదాయవాది ?

మార్క్స్ సంప్రదాయ వాదుల భావాలను, సిద్ధాంతాలను పూర్తిగా స్వీకరింపనప్పటికీ వారు అనుసరించె ఆలోచనా పద్ధతులను, పేర్కొన్న ప్రమేయాలను చాలా వరకు అనుసరించారు. కనుక మార్క్స్ కొంత వరకు సంప్రదాయ వాదిగా పరిగణింపబడతారు. దీన్ని గురించి కొంత వివరణ ఇస్తాము.

a) విలువ సిద్ధాంతం : మార్క్స్ రూపొందించిన విలువ సిద్ధాంతం డేవిడ్ రికార్డినుండి గ్రహించినదే. మార్క్స్ ప్రతిపాదించిన విలువ సిద్ధాంతానికి, రికార్డ్ విలువ సిద్ధాంతానికి గల పోలికలను ఘంపీటర్ అను మహాపండితుడు ఇలా వివరించాడు.

10.9. డేవిడ్ రికార్డో మరియు కార్ల్ మార్క్స్

1) వస్తువు విలువ దానిని ఉత్పత్తి చేయు శ్రమ అనుపాతంలో ఉంటుంది. ఇలాంటి పరిస్థితి పోటీ సంపూర్ణంగా ఉన్న మార్కెట్లోను, మార్కెట్ సమతౌల్య పరిస్థితులందు ఏర్పడుతుంది.

2) ఇద్దరు శ్రమ పరిమాణాన్ని గంటల్లో కొలుస్తారు. అదే పద్ధతిలో వివిధ శ్రామికుల మధ్య గల తేడాలను ఒక ప్రమాణానికి దిస్తారు.

3) వీరిలో ఏ ఒకరు గానీ ఏకస్వామ్య లేక అసంపూర్ణస్పర్ధ గల మార్కెట్ పరిస్థితిని పట్టించుకోరు.

4) విమర్శకుల ప్రశ్నలకు జవాబులిచ్చుటలో ఒక రకమైన తర్కాన్ని ఉపయోగిస్తారు.

పై పేర్కొన్న కారణాలవల్ల మరియు ఇతర కారణాలవల్ల మార్క్సున్న రికార్డో శిష్యునిగా భావించడం జరిగింది. ఇది వాస్తవమే. శిష్యుడు గురువును మించి రాణించుట, పేరు ప్రఖ్యాతులు పొందుట కూడా అసాధారణమేమీ కాదు. మార్క్స్ విషయంలోను అదే జరిగింది.

### 10.9.1. ఆదాయం పంపిణీ

పెట్టుబడి ఆర్ధికవ్యవస్థలో ఆదాయ పంపిణీ దోరణులను వివరించేందుకు మార్క్స్ సంప్రదాయవాదుల మార్గాన్ని (ముఖ్యంగా రికార్డో మార్గాన్ని అనుసరించాడు. ఈ అనుకరణలో నాల్గు పోలికలు గలవు 1) పెట్టుబడి ఆర్ధిక వ్యవస్థలో వర్గాలు ఏర్పడతాయి. వర్గరహిత సామరస్య పూరితమైన సమాజం భ్రమ మాత్రమే. 2) మూలధన సంచయనం లాభాల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది. 3) వాస్తవ వేతనాలు జీవనోపాది స్థాయికి చేరుకుంటాయి. అంతకంటే హెచ్చు లేక తక్కువ వేతనాలు స్వల్పకాలంలో మాత్రమే సాధ్యం. 4) లాభాలు రేటు క్షీణిస్తుందని మార్క్స్ విశ్లేషించారు. ఈ వాదన సంప్రదాయ వాదనకు భిన్నంగా ఉన్నది.

### 10.9.2. అత్యల్ప వినియోగం, అధికోత్పత్తి

పెట్టుబడి దారి ఆర్ధిక వ్యవస్థ ప్రధానంగా రెండు వర్గాల సమాజం. పెట్టుబడి దారులకు లాభాలు చేకూరుతాయి.వారు

వాటిని పొదుపు చేసి పెట్టుబడిగా వినియోగిస్తారు. విలాసవస్తువులపై వృధా చేయరు. కనుక వినియోగ వస్తువుల డిమాండ్ వారినుండి తక్కువగా ఉంటుంది. కార్మికులకు వినియోగ ప్రవృత్తి అధికంగా ఉంటుంది. కానీ వారు పేదరికంతోను, అల్పాదాయంతోను ఉంటారు. గనుక వారి వద్ద తగ్గినంత కొనుగోలు శక్తి ఉండదు. కనుక పెట్టుబడిదారి సమాజంలో అత్యల్ప వినియోగ పరిస్థితి ఏర్పడుతుందని సంప్రదాయవాదుల్లో మాల్తస్ విశ్లేషించారు. మాల్తస్తో మార్క్స్ విభేదించినా ఈ విషయంలో అంగీకారమున్నది. సార్థక డిమాండ్ కొరత ఉంటుంది. కనుక ఉత్పత్తి చేయబడిన వస్తునిల్వలు పెరుగుతాయి ఆవిధంగా వస్తు సమృద్ధి ఏర్పడుతుందని మాల్తస్ వాదించారు మార్క్స్ కూడా అదే నిర్ణయానికి వచ్చారు. వారి తర్కంలో మాత్రం కొద్ది తేడా గలదు.

### 10.9.3. వేతనాల వస్తువు మరియు లాభాల మధ్య వైరుధ్యం

బాటకాన్ని వస్తువు ధర మరియు ఉత్పత్తి వ్యయాల మధ్యగల తేడా నిర్ణయిస్తుంది. కనుక వస్తువుల ధరలు పెరిగితే బాటకం రేటు పెరుగుతుంది. ధరలు తగ్గితే బాటక రేటు మరియు స్థాయి తగ్గుతాయి. విలువ సిద్ధాంతం శ్రమ ప్రాతిపదికపై రూపొందింపబడినవి. శ్రమశక్తి మాత్రమే విలువను సృష్టిస్తుంది. ఆ విలువంశా శ్రామికులకు చెందును. మిగులు విలువ పెట్టుబడిదారునికి చెందుతుంది. మిగులు విలువ పెరిగితే లాభాలు పెరుగుతాయి. కానీ వేతనాలు అదే అనుపాతంలో పెరిగితే లాభాలు పెరగవు. ఈ వివరణ రికార్డ్ పంథాలోనే మార్క్స్ కూడా చేశారు. ఈ వైరుధ్యం వల్లే వర్గపోరాటం ఏర్పడుతుందని ఇద్దరూ పేర్కొన్నారు. వేతనాల మరియు లాభాల మధ్య విలోమానుపాత సంబంధం ఇందుకు మూలం.

**10.9.4. ఆర్థికాభివృద్ధి** : పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో ఆర్థికాభివృద్ధిని ప్రేరేపించే శక్తులను సంప్రదాయాలు, మార్క్స్ విశ్లేషించారు. ఇందులో మూలధన పాత్రను గూర్చి అందరు పేర్కొన్నారు. ఈ అంశాన్ని మార్క్స్ కూలంకుషంగా పరిశోధించారు. రచించిన ఉ ద్గ్రంథం పేరే మూలధనం (1867). మూలధనాన్ని ఎలా పెంచుతారు ? ఎవరు పెంచుతారు? దాని ప్రభావాలేమిటిఇది ఎంతకాలం కొనసాగుతుంది? ఆర్థికాభివృద్ధికి హద్దు లేదా ? అన్న ప్రశ్నలను సంప్రదాయవాదులు మరియు మార్క్స్ ఎదుర్కొన్నారు. ఆడమ్ స్మిత్ ఆశావాది. రికార్డ, మాల్లస్ వలె మార్క్స్ నిరాశావాదే. పెట్టుబడి దారి ఆర్థికవ్యవస్థ పెరిగే కొద్దీ ఆర్థికాభివృద్ధి జరిగినప్పటికీ సార్థక డిమాండ్ కొరత ఏర్పడి అధిక సమృద్ధి పరిస్థితి ఏర్పడి అభివృద్ధిని ఆటంకపరుస్తుందని మాల్తస్ విశ్లేషించారు. రికార్డో కూడా ఆర్థికాభివృద్ధి స్తబ్ధత స్థితికి చేరి అభివృద్ధి ఆగిపోతుందని విశ్లేషించారు. కార్ల్ మార్క్స్ ఆర్థికాభివృద్ధి అనేకసంక్షోభాలకు దారి తీస్తుందని వర్గపోరాటం పెరుగుతుందని చివరకు ఆర్థిక వ్యవస్థ పతనమై రూపాంతరం చెందుతుందని విశ్లేంచి వివరించారు.

### 10.9.5. యాంత్రీకరణ, సాంకేతిక విజ్ఞాన ప్రగతి

సంప్రదాయవాదులు యాంత్రీకరణకు, సాంకేతిక విజ్ఞాన ప్రగతికి సముచిత స్థానాన్ని కల్పించారు. ఆర్థికాభివృద్ధికి ఇవి దోహదకారులని వారు విశ్లేషించారు. ఆడమ్ స్మిత్ శ్రమ విభజన మరియు ప్రత్యేకీకరణ సూత్రాలు మనకు తెలిసినదే. అదే విధంగా యాంత్రీకరణ ఆర్థికాభివృద్ధికి అవసరమని రికార్డ్ వివరించారు. కార్ల్ మార్క్స్ విశ్లేషణలో మూలధన సంచయనానికి కీలక పాత్రగలదు. మూలధన సంచయనం సాంకేతిక విజ్ఞాన ప్రగతిని జీర్ణించుకొంటుంది. తద్వారానే మూలధన సాంద్రత విస్తరిస్తుంది. అధికమౌతుంది. ఈ ప్రక్రియ ద్వారా అనేక సామాజిక మార్పులు సంభవిస్తాయి వర్గవైషమ్యాలకు దారి తీస్తాయి.

పై పేర్కొన్న పోలికలు ఉన్నప్పటికి మార్క్స్ సంప్రదాయవాదంపై అనేక విమర్శలు చేశారు.

### 10.10. సంప్రదాయ వాదంపై మార్క్స్ విమర్శలు

సంప్రదాయవాదులు పెట్టుబడిదారి వ్యవస్థ పనిచేయు విధానాన్ని విశ్లేషించడం జరిగింది. వ్యవస్థ మాత్రం సుస్థిరంగా మరియు శాశ్వతంగా ఉంటుందని వారు భావించారు. వారు పెట్టుబడి దారి వ్యవస్థలో అంతర్భాగమై తమ ఆలోచనా ధోరణిని కొనసాగించారు. మార్క్స్ పెట్టుబడి దారి వ్యవస్థ వెలుపల ఉంటూ తమ విశ్లేషణను కొనసాగించి సంప్రదాయవాదులపై విమర్శలను

గుప్పించారు. వాటిలో ముఖ్యమైన వాటిని పేర్కొందాం.

1) సంప్రదాయావాదులు పేర్కొన్నటువంటి సుస్థిర మరియు శాశ్వత పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థ అవాస్తవమని నిరూపించారు. ఎట్లా నిరూపించారు? మార్క్స్ తన తత్వశాస్త్రాన్ని హెగల్ అను జర్మనీ దేశ తత్వ శాస్త్రజ్ఞని నుండి స్వీకరించారు. హెగల్ తత్వం ఆదర్శవాదంతో కూడిన వాగ్వివాదం (dialectical idealism). అయితే మార్క్స్ ది భౌతిక వాదంతో కూడిన వాగ్వివాదం (dialectical materialisim). ఫ్రెంచ్ విప్లవం, అతని ముందు ప్రవేశించిన సామ్యవాద రచయితల ప్రభావం వల్ల భౌతికవాదాన్ని అతడు ఆపాదించుకొన్నాడు. మార్క్స్ యొక్క భౌతిక వాదం తత్వశాస్త్ర ముసుగులోని అర్థశాస్త్రమే. అతనిని చారిత్ర్మాత్మక భౌతిక వాదం. ఇది సామాజిక మరియు సామాజిక చట్టాల అభివృద్దిని అద్యయనం చేస్తుంది. మార్క్స్ ప్రతిపాదించిన చారిత్ర్మాత్మక భౌతికవాదాన్ని క్లుప్తంగా రెండు అంశాల ద్వారా వివరించవచ్చు.

1. ఉత్పత్తి విధానం ఆర్థిక నిర్మాణాన్ని నిర్ణయిస్తుంది.

2. సమాజాభివృద్ధి ఆర్థిక నిర్మాణంలో అంతర్గతమైన వాగ్వివాద సూత్రంపై ఆధారపడి ఉంటుంది. ఉత్పత్తి విధానంలో రెండు శక్తులున్నాయి.

7.14 a) ఉత్పత్తి శక్తులు b) ఉత్పత్తి సంబంధాలు వీటిని క్రింది పట్టిక ద్వారా వివరిద్దాం.



పట్టిక - 1

ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగమైన వాగ్వివాద సూత్రం సమాజాభివృద్ధికి దోహదకారిగా పనిచేస్తుంది. అంటే ఉత్పత్తి విధానం తనదైన తర్కంపై ఆధారపడి పనిచేస్తుంది. మరోరకంగా చెప్పాలంటే వ్యవస్థలోని అంతర్గత అవసరాలకనుగుణంగా మాత్రమే ఉత్పత్తి. విధానం మార్పువస్తుంది కానీ బహిర్గత శక్తులవల్ల కాదు. అందువల్ల కాలానుగుణంగా సమాజం రూపాంతరం చెందుతుందని మార్క్స్ వాదించారు. సమాజం మారదని, స్థిరంగా ఉంటుందనే సంప్రదాయవాదుల వాదనను మార్క్స్ త్రోసిపుచ్చారు.

2. సంప్రదాయ వాదులు వ్యక్తి స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను, స్వేచ్ఛా వ్యాపారాన్ని సమర్థించడమే కాకుండా ప్రోత్సహించారు. సహజవాదం మానవతా వాదం, ప్రకృతివాదం మున్నగునవి వారి భావాలకు జీవం పోశాయి. మార్క్స్ తన తత్వాన్ని తర్కాన్ని చారిత్రాత్మక బౌతిక వాదంపై నిర్మించి సంప్రదాయవాదుల సిద్ధాంతాలను, వాటి విధానాన్ని విమర్శించి, స్వీకరించిన వాటిని సవరించి, మెరుగుపరచి తన విశ్లేషణలో ఉపయోగించారు. ఉదాహరణకు శ్రమ విలువ సిద్ధాంతం. మార్క్స్ శ్రమను మరియు శ్రమశక్తి వేరు పరచి తన విశ్లేషణ తుదివరకు కొనసాగించి వర్గపోరాటం ఎలా ఏర్పడుతుందో వివరించాడు.

3. సంప్రదాయ వాదులు మధ్యతరగతి సామాజిక విలువలను విశ్వసించారని అందువల్ల వారు వర్గవైరుధ్యాలను పేర్కొన్నప్పటికి, వాటిని లోతుగా పరిశీలించలేదని, పరిశీలించినను అర్థాంతరంగా విడనాడారని వారిపై విమర్శనాస్త్రాలను సంధించారు.

4. సంప్రదాయవాదుల విశ్లేషణలో అధికంగా సూక్ష్మ అర్థశాస్త్ర పద్ధతి వినియోగించడం జరిగింది. స్థూల అర్థశాస్త్ర పద్ధతిని రికార్డో పంపిణీ సిద్ధాంతంలోను మాల్తస్ సార్థక డిమాండ్ సిద్ధాంతంలోను వాడారు. ఇతర అంశాలందు సూక్ష్మపద్ధతిని అనుసరించి తమ అధ్యయనాన్ని కొనసాగించారు. కనుక వారు వ్యక్తి ప్రయోజనానికి, సమాజ ప్రయోజనానికి వైరుధ్యముండదని భావించారు. మార్క్స్ స్థూల అర్థశాస్త్ర విధానాన్ని విరివిరిగా అనుసరించి, చారిత్రాత్మక పద్ధతిలో భౌతికవాదన ఆధారంగా తన పరిశోధనను కొనసాగించి, సంప్రదాయవాదంలోని లోపాలను, పరిమితులను, అసంపూర్ణ ముగింపును విమర్శించారు. మార్క్స్ సిద్దాంతాలపై కూడా అనేక విమర్శలుగలవు. వాటిలో కొన్నింటిని పేర్కొందాం.

**10.11. మార్క్స్ పై విమర్శ**

a) మార్క్స్ ప్రతిపాదించిన కదలికశక్తుల సిద్ధాంతాలు సూచన ప్రాయమైనవి, ఖచ్చితమైనవి గావు. ఉదాహరణకు సాంకేతిక విజ్ఞాన సాంకేతిక ప్రగతి పారిశ్రామిక నిలవల సేనకు దారితీయడం లేక క్షీణించు లాభాల రేటు ఏర్పడుట. సాంకేతిక ప్రగతి అధికంగా జరుగు అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఇతర ఐరోపా దేశాలందు ఈ పరిణామాలు ఏర్పడలేదు.

b) మిగులు విలువరేటు స్థిరంగా ఉంటుందని మార్క్స్ ప్రమేయం. అదే కాలంలో మూలధన ఆర్గానిక్ మిశ్రణం పెరుగుతుంది ఈ మిశ్రణం పెరుగుటవల్ల శ్రామిక ఉత్పాదకత పెరుగుతుంది. పెరిగిన ఉత్పాదకత ద్వారా మిగులు విలువరేటు పెరుగుతుంది. స్థిరంగా ఉండదు.

c) మార్క్స్ కదలికశక్తుల విశ్లేషణ ఆధారంగా చేసిన ముగింపు (conclusion) వాస్తవంకాలేదు. ఉదాహరణకు పారిశ్రామిక నిలవల సేన సాంకేతిక విజ్ఞాన ప్రగతివల్ల పెరగలేదు. సాంకేతిక విజ్ఞాన పరమైన నిరుద్యోగిత స్థాయి కూడా పాశ్చాత్య దేశాలందు పెరగలేదు. శ్రామికుల జీవన స్థాయి ఆ దేశాలందు గణనీయంగా పెరిగింది. పేదరికం తగ్గింది. జాతీయాదాయంలో శ్రామికుల వాటా తగ్గలేదు. పనిగంటలు తగ్గాయి. పనివాతావరణం మెరుగుపడింది. వ్యాపార చక్రాల ఒరవడి తగ్గింది. పెరలేదు. సంక్షోభాల తీవ్రత తగ్గింది. కనుక పెట్టుబడిదారి ఆర్థికవ్యవస్థ సంప్రదాయవాదుల అవగాహన ప్రకారం స్థిరంగా పనిచేయుచున్నది.

d) వర్గపోరాటం ద్వారా పెట్టుబడి ఆర్థిక వ్యవస్థ కూల్చివేయబడుతుందని మార్క్స్ విశ్లేషించారు. కానీ ఇలాంటి పరిణామము పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలందు వర్గపోరాటంద్వారా విప్లవం సంభవించలేదు. ఎందువల్ల? దీనికి సమాధానాన్ని అమెరికా అర్థశాస్త్రవేత్త గాల్ట్ ఇచ్చారు. దాన్ని ప్రతికూల శక్తి సిద్ధాంతమని పేర్కొంటారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక శక్తి తన ప్రతి శక్తిని సృష్టిస్తుంది. పెట్టుబడి దారి సమాజంలో ఆర్థికశక్తి పెట్టుబడి దారుల హస్తాల్లో కేంద్రీకృతమౌతుంది. కార్మికులు ఆ శక్తి తిరుగుబాటు చేసి, పోరాటం సాగించి వ్యవస్థను కూలదోస్తారను వాదనను గాల్ బ్రెత్ తిరస్కరించారు. అతని విశ్లేషణ ప్రకారం శక్తి ప్రతిశక్తిని సృష్టిస్తుంది. కనుక శ్రామికులు సంఘటితమై తమ నాయకుల ద్వారా పెట్టుబడిదారులతో సంప్రదింపులు, బేరసారాలు జరిపి తమ వేతన, వేతనేతర సమస్యను పరిష్కరించుకొని ఉత్పత్తి ప్రక్రియ కొనసాగిస్తారు. లాభాలలో వాటాలనుకూడా బోనస్ మరియు ఇతర సదుపాయాలద్వారా పొందుతారు. ఈ విధంగా ఒకవైపు ఏర్పడే శక్తి తన ప్రతిశక్తి సృష్టించి సామాజిక సుస్థిరతను, సమతౌల్యాన్ని కాపాడుతాయని గాల్త్ విశ్లేషించారు.

e) మార్క్స్ విశ్లేషణ అల్పాభివృద్ధి జెందిన దేశాలకు వర్తిస్తుందా ?

మార్క్స్ విశ్లేషణ పారిశ్రామిక విప్లవం జరిగిన పాశ్చాత్య దేశాల అనుభవం ఆధారంగా చేయబడినది. అల్పాభివృద్ధి జెందిన దేశాలకు ఈ విశ్లేషణ వర్తించదు. కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం. (a) మిగులు విలువ సిద్ధాంతాన్ని గమనిద్దాం. మార్క్స్ విశ్లేషణ ప్రకారం మిగులు విలువ పరిమాణం (అంటే లాభాలు) ఉత్పత్తి ప్రక్రియలో నియమింపబడిన శ్రామికుల

సంఖ్య ఆధారపడి ఉంటుంది. అనగా చరమూలధనం మిగులు పరిమాణాన్ని నిర్ణయిస్తుంది. మూలధన ఆర్గానిక్ మిశ్రణం తక్కువగా ఉన్న దేశాలందు లాభాలు వాటిల్లాలి. కానీ భారత్ బ్రిటిష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు వారికే అధిక లాభాలు వాటిల్లేవి. భారతదేశంకు తక్కువ లాభాలు హెచ్చు వాటిల్లేవి. కనుక లాభస్థాయి కార్మికుల ఉద్యోగితస్థాయిని, మూలధన సమ్మేళణాన్ని బట్టి ఉండదు. ధరల స్థాయిని బట్టి ఉంటుంది. ధరలు స్వదేశీయ శక్తులపై గాక సామ్రాజ్య పాలక శక్తులపై నిర్ణయింపబడతాయి.

b) అత్యల్ప వినియోగం :
పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో అత్యల్ప వినియోగం, అధికోత్పత్తి ఒకదానితో ఒకటి ముడిపడి యున్నాయి. ఉత్పత్తి ఒకదానితో ఒకటి ముడివడియున్నాయి. ఉత్పత్తిని సాధించగల (Production Potential) శక్తి అధికంగా ఉంటుంది.
ఆర్థిక సిద్ధాంత పరిణామాలు కాని అల్పాభివృద్ధి చెందిన దేశాలయందు ఉత్పత్తిని సాధించగల శక్తి తక్కువగా ఉన్నందున, ఉత్పాదన పేదరికం అధికంగా ప్రబలిఉండి అత్యల్ప వినియోగ పరిస్థితి ఏర్పడుతుంది.
c) పారిశ్రామిక నిలవల సేన సిద్ధాంతం :

ఈ సిద్ధాంతం కూడా అల్పాభివృద్ధి జెందిన దేశాలకు వర్తించదు. ఈ భావన సాంకేతిక విజ్ఞానాన్ని ఉత్పత్తి ద్వారా శ్రామికుల ఉపాదిని కోల్పోయి ఏర్పడే నిరుద్యోగితకు వర్తిస్తుంది. కానీ అల్పాభివృద్ధి చెందిన ఈ నిరుద్యోగ సమస్య జనాబా పెరుగుదల ఏర్పడుచున్నది. గ్రామీణ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత అధికంగా నెలకొని ఉన్నది. కావున మార్క్స్ రూపొందించిన పారిశ్రామిక నిలవల సేవ భావనకు అల్పాభివృద్ధి దశలలో ఆర్థిక వ్యవస్థలందు గల ప్రచ్ఛన్న నిరుద్యోగితకు పొంతనలేదు.
d) మార్క్స్ అర్ధశాస్త్రం ద్వారా సూక్ష్మ అర్ధశాస్త్ర పరిధిలోని సమస్యలకు పరిష్కారాలు లేవు. నిర్ణయం, ద్రవ్య, పరపతి విధానం, పన్నుల అంతమభారం, ఆర్థికవ్యస్థలో వనరుల కేటాయింపు సంప్రదాయ వాదం ద్వారా ఈ ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి.

**10.12. మార్క్స్ ప్రభావం**

కార్ల్ మార్క్స్ బహుముఖ ప్రజ్ఞాశీలి తత్వశాస్త్రవేత్త, చరిత్రకారుడు విప్లవకారుడు, సామ్యవాది అతను రచనలు అనేకం శాస్త్రీయ సామ్యవాదానికి అతడు పితామహుడు. అతడు జర్మన్ తత్వశాస్త్రాన్ని (ముఖ్యంగా హెగల్ తత్వశాస్త్రాన్ని) ఫ్రెంచి సామ్యవాదాన్ని బ్రిటిష్ సంప్రదాయ అర్ధశాస్త్రాన్ని మిళితంచేసి తన నిరంత పఠనా, పరిశోధనా ప్రక్రియను కొనసాగించారు. ఆ శతాబ్ధపు మహోన్నత శాస్త్రవేత్తగా పేరు ప్రఖ్యాతులు పొందారు. అతని ప్రభావాన్ని అంచనా వేయడం కష్టం అతని సామ్యవాద సిద్ధాంతాలు అనేక విప్లవాలకు ఆధార భూతమైనాయి. అనేక సంస్కరణలను ప్రభావితం చేశాయి. ఈ నాటికీ చేస్తున్నాయి. కమ్యూనిష్టు రాజ్యాలు వెలశాయి. కొన్ని తిరిగి పెట్టుబడిదారి వ్యవస్థవైపు పయనిస్తున్నాయి. ఈ మార్పులన్నింటిలోను మార్క్స్ ప్రభావం ప్రత్యక్షంగానో లేక పరోక్షంగాను కనిపిస్తుంది. విప్లవం రావచ్చని అతడు

మార్క్స్ రష్యాలో విప్లవం సంభవిస్తుందని ఊహించలేదు. అభివృద్ధి జెందిన అమెరికాలాంటి దేశాలందు ఊహించాడు. ఇంగ్లాడు మరియు జర్మనీ కూడా విప్లవానికి అనుకూల దేశాలని అతడు భావించారు. అంతేగాదు విప్లవం తర్వాత రాజ్యం కూలిపోతుందని అతడు పేర్కొన్నారు. శ్రామికుల నియంతృత్వ పాలన వస్తుందని ఊహించారు. రష్యాలో విప్లవం తర్వాత అలా జరగలేదు. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ తన స్మశాన గోతిని తనే తవ్వుకుంటుందను మార్క్స్ ఊహ వాస్తవం కాలేదు. సామ్యవాద దేశాలు కూడ పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థవైపు మరులుతున్నాయి.

**10.13. సారాంశము:**

సిస్‌మోండి సాంప్రదాయ వాదాన్ని వ్యతిరేకించమేకాక అనేక నూతన భావాలను, సంస్కరణలను రూపొందించారుభాము

సామ్యవాదాన్ని పరిష్కజేసి అతని తరువాత సామ్యవాదులు అతని భావాలవల్ల బాగా ప్రభావితులైనారు. కార్ల్ మార్క్స్ తన విలువ సిద్ధాంతములో ప్రధానంగా రెండు రకాలైన విలువలను విశదీకరించడం జరిగింది. 1) వస్తు ప్రయోజన విలువ, 2) వస్తు వినిమయ విలువ, మిగులు విలువ, మూలధన సంచయనము, ఆర్థిక సంక్షోభాలు మున్నగునవి అతని సిద్ధాంతాలలో ముఖ్యమైన గ్రంథాలు.

**10.14. ముఖ్య పదాలు:**

1. అధికారులు
2. యాంత్రీకరణ
3. వర్గ సామరస్యత
4. సంక్షోభం
5. మిగులు విలువ

**10.15. స్వయం సమీక్ష ప్రశ్నలు :**

1. సామ్యవాదానికి సిస్మండి చేసిన సేవలను వివరింపుము.
2. డేవిడ్ రికార్డో మరియు మార్క్స్ సిద్ధాంతాలను పోల్చి బేరీజు వేయుము,
3. కార్ల్ మార్క్స్ మిగులు విలువ సిద్ధాంతాన్ని వివరించి దాని ప్రాముఖ్యతను పేర్కొనుము.
4. సంప్రదాయ వాదులపై మార్క్స్ చేసిన విమర్శను వివరింపుము

B. క్రింది వానికి క్లుప్తంగా వివరింపుము.

1. మూలధన సంచయన ప్రభావాలు
2. ఆర్థిక సంక్షోభానికి గల కారణాలు
3. ఉత్పత్తి విధానంలోని అంశాలు
4. మార్క్స్ సిద్ధాంతాలపై వెలసిన విమర్శ
5. మార్క్స్ విలువ సిద్ధాంతం

**10.16. చదవవలసిన పుస్తకాలు**

1) J.F. Bell, A History of Economic Thought, Ronald, 1967 Chapter 15
2) R.R. Paul, History of Economic Thought, Kalyani 2002, Chapter 10
3) Roll, E. A History of Economic Thought chapter 6
4) Robinson, J, An Essay on Maxican Economics. 1942
5) Schumpeter J.A. The Great Economists 1951 Chapter 1
6) Blaugh M. Economic Theory in Retrospect, 1968, Chapter 7

## పాఠం - 11

# రోస్టో ఆర్థికవృద్ధి దశలు

(Rostow's Sages of Economic Growth)

విషయసూచిక

11.1 పరిచయం

11.2. రోస్టో గుర్తించిన వృద్ధి దశలు

11.2.1. సాంప్రదాయక సమాజం

11.2.2. ఉత్థాన అవస్థకు ముందు స్థితులు

11.2.3. ఉత్థాన అవస్థ

11.2.3. పరిపక్వ స్థితి వైపు పయనము

11.2.4. వినియోగము విస్తారమయ్యే దశ

11.3. విమర్శ

11.4. సాంకేతిక పదాలు

11.5. నమూనా ప్రశ్నలు

11.6. చదువవదగిన గ్రంథాలు

**11.1. పరిచయం**

పెట్టుబడిదారీ విధానం ఉద్భవించిన మొదట్లో ఆర్థిక చరిత్రవేత్తల రచనలు పారిశ్రామిక విప్లవం యొక్క సులభమైన వివరణకు ప్రతిచర్యగా చెప్పుకోవచ్చును. ఈ రకమయిన పరిశోధనతో ఉన్న ఇబ్బంది ఏమిటంటే ఇది అజ్ఞానానికి దారితీస్తుంది. మనకు 16వ శతాబ్దంలో వ్యాపార, విత్త మరియు పారిశ్రామిక, పెట్టుబడిదారీ విధానానికి కనుక నిదర్శనాలు కనిపిస్తే 18 మరియు19వ శతాబ్దాలలో ఉన్న వేగవంతమైన ఆర్థికవృద్ధికి వివరణను ఇవ్వలేము. 13వ శతాబ్దంలోను మరియు 17 లేక 16 వ శతాబ్దం లోను ఉన్న ఆర్థిక వ్యవస్థాపన మరియు కార్యకలాపాల మధ్య ప్రధానమైన తేడాలేదు. అనటం ఏమీ ఉపయోగకరం కాదు. రొస్టొ అనే ఒక ప్రముఖ ఆర్థిక చరిత్రవేత్త ఆర్థికవృద్ధి ఆరంభము గురించి చారిత్రాత్మక విజ్ఞానాన్ని ఇచ్చేసరికొత్త "సంకలనాన్ని తన పుస్తకము" The Stages of Economic Growth : A Non Communist Manifesto లో ఆవిష్కరించేరు. రొస్టో ప్రకారం ప్రతి దేశ ఆర్థిక వ్యవస్థ చరిత్రను లేదా ఒక్కొక్కసారి ప్రాంతాల చరిత్రను కొన్ని దశలుగా విభజించడమ ఉపయోగకరంగా ఉంటుంది. ఆ దశలు చివరకు ఆర్థికవృద్ధి సిద్ధాంతాన్ని ఏర్పరుస్తాయి.

11.2. రోస్టో గుర్తించిన వృద్ధి దశలు

1) సాంప్రదాయక సమాజం (The Traditional Society)

2) ఉత్థాన అవస్థకు ముందు స్థితులు ( The Pre-conditions for take off)

3) ఉత్థాన అవస్థ (The Takeoff).

4) పరిపక్వ స్థితి వైపు పయనం (The Drive to Maturity)

5) వినియోగము విస్తారమయ్యే దశ (The Age of High Mass Conjunction)

**11.2.1 సాంప్రదాయక సమాజం:**

సాంప్రదాయక సమాజమును దేనియొక్క నిర్మాణమైతే ప్రీన్యూటోనియన్ సైన్స్ మరియు సాంకేతిక పరిజ్ఞానము మీద ఆధారపడ్డ పరిమిత ఉత్పత్తి ఫలాల పరిధిలో అభివృద్ధి చెయ్యబడ్డదో దానిగాను మరియు భౌతిక ప్రపంచంవైపు ప్రీ న్యూ .. టోనియన్ తీరులు గాను నిర్వచించవచ్చు. దీనియొక్క అర్థం అలాంటి సమాజాల్లో కొద్ది ఆర్థికమార్పు ఉంటుందని కాదు. నిజం చెప్పాలంటే ఎక్కువ భూమిని సాగులోనికి తీసుకురావచ్చు. వర్తక తరహా మరియు రీతి విస్తరించబడవచ్చు. తయారైన ఉత్పత్తులను అభివృద్ధి చెయ్యొచ్చు. వ్యవసాయక ఉత్పాదకతను జనాభా మరియు వాస్తవిక ఆదాయంలో పెరుగుదలతో పాటు పెంచవచ్చు. కాని కాదనలేని నిజం ఏమిటంటే ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానమును క్రమంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత వల్ల తలసరి సాధించతగిన ఉత్పత్తికి ఒక పరిమితి ఉన్నది. అక్కడ నవకల్పనాభిలాష మరియు నవకల్పనలకు కొరతలేదు కాని ప్రీ న్యూ టోనియన్ కాలం యొక్క భౌతిక ప్రపంచంవైపు దృష్టి మరియు సాధనాల యొక్క కొరత ఉన్నది.

అలాంటి సమాజాల సామాజిక నిర్మాణము వరుస క్రమంలో ఉండేది. ఆ సమాజాల్లో కుటుంబ మరియు తెగ సంబంధాలు ప్రధాన పాత్ర వహించేవి. రాజకీయ శక్తి కొన్ని ప్రాంతాల్లో పెద్ద సైనికపరివారము మరియు ప్రభుత్వ ఉన్నతోద్యోగులు బలపరిచే భూస్వాముల ఆధీనంలో కేంద్రీకృతమై ఉండేది. రాజ్యానికి, రాజ వంశస్థులకు వ్యవసాయమే ఆదాయానికి ముఖ్యవనరు. ఆ ఆదాయం దేవాలయాలు మరియు ఇతర స్మారక చిహ్నాల నిర్మాణానికి, విలాసవంతమైన వివాహాలు మరియు అంత్యక్రియలకు, యుద్ధాలు చెయ్యడానికి ఖర్చు పెట్టబడుతూ ఉండేది.

11.2.2. అవస్థకు ముందు స్థితులు

ఈ దశ అభివృద్ధిని నిలపడానికి అవసరమయ్యే ముందు స్థితులను సృష్టించే సంధికాలం. ఉత్థాన అవస్థకు ముందు స్థితులను ప్రవేశపెట్టే శక్తులు నాలుగు. అవి

1) కొత్త విద్య లేదా పునరుజ్జీవన ఉద్యమం

2) కొత్త రాజ్యము

3) కొత్త ప్రపంచము, మరియు

4) కొత్త మతము లేదా సంస్కరణోద్యమము

ఈ శక్తులు విశ్వాసము మరియు అధికారము స్థానములో హేతువాదము మరియు సంశయములకు దారి ఏర్పరచి భూస్వామ్య వ్యవస్థను అంతము చేసాయి. ఇదే జాతీయ రాజ్యాల ఏర్పాటుకు దారితీసింది మరియు సాహసానికి ఊపిరిపోసింది. దీనివల్ల నష్యకల్పనలు ఏర్పడి కొత్త వర్తక సంబంధమైన నగరాల్లో బూర్జువా తరగతి లేదా ఉన్నతవర్గం ఏర్పడింది. అందుకే ఈ శక్తులు సామాజిక ధోరణులు, నిర్మాణము, విలువలు మరియు ఆశలలో మార్పులు తీసుకుని వచ్చుటలో ముఖ్యపాత్ర వహిస్తాయి, ముందు స్థితులు అంతర్గతంగా కాకుండా బహిర్గత దాడి వల్ల ఏర్పడతాయి.

పారిశ్రామికీకరణను నిలపడానికి అవసరమయ్యే ముందు స్థితులకు మూడు పారిశ్రామికే తరంగాలలో విప్లవాత్మక మార్పులు అవసరం.

1) మార్కెట్, సహజవనరులను సద్వినియోగపరచడానికి మరియు రాజ్యాము మంచి పరిపాలన అందించే విధంగా సాంఘిక వ్యవస్థ మూలధనం యొక్క ఏర్పాటు, ముఖ్యంగా రవాణాలో

2) పెరుగుతున్న సాధారణ మరియు పట్టణ జనాభా అవసరాలను తీర్చగలిగే పెరుగుతున్న వ్యవసాయ ఉత్పాదకతను ఇచ్చే ఆర్థికాభివృద్ధి సిద్ధాంతం మరియు ప్రణాళిక వ్యవసాయంలో సాంకేతిక విప్లవం.

3) సమర్థవంతమైన ఉత్పత్తి మరియు సహజవనరుల ఎగుమతుల ద్రవ్య సహాయంచేత దిగుమతులలో విస్తరణ మూలధన దిగుమతులలో కలిపి.

ఆధునిక పరిశ్రమ యొక్క విస్తరణకు మరియు అవిచ్ఛిన్న అభివృద్ధికి లాభాలు ఫలవంతమైన పెట్టుబడి మార్గాలకు మళ్ళింపబడటము అవసరం.

వెనుకబడిన దేశాలు మరియు వలస ప్రాంతాలలో ముందు స్థితులను సృష్టించడానికి అవసరమయ్యే రాజకీయశక్తులకు అధికవివరణ అవసరం. మార్పు తీసుకురావటానికి అవసరమయ్యే బలమైన శక్తి విదేశీ ఆధిపత్యము పట్ల ఉండే భయానికి ప్రతి చర్య వలస ప్రాంతాల్లో వలస పాలకులు వారి యొక్క అవసరాలను తీరడానికి అనుసరించే విధానం మార్పుకు కారణమవుతుంది. ఆధునిక విద్యవిస్తరణ ప్రజల ఆలోచనలలో, విజ్ఞానంలో మరియు ధోరణులలో నెమ్మదిగా మార్పును తీసుకువచ్చింది. పెరుగుతున్న జాతీయతావాదం వలస పాలనను వ్యతిరేకించేటట్లు చేస్తుంది. బలమైన అంతర్జాతీయ ఖదర్శన ప్రభావం ప్రజలు ఆధునిక ఆధునిక పరిశ్రమ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఉత్పత్తులను కోరుకునేటట్లు చేస్తుంది.

11.2.3. ఉత్థాన అవస్థ

రోస్టో ఉత్థాన అవస్థను స్వల్పకాలంలో నిశ్చయమైన పర్యవసానం కలిగిన ఉత్పత్తి పద్ధతులలో వచ్చే విప్లవాత్మక మార్పులతో నేరుగా ముడిపడి ఉండే పారిశ్రామిక విప్లవంగా నిర్వచించారు. సుమారుగా రెండు దశాబ్దాల స్వల్పకాలంతో ఈ అవస్థముగుస్తుంది. ఉత్థాన అవస్థకు నిబంధనలు :- ఉత్థాన అవస్థకు అవసరమయ్యే పరిస్థితులేవనగా

11.2.3.1. జాతీయాదాయములో 10% కన్నా ఎక్కువ నికర పెట్టుబడి రేటు

రోస్టో వివరించిన విధంగా ఆర్థిక వ్యవస్థ యొక్క ఆర్థికాభివృద్ధి తొలిదశలలో ఉపాంత మూలధన - ఉత్పత్తి నిష్పత్తిని 3.5: 1 గాను, జనాభా పెరుగుదలను సంవత్సరానికి 1-1.5%గాను అనుకుంటే తలసరి నికర జాతీయ ఉత్పత్తి (Per capita NNP) ని నిలపాలంటే NNP లో 3.5 మరియు 5.25% ల మధ్య పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. సంవత్సరానికి 2% చొప్పున NNPలో పెరుగుదల ఉంటే NNP లో 10.5 మరియు 12.5%ల మధ్య పెట్టుబడి ఉండాల్సిన అవసరాన్ని పై ప్రమేయాలు తెలియచేస్తున్నాయి. అదే రకమైన జనాభా పరిస్థితులలో స్థబ్దత నుండి బలమైన మార్పు తలసరి NNP లో వచ్చినపుడు జాతీయాదాయంలో నుండి పెట్టాల్సిన పెట్టుబడి భాగం దాదాపుగా 5% నుడి 10% కు చేరుకోవాల్సి ఉంటుంది. ఉత్థాన అవస్థలో పెట్టుబడి నమూనాలో మార్పువల్ల మూలధన - ఉత్పత్తి నిష్పత్తి తగ్గుతుంది మరియు జాతీయాదాయంలో నికర పెట్టుబడి భాగం 5-10% ఉంది. జనాభా పెరుగుదల కన్నా ఎక్కువ ఉంటుంది.

11.2.3.2. ప్రధాన రంగాల అభివృద్ధి

ఆర్థిక వ్యవస్థలో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ ప్రధానరంగాల అభివృద్ధి ఉత్థాన అవస్థకు అవసరము. ఏ ఆర్థిక వస్థలోనైనా మూడు రంగాలు ఉంటాయి. అవి :

ఎ) ప్రాథమిక వృద్ధి రంగాలు - మిగతా ఆర్థివ్యవస్థలోకన్నా ఈ రంగాలలో వృద్ధిరేటు ఎక్కువగా ఉంటుంది. దీనికి కారణం నవకల్పనలకు మరియు కొత్త లేదా అన్వేషింపబడని వనరులను వినియోగించుకోవడానికి అవకాశాలు ఉండటము.

బి) అనుబంధ వృద్ధి రంగాలు - ప్రాథమిక వృద్ధి రంగాలలో అభివృద్ధిమూలంగా ఈ రంగాలలో వృద్ధి జరుగుతుంది.

సి) వ్యుత్పన్నమయిన వృద్ధి రంగాలు (Derived Growth Sectors) - మొత్తము ఆదాయము, జనాభా, పారిశ్రామిక ఉత్పత్తిలో వృద్ధితో స్థిర అనుబంధం మూలంగా ఈ రంగంలో వృద్ధి జరుగుతుంది. )

**రోస్టో ప్రకారం ప్రధానరంగాలలో వేగవంతమైన వృద్ధికి ముఖ్య కారణాలు**

ఎ) అక్రమ నిల్వలు ఉంచకపోవటం, వినియోగాన్ని తగ్గించడం, మూలధనాన్ని దిగుమతి చేసుకోవడం లేదా వాస్తవిక ఆదాయాలలో పెరుగుదల వల్ల ప్రధానరంగాల ఉత్పత్తుల యొక్క ఫలప్రద డిమాండులో పెరుగుదల.

బి) ఈ రంగాలలో సమర్థత విస్తరణతోపాటు కొత్త ఉత్పత్తి ఫలం ప్రవేశపెట్టబడాల్సి ఉంటుంది.

సి) ప్రధానరంగాలలో ఉత్థాన అవస్థకు సరిపడే ఆరంభ మూలధనం మరియు పెట్టుబడి లాభాలు. మరియు

డి) ఈ ప్రధాన రంగాలు సాంకేతిక మార్పుల ద్వారా ఇతర రంగాలలో ఉత్పత్తి విస్తరణను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది.

**(iii) విస్తరణను ఉపయోగించుకునే సాంస్కృతిక పరిధి**

ఆధునిక రంగ విస్తరణకు ప్రేరేపణలను వినియోగించుకొనే సాంస్కృతిక పరిధి యొక్క ఉనికి లేదా అవసరము ఉత్థాన అవస్థకు అవసరము. దీనికి అవసరమైన నిబంధన తయారైన వస్తువులకు ఫలప్రద డిమాండును పెంచుటకు మరియు ప్రధానరంగాల విస్తరణ ద్వారా బహిర్గత ఆదాలు ఏర్పడటానికి పెరుగుతున్న ఆదాయం నుండి ఎక్కువ పొదుపు ఏర్పడేటట్లు చెయ్యడము.

ఉత్థాన అవస్థను ఈ క్రింది పటము వివరిస్తుంది. క్షితి జాక్షము మీద నికర జాతీయ ఉత్పత్తి (NNP) శీర్షాక్షము మీద పొదుపు, నికర పెట్టుబడి మరియు మూలధనములు సూచించబడినవి. 'S' పొదుపు రేఖను సూచిస్తుంది. $K_oY_o$ మరియు $K_1Y_1$, లు మూలధన ఉత్పత్తి నిష్పత్తులను సూచించే రేఖలు. పటాన్ని సులువుగా వివరించడానికి ఈ రేఖలు ఆధోముఖవాలుతో గీయబడినవి. ఈ రేఖలు స్థిర మూలధన - ఉత్పత్తి నిష్పత్తిని సూచించడానికి సమాంతరముగా గీయబడినవి, అనగా $Ok_o$ / $Oy_o = Ok_1/Oy_1$.
$Ty_o/y_oy_1$ ఉపాంత మూలధన




ఉత్థాన అవస్థకు ముందు స్థితిలో సమాజము యొక్క పొదుపు రేఖ బాగా తక్కువ వాలు కలిగి ఉంటుంది మరియు మూలధన - ఉత్పత్తి నిష్పత్తి రేఖ ఎక్కువ వాలు కలిగిఉంటుంది. '0' (సున్నా) కాలమందు $OI_0$ ఉన్న నికర పెట్టుబడి పెంచే మూలధన సంచయనము ౖ 'I' కాలమందు ఉత్పాదకంగా ఉండి NNP ని $Oy_1$ కు పెంచుతుంది. ఉత్థాన అవస్థలో పెట్టుబడి $OI_o = T_1Y_1$, అయినప్పుడు ఒక ప్రధాన రంగ అభివృద్ధి, ఉత్పత్తి పద్ధతులలో గొప్పమార్పును తెచ్చే రాజకీయ విప్లవము, జాతీయఆదాయములో 10% మించిన నికర పెట్టుబడిలాంటి ఏదో ఒక ప్రేరేపకము ఇంకా వేగంగా ఉత్పాదకమూలధనవృద్ధికి దారితీసిమూలధన - ఉత్పత్తి నిష్పత్తిని $T_1y_1 / y_1y_2$ తగ్గిస్తుంది. దీని మూలంగా పెట్టుబడిరీతిలో వచ్చిన మార్పు మూలధన ఉత్పత్తి నిష్పత్తిరేఖ తక్కువ వాలు కలిగి ఉండేవిధంగా చేస్తుంది. ఆరేఖ $T_1y_2$. NNP $OY_2$ కు మరియు నికర పెట్టుబడి $OI_o = T_2Y_2$ పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ ఉత్థాన అవస్థకు చేరుతుంది. ఆ స్థాయి నిలబడటానికి ఈ వృద్ధిరీతి

కొనసాగడం అవసరము.

11.2.3. పరిపక్వస్థితి వైపు పయనము

రోస్టో ఈ స్థితిని ఎప్పుడయితే సమాజం ఆధునిక పరిజ్ఞానాన్ని ఫలప్రదంగా సమృద్ధిగా ఉన్న వనరుల వినియోగంలో ఉపయోగిస్తుందో ఆ కాలంగా నిర్వచించేరు. ఈ స్థితి నాలుగు దశాబ్దాల కాలాన్ని కలిగి ఉంటుంది. పాత ఉత్పత్తి పద్ధతుల స్థానాన్ని కొత్తవి అక్రమిస్తాయి. కొత్త ప్రధానరంగాలు సృష్టించబడతాయి. జాతీయాదాయములో 10% కన్నాబాగా ఎక్కువగా నికర పెట్టుబడిరేటు ఉంటుంది. అనపేక్షితమైన ఆదుర్లను (Un expected shocks) తట్టుకునే విధంగా ఆర్థిక వ్యవస్థ ఉంటుంది. సాంకేతిక విజ్ఞానం పరిపక్వమైన స్థితిలో దేశం ఉన్నప్పుడు మూడు ముఖ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అవి

1) శ్రమశక్తి యొక్క లక్షణం మారుతుంది. శ్రమ శక్తి నిపుణత పెరుగుతుంది. ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో కన్న పట్టణ ప్రాంతాలలో నివసించడాన్ని ఇష్టపడతారు. నిజవేతనాలు పెరగడం మొదలవుతుంది. శ్రామికులు మరింత ఆర్థిక మరియు సామాజిక భద్రత కోసం సంఘటితమవుతారు.

2) వ్యవస్థాపనము యొక్క లక్షణం మారుతుంది. మొరటు మరియు అత్యంతశ్రమ పడే యాజమానుల బదులు నాగరిక, సౌజన్యము మరియు సమర్ధత కలిగిన కార్యనిర్వాహకులు ఉంటారు.

3) పారిశ్రామికీకరణ యొక్క అద్భుతాల పట్ల సమాజము అనాసక్తిని కనపరిచి మరింతమార్పుకు దోహదంచేసే ఆవిష్కరణలను కోరుకుంటుంది.

11.2.4. వినియోగము విస్తారమయ్యే దశ

శివారు ప్రాంతాలకు వలస మరియు వాహనాలు, మన్నిక వినియోగ వస్తువులు మరియు గృహోపకరణాల విస్తార వాడకము ఈ దశయొక్క లక్షణాలు ఈ దశలో సమాజము యొక్క దృష్టి సరఫరానుండి గిరాకీ వైపు, ఉత్పత్తి సమస్యల నుండి వినియోగసమస్యలవైపు మరియు సమాజశ్రేయస్సు వైపు మళ్ళుతుంది. పరిపక్వ దశానంతరం శ్రేయస్సు పెరుగుదలకు మూడు . శక్తులు అవసరం అవి :

1) దేశ సరిహద్దులను దాటి ఆ దేశము యొక్క శక్తిని మరియు అధికారాన్ని ఇనుమడింపచేసే జాతీయవిధానాన్నిఅనుసరించాల్సి ఉంటుంది.

2) పురోగామి పన్ను ద్వారా. జాతీయాదాయము యొక్క సమపంపిణీ, పెంచబడిన సామాజిక భద్రత మరియు శ్రమశక్తికి విశ్రాంతి ద్వారా శ్రేయోరాజ్యాన్ని నిర్మించాల్సి ఉంటుంది.

3) చౌకధరలకే వాహనాల లభ్యత, నివాసవసతులు, మరియు విద్యుచ్ఛక్తితో నడిచే లెక్కకు మించిన గృహోపకరణాలను ఇచ్చే ప్రధానరంగాలు మరియు కొత్త వ్యాపార కేంద్రాలను సృష్టించే నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుంది.

అలాంటి సమాజాలలో మన్నిక వినిమయ వస్తువుల విస్తార వినియోగము, కొనసాగిన సంపూర్ణోద్యోగిత మరియు పెరుగుతున్న భద్రతా భావం జనాభా పెరుగుదల రేటు పెరగడానికి దారితీసాయి.

11.3. విమర్శ

రోస్టొ ఆర్థికచరిత్రను 5 దశలుగా విభజించుటలో ప్రామాణికత్వమును ఆర్థికవేత్తలు చాలామంది ప్రశ్నించారు. రోస్టో వృద్ధి దశలు చెప్పబడిన విధంగా ఒకదశ పూర్తయిన తరువాత ఆదేక్రమంలో వృద్ధి దశలు కొనసాగుతాయా లాంటి ప్రశ్నలు ఉద్భవించాయి. అవి రోస్టో వృద్ధి దశల సిద్ధాంతము మీద విమర్శకు దారితీశాయి వాటిలో కొన్నిటిని పరిశీలిద్దాము.

1) అభివృద్ధికి సాంప్రదాయసమాజము అనే దశ అవసరంలేదు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా లాంటి దేశాలు సాంప్రదాయసమాజము అనేదశతో నిమిత్తం లేకుండా అంతకు ముందే అభివృద్ధి చెందిన బ్రిటన్ నుండి ఉత్థాన అవస్థకు

ముందు స్థితులను అంది పుచ్చుకున్నాయి. అందుకే దేశ అభివృద్ధికి మొదటి దశ అవసరం లేదు.

2) ఉత్థాన అవస్థకు ముందు స్థితులు అవసరంలేదు. ఉదాహరణకు, ఉత్థాన అవస్థకు ముందు వ్యవసాయ విప్లవం మరియు రవాణారంగంలో సామాజిక వ్యవస్థా మాలధన సంచయనముజరగాలి అని చెప్పటము అర్ధ రహితము.

3) ఒకదశలో ఏమి జరిగిందో. తరువాతి దశలలో కూడా అదే కొనసాగింది. చాలా దేశాల అనుభవం మనకు తెలియచెప్పేదేమిటంటే వ్యవసాయరంగంలో అభివృద్ధి ఉత్థాన అవస్థలో కూడా కొనసాగింది. న్యూజిలాంజ్ మరియు డెన్మార్క్ దేశాల్లో ఉత్థాన అవస్థకు కారణంగా వ్యవసాయాభివృద్ధి ఆపాదించబడింది. అదేవిధంగా రవాణారంగంలో సామాజిక వ్యవస్థా మాలధసం, ముఖ్యంగా రైల్వేస్లో ఉత్థాన అవస్థకు ముఖ్యకారణంగా రొస్టొ చేతే పేర్కొనబడింది.

4) ఎక్కువగా చర్చించబడిన మరియు వివాదాస్పదమైన దశ ఉత్థాన అవస్థకు సూచించబడిన కాలవ్యవధి సందేహాస్పదము విఫలము అవటానికి గల అవకాశాలను పరిగణలోకి తీసుకోలేదు. వివిధ దేశాల్లో ఆధునిక ఆర్ధికాభివృద్ధి ప్రాధమిక దశల లక్షణాలపై చారిత్రాత్మక వారసత్వము, ఆధునిక ఆర్ధికాభివృద్ధి ప్రక్రియలోకి ప్రవేశించే సమయము, వెనుకబాటుతనం యొక్క తీవ్రత మరియు ఇతర కారణాల యొక్క ప్రభావాన్ని ఉత్థాన అవస్థ విశ్లేషణలో విస్మరించారు.

ఉత్థాన అవస్థకు అవసరమైన నిబంధనలు కూడా కొన్ని పరిమితులకు లోనై ఉన్నాయి. పెట్టుబడి వృద్ధిరేటు నిర్ణయము అకారణమైనది.కొన్ని ప్రత్యేకరంగాలు మాత్రమే ప్రధానరంగాలు కాలేవు, జాతీయాదాయములో 10% కన్నా ఎక్కువ పెట్టుబడి రేటు మరియు విస్తరణను ఉపయోగించుకునే సాంస్కృతిక పరిధి అనే నిబంధనల మధ్య పెద్దగా తేడా లేదు.

5) పరిపక్వస్థితి వైపు పయనం అనే దశ కలవర పెట్టేది మరియు తప్పుదారిలో నడిపించేది. ఈ దశ ఉత్థాన అవస్థ వైఖరులనే కలిగి ఉంటుంది.

6) వినియోగము విస్తారమయ్యే దశ కాలక్రమానుసారముకాదు. ఉదాహరణకు ఆస్ట్రేలియా,కేనడాలు పరిపక్వదశకు చేరు కోకముందే వినియోగము విస్తారమయ్యే దశకు చేరుకున్నాయి.

ఉత్థాన అవస్థ వెనుకబడిన దేశాల పారిశ్రామికీకరణకు తగినది అయినా కాని వెనుకబడిన దేశాలవైపునుండి గమనించినప్పుడు ఉత్థాన అవస్థకు కొన్ని పరిమితులున్నాయి. వెనుకబడిన దేశాల సమిష్టి మూలధన అవసరాలను లెక్కించుటలో రోస్టొ స్థిర మూలధన ఉత్పత్తి నిష్పత్తిని భావించారు. ఇది స్థిర ప్రతిఫలాలను సూచిస్తుంది. కాని వెనుకబడిన దేశాలలో క్షీణ ప్రతిఫలాలు ఉంటాయి. ఉత్థాన అవస్థ కనిష్టంగా సాధించాల్సిన అంశం నిరుద్యోగ నిర్మూలన, నిరుద్యోగ నిర్మూలన గురించి ఉత్థాన అవస్థలో మాట్లాడబడలేదు. వెనుకబడిన దేశాలకు వర్తింపబడుతున్నప్పుడు ఉత్థాన అవస్థ సందేహార్థమును కలిగి ఉన్నది. ఉత్థాన అవస్థలో చెప్పిన విధంగా వెనుకబడిన దేశాల విషయంలో ఆర్ధికాభివృద్ధి అయత్నకృతమైనదికాదు. ఈ దేశాలలో ఉత్థాన అవస్థ పృధ్వినుండి వేరు పడి పృధ్వితో సంబంధం లేకుండా గాలిలో ఎగిరే తేలికపాటి జంతువులాంటిదికాదు. ప్రతి వెనుక బడిన దేశం పయనించాల్సిన బాధాకరమైన క్రమము ఉత్థాన అవస్థ.

**5.2 సాంకేతిక పదాలు 11.4**

| | | |
|---|---|---|
| Attainable output per head | : | తలసరి సాధించతగిన ఉత్పత్తి |
| Constant returns | : | స్థిర ప్రతిఫలాలు |
| Durable consumer goods | : | మన్నిక వినిమయ వస్తువులు |
| Effective demand | : | ఫలప్రద డిమాండు |
| Entrepreneurship | : | వ్యవస్థాపనము |
| Manufactures | : | గృహోపకరణాలు |
| Household devices | : | తయారైన ఉత్పత్తులు |
| Primary growth sectors | : | ప్రాధమిక వృద్ధి రంగాలు |

Social overhead capital : సాంఘిక వ్యవస్థా మూలధనం

Supplementary growth sectors : అనుబంధవృద్ధి రంగాలు

**11.5. నమూనా ప్రశ్నలు**

1. రోస్టొ వృద్ధి దశలను విశ్లేషణాత్మకముగా వివరింపుము.

**11.6. చదువదగిన గ్రంథాలు**


1. Higgins, B. : Economic Development, W.W. Norton & Company Inc.
2. Meier, GM : Leading Issues in Development Economics, oxford university press.
3. Meier, G.M. and Baldwin, R.E. : Economic Development : Theory, History and Policy, John Wiley & Sons Inc.


డా॥ కె. నిర్మలా

పాఠం. 12

# హేరడ్ - డోమర్ వృద్ధి నమూనా

12.0. లక్ష్యం

ఈ పాఠం పూర్తయ్యేటప్పటికి మీరు క్రింది విషయాలు అవగాహన చేసుకుంటారు.

1. హేరడ్ మరియు డోమర్ల వృద్ధి నమూనా అనగా ఏమి
2. హేరడ్ - డోమర్ నమూనా యొక్క ప్రమేయాలు మరియు ఈ నమూనాలోని సమిష్టి ఉత్పత్తి ప్రమేయము యొక్క రూపములు
3. హేరడ్ - డోమర్ నమూనా యొక్క పరిమితులు

విషయసూచిక :

12.1. విషయ పరిచయం
12.2. హేరడ్ - డోమర్ నమూనా యొక్క ప్రమేయాలు
12.3. హేరడ్ - డోమర్ నమూనా యొక్క పరిమితులు
12.4. సాంకేతిక సారిభాషిక పదాలు
12.5. నమూనా ప్రశ్నలు
12.6. చదువదగిన ఇతర గ్రంథాలు

12.1. విషయపరిచయం

ఆర్థికాభివృద్ధికి సాంప్రదాయ ఆర్థిక వేత్త లిచ్చిన వివరణ సంపూర్ణముగానూ లేదు మరియు సంతృప్తికరంగానూ లేదు. వారి యొక్క అవ్యక్త ప్రమేయాలయిన సంపూర్ణ ప్రోటీ, అభివృద్ధికి అనుకూలమైన సంస్థలు, ధోరణులు మరియు సామర్థ్యము అప్పటికే ఉంటాయి. తగ్గుతున్న ప్రతిఫలాల సూత్రము, లోప భూయిష్టమైన ఉత్పాదక ఉత్పత్తుల వ్యత్యాసమ మరియు స్తబ్దత స్థితి వివాదాస్పదము చాలా దేశాలలో కనిపించిన స్థిరమైన దీర్ఘకాలిక ఊర్ధ్వ ధోరణి ఆర్థిక వ్యవస్థ స్తబ్దత స్థితి వైపునకు కాకుండా దాని నుండి దూరంగా ఉంటుందని తెలియజేశాయి. అందుకే ఆర్థిక విశ్లేషణ సమిష్టి ఆర్థిక సమస్యల నుండి దృష్టి సూక్ష్మ ఆర్థిక అంశాలవైపు మళ్లించింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం మాత్రమే ఆర్థికాభివృద్ధి గురించిన ప్రశ్న తలెత్తింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాతి సంవత్సరాలలో చాలా దేశాలు రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవటం అవి నాటి ఆర్థిక వెనుకబాటు తనాన్ని గుర్తించేటట్లు చేసి, అవి ఆర్థికాభివృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకతను గుర్తించేటట్లు చేసింది. అంతర్జాతీయ శాంతి భద్రతల కొరకు వెనుకబడిన దేశాల అభివృద్ధి ఆవశ్యకతను అభివృద్ధి చెందిన దేశాలు కూడా గుర్తించాయి. దేశ ఆర్థికాభివృద్ధి పైనే సైనిక పటిమ ఆధారపడి ఉంటుంది అన్న నిజాన్ని కూడ గుర్తించారు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పురోగతిలో అస్థిరత్వము, 1930లలోని చేదు అనుభవాలు పునరావృతం అవుతాయేమో అనే భయం మరియు అభివృద్ధి : చెందిన దేశాలలో దీర్ఘకాలిక స్తబ్దత ఏర్పడే అవకాశం ఉందేమో అనే భయము ఆర్థిక వేత్తల ఆలోచనలను స్థిర ఆర్థికాభివృద్ధిని సాధించే ' మార్గాలను అన్వేషించేలా చేసాయి.. మానవ మరియు భౌతిక వనరుల సంపూర్ణోద్యోగిత ఆర్థికాభివృద్ధి పైనే ఆధారపడి ఉంటుందని గమనించబడ్డది. కీన్స్ యొక్క స్థూల సమిష్టి విశ్లేషణ వల్ల స్థూల ఆర్థిక సిద్ధాంతాలపై మరల శ్రద్ధ పెరిగింది. కీన్స్ యొక్క ఆలోచనల ఆధారంగా నూతన ఆర్థిక వృద్ధి నమూనాలు రూపొందింపబడ్డాయి. కీన్స్ యొక్క విశ్లేషణ సాధనాలు మార్పు మరియు వృద్ధి ప్రక్రియను వివరించడంలో దోహదపడ్డాయి. హేరడ్ నమూనా అలాంటి నమూనాలలో మొదటిది. హేరడ్ "An Essay in Dynamic Theory" అన్న ప్రముఖ వ్యాసాన్ని Economic Journal లో మార్చి 1939లో ప్రచురించారు. ఈ వ్యాసము ఆయన 1947లో

లండన్ యూనివర్సిటీలో ఇచ్చిన ప్రసంగాలకు ఆధారమయింది. ఆ ప్రసంగాలు 1957లో "Towards A Dynamic Economics" అన్న పేరుతో ప్రచురింపబడ్డాయి. అలాంటి నమూనాలలో మరియొక్కటి అయిన డోమర్ నమూనా వరుసగా 1946, 1947లలో ప్రచురింపబడిన ఆయన వ్యాసాలు "Capital . Expansiar, Rate of Growth and Employment" మరియు "Expansion and Employment" లలో వివరించబడ్డది. హేరడ్ మరియు డోమర్ వారి నమూనాలను వేర్వేరుగా రూపొందించనప్పటికీ వారి నమూనాల సారాంశము ఒక్కటే. వాస్తవ జాతీయాదాయంలో నిరంతరాయవృద్ధికి అనువైన పరిస్థితులను నిర్ధారించడమే వారి యొక్క ముఖ్యోద్దేశము. సాంప్రదాయ ఆర్థికవేత్తల లాగానే వీరు కూడా వృద్ధి ప్రక్రియలో మూలధన సంచయనమునకు ప్రాముఖ్యతనిచ్చేరు. మూలధన సంచయనము ఒక వైపు ఆదాయాన్ని సృష్టిస్తుంది. మరియొకవైపు ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుతుంది. సాంప్రదాయ ఆర్థికవేత్తలు మూలధన సంచయనము యొక్క ఉత్పాదక సామర్థ్యానికి ప్రాముఖ్యతనిస్తూ సరిపోయే డిమాండ్ ఉంటుంది అనిభావిస్తూ డిమాండ్ గురించి ఆలోచించాల్సిన పనిలేదు అని అభిప్రాయపడ్డారు. కాని కీన్స్ తన దృష్టిని సరిపోయే డిమాండ్ అన్న సమస్యపై నిలిపి ఉత్పాదక సామర్థ్యాన్నిగురించి ఆలోచించాల్సిన పనిలేదు అని అభిప్రాయపడ్డారు. కీన్స్ తరువాత రూపొందించిన నమూనాలు కాబట్టి హేరడ్ మరియు డోమర్ నమూనాలు పెట్టుబడి ప్రక్రియలోని రెండు కోణాలను పరిగణలోకి తీసుకున్నాయి.

మూలధన హెచ్చింపునకు పరిమితులు ప్రమేయంతో స్థిర అభివృద్ధి అన్న సమస్యను వివరించే డోమర్ నమూనా పెరుగుతున్న మూలధన నిల్వ యొక్క పూర్తి సామర్థ్య వినియోగానికి అవసరమయ్యే ఆదాయ వృద్ధి రేటును నిర్ధారించడానికి గుణకమును మరియు పెట్టుబడి యొక్క సామర్థ్య సృష్టి ప్రభావాలను విలీనపరచింది. అదే ప్రమేయంతో స్థిర అభివృద్ధికి మార్గముగా హేరడ్ నమూనా ప్రణాళికా పొదుపు మరియు పెట్టుబడుల మధ్య సమానత్వాన్ని సాధించడానికి అవసరమయ్యే ఆదాయ వృద్ధి రేటును నిర్ధారించడానికి గుణకమును మరియు వేగత్వరణ సిద్ధాంతమును విలీనపరచింది. 'హేరడ్ మరియు డోమర్ల మార్గాలు ఒక నాణేనికి రెండువైపులయిన బొమ్మా మరియు బొరుసు లాంటివి.. ఎందుకంటే నిజమయిన సమతౌల్య వృద్ధి మార్గానికి మూలధన పూర్తి సామర్థ్య వినియోగమూ అవసరమే మరియు ప్రణాళికా పొదుపు పెట్టుబడుల మధ్యసమానత్వమూ అవసరమే. ఈ విధంగా వివరాలలో తేడా ఉన్నా హేరడ్ డోమర్ల నమూనాల సారాంశము ఒకటే. అందుకే హేరడ్ మరియు డోమర్ల నమూనాలను కలిపి హేరడ్ - డోమర్ నమూనాగా వివరించడం జరిగింది.

### 12.2. హేరడ్ - డోమర్ నమూనా యొక్క ప్రమేయాలు

1. ఆర్థిక వ్యవస్థ సంపూర్ణోద్యోగిత స్థాయి వద్ద పనిచేస్తుంది.
2. ప్రభుత్వ వ్యయం, పన్ను విధింపు మరియు విదేశీ వర్తకం లేవు.
3. ఒక యూనిట్ ఉత్పత్తి చేయడానికి అవసరమయ్యే మూలధన మరియు శ్రమ పరిమాణాలు రెండూ కూడా విశిష్టంగా ఇవ్వబడినవి.
4. కాలక్రమంలో శ్రామికశక్తి స్థిరమైనగేటు '%గా%' తో పెరుగుతుంది. శ్రామిక శక్తి వృద్ధి రేటు '%అ%' ను ఆర్థికేతరమైన మరియు జన సంఖ్యాక బలాలు నిర్ధారిస్తాయి.
5. ధరలు స్థిరంగా ఉంటాయి.
6. మూలధన - ఉత్పత్తి నిష్పత్తి స్థిరంగా ఉంటుంది. దీని యొక్క అర్థం సాంకేతిక ప్రగతి హేరడ్ తటస్థం.
7. సగటు మరియు ఉపాంత పొదుపు ప్రవృత్తులు సమానమే.
8. సర్దుబాటులో వెనుకబాటుతనం ఉండదు.

మూడు సంప్రదాయ కారకాలైన భూమి, శ్రమ మరియు మూలధనములలో ఆర్థిక విధానానికి నిర్వచనం ప్రకారమే భూమి తక్కువ ప్రాధాన్యత కలిగి ఉంది. శ్రామిక శక్తిని ఆర్థికేతరమైన మరియు జన సాంఖ్యాక బలాలు నిర్ధారిస్తాయి అన్న ప్రమేయం వల్ల శ్రమ కూడ పరిగణలోకి తీసుకొబడలేదు. అందుకే హేరడ్ డోమర్ నమూనాలో మూలధనం అనే ఒకే ఒక

కారణం వ్యూహాత్మక కారకం, మూలధనం మానవ నిర్మితమైనది మరియు దాని పెంపుదలకు అవకాశం ఉంది. మూలధనాన్ని తేలికగా పరిమాణ సహితంగా నిశ్చయించవచ్చును. కావున నమూనాలో చక్కగా అమరుతుంది. అందువల్ల మూలధనం అనే ఒకే ఒక కారకాన్ని హేరడ్ - డోమర్ నమూనా పరిగణలోకి తీసుకుంది.

ఈ నమూనాలోని సమిష్టి ఉత్పత్తి ప్రమేయము యొక్క రూపము

$Y_t = AK_t$.............................1

ఇక్కడ $Y$= వాస్తవిక జాతీయాదాయము

$K$= మూలధనము

$A=I/V$= ఉత్పాదకతా నిష్పత్తి లేదా ఉత్పత్తి - మూలధన నిష్పత్తి సూచించే స్థిరాంకము

$V$= మూలధన - ఉత్పత్తి నిష్పత్తి

$t$ = కాలము

సమీకరణం 1 ని కాలం (t) దృష్ట్యా అవకలనం చేయగా

$dy_t/dt = A\, dk_t/dt$

or

$dy_t/dt = Asy_t$ ---------------- 2

ఎందుకనగా $dk_t/dt = I_t = S_t = sy_t$

ఇక్కడ $I$ = పెట్టుబడి (మూలధనంలో పెరుగుదల)

$S$ = పొదుపు

$S/Y$ సగటు పొదుపు ప్రవృత్తి

$S/Y$ ఉపాంత పొదుపు ప్రవృత్తి

$s = s/y = s/y$ or $S = sy$

$I_t = S_t$ సమతౌల్య స్థితికి నిబంధన

సమీకరణం 2 మొదటి తరగతి అవకలన సమీకరణములలో చలాంశాలను వేరు చేయ కలిగిన దృష్టాంతము. అంటే

$dy_t / y_t = As\, dt$ ............................... 3

సమీకరణము 3 ను సమాకలనం చేయగా.

$dy_t / y_t = As\, dt$

or $I_n\, y_t = Ast + c$

or $e^{I}n^{y}t = e^{Ast+c}$

or $y_t = e^c\ e^{Ast}$ -------- 4

$Y_t = Y_o$ దగ్గర $Y_o = e^c$

$e^c$ కి $Y_o$ను సమీకరణము 4 లో ప్రతిక్షేపించగా

$$Y_t = Y_o e^{Ast}$$

సంపూర్ణ సామర్థ్య వృద్ధి అన్న అర్థంలో %ూూ% అర్థవంతమైన సమతౌల్యవృద్ధి రేటు కావాలంటే ఆరంభంలో (అంటే $t=0$ దగ్గర) మూలధన నిల్వ యొక్క పూర్తి సామర్థ్య వినియోగంను సాధించాల్సి ఉంటుంది. అంటే $Y_0$ అన్నది పూర్తి సామర్థ్య ఉత్పత్తి లేదా $t=0$ దగ్గర ఉన్న మూలధన నిల్వ ($K_0$) తో $Y_0$ సమతౌల్య సంబంధమును కలిగి ఉండాలి. ఈ సమతౌల్య నిబంధనను $K_0 = l/A\, Y_0$ గా వర్ణించవచ్చును. ఈ నిబంధన అచర సమతౌల్య నిబంధనగా పిలవబడుతుంది.

సమీకరణం $y_t = y_0 e^{Ast}$ అనే చరసమతౌల్య నిబంధనకు పూరకంగా ఆచర సమతౌల్య నిబంధన ఉంటుందని హిక్స్ తెలియజేసారు. .. ఒక ఆర్థిక వ్యవస్థ సమతౌల్య మార్గాన్ని అనుసరించాలంటే రెండు నిబంధనలను నెరవేర్చాల్సి ఉంటుంది. ఏ ఆర్థిక వ్యవస్థకైనా సమతౌల్య మార్గాన్ని అనుసరించే అవకాశం ఉండదని హిక్స్ భావించేరు. ఒక వేళ చరసమతౌల్య నిబంధన నెరవేరితే అచర సమతౌల్య నిబంధన ఎప్పటికీ నెరవేరదు.

$Y=AK$ అను ప్రమేయము $Y = f(K; L)$ అనే సమిష్టి ఉత్పత్తి ప్రమేయము యొక్క ప్రత్యేకమైన దృష్టాంతముగా భావించవచ్చు. అంటే $y = \min(AK, BL)$

అనగా ఉత్పత్తి బ్రాకెట్లలలో ఇవ్వబడిన రెండు సంఖ్యలలో చిన్నది. ఇక్కడ A మరియు B అనేవి Y/K మరియు Y/L అనే స్థిర గుణకములు. "పైన పేర్కొన్న ప్రమేయంలో ఉత్పాదకలు $K/L = B/A$ అనే స్థిర నిష్పత్తిలో ఉపయోగింపబడాలి. కావున ఈ ప్రమేయము ఏక ఘాత జాతీయ ప్రమేయము లేకుంటే A మరియు B స్థిరంగా ఉండవు. కాబట్టి ఈ ప్రమేయం మాత్రమే K మరియు L మీద ఆధారపడని స్థిర Y/K ను ఇస్తుంది.

కావున హేరడ్ - డోమర్ నమూనాకు స్థిర ఉత్పాదక గుణకాలే కీలక ప్రమేయము. ఎందుకంటే $dk/K = dy/Y$ కాకుంటే స్థిరవృద్ధి సాధ్యపడదు. హేరడ్ యొక్క అపేక్షించు వృద్ధి రేటు (Warranted Growth rate) ను ఈ విధంగా రాయొచ్చు.

$$9_w = dk / K = I/K = I/y/K/y = s/v$$

హేరడ్ - డోమర్ నమూనా యొక్క ఉపయుక్తత స్థిర k/y నిష్పత్తి మీద ఆధారపడి ఉండదు. ఎప్పుడయితే వారంటెడ్ వృద్ధి రేటును సాధించడం వీలుపడదో అప్పుడు కావాల్సిన ప్రమేయం ఆపేక్షించు k/y నిష్పత్తిలో తగిన మార్పులు తొందరగా రావు, రాలేవు.

వారంటెడ్ వృద్ధి రేటుతో హేరడ్ పరిచయం చేసిన మరియొక్క భావన సహజవృద్ధి రేటు, $g_n$ సంపూర్ణోద్యోగిత ఉన్నప్పుడు ప్రశమ సరఫరాలో వృద్ధి మరియు సాంకేతిక విజ్ఞానంలో మార్పురేటుగా నిర్వచించవచ్చు. ఇవ్వబడిన శ్రమ సరఫరా మరియు ఉత్పాదకతల వృద్ధి రేటుల వద్ద ఒక ఆర్థిక వ్యవస్థ చేరుకోగలిగిన గరిష్ట వృద్ధి రేటు ఇదే. ఒక్కొక్క యూనిట్ ఉత్పత్తికి కావాల్సిన శ్రమ మరియు సాంకేతిక విజ్ఞానం ఇవ్వబడినవి కావున y అయిన జాతీయాదాయం $g_n$ కన్న ఎక్కువైన స్థిరరేటులో పెరగదు. అందుకే y లో క్రమ వృద్ధి జరగాలంటే $g_w$ మరియు $g_n$ ల మధ్య సమానత్వం ఉండాలి. ఒక వేళ $g_w<g_n$ అయితే నిరుద్యోగిత పెరుగుతుంది. పెరుగుతున్న నిరుద్యోగితతో పొసగని సమతౌల్యము అన్న పద్ధతిలో శ్రమమార్కెట్ షనిచేస్తుంది అన్న మరియొక్క ప్రమేయం తీసుకుంటే శ్రమ వృద్ధికి నిబంధన $g_w = g_n$, $g_w = s/v$ మరియు $g_n = s/v$, $g_n$, S మరియు V అన్నియు స్వతంత్రముగా నిర్ణయింపబడతాయి కావున ఇది యాదృచ్ఛికంగా మాత్రమే జరుగుతుంది. అందుకే ఈ ఆర్థిక వేత్తలు సాధారణంగా సంపూర్ణోద్యోగిత క్రమ వృద్ధి సాధ్యపడదు అని చెప్పారు.

**12.3. హేరడ్ - డోమర్ నమూనా యొక్క పరిమితులు :**

జోన్ రాబిన్సన్ ప్రకారం హేరడ్ - డోమర్ నమూనా యొక్క పరిమితులేమనగా

1. లాభము మరియు వేతన వాటాల మధ్య ఉన్న భేదాత్మక పొదుపు ప్రవృత్తులను పరిగణలోకి తీసుకోలేదు.

2. సాంకేతిక ప్రగతి ఇటు హేరడ్ తటస్థంగాను లేదా ఆర్థిక వ్యవస్థకు బాహ్యాంశముగాను ఉండనక్కర్లేదు.

3. సాపేక్ష ధరలు మారుతూ ఉంటాయి కావున సూచీ సంఖ్యా సమస్యలు మొత్తము (aggregation) యొక్క ఉపయుక్తతను దెబ్బతీస్తాయి.

4. మూలధనం అనేపదం వేరువేరు భావాలను సూచిస్తుంది. ఒక్కొక్క సారి ఉత్పాదక సామర్థ్యాన్ని ఒక్కొక్కసారి వదులుకున్న సంచయనం వినియోగము (cumulative foregone consumption) ను సూచిస్తుంది.

5. మూలధన వృద్ధి నిరంతరాయముగ ఉండదు. ధోరణిని ఒడుదుడుకుల నుండి వేరుచేయటం కష్టము,

6. ఈ నమూనాలో లాభాలరేటును నిర్ధారించే ఏ సిద్ధాంతమూ లేదు

సోలో హేరడ్ - డోమర్ ఆలోచనా పంథాను గట్టిగా విమర్శించారు. ఏ విషయంలో అనగా దీర్ఘకాలంలో కూడా ఆర్థిక వ్యవస్థ సమతౌల్య వృద్ధి అనే కత్తి అంచుమీద ఉన్నట్లు ఉంటుంది. కీలక కొలబద్దలైన పొదుపు నిష్పత్తి, మూలధన - ఉత్పత్తి నిష్పత్తి మరియు శ్రమ శక్తి పెరుగుదల రేటుల పరిమాణాలు స్థిరంగా ఉండాల్సిన విలువ నుంచి నీ కొంచెం మారినా పరిణామము పెరుగుతున్న నిరుద్యోగిత లేదా కొనసాగే ద్రవ్యోల్బణం.

ఈ నమూనా దీర్ఘకాలిక సమస్యలను స్వల్పకాలిక సాధనాలతో వివరిస్తుందని పోలో విమర్శించారు. హేరడ్ మరియు డోమర్ దీర్ఘకాలిక అంశమైన వృద్ధిని స్వల్పకాలిక సాధనాలైన గుణకము (multipllor) మరియు వేగత్వరణము (accelerator) లతో వివరించారు.

స్థిర అనుపాతాలు అనే ప్రమేయం అవాస్తవికమైనది ఎందుకంటే వ్యవస్థా పూర్వక సాంకేతిక మార్పులు మరియు సాంకేతికాభివృద్ధి ఉత్పత్తిలో మార్పు తీసుకొస్తాయి అవి కూడా సోలో చెప్పారు.

ఈ నమూనా యొక్క మరియొక్క పరిమితి అస్థిరత మరీ హెచ్చుగా చెప్పబడినది. సమతౌల్య మార్గము నుండి ఏర్పడే కొద్ది అతిక్రమణలు ఆర్థిక వ్యవస్థ యొక్క సమతూకమును కదల్చపు అని Hugh Rose చెప్పారు. సమతౌల్య రేటు వేగంగా పెరిగితే సమతౌల్య మార్గము నుండి ఏర్పడే అతిక్రమణల నిరపేక్ష పరిమాణము పెరిగినా కూడా దాని ప్రాముఖ్యత అనురూపంగా తగ్గుతుందని Jorgenson చెప్పారు.

12.4. సాంకేతిక పారిభాషిక పదాలు (Technical terme)

| | | |
|---|---|---|
| Accelerator | - | వేగత్వరణం |
| Acceleration Principle | - | వేగత్వరణ సిద్ధాంతము |
| Average property to save | - | సగటు పొదుపు ప్రవృత్తి |
| Capacity Creating effects | - | సామర్థ్య సృష్టి ప్రభావాలు |
| Capital output ratio | - | మూలధన ఉత్పత్తి నిష్పత్తి |
| Differentiation | - | అవకలనం |
| Equilibrium | - | సమతౌల్యము |
| First order differential equation | - | మొదటి తరగతి అవకలన సమీకరణము |
| Fixed coefficients | - | స్థిర గుణకములు |
| Fixed proportions | - | స్థిర అనుపాతాలు |
| Flow equilibrium condition | - | చర సమతౌల్య నిబంధన |
| Full capacity growth | - | సంపూర్ణ సామర్థ్య వృద్ధి |

| | | |
|---|---|---|
| Full capacity utilisation | - | పూర్తి సామర్థ్య వినియోగము |
| Integration | - | సమాకలనం |
| Linearly homogeneous function | - | ఏకఘాతప జాతీయ ప్రమేయం |
| Macro aggregate analysis | - | స్థూల సమిష్టి విశ్లేషణ |
| Marginal properity to save | - | ఉపాంత పొదుపు ప్రవృత్తి |
| Multiplier | - | గుణకము |
| Natural growth rate | - | సహజ వృద్ధి రేటు |
| Planned investment | - | ప్రణాళికా పెట్టుబడి |
| Planned savings | - | ప్రణాళికా పొదుపు |
| Productive Capacity | - | ఉత్పాదక సామర్థ్యము |
| Prolonged inflation | - | |
| Real national income. | - | వాస్తవ జాతీయాదాయం |
| Relative Prices | - | సాపేక్ష ధరలు |
| Secular stagnation | - | దీర్ఘకాలిక స్తబ్ధత |
| Steady growth | - | స్థిర అభివృద్ధి |
| Steady long-run up trend | - | స్థిరమైన దీర్ఘకాలిక ఊర్ధ్వ ధోరణి |
| Stock equilifrium condition | - | ఆచర సమతౌల్య నిబంధన |
| Tools of analysis | - | విశ్లేషణా సాధనాలు |
| Warranted growth | - | ఆపేక్షించు వృద్ధి రేటు |

12.5. నమూనా ప్రశ్నలు

1. హేరండ్ - డోమర్ నమూనా రూపొందించటానికి దారి తీసిన పరిస్థితులను వివరించి, హేరడ్ - డోమర్ వృద్ధి నమూనాను విమర్శనాత్మకంగా వివరింపుము

2. హేరడ్ - డోమర్ వృద్ధి నమూనాలో వృద్ధి మార్గము కనుగొనబడిన పద్ధతిని వివరించండి. మరియు ఈ నమూనా యొక్క పరిమితులను పేర్కొనండి.

3. హేరడ్ - డోమర్ వృద్ధి నమూనాను వివరించి, ఆ నమూనా సరైన వృద్ధి మార్గమును సూచించడంలో సఫలీకృతమైందా, లేదా వివరించండి.

12.6. చదువదగిన గ్రంథాలు


(1) Hamberg, D Harper & Roa : Models of Economic Growth

(2) - Hicks, J.R. : Capital and Growth, Oxford Clarendon press

(3) Solow, R.M. : A Model of Growth in aen, A.K. (ed.) Growth Economics Penguin series

పాఠం - 13

# జోన్ రాబిన్‌సన్ వృద్ధి నమూనా


13.0. ఉద్దేశ్యాలు
13.1. పరిచయం
13.2. ప్రమేయాలు
13.3. జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా -మూలధన సంచయానం ఉత్పత్తి మరియు ఆదాయం
13.4. మూలధన సంచితం యొక్క వ్యయం
13.5. సమతౌల్య వృద్ధి
13.6. అవసరమైన సంచిత రేటు
13.7. సాధ్యమైన వృద్ధిరేటు (Possible Rate of Growth)
13.8. శ్రీమతి జోన్ రాబిన్సన్ స్వర్ణయుగం (Golden Age)
13.9 స్వర్ణయుగం సమతౌల్యం యొక్క స్థిరత్వం
13.9.1 స్వర్ణయుగం యొక్క వివిధ రకాలు
13.9.2 కుంటుతున్న స్వర్ణయుగం
13.9.3 నియంత్రిత స్వర్ణయుగం
13.9.4 బాస్టర్డ్ స్వర్ణయుగం
13.10. ఆర్థిక ఆనంద స్థితి (Economic Bliss)
13.11. శ్రీమతి జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా యొక్క లోపాలు
13.12. అభివృద్ధి చెందుతున్న దేశాలకు శ్రీమతి జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా వర్తింపు
13.13. ముగింపు
13.14. మాదిరి పరిక్షా ప్రశ్నలు
13.15. ఆచూకి గ్రంథాలు


**13.0. ఉద్దేశ్యాలు :**

- తక్కువ అభివృద్ధి చెందిన దేశాల కార్మిక - మిగులు పరిస్థితులకు సరిపోయే మూలధన సంచితం మరియు వృద్ధికి సంబంధించి జోన్ రాబిన్‌సన్ నమూనా వివరిస్తుంది.
- జోన్ రాబిన్‌సన్ ప్రైవేట్ ఎంటర్‌ప్రైజ్ ఎకానమీలో మూలధన సంచిత నమూనాను మరింత మెరుగుపరిచారు.
- శ్రమతి జోన్ రాబిన్‌సన్ పెట్టుబడిని లాభాల రేటుతో సంబంధం కలిగి ఉంటుంది అని వివరించారు.

ఈ సిద్ధాంతం ఒకవైపు వేతనాలు మరియు లాబాల మధ్య ఆదాయ పంపిణి మరోకవైపు కార్మిక ఉత్పాదకత మరియు మూలధన తీవ్రతపై ఆధారపడి ఉంటుంది.

**13.1. పరిచయం** :

శ్రీమతి జోన్ రాబిన్సన్ యొక్క వృద్ధి నమూనా అనునది ఆర్థికవృద్ధికి ఒక సాధారణ నమూనా, ఇది స్వచ్ఛమైన

పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ పనితీరును ప్రతిబింబిస్తుంది. జోన్ రాబిన్సన్ తన గ్రంధాన్ని 1956వ సంవత్సరంలో (మూలధన సూచయనం) వివరించినది. అయితే, మూలధన సంచయనం ఒక కఠినమైన పుస్తకం జోన్ రాబిన్సన్ తరువాతి గ్రంథమైన "ది ఎస్సేస్ ఇన్ ది థియారి ఆప్ ఎకనామిక్ గ్రోత్" స్థాయిని తగ్గించడానికి ప్రయత్నించింది.. శ్రీమతి జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో జనాభా పెరుగుదల సమస్యను స్పష్టంగా పొందుపరచింది మరియు మూలధన సంచితం మరియు ఉత్పత్తి పెరుగుదల రేటుపై జనాభా ప్రభావాలను విశ్లేషిస్తుంది. ముఖ్యంగా శ్రీమతి. జోన్ రాబిన్సన్ యొక్క ఆర్థిక వృద్ధి నమూనా రెండు ప్రాథమిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అవి:

- మూలధన సంచయన నిర్మాణం ఆదాయ పంపిణీ విధానంపై ఆధారపడి ఉంటుంది.
- శ్రమను ఉపయోగించే రేటు మూలధనం మరియు శ్రమ సప్లయ్‌పై ఆధారపడి ఉంటుంది.

**13.2. ప్రమేయాలు:**

శ్రీమతి జోన్ రాబిన్సన్ యొక్క ఆర్థిక వృద్ధి మరియు మూలధన సంచిత నమూనాలో ఈ క్రింది ప్రమేయాలు ఉన్నాయి. అవి:

- ఉచిత ప్రైవేట్ ఎంటర్‌ప్రైజ్ ఎకానమీలో ఉత్పత్తుల ఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల మధ్య పరిపూర్ణ పోటి నెలకొని ఉంటుందని భావించబడుతుంది. అదే విధంగా ఆర్థిక వ్యవస్థ మూసివేయబడినది, అనగా ఇతరదేశాలతో దీనికి విదేశి వాణిజ్యం లేదు.
- సాంకేతిక స్థితి అలాగే ఉంటుంది, అంటే సాంకేతిక పురోగతి జరగదు.
- పారిశ్రామికవేత్తలు తమ లాభాలన్నింటినీ ఆదా చేస్తారు, అయితే, కార్మికులు వారి వేతనాలన్నింటినీ వినియోగంపై ఖర్చు చేస్తారు. ఆ విధంగా వ్యాపారవేత్తలు మాత్రమే పొదుపు చేస్తారు మరియు వారి లాభాలన్నింటినీ ఆదా చేస్తారు.
- ఇచ్చిన స్థాయి ఉత్పత్తిని ఉత్పత్తి చేయడానికి మూలధనం మరియు శ్రమను నిర్ణీత నిష్పత్తిలో కలపాలని భావించబడుతుంది. అదే విధంగా, ఉత్పత్తి యొక్క సాంకేతిక గుణకాలు స్థిరంగా ఉంటాయి.
- శ్రమ అనునది మిగులు కారకం మరియు వ్యవస్థాపకులు లాభదాయకంగా భావించినంత ఎక్కువ శ్రమను ఉపయోగించుకుంటారు.
- మొత్తం ఆదాయాన్ని రెండు వర్గాలుగా విభజించబడుతుంది. వారు శ్రామికులు మరియు వ్యవస్థాపకులు.
- శ్రామికులు తమ వేతనాలన్నింటినీ వినియోగానికి ఖర్చు చేస్తారు. అదే విధంగా, ఏమీ ఆదా చేయరు.

లాభాన్ని ఆశించేవారు తమ లాబాలన్నింటినీ పొదుపు చేసి పెట్టుబడి పెడతారు. వారికి లాభాలు లేకుండా, వారు కూడ బెట్టుకోలేరు.

- శ్రీమతి. జోన్ రాబిన్సన్ వాటాను మొత్తం ఎక్స్-పోస్ట్ నిబంధనలో నడుస్తుంది. అదే విధంగా, ధర స్థాయిలో ఎలాంటి మార్పు లేదు.
- శ్రామికుల కొరత ఉండదు, శ్రీమతి. జోన్ రాబిన్సన్ ఫ్రేమ్‌వర్క్‌లో స్థిరమైన మూలధన సంచిత రేటుగా పరిగణించబడే స్థిరమైన వృద్ధి మార్గాన్ని విస్తరించడానికి వ్యవస్థాపకుడు కొరుకున్నంత ఎక్కువ శ్రమను కనుగొనవచ్చు. శ్రమకు మిగులు లేదా కొరత ఉండకూడదనే షరతు, అనగా మూలధనంతో సమానమైన రేటుతో శ్రామికశక్తి పెరగాలి.

**13.3. జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా -మూలధన నంచయానం ఉత్పత్తి మరియు ఆదాయం:**

శ్రీమతి. జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా మూలధన సంచితం యొక్క ఉత్పత్తి మరియు ఆదాయం వైపు అంచనాల ప్రకారం ఆర్థిక వ్యవస్థ యొక్క నికర జాతీయాదాయం మొత్తం వేతన బిల్లు మరియు మొత్తం లాభాలను

కలిగి ఉంటుంది. అందువలన వ్యవస్థాపకులు మరియు కార్మికుల మధ్య నికర జాతియాదాయ పంపిణి ద్వారా ఇవ్వబడుతుంది. దీనిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును.

$PY = WN + \pi PK$ ..... (1)

(జాతీయ ఆదాయం)= (వేతన బిల్లు + లాభాలు)

Y= నికర జాతియోత్పత్తిని సూచిస్తుంది.

N= పని చేస్తున్న కార్మికుల సంఖ్యను సూచిస్తుంది.

K= ఇచ్చిన జాతీయోత్పత్తి 'Y' ని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే మూలధన నిల్వ మొత్తాన్ని సూచిస్తుంది.

$\pi$ = లాబం యొక్క స్థూల రేటును సూచిస్తుంది.

(వడ్డీరేటుతో సహ)

P= ఉత్పత్తి యొక్క సగటుధర స్థాయిని సూచిస్తుంది, ఉత్పత్తి మరియు మూలధన వస్తువుల నిల్వ రెండూ కూడా పై సమీకరణం ద్వారా లభిస్తుంది.

$\pi PK = PY - WN$

$\pi = PY-WN / PK$

సంఖ్యలు (లేదా) అంకెలు మరియు హారం రెండింటినీ P ద్వారా భాగిస్తే మనకు లభిస్తుంది.

$$\pi = \frac{Y - \frac{WN}{P}}{K}$$

సంఖ్యలు లేదా అంకెలు మరియు హారం రెండింటిని N ద్వారా భాగిస్తే మనకు లభిస్తుంది.

$$\pi = \frac{\frac{Y}{N} - \frac{W}{P}}{K/N}$$

పై సూత్రం ద్వారా Y/N శ్రామిక ఉత్పాదకతను తెలియచేస్తుంది మరియు K/N మూలధన -శ్రమ సాంద్రతను తెలియచేస్తుంది. W/P వాస్తవ వేతన రేటును తెలియచేస్తుంది.

b ను Y/N మరియు 'V' కొరకు వ్రాయగా K/N మనకు లభిస్తుంది.

$$\pi = \frac{b - W/P}{V}$$

లేదా

$b = Y/N$,

అప్పుడు శ్రామిక ఉత్పాదకత మరియు

$V = K/N$,

అది మూలధన - శ్రమ సాంద్రత నిష్పత్తి.

సమీకరణం - (2) లాభం రేటు అనుననది కార్మిక ఉత్పాదకత 'b', వాస్తవ వేతన రేటు (W/P) మరియు మూలధన శ్రమిక నిష్పత్తి (V) యొక్క విధి అని వివరించ బడినది. లాభాలను పెంచుకోవడం కోసం, వ్యవస్థాపకులు సమీకరణం (2) కు అనుగుణంగా ఈ చలంకాలపై పనిచేస్తారు. కార్మిక ఉత్పాదకత పెరుగుదల లేదా వాస్తవ వేతన రేటు (W/P) తగ్గుదల మరియు మూలధన - శ్రామిక నిష్పత్తి (V) లో తగ్గుదలతో లాభరేటును పెంచవచ్చు. శ్రామిక

ఉత్పాదకత (b) మరియు మూలధన - శ్రామిక నిష్పత్తి (V), వాస్తవ వేతన రేటు (W/P) పెరుగుదల లాభాల రేటును తగ్గిస్తుంది మరియు వాస్తవ వేతనరేటులో తగ్గుదల దానిని పెంచుతుందని సమీకరణం (2) తెలియచేస్తుంది.

**13.4. మూలధన సంచితం యొక్క వ్యయం:**

మూలధన సంచితం యొక్క వ్యయం వైపు ఉంటుంది. ఆ సమయంలో ఆర్థికవ్యవస్థ యొక్క వ్యయం వైపు సుపరిచితమైన కీనిషియన్ సమతౌల్య స్థితి ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది, అవి జాతీయాదాయం, వినియోగ వ్యయం (C) మరియు పెట్టుబడి వ్యయం (I) మొత్తానికి సమానం. దీనిని ఈ క్రింది సమీకరణం ద్వారా వివరించవచ్చు.

$$Y=C+I \text{.........}$$

మొత్తం వ్యయం (C+I) మొత్త ఉత్పత్తికి (అనగా, Y ) సమానం అయినప్పుడు, ఉద్దేశించిన పొదుపు కూడా ఉద్దేశించిన పెట్టుబడికి (I) సమానంగా ఉండాలి. కాబట్టి జాతీయాదాయం సమతౌల్య స్థాయిలో ఉండాలంటే.

$$S=I \text{................}$$

ఇందులో C,S మరియు I అనునవి సాధారణ అర్థాన్ని కలిగి ఉంటాయి.పైన వివరించిన విధంగా, జోన్ రాబిన్సన్ వ్యవస్థాపకులు సంపాదించిన అన్ని లాబాలు పొదుపు చేయబడతాయని ఊహిస్తారు. ఈ ఊహను బట్టి

$$S=\pi K \text{..........}$$

పై సమీకరం ద్వారా అన్ని లాభాలు నేరుగా పెట్టుబడిలోకి మార్చుటకు ఉద్ధేశించబడినాయి. అందువల ఈ సమీకరణాన్ని ఈ క్రింది విధంగా వ్రాయవచ్చు.

$$S=\pi K \text{..........}$$

పై సమీకరణంలో I కోసం $\Delta K$ (అనగా, వాస్తవ మూలధనం యొక్క నిల్వ పెరుగుదల) ను సూచిస్తుంది. మరల దీనిని ఈ క్రింది సమీకరణం ద్వారా వివరించవచ్చును.

$$\Delta K = \pi K$$

లేదా

$$\pi = \Delta K/K$$

దీని అర్థం, ఊహించిన అంచనాల ప్రకారం, లాభం రేటు ($\pi$), అనునది మూలధనం యొక్క మొత్తం నిల్వకు (K) మూలధనంలో మార్పు యొక్క నిష్పత్తిగా వ్యక్తికరంచబడిన పెట్టుబడి రేటుకు సమానం.

**13.5. సమతౌల్య వృద్ధి:**

సమతౌల్య స్థితి లాభం రేటు మరియు మూలధన సంచయనం రేటు మధ్య సంబంధాన్ని వ్యక్తపరుస్తుంది. దీనిలో ఒకవైపు, ఒక నిర్ధిష్ట పరిస్థితిలో జరుగుతున్న మూలధన సంచిత రేటు దాని నుండి ఆసించగల లాబాల స్థాయిని నిర్ణయిస్తఉందని ఈ సమీకరణం తెలియచేస్తుంది. ఆ విధంగా సమలౌల్య స్థితిని ఈ క్రింది సమీకరణం ద్వారా వివరించవచ్చును.

$$\pi = \frac{b-W/p}{V} = \frac{\Delta k}{k}$$

దీని ద్వారా సమతౌల్య స్థితి లాభం రేటు మూలధన సంచిత రేటును నియంత్రిస్తుంది. లాభం రేటును నిర్ణయించే ఏదైనా మూలధన వృద్ధి రేటును కూడా నిర్ణయిస్తుంది. అందువలన జోన్ రాబిన్సన్ యొక్క వృద్ధి నమూనాలో వ్యవస్థాపకులు మూలధనాన్ని కూడ బెట్టుకోవాలనే కోరిక ఆర్థిక వృద్ధి రేటును నిర్ణయిస్తుంది. పెట్టుబడిని కూడబెట్టుకోవాలనే వ్యాపారవేత్తల కోరిక లేదా కోరిక ఆశించిన లాభంపై ఆధారపడి ఉంటుంది.

అందువలన, మూలధన సంచితం మరియు లాభం ఒకదానితో ఒకటి వృత్తాకార మార్గంలో అనుసంధానించబడి

ఉంటాయి. వారికి లాభం లేకుంటే వ్యవస్థాపకులు కూడబెట్టుకోలేరు. ఆ విధంగా వారు కూడబెట్టుకోకపోతే వారికి లాభం ఉండదు. ఈ విధంగా శ్రీమతి. జోన్ రాబిన్సన్ యొక్క వృద్ధి నమూనాలో ఉన్న ప్రాథమిక మెకానిజం పేరుకుపోవాలని సంస్థల కోరిక, ఆశించిన లాభం రేటుపై ఆధారపడి ఉంటుంది.

**13.6. అవసరమైన సంచిత రేటు:**

హారోడ్ యొక్క వాదనకు సమానమైన పద్ధతితో శ్రీమతి జోన్ రాబిన్సన్ కోరుకున్న రేటు (వారెంటెడ్ రేటు)కు సారూప్యంగా ఉంటుంది. అదేవిధంగా సహజ రేటు లాగానే సాధ్యం రేటు మధ్య వ్యత్యాసాన్ని చూపుతుంది. మూలధన సంచయనం యొక్క కావలసిన రేటు, అది నిర్వహించబడటానికి అవసరమైన లాభ నిరీక్షణను ఉత్పత్తి చేసే సంచిత రేటు. మరో మాటలో చెప్పాలంటే, ఆ సంచిత రేటు సంస్థలను తాము కనుగొన్న ఆర్థిక సమ్మేళనంతో సంతృప్తి చెందేలా చేస్తుంది.

ఈ భావన యొక్క ప్రాముఖ్యతను అభినందించడానికి, సంచితం రేటు వలన కలిగే లాభం రేటు మరియు ఆ లాభం రేటు ప్రేరేపించే సంచితరేటు మధ్య సంబంధాన్ని తెలుసుకోవడం అవసరం. ఈ వ్యత్యాసాన్ని తీసుకురావడానికి ఈ క్రింది రేఖాచిత్రం ద్వారా వివరించవచ్చును.

రేఖా చిత్రపటం - 8.1




వక్రరేఖ A అనునది లాభంరేటును దాని ద్వారా లబించే సంచిత రేటు యొక్క విధిగా వర్ణిస్తుంది. 'P' బిందువు యొక్క కుడివైపున ఉన్న ప్రాంతంలో సంస్థలు పనిచేస్తున్నప్పుడు, ఆర్థిక వ్యవస్థలో జరిగే సంచిత రేటు అది పొందే లాభం రేటు ద్వారా సమర్థించబడే దాని కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రాథమిక మరియు వస్తు ఉత్పత్తి రంగాల మధ్య సంస్థ మరియు పరికరాల నిష్పత్తి అనవసరంగా ఎక్కువగా ఉన్నప్పుడు ఈ విధమైన పరిస్థితి ఉంటుంది. కాబట్టి గత పెట్టుబడి లాభదాయకంగా ఉండదు. తక్షణ భవిష్యత్తులో, కాబట్టి, ఈ నిష్పత్తి పడిపోయే అవకాశం ఉన్నది.

ప్రస్తుతం జరుగుతున్న సంచితం రేటు అదిపొందే లాభం కంటే తక్కువగా ఉంటే, పైన వివరించిన దానికంటే చాలా విరుద్ధమైన పరిస్థితి ఎదురౌతుంది. రేఖచిత్రంలో సంస్థలు P మరియు Q బిందువుల పరిధిలో ఉన్న ప్రాంతంలో పనిచేస్తుంటే, అవి సంచిత రేటును పెంచుతాయి. మూలధన వస్తువులు మరియు వినియోగ వస్తువుల రంగాల మధ్య యంత్రాల నిష్పత్తి తక్కువగా ఉన్నప్పుడు ఇది జరిగే అవకాశం ఉన్నది. తద్వారా ప్రస్తుత పెట్టుబడిలో అధికభాగం మూలధన వస్తువుల రంగానికి ప్రవహిస్తుంది.

I మరియు A వక్రరేఖల ఖండన యొక్క దిగువ బిందువు, అనగా బిందువు Q నిజానికి ఒక కీలకమైన బిందువు. ఇది సంచితం రేటు కేవలం లాభం యొక్క నిరీక్షణను ఉత్పత్తి చేసే బిందువు, ఇది దానిని కొనసాగించడానికి కారణమౌతుంది. ఇది సంచితం యొక్క కావలసిన రేటు సంస్థలు తమను తాము కనుగొన్న పరిస్థితిలో సంతృప్తి

చెందుతాయనే కోణంలో ఇది కోరబడుతుంది. స్పష్టంగా, చేరటం యొక్క కోరుకునే రేటు హారోడ్ యొక్క వారెంటెడ్ రేటు వృద్ధికి చాలా సారుప్యాంగా ఉంటుంది.

### 13.7. సాధ్యమైన వృద్ధిరేటు (Possible Rate of Growth):

సంచితం యొక్క కావలసిన రేటు ఎటువంటి అవాంతర ప్రభావాలు లేకుండా దీర్ఘకాలంలో విఫలం కాకుండా కొనసాగితే, ఆర్థికవ్యవస్థ ప్రశాంతమైన పరిస్థితులలో అభివృద్ధి చెందుతుందని చెప్పబడునది. ఎందుకంటే, అలాంటి పరిస్థితులలో వృద్ధి ప్రక్రియలో పూర్తి సామరస్యం సాధించబడుతుంది. ఉత్పాదక మూలధనం యొక్క నిల్వ అవసరాలకు అనుగుణంగా పూర్తిగా సర్దుబాటు చేయబడుతుంది.

ప్రాథమిక మరియు వస్తువుల రంగాల మధ్య సంస్థలు మరియు యంత్రాల పంపిణీ చాలా సముచితంగా మరియు కావలసిన సంచిత రేటుకు అనుగుణంగా ఉండాలి. మొత్తం మీద వివిధ రకాల సంస్థల భౌతిక నిల్వ ఒకవైపు, మరోవైపు మూలధన పెట్టుబడిలో స్థిరమైన దామాషా వృద్ధి ఉంటుంది.

### 13.8. శ్రీమతి. జోన్ రాబిన్సన్ స్వర్ణయుగం (Golden Age):

కావాల్సిన మరియు సాధ్యమైన సంచిత రేట్ల సమానత్వం నుండి ఉత్పన్నమయ్యే పూర్తి ఉపాధితో సజావుగా స్థిరమైన వృద్ధి పరిస్థితిని శ్రీమతి. జోన్ రాబిన్సన్ స్వర్ణయుగం అన్నారు. పూర్తి ఉద్యోగస్థాయిలో 'V' స్థిరంగా ఉంటే శ్రమ మరియు మూలధనం ఒకే రేటుతో పెరగుతాయని ఈ సమీకరణం ద్వారా వివరించవచ్చును.

పూర్తి ఉపాధి పరిస్థితులలో 'V' స్థిరంగా ఉంటుందని ఊహిస్తే, K/N=V సమీకరణం తెలియచేస్తుంది.

$$K = VN$$
$$\Delta K = \Delta N\, V$$
$$\Delta N = \Delta K/V$$

లేదా $$\frac{\Delta N}{N} = \frac{\Delta K/V}{N} = \frac{\Delta K/V}{K/V}$$

లేదా $$\frac{\Delta N}{N} = \frac{\Delta K}{K}$$

ఇది స్వర్ణయుగం సమతౌల్య పరిస్థితికి కావలసిన మరియు సాధ్యమయ్యే సంచిత రేట్ల మధ్య సమానత్వం శ్రమ మరియు మూలధనం యొక్క పూర్తి ఉపాధితో కలిసి ఉంటుంది. అంతేకాకుండా, శ్రమ మరియు మూలధనం రెండూ ఒకేరేటుతో పెరుగుతాయి. వ్యాపారవేత్తలు సమతౌల్య స్థితిలో ఉంటారు. ఎందుకంటే వారు కోరుకున్న సంచిత రేటు గ్రహించబడుతుంది. మరోవైపు, వేతన జీవులు సమతౌల్య స్థితిలో ఉంటారు. ఎందుకంటే కార్మికుల డిమాండ్ మరియు సప్లయ్‌లో మొత్తం సామరస్యం ప్రబలంగా ఉంటుంది. శ్రీమతి జోన్ రాబిన్సన్ యొక్క స్వర్ణయుగం అనుననది ఆర్థిక వ్యవస్థ యొక్క స్థితి, ఒక్కడ వారెంటెడ్ రేట్, సహజ రేట్‌కు సమానం అవుతుంది మరియు సంపూర్ణ ఉద్యోగిత అంతటా ఉంటుంది.

### 13.9. స్వర్ణయుగం సమతౌల్యం యొక్క స్థిరత్వం:

ఆర్థిక వ్యవస్థ యొక్క స్వర్ణయుగం సమతౌల్యానికి భంగం కలిగించే విధంగా కొన్ని శక్తులు పనిచేస్తే, సమతౌల్యతను పురుద్ధరించడానికి స్వయంచాలకంగా సమతౌల్య విధానం ఏర్పడుతుంది. స్వర్ణయుగం సమతౌల్యం ఈ విధంగా ఏర్పడుతుంది, $\Delta N/N < \Delta K/K$ అయినప్పుడు జనాభా మూలధన నిల్వకంటే వేగంగా పెరుగుతుంది. అందువలన

ఇది పనికిరాని పరిస్థితిని సూచిస్తుంది. మిగులు కార్మికుల ప్రాబల్యంతో, డబ్బు కూలీరేట్లు అణగారిపోతాయి. కానీ ధర స్థాయి మారకుండా ఉండాలంటే, నిజమైన వేతనాలు తగ్గాలి. ఇప్పుడు నిజమైన నేతనాలు తగ్గడం ప్రారంభిస్తే, ప్రాధమిక సమతౌల్య సమీకరణం నుండి స్పష్టంగా కనిపించే విధంగా, లాభంరేటు క్రమంగా పెరుగుతుంది. అందుకని, జనాభా పెరుగుదల రేటుతో సరిపడేంత వరకు మూలధన సంచీత రేటు పెరుగుతూనే ఉంటుంది మరియు స్వర్ణయుగం సమతౌల్యం మరల స్థాపించబడుతుంది. ఏది ఏమైనప్పటికీ, ద్రవ్య వేతనాలు అస్థిరంగా ఉంటే లేదా ద్రవ్య వేతనాల పతనానికి అనుగుణంగా ధరస్థాయి పడిపోతే, సమతౌల్యతను పునరుద్దరించడంలో విఫలమౌతుంది.

$\Delta N/N < \Delta K/K$ అనగా, మూలధన నిల్వ వృద్ధి రేటు కంటే జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉన్నప్పుడు స్వర్ణయుగం సమతౌల్యం నుండి విభేదానికి రెండవ అవకాశం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితి అదనపు మూలధనం చేరడం యొక్క స్థితిని వ్యక్తపరుస్తుంది. అటువంటి పరిస్థితులలో, మూలధన - కార్మిక నిష్పత్తి (V) లేదా కార్మిక ఉత్పాదకత (B)లో తగిన మార్పులు స్వర్ణయుగం సమతౌల్యాన్ని తిరిగి పొందడంలో సహాయపడతాయి. అదేవిధంగా, మొత్తం ఉత్పత్తి పనితీరును పైకి మార్చవచ్చు, తద్వారా మూలధన సంచితం పెరుగుదలతో, ఉత్పత్తి ప్రక్రియలో మరింత ఎక్కువ శ్రమ శోషించబడుతుంది. ఏదీ ఏమైనప్పటికీ, మూలధనం కంటే నెమ్మదిగా జనాభా పెరుగదల నుండి ఆ మార్గం నుండి భిన్నత్వం ఏర్పడినప్పుడు స్వర్ణయుగం సమతౌల్యాన్ని తిరిగి స్థాపించడం చాలా సులభం.

### 13.9.1 స్వర్ణయుగం యొక్క వివిధ రకాలు:

శ్రీమతి. జోన్ రాబిన్సన్ తన గ్రంధమైన “Essays in the Theory of Ecnomic Growth” వివిధ స్వర్ణయుగ నమూనాలను వివరించారు. వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

### 13.9.2 కుంటుతున్న స్వర్ణయుగం (A Limping Golden Age) :

ఈ యుగంలో, మూలధనం యొక్క స్థిరమైన సంచిత రేటు పూర్తి ఉపాధికంటే తక్కువగా ఉంటుంది లేదా మూలధన నిల్వ వృద్ధి రేటు కార్మిక శక్తి పెరుగుదల కంటే తక్కువగా ఉంటుంది. J.M. కీన్స్ అందించిన మూలధన లోపం కారణంగా కుంటుపడుతున్న స్వర్ణయుగాన్ని తక్కువ ఉపాధి సమతౌల్యభావనతో పోల్చవచ్చు. స్వర్ణయుగంలోని కుంటుతున్న స్థాయి వివిధ రకాలుగా ఉంటుంది. ఆ విధంగా కుంటుతున్న స్థాయి తీవ్రత ఉపాధి మరియు శ్రామిక శక్తిలో పతనం లేదా పెరుగుదలపై ఆధారపడి ఉంటుంది. ఉత్పత్తి యొక్క వాస్తవ పెరుగుదల తలసరికి అవసరమైన ఉత్పత్తి రేటు కంటే తక్కువగా ఉంటే కుంటుతున్న భావన తీవ్రంగా ఉంటుంది. ఉపాధి స్థాయి నిరంతరం క్షీణించడం అనునది కుంటుతున్న స్థాయి యొక్క తీవ్రతకు సూచిక, ఇది ద్రవ్యోల్బణం మరియు నిరుద్యోగ సమస్యకు దారితీస్తుంది. అలాగే, కుంటుతున్న స్థాయి మితమైన స్థాయిలో ఉన్నప్పుడు, ఉత్పత్తి యొక్క వాస్తవ స్థాయి తలసరికి అవసరమైన ఉత్పత్తి రేటు కంటే ఉపాధి వేగంగా పెరిగితే, ఆర్ధిక వ్యవస్థ పూర్తి ఉపాధి దిశగా పయనిస్తుంది.

### 13.9.3. నియంత్రణ స్వర్ణయుగం (A Restrained Gold):

మూలధనం యొక్క వాస్తవ వృద్ధిరేటు ఆశించిన వృద్ధి రేటు కంటే తక్కువగా ఉన్న పరిస్థితి ఇది. అధిక వడ్డీరేటు మరియు నగదు యొక్క రేషన్ లాంటి కొన్ని అడ్డంకుల ఆపరేషన్ దీనికి కారణం. ఈ కాలంలో, ఆర్ధిక వ్యవస్థలో సాంకేతిక పురోగతి ఉన్నప్పటికీ సంస్థలు అధిక వృద్ధి రేటును కొనసాగించలేవు. శ్రీమతి. జోన్ రాబిన్సన్ దీనిని నిరోధించబడిన స్వర్ణయుగాన్ని రూపొందించారు.

ఈ పరిస్థితి అసాధ్యం, శ్రీమతి. జోన్ రాబిన్సన్ మాటల్లో చెప్పాలంటే, జనాభా పెరుగుదల రేటు మరియు

ఇప్పటికే సాధించిన పూర్తి ఉపాధిరేటును మించి, కావలసిన సంచిత రేటుకు తగిన నిల్వతో, కావలసిన సంచిత రేటును సాధించడం సాధ్యం కాదు, ఎందుకంటే సగటు ఉత్పత్తి వృద్ధిరేటుతో అది సాధ్యం చేయడానికి సరిపోదు.

అందువలన, నియంత్రణ స్వర్ణయుగంలో, తగినంత పెరుకుపోవడం వలన నిరిద్యోగిత నిష్పత్తి పెరుగుతుంది, ఉపాధి కార్మికుల నిజమైన వేతనం (వాస్తవ) తగినంతగా పెరగకపోతే లేదా స్వయం ఉపాధి అవకాశాలు తగినంతగా పెరగకపోతే కార్మికుల ప్రమాణం పడిపోతుంది.

ప్రస్తుతం ఉన్న శ్రామికశక్తి కంటే ఎక్కువ మంది శ్రామికులను నియమించాలని సంస్థ కోరుకున్నప్పుడు, ఇది ద్రవ్యవేతనాలు మరియు ధరలలో పెరుగుదలకు దారితీస్తుంది, ఇది ఆర్థిక ఉత్పత్తికి నగదు కోసం డిమాండ్‌ను మరింత పెంచుతుంది. అందువలన, ఇది పెట్టుబడిని తనిఖీ చేసే స్థాయికి పెట్టుబడిరేటును పెంచుతుంది.

అదేవిధంగా మరోవైపు కార్మికుల డిమాండ్ అందుబాటులో ఉన్న సరఫరాని మించకుండా నిరోధించబడుతుంది. రిజర్వ్‌డ్, నిరుద్యోగ శక్తితో వృద్ధిరేటును తగ్గించినట్లయితే వ్యవస్థ సమతౌల్య స్థితిలో ఉన్నదని చెప్పవచ్చును. అందువలన, నగదు యొక్క ఏదైనా సడలింపు మరింత ఎక్కువమంది శ్రామికుల నిల్వ మరియు ఉపాధిని పెంచడానికి ప్రోత్సహిస్తుంది, అనగా ద్రవ్యోలభణానికి ఆహ్వానం, ఇది నియంత్రించలేనిది.

అందువలన, స్వర్ణయుగం ద్వారా నియంత్రించబడిన ఆర్థిక నియంత్రణ స్వల్పకాల స్థిరత్వాన్ని కలిగిఉండదు. కార్మికుల కొరత విషయంలో, సంస్థలు వేతన రేట్లను వేలం వేయడం మరియు బయటినుండి కార్మికులను ఆకర్షించడం లాంటివి చేయకుండా ఉండవచ్చు. ఈ పరిస్థితిలో, సంస్థలు ఆశించిన లాభాలను పొందలేవు.

కార్మికులను పొందాలనే ఆశతో వారు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం కొనసాగించవచ్చు, కాని ఉత్పదకత సామర్థ్యం వినియోగంలో ఉంటుంది. ఇది వినియోగంలో మూలధనంపై లాభం రేటును తగ్గిస్తుంది. అందువలన, స్వల్పకాల స్థిరత్వం ప్రబలంగా ఉండదు.

పెట్టుబడి మరియు శ్రమ లభ్యతతో, ఆర్థిక వ్యవస్థలో ప్రధాన ప్రతిబంధకంగా పనిచేసే మార్కెట్ లోపాల ఉనికి కారణంగా ఆశించిన వృద్ధి రేటును సాధించడం కష్టమని ఇది స్పష్టం చేస్తుంది.

### 13.9.4 బాస్టర్డ్ స్వర్ణయుగం :

ఆచార్య. ఆర్.యఫ్.ఖాన్ మొదట బాస్టర్డ్ స్వర్ణ యుగం అనే పదాన్ని ఉపయోగించాడు. ఇది నిరుద్యోగం ప్రబలంగా ఉన్న వయస్సు, కానీ నిజమైన వేతనాలు క్రిందికి దృడంగా ఉంటాయి. ఫలితంగా, సాంకేతిక పురోగతి లేనప్పుడు మూలధన సంచీతం రేటు పెరగదు. అందువలన, ద్రవ్యోల్భణం అవరోధణ కారణంగా మూలధన పరికరాల నిల్వ వేగంగా పెరగదని బాస్టర్డ్ స్వర్ణయుగం సూచిస్తుంది.

ఈ అవరోధం నిరుద్యోగానికి దారితీసే మూలధన సంచిత వృద్ధి రేటుకు పరిమితిని విధించింది. వేతనరేటు నిర్ధిష్ట స్థాయికి తగ్గకుండా నిరుద్యోగం కొనసాగుతుంది. అందువలన, పెరుగుతున్న ద్రవ్యవేతనాల ముప్పు మరియు ధరల పెరుగుదల కారణంగా మూలధన సంచితం రేటు తక్కువగా ఉండే పరిస్థితిని బాస్టర్డ్ స్వర్ణయుగం అని అంటారు.

బాస్టర్డ్ స్వర్ణయుగం రెండు రకాలుగా ఉండవచ్చు.

అవి: అధిక స్థాయి మరియు తక్కువ స్థాయి.

అధిక స్థాయి బాస్టర్డ్ వయస్సు అనునది వ్యవస్థికృత కార్మికులు నిజమైన వేతన రేటును తగ్గించే ప్రయత్నాలను నిలిపివేసినందున నిజమైన వేతనాల యొక్క అధికస్థాయిలో అడుగుపెట్టడం.

అటువంటి పరిస్థితిలో, ద్రవ్యోల్బణం అవరోధం ద్వారా సంచిత రేటు పరిమితం చేయబడినది. నిజమైన వేతనరేటు కనీస స్థాయిలో ఉన్నప్పుడు తక్కువ స్థాయి బాస్టర్డ్ స్వర్ణయుగం అడుగులు వేస్తుంది. కనీస జీవన ప్రమాణం చేరడం రేటుకు పరిమితిని నిర్దేశిస్తుంది. ముఖ్యంగా కార్మికులు అధికంగా ఉన్న దేశాలలో బాస్టర్డ్ స్వర్ణయుగం ఉంటుంది.

### 13.10. ఆర్థిక ఆనంద స్థితి (Economic Bliss):

ఇది స్వర్గయుగం సమతౌల్యానికి సంబంధించిన ప్రత్యేక సందర్భం. సంచయనం రేటు శున్యంగా ఉన్నప్పుడు, లాభం రేటు కూడా సున్నా మరియు పరిశ్రమ యొక్క మొత్తం ఉత్పత్తి వేతన స్రవంతిలో హరించబడినప్పుడు, వినియోగం అత్యధిక స్థాయిలో ఉంటుంది. సాంకేతిక పరిస్థితులలో వినియోగాన్ని గరిష్టస్థాయిలో నిర్వహించడం సాధ్యమౌతుందని శ్రీమతి. జోన్ రాబిన్సన్ దీనిని ఆర్థిక ఆనందస్థితి అని అన్నారు.

### 13.11. శ్రీమతి. జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా యొక్క లోపాలు:

శ్రీమతి. జోన్ రాబిన్సన్ నమూనా లోపాల నుండి విముక్తి పొందలేదు. కొన్ని ప్రధాన లోపాలు ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- శ్రీమతి. జోన్ రాబిన్సన్ యొక్క నమూనా వివిధ రకాల వృద్ధి ప్రక్రియలను అధ్యయనం చేయడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను మాత్రమే అందిస్తుంది. ఇది రక్షణ నమూనాగా ఉపయోగించబడదు. వృద్ధి రకం ఏ విధంగా ఉంటుందో నమూనా ఆధారంగా మనం అంచనా వేయలేం.

- శ్రీమతి. జోన్ రాబిన్సన్ తన నమూనా యొక్క ప్రాథమిక ప్రతిచయనం, అనగా, మూలధన సంచయనం రేటు, వేతన రేటు, లాభరేటు మరియు కార్మిక ఉత్పాదకతలో సర్దుబాటు ద్వారా జనాబా పెరుగుదలను సర్దుబాటు చేయబడుతుంది. జనాబా పెరుగుదలకు సంబంధించి మూలధన వృద్ధిలో సర్దుబాటు చేయడానికి ఆర్థిక మరియు ద్రవ్య పరమైన చర్యలను అమలు చేయటం మరింత ఆచరణాత్మకమైనది మరియు వాస్తవికమైనది.

- ఆచార్య. కె. కురిహర ప్రకారం జె. పోస్ట్ - కీనేషియన్ వృద్ధి అర్ధశాస్త్రాన్ని జోన్ రాబిన్సన్ యొక్క ముఖ్య సహకారం ఏమిటంటే, ఆమె శాస్త్రీయ విలువ మరియు పంపిణీ సిద్ధాంతం మరియు ఆధునిక కినేషియన్ పొదుపు

- పెట్టుబడి సిద్ధాంతాన్ని ఒక పొందికైన వ్యవస్థలో ఏకకాలంలో చేసింది.. ఏది ఏమైనప్పటికి, ఇది ఆర్థిక మరియు ద్రవ్య విధాన పారామితులను ప్రవేశపెట్టే విధానం సవరించబడదు. కార్మిక ఉత్పాదకత, వేతన రేటు, లాభ రేటు మరియు మూలధన శ్రామిక నిష్పత్తిని ఆచరణాత్మక విధానం యొక్క వస్తువులుగా పరిగణించ లేకపోతే అవి అలా ఉండవచ్చు.

- పెరుగుతున్న జనాభా మరియు వేగంగా మారుతున్న సాంకేతికత అవసరాలకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధిని సాధించడం పూర్తిగా ప్రైవేట్ వ్యస్థాపకులపై ఆధారపడటం వాస్తవానికి అవాస్తవమైనది మరియు ప్రమదకరమైనది.

- శ్రీమతి. జోన్ రాబిన్సన్ యొక్క స్థిరమైన వృద్ధి యొక్క విశ్లేషణ స్థిరమైన సాంకేతిక ఊహ ద్వారా నిర్వహించబడుతుంది. ఇది నిర్భంధమైన మరియు అవాస్తవికమైన ఊహ మాత్రమే కాదు, ఆమే విశ్లేషణ యొక్క ప్రాథమిక తార్కికతను కూడ ఇది చులకన చేస్తుంది.

ఉదాహరణకు, అందించిన సాంకేతిక పరిస్థితులలో, స్వర్ణయుగం సమతౌల్యాన్ని సాధించడానికి అవసరమైన దానికంటే సంచితం రేటు అధికంగా ఉన్నప్పుడు, ఇది సాంకేతిక పురోగతి యొక్క వేగాన్ని వాస్తవంగా మారుస్తుంది.

శ్రామికులు సంవృద్ధిగా మరియు చౌకగా సప్లయ్ చేయడం వలన ఇప్పటివరకు నిలిపివేయబడిన శ్రామిక - స్థానభ్రంశం, సాంకేతిక మెరుగుదల శీఘ్ర వ్యాప్తి జరుగుతుంది.

**13.12. అభివృద్ధి చెందుతున్న దేశాలకు శ్రీమతి జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా వర్తింపు:**

శ్రీమతి జొన్ రాబిన్సన్ యొక్క మూలధన సంచయనం యొక్క నమూనా ఒక స్వేచ్ఛా వాదన ఆర్థిక వ్యవస్థకు సంబంధించినది అయినప్పటికి, ప్రభుత్వం మరియు ప్రణాళిక పోషించాల్సిన పాత్ర చాలా తక్కువగా ఉంటుంది. అయితే, తమ ఆర్థిక వ్యవస్థల ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి మార్గాన్ని అనుసరించిన అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది కొంత ప్రాముఖ్యతను ఇచ్చింది.

శ్రీమతి. జోన్ రాబిన్సన్ నమూనా నుండి అనుసరించే ముఖ్యమైన అంశం మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించినది ఏమిటంటే ప్రైవేట్ వ్యవస్థాపకుల పెట్టుబడి ఆశించిన లాభం రేటుపై ఆధారపడి ఉంటుంది. ఆశించిన లాభం రేటు ఎంత ఎక్కువగా ఉంటే, వారు చెయడానికి ప్రేరేపించబడే పెట్టుబడి పరిమాణం అంత ఎక్కువగా ఉంటుంది. అందువలన ప్రభుత్వం పన్నులు విధించడం, కార్మిక సంఘాల ద్వారా వేతనాలు పెరగడం, ఉత్పత్తుల ధరలు తగ్గడం లాంటివి లాబాల రేటును తగ్గించేవి పెట్టుబడిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి.

ఆచార్య కురిహార ప్రకారం, జోన్ రాబిన్సన్ యొక్క మూలధన వృద్ధి గురించి చర్చ పెట్టుబడిదారీ గేమ్ యొక్క నియమాలకు ఆర్థికవృద్ధి వలె చాలా ముఖ్యమైన సమస్యను వదిలివేయాలనే మొత్తం ఆలోచనను అపఖ్యాతిపాలు చేసే సూక్ష్మ ప్రభావాన్ని కలిగి ఉన్నది. అదే విదంగా వ్యక్తి శ్రేయోవాదం వృద్ధి నమూనా, పెరుగుతున్న జనాభా అవసరాలకు మరియు సాంకేతికతను అభివృద్ధి చేసే అవకాశాలకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థ యొక్క స్థిరమైన వృద్ధిని సాధించే ప్రధానమైన పనిని ప్రైవేట్ వ్యవస్థాపకులకు అప్పగించడం ప్రమాదకం.

అందువలన వృద్ధి సిద్ధాంతానికి శ్రీమతి జోన్ రాబిన్సన్ యొక్క సహకారం, వ్యక్తి శ్రేయోవాదం మరియు పూర్తిగా స్వేచ్ఛా మార్కెట్ యొక్క విధానం స్థిరమైన లేదా స్థిరమైన ఆర్థిక వృద్ధిని నిర్ధారించదని స్పష్టంగా తెలియచేస్తుంది. ఆమె నమునాలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్థిరమైన వృద్ధికి మార్గం చూపడంలో చాలా సహాయకారిగా ఉండే వివిధ అంశాలు ఉన్నాయి.

అభివృద్ధి చెందుతున్న దేశాల గురించి వివాదస్పదమైన ఏకైక విషయం ఏమిటంటే, మూలధన సేకరణలో ప్రధాన అడ్డంకిగా జనాబా పెరుగుదల, జనాభా పెరుగుదల రేటు మూలధన నిర్మాణ రేటు కంటే చాలా ఎక్కువగా ఉండటంతో, ఈ దేశాలలో నిరుద్యోగాన్ని పెంచే ధోరణులను ప్రదర్శిస్తాయి. ఈ పరిస్థితి జోన్ రాబిన్సన్ కేసుకు అనుగుణంగా ఉంటుంది ఇందులో $\Delta N/W > \Delta K/K$ శ్రీమతి. జోన్ రాబిన్సన్ ఊహించిన విధంగా సంభావ్య వృద్ధి నిష్పత్తి, శ్రామికశక్తి వృద్ధి రేటు మరియు తలసరి ఉత్పత్తి ఆధరంగా నిర్ణయించబడితే స్థిరమైన వృద్ధి వైపు ప్రయాణం సులభతరం అవుతుంది. తద్వారా ప్రణాళికలు మరింత వాస్తవికంగా తయారు చేయబడతాయి, లక్ష్యాలను సాధించడానికి మరింత సమర్ధవంతంగా చేయబడతాయి.

**13.13. ముగింపు :**

శ్రీమతి. జోన్ రాబిన్సన్ యొక్క వృద్ధి నమూనా అనునది ఆర్థికవృద్ధికి ఒక సాధారణ నమూనా, ఇది స్వచ్ఛమైన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యొక్క పనిని ప్రతిబింబిస్తుంది. జోన్ రాబిన్సన్ 1956వ సంవత్సరంలో తన గ్రంథాన్ని ది అక్యుములేషన్ ఆప్ క్యాపిటల్‌లో వివరించింది. అక్యుములేషన్ ఆఫ్ క్యాపిటల్ (మూలధన సంచయనం) ఒక

కఠినమైన గ్రంథం. ఆ తరువాత ఆమే ఎస్సేస్ ఇన్ ది థియారి ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ ఇందులో సాధారణ స్థాయిని తగ్గించడానికి ప్రయత్నించింది. శ్రీమతి జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో జనాభా పెరుగుదల సమస్యను స్పష్టంగా పొందుపరచింది మరియు ఉత్పత్తి పెరుగుదల రేటుపై జనాభా ప్రభావాలను విశ్లేషిస్తుంది.

వృద్ధి సిద్ధాంతానికి శ్రీమతి. జోన్ రాజిన్సన్ యొక్క సహకారం వ్యక్తి శ్రేయోవాదం మరియు పూర్తిగా స్వేచ్ఛ మార్కెట్ యొక్క విధానం స్థిరమైన లేదా స్థిరమైన ఆర్థికవృద్ధిని నిర్ధారించడాని స్పష్టంగా తెలియచేస్తుంది. శ్రీమతి.జోన్ రాబిన్సన్ నమూనాలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్థిరమైన వృద్ధికి మార్గం చూపడంలో చాలా సహాయకారిగా ఉండే వివిధ అంశాలు ఉంటాయి. ముఖ్యంగా స్థిరమైన వృద్ధిని సాధించడానికి సమస్య యొక్క ముఖ్యాంశం జనాభా పెరుగుదల మరియు మూలధన సంచీతం అని స్పష్టంగా తెలియచేయడం జరిగింది. అభివృద్ధి చెందుతున్న దేశాల గురించి వివాదాస్పదమైన ఏకైక విషయం ఏమిటంటే, మూలధన సేకరణలో ప్రధాన అడ్డంకీగా జనాభా పెరుగుదల. జనాభా పెరుగుదల రేటు కంటే చాలా ఎక్కువగా ఉండటంతో, ఈ ఆర్థిక వ్యవస్థలు నిరుద్యోగాన్ని పెంచే ధోరణులను ప్రదర్శిస్తాయి. ఈ పరిస్థితి ఈ సిద్ధాంచానికి అనుగుణంగా ఉంటుంది. ఇక్కడ $\Delta N/N > \Delta K/K$ శ్రీమతి. రాబిన్సన్ ఊహించిన విధంగా సంభవ్యవృద్ధి నిష్పత్తి, శ్రామిక శక్తి వృద్ధిరేటు మరియు తలసరి ఉత్పత్తి ఆధారంగా నిర్ణయించబడితే స్థిరమైన వృద్ధి వైపు ప్రయాణం సులభతరం అవుతుంది. తద్వారా ప్రణాళికలు మరింత వాస్తవికంగా తయారు చేయబడతాయి మరియు కావలసిన లక్ష్యాలను సాధించడానికి మరింత సమర్థవంతంగా అమలు చేయబడతాయి.

**13.14. మాదిరి పరిక్షా ప్రశ్నలు :**

(I) వ్యాసరూప ప్రశ్నలు:-

1. జోన్ రాబిన్సన్ యొక్క వృద్ధి నమూనా గురించి విశ్లేషించండి?
2. జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా అనగానేమి? ప్రమేయాలను, లోపాలను వివరించండి?

(II) సంక్షిప్త వ్యాస ప్రశ్నలు:-

1. శ్రీమతి. జోన్ రాబిన్సన్ స్వర్ణయుగం అనగానేమి?
2. శ్రీమతి. జోన్ రాబిన్సన్ వృద్ధి నమూనా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏవిధంగా పనిచేస్తుంది?
3. శ్రీమతి. జోన్ రాబిన్సన్ స్వర్ణయుగం యొక్క వివిధ నమూనాలను వివరించండి?

**13.15. ఆచూకి గ్రంథాలు:-**

1. హార్కోర్ట్, జియోఫ్రి కోలిన్ (2006). పోస్ట్ - కినేషియన్ ఎకనామిక్స్ యొక్క నిర్మాణం. కేంబ్రిడ్జి యూనివర్సిటి ప్రెస్. P. 92.
2. సైత్, అశ్వని (2008). జోన్ రాబిన్సన్ మరియు భారత ప్రణాళిక: ఒక ఇబ్బందికరమైన సంబంధం. అభివృద్ధి మరియు మార్పు: 39(6): P.P 1115-1137.
3. లోకనాథన్, డి. (2018). ఎ హిస్టరి ఆఫ్ ఎకనామిక్ థాట్, 10వ ఎడిషన్ S. చాంద్ పబ్లిషింగ్ న్యూఢిల్లీ.
4. హంబర్గ్, డి. (1963). ఎస్సే ఇన్ ది థియారి ఆఫ్ ఎకనామిక్ గ్రోత్, లండన్. మాక్‌మిలన్ అండ్ కంపెని. లిమిటెడ్.
5. మిశ్రా, S.K. పూరి, V.K. ఆర్థికవృద్ధి మరియు ప్రణాళికలు.
6. కైయార్స్, టాడో (1979). జోన్ రాబిన్సన్ థియారి ఆఫ్ ఎకనామిక్ డవలప్‌మెంట్, లండన్: మాక్‌మిలన్ అండ్ కంపెని. లిమిటెడ్.

**డా. షేక్.అమీర్.**

పాఠం - 14

# బిగ్ పుష్ సిద్ధాంతము

లేదా

# రోసెన్ స్టీన్ రొడాన్ 'భారీ ప్రయత్న' సిద్ధాంతము

8.19 లక్ష్యం

ఈ పాఠ్యాంశమును చదువుట ద్వారా ఆచార్య పాల్. యస్. రొసెన్ స్టీన్ రొడాన్ (Prof Paul. N. Roseustein Rodan) అల్పాభివృద్ధి చెందిన దేశాలలో నెలకొని యున్న ఆర్థికాభివృద్ధి ఆటంకములను అధిగమించి వృద్ధి మార్గములో పయనించుటకు భారీ పెట్టుబడులతో కూడిన సమగ్ర విధానం అనగా ఆర్థిక వ్యవస్థ "భారీ పెట్టుబడి" అను సాధనముతో ముందుకు పోవాలి అని వివరించిన అంశాలను గురించి తెలుసుకుంటాము. ఈ పాఠ్య భాగం చదువుట వలన అవిభాజ్యతలు ఏర్పడతాయి. ఈ అవిభాజ్యతలను తొలగించుటకు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి అనగా భారీ వ్యయం అవసరం అవుతుంది. ఈ భాగం చదువుట వలన ఉత్పత్తి ఫలంలో ఏర్పడే అవిభాజ్యతలు, డిమాండ్ అనిభాజ్యతలు, పొదుపులో ఏర్పడే అవిభాజ్యతల గురించి తెలుసుకుంటారు.

విషయసూచిక :

14.1. ఉపోద్ఘాతం
14.2. అవిభాజ్యతలు
14.2.1. ఉత్పత్తి ఫలములో అవిభాజ్యతలు
14.2.2. డిమాండ్ అవిభాజ్యతలు
14.2.3. పొదుపు అవిభాజ్యతలు
14.2.4. మానసిక అవిభాజ్యతలు
14.3. విమర్శనాత్మక పరిశీలన
14.4 ముగింపు
14.5. ముఖ్యపదాలు
14.6. నమూనా ప్రశ్నలు
14.7. చదువదగిన గ్రంథాలు

14.1. ఉపోద్ఘాతం

భారీయత్న సిద్ధాంతమును ఆచార్య పాల్ యస్. రోసన్ స్టీన్ రొడాన్ ప్రతిపాదించారు. వెనుకబడిన దేశాలలో అభివృద్ధి ఆరోధాలను చిన్న పెట్టుబడి మొత్తాలు సరిపోవు. ఒక నిశ్చియ స్థితి కంటే తక్కువ పెట్టుబడి పెట్టినట్లన అది ఉపయోగంలేకపోగా పేదరిక విషవలయాన్ని చొలగించి శ్లాస్యుమైన ప్రగతిని భారీ పెట్టుబడి యత్నము ద్వారా సాధించవచ్చు. ఆర్థిక వ్యవస్థలో వృద్ధి మరియు ప్రగతి సాధించాలి. అంటే ఛేదించలేదు. ఈ అభివృద్ధి ప్రక్రియ స్థిరంగా మరియు అడ్డంకులు లేకుండా లేదు. ఇది విచ్చన్నత (Discontinuity) త్వరగా ముందుకుపోవు.. (jump) పెట్టుబడి (lump) అను అంశాలలో అభివృద్ధిని కూడి ఉన్నాయి. వెనుకబడిన దేశాలలో ఆర్థిక వ్యవస్థ దీర్ఘ కాలం వరకు స్థిరంగా ఉండుట వలన చిన్న మొత్తాలలో పెట్టుబడిఅభివృద్ధికి దోహదపడలేదు.

(Rodan) రొడాన్ తన సిద్ధాంతమును వివరించుటకు MIT Study ని తీసుకున్నారు (MIT - Mathew institute of Technology); రొడాన్ ప్రకారం ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక పథకాలు విజయవంతం కావాలంటే భారీ స్థాయి పెట్టుబడి అవసరం. ఈ సిద్ధాంతంను ఒక నైమానిక ఉదాహరణ ద్వారా వివరించారు. విమానం పైకెగిరి ఆకాశంలో తనస్థాయిని చేరుకునే వరకు కనీస వేగంతో భూమిపై పరుగెత్తాలి. (ground speed) అనే విదంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మార్గమును చేరుటకు ఒక భారీ పెట్టుబడి ప్రారంభంలో అవసరమవుతుంది. ఈ భారీ పెట్టుబడి విమానమునకు భూమి పైన కావలసిన వేగములాంటిదే.

వెనుకబడిన దేశాలలో ఆధునిక పరిశ్రమలలో పెట్టుబడి పెట్టుటకు పరిధి తక్కువగా ఉంది. ఎందుకనగా ఈ పరిశ్రమలలో పెట్టుబడి అనేది భారీగా ఉంది. ఆధునిక ఉత్పత్తి పద్ధతులు మరియు పంపిణీ పద్ధతులను అనుసరించినట్లైన లాభాలు ఎక్కువగా ఉంటాయి. ప్రవేటు వ్యక్తులు మరియు ప్రత్యేకంగా వ్యక్తులుగాని పెట్టుబడి పెట్టిన అది లాభదాయకం కాదు. నీరు అంతా కలసి పెట్టుబడి పెట్టినట్లైన లాభాలు పెరుగుతాయి. బెంజిమన్ హిగ్గిన్స్ ప్రకారం ఆగి ఉన్న కారు కదలాలి అంటే ఎక్కువ శక్తి (లేదా) 'భారీ ప్రయత్నం' మెల్లమెల్లగా పెంచిన కారు కదులుతుంది అని వివరించారు.

ఈ భారీయత్న సిద్ధాంతం బహిర్గత ఆదాలు అనే సాంప్రదాయ భావనకు ఆధునిక వివరణ. ఈ బహిర్గత ఆదాలను మొదట మార్షల్ (Marshall) వివరించారు. తర్వాత ఈ భావనను ఉత్పత్తి వివరణలోనే కాక అభివృద్ధి వివరణలో కూడా ఆధారంగా తీసుకున్నారు. ఈ విధంగా వివరించారు. రెండు పరిశ్రమలు A మరియు B ఉన్నది. ఆర్థిక వ్యవస్థలో ఉన్నట్లేన బహిర్గత ఆదాలను ఉదాహరణ ద్వారా -సాంకేతిక అవిభాత్యల సమస్య ఎదుర్కొనుటకు పరిశ్రమ విస్తరణ ప్రక్రియ చేపడుతుంది. ఈ A పరిశ్రమ కొన్ని అంతర్గత ఆదాలను కలిగి ఉంది. పరిశ్రమ ఉత్పత్తిని B పరిశ్రమలో ఉత్పత్తిలో ఉపయోగించే కారకంగా వాడిన A పరిశ్రమ యొక్క అంతర్గత ఆదాల లాభాలు B పరిశ్రమకు విత్తమైన బహిర్గత ఆదాలుగా లాభాలు సంభవిస్తాయి. B పరిశ్రమలో ఈ విధమైన లాభాలు A పరిశ్రమలో ఉన్న ఉత్పత్తి కారకాల ధర తక్కువగా ఉండుట వలన సంభవిస్తుంది. ఈ లాభాల వలన B పరిశ్రమలో పెట్టుబడి పెరిగి విస్తరణ జరుగుతుంది. ఈ విస్తరణ వలన B పరిశ్రమ A పరిశ్రమ ఉత్పత్తిని ఎక్కువ డిమాండ్ చేయుట వలన B లాభాలు పెరుగుతాయి మరియు A పరిశ్రమ కూడా B పరిశ్రమ డిమాండు అనుగుణంగా పెట్టుబడిని పెంచుట ద్వారా శ్రీ పరిశ్రమ కూడా విస్తరింపబడుతుంది. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధికి బహిర్గత ఆదాలు మరియు అవిభాజ్యము ముఖ్యమైన నిర్ణాయకాలు.

బహిర్గత ఆదాలలో తేడాలు అనేది నిశ్చల సిద్ధాంతమునకు మరియు వృద్ధి సిద్ధాంతమునకు మధ్య తేడాను వివరియటలో ప్రాముఖ్యమైనది. నిశ్చల సిద్ధాంతంలో పోల్చిన వృద్ధి సిద్ధాంతంలో బహిర్గత ఆదాలు తక్కువ ప్రాముఖ్యం కలిగి ఉన్నాయి.. బహిర్గత ఆదాలు ముఖ్యమైనవి ఎందుకనగా ఈ ఆదాలు మార్కెట్ను విస్తరించి అభివృద్ధి ప్రక్రియకు దోహదపడతాయి. వృద్ధి సిద్ధాంతంలో స్వభావ సిద్ధంగా అసంపూర్ణమైన పెట్టుబడి మార్కెట్ వలన, అసంపూర్ణ పరిజ్ఞానం వలన, నష్టభరుము విత్తములో లభించు లాభాలు, సమతౌల్య స్థితిని భంగ పరిచే సాంకేతిక బహిర్గత ఆదాల వలన బహిర్గత ఆదాలు సంవృద్ధిగా ఉన్నాయి. బహిర్గత ఆదాల వలన అవిభాజ్యతలు (లేదా) నిర్ధిష్టమైన అప్రయోజనం వలన అభివృద్ధి అవరోధాలు ఏర్పడతాయి. రోడాన్ ప్రకారం ఈ అవిభాజ్యతలను భారీ పెట్టుబడి అనగా భారీ యత్నం ద్వారా నివారించవచ్చు. మూడు రకాలైన అవిభాజ్యతలను రోడాన్ వివరించారు.

14.2. అవిభాజ్యతలు

1, ఉత్పత్తి ఫలంలో అవిభాజ్యతలు

2. డిమాండ్ అనిభాజ్యతలు

3. పొదుపు సప్లయిలో అవిభాజ్యతలు

14.2.1. ఉత్పత్తి ఫలంలో అవిభాజ్యతలు ఉత్పత్తి ప్రక్రియలో, ఉత్పత్తిలో ఉత్పాదకము(input) లో అవిభాజ్యతలను వివరించారు. ఈ అవిభాజ్యతలు పెరుగుతున్న ప్రతిఫలాలను ఇస్తాయి. ఈ పెరుగుతున్న ప్రతిఫలాల వలన ఉత్పత్తి, ఆదాయం మరియు ఉద్యోగిత పెరుగుతుంది. మూలధన ఉత్పత్తి నిష్పత్తి తగ్గుతుంది. మూలధన ఉత్పత్తి నిష్పత్తిని 4:1 నుండి 3:1 కి తగ్గించడానికి

పెరుగుతున్న ప్రతిఫల సూత్రం ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తుంది అని రొడాన్ వివరించారు. సాంఘీక వ్యవస్థాపన మూలధనము (Social overheard capital (SOC), అనేది ప్రాముఖ్యమైన ఉదాహరణ. సాంఘీక వ్యవస్థానప మూలధనంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి రవాణా, సమాచారం మరియు ప్రభుత్వ ప్రయోజన సేవలు Public Utility Service) భారీ పరిమాణంలో పెట్టుబడిని కలిగి ఉంటాయి. మొట్టమొదటగా ప్రారంభించాలి అంటే ప్రారంభ భారీ పెట్టుబడి అవసరం. ఈ ప్రక్రియ అభివృద్ధి చెందుతున్నప్పుడు మరియొక్క సామర్థ్యవంతమైన పెట్టుబడి పెట్టుట వలన, మెరుగైన పద్ధతిలో వనరులను ఉపయోగించుట వలన వ్యం తగ్గి లాభాలు పెరుగుతాయి. వెనుకబడిన దేశాలలో వివిధ రకాలైన ప్రభుత్వ (Utility) వలన ఈ పెట్టుబడి మొత్తంలో 30-40 శాతం ఉంటుంది. సాంఘీక వ్యవస్థామూలధనం సేవల వలన అపరోక్ష స్థితిలో ఉపయోగకరమైనది. కాని దీనికి ఫలకాలము ఎక్కువగా ఉంటుంది. (Long gestation period) సాంఘీక వ్యవస్థామూల ధనం కొరకు ఎక్కువ పరిమాణంలో పెట్టుబడి అవసరం కాబట్టి వెనుకబడిన దేశాలు వారి ఆదాయం నుండి పెట్టుబడి స్థాయి పెంచాలి. అవి తర్వాత గతిన ప్రతిఫలం ఇచ్చే ఉపయోగకరమైన పెట్టుబడిని పెట్టే వ్యవస్థకు ప్రాముఖ్యత ఇవ్వాలి.

సాంఘీక వ్యవస్థా మూలధనము వలన పెరిగే అవిభాజ్యతలకు సహాయపడే కారణాలు:

1. కాల వ్యవధిలో అవిభాజ్యతలు ప్రత్యక్ష ఉపయోగకరమైన పరిశ్రమలు స్థాపించినప్పటికి సాంఘీక వ్యవస్థా మూలధనం విభక్తమైనది.

2. మన్నికలో అవిభాజ్యతలు (సాంఘీక వ్యవస్థా మూలధనం ఫలకాలం ఎక్కువగా ఉండుట వలన తక్కువ మూలధనం లాభదాయకమైనది కాదు)

3. ఫలకాలం ఎక్కువగా ఉండుటచే ఏర్పడే అవిభాజ్యతలు (ఇతర రంగంలో పెట్టిన పెట్టుబడి సాంఘీక వ్యవస్థా మూలధనం పెట్టుబడి ఫలం వెనుకబడి ఉన్నది)

4. వివిధ ప్రజోపయోగ పరిశ్రమల మిశ్రమం కల్గి ఉంటుంది. (industry mix of public utilities)

సాంఘీక వ్యవస్థా మూలధనం తప్పక తర్వాతిగతిన అభివృద్ధి చేయాలి. వేరుగా ఉన్న సౌకర్యాలు లాభదాయకమైనవి కావు.

వెనుకబడిన దేశాలలో సరిపడినంత వ్యవస్థా మూలధనం లేకపోవుట వలన ఏర్పడిన అడ్డంకులును (అవరోధములను) తొలగించుటకు అవిభాజ్యతలు భారీ పెట్టుబడి అత్యావ్యశకతను తెలియజేస్తాయి. వెనుకబడిన దేశాలలో ప్రముఖమైన సమస్య పోషకార్థికాభివృద్ధి. ఈ అభివృద్ధి సాంఘిక వ్యవస్థా మూలధనం విస్తరణ, సృష్టి అవసరం. వీటి ద్వారా పెట్టుబడి స్థాయిని పెంచవచ్చు. ఈ విధమైన అవస్థాపన సదుపాయ కార్యక్రమాల విస్తరణ అభివృద్ధి ప్రారంభ దశలో ఎక్కువ సామర్థ్యంను సృష్టిస్తాయి. ఈ విధమైన రంగంలో పెట్టిన పెట్టుబడి మిగిలిన ఉత్పత్తి రంగాలలో పెట్టిన పెట్టుబడితో పోల్చిన వాటి ఫలకాలం ఎక్కువగా ఉంటుంది. ఈ విధమైన పెట్టుబడిని 'భారీ మూలధనం' (lumpiness capital) అంటారు. ఇది బహిర్గత ఆదాలను ఆర్థికాభివృద్ధికి అవసరమైన మార్గాన్ని కల్పిస్తుంది.

**14.2.2. డిమాండ్ అవిభాజ్యతలు** : రొసెన్ స్టీన్ రోడాన్, ఆచార్య రాగ్నార్ వర్క్స్ మార్కెట్ స్థాయిని పెంచుటకు డిమాండ్ అవిభాజ్యతల ప్రాముఖ్యాన్ని వివరించారు. ఇది మాన కోరికల వలన పెరిగే పూరక డిమాండ్ను వివరిస్తుంది. అభివృద్ధి పథులోకి పయనించే దేశాలలో ఒక రంగంపై ఆధారపడే రంగంతో ఒకేసారి అభివృద్ధి చెందే పరిశ్రమలు స్థాపించాలి. వెనుకుబడిన దేశాలతో మార్కెట్ స్థాయి చిన్నదిగాను, తలసరి ఆదాయం తక్కువగా ఉండుట వలన కొనుగోలు శక్తి తక్కువగా ఉంటుంది. అందుమూన అభివృద్ధికి అవరోధాలు ఏర్పడతాయి. మార్కెటు పరిమితంగా ఉండుట వలన ఒక్క పరిశ్రమ మాత్రమే ఉత్పత్తి ప్రక్రియలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనట్లైన అది సఫలీకృతం కాలేదు. పెట్టుబడిని ఒకే సమయంలో వివిధపరిశ్రమలలో పెట్టినట్లైనా నష్ట భయంను తగ్గించటమే కాకుండ ఉద్యోగిత మరియు ఆదాయం పెరుగుతుంది. స్థిర పారంపర్య వృద్ధికి డిమాండ్ అవిభాజ్యతలు మార్గమును సుగమనం చేస్తుంది. జాతీయ ఆదాయం పెరుగుతుంది. రొడాన్ తన సిద్ధాంతాన్ని షూ

పరిశ్రమను ఉదాహరణ తీసుకొని వివరించారు. డిమాండ్ అవిభాజ్యతలకు రొడాన్ ప్రకారం ఒక పరిశ్రమలో పెట్టే పెట్టుబడి వలన నష్ట భయం ఉంటుంది. కాని అదే పెట్టుబడిని చాలా పరిశ్రమలలో స్థాపించినట్లైన పరస్పర ఆధారభూతి పరిశ్రమలు అవసరము. (interdependants indusrys) అంతర్జాతీయ వ్యాపారం లేనప్పుడు ఒక పరిశ్రమ 100 ప్రచ్ఛన్న నిరుద్యోగులను కలిగి ఉంది. అదనంగా వచ్చిన ఆదాయంలో ఈ శ్రామికులు షూస్ కొనుగోలు చేసిన పరిశ్రమలో 90% ఉత్పత్తి కొనుగోలు అవుతుంది. ఈ పరిశ్రమకు మార్కెట్ సౌకర్యం కలిగి విస్తరిస్తుంది. కాని ఇది వాస్తవికంగా సాధ్యం కాదు అని రొడాన్సవివరించారు. ఎందుకంటే 100 క్రొత్త శ్రామికులు అదనపు ఆదాయాన్ని షూస్ కొనుగోలుకు ఉపయోగించరు. అందువలన పరిశ్రమ డిమాండ్ కొరతను ఎదుర్కొంటుంది. ఒక పరిశ్రమలో పెట్టుబడి పెట్టకుండా 100 వివిధ పరిశ్రమలలో పెట్టే 10,000 మంది శ్రామికులను ఉపయోగించిన మొత్తం కొనుగోలు శక్తి మరియు మార్కెట్ కూడా విస్తరిస్తుంది. వివిధ పరిశ్రమలలో శ్రామికులు వివిధ రకాలైన వస్తువులు ఉత్పత్తి చేసినట్లైన ఒకరి వస్తువులు ఇంకొకరు కొనుగోలు చేయుట వలన అన్ని వస్తువులకు మార్కెట్ లభించి మార్కెట్ వ్యవస్థ విస్తరిస్తుంది. క్రొత్తగా ఉద్యోగిత పొందిన శ్రామికులు వారి వేతనాలు నుండి ఖర్చు చేస్తారు కాబట్టిఈ పరిశ్రమలు వేతన వస్తువులను మాత్రమే ఉత్పత్తి చేస్తాయి. ఈ పూరక పరిశ్రమ వ్యవస్థలో మార్కెట్ నష్ట భయం తగ్గి పెట్టుబడి పెంచే ఉత్తేజకములును పెరుగుతాయి. వెనుకబడిన దేశాలలో భారీ ప్రయత్నం ద్వారా ఆర్థిక అభివృద్ధి ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ పరిశ్రమలో ఎక్కువ పరిమాణంలో పెట్టుబడి వలన వివిధ రకాలైన వినియోగ వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. అదనపుగా ఉద్యోగిత పొందిన శ్రామికులు వారి ఆదాయాన్ని ఈ వస్తువులు ప్రభుత్వ జోక్యంతో నిర్ణయం తీసుకున్న అభివృద్ధి సాధ్యమవుతుంది.




x అక్షంపైన ఉత్పత్తిని y అక్షంపైన ధర / వ్యయంను సూచించటం జరిగింది.MR సమానమైనప్పుడు సమతౌల్యం ఏర్పడుతుంది. పెట్టుబడిని ఒక పరిశ్రమలో పెట్టినట్లైన మొత్తం ఉత్పత్తి OM ధర OB లేదా PM వ్యయం CM CM OA.

మొత్తం ఆదాయం = OB PM

మొత్తం వ్యయం = OA CM

నికర నష్టము = AB CP (OA CM - OB PM)

నికర నష్టము అనేది డిమాండ్ కొరత వలన ఏర్పడుతుంది.

పెట్టుబడిని ఒక పరిశ్రమలో కాక అనేక పరస్పర పరిశ్రమలలో ఏక కాలంలో పెట్టిన డిమాండ్ పెరుగుతుంది. పెరిగిన

డిమాండు $AR_2$, రేఖ ద్వారా చూపించటం జరిగింది. పరిశ్రమలన్నింటిలో మొత్తం ఉత్పత్తి $OM_1$

మొత్తం ఆదాయం = $OF\ P_1\ M_1$

మొత్తం వ్యయం = $OGC_1\ M$,

నికర లాభం = $GFP_1\ C_1$ (or - $p_1\ m_1$ - $OGC_1\ M_1$)

ఆర్థిక వ్యవస్థలో కనీస డిమాండ్ కూడా లేనప్పుడు ఉద్యోగిత ఉత్పత్తి తగ్గుతుంది. ఈ పరిస్థితిని తప్పించుటకు కనీస పెట్టుబడి అవసరము అని రొడాన్ వివరించారు.

**14.2.3. పొదుపు సప్లయిలో అవిభాజ్యతలు :** పొదుపు యొక్క ఎక్కువ ఆదాయ వ్యాకోచత్వము కలిగిన అవిభాజ్యతలు. పూరక పరిశ్రమలకు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి అవసరం కాబట్టి పొదుపు పరిమాణం ఎక్కువగా ఉండుట అవసరం. వెనుకబడిన దేశాలలో ఆదాయం తక్కువ కాబట్టి పొదుపు కూడా తక్కువ స్థాయిలో ఉంది. పొదుపును సృష్టించుట ద్వారా ఆదాయ, వ్యయాల మధ్య తేడాను తగ్గించవచ్చు. ఎప్పుడైతే ఉపాంత పొదుపు రేటు (Marginal rate of saves) సగటు పొదుపు రేటు (Average rate of service) కంటే ఎక్కువగా ఉంటుందో అప్పుడు పొదుపు పెరిగి పెట్టుబడి పెరుగుతుంది. జాతీయ ఆదాయం మరియు దేశీయ పొదుపు మధ్య విచ్ఛిన్నత సంబంధం కలిగి ఉన్నాయి. ఒక నిశ్చయ స్థాయి కంటే తక్కువ స్థాయిలో జాతీయ ఆదాయం ఉన్నట్లైన స్వదేశీ పొదుపు ఉండదు. కనీస స్థాయి కంటే ఎక్కువ స్థాయిలో జాతీయ ఆదాయం ఉన్న స్వదేశీ పొదుపు ఎక్కువగా ఉండాలి. ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథంలో పయనించాలి. అంటే ఆదాయం మరియు పొదుపు కూడా పెరగాలి. వెనుకబడిన దేశాలలో పెరిగిన ఆదాయమునకు అనుగుణంగా పెట్టుబడి కూడా భారీ మొత్తంలో ఉండాలి. ఈ భారీ పెట్టుబడి పెరిగిన ఆదాయంలో, పెరిగిన ఉపాంత పొదుపు గేటుతో వెనుకబడిన దేశాలలో పేదరిక విషవలయాన్ని ఛేదించుచవచ్చు అని రొడాన్ వివరించారు.

**14.2.4. మానసిక అవిభాజ్యతలు** (Psychological Indivisibilitics) : రొడాన్ మానసిక అవిభాజ్యతలను గురించి కూడా వివరించారు. నీటి ప్రభావం వృద్ధిపైన ఉండదు. అంతేకాక అభివృద్ధిని ఉత్తేజపరచే ఆధునిక వాతావరణంను కూడా కల్పించలేదు. రొడాన్ ప్రకారం భారీ పెట్టుబడుల వలన ఉత్పన్నమయ్యే "ఆర్థికాభివృద్ధి వాతావరణము" అల్పాభివృద్ధి దేశములలో అలుకొనియున్న ఆర్థికాభివృద్ధిని ఆటంకపరిచే మానసిక అంశములను కూడా మారుస్తుంది. పెట్టుబడి ఆసక్తిని కల్పిస్తుంది.

వెనుకబడిన దేశాలు ఈ సిద్ధాంతమును అమలుపరచాలి. అంటే మూడు రంగంలలో సమతౌల్యం కలిగి ఉండాలి.

1. సాంఘీక వ్యవస్థ మూలధనం, ప్రత్యక్ష ఉత్పాదకత కార్యకలాపాల మధ్య సమతౌల్యం
2. వినియోగంలో వస్తు పరిశ్రమను, ఉత్పత్తిదారుని వస్తు పరిశ్రమ మధ్య సమతౌల్యం
3. వినియోగ వస్తు రంగంలో ప్రాచ్య (Oriental) (Verticle) మధ్య సమతౌల్యం

ఈ భారీ యత్న పెట్టుబడి విదేశీ పెట్టుబడి లేకుండా అమలుచేయాలి. విదేశీ పెట్టుబడిలో పరిశ్రమలు పెట్టిన అనేక సమస్య ఎదుర్కొవలసి ఉంటుంది కాబట్టి రొడాన్ ప్రకారం అభివృద్ధి భారీ మొత్తంలో విదేశీ పెట్టుబడి వలన సాధించవచ్చు అని వివరించారు. కానీ ఈ సిద్ధాంతం లోపభూయిష్టమైనది, విసుర్శలకు గురి అయినది.

**14.3. విమర్శనాత్మక**

రొడాన్ సిద్ధాంతం సాంప్రదాయ సిద్ధాంతం కంటే మెరుగైనప్పటికీ విమర్శలకు లోనయినది. ఆర్థిక వేత్తలు (Hla Myient) లు మింట్ (H.S. Elies) హెచ్.యస్ ఎల్లీస్ (Jacob viner) జాకబ్ విన్నర్ ఈ సిద్ధాంతము సమస్యలకు పరిష్కరించక మరిన్ని సమస్యలను సృష్టిస్తుంది అని విమర్శించారు.

1. (E. Gudin) ఇ. గూడిన్ ప్రకారం ఈ సిద్ధాంతం వనరుల లభ్యత పరిమాణం పరిమితంగా ఉంటుంది. మూలధనం,

నైపుణ్యం గల శ్రామికులు, ఆధునిక ఉద్యమితము సామర్థ్యం, శక్తి కొరతగా ఉండుట వలన వెనుకబడిన దేశాలు భారీ యత్న సిద్ధాంతము అమలుపరచలేము. గూడిన్ ప్రకారం వెనుకబడిన దేశాలు మూలధన కొరత వలనే కాక మిగిలిన కారకాల కొరత వలన వెనుకబడి ఉన్నాయి. ఈ దేశాలలో పొదుపు స్థాయి కూడా తక్కువగా ఉండుట వలన వవరుల గమనంనకు విత్త అవసరము తక్కువగా ఉండుట వలన భారీ యత్నం అసాధ్యం.

2. వెనుకబడిన దేశాలు భారీ యత్న సిద్ధాంతంను అమలు చేయనప్పటికీ వివిధ వినియోగ వస్తు పరిశ్రమలు, మూలధన వస్తువులు, సాంఘిక అవస్థా మూలధనం పరిశ్రమలలో పెట్టుబడి కలిగి ఉంటుంది. వీటి పలకారం చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రక్రియలో డిమాండ్ పెరుగుదల వేగవంతంగాను, సప్లయి పెరుగుదల నెమ్మదిగాను ఉంటుంది. ఈ సప్లయి డిమాండ్ మధ్య తేడాల వలన ధరలు పెరుగుతాయి. అందువలన ద్రవ్యోల్బణము ఏర్పడుతుంది. ఫలకాలపరిమితి తక్కువగా ఉన్నట్లైన ద్రవ్యోల్బణంను తొలగించవచ్చు. కాని వెనుకబడిన దేశాలలో సాంఘిక అవస్థాపనలకు సరియైన విత్తము లేకపోవుట వలన ఫలకాలం ఎక్కువగా ఉండుట వలన ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

3. లా మింట్ (Hla Myient) ప్రకారం భారీయత్న సిద్ధాంతంలో వివిధ అభివృద్ధి (Coodinal) చాలా కష్టం. అభివృద్ధి చెందిన దేశాలలో సమర్థవంతమైన పరిపాలన ఉన్నప్పటికీ సమాన స్థాయి సమస్యలు ఒక్కొక్కసారి తుత్తుతాయి. అభివృద్ధి చెందుతున్న లేదా వెనుకబడిన దేశాల అభివృద్ధి ప్రణాళికల అమలులో చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

4. భారీ యత్న సిద్ధాంతము వ్యవసాయ రంగలను నిర్లక్ష్యం చేసినది. భారీయత్న సిద్ధాంతం పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇచ్చినది. ఈ సిద్ధాంతం ప్రకారం మూలధన వస్తు పరిశ్రమలు, వినియోగ వస్తు పరిశ్రమలు, సాంఘిక అవస్థాప మూలధనం పరిశ్రమలలో ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టాలి అని రొడాన్ వివరించారు. ఈ వివరణలో వ్యవసాయరంగంను విస్మరించారు. వెనుకబడిన దేశాలలో వ్యవసాయరంగం అతి ప్రాధాన్యతమైనది. ఈ దేశాలలో వ్యవసాయరంగాన్ని విస్మరించినట్లైన మొత్తం ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధిని నిస్మరించినట్లే, వ్యవసాయరంగం ఉత్పత్తి తగ్గినట్లైన పారిశ్రామిక రంగం నిర్మాణం కూడా అభివృద్ధి జరగదు. ఎందుకంటే దీర్ఘకాలంలో వ్యవసాయరంగం ఉత్పాదకతలు పారిశ్రామిక రంగంలో ఉత్పత్తిలో ఉపయోగపడుటవలన పారిశ్రామిక రంగంలో ఉన్న శ్రామికులు ఆహార అవసరములు కొరకు వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంటాయి. కావున వ్యవసాయ రంగమును నిర్లక్ష్యం చేయుట వలన మార్కెట్ పారిశ్రామిక రంగం కూడా అభివృద్ధిలో వెనుకబడి పోతుంది.

5. బహిర్గత ఆదాలు పరిమిత పరిధి కలిగి ఉంటాయి. రొడాన్ ప్రకారం ఏకకాలంలో పరిశ్రమలో పెట్టుబడి పెట్టినట్లైన అంతర్గత ఆదాలు నైపుణ్యం గల శ్రామికుల ఉండుట వలన అంతర్గత ఆదాలు వ్యవస్థలో సృష్టించబడతాయి. కాని ఆచార్య విన్నర్ మరియు ఎల్లిస్ ప్రకారం అంతర్గత ఆదాలు ఉత్పత్తిని పెంచకపోగా వ్యయంను తగ్గిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి విస్తరణ అనేవి వ్యయం కంటే ప్రాముఖ్యమైనది. ఈ వ్యవస్థలో స్వదేశీ పెట్టుబడి కొరతగా ఉంటుంది. కాబట్టి బహిర్గత నష్టాలు (extenad diseconomius) సంభవించడానికి అవకాశం ఉంది.

6. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో సమస్యలు సంభవిస్తాయి అనే విషయాన్ని భారీ యత్న సిద్ధాంతమును దేశాలలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ప్రవేటు మరియు ప్రభుత్వ రంగం రెండు రంగంలు కలిగి ఉన్నాయి. ఇవి పూరకాలు అయితే అభివృద్ధి 'నిరోధకాలు ఎదురవుతాయి. సమస్య ఈ దేశాలలో ప్రభలమైనప్పుడు ఒక దానికొకటి పోటీగా ఉంటాయి. పోటీ అనేది ప్రభుత్వం. సొంత పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టినట్లైన పోటీ ఏర్పడుతుంది. దీని వలన రెండు రంగాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలవుతుంది అని H. Myint (మింట్) విమర్శించారు.

7. సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యతను విస్మయించారు. సెల్సో ఫర్తాడో (Celso Furtado) ప్రకారం సంచయమునకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి సాంకేతిక పరిజ్ఞానము విస్మయించారు. ప్రస్తుతము అభివృద్ధి మూలధన సంచయనం తక్కువగాను, సాంకేతిక పరిజ్ఞానము వలన ఎక్కువగా సంభవిస్తుంది అని విమర్శించారు.

8. ఎగుమతి మరియు దిగుమతులలో పెట్టుబడి ద్వారా ఆదాలను విస్మరించుట భారీ యత్న సిద్ధాంతం ప్రకారం భారీ పెట్టుబడి వలన బహిర్గత ఆదాలు ఏర్పడతాయి. జాకబ్ విన్నర్(Jacob viner) ప్రకారం వెనుకబడిన దేశాలు స్వదేశీ పెట్టుబడితో

పోల్చిన విదేశీ వ్యాపారం ద్వారా గరిష్ఠ ఆదాలు వస్తాయి అని గ్రహించాలి. వాస్తవికంగా క్రొత్తగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎగుమతులు కొరకు పెట్టుబడి పెడతాయి. ఉపాంత దిగుమతి ప్రత్యాన్మాయీకరణ మొత్తం పెట్టుబడిని ఎక్కువ భాగం కలిగి ఉంటాయి.

9. రొడాన్ అవిభాజ్యతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు అని విమర్శించారు. భారీయత్న సిద్ధాంతంలో సప్లయి మరియు డిమాండ్ అవిభాజ్యతల సమస్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు అని (celso Furtado) (సెల్సోఫర్తాడో) విమర్శించారు.

10, అంతర్జాతీయ వ్యాపారము పాత్రను విస్మరించారు. రొడాన్ ప్రకారం అంతర్జాతీయ వ్యాపారం వలన బహిర్గత ఆదాలు ఏర్పడి అభివృద్ధికి దోహదపడుతుంది.viner (విన్నర్) Ellies (విల్లిస్) ప్రకారం కార్యకలాపాలను విస్మయించే అవకాశం వలన న్యాయబద్ధతను కోల్పోవుట వలన భారీయత్న సిద్ధాంతం అంతర్జాతీయ వ్యాపారం పాత్రను వివరించలేదు.

11. సంస్థాగత మరియు పరిపాలనా సమస్యలు. భారీయత్న సిద్ధాంతము ప్రభుత్వ జోక్యం లేదా రాజ్యం మార్గదర్శకంలో, నియంత్రణ లేకుండా అమలు చేయలేము. వెనుకబడిన దేశాలలో పరిపాలన అసమర్థత, అనుబంధా రాహిత్యం మరియు సమస్యలకు సరిగ్గా పరిష్కరించలేక పోవుట వలన మరియు ఈ దేశాలలో గణాంక పరిజ్ఞాన కొరత, సాంకేతిక పరిజ్ఞాన కొరత, శిక్షణ సరిగా లేకపోవుట, వివిధ శాఖల మధ్య పరస్పర అవగాహన లేకపోవుట వలన భారీయత్న సఫలీకృతం కాలేదు.

12. తక్కువ పెట్టుబడిలో ఉత్పత్తి ఎక్కువ స్థాయిలో పెరుగుదల J.H. Adler (ఎడ్లర్) ప్రకారం ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో ప్రారంభదశలో అభివృద్ధి అనేది తక్కువ మూలధన ఉత్పత్తి నిష్పత్తిలో ఎక్కువ ఉత్పాదిత వలన సంభవించింది. కాబట్టి రొడాన్ సిద్ధాంతం సంగ్రహమైనది కాదు అని విమర్శించారు.

13. H. Myint (మింట్) ప్రకారం వెనుకబడిన దేశాల ప్రభుత్వాలు పథకాలు, ప్రణాళికలను అమలుచేయుటలో ఎదుర్కొంటున్నారు. ఇది ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన అవరోధము.

14. Ellies (ఎల్లిస్) ప్రకారం భారీయత్న సిద్ధాంతం పెట్టుబడి మాత్రమే ప్రాముఖ్యం ఇచ్చి మిగిలిన అభివృద్ధి కారకాలను విస్మయించారు. అభివృద్ధికి పెట్టుబడి మాత్రమే కాకుండా సామర్థ్య నిజాయితీ పరిపాలన, ద్రవ్యోల్బణ నియంత్రణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, సాంకేతిక అభివృద్ధి, మానవ సంపద, నిర్మాణాత్మక మార్పులపై కూడా ఆధారపడి ఉంటుంది. భారీయత్న సిద్ధాంతం విదేశంలో, స్వదేశంలో కూడా అనుకూలమైన వాతావరణం కలిగి ఉండాలి.

15. ఆచార్య Hagen (హెగెన్) భారీయత్న సిద్ధాంతము చారిత్రాత్మికమైన ఆధారంలో రుజువు కాలేదు అని విమర్శించారు. Furtado (పోర్టాడో) కూడా ఈ సిద్ధాంతము చారిత్రాత్మకంగా రుజువు కాలేదు అని విమర్శిస్తు (Boliva) (బొలివియా) దేశంలో సాంఘీక అవస్థాపన సదుపాయములు కొరకు భారీ పెట్టుబడి పెట్టినప్పటికీ తలసరి ఆదాయం స్థాయి తక్కువ గాను మరియు ఆర్థిక స్థితి నిశ్చలంగా ఉంది అని విమర్శించారు.

**14.4. ముగింపు**

విమర్శలకు లోనయినప్పటికీ భారీయత్న సిద్ధాంతం యొక్క ఉపయోగమును విస్మరించలేము. ఈ సిద్ధాంతం వెనుకబడిన దేశాలలో - స్వయం పారమ్య సాధించుటకు అవసరమైన కృషిని గుర్తించి వివరిస్తుంది. ప్రతి వెనుకబడిన దేశం తక్కువ కాల పరిమితిలో భారీ యత్న సిద్ధాంతం ద్వారా స్వయం పారమ్య వృద్ధిని సాధించుటకు, తీవ్ర సమస్యలను పరిష్కరించి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నాయి. మిర్దాల్ ప్రకారం ప్రణాళికలు సక్రమంగా అమలు చేయాలి అంటే భారీయత్న పెట్టుబడి అవసరమే కాని ఈ సిద్ధాంతం ఆర్థిక కారణాలకే పరిమితం సాంఘిడా సాంఘిక ఆర్థిక వ్యవస్థలో మార్పును తీసుకువస్తుంది.

**14.5. ముఖ్య పదాలు**

| | | |
|---|---|---|
| Big push | : | భారీయత్న |
| Indivisibilities | : | అవిభాజ్యతలు |
| Discontinuous | : | విచ్ఛిన్నత |
| Social overhead capital | : | సాంఘిక వ్యవస్థాపన మూలధనం |
| Capital output ratio | : | మూలధన ఉత్పత్తి నిష్పత్తి |
| Public utility service | : | ప్రజా ఉపయోగ సేవలు |
| Long gestation period | : | దీర్ఘకాలం |
| Input | : | ఉత్పాదకతలు |
| Output | : | ఉత్పాదితము. |
| Obstiacles | : | అవరోధాలు |
| Steady growth | : | స్థిరపారం పర్య వృద్ధి |
| Interdependent industries | : | పరస్పర ఆధారభూత పరిశ్రమలు |
| Disguised unemployment | : | ప్రచ్ఛన్న నిరుద్యోగిత |
| External dis economics | : | బహిర్గత నష్టాలు |
| Self sustained growth | : | స్వయం సౌరమ్య వృద్ధి |

**14.6. నమూనా ప్రశ్నలు :**

1. భారీయత్న సిద్ధాంతమును విమర్శనాత్మకంగా వివరింపుము
2. రొసెన్ స్టీన్ రొడాన్ ఆర్థిక వృద్ధి సిద్ధాంతమును విమర్శనాత్మకంగా పరిశీలింపును
3. రొసెన్ స్టీన్ రొడాన్ వివరించిన 'భారీ ప్రయత్న' సిద్ధాంతమును వివరించుము

**14.7. చదువదగిన గ్రంథాలు**

(1) Gerald. M. Meier: Leading issues in Economic Development, Oxford University Press
(2) Benjamin Higgins Economic Development problems, principles & polices,universal book stall
(3) Suman. K. Mukherjee : Text Book of Economic Development, Orient long man
(4) B.N. Ghosh & Rame Ghosh: Economic growth, Development and plannig, Deep & Deep Publication
(5) R.K. Lekhi The Economics of Development and planning, Kalyani publishers
(6) M.L.. Jhengan The Economics of Development and Planning, Vrinda Publication (P) ltd.

పాఠం - 15

# సంతులిత, అసంతులిత సిద్ధాంతాలు

15.0. లక్ష్యం:

ఈ పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

1) సంతులిత వృద్ధి సిద్ధాంతం, పరిమితులు

2) అసంతులిత వృద్ధి సిద్ధాంతం, పరిమితులు

3) సంతులిత, అసంతులిత వృద్ధి సిద్ధాంతాల మధ్య సారూప్యం, తేడాలు

విషయసూచిక :


15.1. 'పరిచయం

15.2.2. సంతులిత వృద్ధి సిద్ధాంతం.

15.3. బహిర్గత ఆదాలు

15.4. ఉత్పత్తి కారకాల సరఫరాలో ప్రతిబంధకాలు

15.5. మూలధన సంచయనం

15.6. లూయిస్ అభిప్రాయం

15.7. విమర్శ

15.8. అసంతులిత వృద్ధి సిద్ధాంతం - హర్షమాన్ అభిప్రాయాలు పరిచయం

15.9. బహిర్గత ఆదాలు

15.10. సామాజిక వసతుల కల్పనకై పెట్టుబడులు

15.11. ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రములలో పెట్టుబడులు

15.12. SOC, DPA ల మధ్య సంబంధం

15.13. ముందు, వెనుక అనుబంధాలు

15.14. విమర్శ

15.15. పంతులిత, అసంతులిత సిద్ధాంతాల మధ్య సారూప్యం, తేడాలు

15.16. ముగింపు

15.17. స్వయం సమీక్షా ప్రశ్నలు

15.18. చదువదగిన గ్రంథాలు


**15.1. పరిచయం**

అభివృద్ధి చెందుతున్న దేశాలకు వనరులు ఎప్పుడూ పరిమితంగానే ఉంటాయి. పరిమితమైన వనరులతో శీఘ్ర గతిన అభివృద్ధి సాధించడానికి సరియైన వ్యూహం కావాలి. సత్వర అభివృద్ధి సాధనకు అనుసరించవలసని వ్యూహం గురించి వివిధ ఆర్థిక నిపుణులు వివిధ రకాలుగా సిద్ధాంతీకరించారు. ఈ సిద్ధాంతాలలో క్రిటికల్ మినిమమ్ ధియరీ, బిగ్ పుష్, సంతులిత, అసంతులిత సిద్ధాంతాలు ముఖ్యమైనవి. సంతులిత అసంతులిత సిద్ధాంతాలను గూర్చి వివరించడం, విశ్లేషించడం ఈపాఠ్యాంశ లక్ష్యం.

అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలకు వనరులు, సామర్థ్యాలు, నైపుణ్యాలు పరిమితంగా ఉంటాయి. ఆధునిక, సాంకేతిక

పరిజ్ఞానం. ఉండదు. అలాంటి పరిస్థితులలో ఉన్న వనరులను ఏయే రంగాల అభివృద్ధి కోసం వినియోగించాలి అన్నది కీలకమైన అంశం. కొందరు అన్ని రంగాలను ఒకేసారి అభివృద్ధి పరచాలి అని అంటే, మరికొందరు కొన్ని రంగాలనే, కొన్ని కీలకమైన పరిశ్రమలనో ఎంచుకొని, వాటిని ముందుగా అభివృద్ధి పరచాలని అభిప్రాయ పడ్డారు. అన్ని రంగాలను లేక పరస్పరాధారిత పరిశ్రమలను ఒకేసారి అభివృద్ధి పరచడం సమతుల్య అభివృద్ధి వ్యూహమని చెప్పవచ్చు. కాని ఎంచుకొన్న కొన్నిరంగాలనో, కొన్ని కీలకమైన పరిశ్రమలనో ముందుగా అభివృద్ధి పరచడం, కావాలని అసంతులితను పెంపొందించడం తద్వారా వెనుకబడిన రంగాలలో ప్రైవేటు పెట్టుబడులకు ప్రేరణను కల్గించడం అసంతులిత అభివృద్ధి వ్యూహమని చెప్పవచ్చు. సంతులితవృద్ధి సిద్ధాంత కర్తలలో రోజేన్స్టిన్ రోడాన్, రాగ్నార్ నర్క్సే, ఆర్థర్ లేవిస్, ముఖ్యులు, అసంతులిత సిద్ధాంత కర్తలలో హెచ్. డబ్ల్యు సింగర్, హర్షమాన్, ముఖ్యులు.

### 15.2. సంతులిత వృద్ధి సిద్ధాంతం

1943 వ సంవత్సరంలోనే సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని గురించి చర్చించిన వారిలో రోజేన్స్టిన్ రోడాన్ ఆద్యుడు. పెట్టుబడులు పెట్టడానికి రెండు సూత్రాలను ఆయన వివరించారు. మొదటిది సామాజిక ఉపాంత ఉత్పాదకత (Social Marginal Productivity) రెండవది ప్రైవేటు ఉపాంత ఉత్పాదకత (Private Marginal Productivity). సామాజిక ఉపాంత ఉత్పాదకత అంటే పెట్టుబడులు పెట్టినందున సమాజానికంతటికీ కలిగే ఉపాంత ప్రయోజనం. ప్రైవేటు ఉపాంత ఉత్పాదకత అంటే పెట్టుబడిదారులకు కలిగే ఉపాంత ప్రయోజనం. పెట్టుబడులకు సంబంధించి ఇవి వేరు వేరుగా ఉంటాయి. నీ పెట్టుబిదారుడూ కూడా మొదటి దానిని పరిగణనలోకి తీసుకుని పెట్టుబడులు పెట్టడు. కాని సామాజిక ఉపాంత ఉత్పాదకత ఆధారంగా అనేక పరిశ్రమలను ఒకేసారి అభివృద్ధి పరచినట్లయితే అభివృద్ధి రేటు ఎక్కువగా ఉంటుందని రోడౌన్ పేర్కొన్నాడు. వివిధ పరిశ్రమలన్నీ పరస్పర ఆధారితమైనవి కనుక వీటన్నిటినీ వాటి వాటి సామాజిక ఉపాంత ఉత్పాదకతల ఆధారంగా ఒకేసారగా అభివృద్ధి పరచినట్లయితే అభివృద్ధి ప్రక్రియ వేగవంతమవుతుందని రోడాన్ వేగనంతమవుతుందని విశదీకరించాడు.

నర్క్సే సిద్ధాంతము : నర్సే ప్రకారము అభివృద్ధి చెందుతున్న దేశాలు పేదరికపు విషవలయంలో చిక్కుకున్నాయి. ఈ విషవలయాలు సప్లై వైపు, డిమాండు వైపు కూడా పని చేస్తాయి.

సప్లై దిశలో విషవలయం



డిమాండు దిశలో విష వలయం




అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెట్టుబడులకు ప్రేరణ (Inducement to invest) పరిమితంగా ఉంటుంది. ఇందుకు కారణం వస్తు సేవలకుండే డిమాండు పరిమితంగా ఉండడం, డిమాండు అనేది ఆదాయం మీద లేక కొనుగోలు శక్తి మీద ఆధారపడి ఉంటుంది. ఆదాయ ఉత్పాదకత మీద ఆధారపడుతుంది. ఉత్పాదకత మూలధనం మీద ఆధారపడుతుంది. మూలధనంతో యంత్రాలు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చుకొని ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఈ కారణంగా మూలధనం తక్కువగా ఉంటే ఉత్పాదకత కూడా తక్కువగా ఉంటుంది. మార్కెట్ చిన్నదిగా ఉంటే లేక డిమాండు తగినంతగా లేకపోయినపుడు పెట్టుబడులు పెట్టడానికి తగిన ప్రేరణ ఉండదు. మూలధన తగినంతగా పెరగదు. దానితో ఉత్పాదకత, ఆదాయాలు, డిమాండు పెరగవు, ఇది స్థూలంగా పేదరిక విషవలయాలు యొక్క స్వరూపం. ఈ విషవలయాన్ని చేధించడం ద్వారానే అభివృద్ధి సాధించడం సాధ్యమవుతుందని సర్క్సే సిద్ధాంతీకరించాడు. అందుకు సంతులిత వృద్ధి వ్యూహమే సరియైనదని ఆయన భావించాడు.

సర్క్సే మహాశయుడు సంతులిత వృద్ధి వ్యూహాన్ని గురించి తన గ్రంథం Problems of Capital Formation in under developed countries లో చాలా విపులంగా చర్చించాడు. అనేక పరిశ్రమలను ఒకే సారిగా అభివృద్ధి చేయడం ద్వారా పేదరిక విషవలయం నుండి అభివృద్ధి చెందుతున్న దేశాలను బయట పడవేయవచ్చునని ఆయన భావించాడు. వివిధ వినియోగ వస్తు పరిశ్రమల మధ్య, మూలధన వస్తు పరిశ్రమలమధ్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల మధ్య, దేశీయ, దిగుమతి ఎగుమతి రంగాల మధ్య, సంతులితాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుబడులు పెట్టాలి. అలా చేసినపుడు అనేక మందికి భిన్నమయిన వివిధ పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వారి ఆదాయాలు పెరిగి ఒక పరిశ్రమ ఉత్పత్తులు మరొక పరిశ్రమకు లేదా ఒక రంగం యొక్క ఉత్పత్తి మరియొక్క రంగంలో వినిమయ వస్తువులు గానో, ముడి పదార్థాలుగానో ఉపయోగపడతాయి. దానితో సమిష్టి డిమాండు పెరుగుతుంది. మార్కెట్ విస్తృతమవుతుంది. ఒక పరిశ్రమ పెరుగుదల మరియొక పరిశ్రమ విస్తరణకు దారి తీసి ఆర్థిక వ్యవస్థ అంతటా పెరుగుదల కన్పిస్తుందని సర్క్సే చెప్పారు.

వెనుకబడిన దేశాలలో జె.బి.సే (J.B. Say) చెప్పిన సప్లై డిమాండ్ను సృష్టిస్తుందన్న సూత్రం వర్తించదని నర్క్సే చెప్పారు. ' ఏదో ఒక పరిశ్రమను అభివృద్ధి చేస్తే, ఆ పారిశ్రామిక ఉత్పత్తులకు కావలసిన డిమాండ్ సృష్టించబడదని ఆయన అన్నారు. ఎందుకంటే ఆ పరిశ్రమలో పని చేస్తున్నవారు తమ ఆదాయాన్నంతా తమ ఉత్పత్తుల మీదే ఖర్చు చేయరు. రోడాన్ పేర్కొన్న చెప్పుల పరిశ్రమ ఉదాహరణను ఆయన ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చెప్పుల పరిశ్రమను నెలకొల్పగానే

చెప్పులకు డిమాండు పెరగదు. ఇతర పరిశ్రమలు అభివృద్ధి కాకుంటే ఇతర రంగాలలో ఉపాధి సౌకర్యాలు పెరగకపోతే చెప్పుల కొనుగోలుకు డిమాండు పెరగదు. వ్యవస్థలో ఉత్పాదకత పెరిగితేనే కొనుగోలు శక్తి పెరుగుతుంది. కనుక వ్యవస్థలోని అన్ని రంగాలలోనూ ఒకేసారి ఉత్పాదకత పెరిగితేనే ఆదాయాలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అప్పుడే వివిధ వస్తు సేవలకు డిమాండు పెరుగుతుంది. ఏ ఒక్క ఆధునిక పరిశ్రమనూ నెలకొల్పినంత మాత్రాన ఆ నిలదొక్కుకోవడానికి కావలసిన డిమాండు తగినంతగా ఉండదని సర్కే చెప్పారు.

కనుక సంతులిత అభివృద్దే తగిన వ్యూహమని ఆయన అభిప్రాయపడ్డారు. సంతులిత అభివృద్ధి వలన ఒనగూరే ప్రయోజనాన్ని నర్క్సే ఇలా వర్ణిస్తారు. "మార్కెట్ పరిమితంగా ఉండడం వలన ఏ ఒక్క పరిశ్రమనూ అభివృద్ధి పరచడానికి కావలసిన లాభదాయక ఉండదు. లాభదాయకంగా ఉన్నపుడే పెట్టుబడులు పెరుగుతాయి. ఒకేసారి సంయుక్తంగా అనేక పరిశ్రమలను అభివృద్ధి చేయడం వలన ఈ ఇబ్బంది తొలగిపోతుంది. పరస్పర ఆధారిత పరిశ్రమల అభివృద్ధి వలన మెరుగైన పనిముట్లు, యంత్రాలతో పనిచేయడం సాధ్యమవుతుంది. అంతేకాక ప్రతి పరిశ్రమ, మరియొక పరిశ్రమకు వినిమయదారుగా మారుతుంది. పెద్ద ఎత్తున సప్లై చేసే వినిమయ వస్తు పరిశ్రమలు ఒక దానిపై మరొకటి సాధారణంగా ఆధారపడతాయి. కనుక ఒక దానికి మరొకటి కావలసిన మద్దతు నిస్తుంది. మానవ కోరికలలోని వైవిధ్యమే పరస్పర ఆధారిత ఆర్థిక వృద్ధికి అంతిమంగా మూలం".

**15.3. బహిర్గత ఆదాలు లేదా బాహ్య ఆదాలు (External Economics) :**

సంతులిత వృద్ధి వ్యూహం వలన అనేక బాహ్య ఆదాలు వస్తాయని, అవి అభివృద్ధికి దోహదకారి అవుతాయని నర్క్సే చెప్పారు. ప్రాంతంలో అనేక సంస్థలు నెలకొల్పినందువల్ల వచ్చే బాహ్య ఆధాలను గురించి ఆల్ఫ్రెడ్ మార్షల్ చెప్పారు. నర్కే ప్రకారం బాహ్య ఆదాలు మార్కెట్లు విస్తరింపబడడం వల్ల వస్తాయి. ఉన్న పరిశ్రమలను విస్తరించినందువలననో లేదా క్రొత్త పరిశ్రమలు నెలకొల్పినందునో అదనంగా డిమాండు పెరుగుతుంది. రెండు రకాలుగా బాహ్య ఆదాలను వర్గీకరించారుసమాంతర ఆదాలు (Horizontal Economies), అసమాంతర ఆదాలు (Vertical Economies).

ఒక వినిమయ వస్తు ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పినందున ఇతర వినిమయవస్తు ఉత్పత్తి పరిశ్రమలకు, ఒక పెట్టుబడి నిర్వచించవచ్చు. పరిశ్రమను నెలకొల్పినందున ఇతర పెట్టుబడి వస్తు ఉత్పత్తి పరిశ్రమలకు కలిగే ప్రయోజనాలనుసమారంతర ఆదాలుగా ఒక వినిమయ వస్తు ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పినందున ఒక పెట్టుబడి వస్తు ఉత్పత్తి పరిశ్రమకు డిమాండు పెరగడం లేదా ఒక పెట్టుబడ వస్తు ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పినందున ఒక వినిమయ వస్తు ఉత్పత్తి పరిశ్రమకు డిమాండు పెరగడం వలన కలిగే ప్రయోజనాలను అసమాంతర ఆదాలుగా పేర్కొనవచ్చు. సర్క్సే ఈ రెండు రకాల ఆదాలు సంతులిత వృద్ధి కారణంగా ఒనగూరుతాయని పేర్కొన్నారు.

వీటితో పాటుగా పేరిగే ప్రతిఫలాలు (Increasing returns) ఉన్న పరిశ్రమల వలన కూడా ఉత్పత్తి వ్యయం బాగా తగ్గుతుంది. మొత్తం మీద ఒక క్రొత్త పరిశ్రమను నెలకొల్పినందునో, ఉన్న దానిని విస్తరించి నందునో పెట్టుబడులు పెట్టేందుకు కావలసిన వాతావరణం నెలకొంటుంది. లాభదాయకత పెరగడమే ఇందుకు కారణం. ఒక దానితో మరొకదానికి సంబంధం ఉన్న పరిశ్రమలను నెలకొల్పినందున తొలిదశ, మలిదశ అనుసంధానాలు (Backward and Forward linkages) బలపడి అభివృద్ధికి దోహదం చేస్తాయి.

ఈ విధంగా ఒకేసారి పరస్పరాధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసినందువల్ల మార్కెట్ విస్తృతమవుతుంది. అందువలన సమగ్ర అభివృద్ధి సాధన వీలవుతుంది. ఒక పరిశ్రమలో వివిధ ఉత్పత్తి వస్తువుల మధ్య పోటీ ఉండవచ్చు. కానీ పరిశ్రమల మధ్య పోటీ -కంటే పరస్పర ఆధారభూతమైన సంబంధమే (Compleinentarity) ఎక్కువ. కనుక ఒకేసారి అనేక పరిశ్రమలు వృద్ధి చేయడం అవసరం.

**15.4. ఉత్పత్తి కారకాల సరఫరాలో ప్రతిబంధకాలు :**

ఉత్పత్తి కారకాల సరఫరా తగినంతగా లేకపోతే సంతులిత అభివృద్ధి కుంటుపడుతుందని సర్కే) భావించారు. అభివృద్ది

చెందుతున్న దేశాలలో ఉత్పత్తి కారకాలను పూర్తిగా వినియోగించుకోవడం ఉండదు. అనేక ఉత్పత్తి కారకాలకు డిమాండు లేనందువల్ల అవి వినియోగింపబడవు. ఒక వేళ వినియోగింపబడినా వాటి పూర్తి సామర్థ్యం మేర వినియోగించడం జరగదు. కనుక ఉత్పత్తి కారకాల సరఫరా అనేది అభివృద్ధి తొలిదశలో పెద్ద సమస్య కాదు. అయితే అభివృద్ధి ప్రక్రియ పుంజుకున్న కొద్దీ ఉత్పత్తి కారకాల సరఫరా కీలకమైన సమస్యగా మారవచ్చుని నర్క్సే భావించారు.

అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో నిరుద్యోగం ఎక్కువగా ఉంటుంది. అయితే శ్రామికులకున్న నైపుణ్యం పరిశ్రమలకు పనికొచ్చేదిగా ఉండదు. అలాగే శ్రామికులు ఎక్కువ మంది గ్రామాలలో ఉంటారు. పట్టణ ప్రాంతాలకు వలస రావడం వారికిష్టముండకి పోవచ్చు. వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం ఉంటుంది. అయితే మిగులు శ్రామికులను పరిశ్రమలకు తరలించడం అంత తేలికయైన పని కాదు. సహజ వనరుల విషయంలోనూ అదే స్థితి ఉంటుంది. అహరమైన సహజ వనరులను కలిగి ఉన్నా వాటిని వెలికి తీయగలగడం వినియోగించగలగడం పెద్ద సమస్య. భూములుంటాయి కాని వాటిని సేద్యయోగ్యం చేయడమూ పెద్ద సమస్యే. ప్రజల వద్ద పెట్టుబడులు. పెట్టేందుకు కావలసిన వనరులుంటాయి. అయితే అవి బంగారం రూపంలోనో, భూముల రూపంలోనో ఉంటాయి. విదేశాల నుండి మూలధనాన్ని సమకూర్చుకోవచ్చు. కాని విదేశీ మూలధనంతో చేసే అభివృద్ధి స్వావలంబనకు దారి తీయదు. కనుక పై కారణాల ఉత్పత్తి కారకాల కొరత అభివృద్ధికి ప్రతిబంధకం కావచ్చని నర్క్ భావించాడు.

**15.5. మూలధన సంచయనము**

మూలధన సంచయనానికి నర్క్ ప్రాముఖ్యతనిచ్చారు. మూలధన సంచయనాన్ని ద్రవ్య రూపంలో కాకుండా వాస్తవ రూపంలో చర్చించారు. మూలధన సప్లై, స్వచ్ఛంద పొదుపు, పరోక్ష పన్నులు విదేశీ మూలధనం ద్వారా లభిస్తుంది. పరోక్ష పన్నుల ద్వారా లభించిన మూలధనం తక్కువగా ఉంటుంది. దీనికి కారణం ప్రజలు వ్యవసాయం మీద ఎక్కువగా ఆధారపడుమే. ప్రదర్శన ప్రభావం (Demonstration Effect) బలీయంగా ఉండడం చేత వెనుకబడిన దేశాలలో స్వచ్ఛంద పొదుపు తక్కువగా ఉంటుందని నర్క్సే భావించారు. పొదుపు ద్వారా మూలధన సప్లై ఎక్కువగా లభ్యం కానప్పుడు ప్రచ్ఛన్న నిరుద్యోగులనే పొదుపుదారులుగా నర్క్సే భావించారు. వ్యవసాయరంగంలోని ప్రచ్ఛన్న నిరుద్యోగులందనీ ఇతర రంగాలకు తరలిస్తే మూలధన సంచయనం పెరిగి సంతులిత వృద్ధికి కావలసిన మూలధన లభ్యత పెరుగుతుందని నర్క్సే వాదన. నిజమూలధనాన్ని కల్పించే సామాజిక, వ్యవస్థాపరమైన పెట్టుబడులు సమకూర్చుకోవడానికి ను తరలించడం ద్వారా మూలధన కొరతను అధిగమించవచ్చని నర్క్ భావించారు.

సంతులిత అభివృద్ధి కోసం వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తప్పక పెట్టాలని నర్క్ సూచించారు. ఇతర రంగాల అభివృద్ధి వలన ప్రజల ఆదాయం పెరిగితే ముందుగా వారు ఆహారధాన్యాల మీద ఎక్కువ ఖర్చు చేస్తారు కనుక వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరచక, తప్పదని సరే అభిప్రాయం. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల మధ్య సంతులనం (Balance) ఉండాలని, ప్రణాళికా బద్ధంగా వాటిని అభివృద్ధి పరచాలని నర్క్ పేర్కొన్నారు. అలాగే దేశీయ, (Domestic), విదేశీ (Foreign) రంగాల మధ్య కూడా సంతులనం తప్పనిసరిగా ఉండాలని నర్క్సే భావించారు.

వివిధ వినిమయ వస్తువులకున్న డిమాండు వరుస క్రమంలోనే ఆ వస్తువులు ఉత్పత్తి చేసే పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టాలని నర్క్) పేర్కొన్నారు. లేదా ఏ రంగంలో అయితే తనుకు వచ్చిన ఆదాయాలను ఖర్చు చేయడానికి వ్యక్తులు సిద్ధంగా ఉంటారో ఆ రంగాలలో పెట్టుబడులు పెట్టాలని నర్క్సే పేర్కొన్నారు. సంతులిత అభివృద్ధి వ్యూహాన్ని అనుసరించినట్లయితే కొరతలు ఉండవని, అలాగే అవసరాన్ని మించి ఉత్పత్తులు ఉండవని నర్క్) పేర్కొన్నారు. పరిశ్రమలకు కావలసినంత మేర ముడి పదార్థాల ఉత్పత్తి ఉంటుంది. వినిమయదారుల కోర్కెలకు అనుగుణంగానే వివిధ వస్తు సేవల ఉత్పత్తులు ఉంటాయి. పంతులిత వృద్ధిలో ఉపయోగపడని వనరులు అనేవి ఉండవు. లభ్యమయ్యే ప్రతి వనరునూ పూర్తిగా ఉపయోగించుకోవడం జరుగుతుంది. సంతులిత వృద్ధిని ఒక సాధారణ సమతౌల్య (%+వఅవతీఖశ్రీ జునబఱశ్రీఱఎతీఱబఎ%) దృక్పథంతో చూడాలి. సమిష్టి డిమాండు సమిష్టి పప్లైకు సమానంగా ఉంటుంది. అలాగే ఉత్పత్తి నిష్పత్తులు అభిలషణీయం (%ూజూఱఎఱబఎ%) గా

ఉంటాయి. పంపిణీ నిష్పత్తులు సైతం అభిలషణీయంగా ఉంటాయి.

**15.6. లూయిస్ అభిప్రాయం**

ఆర్థర్ లూయిస్ కూడా సంతులిత వృద్ధి వ్యూహాన్ని సమర్థించారు. అందుకు రెండు కారణాలు ఆయన చెప్పారు. ఆర్థిక పురోగమిస్తున్నపుడు వివిధ రంగాల ఉత్పత్తుల ధరలు స్థిరంగా ఉండాలి. వాణిజ్య నిబంధనలు (Terms of Trade) అనుకూలంగా లేని రంగంలో అభివృద్ధి కుంటు పడుతుంది. అలాగే వివిధ రంగాలలో విస్తరణ ఆ రంగాల ఉత్పత్తులకున్న ఆదాయ వ్యాకోచ డిమాండుననుసరించి ఉండాలి. అట్లా ఉన్నప్పుడే విస్తరణను పరిమితం చేయగల అడ్డంకులను అధిగమించడం వీలవుతుంది. వివిధ రంగాల మధ్యే కాక వివిధ రంగాలలోని ఉపరంగాల మధ్య కూడా సంతులనం సాధించాలని లూయిస్ పేర్కొన్నారు. అందుకు కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థ ఉండాలని ఆయన భావించారు.

**15.7. విమర్శ**

హెచ్.డబ్ల్యు. సింగర్, ఎ.ఒ. హర్షమాన్, కురిహర వంటి ఆర్థిక శాస్త్రవేత్తలు పంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని విమర్శించారు. పంతులిత వృద్ధి వ్యూహం అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలను పరిష్కరించలేదని, సంతులిత వృద్ధిని సాధించడానికి కావలసిన వనరులు కూడా ఆ దేశాలకు లేవని సర్కే సిద్ధాంతంపై అనేక సందేహాలున్నాయని వారు అన్నారు.

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా పారిశ్రామిక రంగ అభివృద్ధి సాధ్యం కాదు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి పెద్ద (Big Push) ఇవ్వదలచుకుంటే వ్యవసాయ రంగానికి కూడా పెద్ద ప్రోత్సాహం ఇవ్వాలి. కాని రెండు రంగాలను ఒకేసారి అభివృద్ధి పరచడానికి వనరులు చాలా దేశాలకు లేవు.

సింగర్ మహాశయుని ఉద్దేశ్యంలో పేదరికపు విషనలయాన్ని ఛేదించడానికి సంతులిత వృద్ధి వ్యూహం సరిపోదు. సంతులిత వ్యూహం అభివృద్ధి పుంజుకున్న సమయంలో అనుసరించదగినది కానీ అభివృద్ధి ప్రక్రియ ప్రారంభానికి దోహదపడదు. సింగర్ అభిప్రాయం ప్రకారం లభ్యమయ్యే వనరులను ఆర్థిక వ్యవస్థ విస్తరణకు దోహదం చేసే రంగాలలో, పరిశ్రమలలో ముందుగా ఉపయోగించడమే సరియైన అభివృద్ధి వ్యూహం అవుతుంది. మౌళిక వసతులను అభివృద్ధి చేయడానికి, విద్య, వైద్య సౌకర్యాలను విస్తరింపచేయడానికి వనరులను ముందుగా వినియోగించడం మేలని సింగర్ అభిప్రాయపడ్డారు.

కిండిల్ బర్గర్ అభిప్రాయం ప్రకారం సంతులిత వృద్ధి వ్యూహాన్ని అనుసరిస్తే పాత పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండు క్రొత్త పరిశ్రమల ఏర్పాటుతో తగ్గుతుంది. ఉత్పత్తి కారకాలకు పాత, క్రొత్త పరిశ్రమల నుండి డిమాండు పెరగడంతో వాటి ధరలు పెరిగి ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. పై కారణాల వలననూ, మూలధన కొరత కారణంగానూ, కొన్ని పరిశ్రమలనో, కొన్ని రంగాలవో అభివృద్ధి చేయడం శ్రేయస్కరం అని కిండిల్ బర్గర్ అభిప్రాయపడ్డారు.

సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని ఇంకొక రకంగా చూస్తే కీన్స్ సిద్ధాంతాన్ని పేద దేశాలకు వర్తింపచేయడమే స్థితి నుండి బయట పడటానికి, డిమాండును పెంచేందుకు, వివిధ రంగాలలో పెట్టుబడులను ఒకేసారిగా పెంచేందుకు చర్యలుచేపట్టాలని కీన్స్ అభిప్రాయం. ఎందుకంటే అభివృద్ధి చెందిన దేశాలలో పరిశ్రమలు, యంత్రాలు, మేనేజర్లు, శ్రామికులు, వినిమయ అలవాట్లు అన్నీ ఉన్నాయి. ఆర్థిక మాంధ్య స్థితిలో తాత్కాలికంగా వాటి పాత్రను అవి పోషించడం లేదు. కాని పేద దేశాల విషవలయాన్ని ఛేదించడానికి కీన్స్ పరిష్కారం సరిపోదు. సంతులిత వృద్ధి వ్యూహాన్ని అనుసరించడానికి కావలసిన వనరులు కాని,నైపుణ్యంకాని, సమస్య లి వ్యవస్థాగత ఏర్పాట్లు కాని, మూలధనం కాని అనేక పేద దేశాలకు లేవు,

**15.8. అసంతులిత వృద్ధి సిద్ధాంతం**

ఆర్థికాభివృద్ధి - కోసం కొన్ని మౌళిక రంగాలనో, కొన్ని కీలకమైన పరిశ్రమలనో ఎంచుకోవడం అవసరమని, అట్టి వాటి అభివృద్ధి పైనే వనరులు, పెట్టుబడులు, ప్రయత్నం కేంద్రీకరించడం మంచిదని ఆల్బర్ట్ హర్షమన్ The Strategy of Economic Development గ్రంథంలో పేర్కొన్నారు. సమతుల్య అభివృద్ధికి ఎలాంటి వనరులు, సామర్థ్యాలు అవసరమో అలాంటివే వర్ధమాన దేశాలలో కొరతగా ఉంటాయని, కనుక సంతులిత వృద్ధి లక్ష్యం అందుకోలేనిదని ఆయన అభిప్రాయపడ్డారు.

అభివృద్ధి చెందిన దేశాలలో ఆర్థిక మాంధ్య స్థితి నెలకొన్న దశలో తగినంత డిమాండు తప్ప అన్నీ అంటే యంత్రాలు,

కర్మాగారాలు, మేనేజర్లు, వినిమయ అలవాట్లు ఉంటాయి. కనుక ఆ పరిస్థితులలో సమిష్టి డిమాండు పెంచుకునే ఏర్పాటు చేసుకొంటే ఆర్థిక మాంద్య స్థితి నుండి బయట పడి అభివృద్ధి సాధ్యపడుతుంది కాని వర్ధమాన దేశాల పరిస్థితి వేరు. అక్కడ కర్మాగారాలు, యంత్రాలు తొలిదశలో ఉండవు. వాటిని నడపడానికి, నిర్వహించడానికి కావలసిన కార్మికులు, యాజమాన్యపు సామర్థ్యాలు కొరతగానే ఉంటాయి. ఉత్పత్తులకు డిమాండు సైతం తగినంతగా ఉండదు. అటువంటి స్థితిలో ఉన్న దేశాలు అన్ని రంగాలను ఒకేసారి అభివృద్ధి చేయగల స్థితిలో ఉండవు. ఒక వేళ వనరులు ఉన్నా వాటిని సక్రమంగా వినియోగించగల సామర్థ్యం ఉండదు. పరిశ్రమలను, వ్యవసాయరంగాన్ని ఒకేసారి అభివృద్ధి చేయగల సత్తా తొలిదశలో ఏదేశానికైనా ఉండదు. కనుక కీలకమైన రంగాలను, పరిశ్రమలను కొన్నింటిని ఎంచుకొని వాటి అభివృద్ధికి పాటుబడాలని హర్షమన్ అభిప్రాయపడ్డారు.

హర్షమాన్ అభిప్రాయంలో వర్ధమాన దేశాల్లో ప్రధాన సమస్య వనరుల కొరతకాదు. ఉన్న వనరుల సక్రమ సద్వినియోగమే ప్రధాన సమస్య. వాటిని వెలికి తీసుకుని వచ్చి వాటిని సక్రమంగా వినియోగించగల సత్తాను పెంపొందించుకొనడమే అని ఆయన భావించారు,

అసంతులిత వృద్ధి సిద్ధాంతం ప్రకారం కొన్ని ముఖ్య రంగాలలోనూ, పరిశ్రమలలోనూ పెట్టుబడి పెట్టినపుడు అవి వృద్ధి చెంది, వాటికి అనుబంధంగా ఉన్న రంగాలలో ఆ తరువాత పెట్టుబడి పెట్టడానికి అవకాశాలు ఏర్పడతాయి. కీలకమైన రంగాల నుండి అభివృద్ధి ప్రక్రియ మొదలై క్రమంగా అది ఇతర రంగాలకు వ్యాపిస్తుంది. ఒక రంగం అభివృద్ధి మరొక రంగ అభివృద్ధికి, ఒక పరిశ్రమ వృద్ధి మరొక పరిశ్రమ వృద్ధికి దారి తీస్తుంది.

**15.9. బహిర్గత ఆదాలు**

హర్షమన్ ప్రకారం క్రొత్త ప్రాజెక్టులను ప్రారంభించినపుడు అవి పాత ప్రాజెక్టుల వలన లభించే బహిర్గత ఆదాలను (External Economies) పూర్తిగా వినియోగించుకోగలుగుతాయి. అంతే కాక తరువాత నెలకొల్పే ప్రాజెక్టులకు అవసరమయ్యే బహిర్గత ఆదాలను సృష్టిస్తాయి. కొన్ని ప్రాజెక్టులు తాము సృష్టించే బహిర్గత ఆధాల కంటే వినియోగించుకునే బహిర్గత ఆదాలే ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి ప్రాజెక్టులపై పెట్టే పెట్టుబడులను హర్షమన్ (%జశీఅజవతీస్త్రవత్ ంవతీఱవం శీట ఱఅజవర్-ఎవత్%) గా పేర్కొంటారు. కొన్ని ప్రాజెక్టులు తాము ఉపయోగించుకునే బహిర్గత ఆదాల కంటే సృష్టించేవే ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి ప్రాజెక్టులపై పెట్టే, పెట్టుబడిని (%ణఱఅజవతీస్త్రవత్ ుఐతీఱవం శీట ×అజవర్ఎవత్%) గా పేర్కొనడం జరిగింది. ఈ రెండు రకాలైన పెట్టుబడులు అభివృద్ధికి దోహదపడేవే. కాని రెండవ రకం పెట్టుబడులు అభివృద్ధికి మరింతగా దోహదం చేస్తాయి.

ఏయే రంగాలను ముందుగా అభివృద్ధి పరచాలి అనే విషయంలో హర్షమన్ రెండు రకాలుగా పెట్టుబడులను వర్గీకరిస్తారు. మొదటి రకం పెట్టుబడులు ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాల (Directly productive Activities) ను పెంచేవి. రెండవ రకం పెట్టుబడులు సామాజిక మౌళిక వసతుల (Social over head capital) ను పెంచేవి. వీటినే సాంఘిక వ్యవస్థాపరమైన పెట్టుబడులుగా కూడా పిలవవచ్చు.

**15.10. సామాజిక వసతుల కల్పనకై (SOC) పెట్టుబడులు :**

విద్య, రవాణా, విద్యుత్, సాగునీరు, వైద్య, ఆరోగ్యం వంటి రంగాలను అభివృద్ధి పరచడం ద్వారా పరిశ్రమలను స్థాపించడానికి, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడానికి కావలసిన పూర్వ రంగాన్ని సిద్ధం చేసినట్లవుతుంది. మౌళిక వసతుల లభ్యత, వాటి నాణ్యత పైనే పారిశ్రామికీకరణ ఆధారపడుతుంది. ఈ రకపు పెట్టుబడుల మూలంగా ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాలలో ప్రైవేటు రంగం పెట్టుబడులు పెట్టడానికి తగిన ప్రేరణ ఏర్పడుతుంది. వ్యవసాయ, పారిశ్రామిక తదితర రంగాలకు కావలసిన ఉత్పాదకాలను తక్కువ ధరలకు సరఫరా చేయడానికి వీలవుతుంది. ఒక దేశం మొదటి దశలో పెట్టుబడులను మౌళిక వసతులను ఏర్పరచడానికో లేక ఉన్న వాటిని వృద్ధి చేయడానికో ఖర్చు చేయవచ్చు.

**15.11. ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాలలో పెట్టుబడులు :**

ప్రభుత్వం ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాలలో పెట్టుబడులు పెంచినపుడు మౌళిక వసతులకై డిమాండు పెరుగుతుంది. డిమాండు పెరిగిన కొద్దీ వాటి కల్పన కోసం వత్తిడి పెరుగుతుంది. దానితో వాటిని ఏర్పాటు చేయడం తప్పనిసరి అవుతుంది. అలాగే పరిశ్రమలు విస్తరించిన కొద్దీ, పారిశ్రామికీకరణ జరిగే కొద్దీ నిపుణులైన పనివారి కోసం సమర్థులైన నిర్వాహకుల కోసం డిమాండు పెరుగుతుంది. అంటే సామాజిక సేవలు విద్య, వైద్య, వృత్తి విద్యాసేతను విస్తరించడం తప్పనిసరి అవుతుంది. వాటిని అందించడానికి పెట్టుబడులు పెట్టడం తప్పనిసరి అవుతుంది.

15.12. SOC and DPA మధ్య సంబంధం

మౌళిక వసతుల రంగానికి (SOC) ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాలకు (DPA) మధ్య ఉన్న సాంకేతిక పూరకత్వ సంబంధాన్ని (Technical Cornplementarity) అర్థం చేసుకోవాల్సి ఉంది. మౌళిక వసతుల రంగంలో పెట్టుబడుల యొక్క ప్రభావం పరిశ్రమల మీద ప్రత్యక్షంగా ఉండదు. పరిశ్రమలు నెలకొల్పడానికి వ్యవస్థాపకుడు ముందుకు రావడానికి, ఉత్పత్తి వ్యయం తగ్గి పెట్టుబడుల లాభదాయకతను పెంచడానికి SOC పై చేసే పెట్టుబడులు దోహదం చేస్తాయి. మారుమూల ప్రాంతాలలో రవాణా సౌకర్యాల విస్తరణ వలన వ్యవసాయ రంగానికి ఉపయోగం, అలాగే పరిశ్రమలు అక్కడ నెలకొల్పడానికి ప్రోత్సాహకంగా ఉంటుంది. ఇది తొలి దశ అనుసంధానం (Forward Linkages) కు ఉదాహరణ. వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో పెట్టుబడులు మౌళిక వసతులకై డిమాండును పెంచుతుంది. ప్రభుత్వ (ప్రైవేటు రంగాలపై వత్తిడి పెరిగి అవి ముందుకు వచ్చి మౌళిక వసతుల కల్పనకు దారి తీయవచ్చు. ఇది మలిదశ అనుసంధానానికి (Back Ward linkages) ఉదాహరణ.

మొదట SOC నుండి DPA ద్వారానూ, DPA నుండి SOC ద్వారానూ అభివృద్ధి జరుగుతుందని హర్షమాన్ అభిప్రాయం. SOC నుండి DPA కు జరిగే అభివృద్ధి అధిక మూలధన పెట్టుబడుల వలన జరిగితే,DPA నుండి SOC అభివృద్ధి మూలధన పెట్టుబడుల కొరత.. ద్వారా అభివృద్ధి జరుగుతుందని హర్షమాన్ అభిప్రాయం. ఈ రెండు మార్గాలలో ఏదో ఒక దాని ఎన్నుకోవాలి. ఈ రెండు రంగాలు సంతులితంగా ఒకేసారి వృద్ధి చెందడం అసాధ్యమని హర్షమన్ చెప్పారు. ఈ క్రింది రేఖా పటంలో ఈ విషయాన్ని విశదీకరించడం జరిగింది.




పై పటంలో $Q_1$, $Q_2$, $Q_3$, సమ ఉత్పత్తి రేఖలు. వివిధ మోతాధులలో DPA, SOC పెట్టుబడుల సమ్మేళనం ఇచ్చే జాతీయోత్పత్తిని ఈ సమ ఉత్పత్తి రేఖలు తెలుపుతున్నాయి. Q, మీద A దగ్గర ఉన్నాయనుకుందాం. SOC ఎక్కువగా ఉ

న్యాయనుకుంటే ప్రత్యక్షంగా ఉత్పత్తి పెరగదు. కాని అది DPA వ్యయాన్ని తగ్గించి $A_1$ కు దారి తీస్తుంది. %ఖూ% వ్యయం లో మిగులు SOC కు ప్రత్యామ్నాయం కాదు. కాని అలా ఉత్పత్తిని B వరకు పెంచుతుంది.

B అనేది $Q_2$, ఉత్పత్తి యొక్క సామాజిక వ్యయం. పేద దేశాలు A నుండి B కు వెళ్ళేందుకు అయ్యే వ్యయాన్ని భరించే స్థితిలో ఉండవు. ఎందుకంటే A నుండి B కు వెళ్ళడానికి వ్యవస్థాపక సామర్థ్యాలు కూడా కావాలి. అలాంటి సామర్థ్యాల కొరత ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. కాని A నుండి $A^1$కు వెళ్ళేందుకు కావలసిన పెట్టుబడులు పెట్టవచ్చు. ఇది అంతిమ ఉత్పత్తులకు డిమాండు పెంచుతుంది. అంతేకాక ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తుంది. పెరిగిన లాభదాయకత వలన $A^1$ నుండి B కు వెళ్ళడం సాధ్యపడుతుంది. ఈ రకమైన అభివృద్ధి SOC ద్వారా జరిగేది. ఇంకొక రకంగానూ అభివృద్ధి సాధ్యమవుతుంది. అది DPA ద్వారా జరిగేది. పటిష్టమైన ప్రైవేటు రంగం ఉంటే A నుండి B' కు అభివృద్ధిని తీసుకొని వెళ్ళవచ్చు. అయితే SOC కొరత వలన లాభదాయకత తగ్గుతుంది. రాజకీయ ఒత్తిడి వలన మౌళిక వసతుల సౌకర్యాలు పెరిగితే B' నుండి B కు వెళ్ళడం సాధ్యమవుతుంది. హర్షమాన్ దృష్టిలో ఈ రెండు మార్గాలలో ఏదో ఒక దాన్ని ఎంచుకొని అభివృద్ధిని సాధించాలి. తొలిదశ, మలిదశ అనుసంధానం ఫలితాలు ఎక్కువగా ఉన్న రంగాలలో పెట్టుబడి పెట్టడం శ్రేయస్కరమని హర్షమన్ భావించాడు.

**15.13. ముందు, వెనుక అనుబంధాలు (Forward and backward Linkages)**

వివిధ పరిశ్రమలకు, రంగాలకు మధ్య ఉన్న సంబంధం(Linkages) ను కూడా సరిగణనలోకి తీసుకోవాలని హర్షమాన్ అభిప్రాయపడ్డారు. ఒక ప్రాజెక్టును ప్రారంభించినప్పుడు ఆ ప్రాజెక్టును స్థాపించడానికి, నిర్వహించటానికి అనేకం కావలసివస్తాయి. ఆ ప్రాజెక్టు వలన అనేక ఇతర పరిశ్రమల ఉత్పత్తులకు, అనేక ఇతర ఉత్పాదక కార్యక్రమాలకు డిమాండ్ ఏర్పడుతుంది. అందువలన ఆయా పరిశ్రమలలో, ఉత్పాదక కార్యక్రమాల్లో పెట్టుబడులు పెరుగుతాయి. దీనినే వెనుక అనుబంధం (Back-ward Linkage) గా అభివర్ణించారు. అట్లాగే ప్రాజెక్టు పూర్తి అయ్యాక కొన్ని రంగాల్లో, పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టటం లాభదాయకం అవుతుంది. దీనిని ముందు అనుబంధం(Foward Linkage) గా అభివర్ణించారు. ఈ రెండు రకాల ఫలితాలను కూడి మొత్తం ఫలితాలను అంచనా వేస్తారు. ఫలితాలు ఎక్కువగా ఉండే ప్రాజెక్టులను ఎంచుకోవాలి అని హర్షమాన్ ప్రతిపాదించారు. ఉదాహరణగా ఆయన ఇనుము - ఉక్కు పరిశ్రమను పేర్కొంటారు. వివిధ దశల్లో ఇనుము - ఉక్కు పరిశ్రమ వలన పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కనుక అటువంటి -పరిశ్రమలను ముందుగా వృద్ధి చెయ్యటం అవసరమని హర్షమాన్ అభిప్రాయపడ్డారు.

వెనుకబడిన దేశాలు వ్యవసాయం మీద ఎక్కువగా ఆధారపడతాయి. వ్యవసాయ రంగానికి, గృహ పరిశ్రమలకు వెనుక అనుబంధాలు (Back ward linkages) ఎక్కువగా ఉండవు. అలాగే వ్యవసాయరంగ ఉత్పత్తులలో ఎక్కువ భాగం దేశీయంగా వినియోగించబడతాయి. అందువలన ముందు అనుబంధాలు (Forward Linkages) కూడా ఎక్కువ ఉండవు. ముందు, వెనుక అనుబంధాల దృష్ట్యా పారిశ్రామీకరణ వలన వర్ధనన దేశాలు ఎక్కువ ప్రయోజనం పొందగలనని హర్షమాన్ అభిప్రాయపడ్డారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఒకేసారి ఉత్పత్తి ప్రక్రియలోని అన్ని దశలను నెలకొల్పుకొనే స్థితిలో ఉండవు. ఉత్పత్తి యొక్క చివరి దశ నుండి పరిశ్రమలను నెలకొల్పుకోవడం మంచిదనే అభిప్రాయం హర్షమావ్ వెలిబుచ్చారు. అంటే ఏ భాగాలను దిగుమతి చేసుకొని వాటిని వినియోగ వస్తువులుగా మార్చే పరిశ్రమలను నెలకొల్పవచ్చునని సూచించారు. హర్షమాన్ వీటిని ఆఖరి పరిశ్రమలుగా పేర్కొన్నారు. ఈ ఆఖరి పరిశ్రమలకు వెనుక అనుబంధాలు (Backward Linkages) ఎక్కువగా ఉంటాయి.

వ్యూహాత్మకంగా అసంతులితను తీసుకొని రావాలని హర్షనన్ తన గ్రంథంలో పేర్కొన్నారు. కొన్ని రంగాలను శీఘ్రంగా వృద్ధి చెయ్యటం, మరికొన్ని రంగాలలో మిగులు ఉత్పత్తి పాటవాల రూపంలో అసంతులితానికి వ్యూహం పన్నటం అసంతులిత సిద్ధాంతంలో ముఖ్యమైన అంశం. సంతులిత వృద్ధి అనేది పేద దేశాలకు అందని పండు కనుక వ్యూహాత్మకంగా అసంతులితను పెంపొందించటమే లక్ష్యంగా పేద దేశాలు పెట్టుబడులు పెట్టాలని ఆయన సూచించారు. వనరుల లేమి తోనూ, వాటి సద్వినియోగానికి కావలసిన సమర్థత లేమితోనూ సతమతమయ్యే దేశాలకు అభివృద్ధి తొలి దశలో అసంతులిత వృద్ధే సరైన

పరిష్కారమని సిద్ధాంతీకరించారు. దీని తర్వాత దీన్ని అభివృద్ధి చెయ్యాలి, ఎంత మేర అభివృద్ధి చెయ్యాలి, ఎట్లా అభివృద్ధి చెయ్యాలి అన్న అంశాలను ప్రణాళికా బద్ధంగా పరిశీలించి పరిష్కరించకపోతే ఉన్న వనరులను గరిష్ఠ ప్రయోజన దిశగా వినియోగించటం కుదరదని ఆయన పేర్కొన్నారు.

**15.14. విమర్శ**

కొన్ని రంగాలను ఎంచుకొని, వాటిలోనే పెట్టుబడులు పెట్టాలని అసంతులిత సిద్ధాంతం చెప్తుంది. కాని కొన్ని రంగాలనే అభివృద్ధి చేసినందున మిగిలిన రంగాలు అభివృద్ధికి నోచుకోవు, ఉదాహరణకు వస్తు ఉత్పత్తి రంగానికి ప్రాధాన్యతనిస్తే, మౌళిక వసతుల రంగం కుంటుపడుతుంది. పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యతను యిస్తే వ్యవసాయరంగ అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రజల ఆదాయం పెరిగితే అన్ని రకాల వస్తు సేవలకు డిమాండ్ పెరుగుతుంది. కాని అన్ని రంగాలు అభివృద్ధి చెందవందున అనేక వస్తుసేవలకు తీవ్రమైన కొఱత ఏర్పడే ప్రమాదం ఉంది.. ద్రవ్యోల్బణ ప్రమాదం ఈ రకమైన ఆర్థిక వ్యూహాలో తప్పనిసరిగా ఉంటుంది.

పెట్టుబడులను ఏ రంగంలో ఎక్కువ పెట్టాలి అన్న విషయమై ఎక్కువ చర్చ జరిగింది. కాని అందుకు గల అవరోధాలను ఆటంకాలను అధిగమించటం ఎట్లాగో చెప్పలేదు. వనరులను ఒక రంగం నుండి మరొక రంగానికి మార్చటమూ తేలికైన పనికాదు. అట్లాగే సంతులిత సిద్ధాంత పరిమితులు గురించి చర్చించినప్పుడు పేర్కొన్న వనరుల, నిర్వహణా సామర్థ్యాల కొరత ఇక్కడ కూడా వర్తిస్తుంది.

ఈ సిద్ధాంతంలో అసమతూకం ఉండాలని చెప్పారు. కాని అభిలషిణయమైన(optimum) అసమతూకం లేక గురించి చెప్పలేదు. ప్రోత్సాహం, ఒత్తిడుల వలన పెట్టుబడులకు ప్రేరణ లభిస్తుందని పేర్కొనటం జరిగింది. కాని వెనుకబడిన దేశాలు ఒత్తిడులను, అసంతులితను తట్టుకొనలేకపోతే అనేక క్లిష్ట పరిస్థితులను అవి ఎదుర్కొనవలసి ఉంటుంది. ఈ సిద్ధాంతు ప్రకారం అంతర్గత వనరుల మధ్య గమన శీలత ఉన్నచోట ప్రోత్సాహం ద్వారా అభివృద్ధి ఏర్పడుతుంది. కాని వెనుకబడిన దేశాలలో వనరుల గమన శీలత తక్కువగా ఉండటమో, అసలు లేకపోవటమో జరుగుతుంది. అప్పుడు వనరులు ఒక రంగం నుండి మరొక రంగానికి మారటం అంత సులభం కాదు. హర్షమాన్ సిద్ధాంతంలో తీసుకొని రాదల్చుకొన్న ఆసంతులితానికిపరిమితులు కావు. పరిగణనలోకి తీసుకొనవలసిన అంశమల్లా అసంతులితం వ్యూహాత్మకంగా సరైన రంగాలలోనే ఉండాలి. అంటే ఏ రంగాలకైతే అనుసంధాన సూచికలు (Linkage Index) ఎక్కువగా ఉంటాయో, ఆ రంగాలలో అసంతులితం ఎక్కువగా ఉండాలి. కాని తీసుకొని రాదల్చుకొన్న అసంతులితానికి కూడా కొన్ని పరిమితులు ఉండటం వాంఛనీయం అవుతుంది.

**15.15. సంతులిత, ఆసంతులిత సిద్ధాంతాల మధ్య సారూప్యత, తేడాలు**

సంతులిత, అసంతులిత సిద్ధాంతాలు పరస్పరం వ్యతిరేకమయినవిగా కన్పిస్తాయి. కాని ఈ రెండు సిద్ధాంతాల మధ్య కొన్ని అంశాలకు సంబంధించి సారూప్యత కూడా ఉంది. వాటిని గురించి తెలుసుకుందాం.

ఒక నిర్ణీత కాల వ్యవధిలో గరిష్ఠ ఆర్థికాభివృద్ధి రేటును సాధించటమే ఈ రెండు వ్యూహాల లక్ష్యం. అయితే అసంతులిత వ్యూహ కర్తలు పెరుగుదల రేటుకు అసంతులితానికి మధ్య సంబంధం ఉన్నదని, కనుక అసంతులితాన్ని తీసుకొని రావటమే లక్ష్యంగా పెట్టుబడులు, పెడితే గరిష్ట అభివృద్ధి సాధ్యమని అంటారు.

అన్ని రంగాలలో ఉత్పత్తి పాటవాన్ని పూర్తిగా వినియోగించుకోగల్గినప్పుడే వృద్ధిరేటు గరిష్టంగా ఉంటుందని సంతులిత వాదుల అభిప్రాయం. అయితే మౌళిక వసతుల రంగంలో మిగులు ఉత్పత్తి పాటవాన్ని నెలకొల్పవలసి ఉంటుందని వారు గుర్తించారు. ఎందుకంటే ఈ రంగంలో ఉత్పత్తి పాటవాన్ని సమకూర్చుకోవటానికి చాలా సమయం పడుతుంది. అందువలన ఒక దశలో అవసరమైనదాని కంటే ఎక్కువ ఉత్పత్తి పాటవాన్ని సమకూర్చుకోవటం అవసరం అని వారు అనుకున్నారు.

అసంతులిత వ్యూహ కర్తలు పెట్టుబడులను, పెట్టుబడులు పెట్టడానికి గల ప్రేరణకు మధ్య సంబంధాన్ని గుర్తించి, కొన్ని రంగాలలో ఉత్పత్తి పాటవాల కొఱత ఉండేటట్లుగా చేయాలని వాదించారు. వెనుకబడిన రంగాలలో పెట్టుబడులు పెట్టానికి

గల అవకాశాలు, ధరల పెరుగుదల వలన ప్రైవేటు పెట్టుబడులు వెనుకబడిన రంగాలలో పెరుగుతాయి. ఆ రంగాలలో నూతన ఆవిష్కరణలు జరిగి, ఉత్పాదకత పెరిగి, జాతీయ ఆదాయంలో ఆ రంగాల వాటా పెరుగుతుందని వారు భావించారు. అందువలన పొదుపు పెరిగి, వృద్ధి రేటు విస్తృతం అవుతుందని, డిమాండ్, సాంకేతిక పరిమితులను కొంతవరకు అధిగమించగల్గిన స్థితి ఏర్పడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఇందువలన సంతులిత వ్యూహం అనుసరించినందువలన వచ్చే వృద్ధి రేటు కంటే ఎక్కువ వృద్ధి రేటునే సాధించటానికి వీలు అవుతుందని వారు అనుకున్నారు.

బహిర్గత ఆదాలు (External Economies) కు రెండు సిద్ధాంతాలలోను ప్రాధాన్యం ఉంది. బహిర్గత ఆదాల దృష్ట్యా సంతులిత, అసంతులిత సిద్ధాంతాలకు కేంద్రీకృత ప్రణాళికా బద్ధమైన సమన్వయం, అజమాయిషీ అవసరం అవుతాయి. పైకి ఒక సంతులిత వ్యూహానికే అటువంటి అవసరం ఉందనిపించవచ్చు. ఎందుకంటే పెట్టుబడుల నిర్ణయాల మధ్యసమన్వయం తీసుకొని రావటం సంతులిత వ్యూహం కనుక కాని ఆచరణలో రెండు సిద్ధాంతాలకు కేంద్రీకృత సమన్వయం అవసరం. ప్రైవేటు సమిష్టి లాభదాయకతల మధ్య ఎప్పుడూ తేడాలు ఉంటాయి. లాభదాయకత తక్కువగా ఉన్నప్పుడు పెట్టుబడులు పెట్టవలసిన రంగాలలో పెట్టుబడులు పెట్టటానికి ప్రైవేటు రంగం ముందుకు రాకపోవచ్చు. అటువంటి సందర్భంలో తగిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్గించవలసి ఉంటుంది. అలాగే కేవలం ప్రైవేటు పెట్టుబడిదారుల చొరవ, పెట్టుబడుల మీదే ఆధారపడితే ఒక్కోసారి తగినంత పెట్టుబడి కొన్ని రంగాలలోకి వెళ్ళకపోవచ్చు. అందువలన ప్రణాళికా బద్ధమైన సమన్వయం, ప్రోత్సాహం అవసరం అవుతాయి.

**15.16 ముగింపు**

సంతులిత, అసంతులిత వృద్ధి వ్యూహాల్లో ఏ ఒక్కటీ దానికదే సత్వర అభివృద్ధి సాధనకు సాయపడకపోవచ్చు. దేని పరిమితులు ఉన్నాయి. కనుక ఒక ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న కాలమాన పరిస్థితులను బట్టి, అభివృద్ధి దశను బట్టి, ఆ దేశానికి తగిన వ్యూహాన్ని రచించుకోవాల్సి ఉంటుంది. రెండు సిద్ధాంతాల ప్రకారం పెట్టుబడులు భారీగా పెట్టవలసి ఉంటుంది. కనుక ప్రభుత్వ జోక్యమూ, వ్యవహరించటమూ అవసరం అవుతాయి. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు మధ్య పెట్టుబడులకు సంబంధించిన నిర్ణయాలలో సమన్వయమూ అవసరమే.

**17. స్వయం సమీక్షా ప్రశ్నలు.**

1. సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని వివరించండి
2. అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా విపులీకరించండి.
3. సంతులిత, అసంతులిత వృద్ధి సిద్ధాంతాలను వివరించి, వాటి మధ్య సారూప్యతలను, తేడాలను తెలియజేయండి.
4. అభివృద్ధి చెందిన దేశాలకు అనువైన అభివృద్ధి వ్యూహాల గురించి చర్చించండి.

**15.18. చదువదగిన గ్రంథాలు**


(1) R. Nurksei : Problems of Capital Formation in under developed countries
(2) A.O. Hirsuhman .The Strategy of Economic Development, 1958
(3) Gerald M. Meir : Leading issues in Economic Development, Chapter VI. A.I and A. of labour
(4) W. Arthur Lewis : Economic Development with unlimited Supplies
(5) Benjamin Higgins : Economic Development

పాఠం - 16.

# మూలధన సాంద్రత - శ్రమ సాంద్రత పద్ధతులు

**16.0. ఉద్దేశ్యాలు**

ఈ పాఠ్య భాగమునందు ఈ క్రింది అంశాలు వివరించబడినని,

- అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థికవిధానము ఉత్పత్తి పద్ధతుల ఎంపిక
- మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి అనుకూలతలు
- శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి అనుకూలతలు
- అభివృద్ధి చెందుతున్న దేశములు - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక
- అభివృద్ధి చెందుతున్న దేశాలకు సరైన ఉత్పత్తి పద్ధతులు
- మధ్యస్థ ఉత్పత్తి పద్ధతి.

**16.1. :విషయసూచిక :**


16.1. ఉపోద్ఘాతము

16.2. ఆర్థిక విధానము - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక

16.3. మూలధన సాంద్ర పద్దతులు - అనుకూలతలు

16.4. శ్రమసాంద్ర ఉత్పత్తి - అనుకూలతలు

16.5. అభివృద్ధి చెందుతున్న దేశములు - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక

16.6. సేన్ కాల పరంపర విశ్లేషణ

16.7. అభివృద్ధి చెందుతున్న దేశాలు - సరైన ఉత్పత్తి పద్ధతులు

16.8 మధ్యస్త ఉత్పత్తి పద్దతి

16.9. సారాంశము

16.10. ముఖ్యపదములు

16.11. నమూనా ప్రశ్నలు.

16.12. చదువదగిన గ్రంథాలు


**16.1. ఉపోద్ఘాతము :**

అభివృద్ధి చెందుతున్న దేశములను వెంటాడుతున్న ముఖ్యమైనటువంటిది, వివాదములతో కూడుకొన్నటువంటి అంశం ఉత్పత్తి పద్దతుల ఎంపిక. ఈ 'దేశముల ఆర్థికాభివృద్ధి రేటును శీఘ్రుతరము చేయుటకు ఆయా దేశములలో లభ్యమవుతున్న వనరులను సమర్థనీయంగా ఉపయోగించుటకు ఉపకరమైన ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయు ఆవశ్యకత ఎంతైనా కలదు. ఈ దేశములు వాటి ప్రణాళికా రచనలోగాని, ప్రాజెక్టులలోగాని ఏ ఏ పద్దతులను ఎంపిక చేసుకొనవలయునో అనునది చాలా ప్రాముఖ్యంతో కూడుకొనినటువంటి అంశము. ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయంలో పరిగణనలోనికి తీసుకొనవలసిన ముఖ్య అంశములు రెండు 1. లభ్యమగు వనరుల రాశి. 2. ఉత్పత్తి కారకాల నిష్పత్తి, మరియు 3. లక్ష్యసాధనకు ఏర్పరచుకొన్న కాలపరిమితి.

మనకు లభ్యమగు నాలుగు ఉత్పత్తి కారకములలో శ్రమ, మూలధనము చాలా ముఖ్యమైనవిగా పరిగణించవలెను. సాంప్రదాయ పద్ధతిలోగాని, ఆధునిక పద్ధతిలోగాని ఉత్పత్తి చేయవలెవన్న ఈ రెండు ఉత్పత్తి కారకాల సమ్మేళనముఅతిముఖ్యము.

ఉత్పత్తి పద్ధతుల విషయంలో ఎన్నో ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. వాటిలో అతిముఖ్యమైన పద్ధతులు రెండు 1. శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి 2. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి. ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయునపుడు ఏ పద్ధతి సమర్ధవంతమైనదో దానిని ఎంపిక చేయవలెను. ఇక్కడ సమర్ధవంతమనగా, తక్కువ ఉత్పత్తి వ్యయంతో గరిష్టస్థాయిలో ఉత్పత్తి చేయగలిగే ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేయవలయును లేదా లభ్యమగు వనరుల (ఉత్పత్తి కారకాలతో) గరిష్ఠ ఉత్పత్తి చేయగల ఉత్పత్తి పద్ధతిని సమర్ధవంతమైన పద్ధతిగా పరిగణింపవచ్చును.

**16.2. ఆర్ధిక విధానము - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక :**

ఏ దేశములలోనయినా ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయంలో ఒక నిర్ణయమునకు వచ్చు ముందర ఆయా దేశముల ఆర్ధిక విధానములో నిర్దేశించుకొనిన లక్ష్యములు ముందుగా పరిశీలించవలెను. అభివృద్ధి చెందుతున్న దేశములలో ఆర్ధిక విధానము సాధరణంగా మూడు లక్ష్యములు కనపడును. 1. వర్తమాన కాలంలో వినియోగం పెంచుట 2. భవిష్యత్ కాలంలో వినియోగం పెంచుట మరియు 3. వర్తమాన భవిష్యత్ కాలంలో ఉపాధి పెంచుట. ఇక్కడ తెలుసుకొనవలసిన విషయము ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయములో పైన చెప్పబడిన మూడు లక్ష్యముల మధ్య స్పర్థ ఏర్పడును. ఉదాహరణకు, అభివృద్ధి చెందుతున్న దేశముల యొక్క ఆర్ధిక విధాన లక్ష్యము వర్తమానకాలంలో వినియోగం పెంచవలెనన్న శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేసుకొనవలెను. అట్లు కాకుండా ఆర్ధిక విధాన లక్ష్యము భవిష్యత్ కాలంలో వినియోగం పెంచవలెనన్న మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయవలెను.

అభివృద్ధి చెందుతున్న దేశములోని వాస్తవిక పరిస్థితులు, ఏర్పరచుకున్న లక్ష్యాలు, అవసరములు, ఉత్పత్తి నాణ్యత, వాటి లభ్యత, ధర మొదలగు కారణముల వలన, ఉత్పత్తి పద్ధతుల ఎంపిక అంత సులభం కాదు. ఈ దేశముల యొక్క ముఖ్య లక్షణం మూలధన కొరత మరియు శ్రమ మిగులు. ఈ లక్షణమువలన శ్రమ సాంద్ర ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేయు ఆవశ్యకత కనపడును. కాని ఈ ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేసిన యెడల ఆర్ధికవ్యవస్థకు మంచికన్నా చేటు ఎక్కువ జరుగును. వివరంగా చెప్పవలసివస్తే, అభివృద్ధి చెందుతున్న దేశములలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉండును, కావున శ్రమసాంద్రత పద్ధతివలన ఉత్పత్తి జరిగిన, తలసరి ఉత్పత్తి తక్కువగా ఉండును. ఉత్పత్తి మిగులు లేదా పొదుపు స్వల్పముగా ఉండును. దాని ఫలితంగా పునఃపెట్టుబడి స్వల్పంగా ఉండును. స్వల్పపెట్టుబడివలన భవిష్యత్కాలంలో ఆర్ధికవృద్ధి రేటు తగ్గిపోయి. ఆర్ధికవ్యవస్థ సంక్షోభములో చిక్కుకొని పోవుటకు అవకాశములు గలవు. ఈ నేపథ్యములో ప్రముఖ ఆర్ధికశాస్త్రవేత్తలైన ఆచార్య హయోక్, సుంచార్, జె.జె. పోలక్, చీనారే, గాలెన్సన్ మొదలగువారి వాదనలు పరిశీలించవలసిన ఆవశ్యకత కలదు.

ఆచార్య హయోక్ ప్రారంభిక వనరుల దృష్ట్యా ఉత్పత్తి పద్ధతుల ఎంపికను చర్చించాడు. ఈ క్రింది వాదనలోని వివిధ అంశములు చూపెను



మూలధన సాంధ్రిత ఉత్పత్తి పద్ధతులు మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులు

పై పటంలో $R_1$ $R_2$ $R_3$ $R_4$ వివిధ ఉత్పత్తి స్థాయిలను తెలిపే సమఉత్పత్తి రేఖలు. ఇవి వేరు వేరు మూలధన సాంద్రత. పద్ధతుల వలన వచ్చే ఉత్పత్తిని తెలిపే సమ ఉత్పత్తి రేఖలు. అదేవిధంగా $T_1$ $T_2$ $T_3$ $T_4$ వివిధ శ్రమ సాంద్రత వల్ల వచ్చె ఉత్పత్తి స్థాయిలను తెలిపే సను ఉత్పత్తి రేఖలు. $R_1$=$T_1$, $R_2$=$T_2$, $R_3$=$T_3$, మరియు $R_4$=$T_4$, అని భావించిన యెడల OK పరిమాణం మూలధసాంద్రత పద్ధతి అనుసరిస్తే $R_1$. ఉత్పత్తి. OL ఉపాధి కల్పించబడతాయి. అలాకాకుండా శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి ఉపయోగిస్తే OL, పరిమాణము శ్రమకు ఉపాధి, $T_4$, ఉత్పత్తి లభిస్తాయి. ఈ పరిస్థితిలో శ్రమ సాంద్ర పద్ధతియే శ్రేయస్కరమని చెప్పవచ్చును. ఉపాధి కల్పించడములోను (OL > OL) ఉత్పత్తి నిర్ణయించడములోను ($T_1$>$R_1$) శ్రమసాంద్రత పద్ధతి ఆధిక్యమును వహించును. కానీ ఒకవేళ $R_1$, ఉత్పత్తి $T_5$, ఉత్పత్తి స్థాయికిగాని లేదా $T_6$కు గాని సమానమయితే ($T_5$$T_6$>$T_4$) ఏ ఉత్పత్తి పద్ధతి మేలైందో చెప్పడము కష్టమే ! మూలధన సాంద్రత పద్ధతి వలన $T_5$, కు గాని $T_6$ కు గాని పెరిగినప్పటికి ఉపాధిస్థాయి OL మాత్రమే ఉంటుంది. అయితే శ్రమసాంద్రత ఉత్పత్తివలన ఉత్పత్తిస్థాయి తక్కువగా ఉన్నా ఉపాధి ఎక్కువగా లభించడము వలన ఏ ఉత్పత్తి వాడాలి అనేది సమస్యే ! అంటే ఈ స్థితిలో ఎంపిక అనేది అధిక ఉత్పత్తి, అధిక ఉపాధి స్థాయిల మధ్య జరగాలి. ఒక ఉత్పత్తి పద్ధతిలో అధిక ఉత్పత్తి జరిగితే. మరొక పద్ధతిలో అధిక ఉపాధి కలుగును. అయితే ఏ ఉత్పత్తి పద్ధతి అనుసరించాలి అనే ఎంపిక ఆయా ఆర్థికవ్యవస్థ అభివృద్ధి స్థాయి, అందుబాటు పై ఆధారపడియుండును.

ఉత్పత్తి పద్దతుల విషయ నిర్ణయంలో వాటి అనుకూలతలు ప్రతికూలతలను కూడా పరిశీలించవలసియున్నది. ఈ విషయము విపులంగా వివరించడము జరిగినది.

**16.3.మూలధన శాంద్ర పద్ధతులు - అనుకూలతలు :**

మూలధన సాంద్ర ఉత్పత్తి పద్ధతి ఎంపిక వలన ఈ క్రింది పేర్కొనబడిన లాభములు ఆర్థిక వ్యవస్థకు సమకూరునని వివిధ ఆర్థిక శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

(అ) గ్యాలెన్సన్, లైబెన్ స్టీన్ రూపొందించిన పునఃపెట్టుబడి సూత్రం ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలు కేవలయూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులనే ఉపయోగించాలని వివరిస్తుంది. ఈ పద్ధతి ఎంపిక వలన తలసరి ఉత్పత్తి, వేతన రేటు, అధికంగా ఉండి, అధిక మిగులు ఏర్పడుతుంది. ఈ మిగులును తిరిగి పెట్టుబడి పెట్టడంతో ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు అధికమవుతుంది. వ్యవస్థలో మూలధన కొరత తీరి, తక్కువకాలంలోనే ఆర్థిక వ్యవస్థ తన అభివృద్ధి లక్ష్యాన్ని సాధించగలుగుతుంది.

(ఆ) మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక వలన, నిర్దేశించిన కాలములో ఆర్థిక వృద్ధిరేటు గరిష్టీకరణ జరుగునుఉత్పత్తి పద్ధతిలో, ఉత్పత్తి విధానంలో సేవకల్పనలు తరచుగా జరుగుటకు ఎంతో ఆస్కారము గలదు. ఈ ప్రక్రియ వలన సాంకేతిక పరిజ్ఞాన ప్రగతి ఎక్కువగుటకు అవకాశముగలదు. ఈ మార్పులు ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటు గరిష్టీకరణ జరుగుటకుంతో దోమదము చేయును. ఈ సందర్భములో అభివృద్ధి చెందిన దేశముల ఆర్థిక చరిత్రను విశ్లేషణ పూర్వకముగా ఆధ్యయనము చేసిన ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం.. ఏ ఏ పరిశ్రమలు మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేశారో, వాటి వాటి 'యందు సాంకేతిక ప్రగతి మరియు వృద్ధి సాధించారు. ఇక్కడ గుర్తుపెట్టుకొనవలసిన మరియొక ముఖ్యవిషయం ఈ పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలలో ముఖ్యరంగములుగా ఎదిగినవి. ఈ రంగములు ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామికీకరణకు, ఆధునికతకు ఎంతో ఉపయోగపడ్డాయి.

(ఇ) సాంకేతిక ప్రగతి మరియు సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి మూలధన సాంద్ర పద్ధతిలో ఎక్కువగా జరుగుటకు ఉండుటవలన, అభివృద్ధి చెందుతున్న దేశాలు శీఘ్రగతిని అభివృద్ధి కోరుకున్న యెడల, కొన్ని ముఖ్యరంగములను ఎంపికచేసి, వాటియందు, సాంకేతిక ప్రగతికి ఉపకరించు మూలధన సాంద్రతగల ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేయవలెను.

(ఈ) అభివృద్ధి చెందుతున్న దేశములలో, శ్రమయొక్క ధర మూలధన ధరతో పోల్చిచూచిన తక్కువగా ఇక్కడ మనము గమనించవలసిన విషయం ఈ దేశములలో శ్రమయొక్క సామర్థ్యము (ఉత్పాదక శక్తి) కూడా బాగా తక్కువగా ఉండును. ఈ

దేశములలో శ్రామికులు పౌష్టికాహారలోపం వలన ఎక్కువ గంటలు సమర్ధవంతముగా పనిచేయలేక పోవచ్చును. ఇతేకాకుండా పారిశ్రామిక వాతావరణమునకు క్రమశిక్షణకు వారు అలవాటు పడలేక ఉద్యోగమునకు గైరుహాజరు అవవచ్చును. దీనివలన పనిదినములు నష్టపోవచ్చును.

ఉ. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక వలన ఉత్పత్తి వలన ఆదాయం యొక్క పంపిణీ పరిశీలించినలేక పెట్టుబడిదారునికి పంపిణీయగు ఆదాయం శ్రామికవర్గంతో పోల్చిచూస్తే చాలా ఎక్కువగా ఉండును. శ్రామికునితో పోలిచూస్తే ఉద్యమకారుని పొదుపు ప్రవృత్తి ఎక్కుగా ఉండును. కావున ఆర్ధిక వ్యవస్థలో పొదుపు ఎక్కువ జరిగి తరువాత కాలంలో పెట్టుబడి పెరుగును. ఈ ప్రక్రియ వలన దీర్ఘ కాలంలో ఆర్ధికవృద్ధి సాధించుటయేగాక, ఉపాధి అవకాశములు కూడా పెరుగును.

ఊ. అభివృద్ధి చెందుతున్న దేశములలో జనాభావృద్ధిరేటు చాలా ఎక్కువ. కావున మూలధన - శ్రమ నిష్పత్తి (అనుపాతము)ఎక్కువ చేయుట చాలా అవసరం. దీనివలన శ్రమయొక్క సగటు ఉత్పత్తి పెరిగి మూలధన సంచయ రేటు పెరిగి ఆర్ధిక వృద్ధిరేటు పెరుగుటకు దోహదము చేయును. కావున ఆర్ధికవృద్ధిరేటు పెంచుటకు, మూలధన సాంధ్రత ఉత్పత్తి పద్ధతేయుట అనివార్యము.

ఎ. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి సాపేక్షముగా చూచిన యెడల చాలా లాభదాయకము. ఎందువలన అనగా ఉత్పత్తి పెరుగుదల వ్యయ పేరుగుదలకన్నా చాలా ఎక్కువగా ఉండును. దీనికి ముఖ్యకారణం ఈ ఉత్పత్తి విధానములో ఎక్కువ ఉత్పత్తి జరుగుట వలన ఆర్ధికపరమైన ఆదాలు లభించును మరియు నాణ్యమైన వస్తు ఉత్పత్తి జరుగుటకు, ఈ పద్ధతిలో చాలా అవకాశము కలదు. ప్రముఖ ఆర్ధిక శాస్త్రవేత్త ఇరిస్మెన్ అభిప్రాయం ప్రకారము నీ ప్రభుత్వమైనా పెద్దవెద్ద ప్రాజెక్టులు, పరిశ్రమలు చేపట్టినప్పుడు, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయవలెను. ఈ పద్ధతిలవలన శ్రమ నైపుణ్యము పెంచుటయేగాక సామర్థ్యము పెంచును. అదేవిధంగా ప్రాజెక్టుల నిర్వహణకు కావలసిన శిక్షణ కూడ సాధ్యమగును. కావున ఈ పద్ధతి ఉత్పత్తి, ఉత్పత్తి సామర్థ్యము పెంచుటయేగాక, నిర్వహణ అనుభవమును కూడా పెంపొందించును.

**16.4. శ్రమసాంద్రత ఉత్పత్తి - అనుకూలతలు**

శ్రమ సాంద్ర ఉత్పత్తి పద్ధతిని మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతితో పోల్చి చూచిన ఎడల ఈ క్రింద పేర్కొనబడిన అనుకూలతలు గలవు.

అ. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిలో, ఉత్పత్తి మరియు ఉపాధి అవకాశములు చాలా ఎక్కువ. ఈ కారణము వలన ఆర్ధికాభివృద్ధి లక్ష్యం ఉపాధి మరియు ఉత్పత్తి గరిష్ఠీకరణ అయినచో శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేయవలయును. సాధారణముగా శ్రమ మిగులుగల ఆర్ధికంగా వెనుకబడిన దేశముల యొక్క ముఖ్య సమస్య నిరుద్యోగిత, పరిష్కారము శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక. ఈ ఉత్పత్తి పద్ధతిని ఆర్ధిక వ్యవస్థలో అన్ని పెద్ద రంగములలో ఉత్పత్తియందు ఈ సమస్యకు విస్తృతముగా అవలంబించవలెను.

ఆ. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిలో సలదీకరణ కాలము చాలా తక్కువ. దీనివలన అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొను వస్తుకొరత సమస్య త్వరితగతిని పరిష్కరించవచ్చును.

ఇ. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిలో విదేశమారక ద్రవ్య అవసరము తక్కువగా ఉండును. ఈ దేశములలో విదేశమారక ద్రవ్య లభ్యత బాగా తక్కువగా ఉండుట వలన, శ్రమసాంద్రతో ఉత్పత్తి పద్ధతి ఎంపిక చాలా అభిలాషణీయం.

ఈ. అభివృద్ధి చెందుతున్న దేశములలో వ్యవసాయరంగము చాలా ప్రాముఖ్యము సంతరించుకొన్న రంగము. ఈ రంగము శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిని విస్తృతముగా అమలు చేయుటకు అనువైన రంగము. ఈ దేశములలో ఎక్కువశాతు శ్రామికులు వ్యవసాయ రంగముపై ప్రత్యక్షముగాను పరోక్షముగాను ఆధారపడియున్నారు. ఈ పరిస్థితిలో మూలధన సాంద్రత ఉత్పత్తి ద్ధతి ఎంపిక చేసిన యెడల (సాంకేతిక పద్ధతుల వ్యవసాయం) శ్రామికులు, పశువులు ఉపాధి అవకాశము కోల్పోయెదరు. "వున ఈ రంగములో ఎక్కువ శ్రమసాంద్రత పద్ధతులనే ఎంపిక చేసుకొనవలెను. కాని ఈ సందర్భములో ఒక ముఖ్యవిషయం రిగణలోనికి తీసికొనవలెను. ఈ దేశములలో పెరుగుతున్న జనాభారేటుకు సమానంగా వ్యవసాయ ఉత్పత్తి పెంచవలసిన అవసరం ఎంతైనా గలదు. ఈ నేపధ్యములో వ్యవసాయ ఉత్పత్తి పెంచడానికి అవసరమైన మేర మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక

చేయవలయును.

**16.5. అభివృద్ధి చెందుతున్న దేశములు - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక :**

అభివృద్ధి చెందుతున్న దేశములతో, అభివృద్ధి చెందిన దేశముల ఉత్పత్తి కారకాల లభ్యత పోల్చి చూచిన ఎడల, మూలధనకొరత, శ్రమలభ్యత ఎక్కువగా ఉండును. ఈ కారణములవలన ఉత్పత్తి కారకాల సమ్మేళనము విషయములో కడు తెలివిగా ఉండవలెను. ఆధునిక పారిశ్రామిక రంగములలో కూడ ఈ దేశములలో శ్రమ సాంద్రత పద్ధతులను ఎంపిక చేయవలయును. దీనికి 2 లో ఈ .... విషయమును వివరించుట జరిగినది. ఈ వివరణకు ముఖ్యప్రమేయం రెండు దేశములలో ఒకే ఉత్పత్తి ఫలం ఆధారంగా ఉత్పత్తి జరుగుతున్నది. ఒకే ఉత్పత్తిఫలం ఆధారంగా ఉత్పత్తి జరుగుచున్నది. అనుప్రమేయము ఏర్పరచుకొని ఈ పటం - 2 వివరించుట జరిగినది.




రెండు దేశముల పరిస్థితులను పోల్చిచూచిన అభివృద్ధి చెందుతున్న దేశములలో శ్రమయొక్క ధర మూలధర ధరతో తక్కువగా ఉండును. ఈ స్థితిని cb సమవ్యయరేఖ తెలియచేయును. అదేవిధంగా ad సమవ్యయరేఖ అభివృద్ధిచెందిన దేశములలోని పరిస్థితిని తెలియచేయును. అభివృద్ధి చెందిన దేశములయొక్క మూలధన - శ్రమ అనుపాతంను dc రేఖ తెలియచేయును. LDC రేఖ అభివృద్ధి చెందుతున్న దేశములలోని మూలధన - శ్రమ అనుపాతం తెలియజేయును. సమవ్యయరేఖ. ఉత్పత్తి ఫలరేఖ ఎక్కడ స్పర్శ జరుగుతున్నదో ఆ బిందువు గుండా, DC మరియు LDC రేఖలు దూసుకొని పోవుచున్నవి,

పటం - 2 లో ఒక ముఖ్యవిషయం తెలియజేయుచున్నది. వాస్తవికంగా రెండు దేశములలో ఒకేస్థాయి ఉత్పత్తికి ఉపయోగించిన మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతిలో పెద్దగా తేడా లేదు. కాని స్థూల ఉత్పత్తి దృష్టిలో ఉంచుకొని చూచిన యెడల రెండు దేశముల మధ్య మూలధన - శ్రమ అనుపాతంలో తేడాగలదు. ఈ తేడా కూడా ఈ స్థూల ఉత్పత్తి కూర్పుపై ఎక్కువ ఆధారపడియుండును. దీనికి ముఖ్యకారణము అభివృద్ధి చెందుతున్న దేశముల ఆర్థిక వ్యవస్థలో పెద్దఢ్డరంగములుగాను పేర్కొనబడిన, జీవనాధార వ్యవసాయం, చేతివృత్తిపై ఆధారపడు చిన్నచిన్న వ్యాపార, వాణిజ్య రంగములలో మూలధనము చాలా తక్కువగా వినియోగింతురు. ఈ దేశములలో ఆధునిక పారిశ్రామిక రంగములలో ఉత్పత్తి విధానము మూలధనసాంద్రత గలిగియుండును. కొన్ని కొన్ని రంగములలో అయితే, ఈ మూలధన సాంద్రత అనుకున్నదానికన్నా ఎక్కువగా కనపడును, వాస్తవికంగా చెప్పాలంటే ఉత్పత్తి కారకాల లభ్యతకు సంబంధము లేకుండా ఉత్పత్తి పద్ధతుల ఎంపిక ఈ రయములో కనపడును. ఈ విధమైన ఉత్పత్తి పద్ధతుల ఎంపిక తక్కువ ఉపాధి అవకాశములు కల్పించును.

అభివృద్ధి చెందుతున్న దేశములలో వాస్తవిక పరిస్థితులు (ఎక్కువ జనభా మరియు నిరుద్యోగిత) దృష్ట్య ఆధునిక

పారిశ్రామిక రంగములలో మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతుల ఎంపిక సరైనది కాదని చెప్పవచ్చును. అయినను ఏ కారణం వలన ఆధునిక రంగములలో మూలధన సాంద్రత పద్ధతులను ఎంపిక చేయవలసివచ్చెనో ! వాస్తవికంగా అభివృద్ధి చెందుతున్న దేశములు శ్రమ సాంద్ర ఉత్పత్తి పద్ధతులను ఎంపికచేసిన ఆర్థిక వ్యవస్థకు మంచి ఫలితములు లభించునా ! అనునవి చర్చనీయాంశములుగా మిగులుచున్నవి. ఈ సందర్భముగా కొందరు ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం ఇక్కడ ఉదహరించుట జరిగినది. వీరి స్థిర అభిప్రాయం, అభివృద్ధి చెందుతున్న దేశాలు మరియు సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలమధ్య ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయంలో చాలా కారణముల వలన చిన్న చిన్న తేడాలుగలవు. ఈ కారణములు క్రింద వివరింపబడినవి.

అ. అభివృద్ధి చెందుతున్న దేశముల, చాలా వస్తువుల ఉత్పత్తి విషయములలో ఉత్పత్తి పద్ధతుల లభ్యత ఎక్కువగాఉండకపోవుట. కావున లభ్యమగు తక్కువ పద్ధతులలో ఎంపిక చేయవలయును. మరియు, శ్రమసాంద్రత పద్ధతుల ఆధారముగా ఉత్పత్తి చేయబడిన వస్తువులు పోటీ మార్కెట్టులో ఎక్కువగా గిరాకీ లేకపోవుట వలన అమ్మబడలేకపోవుట.

ఆ. లాభదాయక ఉత్పత్తి పద్ధతులు తక్కువగా ఉండుట మరియు, ఉత్పత్తి కారకాల అనుపాతం కొన్ని కారణములవలన స్థిరముగా ఉండుట వలన, ఉత్పత్తి ఫలరేఖ (L) అకారములో (లియోన్టిఫ్ ఉత్పత్తి ఫలరేఖ) ఉండుట వలన ఒక స్థాయి ఉత్పత్తి కారకాల అనుపాతం తప్పనిసరిగా ఎంచుకొనవలయును.

ఇ. ఉత్పత్తి పద్ధతులు ప్రపంచములో ఎక్కువ ఉండినప్పటికి అయా పద్ధతుల లభ్యత అభివృద్ధి చెందుతున్న దేశములకు లేకపోవుట వలన కూడా ఒక కారణము.

ఈ. అభివృద్ధి చెందుతున్న దేశముల ఆధునిక పారిశ్రామిక రంగములలో మూలధన సాంద్రత పద్ధతులు ఎంపిక చేసుకొనుటకు కారణము ఈ దేశములలో ఉత్పత్తి కారాకాల మార్కెటు ధర, వాటి సప్లైని ప్రతిబింబించవు. దీనికి కారణము అసంపూర్ణ మార్కెట్ లక్షణములు ఎక్కువగా ఉండుటవలన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి కారాకాల వినియోగము అవసరముకన్నా, ప్రభుత్వము ఇచ్చే సబ్సిడీల మీద కూడా ఆధారపడును.

ఈ నేపథ్యములో ఎ.కె.సేన్ ప్రతిపాదించిన ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విశ్లేషణమును ప్రత్యేకముగా వివరించుట చాలా అవసరము. ఇతడు తన గ్రంధమైన 'ఉత్పత్తి పద్ధతుల ఎంపిక' లో శ్రమ సాంద్రత, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతుల మధ్యగల వివాదాన్ని వివరించెను. కొన్ని ప్రమేయాల ఆధారముగా ఈ విషయమును వివరించెను.

అ. ఆర్థికరంగములో రెండు రంగాలుంటాయి. మొదటిది ఆధునికరంగం (ఎ) రెండోది సాంప్రదాయ రంగము (బి) దీనినే వెనుకబడిన రంగముగా పేర్కొనవచ్చును.

ఆ. (ఎ) రంగములో రెండు శాఖలుంటాయి. మొదటి శాఖలో మూలధన వస్తువులు, రెండవ శాఖలో వినియోగ వస్తువులు తయారవుతాయి.

ఇ. వేతనరేటును ధాన్యం రూపంలో ఉత్పత్తికన్నా ముందుగానే చెల్లిస్తారు.

ఈ. రెండు ఉత్పత్తి పద్ధతులుంటాయి. ఒకటి H అంటే మూలధనసాంద్రత గలది. రెండవది L అంటే శ్రమ సాంద్రత గల ఈ రెండు ఉత్పత్తి పద్ధతుల్లోను వేతన రేటు ఒకే విధంగా ఉంటుంది. అంతేకాక, కనీసస్థాయిలో ఉండి, స్థిరంగా ఉంటుంది.

ఉ. మూలధన సాంద్రత a - దీనిని ఇలా నిర్వచించడము జరిగినది వినియోగ వస్తువుల శాఖలో ఒకే శ్రామికునికి పూర్తి ఉపాధి కల్పించడానికి కావలసిన మూలధన సామాగ్రిని మూలధన వస్తువులు తయారు చేయడానికి పట్టే శ్రమ సంవత్సరాలు. ఉదాహరణకు ఒక యూనిట్ మూలధన పరికరాన్ని (ఒక శ్రామికునికి పని కల్పించడానికి) 5 మంది శ్రామికులు మూలధన రంగములో కావల్సివస్తే $a = 5/1$ అన్నమాట.

ఈ నమూనాలో వాడిన వివిధ సంకేతాలు దిగువున చెప్పబడినవి.

C = ధాన్యం ఉత్పత్తి

L = ఉపాధి కల్పించబడిన శ్రామికుల సంఖ్య

w = వేతనరేటు

W = వేతనాల బిల్లు

Pc = వినియోగ వస్తు శాఖలో తలసరి ఉత్పత్తి

Li = మూలధన వస్తుశాఖలో శ్రామికుల సంఖ్య

Le = వినియోగ వస్తుశాఖలో శ్రామికుల సంఖ్య

N.S = వరుసగా A రంగంలోని, సంప్రదాయ రంగములోని మిగులును సూచిస్తాయి..

LiQ = S/W

ప్రారంభకాలంలో, సంప్రదాయరంగంలోని మిగులు, వేతనరేటు, మూలధన శాఖలో నియమించే శ్రామికుల స్థాయి ప్రభావితము చేయును. ఏ ఉత్పత్తి పద్ధతి వాడినా ప్రారంభిక ఉద్యోగిత Lio ఒకే పరిమాణంలో ఉంటుంది. వేతవరేటు (W) రెండు ఉత్పత్తి పద్దతుల్లోను ఒకే విధంగా ఉంటుంది. కావున ఒకటన కాలంలో వినియోగ వస్తుశాఖలో శ్రామికుల సంఖ్య (Lci) మూలధన వస్తుశాఖలో ప్రారంభిక ఉపాధి, మూలధన సాంద్రత 'a' పై ఆధారపడి ఉండును. L ఉత్పత్తి పద్ధతి వల్ల వినియోగ వస్తురంగంలో మొదటి కాలంలో ఉపాధి -

Lci = S/w. 1/a

$C1 = Lc_1, Pc_1$

$= S/w. 1/a. Pc_1$

$= S/w. Pc_1/a$

అధిక మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతిని ఉపయోగిస్తే వచ్చే మొత్తము ఉత్పత్తి H ఈ దిగువున సూచించినట్లు ఉండును.

$Lc^1_1 = S/w. 1/a^1$

$C^1_1 = L^1_c, P^1_c,$

$= S/W, 1/a^1, P^1c,$

$= S/w, PC^1_1/a^1$

రెండింటి S/w సాధారణ కారకం కాబట్టి $P_C/a$ తీసుకొని రెండు పద్దతులు పోల్చవచ్చును

$Pc_1./a > Pc^1_1/a^1$ అయితే L ఉత్పత్తి వాడాలి

$Pc_1/a= Pc_1/a$ ఇలాంటప్పుడు రెండిట్లో ఏది వాడినా ఒకటే

$Pc_1/a= Pc^1_1/a$ ఇలా ఉంటే (H) ఉత్పత్తి పద్ధతి మేలైనది.

పై విశ్లేషణ మనం ఇదివరకు చదివిన మూలధన ఉత్పత్తి నిష్పత్తిని పోలిసున్నదని ప్రత్యేకంగా వివరించవలసిన అవసరం లేదు. పునఃపెట్టుబడి రేటు సూత్రాన్ని సేన్ ఇలా వివరించాడు.

ఆధునిక రంగంలో మిగులు C-w

L ఉత్పత్తి వల్ల లభించే మిగులు మొదటి కాలంతో..

$N_1 = C_1w$

$= LC_1Pc_1 \text{ X } WLc_1$

$= S/w. Pc_1/a - WS/w. 1/a$

$= S/w / 1/a(Pc_1 - W)$

H ఉత్పత్తి పద్ధతివల్ల వచ్చే మిగులు ఇలా ఉంటుంది.

$N - C^1_1 - w$

$= LC^1_1 PC^1_1 - w, LC^1_1$

$= S/w.1/aPC^1_1 - wS/w.1/a$

$= S/wa(PC^1_1-W)$

$= S/w\ (PC^1_1-W)\ /\ a^1$

S/w రెండింట్లోను సామాన్య కారకం. కావున ఈ రెండు ఉత్పత్తి పద్ధతులలో ఏది మేలైంది అనేది Pc - W/a ద్వారా తెలుసుకోవచ్చు.

$Pc^1 - W/a > Pc^1_1 - W/a_1$ ఇలాంటప్పుడు L పద్ధతే సరైనది

$Pc_1 - W/a < Pc^1_1 - W/a$ అయినప్పుడు H ఉత్పత్తి పద్ధతినే ఉపయోగించాలి,

పైన వివరించిన రెండు సూత్రములను ఈ క్రింది పటం-3 ద్వారా సంక్షిప్తీకరించబడినది



ఈ పటంలో నిలుపు అక్షంపై (oy) ఉత్పత్తిని, (oz) నిలుపు కేంద్రవైపు పై మూలధనాన్ని, అడ్డం అక్షంపై (ox) పై శ్రమను చూపెట్టబడినది. Ow వేతన రేఖ ఈ రేఖ వేతన బిల్లుకు ఉపాధికి గల సంబంధము తెలియచేయును. వేతనరేఖ సరళ రేఖ రూపంలో ఉంటుంది. OQ ఉత్పత్తి రేఖ. ఈ రేఖ ఆకారం శ్రమకు క్షీణప్రతిఫలం సూచించును. Ow కు OQ మధ్యగల తేడా లాభములను సూచించును. లాభమంతా పొదుపు చేయుదురను ప్రమేయం మీద OW కు OQ మధ్యగల దూరం పొదుపును తెలియజేయును. దీనినే పెట్టుబడికి కావలసిన మిగులుగా పేర్కొనవచ్చును.

ఈ పటంలో T వద్ద ఉత్పత్తి గరిష్టం. OK ప్రారంభిక మూలధనము, KL అధిక మూలధన సాంద్రతగల ఉత్పత్తి పద్ధతి అయితే $KL^1$ తక్కువ మూలధన సాంద్రత గలది. తక్కువ మూలధన సాంద్రతగల ఉత్పత్తి పద్ధతివలన ఉత్పత్తి గరిష్టమే కాకుండా ఉపాధికూడా అధికం ($OL_1$) మరియు మిగులుకూడా ($TT_1$) గరిష్టము. దీనినే పోలాక్ - బుకనన్ ప్రతిపాదించిన కనీస మూలధన - ఉత్పత్తి సూత్రం (Least Capital - output ratio Criterion) గా అర్ధం చేసుకొనవచ్చును.

ఎక్కువ మూలధన సాంద్రతగల ఉత్పత్తి పద్ధతుల వలన తక్కువ ఉపాధి, తక్కువ ఉత్పత్తి లభించినా మిగులు మాత్రం అధికంగానే ఉంటుంది. (%రా%) మిగులు ఎక్కువగా లభించే పద్ధతులు అధిక పెట్టుబడి రేటుకు దారితీసి వృద్ధిరేటును అధికం చేయును. ఈ రెండు రకాల ఉత్పత్తి పద్దతులు కూడా పునఃపెట్టుబడి రేటును అధికం చేస్తాయి. గ్యాలెన్సన్, లైబెన్ స్టెయిన్ వాదన ప్రకారం ఈ రెండు ఉత్పత్తి పద్దతులు కూడా పునఃపెట్టుబడి రేటును గరిష్టము చేసే ఉత్పత్తిలేనని, కానీ సేన్ అభిప్రాయం పై రెండు సూత్రముల మధ్య ఘర్షణ ఉందని. ప్రస్తుత అవసరాల దృష్ట్యా ఉత్పత్తి. ఉపాధికి ప్రాధాన్యత ఇస్తే శ్రమ సాంద్రత పద్ధతి ఉపయోగించి వృద్ధిరేటు కుంటుపడుతుంది. వృద్ధిరేటు ప్రాధాన్యతయిస్తే (మూలధన సాంద్రత పద్దతులకు ప్రాధాన్యత ఇస్తే) సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ ఘర్షణను తొలగించడానికి ఎ.కె.సేన్ కాల పరంపర విశ్లేషణను రూపొందించాడు.

**16.6. సేన్ కాల పరంపర విశ్లేషణ :**

ఈ సూత్రం ప్రకారం ఒక ఆర్థిక వ్యవస్థ ఒక ప్రణాళికా కాలానికి వినియోగ వస్తువుల అత్యధిక ప్రవాహ ఉత్పత్తినిచ్చే ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయాలి. ఈ విశ్లేషణలో రెండు ఉత్పత్తి పద్ధతులు ఉన్నాయి. ఒకటి అధిక మూలధన సాంద్రత పద్ధతి. రెండు అల్పమూలధన సాంద్రత ఉత్పత్తి సద్ధతి. ఈ రెండిటి మధ్య ఎంపిక ఎలా జరగాలన్నది ఈ విశ్లేషణ వివరిస్తుంది. ప్రారంభకాలంలో అధిక మూలధన సాంద్రత పద్ధతుల ద్వారా జరిగిన ఉత్పత్తి వృద్ధిరేటు కన్న తక్కువ మూలధన సాంద్రత పద్ధతిలో వృద్ధిరేటు తక్కువగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి ప్రక్రియలో మొదట అల్పమూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎక్కువగా ఉండును. కాలగమనంలో, అధికమూలధన సాంద్రత ఉత్పత్తులు, అల్పమూలధన సాంద్రత పద్ధతులకన్నాఎక్కువగా ఉంటాయి. కావున ప్రారంభంలో కోల్పోయిన ఉత్పత్తి పూరించుకుంటుంది. కోల్పోయిన వినియోగాన్ని పూరించబడే కాలం, ప్రణాళికాకాలం రెండు ఒక దానికి ఒకటి సమానం అయితే ఇక్కడ ఏ పద్ధతినైనా వాడవచ్చు. ప్రణాళికాకాలాన్ని కోల్పోయినకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తి పద్ధతి ఎంపిక జరుగుతుందని సేన్ వివరిస్తాడు. ఈ సూత్రం ప్రకారం అల్పమూలధన సాంద్రత పద్ధతి. అధిక మూలధన సాంద్రత కంటే ఎక్కువ మొత్తం ఉత్పత్తిని ఇచ్చినప్పుడు ప్రణాళికాంతంవరకు శ్రమసాంద్రత పద్ధతులు .. వాడితే ప్రమాదం వస్తుంది. దీనివల్ల భారీ పరిశ్రమల అభివృద్ధి పడిపోవడమేకాక, ఈ పద్ధతులవల్ల వేతనరేటు పెరిగి, తలసరి సాంద్రత పద్ధతులు ఉపయోగిస్తే ప్రస్తుత వినియోగం, ఉపాధి దెబ్బతింటాయి. ఈ విశ్లేషణలో వినియోగాలను పూరించబడే . తగ్గుతుంది. ఒకవేళ వినియోగాన్ని పూరించే కాలం-ప్రణాళికా కాలంకంటే తక్కువగా ఉన్నప్పుడు అధిక మూలధన కాలానికి ప్రధాన్యత ఇచ్చాడేకాని దానిని' నిర్ణయించే కారకాలను వివరించలేదు. అభివృద్ధి గమ్యాన్ని చూపాడేకాని, అగమ్యాన్ని ఏవిధంగా చేరాలనే మార్గాలను తెలుపలేదు.

వకీల్, బ్రహ్మనందా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి పద్ధతుల ఎంపిక చేసేటప్పుడు ఈ క్రింది అంశాలను గృష్టిలో ఉంచుకోవాలని వివరించారు. (అ) స్వల్పకాలంలో నేర్చుకోగలిగే విజ్ఞానం (ఆ) ప్రారంభిక తక్కువ పెట్టుబడిగలవి (ఇ) పెట్టుబడి ఫలనకాలాన్ని తగ్గించేవి (ఈ) ప్రత్యేక నైపుణ్యంగల శ్రామికులపై తక్కువ పెట్టుబడి కలిగినవి (ఉ) కొరతగానున్న సనరులను పొదుపు చేసేవి. మరియు (ఊ) ఉత్పత్తి స్థాయులను, ఖనిజాలు, విద్యుచ్ఛక్తి సరఫరాను పెంచె ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. పై అంశాలతోపాటు, స్థానిక పరిస్థితులు, అవసరాలు దృష్టిలో ఉంచుకొని, అనుకూల సాంకేతిక విజ్ఞానాన్ని అనుసరించెందుకు మార్గదర్శక సూత్రాలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏర్పరచుకోవాలని వాదించారు.

ఉత్పత్తి పద్ధతుల ఎంపిక సమస్య గురించి ఆచార్య గౌతమ్ మాథుర్ ప్రకారం కొన్ని అంశాలను ఎంపిక చేయవలయునని వివరించాడు (అ) ప్రారంభిక వనరులు (ఆ) ప్రణాళికా లక్ష్యాలు (ఇ) నిజవేతనరేటు (ఈ) సాంకేతిక పరిజ్ఞానము (ఉ) వివిధ వర్గాల ప్రవృత్తులు. అభివృద్ధి మార్గములో ప్రస్తుత, భవిష్యత్ వినియోగంకోసం, మిగులుగాఉన్న శ్రామికులకు ఉపాధి కల్పించడమేకాక, మూలధన సంచయాన్ని శీఘ్రం చేయడానికి అనుకూలమైన అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించుకోవాలి. ఇతను ప్రతిపాదించిన భారీ పరిశ్రమల వ్యూహంలో కూడా రెండు రకాల ఉత్పత్తి పద్ధతులను వాడతారు. ఈ వ్యూహంలో వినియోగ వస్తువుల ఉత్పత్తికి శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతులు ఉపయోగిస్తారు. వేతన వస్తువుల వ్యూహములో ప్రధానంగా శ్రమ సాంద్రత పద్ధతులు, భారీ అభివృద్ధి వ్యూహంలో మూలధన సాంద్రత, శ్రమ సాంద్రత పద్ధతులు, వినియోగ వస్తువులను తయారుచేసే యంత్ర పరికరాల వ్యూహంలో మూలధన సాంద్రత పద్ధతులు వాడతారు. ఏ రకమైన వ్యూహాన్ని ఎంపిక చేసుకోవాలనేది దేశ అభివృద్ధి స్థాయి, ప్రారంభిక జనాభా మొదలైన అంశాలను బట్టి ఉంటుంది.

**16.7. అభివృద్ధి చెందుతున్న దేశాలు - సరియైన ఉత్పత్తి పద్ధతులు :**

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎంపిక చేసుకొనవలసిన ఉత్పత్తి పద్ధతులు అనే అంశము కొంతకాలంగా ఆర్థికశాస్త్రవేత్తలను, ప్రాణాళిక రచన చేసేవారిని వెంటాడుతున్న ముఖ్య సమస్య. దీనికి ముఖ్య కారణము, పశ్చిమ దేశాలనుంచి దిగుమతి చేసుకున్న

మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులు అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థికవ్యవస్థ పై అవసరమైనటువంటివిగాని, అనుకున్నటువంటివిగాని ప్రభావము చూపలేదు. ఈ ఆర్థిక విధాన ఫలితాలు, కొన్ని ప్రాంతములు ముఖ్యముగా ఓడరేవులు గల పట్టణములయందు ఆర్థిక కార్యకలాపాలు కేంద్రీకృతమవుటయేగాక ఈ ప్రాంతములందే ఉపాధి అవకాశములు ఏర్పడినవి. గ్రామీణ ప్రాంతములు, చిన్న చిన్న నగరములు, పట్టణములు అభివృద్ధికి నోచుకొనలేని పరిస్థితి ఏర్పడినది. ఈ పశ్చిమమూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతిని దిగుమతి చేసుకోను విధానమువలన ఒక ఉపాధి అవకాశము కలుగజేయుటకు సగటు చాలా ఎక్కువగా ఉండేది.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎన్నో ముఖ్యసమస్యలు వెంటాడుతుండును. అందు ముఖ్యమైనవి పెట్టుబడికి వనరుల కొరత, భారీ పరిశ్రమలకు కావలసిన మౌలిక సదుపాయములు (%×అటత్శుిర్తీఙబతీవ%) పెంపొందించడానికి అవసరమైన పెట్టుబడికొరత, పశ్చిమ దేశాలనుంచి సాంకేతిక పరిజ్ఞానం, మూలసాంద్రత ఉత్పత్తి పద్ధతులను దిగుమతి చేసుకొనుటకు అవసరమైన విదేశమారక ద్రవ్య కొరత ఈ కారణములవలన ఉత్పత్తి పద్ధతులను దిగుమతి చేసే ఆర్థిక విధానము. అభివృద్ధి చెందుతున్న దేశాల పరిస్థితులకు అనువైనది కాదని చెప్పవచ్చును. కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారము. ఈ దేశాలలో లభ్యమగు ఉత్పత్తి కారకాలు, వనరులను దృష్టిలో ఉంచుకొని చూచినయెడల, ధనిక దేశాలు అవలంభించే ఉత్పత్తి విధానాలు . సరియైనవికావు. అస్టీన్ రాబిన్సన్ అభిప్రాయం ప్రకారము “అభివృద్ధి చెందుతున్న దేశాలు వారి వారి వనరుల లభ్యతనుబట్టి, అవసరాలు ప్రాముఖ్యతలను బట్టి సరియైన ఉత్పత్తి పద్దతిని తయారు చేసుకొనవలెను. ఈ సందర్భములో అభివృద్ధి చెందిన దేశాలు వదలివేసిన ఉత్పత్తి పద్ధతుల ఎంపిక దేశాలు వదలివేసిన ఉత్పత్తి పద్ధతులను కూడా పరిగణలోనికి తీసుకొనవచ్చును. ఈ సందర్భములో కిండిల్ బర్గర్ చెప్పిన ఉదాహరణ ఇక్కడ చెప్పుట జరిగినది. కిండిల్ బర్గర్ జపాను దేశము జౌళి పరిశ్రమల అభివృద్ధికి బ్రిటీష్ వారు వదిలివేసిన యంత్రములు. ఉత్పత్తి పద్ధతులను వాడుకొని ప్రగతి సాధించారు. కానీ కిండిల్ బర్గర్ గారి అభిప్రాయము చాలామంది శాస్త్రవేత్తలు వ్యతిరేకించారు.

(అ) ఈ ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయము ప్రకారము వదిలివేసిన ఉత్పత్తి పద్ధతులు ఉత్పత్తి సామర్థ్యము తక్కువగా ఉండి, సగటు వ్యయము ఎక్కువగా ఉండును. కావున వనరులను కొత్తకొత్త ఉత్పత్తి పద్దతులను కనుగొనడానికి ఉపయోగించుట మంచి పద్ధతి.

(ఆ) ఈ వదలివేసిన యంత్రాలు, ఉత్పత్తి పద్ధతులకు కావలసిన ముడిసరుకులు, యంత్రసామాగ్రి, నైపుణ్యము ఎక్కువ కాలము లభ్యముకాకపోవచ్చును.

(ఇ) అభివృద్ధి చెందుతున్న దేశాల, వాతావరణ పరిస్థితులు, సాంస్కృతిక పరిస్థితులు, వ్యవస్థాపరమైన పరిస్థితులు, అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితులకంటే భిన్నముగా ఉండుటవలన, కిండిల్ బర్గర్ సూచన అచరణీయముకాదు.

**16.8. మధ్యస్థ ఉత్పత్తి పద్ధతి :**

అభివృద్ధి చెందుతున్న దేశాలు, వాటికి ఉన్న అన్ని సమస్యలు, అవసరాలు దృష్టిలో ఉంచుకొని, వారికి అనువైన, ఆచరణీయమైన ఉత్పత్తి పద్ధతుల సృష్టించుకొనవలెను. వారి సమస్యలు అవసరములు వారికి తెలినంతగా పై దేశములవారికి, ముఖ్యముగా అభివృద్ధి చెందిన దేశాలకు తెలియవు. కావున ఓ క్రొత్త ఉత్పత్తి పద్ధతి - మూలధనము పొదుపుచేస్తు శ్రమను ఎక్కువగా వినియోగించెడి ఉత్పత్తి పద్ధతి కనుగొనవలసినది. ఈ ఉత్పత్తి పద్ధతి, పాశ్చత్యదేశముల వలె మూలధన సాంద్రత కాకుడదు మరియు పూర్తిగా శ్రమపైన ఆధారపడకూడదు. వీరు కనుగొనవలసిన ఉత్పత్తి పద్దతి ఈ రెండింటికి ‘మధ్యస్థము’గా ఉండవలయును. ఈ మధ్యస్తము’ అనే భావము మొదటిగా చెప్పినవాడు సూమేకర్.

సూమేకర్ అభిప్రాయం, అభివృద్ధి చెందుతున్న దేశాలు ముఖ్యమైన సమస్య జనాభా పెరుగుదల. నిరుద్యోగంఅధికశ్రమ కావున ఈ సమస్యలను పరిష్కరించి ఉత్పత్తి పద్ధతులను కనుగొనుట ఆచరించవలెనని భోదించినాడు. ఆర్థిక విధానముగాని,

ఉత్పత్తి పద్ధతులనుగాని కేవలము ఆదాయము, ఉత్పత్తి పెంచుటయందె లక్ష్యము చేసుకొని ఉపాధి అవకాశములకు ప్రాముఖ్యము ఇవ్వకపోవుట చాలా తప్పు పద్ధతిగా చెప్పెను. ఇంకా చెప్పాలంటే ఈ పద్ధతి నిశ్చల పరిస్థితికి ఆర్థిక వ్యవస్థ నెట్టి వేయును. కాని ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు చలనముగా ఉండి, ప్రజల అవసరములు, మనోభావములకు అనుగుణంగా ఉండవలెను. ప్రజలను, ఉత్పత్తి ప్రక్రియలో ప్రతీ అంచెయందు ఎక్కువగా భాగస్వామ్యము చేయు ఉత్పత్తి పద్ధతి విధానము ఎంపిక చేయవలెను. ఈ పద్ధతివలన ప్రారంభదశలో ఉత్పత్తి తక్కువగా ఉన్నను రాను రాను ఆర్థిక వ్యవస్థ చలన లక్షణాలను కలిగి తరువాతి కాలంలో ఎక్కువ ఉత్పత్తి సాధించుటకు అవకాశములు ఎక్కువగా ఉండును.

షూమేకర్ అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలకు పరిష్కారము ఈ క్రింది విధముగా సూచించెను.

(అ) ప్రజలు నివసించు ప్రదేశములకు సమీపంగా వారికి ఉపాధి అవకాశము కలుగచేయవలెను. దీనివలన వలసను నియంత్రించవచ్చును

(ఆ) ఈ ప్రదేశములలో ప్రజలు నివసించుటకు కావలసిన సదుపాయము చౌకగా దొరకవలెను. పరిజ్ఞానము, నైపుణ్యము కావలెనను గిరాకీ తక్కువగా ఉండవలెను.

(ఇ) ఉత్పత్తి పద్ధతులు ఖచ్చితముగా సరళముగా ఉండవలెను. ఎక్కువ సాంకేతిక ఉండవలెను.

(ఈ) ఉత్పత్తి ఆ ప్రాంతములో లభ్యమగు ముడిసరుకులను ఉపయోగించి చేయవలెను, మరియు ఉత్పత్తికూడ ఆ ప్రాంత వినియోగము కోసము ముఖ్యము ఉద్దేశించబడవలెను. జరుగవలెనని

పై చెప్పబడిన నాలుగు సూచనలు పరిగణలోనికి తీసుకుంటే ఆర్థికాభివృద్ధి ప్రణాళిక 'ప్రాంతీయ' విధానముగా అంతర్లీనముగా తెలియజేయుచున్నది. ఈ విధానము వలన చిన్న చిన్న పట్టణములు అభివృద్ధి చెంది, ఉపాధి అవకాశములు మిక్కిలి ఎక్కువగా కలుగును. దీనివలన పట్టణ ప్రాంతాలకు వలసను బాగా తగ్గించవచ్చును. ఈ పద్ధతిలో ఫలితములు మధ్యస్థ ఉత్పత్తి 'ఉత్పత్తి' ఎంతో ఉపకరించును.

అభివృద్ధి చెందుతున్న దేశములలోగల మూలధన కొరత కారణముగా, మూలధన సాంద్రత ఉత్పత్తి పాత ఉత్పత్తి పద్ధతి కాకుండా మధ్యస్తముగా ఉండవలెను. అసలు ప్రశ్న 'మధ్యస్త ఉత్పత్తి పద్ధతి అనగా ఏమి? ఈ ప్రశ్నకు షూమేకర్ ఉదాహరణ పూర్వకము నిర్వచించెను. ఈయన అభిప్రాయ ప్రకారము. నిర్వచనమును యంత్ర సామాగ్రి వ్యయరూపములో చెప్పెను. ఒక వస్తువు ఉత్పత్తికి దేశీయ ఉత్పత్తి పద్ధతి ప్రకారము వ్యయముగాను, అదే వస్తువు ఆధునిక పరిజ్ఞాన ఉత్పత్తి పద్ధతి ప్రకారము 1000 అయినప్పుడు, మధ్యస్త ఉత్పత్తి వ్యయం ఈ రెండింటికి మధ్యస్తముగా అనగా 100 : ఉండును. . ఈ మధ్యస్థ ఉత్పత్తి పద్ధతి, దేశీయ ఉత్పత్తి పద్ధతి కంటే ఎక్కువ ఉత్పత్తి, మరియు ఆధునిక విదేశీ ఉత్పత్తి కంటే తక్కువ వ్యయము కలిగి ఉండును. ఈ ఉత్పత్తి పద్ధతి, చవుక, చిన్నది, మూలధన పెట్టుబడి సమానము ఎక్కువ విస్తృతముగా పంపిణి చేయును. మరియు ప్రాంతీయ అవసరములకు, ఉత్పత్తి కారకాలరాశి లభ్యత అనుగుణంగా ఉండును. పేద ప్రజలకు అభివృద్ధి ప్రక్రియభాగస్వామ్యం కలుగజేసి ఉపాధి అవకాశములను పెంచును.

**16.9. సారాంశము :**

అభివృద్ధి చెందుతున్న దేశాలు, వాటికి లభ్యమవుతున్న వనరులను సమర్థనీయంగా వినియోగించుకొనుచుఏర్పరచుకొన్న లక్ష్యాలు సాధించుటకు ఉపయోగకరమైన ఉత్పత్తి పద్ధతులను ఏ విధంగా ఎంపిక చేసుకొనవలెనో ఈ పాఠంలో వివరించుట జరిగినది. ఉత్పత్తి పద్ధతులలో ఎన్నో ప్రత్యామ్నాయాలు గలవు. ఇవి ఎక్కువగా ఉత్పత్తి కారకాల సమ్మేళనమునకు సంబంధించినవి. ఉత్పత్తి పద్ధతులలో ముఖ్యమైనవి రెండు 1. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి 2. మూలధన సాంద్రత ఉత్పత్తి ముఖ్యమైన అంశము. ఏ దేశములోనయినా ఉత్పత్తి పద్ధతి. ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయము ఆర్థిక విధానములో ఒక పద్ధతుల యొక్క విషయములో ఒక నిర్ణయమునకు చేయుటకు ముందుర ఆయా దేశముల ఆర్థిక విధానంలో నిర్దేశించుకొనిన దృష్టిలో ఉంచుకొనవలెను.

అభివృద్ధి చెందుతున్న దేశములలోని వాస్తవిక పరిస్థితులు ఏర్పరచుకొన్న లక్ష్యాలు, అవసరములు, ఉత్పత్తి కారకాల నాణ్యత, వాటి లభ్యత ధర మొదలగు కారణముల వలన, ఉత్పత్తి పద్ధతుల ఎంపిక అంత సులభముకాదు. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతికి, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతికి అనుకూల వాదనలు, ప్రతికూల వాదనలు గలవు. అభివృద్ధి చెందుతున్న దేశములు 5 వాటికిగల వాస్తవిక పరిస్థితుల దృష్య మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతుల ఎంపిక చేయుట సరైన పద్ధతి కాదని ఎక్కువ ఆర్థికశాస్త్రవేత్తల అభిప్రాయం. కాని ఆధునిక పారిశ్రామిక రంగము మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులను తప్పని పరిస్థితులలో ఎంపిక చేసుకొనవలెను. అదేవిధంగా జీవనాధార వ్యవసాయరంగము చేతివృత్తిపై ఆధారపడు, చిన్నచిన్న వ్యాపార వాణిజ్య రంగములలో శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకొనవలెను.

ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయప్రకారము అభివృద్ధి చెందతున్న దేశాలు ఉత్పత్తి పద్ధతులను ఎంపికచేయునప్పుడు. ముఖ్యముగా పరిగణలోనికి తీసికొనవలసిన అంశాలు (1) స్వల్పకాలంలో నేర్చుకొనిన సాంకేతిక విజ్ఞానము (2) ప్రారంభిక తక్కువ పెట్టుబడిగలవి (3) పెట్టుబడి ఫలకాలన్ని తగ్గించేవి. (4). ప్రత్యేక నైపుణ్యముగల శ్రామికుల తక్కువ పెట్టుబడి గలిగినవి (5) కొరతగావున్న వనరులను పొదుపు చేసేవి. మరియు (6) ఉత్పత్తి స్థాయిలను ఖనిజాలు, విధ్యుతచ్ఛక్తి సరఫరాను పెంచె ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకొనవలెనని సూచించారు. ఈ అంశములతోపాటు స్థానిక పరిస్థితులు, అవసరాలు దృష్టిలో పెట్టుకొని, అనుకూల సాంకేతిక విజ్ఞానాన్ని అనుసరించేందుకు మార్గదర్శక సూత్రాలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏర్పరచుకోవాలని సూచించారు. షూమేకర్-అను ఆర్థికశాస్త్రవేత్త అభివృద్ధి చెందుతున్న దేశముల ముఖ్యమైనసమస్యలైన జనాభా పెరుగుదల, నిరుద్యోము, అధికశ్రమ కావున ఈ సమస్యలు పరిష్కరించే ఉత్పత్తి పద్ధతులను ఎంచుకొనవలెనని సూచించారు. షూమేకర్ అభిప్రాయం ప్రకారము అభివృద్ధి చెందుతున్న దేశాలు వాటికి ఉన్న అన్ని సమస్యలు అవసరములు వాటికి తెలిసినంతగా పై దేశములవారికి ముఖ్యముగా అభివృద్ధి చెందుతున్న దేశములకు తెలియవు. కావున ఓ క్రొత్త ఉత్పత్తి పద్ధతి కనుగొనవలసిన అవశ్యకత కలదని పేర్కొనెను. ఈ ఉత్పత్తి పద్ధతి ప్రాశ్చత్యదేశములవలె మూలధన సాంద్రత కాకూడదు, పూర్తిగా శ్రమపైన ఆధారపడకూడదు. వీరు మధ్యస్త ఉత్పత్తి పద్ధతిని ఎంచుకొనవలెనని సూచించెను.

**16.10. ముఖ్యపదాలు :**

1. ఉత్పత్తి పద్ధతి : వస్తు ఉత్పత్తి చేయు విషయమున ఉత్పత్తి కారకాల సమ్మేళనము
2. మూలధన సాంద్రత : మూలధనము ఎక్కువగా ఉపయోగించి చేయు ఉత్పత్తి విధానము
3. శ్రమ సాంద్రత : శ్రమ ఎక్కువగా ఉపయోగించి చేయు ఉత్పత్తి విధానము

**16.11. నమూనా ప్రశ్నలు :**

1. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి అనగానేమి ? ఈ ఉత్పత్తి పద్ధతి యొక్క అనుకూలతలు ప్రతికూలతలు వివరింపుము?
2. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి అనగానేమి? ఈ ఉత్పత్తి పద్ధతియొక్క అనుకూలతలు ప్రతికూలతలు వివరింపుము?
3. ఎ.కె.సెన్ ప్రతిపాదించిన ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విశ్లేషణమును తెలుపుము ?
4. షూమేకర్ మధ్యస్త ఉత్పత్తి పద్ధతి లక్షణములు తెలుపుము?

**16.12. చదువవలసిన గ్రంథాలు :**


1. A.P. Thirlwall : Growth & Development with special
2. M.P. Todari : Economic Development
3. Dholakia : Theory of Economic Growth
4. G. M. Meir & J.E. Rauch : Leading issues in Economic Development


డా॥ యమ్. భవాని శంకరరావు

పాఠము -17

# అవస్థాపన సౌకర్యాలు - ఆర్థికాభివృద్ధి

17.0 ఉద్దేశ్యాలు

17.1 పరిచయం

17.2 అవస్థాపన సౌకర్యాల అర్ధ వివరణ

17.3 అవస్థాపన సౌకర్యాల రకాలు

17.3.1 సామాజిక మౌలిక సదుపాయాలు.

17.3.2 భౌతిక మౌలిక సదుపాయాలు

17.4 ఆర్థికాభివృద్ధిలో ఆర్థిక మౌలిక సదుపాయాల పాత్ర

17.5 మౌళిక సదుపాయాల పెట్టుబడి దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుంది?

17.5.1 సమ్మిళిత వృద్ధి

17.5.2 పారిశ్రామికాభివృద్ధి

17.5.3 పెట్టుబడి మరియు ఉపాధి

17.5.4 వ్యవసాయ రంగం

17.5.5 అభివృద్ధి చెందుతున్న వాణిజ్యం

17.6 మౌలిక సదుపాయాల ప్రాముఖ్యత

17.7 ఆర్థిక అవస్థాపన సౌకర్యాల యొక్క ప్రాముఖ్యత

17.8 అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవస్థాపన సౌకర్యాలు

17.9 మౌలిక సదుపాయాల కోసం నిధుల కేటాయింపు

17.10 కీలక ఆర్థిక అవస్థాపన సౌకర్యాలు

17.10.1 విమానాశ్రాయాలు

17.10.2 టెలికమ్యూనికేషన్స్ మరియు సాంకేతిక పరిజ్ఞానం

17.10.3 వంతెనలు

17.10.4 శక్తి, చమురు మరియు వాయువు

17.10.5 రైల్వేలు, సబ్‌వేలు మరియు మెట్రో

17.10.6 జాతీయ రహదారులు

17.10.7 నీటి సరఫరా మరియు నీటిపారుదల ప్రాజెక్టులు

17.10.8 వ్యర్థపదార్థాలు నిర్వహణ

17.10.9 ఓడరేవు మౌలిక సదుపాయాలు

17.10.9.1 సాగరమాల

17.10.9.2 జల్‌మార్గ్ వికాస్ ప్రాజెక్టు (JMVP)

17.10.9.3 సెంట్రల్ రోడ్ మరియు అవస్థాపన సౌకర్యాల నిధి

17.11 ముందుకు దారి

17.12 స్థిరమైన మౌలిక సదుపాయాలు

17.13 ముగింపు

17.14 మాదిరి పరీక్షా ప్రశ్నలు

17.15 ఆచూకి గ్రంథాలు

**17.0 ఉద్దేశ్యాలు:**

ఆర్థిక వ్యవస్థ సజావుగా సాగేందుకు మౌలిక సదుపాయాలు చాలా అవసరం మరియు ముఖ్యమైనవి. ఇవి అభివృద్ధి చక్రాల లాంటిది. ఇవి లేకుండా ఆర్థిక వ్యవస్థ పనిచేయదు.

వ్యవసాయ అభివృద్ధి గణనీయమైన స్థాయిలో, నీటిపారుదల, రుణం, రవాణా, విద్యుత్, మార్కెటింగ్, శిక్షణ మరియు విద్య యొక్క తగినంత విస్తరణ మరియు అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది.

పారిశ్రామిక ఉత్పత్తికి యంత్రాలు మరియు పరికరాలు మాత్రం అవసరం కానీ దానితో పాటు విద్యుత్, మానవశక్తి, నిర్వహణ, బ్యాంకింగ్, బీమా మొదలగున్నవి మౌలిక రంగం అభివృద్ధికి సహాయపడతాయి.

పెట్టుబడిని ప్రోత్సాహించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి అనేక ఆర్థిక పెట్టుబడులు పెరగడానికి ఒక ముందస్తు షరతు. మౌలిక సదుపాయాలున్న ప్రాంతాలు పెట్టుబడి కోసం మరింత ఎక్కువ మూలధనాన్ని ఆకర్షించుడంలో విజయం సాధిస్తాయి.

ఉపాధి అవకాశాల కల్పనలో మౌలిక సదుపాయాలు కీలకపాత్ర పోషిస్తాయి. ఇవి కార్మికుల కదలిక, సామర్థ్యం మరియు ఉత్పాదకతను మెరుగుపరుస్తాయి.

**17.1 పరిచయం:**

మౌలిక సదరుపాయాలు అనునవి ఒకదేశం యొక్క ఆర్థిక వృద్ధికి ప్రాతిపదికగా పనిచేసే వ్యవస్థలు మరియు సౌకర్యాల సేకరణ. ఆర్థికాభివృద్ధి, పారిశ్రామికీకరణ, మెరుగైన జీవనశైలి మరియు అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలకు అవసరమైన సేవలు మరియు సౌకర్యాలు ఇందులో ఉంటాయి. రోడ్లు, రైల్వేలు, వంతెనలు, నీటి సరఫరా, మురుగునీరు, విద్యుత్ గ్రిడ్‌లు మరియు టెలికమ్యూనికేషన్‌ల నిర్మాణం సమాజం యొక్క ఆర్థిక వ్యవస్థను పెంచే పెద్దస్థాయి ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఉదాహరణలు. ఇలాంటి అవస్థాపన సౌకర్యాలు సమాజం మరియు పర్యావరణాన్ని నియంత్రణ చేసే విధానాలు కలిగి ఉంటాయి. అవస్థాపన అభివృద్ధి ఇతర వ్యవస్థలు, నిర్మాణాలు మరియు సేవలకు మనుగడ కోసం పునాదులు వేస్తుంది. అయితే అవస్థాపన మెరుగుదలలు వాటిని దీర్ఘకాలంలో వృద్ధి చేస్తాయి. ఏ విధమైన ఆర్థికవృద్ధికి, ప్రాథమిక పెట్టుబడి మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరం. ఇది లేకుండా, సాంప్రదాయ నమూనాను మించి ఏ ఆర్థిక వ్యవస్థ పురోగమించే అవకాశం ఉండదు. ముఖ్యంగా, భారతదేశం లాంటి దేశాలకు ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడంలో మౌలిక సదుపాయాల వృద్ధి ఎంత పెద్ద పాత్ర పోషిస్తుందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

శ్రామిక మరియు మూలధన రూపంలో ఉన్న విస్తారమైన వనరుల కారణంగా, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులలో భారతదేశం చాలా ఆశాజనక ఫలితాలను చూపింది. అందువలన, భారతదేశంలో పారిశ్రామిక మరియు వ్యాపార మౌలిక సదుపాయాలలో స్థిరమైన వృద్ధి ఉన్నది. ఇది గణనీయమైన రాబడిని ఇస్తుంది మరియు దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది.

**17.2 అవస్థాపన సౌకర్యాల అర్థ వివరణ:**

అవస్థాపన అనునది ఒకదేశం, నగరం లేదా ఇతర ప్రాంతానికి సేవ చేసే సౌకర్యాలు మరియు వ్యవస్థల సముదాయం. అవస్థాపన సౌకర్యాలు అనే పదం 1875వ సంవత్సరం నుండి ఫ్రెంచ్‌లో మరియు 1887వ సంవత్సరం నుండి బ్రిటన్‌లో ఉపయోగించబడుతుంది. దీని అర్థం ఏదైనా ఆపరేషన్ లేదా విధానానికి ఆధారం అయ్యే ఇన్‌స్టాలేషన్స్. ఇది ఫ్రెంచ్ నుండి తీసుకున్న రుణపదం, ఇది ఇప్పటికే సబ్ స్ట్రేట్ పదార్థాలతో కూడిన రోడ్‌బెడ్‌ను ఏర్పాటు చేయడానికి ఉపయోగించబడినది, రైల్ రోడ్ ట్రాక్‌లు లేదా నిర్మించిన పేవ్‌మెంట్ దానిపైన వేయడానికి ముందు అవసరం. ఈ పదం ఫ్రెంచ్ పదం నిర్మాణం (Structure) నుండి నిర్మాణం (Structure) అనే లాంటిన్ పదం నుండి తీసుకోబడినది. ఈ నిర్మాణాలు చాలావరకు భూగర్భంలో ఉన్నాయి. ఉదాహరణకు, సొరంగాలు, నీరు, వాయువు వ్యవస్థలు మరియు రైల్వేలు, 1940వ సంవత్సరంలో NATO ఏర్పడిన తరువాత ఈ పదం యొక్క సైన్యం అమెరికాలో కరెన్సీని సాధించింది. అదేవిధంగా, 1970వ సంవత్సరం నాటికి దాని ఆధునిక పౌరకోణంలో పట్టణ ప్రణాళికాకర్తలు దీనిని స్వీకరించారు.

1987వ సంవత్సరంలో అమెరికా జాతీయ పరిశోధన కౌన్సిల్ ప్యానెల్ పబ్లిక్ వర్క్స్ అవస్థాపన సౌకర్యాలు అనే పదాన్ని స్వీకరించింది. దీని ప్రకారం, జాతీయ రహదారులు, వీధులు, రోడ్లు, వంతెనలు, సామూహిక రవాణా, విమానాశ్రయాలు, వాయు మార్గాలు, నీటి సరఫరా, నీటి వనరులు, మురుగునీటి నిర్వహణ, ఘన వ్యర్థాల చికిత్స, విద్యుత్‌చ్ఛక్తి ఉత్పత్తి మరియు పంపిణీ, టెలికమ్యూనికేషన్స్ మొదలగునవి ఉంటాయి. అవస్థాపన సౌకర్యాల యొక్క గ్రహణ శక్తి ఈ పబ్లిక్ వర్క్స్ సౌకర్యాలు మాత్రమే కాకుండా, నిర్వహణ విధానాలు, నిర్వహణ పద్ధతులు మరియు అభివృద్ధి విధానాలు కూడా సామాజిక డిమాండ్ మరియు భౌతిక ప్రపంచంతో కలిసి సంఘర్షణ చెందుతుంది.

**17.3 అవస్థాపన సౌకర్యాల రకాలు:**

అవస్థాపన సౌకర్యాలను రెండు వర్గాలుగా వర్గీకరించబడును. వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**17.3.1 సామాజిక మౌలిక సదుపాయాలు:**

సామాజిక మౌలిక సదుపాయాల ద్వారా వారు సమాజం యొక్క ప్రాథమిక అవసరాలను తీర్చడానికి అలాంటి సేవల సరఫరాతో ఆందోళన చెందుతారు. సరళంగా చెప్పాలంటే సామాజిక మౌలిక సదుపాయాలు విద్య మరియు శిక్షణ లాంటి ప్రాథమిక సేవలను సూచిస్తాయి. ఇందులో ఆరోగ్యం మరియు పారిశుధ్యం, తాగునీరు, గృహనిర్మాణం మరియు మురుగునీటి పారుదల మొదలగునవి ఉన్నాయి. సామాజిక మౌలిక సదుపాయాలను సామాజిక తలకు మించిన భారం అని కూడా అంటారు. అదేవిధంగా సామాజిక తలకు మించిన భారం ఆర్థిక వ్యవస్థలకు పరోక్షంగా మద్దతునిస్తాయి. అవి పరోక్షంగా ఉత్పాదకతను పెంచుతాయి. కొంతకాలం తరువాత ఆర్థిక వ్యవస్థ ప్రభావం చూస్తుంది. సామాజిక మౌలిక సదుపాయాలు దీర్ఘకాలంలో వృద్ధికి దారితీస్తాయి.

**17.3.2 భౌతిక మౌలిక సదుపాయాలు:**

భౌతిక అవస్థాపన సదుపాయాలు అనునవి వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం, మొదలైన ఉత్పత్తి రంగాల అవసరాలతో నేరుగా ఆందోళన చెందే మౌలిక సదుపాయాలు. సాధారణ పదాలలో, భౌతిక మౌలిక సదుపాయాలు ఆర్థిక ఉత్పత్తికి నేరుగా మద్ధతునిస్తాయి. వారు ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి మరియు పంపిణీ ప్రక్రియకు నేరుగా, మద్దతు ఇస్తారు. ఇంధనం, నీటిపారుదల, రవాణా, టెలికమ్యూనికేషన్, బ్యాంకింగ్, బీమా, సాంకేతికత, పెట్టుబడి మొదలగునవి. అదేవిధంగా, భౌతిక మౌలిక సదుపాయాలు నేరుగా ఉత్పాదకతను పెంచుతాయి మరియు ఆర్థిక

వ్యవస్థ తక్షణమే దాని ప్రభావాన్ని చూస్తుంది. ఇవి స్వల్పకాలంలో తక్షణ వృద్ధికి కూడా దారితీస్తాయి.

**17.4 ఆర్థికాభివృద్ధిలో ఆర్థిక మౌలిక సదుపాయాల పాత్ర:**

ఆర్థిక మౌలిక సదుపాయాలు విస్తృత శ్రేణి ఆర్థిక కార్యకలాపాలను నేరుగా సులభతరం చేసే సేవలను ఉత్పత్తి చేస్తాయి. ప్రత్యక్ష ప్రభావం అనునది వివిధ మౌలిక సదుపాయాల భాగాల యొక్క ఉత్పత్తి లేదా తుది ఉత్పత్తి. ఆర్థిక మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి మధ్య సంబంధాలు ఈ క్రింది విధంగా ఉంటాయి. అవి:

అవస్థాపన యొక్క భౌతిక ఆస్తులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి లేదా ఇచ్చిన ధర కోసం ఉత్పత్తి చేయబడిన ఉత్పత్తి స్థాయిని పెంచడానికి సహాయపడతాయి.

మార్కెట్లు మెరుగ్గా పనిచేయడానికి మౌలిక సదుపాయాలు సహాయపడతాయి.

రవాణా మరియు కమ్యూనికేషన్లు లాంటి మౌలిక సదుపాయాలు మెరుగైన సరఫరా గొలుసు నిర్వహణను సులభతరం చేస్తాయి, ఇది చివరికి కార్యాచరణ వ్యయాలను తగ్గిస్తుంది. మారుతున్న మార్కెట్ డిమాండ్లను నెరవేర్చడానికి సహాయపడుతుంది.

సమర్ధవంతమైన ప్రభుత్వ అవస్థాపన సౌకర్యాలు చిన్న మరియు పెద్ద వ్యాపార సంస్థలు తమ మూలధనంలో గణనీయమైన భాగాన్ని మౌలిక సదుపాయాల సేవలను కొనుగోలు చేయకుండా ఆదా చేయడానికి అనుమతిస్తుంది. ఫలితంగా వారి వస్తువులు మరియు సేవలు సాధారణ ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయి.

అవస్థాపన సౌకర్యాలు ఆ ప్రాంత ప్రజల కొనుగోలు శక్తిని మెరుగుపరుస్తుంది. పర్యవసానంగా, ఆర్థిక కార్యకలాపాలు అభివృద్ధి చెందుతాయి మరియు ఆ ప్రాంతానికి మరింత ఆర్థిక వృద్ధిని తీసుకువస్తాయి.

17.5 మౌలిక సదుపాయాల పెట్టుబడి దేశానికి ఏవిధంగా ఉపయోగపడుతుంది?

మౌలిక సదుపాయాలను ఏ ఆర్థిక వ్యవస్థకైనా వెన్నెముకగా పేర్కొనవచ్చును. ఏ దేశమైనా పారిశ్రామిక, మెరుగుదల అవసరం. అదే విధంగా దేశీయ మరియు అంతర్జాతీయ వాణిజ్యం వృద్ధి చెందాలంటే, మౌలిక సదుపారూల అభివృద్ధి అవసరం. వివిధ రకాల మౌలిక సదుపాయాల నుండి దేశం ఏవిధంగా ప్రయోజనం పొందుతుందో ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**17.5.1 సమ్మిళిత వృద్ధి:**

వేగవంతమైన ఆర్థికవృద్ధికి మాత్రమే కాకుండా సమ్మిళిత వృద్ధికి పటిష్టమైన మౌలిక సదుపాయాలు అవసరమని నొక్కి చెప్పాలి. మౌలిక సదుపాయాల అభివృద్ధి ఇతర ఆర్థిక రంగాల అభివృద్ధిని ఉత్ప్రేరక పరుస్తుంది. ఫలితంగా ఉపాధి కల్పన, మెరుగైన ఆరోగ్యం మరియు విద్య సౌకర్యాలను అభివృద్ధి చేయబడతాయి.

**17.5.2 పారిశ్రామికాభివృద్ధి:**

పరిశ్రమలు ఎప్పటికీ సొంతంగా ఎదగలేవు. వారికి విద్యుత్తు సౌకర్యాలు, నీటి సరఫరా, రోడ్ నెట్‌వర్క్‌లు, రైల్వే కనెక్టివిటి మరియు సేవల కోసం నౌకాశ్రయాల కనెక్టివిటి లాంటి సహాయక మౌలిక సదుపాయాలు అవసరం. గ్లోబల్ కంపెనీలు తరచుగా ఆపరేటింగ్ అయ్యే స్థానాలను ఇష్టపడతాయి, ఇక్కడ స్థానిక ప్రభుత్వాలు వారికి సహాయక మౌలిక సదుపాయాలను అందిస్తాయి.

**17.5.3 పెట్టుబడి మరియు ఉపాధి:**

భారి పరిశ్రమలు మరియు బహుళ జాతి సంస్థల MNC's నుండి మెరుగైన పెట్టుబడిని ఆకర్షించే కీలక ప్రమాణాలలో మెరుగైన మౌలిక సదుపాయాలు ప్రధానమైనవి. మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడి అధిక ఉ

పాధి అవకాశాలకు తోడ్పడతాయి, ఫలితంగా దేశం అభివృద్ధి చెందుతుంది.

**17.5.4 వ్యవసాయ రంగం:**

వ్యవసాయ రంగం శ్రేయస్సు నీటిపారుదల, గ్రామీణ విద్యుత్, వాహనాలు, రోడ్డు రవాణా లాంటి వ్యవసాయ మౌలిక సదుపాయాలు వ్యవసాయ ప్రాసెసింగ్ వ్యాపారాలను వృద్ధి చేయడానికి మరియు స్థాపించడానికి సహాయపడతాయి. వ్యవసాయ బూమ్ ఎరువులు, విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు, ఆర్థిక సేవలు మరియు బీమా సేవలు లాంటి ఇతర పరిశ్రమలకు మరింత మార్గం సుగమం చేస్తుంది, ఫలితంగా మరింత ఉపాధి మరియు ఆర్థిక కార్యకలాపాలు ఉంటాయి.

**17.5.5 అభివృద్ధి చెందుతున్న వాణిజ్యం:**

అభివృద్ధి చెందుతున్న వాణిజ్యం బలమైన ఆర్థిక మౌలిక సదుపాయాలు అధిక ఆర్థిక ఉత్పాదకతను కలిగిస్తాయి. అధిక ఉత్పాదకత కలిగిన దేశం అధిక స్థూలదేశీయోత్పత్తి (GDP) వృద్ధిని సాధిస్తుంది. అధిక స్థూల దేశీయోత్పత్తి (GDP) దేశాన్ని అంతర్జాతీయ వాణిజ్యాన్ని స్థాపించడంతో పాటు దేశీయ వినియోగం పరంగా మరింత స్వావలంబనగా చేస్తుంది.

**17.6 మౌలిక సదుపాయాల ప్రాముఖ్యత:**

వేగవంతమైన ఆర్థిక వృద్ధికి మాత్రమే కాకుండా సమ్మిళిత వృద్ధిని నిర్ధారించడానికి కూడా మంచి నాణ్యమైన మౌళిక సదుపాయాలు ముఖ్యమని నొక్కి చెప్పాల్సిన అవసరం ఉన్నది. సమ్మిళిత వృద్ధి అనగా వృద్ధి ప్రయోజనాలను దేశంలోని మెజారిటి ప్రజలు పంచుకుంటారు. తద్వారా సమ్మిళిత వృద్ధి దేశంలో పేదరిక నిర్మోలనకు మరియు ఆదాయ అసమానతలను తగ్గించడానికి దారి తీస్తుంది.

ఉదాహరణకు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (MSME) ఆర్థిక వ్యవస్థ అంతటా చెదరగొట్టబడ్డాయి మరియు వాటి ద్వారా ఉత్పత్తి చేయబడుతున్నాయి. వాటి అభివృద్ధికి నాణ్యమైన మరియు విశ్వసనీయమైన మౌలిక సదుపాయాల సేవలను పొందడం అవసరం, భారీ పరిశ్రమలతో సమర్థవంతంగా పోటి పడుతున్నాయి, ఇది తరచుగా వారి స్వంత మౌలిక సదుపాయాలను నిర్మించగలదు, వారి స్వంత చిన్న పవర్ ప్లాంట్లు లేదా జనరేటర్లను ఏర్పాటు చేసుకోవడం. అంతేకాకుండా భారీ పరిశ్రమలు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్న నౌకాశ్రయాల సమీపంలో మరియు రవాణా కేంద్రాల సమీపంలో తమను తాము గుర్తించగలవు.

మరోవైపు, చిన్న సంస్థలు ఆర్థిక వ్యవస్థలో విస్తృతంగా చెదరగొట్టబడ్డాయి మరియు సాధారణ మౌలిక సదుపాయాల లభ్యతపై ఆధారపడవలసి ఉంటుంది. ఈ విధంగా సాధారణ మౌలిక సదుపాయాలను నిర్మించడం ద్వారా చిన్నసంస్థలు పెద్ద సంస్థలతో విజయవంతంగా పోటి పడటానికి మరియు కార్మికులకు అధిక ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు శ్రమతో కూడుకున్నవిగా సహాయపడతాయి. ఇవి అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికాన్ని, నిర్మూలించడానికి సహాయపడుతుంది.

నీటి పారుదల, గ్రామీణ విద్యుధీకరణ, రోడ్లు మరియు రోడ్డు రవాణా లాంటి మౌలిక సదుపాయాల విస్తరణ వ్యవసాయ వృద్ధిని మరియు వ్యవసాయ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తుంది. ఈ సాధారణ మౌలిక సదుపాయాలు రైతులకు మరియు ప్రెసెసింగ్ పరిశ్రమల యజమానులకు అవసరమైన ముడిపదార్థాలు ఎరువులు మరియు ఇతర ఇన్‌పుట్‌లను చౌక ధరలకు పొందడంలో సహాయపడతాయి. పెద్ద పట్టణాలు మరియు నగరాలలో ఉన్న మార్కెట్లకు తమ ఉత్పత్తులను తీసుకురావడానికి సహాయపడతాయి.

పేద రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు వారి ఇన్‌పుట్ ధరను తగ్గిస్తాయి. ఇవి వ్యవసాయ ఉత్పత్తిని పెంచుతాయి, మార్కెట్‌లకు వారి ఉత్పత్తులను మెరుగుపర్చుట ద్వారా వ్యాపారుల గుత్తాధిపత్యాన్ని తగ్గిస్తాయి.

మౌలిక సదుపాయాల విస్తరణ వ్యవసాయం మరియు చిన్న తరహా గ్రామీణ పరిశ్రమలలో ఉపాధి స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తుంది. తద్వారా గ్రామీణ పరిశ్రమలలో ఉపాధి స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తుంది. తద్వారా గ్రామీణ ప్రాంతాలలో శ్రేయస్సును తీసుకువస్తుంది. ఈవిధంగా సమ్మిళిత వృద్ధిని నిర్ధారిస్తుంది. అంతేకాకుండా, పట్టణ రద్దీ, మురికివాడల పెరుగుదల మరియు తీవ్రమైన గృహాల కొరత లాంటి సమస్యలను కలిగించే గ్రామీణ ప్రజలు పట్టణ ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలస వెళ్లకుండా నిరోధించడానికి కూడా ఇది సహాయపడుతుంది.

తగిన మౌలిక సదుపాయాలు లేకపోవడం ఆర్థికాభివృద్ధిని కలిగి ఉండటమే కాకుండా ఆరోగ్య సంరక్షణ మరియు విద్య లాంటి అవసరమైన సామాజిక సేవలను యాక్సెస్ చేయడానికి ప్రజల సమయం, కృషి మరియు ద్రవ్యపరంగా అదనపు వ్యయాలను కలిగిస్తుంది. ప్రస్తుతం గ్రామీణ ఆర్థికవృద్ధి ప్రస్తుత మౌలిక సదుపాయాలపై ముఖ్యంగా రవాణా, విద్యుచ్ఛక్తి మరియు కమ్యూనికేషన్‌పై అపారమైన ఒత్తిడిని తెచ్చింది. మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడకపోతే వృద్ధికి అడ్డంకిగానూ, పేదరికం తగ్గింపునకు అడ్డంకిగానూ కొనసాగుతుందిమరోమాటలో చెప్పాలంటె, పర్యావరణ పరంగా స్థిరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధితో ఆర్థిక వ్యవస్థను ఏకీకృతం చేయడం ద్వారా బలమైన, స్థిరమైన మరియు సమతౌల్య అభివృద్ధిని నిర్ధారించడం సవాలు అవుతుంది.

గత దశాబ్దంలో మౌలిక సదుపాయాలపై భారీ పెట్టుబడులతో భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించింది, అయితే గత రెండేళ్లలో 2020-22 సంవత్సరాల కాలంలో ఆర్థిక వ్యవస్థ మందగించింది. ప్రపంచ వ్యాప్తంగా 2019 కోవిడ్ మరియు లాక్‌డౌన్ ప్రభావం వలన మౌలిక సదుపాయాలలో సమస్యలను ఎదుర్కొంది.

మంచి నాణ్యమైన మౌలిక సదుపాయాల లభ్యత ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదకత స్థాయిలను పెంచుతుంది మరియు సంస్థల వ్యయాలను తగ్గిస్తుంది. అంతేకాకుండా తగినంత మౌలిక సదుపాయాల లభ్యత రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా దేశంలోని వాణిజ్యాన్ని విస్తరించడానికి సహాయపడుతుంది, అదేవిధంగా నౌకాశ్రయాలను, విమానాశ్రయాలను మెరుగుపరచడం ద్వారా విదేశీ వాణిజ్యాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. ఇవి సంవృద్ధిగా లభించే ప్రదేశాల నుండి అవసరమైన ముడిపదార్థాలు మరియు ఇతర ఇన్‌పుట్‌లను పొందగలిగిన సంస్థలు ఉత్పత్తిని వైవిధ్య పరచడానికి కూడా ఇది సహాయపడుతుంది.

### 17.7 ఆర్థిక అవస్థాపన సౌకర్యాల యొక్క ప్రాధాన్యత:

ఆర్థిక వ్యవస్థ యొక్క నాడీ కేంద్రం ఆర్థిక మౌలిక సదుపాయాలు. ఇది ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాకుండా నాగరికత అభివృద్ధిలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది వస్తువులు మరియు సేవలకు స్థల మరియు కాల ప్రయోజనాన్ని అందించే పబ్లిక్ ప్రయోజన సేవ. అవి ఉత్పత్తి, పంపిణి కేంద్రాలు మరియు తుది వినియోగదారులను కూడా అందిస్తాయి. అందువలన మౌలిక సదుపాయాలు ఆర్థిక వ్యవస్థలోని అంశాలనూ ఒకచోట చేర్చుతాయి. ముఖ్యంగా మౌలిక సదుపాయాల యొక్క కొన్ని ప్రధానమైన ప్రాముఖ్యత ఈ క్రింది విధంగా వివరించవచ్చును.

వారు మార్కెట్ అభివృద్ధికి మరియు లోపల ఉన్న అన్ని అంశాలకు సహాయం చేస్తారు.

ఇది ఆర్థిక వ్యవస్థ సజావుగా సాగెందుకు పెద్దఎత్తున ఉత్పత్తిని కూడా సలభతరం చేస్తుంది.

అవస్థాపన సౌకర్యాలు ప్రాదేశిక విభజనకు దారితీస్తాయి.

ఇవి మార్కెట్ ధర స్థిరత్వాన్ని కూడా నిర్ధారిస్తాయి.

ఆర్థిక అవస్థాపన ఖచ్చితంగా ఆర్థిక వ్యవస్థ లోపాల నుండి శ్రమ మరియు మూలధనం యొక్క గమనశీలతను నిర్ధారిస్తుంది.

మౌలిక సదుపాయాలు చాలా ఉపాధి కల్పన మరియు ఉపాధి అవకాశాలను అందిస్తాయి.

దేశ రక్షణ కార్యక్రమాలలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

ఆర్థిక వ్యవస్థలోని మౌలిక సదుపాయాలు నేరుగా వివిధ ఆర్థిక భాగాల ఐక్యతను దారితీస్తాయి.

అవస్థాపన సౌకర్యాలు స్థల మరియు కాల ప్రయోజనాన్ని సృష్టిస్తుంది.

వ్యవసాయ మరియు పరిశ్రమలు అభివృద్ధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలకపాత్ర పోషిస్తుంది.

రవాణా, కమ్యూనికేషన్ మరియు టెలికమ్యూనికేషన్ లాంటి మౌలిక సదుపాయాలు దేశంలో ప్రబలంగా ఉన్న ఏదైనా ఆర్థిక ఒంటరితనాన్ని విచ్ఛిన్నం చేస్తాయి.

అవస్థాపన సౌకర్యాల ప్రత్యేక లక్షణం ఏమిటంటే, ఇతర కారకాల విషయంలో డిమాండ్ - సరఫరా అంతరాన్ని వాటిలో కొన్నింటిని దిగుమతి చేసుకోవడం ద్వారా తీర్చవచ్చు, అయితే అవస్థాపన సౌకర్యాల లోపాన్ని దిగుమతుల ద్వారా పూడ్చ లేరు. ఎందుకంటే స్థానిక ఆర్థిక వ్యవస్థలో దాని సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా సంబంధిత మౌలిక సదుపాయాల అవసరాన్ని ప్రదేశం ఆధారం తీర్చవచు.

ప్రభుత్వరంగంలో లేదా నియంత్రిత ప్రైవేట్ రంగంలో మౌలిక సేవల పనితీరు చలా తక్కువగా ఉన్నది. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలోని జనాభాలో అధికశాతం విద్యుత్ మరియు ఇటీవలి వరకు టెలిఫోన్ సేవలు అందుబాటులో లేవు. విద్యుత్తు రంగంలో కూడా సేవ యొక్క నాణ్యత చాలా తక్కువగా ఉన్నది. దేశ రాజధాని నగరం ఢిల్లీలో కూడా తరచుగా వోల్టేజిలలో హెచ్చుతగ్గులు మరియు సరఫరాలో కొతలున్నాయి.

అవస్థాపన సౌకర్యాలు ప్రభుత్వానికి గొప్ప ఆదాయ వనరు ఆర్థిక అవస్థాపన సదుపాయాల అభివృద్ధి నేరుగా ఆర్థిక వాణిజ్యాభివృద్ధికి దారీ తీస్తుంది.

**17.8 అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవస్థాపన సౌకర్యాలు:**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో మౌలిక సదుపాయాల కొరత ఆర్థికవృద్ధికి మరియు మిలీనియం అభివృద్ధి గోల్స్ (MDGs) సాధనకు అత్యంత ముఖ్యమైన పరిమితులలో ఒకటి. మౌలిక సదుపాయాల పెట్టుబడులు మరియు నిర్వహణ చాలా ఖరీదైనది, ముఖ్యంగా ఆఫ్రికాలోని భూపరివేష్టిత, గ్రామీణ మరియు తక్కువ జనాభా ఉన్న దేశాలలో మధ్య ఆఫ్రికా యొక్క మెరుగైన వృద్ధి పరితీరులో సగానికి పైగా అవస్థాపన పెట్టుబడులు దోహద పడ్డాయని వాదించబడినది మరియు వృద్ధిని కొనసాగించడానికి మరియు పేదరికాన్ని అధికమించడానికి పెట్టుబడిని పెంచాల్సిన అవసరం ఉన్నది. మౌలిక సదుపాయాలలో పెట్టుబడికి వచ్చే రాబడి చాలా ముఖ్యమైనది, టెలికమ్యూనికేషన్స్ పెట్టుబడులకు సగటున 30.0 శాతం నుండి 40.0 శాతం రాబడి, విద్యుత్తు ఉత్పత్తికి 40.0 శాతం మరియు రోడ్లకు 80.0 శాతం లభిస్తుంది.

**17.9 మౌలిక సదుపాయాల కోసం నిధుల కేటాయింపు:**

అవస్థాపన సౌకర్యాల కోసం ఆర్థిక నిధుల కేటాయింపు మూలం రంగాల వారీగా గణనీయంగా మారుతుంది. కొన్ని రంగాలలో ప్రభుత్వ వ్యయం, మరికొన్ని ఓవర్సీస్ డెవలప్‌మెంట్ ఎయిడ్ (ODA) మరియు మరికొన్ని ప్రైవేట్ పెట్టుబడిదారులచే అధిపత్యం చెలాయిస్తున్నాయి. ముఖ్యంగా కాలిఫోర్నియాలో, ఆస్తి పన్ను పెంపును ఉపయోగించి

నిర్ధిష్ట ప్రాంతాలలో భౌతిక సౌకర్యాలు మరియు సేవల కోసం చెల్లించడానికి స్థానిక ప్రభుత్వలచే మౌలిక సమపాయాల ఫైనాన్సింగ్ జిల్లాలు స్థాపించబడ్డాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల అవస్థాపన సౌకర్యాల మార్కెట్‌లలో ప్రైవేట్ రంగం పెట్టుబడిని సులభతరం చేయడానికి, వారి మార్కెట్ల యొక్క అధిక నష్టాలను దృష్టిలో ఉంచుకొని, రిస్క్ అలోకేషన్ మెకానిజమ్‌లను మరింత జాగ్రత్తగా రూపొందించడం అవసరం.

సబ్ సహారా ఆఫ్రికాలో, ప్రభుత్వాలు మొత్తం US $.24.9 బిలియన్లు ఖర్చు చేస్తాయి. నీటిపారుదలలో, ప్రభుత్వాలు దాదాపు అన్ని ఖర్చులను సూచిస్తాయి. రవాణా మరియు ఇంధన రంగాలలో పెట్టుబడిలో ఎక్కువ భాగం ప్రభుత్వ వ్యయం. ICT మరియు నీటిసరఫరా మరియు పరిశుభ్యంలో ప్రైవేట్‌రంగం మూలధన వ్యయంలో ఎక్కువభాగం ప్రాతినిధ్యం వహిస్తుంది. మొత్తం మీద, వాటి మధ్య సహాయం, ప్రైవేట్‌రగం మరియు ఇతర పెట్టుబడిదారుల పెట్టుబడి ప్రభుత్వ వ్యయాన్ని మించిపోయాయి. ప్రైవేట్ రంగం వ్యయం మాత్రమే రాష్ట్ర మూలధన వ్యయంతో సమానం, అయితే మెజారిటి ICT అవస్థాపన సౌకర్యాల పెట్టుబడులపై దృష్టి పెడుతుంది. 2000ల సంవత్సరం తరువాత బాహ్య పెట్టుబడి పెరిగింది మరియు ఆఫ్రికాలో మాత్రమే బాహ్యమౌలిక సదుపాయాల పెట్టుబడుల పెరిగాయి. ముఖ్యంగా చైనా ఒక ముఖ్యమైన పెట్టుబడిదారుగా ఉద్భవించింది.

### 17.10 కీలక ఆర్థిక అవస్థాపన సౌకర్యాలు:

కీలక ఆర్థిక అవస్థాపన సౌకర్యాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

#### 17.10.1 విమానాశ్రయాలు:

విమానాశ్రయ అభివృద్ధి అనునది అంతర్జాతీయ కనెక్టివిటికి ప్రాథమిక అవస్థాపన అవసరం. ముఖ్యంగా భారతదేశంలో విమాన ప్రయాణానికి డిమాండ్ వేగంగా పెరుగుతుందని అంచనా వేయబడినది. ప్రభుత్వ ప్రైవేట్ రంగాల భాగస్వామ్యం (PPP) విధానంలో బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ మరియు ముంబైలలో నాలుగు నూతన విమానాశ్రయాల అభివృద్ధిలో 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో విమానాశ్రయ అభివృద్ధిలో గణనీయమైన పురోగతి ఉన్నది. భారతదేశంలో విమానాశ్రయ మౌలిక సదుపాయాలను విస్తరించేందుకు, మెట్రో మరియు నాన్ మెట్రో నగరాలలో విమానాశ్రయ మౌలిక సదుపాయాల ఆధునికరణ మరియు గ్రీన్ ఫిల్డ్ విమానాశ్రయాల నిర్మాణం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి.

అదే విధంగా ప్రాంతీయ కనెక్టివిటీ, ప్రాంతీయ కేంద్రాల అభివృద్ధి మొదలైన వాటి ఆధారంగా గుర్తించబడిన 35 నాన్‌మెట్రో విమానాశ్రయాల అభివృద్ధిని ఎయిర్‌ఫోర్ట్స్ ఆధారిటి ఆఫ్ ఇండియా (AAI) చేపట్టింది. అలాగే 35 మెట్రో విమానాశ్రయాలలో 33 మెట్రోలలో పనులు పూర్తి చేయబడినాయి. మరియు మిగిలిన రెండు వడోద్రా మరియు ఖజురహో విమానాశ్రయాలలో పనులు పురోగతి దశలో ఉన్నాయి.

విమానయానం సుదూర ప్రాంతాలను కవర్ చేయడానికి అత్యంత ఇష్టపడే రవాణా మార్గంగా అభివృద్ధి చెందింది. సమకాలిన విమానయానం అవస్థాపన సౌకర్యాల మొత్తం కార్యకలాపాలను మరియు మెరుగైన విమానయాన సేవలను పెంచడానికి ముందుగా ఉన్న విమానాశ్రయ విస్తరణలను కలిగి ఉన్నది. విమానయాన మౌలిక సదుపాయాల ఉదాహరణలు, విమానాశ్రయ విస్తరణలను కలిగి ఉన్నది. విమానయాన మౌలిక సదుపాయాల ఉదాహరణలు, విమానాశ్రయాలు మరియు ఎయిర్ ట్రాఫిక్ నియంత్రణను నిర్మించడం మరియు నిర్వహించడం, హెలిపోర్ట్‌లను ఏర్పాటు చేయడం మొదలగున్నవి.

**17.10.2 టెలికమ్యూనికేషన్స్ మరియు సాంకేతిక పరిజ్ఞానం:**

సాంకేతికత నిరంతరం అభివృద్ధి చెందుతుంది, 4జి నుండి 5జి మొబైల్ నెట్‌వర్క్‌లకు మారడం, సాంప్రదాయ ITల అవస్థాపన సౌకర్యాలను బలోపేతం చేయడం మరియు క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి నూతన యుగం సాంకేతికతను స్వీకరించడం లాంటి టెలికమ్యూనికేషన్స్ అవస్థాపన సౌకర్యాల కార్యక్రమాల అవసరం. ముఖ్యంగా టెలికమ్యూనికేషన్స్ లైన్లను వేయడం, అంతర్జాలం, టెలివిజన్ మరియు రేడియో సేవలను సులభతరం చేయడం ఉపగ్రహాల ప్రయోగం మొబైల్ నెట్‌వర్క్‌లను అప్‌గ్రేడ్ చేస్తోంది.

ఆధునిక ఆర్థిక వ్యవస్థలో టెలికమ్యూనికేషన్స్ ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. ఇ-కామర్స్ మరియు ఇ-గవర్నెన్స్‌కి టెలికమ్యూనికేషన్ సేవల సామర్థ్యం అవసరం, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ లాంటి కంపెనీలు వస్తువుల విక్రయం కోసం ఈ-కామర్స్‌లో నిమగ్నమై ఉన్నాయి. వారు మొబైల్ మరియు ఇ అంతర్జాల నెట్‌వర్క్ ద్వారా పనిచేస్తారు. అంతేకాకుండా, అనేక BPO కంపెనీలు టెలికమ్యూనికేషన్ ద్వారా అవుట్‌సోర్సింగ్ సేవలను అందిస్తాయి. సమర్థవంతమైన టెలికమ్యూనికేషన్ వ్యవస్థ లేకుండా ఈ-కామర్స్ మరియు BPO ద్వారా వ్యాపారం సాధ్యం కాదు. టెలికమ్యూనికేషన్స్ మరియు అంతర్జాల కనెక్టివిటిలో అనుబంధిత పెరుగుదల ఉత్పాదకతను పెంపొందించే అభివృద్ధి మరియు దీని నుండి ప్రయోజనం పొందేందుకు భారతదేశం బాగా ఆధారపడి ఉన్నది.

ముఖ్యంగా 3జి మరియు 4జి సేవల పరిచయంతో టెలికమ్యూనికేషన్స్‌తో మరింత విస్తరణకు చాలా పెద్ద అవకాశం ఉంది. అంతె కాకుండా, జూలై-2015వ సంవత్సరంలో టెలికం పాత్రను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి డిజిటల్ ఇండియా పథకాన్ని ప్రారంభించారు. భారతదేశంలో టెలికాం సేవలను అందించే పెద్ద సంఖ్యలో కంపెనీలు ఆవిర్భవించాయి. వ్యాపార సంస్థలు మరియు రైతులు కూడా మార్కెట్ ధరలు మరియు ఇతర ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల గురించి SMS లేదా ఇ-మెయిల్ ద్వారా సమాచారాన్ని అందించే టెలికాం సేవ కోసం సైన్ అప్ చేయవచ్చు. ఇది వారి వ్యాపారానికి సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వారికి సహాయపడుతుంది. బ్యాంకులు తమ ఖాతాదారులకు SMS లేదా ఇ-మెయిల్ ద్వారా వారి డిపాజిట్లు మరియు ఉపసంహారణ స్థితిని కూడా అందజేస్తుంది. అంతేకాకుండా, బ్యాంకులు తమకు అందుబాటులో ఉన్న పెట్టుబడి మార్గాలకు సంబంధించిన సమాచారాన్ని ఇ-మెయిల్ ద్వారా అందజేస్తున్నాయి. ఇ-కామర్స్ మరియు ఇ-గవర్నెన్స్‌లో సమర్థవంతమైన టెలికాం నెట్‌వర్క్ పాత్రను దృష్టిలో ఉంచుకుని, దేశంలో అత్యాదునిక IT సౌకర్యాల కోసం పబ్లిక్ సర్వీసెస్ ప్రావిజన్‌లను అందించడం అవసరం. దీనికోసం మెరుగైన స్పెక్ట్రమ్ నిర్వహణ, జాతీయ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్కును బలోపేతం చేయడం, నెట్‌వర్క్ మొబైల్ నంబర్ అవకాశం మరియు గ్రామీణ టెలిఫోన్ కోసం పాలసీని దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశాలు ఉన్నాయి.

**17.10.3 వంతెనలు:**

కనెక్టివిటీలో వంతెన మౌలిక సదుపాయాల ప్రజెక్టులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. నదులు, కనుమలు మరియు కఠినమైన భూభాగాల మీదుగా వెళ్ళడానికి రోడ్డు మార్గాలు మరియు రైలు మార్గాలు రెండు ఎక్కువగా వంతెనలపై ఆధారపడి ఉంటాయి. అందువలన, ఆర్థికవ్యవస్థ యొక్క లైఫ్‌లైన్‌లను నిర్వహించడానికి మరియు పెంచడానికి వంతెనలను నిర్మించడం మరియు నిర్వహించడం అవసరం.

**17.10.4 శక్తి, చమురు మరియు వాయువు:**

శక్తి, చమురు మరియు వాయువు శక్తి యొక్క గృహ, వాణిజ్య మరియు పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి ఇంధన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అవసరం. అవసరాలను తీర్చడానికి, ఒక దేశం విద్యుత్ ప్లాంట్లు, బొగ్గు రవాణా మౌలిక సదుపాయాలు మరియు గ్యాప్ పైప్‌లైన్‌ల లాంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో

భారీగా పెట్టుబడి పెట్టాలి. విద్యుత్‌రంగంలో అవస్థాపన సౌకర్యాలలో ఈ ప్రాంతం అంతటా సమానమైన విద్యుత్ పంపిణి కోసం ట్రాన్స్‌మిషన్ లైన్లు మరియు పంపిణి కేంద్రాల నిర్మాణం, మరమ్మత్తు మరియు నిర్వహణ ఉటుంది.

శక్తి అనునది అన్ని ఆర్థిక కార్యకలాపాలకు కీలకమైన ఇన్‌పుట్ మరియు అందువలన ప్రతిచోటా తగిన శక్తిని అందుబాటులో ఉంచినట్లయితే వేగవంతమైన ఆర్థిక వృద్ధి సాధ్యమౌతుంది. పరిశ్రమ, వ్యవసాయం మరియు వాణిజ్య వ్యాపారాల వృద్ధికి మాత్రమే కాకుండా గృహ వెలుతురుకు కూడా ఇది అవసరం. భారతదేశంలో కార్మిక ఉత్పాదకత పెరుగుదలకు అంతిమంగా బొగ్గు, చమురు మరియు గ్యాస్ లాంటి ప్రాథమిక వనరుల నుండి లభించే విద్యుత్ శక్తిని ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. ప్రపంచంలోని వివిధ దేశాల శక్తి వినియోగం గణనీయంగా మారుతుంది. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే అమెరికాలో మరియు ఇతర అభివృద్ధి చెందిన దేశాలు తలసరి అధిక శక్తిని ఉపయోగిస్తాయి. లేదా వినియోగిస్తాయి.

12వ పంచవర్ష ప్రణాళిక ప్రకారం మొత్తం ఇందన ఉత్పత్తి 2016-17వ ఆర్థిక సంవత్సరం నాటికి 670 బిలియన్ టన్నుల చమురుకు సమానమైన మరియు 2021-22వ ఆర్థిక సంవత్సర నాటికి 844 బిలియన్ టన్నుల చమురు ఉత్పత్తి చేరుకున్నది. ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఊహించిన ఇంధన వినియోగంలో 70.0 శాతం కలుస్తుంది. మరియు మిగిలిన మొత్తాన్ని దిగుమతుల ద్వారా తీర్చవచ్చు. అందువలన, భారతదేశంలో ఇంధన దేశీయ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని అంచనా వేయబడినప్పటికీ, దిగుమతులపై ఆధారపడటం ఎక్కువగా కొనసాగుతుంది.

**17.10.5 రైల్వేలు, సబ్‌వేలు మరియు మెట్రో:**

రైల్వేలు, సబ్ వేలు మరియు మెట్రో రైల్వే అవస్థాపన ప్రాజెక్టులు సుదూర ప్రయాణం మరియు రవాణా కొరకు రైల్వేలు మరియు స్వల్పదూర కమ్యూటేషన్, సబ్‌వేలు మరియు మెట్రోరైల్వేలు రెండింటికి అవసరం. ఈ విధమైన మౌలిక సదుపాయాలలో రైల్వేట్రాక్స్, రైల్వే వ్యాగన్‌లు మరియు సంకేతాలు లాంటి పరికరాలు ఉండేవి. రైల్వేలు రవాణా సాధనంగా ముఖ్యమైన మౌలిక సదుపాయాలు, దీని విస్తరణ మరియు సమర్థవంతమైన పని ఆర్థిక వ్యవస్థ యొక్క వేగవంతమైన వృద్ధికి అవసరం. మనదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ యొక్క డిమాండ్ ప్రకారం రైల్వేలు దాని సరుకు రవాణా నెట్‌వర్క్‌ను విస్తరించడం, ప్రతి వ్యాగన్‌కు ఎక్కువ బరువును మోయగల సామార్థ్యన్ని పెంచడం మరియు వేగవంతమైన పంపిణి కోసం రైల్వే వ్యవస్థ యొక్క సామర్థ్యాన్ని పెంచడం అంతేకాకుండా, రైల్వే తన ప్రయాణికుల సేవలను చేరుకోవడం మరియు నాణ్యతను మెరుగుపరచడం అవసరం. సరుకు మరియు ప్రయాణికుల రవాణా కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి భారతీయ రైల్వే ప్రస్తుత దృష్టిని అదనపు సామర్థ్యాన్ని సృష్టించడం, దాని ప్రస్తుత నెట్‌వర్క్‌ను ఆధునీకరిచండం, ఆస్తుల వినియోగం మరియు ఉత్పాదకత మెరుగుపరచడం. అంతేకాకుండా, దాని సేవల నాణ్యతలో మొత్తం మెరుగుదలను తీసుకురావడానికి దాని రోలింగ్ నిల్వ మరియు నిర్వహణ పద్ధతులను ఆధునికరించడంపై దృష్టి పెట్టాలి. భారతీయ రైల్వేలు దాని విస్తరణ మరియు ఆధునికరణ కోసం దాని అంతర్గత వనరులను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నట్లు గమనించవచ్చు. భారతీయ రైల్వేల యొక్క విస్తృత లక్ష్యం సమర్థవంతమైన బహుళ మోడల్ రవాణా వ్యవస్థలో భాగం కావడానికి వ్యూహాన్ని అభివృద్ధి చేయడం మరియు పర్యావరణ అనుకూలమైన మరియు ఆర్థిక సమర్థవంతమైన రవాణా వ్యవస్థను నిర్ధారించడం.

**17.10.6 జాతీయ రహదారులు:**

మొత్తం 92, 851 కి.మీ. పొడవుతో జాతీయ రహదారులు దేశం యొక్క ఆర్టీరియల్ నెట్‌వర్క్‌గా పనిచేస్తాయి. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు (NHDP) యొక్క వివిధ దశల ద్వార మొత్తం 54,478 కి.మీ. జాతీయ రహదారులను అప్‌గ్రేడ్ చేయడానికి జాతీయ రహదారుల అభివృద్ధి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. జాతీయ రహదారులు గుండా వెళ్ళాల్సిన యజమానుల నుండి భూమిని స్వాధీనం చేసుకోవడం వలన జాతీయ రహదారులను అభివృద్ధి చేయడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. భారతదేశంలో జమ్మూ మరియు కాశ్మీర్, ఈశాన్య మరియు ఇతర ప్రత్యేక కేటగిరి రాష్ట్రాలలో రహదారి కనెక్టివిటిని వేగవంతం చేయడానికి ప్రత్యేక ప్రయత్నం అవసరం. 11వ పంచవర్ష ప్రణాళికలో నార్త్ ఈస్ట్ రోడ్ల అభివృద్ధిలో మంచి ప్రారంభం జరిగింది మరియు 12వ పంచవర్ష ప్రణాళికలో ఈశాన్యం యొక్క మెరుగైన కనెక్టివిటికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడిన మరింత శక్తితో కొనసాగించాలని ప్రతిపాదించుడినది.

**17.10.7 నీటి సరఫరా మరియు నీటి పారుదల ప్రాజెక్టులు:**

నీటి పారుదల మరియు నీటి సరఫరా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు త్రాగునీరు, వ్యవసాయం మరియు పారిశ్రామిక అవసరాలకు నీరు, గృహ వినియోగానికి మరియు నీటిని పొదుపు చేయడానికి అవసరమైనవి. పర్యావరణ కారకాలు మరియు భౌగోళిక పరిస్థితులపై ఆధారపడి, నీటి మౌలిక సదుపాయాల రకాలు మారవచ్చు. శుష్కప్రాంతాలలో కరువు లాంటి పరిస్థితులను నివారించడానికి తగిన నీటి మౌలిక సదుపాయాలు కూడా అవసరం.

**17.10.8 వ్యర్థ పదార్థాల నిర్వహణ:**

వ్యర్థ పదార్థాల నిర్వహణ పర్యావరణం, ప్రదేశాలు మరియు ప్రజలను సురక్షితంగా మరియు పరిశుభ్రంగా ఉంచడానికి వ్యర్థాల నిర్వహణ చాలా ముఖ్యమైనది. వ్యర్థ పదార్థాల నిర్వహణ అవస్థాపన సౌకర్యాలలో ప్రాసెసింగ్ మరియు రీసైక్లింగ్ సౌకర్యాలు ఉంటాయి. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఈ మౌలిక సదుపాయాలు కూడా అవసరం. ఇందుకోసం చెత్త డంప్ యార్డులు, చిత్తశుద్ధి, కర్మాగారాలు, వ్యర్థాలను రీసైక్లింగ్ చేసే సౌకర్యాలు, వ్యర్థ రవాణా మరియు వ్యర్థాలను కాల్చే సౌకర్యాలు.

**17.10.9 ఓడరేవుల మౌలిక సదుపాయాలు:**

ఏ దేశామైన అభివృద్ధి చెందాలంటే ఓడరేవులు మౌలిక సదుపాయాలు కీలకం. భారతదేశానికి దాదాపు 7,500 కి.మీ. ల తీరప్రాంతం ఉన్నది. భారతదేశం యొక్క బాహ్య వాణిజ్యంలో 90.0 శాతం పరిమాణం మరియు 70.0 శాతం విలువ ఓడరేవుల ద్వారా నిర్వహించబడుతుంది. ముడి పెట్రోలియం, ఇనుప ఖనిజం, బొగ్గు మరియు ఇతర నిత్యావసర వస్తువుల దిగుమతులు అన్నీ సముద్ర మార్గం ద్వారానే చేయబడుతున్నాయి. భారతదేశంలో 12 ప్రధాన ఓడరేవులు మరియు 205 నాన్-మేజర్ ఓడరేవులు ఉన్నాయి.

షిప్పింగ్ మరియు లోతట్టు నీరు, ఇది అత్యంత తక్కువ వ్యయంతో కూడుకున్న మరియు సమర్ధవంతమైన విధానం అయినప్పటికి రుణాత్మక నమూనా భాగం కేవలం 6.0 శాతం మాత్రమే కలిగి ఉన్నది. చాలా వరకు భారతీయ కంటైనర్ హ్యాండ్లింగ్ ఓడరేవులు తగినంత లోతు లేని కారణంగా పెద్ద కంటైనర్ నౌకలను నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి లేవు. ఓడరేవుల వద్ద మదర్ ఓడలు డాక్ చేయడానికి వీలుగా కనీసం 18 మీటర్ల డ్రాఫ్ట్ లోతు అవసరం. భారతదేశ మౌలిక సదుపాయాలు సాధారణంగా బలహీన స్థితిలో ఉన్నది. ఓడరేవుల అభివృద్ధికి, భారతదేశానికి భారీ పెట్టుబడి మరియు వేగవంతమైన ఆర్థిక వృద్ధి అవసరం. అయితే పొదుపు, పెట్టుబడి రేట్లు తగ్గడం వలన ఓడరేవుల అభివృద్ధికి తగినంత పెట్టుబడి లభించడం లేదు. భారతదేశంలోని ఓడరేవు సౌకర్యాలు ఆర్థికంగా లేవు. ప్రైవేట్ రంగ

పెట్టుబడికి సులభమైన ఫైనాన్సింగ్ ఎంపికలు లేకపోవడం. ప్రభుత్వ అనుమతులు మరియు తీరప్రాంత నిబంధనలను పాటించడంలో జాప్యం. భారతదేశం అనేక నూతన ఓడరేవులను నిర్మించింది, అయితే ఓడరేవుల సౌకర్యాలు ప్రపంచ ప్రమాణాలతో సరిపోవడం లేదు, సరిపోని కార్గో - హ్యాండ్లింగ్ పరికరాలు మరియు యంత్రాలు లాంటి లోసుగులు, తగినంత డ్రెడ్జింగ్ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం మొదలైనవి ఇప్పటికీ కొనసాగుతున్నాయి. వీటి అభివృద్ధి ప్రభుత్వం ఈ క్రింది పథకాలను ప్రారంభించింది.

**17.10.9.1 సాగరమాల పథకం:**

దీని ద్వారా ఓడరేవులను ఆధునీకరించడం మరియు అభివృద్ధి చేయడం, ఓడరేవుల కనెక్టివిటిని మెరుగుపరచడం, తీరప్రాంత సంఘాలకు మద్దతు ఇవ్వడం మరియు ఓడరేవుల అనుసంధాన పారిశ్రామికీకరణను ప్రేరేపించడంపై దృష్టి పెడుతుంది. అంతేకాకుండా, సాగరమాల లక్ష్యం విదేశీ మరియు దేశియ వాణిజ్యం కోసం రవాణా సౌకర్యాల వ్యయాలన తగ్గించడానికి, నమూనా మిశ్రమంలో నీటి రవాణా వాటాను రెట్టింపు చేయడం కూడా దీని లక్ష్యం.

**17.10.9.2 జల్‌మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ (JMVP):**

జల్‌మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ భారతదేశంలో జాతీయ జలమార్గాల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టు. (JMVP) ద్వారా రైలు మరియు రహదారి రద్దీ, కార్బన్ పాదముద్ర మరియు కనిష్ట వనరుల క్షీణతను తగ్గించే లక్ష్యంతో జాతీయ సమైక్యత దిశగా ఒక చొరవగా అమలు చేయబడినది.

**17.10.9.3 సెంట్రల్ రోడ్ మరియు అవస్థాపన సౌకర్యాల నిధి:**

దేశంలో సెంట్రల్ రోడ్ మరియు అవస్థాపన సౌకర్యాల నిధి ప్రాజెక్టుల జాబితాను చేర్చడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ సెంట్రల్ రోడ్ నిధి చట్టం - 2000వ సంవత్సరంలో సవరించింది. మరియు ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్‌తో సహా అవస్థాపన సౌకర్యాల ఉపరంగాలు వీటి కోసం సెంట్రల్ రోడ్ నిధిని ఉపయోగించవచ్చును.

**17.11 ముందుకు దారి:**

పెద్ద నౌకలను ఆకర్షించడానికి మరియు వాటిని హబ్ ఓడరేవులుగా మార్చడానికి, ఓడరేవుల వద్ద డ్రాఫ్ట్ డెప్త్‌ను పెంచడానికి మరియు నిర్వహించడానికి డ్రెడ్జింగ్ కార్యకలాపాలలో ఎక్కువ మంది ఆటగాళ్లను, ముఖ్యంగా అంతర్జాతీయ ఆటగాళ్లను ఆకర్షించడానికి ప్రభుత్వం డ్రెడ్జింగ్ మార్కెట్‌ను ప్రారంభించాలి. అదే విధంగా సాగరమాల క్రింద వివిధ ప్రాజెక్టులను, ముఖ్యంగా ఓడరేవుల కనెక్టివిటీని మెరుగుపరడచం, కోస్టల్ ఎకనామిక్, జోన్స్ (CEZలు) ఏర్పాటు చేయడం మరియు నూతన ఓడరేవులను ఏర్పాటు చేయడం లాంటి వాటిని వేగవంతం చేయడం కార్గో క్లియరెన్స్ కోసం సింగిల్ విండో సదుపాయాన్ని, ఏర్పాటు చేయడం. ఓడరేవులలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని, మెరుగుపరచడం, సాధ్యమైయ్యే చోట, సామార్థ్యాన్ని మెరుగుపరచడానికి రోటర్ డ్యామ్, ఫెలిక్స్‌స్టోన్ లాంటి విజయవంతమైన విధానాలను అమలు చేయడం. మర్చంట్ షిప్పింగ్ బిల్లు సులభంగా వ్యాపారం చేయడం, పారదర్శకత మరియు సేవల ప్రభావవంతమైన పంపిణిని ప్రొత్సాహించడానికి విలైనంత త్వరగా అమలులోకి తీసుకురావాలి.

**17.12 స్థిరమైన మౌలిక సదుపాయాలు:**

కరోనా వైరస్ మహమ్మారి కలిగించిన ఆర్థిక నష్టాన్ని సరిచేయడానికి చాలా కృషి అవసరమని స్పష్టంగా కనిపిస్తున్నప్పటికి, అమెరికాలో 2007-08వ సంవత్సరంలో ఆర్థిక సంక్షోభం చూపినట్లుగా, యథావిధిగా వ్యాపారానికి వెంటనే తిరిగి రావడం పర్యావరణానికి హానికరం. 2009వ సంవత్సరంలో గ్లోబల్ గ్రిన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించగా, 2010వ సంవత్సరంలో ఉద్గారాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. పాక్షికంగా పర్యావరణ పర్యవసానాలను

పరిగణలోకి తీసుకుని ప్రభుత్వాలు అమలు చేసిన ఆర్థిక ఉద్దీపన చర్యల కారణంగా 2015వ సంవత్సరం పారిస్ ఒప్పందం యొక్క ఉద్గారాల లక్ష్యాలను ప్రపంచం చేరుకుంటుందా లేదా అనునది మరియు గ్లోబల్ వార్మింగ్ 1.5 డిగ్రీల నుండి 2 డిగ్రీల వరకు పరిమితం చేస్తుందా అనునది కోవిడ్-19 అనంతర కాలం నిర్ణయిస్తుంది.

కోవిడ్ -19 మహమ్మారి ఫలితంగా, తక్కువ కార్బన్ పునరుద్ధరణ ప్రణాళికను అనేక కారకాలు దెబ్బతీశాయి. పర్యావరణ సడలింపు ఆర్థిక వృద్ధి సాధనలో నిబంధనలు తక్కువ కార్బన్ సాంకేతికలు పోటీగా ఉండకుండా నిరోధించే చమురు ధరల తగ్గుదల మరియు చివరకు, డీ కార్బనైజేషన్ ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉపయోగించబడే నిధులను తీసివేసి ఆ ఉద్దీపన కార్యక్రమాలు. తక్కువ కార్బన్ ఉద్గారాల ఆధారంగా పునరుద్ధరణ ప్రణాళిక వాతావరణ మార్పులను ఎదుర్కొవడానికి అవసరమైన ఉద్గారాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా కృషి చేయాలి. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన రంగంపై ఖర్చు చేయడం కంటే పెట్టుబడి పెట్టిన మిలియన్ డాలర్లకు మించి ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. స్థిరమైన అవస్థాన ఆర్థిక మరియు పర్యావరణ సందర్భంలో రెండింటిలోనూ, మరింత ప్రయోజనకరంగా ఉంటుంది కాబట్టి, ఇది మౌలిక సదుపాయాల భవిషత్తును సూచిస్తుంది. అదేవిధంగా, వాతావరణ మార్పుల నుండి పెరుగుతున్న ఒత్తిడి మరియు తగ్గిపోతున్న సహజ వనరులలో, మౌలిక సదుపాయాలు ఆర్థిక అభివృద్ధి మరియు ఉద్యోగ అభివృద్ధిని మరియు నివాసితులకు ఉన్నతమైన జీవన ప్రమాణాలను నిర్వహించడమే కాకుండా పర్యావరణం మరియు దాని సహజ వనరులను ఊడా రక్షించాల్సిన అవసరం ఉంది.

### 17.13 ముగింపు:

మౌలిక సదుపాయాల రంగంలో అవస్థాపన సౌకర్యాల నిర్మాణంలో పెట్టుబడి అనునది అవస్థాపన సౌకర్యాల రకం లేదా వాటిని వారు కలిగి ఉన్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ప్రభుత్వానికి మౌలిక సదుపాయాల వ్యయం ప్రాధాన్యత అయితే, నగదు కొరత లేదా ఆర్థిక పరిమితి తక్కువ మారక సముదాయల పెట్టుబడికి దారితీయవచ్చు. ఫలితంగా, మౌలిక సదుపాయాల రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు ఆచరణీయమైన ఎంపికగా మారాయి. జి-7 దేశాల నాయకులు ప్రపంచ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి US $. 600 బిలియన్లను కేటాయించారు. బిల్డ్ బ్యాక్ బెటర్ వరల్డ్ అనే వారి 2021వ సంవత్సరం ప్రకటనను పొడిగిస్తూ, G-7 దేశాల నాయకులు కలిసి గ్లోబల్ అవస్థాపన సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి మరియు బలోపేతం చేయడానికి ప్రభుత్వ మరియు ప్రైవేట్ నిధుల మిశ్రమంలో సమీకరించాలని ఆశించారు.

### 17.14 మాదిరి పరిక్షా ప్రశ్నలు:

#### (I)వ్యాసరూప ప్రశ్నలు:

1. అవస్థాపన సౌకర్యాలు అనగానేమి? అర్థం, మరియు రకాలను వివరించండి?
2. అవస్థాపన సౌకర్యాలు అనగానేమి? కీలకమైన అవస్థాపన సౌకర్యాల గురించి విశ్లేషించండి?
3. అవస్థాపన సౌకర్యాలు అనగానేమి? ప్రాముఖ్యత మరియు భారతదేశంలో అవస్థాపన సౌకర్యాల గురించి వివరించండి

#### (II) సంక్షిప్త వ్యాసప్రశ్నలు:

1. అవస్థాపన సౌకర్యాల రకాలు?
2. మౌలిక సదుపాయలపై పెట్టుబడులు దేశాభివృద్ధికి ఏవిధంగా ఉపయోగపడతాయో వివరించండి?

**17.15. ఆచూకి గ్రంధాలు:**


1. ఫుల్మెర్, జెఫ్ (2009). ప్రపంచంలో మౌలిక సదుపాయాలు ఏమిటి? (PEI) అవస్థాపన పెట్టుబడిదారులు పేజీలు. 30-32.
2. సెర్వెరో, రాబర్ట్ (2014). ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ది ఎన్విరాన్‌మెంట్ ఇన్ ది గ్లోబల్ సౌత్: సస్టైనబుల్ మొబిలిటి అండ్ అర్బనిజం. జర్నల్ ఆఫ్ రీజనల్ అండ్ సిటి ప్లానింగ్. 25(3): పేజీలు. 174-191.
3. పిస్, బాత్(2014). ప్రజా భద్రతా ప్రణాళికల కోసం మౌలిక సదుపాయాల పెట్టుబడి అవకాశాలు.
4. కార్డెనాస్, (I); వూర్డిజ్క్, (H); గోర్ట్, D (2013). ప్రాజెక్ట్ గవర్నన్స్‌కు మించి రవాణాలో మౌలిక సదుపాయాల కోసం నిధులను మెరుగుపరచడం మరియు ఫైనాన్సింగ్‌ను ప్రారంభించడం. ప్రాముఖ్యత విశ్లేషణ విధానం నుండి కనుగొన్న విషయాలు. యూరోపియన్ జర్నల్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రీసెర్చ్ 18(4).
5. కో,జే. య్యేంగ్ (2018). గ్రీన్ అవస్థాపన సౌకర్యాల పెట్టుబడి: సంస్థ పరమైన పెట్టుబడిదారులు, PPPలు మరియు బ్యాంకబుల్ ప్రాజెక్టులు లండన్: పాల్‌గ్రేవ్ మాక్‌మిలన్.
6. నూర్రే, సారాజీ (2012). అవస్థాపన సౌకర్యాల విధానాన్ని పునరుద్దరించడం: ఒక సమికృత నెట్‌వర్క్ డిజైన్ మరియు షెడ్యూలింగ్ సమస్య. యూరోపియన్ జర్నల్ ఆఫ్ ఆపరేషనల్ రీసెర్చ్. 223(3). పేజీలు 794-806.
7. లారీ డబ్ల్యూ బీఫెల్‌మాన్ (2008). అవస్థాపన సౌకర్యాలలో పెన్షన్ ఫండ్ పెట్టుబడి: ఏ రిసోర్స్ పేటల్, మూలధన మేటర్ నం.3.
8. ఎబర్‌హార్ట్ A (2007). అభివృద్ధి చెందుతున్న దేశాలలో మౌలిక సదుపాయాల నియంత్రణ, PPIAF వర్కింగ్ పేపర్ నంబర్ 4 ప్రపంచ బ్యాంక్


**Dr. P Mercy Kumari**

పాఠము - 18

# ప్రభుత్వరంగం

18.0 ఉద్దేశ్యాలు

18.1 పరిచయం

18.2 భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలు

18.3. ప్రభుత్వ రంగ స్థల చరిత్ర

18.4 ప్రభుత్వరంగ సంస్థల అర్థం

18.5 ప్రభుత్వరంగ సంస్థల వర్గీకరణ

18.5.1 విభాగం ద్వారా నిర్వహించబడేవి

18.5.2 శాఖేతర సంస్థలు

18.5.3 ఆర్థిక సంస్థలు

18.6 ప్రభుత్వరంగ సంస్థల ప్రమేయాలు

18.7 ప్రభుత్వరంగ సంస్థల లక్ష్యాలు

18.7.1 ఆర్థికాభివృద్ధి

18.7.2 స్వావలంబన

18.7.3 వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

18.7.4 ఆర్థిక మిగులు

18.7.5 సమతా సమాజం

18.7.6 వినియోగదారుల సంక్షేమం

18.7.7 ప్రజాప్రయోజనం

18.7.8 రక్షణ

18.7.10 కార్మిక సంక్షేమం

18.8 భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల పనితీరు

18.8.1 ఉపాధి కల్పన

18.8.2 దేశ నికర దేశియోత్పత్తికి (NDP) సమానం

18.8.3 స్థూల దేశియ మూలధన నిర్మాణానికి సహకారం

18.8.4 విదేశి మారకపు ఆదాయాలు

18.8.5 ప్రభుత్వ ఖజానాకు సహకారం

18.8.6 లాభదాయకత

18.8.7 బలమైన పారిశ్రామిక పునాది

18.8.8 దేశవ్యాప్త పరిశ్రమల ఏర్పాటు

18.8.9 సమతౌల్య ప్రాంతీయాభివృద్ధి

18.8.10 మౌళిక సదుపాయాల అభివృద్ధి
18.9 ప్రభుత్వరంగ సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు
18.9.1 నిర్వహణ సమస్యలు
18.9.2 ఆర్థిక సమస్యలు
18.9.3 కార్యనిర్వహక సమస్యలు
18.9.4 మిగులు సమస్యలు
18.9.5 రుణాలను పెంచడంలో సమస్యలు
18.9.6 బడ్జెట్ సమస్యలు
18.9.7 అంతర్గత ఆడిట్ సమస్య
18.9.8 నివేదికలను సమర్పించడంలో సమస్యలు
18.9.9 పనితీరు సమస్యలు
18.9.10 పెట్టుబడుల ఉపసంహరణ విధానం
18.10 ముగింపు
18.11 మాదిరి పరిక్ష ప్రశ్నలు

**18.0 ఉద్దేశ్యాలు:**

- ప్రభుత్వ రంగ సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగం. ఇందులో ప్రభుత్వ సేవలు మరియు సంస్థలు ఉంటాయి.
- ప్రభుత్వ యాజమాన్యంలోని మరియు ప్రభుత్వం నిర్వహించే సంస్తలను ప్రభుత్వరంగ సంస్థలు అంటారు. వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వఆలు నిర్వహిస్తాయి.
- ప్రభుత్వం సంస్థలను పూర్తిగా లేదా పాక్షికంగా కలిగి ఉంటుంది. ఈ సంస్థలు దేశ ఆర్థిక కార్యకలాపాలలో ప్రభుత్వం పాలుపంచుకోవడానికి సహాయపడతాయి.
- ప్రభుత్వరంగ సంస్థలు అనునవి అన్ని స్థాయిల ప్రభుత్వ మరియు ప్రభుత్వ నియంత్రణ సంస్థలతో కూడిన ఆర్థిక వ్యవస్థలో భాగం. ఇందులో ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఉండవు.
- ప్రభుత్వరంగ సంస్థ పారిశ్రామిక పునాదిని సృష్టించేందుకు సహాయపడతాయి.
- ప్రభుత్వరంగ సంస్థలు అసమానతలను తగ్గించడానికి మరియు దేశ ఆర్థిక వృద్ధి మరియు అభివృద్దిని వేగవంతం చేయడానికి సహాయపడతాయి.

**18.1 పరిచయం:**

ప్రభుత్వరంగ సంస్థ - వ్యాపార సంస్థ పూర్తిగా లేదా పాక్షికంగా కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం యాజమాన్యం మరియు ప్రభుత్వ ఆధారిటి ద్వారా నియంత్రించబడుతుంది. కొన్ని ప్రభుత్వ సంస్థలు ప్రభుత్వ యాజమాన్యంలో ఉంచబడ్డాయి, ఎందుకంటే సామాజిక కారణాల దృష్ట్యా సేవ లేదా ఉత్పత్తిని రాష్ట్ర గుత్తాదిపత్యం అందించాలని భావిస్తారు. ప్రయోజన సేవలలో గ్యాస్, విద్యుత్తు మొదలైనవి, సమాచార ప్రసారం, టెలికమ్యూనికేషన్స్ మరియు కొన్ని రకాల రవాణా ఈ రకమైన ప్రభుత్వ రంగాలకు ఉదాహరణలు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ఈ సేవలను అందించడం

యూరోప్ మరియు ఇతర దేశాలలో ఒక సాధారణ పద్ధతి అయినప్పటికీ, USAలో ప్రవేట్ సంస్థలు సాధారణంగా కఠినమైన చట్టపరమైన నిబంధనలకు లోబడి ఈ విధమైన సేవలను అందించడానికి అనుమతించబడతాయి. కొన్ని దేశాలలో రైల్వేలు, బొగ్గు, గనులు, ఉక్కు, బ్యాంకింగ్ మరియు బీమా లాంటి పరిశ్రమలు సైద్ధాంతిక కారణాలతో జాతీయం చేయబడినాయి. అయితే ఆయుధాలు మరియు విమానాల తయారీ లాంటి పరిశ్రమల సమూహం వ్యూహాత్మక కారణాల కోసం ప్రభుత్వరంగంలోకి తీసుకురాబడినది.

యూరప్‌లో ప్రబలంగా ఉన్న నమూనా మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ కార్పోరేషన్‌లతో పక్క పక్కనే పనిచేస్తాయి. గ్రేట్ బ్రిటన్‌లో 20వ శతాబ్దం మరియు లండన్ పోర్ట్ ప్రభుత్వ రంగానివి వాటికి తరువాత ప్రజారవాణా యొక్క వివిధ రూపాలు జోడించబడ్డాయి. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ రంగం పాత్రను గణీయంగా విస్తరించింది.

ఆర్థిక వ్యవస్థలోని ప్రభుత్వరంగం ఇతర విషయాలతో పాటు మౌళిక సదుపాయాలు, ప్రజారవాణ, ప్రభుత్వ విద్య, ఆరోగ్య సంరక్షణ పోలిసు మరియు సైనిక సేవలను అందించే సరఫరా చేసే ఇతర సేవలను నిర్వహించబడే లేదా ప్రయోజిత ఏజెన్సీలు, కార్పోరేషన్‌లు మరియు ఇతర సంస్థలు ప్రభుత్వ రంగాన్ని తయారు చేస్తాయి. ప్రభుత్వరంగం కేవలం ప్రధాన ప్రభుత్వాన్ని మాత్రమే కలిగి ఉంటుంది. ప్రభుత్వ రంగాన్ని సంస్థలు అనుసరించే సంస్థల యొక్క పెరుగుతున్న వ్యయంగా వర్ణించబడినది.

**18.2 భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలు:**

ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ యాజమాన్యంలోని స్థాపనలు, వీటిని భారతప్రభుత్వం లేదా రాష్ట్రాల ప్రభుత్వాలు స్థాపించి యాజమాన్యం కలిగి ఉంటాయి. ప్రభుత్వ రంగ సంస్థలు జాతీయం లేదా కేంద్రప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా స్థాపించబడినాయి. లేదా పార్లమెంట్‌కు కేంద్రప్రభుత్వం మరియు రాష్ట్ర శాసనసభ యొక్క చట్టం, ప్రభుత్వానికి లాభం సంపాదించే ఉద్దేశ్యంతో రాష్ట్ర శాసనసభకు సంబంధించినది, గుత్తాధిపత్యం ప్రైవేట్ రంగ సంస్థలు, పౌరులకు సరసమైన ధరలో ఉత్పత్తులు మరియు సేవలను అందిస్తాయి. దేశంలో మొత్తం ఆర్థిక లక్ష్యాలు మరియు అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం పనిచేస్తాయి. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు లేదా ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పోరేషన్లు లేదా చట్టబద్ధమైన కార్పోరేషన్లు లేదా జాతీయం చేయబడిన కార్పోరేషన్లు అని కూడా పిలుస్తారు. ఈ సంస్థలు పూర్తిగా లేదా పాక్షికంగా భారతప్రభుత్వం ఆధీనంలో ఉంటాయి. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వ రంగంలోని సంస్థలు పూర్తిగా లేదా పాక్షికంగా రాష్ట్ర లేదా ప్రాదేశిక ప్రభుత్వాల యాజమాన్యంలో ఉంటాయి.

1951వ సంవత్సరంలో భారతదేశంలో ప్రభుత్వ యాజమాన్యం క్రింద కేవలం '5' పరిశ్రమలు మాత్రమే ఉన్నాయి. మార్చి -2021వ సంవత్సరం నాటికి, ఈ విధమైన ప్రభుత్వ సంస్థల సంఖ్య 365కి పెరిగింది. ఈ ప్రభుత్వ రంగ సంస్థలు మార్చి - 2019 నాటికి రూ.16.41 లక్ష కోట్ల మొత్తం పెట్టుబడికి ప్రాతినిథ్యం వహిస్తాయి. 31-03-2019 నాటికి వారి మొత్తం చెల్లింపు మూలధనం దాదాపు రూ.2.76 లక్షల కోట్లు. 2018-19వ ఆర్థిక సంవత్సరంలో కేంద్రప్రభుత్వ రంగ సంస్థలు సుమారు రూ.24.43 లక్షల కోట్ల మూలలధనంతో ఒక లక్ష కోట్లు ఆదాయం పొందాయి.

**18.3. ప్రభుత్వ రంగ సంస్థల చరిత్ర:**

1947వ సంవత్సరంలో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు, ఇది ప్రధానంగా వ్యవసాయ ఆధారిత దేశం. బలహీనమైన పారిశ్రామిక పునాది కేవలం '18' ప్రభుత్వ యాజమాన్యంలోని భారతీయ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు మాత్రమే

ఉన్నాయి. ముఖ్యంగా టి ప్రాసెసింగ్ సంస్థలు, జూట్‌మిల్లులు, రైల్వేలు, విద్యుత్ వినియోగాలు, బ్యాంకులు, బొగ్గు గనులు మరియు ఉక్కు కర్మాగారాలు కేవలం కొన్ని ఆర్థిక సంస్థలతో వ్యవసాయ ఉత్పత్తిని ప్రైవేట్ రంగానికి వదిలివేయాలని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించింది.

భారతదేశం యొక్క వ్యవసాయం మరియు పారిశ్రామిక సంస్థల ప్రైవేట్ యాజమాన్యంపై విమర్శకులు ముఖ్యంగా మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమం బదులుగా 20వ శతాబ్దం మొదటి అర్థభాగంలో భారతదేశానికి స్వయం సంవృద్ధి, ఎక్కువ వ్యవసాయ గ్రామ ఆధారిత పరిశ్రమలు ఉన్నాయి. భారతదేశంలోని ప్రభుత్వ రంగానికి సంబంధించిన ఇతర సమకాలిన విమర్శలు బాగా నిధులతో కూడిన పాఠశాలలు, వైద్య మరియు ఇంజనీరింగ్ కళాశాలలు కొరతను లక్ష్యంగా చేసుకున్నాయి.

స్వాతంత్ర్యం తరువాత, జాతీయ ఏకాభిప్రాయం ఆర్థిక వ్యవస్థ యొక్క వేగవంతమైన పారిశ్రామికీకరణకు అనుకూలంగా మారింది, ఈ ప్రక్రియ ఆర్థిక అభివృద్ధికి, మెరుగైన జీవన ప్రమాణాలు మరియు ఆర్థిక సార్వభౌమాధికారానికి కీలకంగా పరిగణించబడుతుంది. ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వ జోక్యం మరియు నియంత్రణ యొక్క ఆవశ్యకతను గుర్తించిన బాంబే ప్రణాళిక ఆధారంగా, 1948వ సంవత్సరంలో ప్రకటించిన మొదటి పారిశ్రామిక విధాన తీర్మానం పారిశ్రామిక అభివృద్ధి వ్యూహాన్ని విస్తృతంగా రూపొందించింది. ఆ తరువాత మార్చి - 1950వ సంవత్సరంలో క్యాబినెట్ తీర్మానం ద్వారా ఏర్పాటైంది. పరిశ్రమను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అధికారం కల్పించే లక్ష్యంతో 1951వ సంవత్సరంలో పారిశ్రామిక అభివృద్ధి మరియు నియంత్రణ చట్టం రూపొందించినది.

భారతదేశం యొక్క మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దిగుమతి ప్రత్యామ్నాయం పారిశ్రామికికరణపై ఆధారపడిన ఆర్థిక విధానాన్ని ప్రోత్సహించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి మరియు ఆధునీకరణకు ప్రాథమిక మరియు భారీ పరిశ్రమల స్థాపన మాధ్యమాన్ని విశ్వసించారు. బారతదేశం రెండవ పంచవర్ష ప్రణాళిక (1956-61) మరియు 1956 సంవత్సరంలో రెండవ పారిశ్రామిక విధాన తీర్మానంలో జాతీయ పారిశ్రామికీకరణ విధానానికి అనుగుణంగా ప్రభుత్వరంగ సంస్థల అభివృద్ధిని నొక్కి చెప్పాయి. జవహర్‌లాల్ నెహ్రూ దృష్టిని భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల పితామహుడుగా పిలువబడే డా.వి. కృష్ణమూర్తి ముందుకు తీసుకెళ్లారు. భారతీయ గణాంకవేత్త ప్రశాంత్ చంద్ర మహల నోబిస్ దీనిని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. ఆ తరువాత దీనిని ఫెల్డ్‌మాన్ - మహలనోబిస్ నమూనాగా పిలిచారు.

1969వ సంవత్సరంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం 14 భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకులను జాతీయీకరించింది. అదేవిధంగా 1980వ సంవత్సరంలో అదనంగా 06 బ్యాంకులను జాతీయం చేసింది. ఈ ప్రభుత్వ నేతృత్వంలోని పారిశ్రామిక విధానం, ప్రైవేట్ ఎంటర్‌ప్రైజెస్‌పై సంబంధిత పరిమితులతో 1991వ సంవత్సరంలో భారత ఆర్థిక సంక్షోభం వరకు భారత ఆర్థిక వృద్ధిలో ప్రధానమైన నమూనా. ఈ సంక్షోభం తరువాత, పేలవమైన ఆర్థిక పనితీరు మరియు తక్కువ సామార్థ్యాన్ని ఎదుర్కొంటున్న కంపెనీలను ప్రైవేటికరించడానికి మరియు మూలధనాన్ని సమీకరించడానికి ప్రభుత్వం అనేక ప్రభుత్వరంగ సంస్థల యాజమాన్యాలను ఉపసంహరించుకొవడం ప్రారంభించింది.

### 18.4) ప్రభుత్వరంగ సంస్థల అర్థం:

ప్రభుత్వరంగ సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగం. ఇవి భారత పౌరులందరికీ ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ సేవలు మరియు సంస్థలను కలిగి ఉంటాయి. ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వ యాజమాన్యం

మరియు నియంత్రణలో ఉన్న వ్యాపారాలు.

ప్రభుత్వం సంస్థలను పూర్తిగా లేదా పాక్షికంగా కలిగి ఉంటుంది. ఈ ప్రభుత్వ సంస్థలు దేశ ఆర్థిక కార్యకలాపాలలో ప్రభుత్వం పాలుపంచుకోవడానికి సహాయపడతాయి. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వరంగ సంస్థలను నిర్వహించవచ్చును. రాష్ట్రప్రభుత్వం నిర్వహించినప్పుడు రాష్ట్ర పరిశ్రమగా, కేంద్రప్రభుత్వం నిర్వహించినప్పుడు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థగా పిలుస్తారు.

**18.5 ప్రభుత్వరంగ సంస్థల వర్గీకరణ:**

ప్రభుత్వరంగ సంస్థల వర్గీకరణను ఈక్రింది విధంగా వర్గీకరించవచ్చును. అవి:

**18.5.1 విభాగం ద్వారా నిర్వహించబడేవి (Departmental Undertakings):**

ఇవి ప్రభుత్వంచే నిర్వహించబడతాయి. ఇవి వ్యవస్థ పూర్వకంగా మరియు ఆర్థికంగా నియంత్రించబడతాయి. ఇవి పార్లమెంట్‌కు చెందిన ఒకమంత్రి నియంత్రణలో ఉంటుంది. విభాగం నియంత్రణలో కొన్ని ముఖ్యమైన సంస్థలు భారతీయ రైల్వేలు, భారతీయ తంతి-తపాల.

**18.5.2 శాఖేతర సంస్థలు:**

ఇవి ప్రభుత్వ కంపెనిలు మరియు ప్రభుత్వ అనుబంధ సంస్థలు. అదనంగా, ఇవి పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభ యొక్క ప్రత్యేక చట్టాల ద్వారా ఏర్పాటు చేయబడిన చట్టబద్దమైన కంపెనీలను సూచిస్తాయి. శాఖేతర సంస్థలకు కొన్ని ఉదాహరణలు. ఆయిల్ మరియు గ్యాస్ కార్పోరేషన్లు మరియు రోడ్డు రవాణా సంస్థలు.

**18.5.3 ఆర్థిక సంస్థలు:**

ఇవి వాణిజ్య బ్యాంకులు మరియు బ్రోకరేజ్ సంస్థలు లాంటి సంస్థలు. ఆర్థిక సంస్థల ఉదాహరణలు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు యూనిట్ ట్రస్ట్ ఆప్ ఇండియా.

**18.6 ప్రభుత్వరంగ సంస్థల ప్రమేయాలు:**

- ప్రభుత్వరంగ సంస్థల యొక్క ప్రమేయాలను ఈక్రింది రీతిలో వివరించవచ్చును. అవి:
- ప్రభుత్వరంగ సంస్థల యొక్క ప్రధాన ప్రమేయం పౌరుల ప్రయోజనాలకు సహాయం చేయడం.
- ఇది దేశంలో పారిశ్రామిక పునాదిని సృష్టించేందుకు సహాయపడుతుంది.
- మెరుగైన నాణ్యత కలిగిన ఉపాధిని సృష్టించడంలో ప్రభుత్వంలో సంస్థలు కృషిచేస్తాయి.
- ఇవి దేశంలో ప్రాథమిక పునాదిని అభివృద్ధి చేస్తాయి.
- ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వానికి వనరులను అందించడంలో సహాయపడతాయి.
- ప్రభుత్వరంగ సంస్థలు అసమానతలను తగ్గించడానికి మరియు దేశ ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధిని వేగవంతం చేయడానికి సహాయపడతాయి.

**18.7 ప్రభుత్వరంగ సంస్థల లక్ష్యాలు:**

భారతదేశంలో, ప్రభుత్వ సంస్థలకు రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే పనిని అప్పగించారు.

**18.7.1 ఆర్థికాభివృద్ధి:**

ప్రణాళికబద్ధంగా ఆర్థిక వృద్ధి రేటును వేగవంతం చేసేందుకు ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేయబడినాయి. ఈ సంస్థలు దేశం యొక్క వేగవంతమైన పారిశ్రామికీకరణకు మంచి పారిశ్రామిక పునాదిని సృష్టించాయి. అభివృద్ధి యొక్క సమతుల్య మరియు వైవిధ్యభరితమైన ఆర్థిక నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి వారు మౌళిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

**18.7.2 స్వావలంబన:**

జాతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క వ్యూహాత్మక రంగాలలో స్వాలంబనను ప్రోత్సహించడం ప్రభుత్వ సంస్థల యొక్క ముఖ్య లక్ష్యం. ఈ ప్రయోజనం కోసం రవాణా, కమ్యూనికేషన్, ఇంధనం, పెట్రో కెమికల్స్ మరియు ఇతర కీలక మరియు ప్రాథమిక పరిశ్రమలలో ప్రభుత్వ పరిశ్రమలను ఏర్పాటు చేయడమైనది.

**18.7.3 వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి:**

అభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలను తగ్గించేందుకు వెనుకబడిన ప్రాంతాలలో అనేక ప్రభుత్వ సంస్థలు స్థాపించబడ్డాయి. సామాజిక మరియు వ్యూహాత్మక కారణాల వలన దేశంలోని వివిధ ప్రాంతాల సమతౌల్య అభివృద్ధి అవసరం.

**18.7.4 ఆర్థిక మిగులు:**

ప్రభుత్వ సంస్థలు తిరిగి పెట్టుబడి కోసం మిగులును ఉత్పత్తి చేయడానికి మరియు సమీకరించడానికి ప్రయత్నిస్తాయి. ఈ విధంగా ప్రభుత్వరంగ సంస్థలు ద్రవ్యాన్ని సృష్టిస్తాయి మరియు పారిశ్రామీకాభివృద్ధికిప్రజా పొదుపును సమీకరిస్తాయి.

**18.7.5 సమతా సమాజం:**

ప్రభుత్వరంగ సంస్థల యొక్క ముఖ్యమైన లక్ష్యం ఆర్థికశక్తి కేంద్రికరణ మరియు ప్రైవేట్ గుత్తాధిపత్య వృద్ధిని నిరోధించడం. వస్తువులు మరియు సేవల సమాన పంపిణిని నిర్ధారించడానికి వాణిజ్యం మరియు పరిశ్రమలపై సామాజిక నియంత్రణను అమలు చేయడానికి ప్రభుత్వరంగం ప్రభుత్వానికి సహాయ పడుతుంది. అదేవిధంగా ప్రభుత్వ సంస్థలు చిన్న తరహా పరిశ్రమలను కాపాడతాయి మరియు ప్రోత్సాహిస్తాయి.

**18.7.6 వినియోగదారుల సంక్షేమం:**

ప్రభుత్వరంగ సంస్థలు చౌకధరలకు నిత్యావసర వస్తువుల సరఫరాను నిర్ధారించడం ద్వారా వినియోగదారులను దోపిడి మరియు లాభాపేక్ష నుండి రక్షించడానికి ప్రయత్నిస్తాయి. ధరలను స్థిరికరించడమే ప్రభుత్వరంగ సంస్థల లక్ష్యం.

**18.7.7. ప్రజాప్రయోజనం:**

ప్రైవేట్‌రంగం లాభాపేక్షతో మార్గ నిర్దేశం చేస్తుంది. అందువలన, నీటి సరఫరా, గ్యాస్, విద్యుత్, ప్రజా రవాణా లాంటి ప్రజా వినియోగ సేవలలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడరు. కాబట్టి ఈవిధమైన సేవలను అందించడానికి ప్రభుత్వం భాద్యత తీసుకుంటుంది.

**18.7.8 రక్షణ:**

దేశ రక్షణకు సంబంధించిన రక్షణ పరికరాల ఉత్పత్తి కోసం ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేస్తుంది. ఈ విధమైన పరిశ్రమలను ప్రైవేట్ రంగానికి అప్పగించబడదు. వీటి పూర్తి నిర్వహణ ప్రభుత్వ రంగమే చూస్తుంది.

**18.7.9 కార్మిక సంక్షేమం:**

దేశంలో ప్రభుత్వ సంస్థలు నమూనా యాజమానులుగా పనిచేస్తాయి. వారు ఉద్యోగుల సంక్షేమం మరియు సామాజిక భద్రతను నిర్ధారిస్తారు. అనేక ప్రభుత్వ సంస్థలు తమ కార్మికుల కోసం టౌన్‌షిప్‌లు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఆసుపత్రులను అభివృద్ధి చేశాయి.

**18.8 భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల పనితీరు:**

భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల పనితీరు ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**18.8.1. ఉపాధి కల్పన:**

వివిధ పంచవర్ష ప్రణాళికలలో ప్రభుత్వం మొత్తం ప్రణాళికాబద్ధమైన వనరులలో 60.0 శాతం ప్రభుత్వరంగ అభివృద్ధిపై పెట్టుబడి పెట్టినప్పటికి, ఈ రంగం 2004వ సంవత్సరం వరకు కేవలం 181.97 లక్షల మందికి ఉపాధిని మాత్రమే సృష్టించింది. అదేవిధంగా కేంద్రప్రభుత్వ రంగ సంస్థల మొత్తం ఉద్యోగుల సంఖ్య 2001-02వ ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల నుండి 2006-07వ ఆర్థిక సంవత్సరంలో 16.12 లక్షలకు పెరిగింది. అదే విధంగా 01-03-2020 సంవత్సరంలో నాటికి 31.91 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. ఈ విధంగా ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న శ్రామికుల మొత్తం సంఖ్య దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 6.6శాతం. అదేవిధంగా, దేశం మొత్తం శ్రామికశక్తిలో 90.0 శాతం వరకు అసంఘటిత రంగంలో పనిచేయుచున్నారు.

**18.8.2 దేశ నికర దేశీయోత్పత్తికి (NDP) సమానం:**

భారీ పెట్టుబడులు ఉన్నప్పటికి ప్రభుత్వరంగ సంస్థలు దేశ నికర దేశీయోత్పత్తిలో కొంతభాగాన్ని అందించాయి. ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడి యొక్క సగటు వృద్ధిరేటు చాలా ఎక్కువగా ఉన్నప్పటికి, నికర దేశీయోత్పత్తిలో ప్రభుత్వ రంగ సంస్థల వాటా చాలా నెమ్మదిగా పెరుగుతున్నది. 1950-51వ సంవత్సరంలో 3.0% నుండి 1970-71వ సంవత్సరంలో 7.5 శాతానికి మరియు 2005-06వ సంవత్సరంలో 11.12 శాతానికి పెరిగింది. 2022-23వ సంవత్సరం 7.1 శాతానికి తగ్గింది.

2022 - 23 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ప్రకటించిన తాజా పెట్టుబడి ప్రణాళికలను రూ.6.31 లక్షల కోట్ల నుండి రూ.7.1 లక్షల కోట్లకు తగ్గించినప్పటికీ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం మూలధన వ్యయంలో 61.2% వరకు పెరిగింది. అక్టోబర్, డిసెంబర్ 2022 సంవత్సరాల మధ్య త్రైమాసికం 2 లో రూ. 3.71 లక్షల కోట్లు. 3లో నూతన పెట్టుబడి ప్రణాళికలు త్రైమాసికానికి 15.5% క్షీణించినప్పటికీ, 2022- 23వ ఆర్థిక సంవత్సరంలో మొదటి 9 నెలలలో మొత్తం పెట్టుబడి ప్రాజెక్ట్‌లు రూ. 21 లక్షల కోట్లు దాటాయి. 2021 - 22వ సంవత్సరంలో కంటే 53.2% ఎక్కువ 2022-23వ ఆర్థిక సంవత్సరంలో ప్రకటించిన నూతన ప్రాజెక్టుల సంఖ్య 7,555 అదేవిధంగా 2021- 22 ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలో 7,978 ప్రాజెక్టుల కంటే చాలా తక్కువ మొత్తం పెట్టుబడి రూ. 21,14,773 కోట్లకు పెంచాయి. ఇది అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే రూ. 13,80,540 కోట్లు.

**18.8.3 స్థూల దేశీయ మూలధన నిర్మాణానికి సహకారం:**

స్థూల దేశీయ మూలధన నిర్మాణంలో ప్రభుత్వరంగ సంస్థల వాటా కూడా చాలా నెమ్మదిగా పెరిగింది. అనగా మొదటి పంచవర్ష ప్రణాళికలో 3.5 శాతం నుండి ఏడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కేవలం 10.7 శాతానికి మాత్రమే

పెరిగింది.

పట్టిక 11.8.3

ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల పెట్టుబడి

| క్రమ సంఖ్య | నిర్వహణ రకాలు | 2021 - 22 | 2022 - 23 |
|---|---|---|---|
| 1 | ప్రభుత్వరంగం | 28.56% | 35.70% |
| 2 | కేంద్రప్రభుత్వం | 14.21% | 16.40% |
| 3 | రాష్ట్ర ప్రభుత్వాలు | 14.34% | 19.30% |
| 4 | ప్రైవేట్ రంగం | 71.44% | 64.30% |
| 5 | ప్రేవేట్ రంగం (భారతీయులు) | 62.50% | 54.66% |
| 6 | ప్రేవేట్ రంగం | 8.95% | 9.64% |
| | మొత్తం పెట్టుబడి | 13,80,540 కోట్లు | 21,14,773 కోట్లు |

సేకరణ: ది హిందూ 30-12-2022.

**18.8.4 విదేశి మారకపు ఆదాయాలు:**

ప్రభుత్వరంగ సంస్థల విదేశి మారక ద్రవ్యం క్రమంగా 1965-66 ఆర్థిక సంవత్సరంలో 170 కోట్లు పెరిగింది. 1992-93 ఆర్థిక సంవత్సరంలో రూ.10,345/- కోట్లు పెరిగింది. అలాగే 2022-23వ ఆర్థిక సంవత్సరంలో విదేశి మారకపు ఆదాయాలు రూ.8,15,700/- పెరిగింది.

**18.8.5 ప్రభుత్వ ఖజానాకు సహకారం:**

డెవిడెంట్స్, కార్పోరేట్ పన్నులు, ఎక్సైజ్ సుంకాలు, కస్టమ్స్ డ్యూటీలు మరియు ఇతర వాటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు ప్రభుత్వరంగ సంస్థల సహకారం రూ.7,985/- కోట్ల రూపాయలను నాల్గవ పంచవర్ష ప్రణాళికలో వసూలు చేశారు. 10వ పంచవర్ష ప్రణాళికలో రూ.85,445/- కోట్లు వీటి ద్వారా ప్రభుత్వానికి అందినది. అదేవిధంగా 2022-23వ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి రూరూ.11,35,754 కోట్లు రూపాయలకు ఆదాయం లభించింది. ఈవిధంగా ప్రభుత్వానికి సహకారంలో మంచి భాగం దేశ ప్రజలపై పెరిగిన పన్ను భారం కారణంగా జరిగింది.

**18.8.6 లాభదాయకత:**

లాభదాయకత విషయంలో ప్రభుత్వరంగ సంస్థలు నిరాశపురితంగా ఉన్నాయి. దేశంలోని కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు అధిక మొత్తంలో లాభాన్ని ఆర్జిసున్నప్పటికి, అధిక సంఖ్యలో ఇతర ప్రభుత్వరంగ సంస్థలు భారీ నష్టాన్ని ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా ప్రభుత్వరంగ సంస్థలు ఆర్జించే మొత్తం నికర లాభం తగ్గుతుంది.

**18.8.7 బలమైన పారిశ్రామిక పునాది:**

ప్రభుత్వరంగం యొక్క మరొక ముఖ్యమైన సహకారం ఏమిటంటే అది దేశం యొక్క బలమైన పారిశ్రామిక పునాది విజయవంతంగా నిర్మించింది. ఇనుము మరియు బొగ్గు, భారి ఇంజనీరింగ్, భారీ విద్యుత్ యంత్రాలు, పెట్రోలియం మరియు సహజ వాయువు, ఎరువులు, రసాయనాలు మరియు ఔషధాలు, లాంటి విభిన్న విభాగాలలో ప్రభుత్వరంగ సంస్థల విస్తీరణలో ఆర్థిక వ్యవస్థ యొక్క పారిశ్రామిక ప్రాతిపద్ధతి రంగం సంస్థల విస్తీరణలో, ఆర్థికవ్యవస్థ యొక్క పారిశ్రామిక ప్రాతిపదిక గణనీయమైన వృద్ధి చెందినది. అదేవిధంగా ప్రైవేట్ రంగ పరిశ్రమల అభివృద్ధి కూడా

ఈ పరిశ్రమలు ప్రధాన బాధ్యత వహిస్తాయి.

**18.8.8 దేశవ్యాప్త పరిశ్రమల ఏర్పాటు:**

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలోని పారిశ్రామిక నిర్మాణంలో ముఖ్యంగా భారీ పరిశ్రమల రంగంలో తీవ్రమైన అంతరాలు ఉన్నాయి. ప్రాథమిక మరియు కీలక పరిశ్రమలకు భారీ మూలధన పెట్టుబడి అవసరమౌతుంది, తద్వారా గణనీయమైన నష్టాన్ని కలిగి ఉంటుంది. భారీ పరిశ్రమలు సుదీర్ఘ ఫలనకాలం ముఖ్య సమస్య అయినది. ఈ విధమైన సమస్యల వలన పరిశ్రమల ఏర్పాటుకు ప్రైవేట్ రంగం ముందుకు రావడం లేదు. అందువలన ఈ ఖాళీలను పూరించడానికి ప్రభుత్వరంగం సహకరించింది. వేగవంతమైన పారిశ్రామికీకరణకు అవసరమైన ప్రాథమిక మౌళిక సదుపాయాలు వ్యూహాత్మక మూలధన వస్తువుల ఉత్పత్తి ద్వారా నిర్మించబడినది. ప్రభుత్వరంగం దేశం యొక్క పారిశ్రామిక పునాదిని గణనీయంగా విస్తరించింది. మరియు పారిశ్రామీకరణ వేగాన్ని వేగవంతం చేసింది.

**18.8.9 సమతౌల్య ప్రాంతీయాభివృద్ధి:**

దేశంలోని ఇతర ప్రాంతాలు వెనుకబడి ఉండగా ప్రైవేట్ పరిశ్రమలు కొన్ని ప్రాంతాలలో కేంద్రికరించబడతాయి. కొన్ని ప్రాంతాలలో వికేంద్రికరించబడతాయి. ప్రభుత్వరంగ సంస్థలు దేశంలోని వెనుకబడిన మరియు వాణిజ్యం లేని ప్రాంతాలలో తమ సంస్థలను కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్, నీటి సరఫరా, టౌన్‌షిప్ మరియు మానవశక్తి లాంటి ప్రాథమిక పారిశ్రామిక మరియు పౌర సౌకర్యాలు లేవు. ప్రభుత్వ రంగ సంస్థలు ఈ సౌకర్యాలను అభివృద్ధి చేశాయి. తద్వారా ఈప్రాంతాల ప్రజల సామాజిక ఆర్థిక జీవితంలో పూర్తి పరివర్తనను తీసుకువస్తుంది. భిలాయ్, రూర్కేలా మరియు దుర్గాపూర్ స్టీల్‌ప్లాంట్లు, సింద్రీలో ఎరువుల కర్మాగారం, రాజస్థాన్‌లోని ప్రోసిషన్స్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్లాంట్లు మొదలగునవి ప్రభుత్వరంగం ద్వారా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి స్థాపించబడిన ముఖ్యమైన పరిశ్రమలు.

**18.8.10 మౌళిక సదుపాయాల అభివృద్ధి:**

మౌళిక సదుపాయాల అభివృద్ధి లేకుండా ఆర్థికాభివృద్ధి అసాధ్యం. విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్, ప్రాథమిక మరియు భారీ పరిశ్రమలు, నీటి పారుదల, కాలువలు, విద్య, వైద్యం మరియు సాంకేతిక శిక్షణ లాంటి రంగాలలో ప్రభుత్వరంగం ద్వారా మౌళిక సదుపాయాల పెట్టుబడి దేశం యొక్క వ్యవసాయ మరియు పారిశ్రామిక అభివృద్ధి మార్గం చూపుతుంది. ఫలితంగా మొత్తం ఆర్థికవ్యవస్థ ఏర్పడుతుంది. వృద్ధి, దేశంలోని ప్రభుత్వరంగం ఉత్పత్తి చేసే ఈ మౌళిక సదుపాయాలు కూడా ప్రైవేట్‌రంగం పెట్టుబడులపై ఆధారపడి ఉంటాయి.

**18.9 ప్రభుత్వరంగ సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు:**

భారతదేశ ప్రభుత్వరంగ సంస్థలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మూడు వర్గాలుగా వర్గీకరించవచ్చును. వాటి ఈ క్రింది విధంగా వివరించవచ్చును అవి:

**18.9.1 నిర్వహణ సమస్యలు:**

భారతీయ ప్రభుత్వరంగం రెడ్ టెపిజం, పరిపాలన మరియు అవినీతితో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ విధమైన అసమర్థ మరియు ఉత్పత్తులు మరియు సేవల నాణ్యతకు దారితీశాయి. తద్వారా ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహణ సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

**18.9.2 ఆర్థిక సమస్యలు:**

ప్రస్తుతం ప్రభుత్వ రంగ సంస్థలలో మూలధన వ్యయం వివిధ రకాల మూలధన సమీకరణ వ్యయాలను కలిగి ఉండదు. ఈ ధర మార్కెట్ ధర వద్ద లెక్కించబడదు. ఇది మూలధన వ్యయాన్ని తక్కువగా అంచనా వేయడానికి దారితీస్తుంది. దాని పర్యవసానంగా, ధరల వాస్తవిక నిర్ణయానికి మరియు మార్కెట్ పోకడలను తక్కువగా అంచనా

వేయడానితి దారితీస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థల యొక్క మరొక సమస్య ఏమిటంటే, ఉత్పత్తి చేయబడిన వస్తువుల ధరలను నిర్ణయించడం, ధరల విధానం సరైనది కానట్లయితే, లాభాలలో ఉన్న సంస్థలు కూడా నష్టలను ఎదుర్కొంటాయి. భారతదేశంలోని ప్రభుత్వరంగ సంస్థలు ఏకరీతి ధరల విధానాన్ని అనుసరించకపోవడంతో తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

**18.9.3 కార్యనిర్వాహక సమస్యలు:**

ప్రభుత్వరంగ సంస్థలు కాలం చెల్లిన సాంకేతిక పరిజ్ఞానం, పురాతన యంత్రాల వలన తరచుగా ఉత్పత్తిలో ఆటంకానికి గురౌతున్నాయి. దీనివలన తక్కువ ఉత్పాదకత మరియు అధిక వ్యయాలకు దారితీస్తుంది. భారతదేశంలోని ప్రభుత్వరంగం సంవత్సరాలుగా అనేక సమస్యలు దాని పనితీరు మరియు సామార్థ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి.

**18.9.4 మిగులు సమస్యలు:**

ప్రభుత్వరంగ సంస్థలు ఎదుర్కొంటున్న మరో సమస్య మిగులును ప్రకటించడం. ముఖ్యంగా పని వ్యయాలు, సాధారణ చెల్లింపులు, వడ్డీ చెల్లింపులు మరియు డివిడెండ్‌లను తీసివేసిన తరువాత మిగులు నుండి అందుబాటులో ఉన్న వనరులను మిగులుగా సూచిస్తాయి. కానీ మరల ప్రభుత్వరంగ సంస్థలలో మిగులును ప్రకటించే విధానాన్ని రూపొందించడం సాధ్యంకాలేదు. ముఖ్యంగా ప్రభుత్వరంగ సంస్థల మార్గదర్శకాల కోసం ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన సుత్రాలను రూపొందించలేదు.

**18.9.5 రుణాలను పెంచడంలో సమస్యలు:**

దేశంలోని అన్ని ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వ ఆర్థిక సహాయంలో నడుస్తాయి. తద్వారా ఇది అనేక ఆర్థిక సమస్యలను తెచ్చిపెడుతుంది. కొన్ని పర్యాయాలు ప్రభుత్వరంగ సంస్థలకు ఆర్థికసహాయం చేయడం కష్టంగా భావించవచ్చును. ఈ అప్పును ప్రభుత్వరంగ సంస్థలు మూలధన మార్కెట్ పై ఆధారపడి ఉన్నట్లయితే, అవి మార్కెట్ యొక్క ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా భంగపరుస్తాయి.

**18.9.6 బడ్జెట్ సమస్యలు:**

భారతదేశంలో ఇంకొక ప్రధానమైన సమస్య ఏమిటంటే బడ్జెట్. చాలా ప్రభుత్వరంగ సంస్థలకు తీవ్రమైన బడ్జెట్ వ్యవస్థ లేదు. బడ్జెట్‌లు సహజంగానే తయారు చేయబడినాయి, అయితే ఇది ప్రధానంగా ప్రభుత్వం నుండి నిధులను పొందాలనే ఉద్దేశ్యంతో ఉంటాయి. ఆ విధంగా బడ్జెట్ అంచనాలు చాలా ఎక్కువగా ఉంటాయి మరియు బడ్జెట్ కోతలకు మార్జిన్ అందించబడతాయి. ఆ విధంగా అంచనా వేసిన బడ్జెట్‌లను చేర్చిన మేరకు కోతలు చేయుప్పుడు మొత్తం కసరత్తు అస్తవ్యాస్తంగా మారుతుంది. అందుకే సాధారణంగా అంచనావేసిన బడ్జెట్‌లకు మరియు వాస్తవ వ్యయనికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఇది మాత్రమే వాస్తవ వ్యయానికి మధ్య చాలా వ్యత్యాసం ఉ ంటుంది. ఇది మాత్రమే కాకుండా భారతదేశంలోని ప్రభుత్వ నియంత్రణలో వ్యయం పనితీరు మరియు సాధించిన లక్ష్యాలతో ముడిపడి ఉండకపోవడం అనే మరో సమస్య.

**18.9.7 అంతర్గత తనిఖీ సమస్యలు:**

దేశంలో ప్రతి ప్రభుత్వరంగ సంస్థ ఖాతాలు క్రమం తప్పకుండా ఆడిట్ చేయబడతాయి. అటువంటి ఆడిట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, ప్రధాన ఆర్థిక అవకతవకలను వెలుగులోకి తీసుకురావడం వలన ఇవి మళ్లీ మళ్లీ జరగకుండా ఉంటాయి. కాని ఆర్థిక రంగంలో అంతర్గత ఆడిటర్లు అనేక సమస్యలను సృష్టిస్తారు. ప్రతి దానిని

సున్నితంగా మార్చడానికి బదులుగా, వారు సంక్లిష్టతలను మరియు అడ్డంకులను సృష్టించడానికి ప్రయత్నిస్తారు. అనేక సందర్భాలలో అంతర్గత ఆడిట్ అనినది చట్టబద్ధమైన అధికారులు చేసే బాహ్య లేదా వెలుపలి ఆడిట్ కంటే కష్టమైనదని రుజువు చేస్తుంది.

**18.9.8 నివేదికలను సమర్పించడంలో సమస్యలు:**

ప్రభుత్వరంగ సంస్థలు తరచుగా ఎదుర్కొనే మరో సమస్య ఏమిటంటే, పరిపాలనా మంత్రిత్వశాఖకు నివేదికలను సమర్పించడం ప్రతి మంత్రిత్వశాఖ ఆర్థిక మరియు పాలన నిర్వహణ నుండి చాలా నివేదికలను అడుగుతుంది. ఆవిధంగా ఆర్థిక నిర్వహణ దృష్టి ఈ నివేదికలపై మళ్లింది. పరిపాలన యంత్రాంగం వీటిని కోరిన నివేదికలను ఉపయోగించనందున ఇది చికాకు కల్గిస్తుంది.

**18.9.9 పనితీరు సమస్యలు:**

భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో ఆర్థిక నిర్వహణ విజయవంతంహా పనిచేస్తుందా అనునది దాని పనితీరుతో ముడిపడి ఉండకూడదు. అదే విధంగా ఆర్థిక నిర్వహణ కూడా కార్మికుల సమర్థత లేదా శత్రుత్వంపై పక్షపాతం లేకుండా ప్రభావితం చేసిన ఆర్థిక వ్యవస్థలచే అంచనా వేయబడాలి. కానీ మరల ఆర్థిక నిర్వహణ అనేక సమస్యలను ఎదురొంటుంది. ఇప్పటీ వరకు పనితీరును పరీక్షించే మర్గాలు మరియు పద్ధతులు లేవు.

**18.9.10 పెట్టుబడుల ఉపసంహరణ విధానం:**

భారతదేశంలో ప్రవేటికరణలో భాగంగా ప్రభుత్వరంగ సంస్థలు క్రమంగా ప్రైవేట్ రంగంగా మారుతున్న పెట్టుబడులు ఉపసంహరణ విధానాన్ని అనుసరిస్తుంది. దేశంలోని ప్రభుత్వరంగంలో పెట్టుబడుల ఉపసంహరణను చూసెందుకు మంత్రిత్వశాఖ ఉన్నది. ఈ విధమైన ధోరణి ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో చాలా ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ రంగంగా మారవచ్చు. తద్వారా అలాంటి సంస్థలలో నూతన సమస్యలు రావచ్చును.

**18.10 ముగింపు:**

ప్రభుత్వరంగం అన్ని స్థాయిల ప్రభుత్వం మరియు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న వ్యాపారాలను కలిగి ఉన్న ఆర్థిక వ్యవస్థలో ఒకభాగం. ఇది ప్రైవేట్ వ్యాపారాలు, లాభాపేక్ష లేని సంస్థలు మరియు గృహాలను మినహాయిస్తుంది. ప్రభుత్వరంగం అనే పదం వాణిజ్యరంగం అని కూడా అంటారు. ఇది పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వ కార్యకలాపాల పరిధిని గుర్తించుటకు సాధ్యపడుతుంది. ప్రభుత్వరంగం ఒకదేశం యొక్క ఆర్థికాభివృద్ధికి ఒకటి కంటే ఎక్కువ మార్గాలలో సహాయం చేస్తుంది. ప్రభుత్వరంగం అభివృద్ధి ఆరోగ్య, విద్యా సేవలు, మానవాభివృద్ధికి సూచికగా గణనీయంగా దోహదపడుతుంది. భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రభుత్వ సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థకు వ్యూహాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. విభిన్న భౌగోళిక వ్యాప్తిని కలిగి ఉన్న దేశం కావడంతో, ప్రాంతీయ పెట్టుబడితో సమతౌల్యత ఉండేలాగా ప్రభుత్వ రంగం నిర్ధారిస్తుంది. భారతదేశంలో, ప్రైవేట్‌రంగం కార్యకలాపాలను ప్రేరేపించడానికి వారికి ప్రోత్సాహకాలు మరియు రాయితీలు అవసరమయ్యే అనేక ప్రాంతాలు ఉన్నాయి. అయితే ప్రభుత్వ సంస్థలు దేశంలోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమలు వృద్ధి చెందేలా మరియు అభివృద్ధి చెందేలా చూసుకున్నాయి. ప్రభుత్వ సంస్థల యొక్క ఏకికృత నియంత్రణలు ఆర్థిక వ్యవస్థలను ఆస్వాదిస్తూ వాటి ఆర్థిక పనితీరును నిర్ధారిస్తాయి. భారతదేశంలోని ప్రభుత్వరంగం అభివృద్ధి నుండి భారతీయ వినియోగదారుల కూడా ప్రయోజనం పొందారు.

దేశ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో ప్రభుత్వరంగ సంస్థలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలో మూలధన ఉత్పత్తికి మూలధన ఉత్పత్తికి ప్రభుత్వరంగం అతి పెద్ద కారణాలలో ఒకటి అదేవిధంగా,

ఆర్థిక వ్యవస్థలో పెద్ద మొత్తంలో డబ్బు ప్రభుత్వరంగం వలన వస్తుంది. అదే విధంగా, ఆర్థిక వ్యవస్థ యొక్క ఉపాధి రంగంలో ప్రభుత్వరంగం గణనీయమైన మార్పును తీసుకువచ్చింది. ఇది ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో పౌరులకు అనేక ఉపాధి అవకాశాలను అందిస్తుంది. ఈ అవకాశాలు పౌరులకు మరియు ఆర్థిక వ్యవస్థ ఉన్నతికి సహాయ పడతాయి. ప్రభుత్వరంగ సంస్థలు ప్రధానంగా వివిధ ప్రాంతాల సామాజిక, ఆర్థిక అభివృద్ధిని పెంచే కర్మాగారాలు మరియు ప్లాంట్‌లను కలిగి ఉంటాయి. భారత ప్రభుత్వం ప్రభుత్వరంగానికి సంబంధించి అనేక సంస్కరణలను కలిగించింది. ఈ సంస్కరణలు పరిశ్రమలలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వరంగాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. విటిలో కొన్ని ముఖ్యమైన సంస్కరణలు, నూతన పారిశ్రామిక విధానం - 1991, స్వచ్ఛంద పదవీ విరమణ పథకం - 1988, ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ సంస్థలు అత్యున్నతమైనవి, మెరుగైన పనితీరు మరియు సామర్థ్యాన్ని పెంచడానికి వాటి స్వయంప్రతిపత్తిని  ఇవి, నవరత్నాలు, వినిరత్నాలు మరియు మహారత్నాల విధానాన్ని అవలంబించింది. ప్రభుత్వ రంగ సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగం. ప్రభుత్వ సంస్థలను పూర్తిగా లేదా పాక్షికంగా కలిగి ఉంటాయి. ఈ సంస్థలు దేశ ఆర్థిక కార్యకలపాలలో ప్రభుత్వం పాలుపంచుకోవడానికి సహాయపడతాయి. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వరంగ సంస్థలుగా నిర్వచించవచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు జాతీయకరణ ద్వారా లేదా కేంద్రప్రభుత్వం లేదా రాష్ట్రప్రభుత్వం యొక్క కార్యనిర్వాహక ఉత్వర్వు ద్వారా లేదా కేంద్రప్రభుత్వ పార్లమెంట్ చట్టం ద్వారా మరియు ప్రభుత్వానికి లాభాన్ని ఆర్జించే లక్ష్యంతో స్థాపించబడతాయి. ఇవి గుత్తాధిపత్యాన్ని నియంత్రిస్తాయి. పౌరులకు సరసమైన ధరలలో ఉత్పత్తులు మరియు సేవలను అందిస్తాయి.

**18.11 మాదిరి పరిక్ష ప్రశ్నలు:**

**(I) వ్యానరూప ప్రశ్నలు:**

1. ప్రభుత్వరంగ పరిశ్రమలను గురించి వివరించండి?
2. ప్రభుత్వరంగ సంస్థల పనితీరు మరియు లక్ష్యాలను వివరించండి?
3. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల చరిత్ర గురించి వివరించండి?

(II) సంక్షిప్త వ్యాస ప్రశ్నలు:-

1. ప్రభుత్వరంగ సంస్థల వర్గీకరణ.
2. ప్రభుత్వరంగం అనగానేమి? ప్రమేయాలను వివరించండి?
3. ప్రభుత్వరంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించండి?

**18.12) ఆచూకి గ్రంథాలు:**

1. బైజల్ ప్రదీప్ (2002). ప్రైవేటైజేషన్ ఆప్షన్ మరియు కంపల్షన్: ఆప్షన్స్ ఫర్ ఎకానమిక్ రిఫార్మ్, ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి అక్టోబర్ 12 2002.

2. దాస్ అభియన్ (1997). భారతదేశంలో ప్రభుత్వరంగ బ్యాంకుల సాంకేతిక, కేటాయింపు మరియు స్కేల్‌ఎఫిషియెన్సీ, ఆర్.బి.ఐ. అకేషనల్ పేపర్స్, జూన్-సెప్టెంబర్ 2002.

3. దత్ రుధర్ మరియు సుందరం కె.పి.యం. (2005). భారతదేశ ఆర్థిక వ్యవస్థ, యస్. చంద్ మరియు కంపెని లిమిటెడ్. న్యూఢిల్లీ.

4. ముమాన్ బి.యస్. (1999). పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఇన్ ఇండియా: షేసెస్ ఆవ్ రిఫార్మ్ఇన్ 1990. ఏషియన్ జర్నల్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్. వాల్యూం. 21 నెం.2 పిపి. 220-233.

5. గౌరి.జి. (1996). బారతదేశంలో ప్రైవేటీకరణ మరియు పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్: నాన్-పాలసి ప్రభావం యొక్క విశ్లేషణ. ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి. నవంబర్ - 30, 1996.

6. జైన్. పి.కె. మరియు సురేంద్ర యస్ యాదవ్ (2005). భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక నిర్వహణ, లాభదాయకత యొక్క విశ్లేషణ ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ, సెప్టెంబర్ - 24, 2005.

**డా. షేక్.అమీర్.**

పాఠము - 19

# ప్రైవేట్ రంగం

19.0 ఉద్దేశ్యాలు

19.1 పరిచయం

19.2 ప్రైవేట్‌రంగం అనగానేమి?

19.3 ప్రైవేట్‌రంగం యొక్క రకాలు

19.3.1 ఏకైక యజమాన్యం

19.3.2 భాగస్వామ్యాలు

19.3.3 కంపెనీలు

19.4 భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క పాత్ర

19.4.1 ప్రైవేట్‌రంగం మరియు ప్రారిశ్రామికాభివృద్ధి.

19.4.2 ప్రైవేట్‌రంగం మరియు వ్యవసాయరంగం

19.4.3 ప్రైవేట్‌రంగం మరియు వాణిజ్యం

19.4.4 ప్రైవేట్‌రంగం మరియు అవస్థాపన సౌకర్యాలు

19.4.5 ప్రైవేట్‌రంగం మరియు సేవల రంగం

19.4.6 ప్రైవేట్‌రంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థ

19.4.7 ప్రైవేట్‌రంగం మరియు చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలు

19.5 భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క పరిమితులు

19.6 ప్రైవేట్‌రంగం యొక్క బలహీనతలు

19.6.1 తక్కువ ప్రాధాన్యత గల పరిశ్రమలపై ఎక్కువ ప్రాధాన్యత

19.6.2 గుత్తాధిపత్యం యొక్క ఆవిర్భావం మరియు ఆర్థిక ఏకాగ్రత

19.6.3 నల్లధనం కేంద్రికరణ

19.6.4 పారిశ్రామిక వివాదాలు

19.6.5 పారిశ్రామిక ఖాయిలా

19.7 ప్రైవేట్‌రంగం యొక్క సమస్యలు

19.7.1 సుదీర్ఘ ప్రక్రియ మరియు జాప్యాలు

19.7.2 అనవసరమైన నియంత్రణ

19.7.3 అల్పవైవిధ్యం

19.7.4 చిన్న తరహ, కుటీర పరిశ్రమలకు రిజర్వేషన్

19.7.5 ఆర్థిక మరియు నగదు సమస్యలు

19.7.6 లాభ నిష్పత్తిలో సమస్యలు

19.8 భారతదేశంలో ప్రైవేట్‌రంగం అవకాశాలపై సమీక్షా

19.9 ప్రైవేట్‌రంగం ఆర్థికాభివృద్ధి

19.10 ముగింపు
19.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు
19.12 ఆచూకి గ్రంధాలు

**19.0 ఉద్దేశ్యాలు** :

వ్యక్తులు మరియు సంస్థలు ఈ రంగంలో పనిచేస్తాయి. ఇవి కంపెనీలు, భాగస్వామ్యాలు, ఏకైక యాజమాన్యాలు మరియు NGOలు మొదలైన వివిధ మార్గాల క్రింద పనిచేస్తుంది.

ప్రైవేట్ రంగ సంస్థలు యజమానులు, వాటాదారుల నిధులు (ఈక్విటి), బ్యాంకు రుణాలు లేదా ఏదైనా కలయిక ద్వారా నిధులు సమకూరుస్తాయి.

ప్రైవేట్ వ్యాపారం యొక్క కొన్ని ప్రధాన లక్ష్యాలు లాభం గరిష్టీకరణ, వ్యాపార ఉత్పత్తి మరియు బ్రాండ్ విస్తరణ.

ప్రైవేట్‌రంగంలో లాభం సభ్యుల మధ్య పంపిణీ చేయబడుతుంది. లేదా తిరిగి పెట్టుబడి పెట్టబడుతుంది.

వాటాదారులకు వారి పెట్టుబడిపై అధిక రాబడి అవసరం. ప్రభుత్వ చట్టాల ప్రకారం వ్యాపారం చట్టానికి కట్టుబడి ఉండాలి. మరియు పన్ను చెల్లించాలి. కొన్ని పరిశ్రమలను మినహాయించి, అనేక దేశాలలో చాలా ఆర్థిక వ్యవస్థలను ప్రైవేట్ రంగ సంస్థలు మరియు సంస్థలు ఆదిపత్యం చెలాయిస్తున్నాయి.

ప్రైవేట్ రంగం అనునది వ్యక్తులు మరియు వ్యాపారాల ద్వారా లాభాపేక్షతో నడిచే ఆర్థికవ్యవస్థ యొక్క భాగాన్ని సూచిస్తుంది. మరియు ప్రభుత్వ అధికార పరిధిలో ఉండదు. కాబట్టి ప్రభుత్వ యాజమాన్యంలో లేని నిర్వహించబడని అన్ని లాభాపేక్ష కలిగిన సంస్థలు ఇందులో ఉంటాయి.

**19.1 పరిచయం**:

ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగం ఇతర విషయాలతో పాటు మౌలిక సదుపాయాలు, ప్రజారవాణా, ప్రభుత్వ విద్య, ఆరోగ్య సంరక్షణ, రక్షణ మొదలైన సేవలను అందించే ఆర్థిక వ్యవస్థలో భాగం. ప్రభుత్వాలు, అలాగే ప్రభుత్వ సంస్థలు, వస్తువులు లేదా సేవలను సరఫరా చేసే ఇతర ప్రభుత్వంచే నిర్వహించబడే ప్రయోజిత ఏజెన్సీలు,కార్పొరేషన్లు మరియు ఇతర సంస్థలు ప్రభుత్వరంగాన్ని తయారు చేస్తాయి. ప్రభుత్వరంగం కేవలం ప్రధాన ప్రభుత్వాన్ని మాత్రమే కలిగి ఉంటుంది. లాభాపేక్షలేని ప్రైవేట్ రంగాలతో కలుస్తుంది.

స్థూలంగా, భారతదేశంలోని ప్రభుత్వరంగానికి భారీ మరియు ప్రాథమిక పరిశ్రమలు, ఆర్థిక మరియు సామాజిక ఆర్థిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం లాంటి బాధ్యతలు అప్పగించబడినాయి, అయితే వినియోగ వస్తువుల పరిశ్రమలను అభివృద్ధి చేసే పనిని ప్రైవేట్ రంగానికి అప్పగించారు. రైల్వేలు, పౌర విమానయానం, విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ, బ్యాంకులు, బీమా మరియు ఇతర ఆర్థిక సంస్థలు ప్రభుత్వరంగంలో రిజర్వ్ చేసినప్పటికీ, ప్రైవేట్ రంగానికి మొత్తం వ్యవసాయ మరియు అనుబంధ కార్యకలాపాలు, తోటల పెంపకం, మైనింగ్, అంతర్గత వాణిజ్యం, హోల్‌సేల్ మరియు రిటైల్, విదేశీ వాణిజ్యం మరియు రోడ్డు సరుకు రవాణా మొదలగున్నవి. ప్రస్తుతం, ప్రైవేట్ రంగం యొక్క వ్యవస్థీకృత ప్రాంతాలు ఎక్కువగా కార్పొరేట్ పారిశ్రామిక రంగంచే నియంత్రించబడుతున్నాయి. అసంఘటిత వ్యవసాయ మరియు కుటీర పారిశ్రామిక రంగం గృహరంగం ప్రైవేట్ వ్యక్తులచే నియంత్రించబడుతుంది.

ఆర్థికాభివృద్ధి ప్రారంభ దశలో, ప్రభుత్వరంగం పెట్టుబడులు ఆర్థికాభివృద్ధి వేగంగా వేగవంతం చేయడంతో పాటు ప్రాథమిక మరియు భారీ పరిశ్రమలు మరియు మౌలిక రంగాల అభివృద్ధికి ప్రైవేట్ రంగానికి అవసరమైన మద్దతును అందించడానికి చాలా అవసరం. ప్రైవేట్ రంగం పెట్టుబడి శీఘ్ర దిగుబడిని ఇచ్చే ప్రాజెక్టులు మరియు అధిక లాభాదాయక ప్రాంతాలపై చాలా ఆసక్తిని కలిగి ఉంటుంది. కాబట్టి దీర్ఘఫలన కాలం మరియు తక్కువ లాభం వచ్చే ప్రాజెక్టులలో పెట్టుబడి ఎక్కువగా ప్రభుత్వ రంగానికి కేటాయించబడుతుంది. 1991వ సంవత్సరంలో భారతదేశంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వరంగంలో పెరుగుతున్న ఖాయిలా మరియు నూతన ఆర్థిక సరళీకరణ విధానం ప్రవేశపెట్టిన తరువాత, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలకు సంబంధించిన విధానం తారుమారైనది.

1991 నూతన విధానంలో ప్రభుత్వరంగ సంస్థల భారాన్ని తగ్గించడం లేదా తక్కువ రాబడిని చూపడం లేదా సంవత్సరాల తరబడి నష్టాలను ఎదుర్కొవడం లాంటి వాటిని తగ్గించుటకు ఏర్పాటు చేశారు. 1956వ సంవత్సరంలో ప్రారంభించబడిన రెండవ పారిశ్రామిక విధానంలో రిజర్వు చేసిన 17 పరిశ్రమలకు వ్యతిరేకంగా ప్రస్తుతం నూతన పారిశ్రామిక విధానం ప్రభుత్వరంగంలోకి పరిశ్రమల జాబితాను '8'కి తగ్గించింది. ప్రభుత్వ రంగానికి రిజర్వ్ చేయబడిన పరిశ్రమల జాబితా నుండి తొలగించబడిన పరిశ్రమలు మరియు ప్రైవేట్ రంగ సంస్థల భాగస్వామ్యం కోసం ప్రారంభించబడిన పరిశ్రమలలో ఇనుము మరియు ఉక్కు, ఓడల నిర్మాణం, భారీయంత్రాల పరిశ్రమలు, టెలి కమ్యూనికేషన్ మరియు ఈ విధంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న ఆర్థిక సరళీకరణతో, ప్రైవేట్‌రంగ సంస్థల భాగస్వామ్యం కోసం ఇప్పుడు మరికొన్ని ప్రాంతాలను ప్రారంభించారు. దీని ప్రకారం, దేశీయ మరియు విదేశీ ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యం ద్వారా ప్రైవేట్ రంగంలో పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఈవిధంగా ఇటివలి కాలంలో, భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో పెరుగుతున్న పాత్ర మరియు బాధ్యతలతో ప్రైవేట్ రంగానికి కేటాయించబడినది.

## 19.2 ప్రైవేట్‌రంగం అనగానేమి?

పట్టణ మరియు ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రైవేట్‌రంగం కీలకం. ప్రైవేట్‌రంగం దేశ ఆదాయానిక దోహదపడుతుంది మరియు ఉపాధికి ప్రధాన వనరుగా కూడా పనిచేస్తుంది. ప్రైవేట్‌రంగం అనగా? ఇవి లాభాలను ఆర్జించడటమే కాకుండా ప్రధాన లక్ష్యంగా ఉన్న సంస్థలు మరియు వ్యక్తుల నియంత్రణలో ఉన్న ఆర్థిక వ్యవస్థ యొక్క విభాగం. వ్యక్తులు మరియు సంస్థలు ప్రైవేట్ రంగ సంస్థను కలిగి ఉంటాయి. ప్రభుత్వ సంస్థను ప్రారంభించినపుడు ప్రైవేట్‌రంగ సంస్థ ఉనికిలోకి వస్తుంది. ప్రైవేట్‌రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలకు ప్రభుత్వ యజమాన్యం ఉండదు, అయితే వారు ప్రైవేట్ - పబ్లిక్ భాగస్వామ్యం (PPP) చేయవచ్చు. సంస్థలు అందించే ఉత్పత్తులు మరియు సేవలు ప్రభుత్వానికి చెల్లించే పన్నుల కారణంగా జాతీయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఈ రంగం ముఖ్యమైనది. సాధారణంగా, ప్రైవేట్‌రంగ సంస్థలు సరసమైన మార్కెట్ పరిస్థితులవ సృష్టించడం, ద్వారా ఉత్పత్తులు మరియు సేవల ధరలను స్థిరీకరించవచ్చు. ఈ రంగంలో పనిచేసే కంపెనీలు ఉపాధిని ప్రభావితం చేయగలవు మరియు సమానత్వాన్ని మెరుగుపరుస్తాయి. అదేవిధంగా పట్టణ ప్రాంతాల స్థిరత్వాన్ని నియంత్రించగలవు. దేశం యొక్క అభివృద్ధిని మరియు ఆర్థికాభివృద్ధిని ప్రోత్సాహించడంలో ప్రైవేట్‌రంగం పాత్రను అతిగా చెప్పలేము. ఉపాధిని సృష్టించడంలో, నిధులను అందించడంలో మరియు ఆవిష్కరణలను చేయుటలో ప్రైవేట్ సంస్థలు ప్రధాన ఎజెంట్లు మరియు వృద్ధికి అవసరమైన అన్ని సాధనాలు. ప్రైవేట్‌రంగం, ప్రత్యేకించి, వ్యవస్థాపక రిస్కలను ఎదుర్కొంటుంది, ఇది పెట్టుబడులను సంపద సృష్టి మరియ ఆదాయ పంపిణికి సృష్టి మరియు ఆదాయ ఉత్పత్తికి ఏవిధంగా అనువదిస్తుంది

అనే దానికి ప్రధానమైనది. ముఖ్యంగా వేగంగా మారుతున్న ప్రపంచ ప్రకృతి దృశ్యలలో పెరుగుతున్న అనిశ్చితులు ఆర్థిక వృద్ధి ఆందోళనలను కల్గిస్తాయి. ఇవి ముఖ్యంగా, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉపయోగం. గతంలో భారతదేశం గ్లోబ్‌లో అస్థిరత నైపద్యం భారత ఆర్థిక సంఖ్య 2018వ సంవత్సరంలో 6.8% రేటులో 7.2% చొప్పున వృద్ధి చేయబడుతుందని 2019 మరియు 2020వ సంవత్సరంలో వరుసగా 7% మరియు 7.2% చొప్పున వృత్తి చేయబడుతుందని అంచనా వేయబడినది.

**19.3 ప్రైవేట్‌రంగం యొక్క రకాలు :**

ప్రైవేట్‌రంగ పరిశ్రమలను మూడు రకాలుగా వర్గీకరిచబడును. ఉద్యోగుల సంఖ్య, నిధుల మూలం, వ్యాపార స్థాయి మరియు ప్రభుత్వ నిబంధనలపై ఆధారపడి ప్రతి నిర్మాణం దాని ప్రయోజనాలు మరియు చట్టబద్ధతను కలిగి ఉంటుంది.

**19.3.1 ఏకైక యాజమాన్యం :**

ఒక వ్యక్తి స్వంతంగా చేసుకున్న, విలీనం చేయబడిన మరియు కొనసాగించబడే వ్యాపారం. వ్యాపారాన్ని నిర్వహించడానికి యజమాని ఇతరులను నియమించుకోవచ్చు. ఇది వ్యాపార రుణాలపై అపరిమిత భాద్యతను కలిగి ఉంటుంది.

**19.3.2 భాగస్వామ్యాలు :**

భాగస్వామ్యంలో, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు వ్యాపారాన్ని నిర్వహిస్తారు. ఇది కంపెనీ కంటే తక్కువ చట్టపరమైన సమస్యలను కలిగి ఉంటుంది. వ్యాపార రుణాల కోసం భాగస్వాములు అపరిమిత వ్యక్తిగత బాధ్యతకు లోబడి ఉంటారు.

**19.3.3 కంపెనీలు :**

ఇవి సంస్థాగత లక్ష్యాలను నెరవేర్చడానికి సృష్టించబడినది. ఒక కంపెనీ తరచుగా రుణ ఈక్విటి ద్వారా నిధులు సమకూరుస్తుంది. ఇది ప్రత్యేక చట్టపరమైన గుర్తింపును కలిగి ఉంటుంది మరియు నిర్ధిష్ట హక్కులను కలిగి ఉ ంటుంది. కంపెనీ యొక్క యజమానులను వాటాదారులు అంటారు. ఈ వ్యక్తులు మూలధనాన్ని పెట్టుబడి పెడతారు. వ్యాపార సంబంధిత విషయాల కోసం ప్రధాన నిర్ణయాధికారులు. ఉద్యోగులు సాధారణంగా డైరెక్టర్ల బోర్డు క్రింద పనిచేస్తారు. ప్రైవేట్‌రంగం అభివృద్ధికి సహాయపడే వార్షిక సాధారణ సమావేశంలో వాటాదారులు తీసుకున్న నిర్ణయాల ఆధారంగా కంపెనీ వ్యాపారాన్ని నిర్వహించడం డైరెక్టర్ల బాధ్యత.

**19.4 భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క పాత్ర :**

ప్రపంచంలోని వివిధ పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలలో మరియు జపాన్‌లో ప్రైవేట్‌రంగం వారి ఆర్థిక అభివృద్ధికి బాధ్యతాయుతమైన పాత్రను పోషించింది, అయితే సోషలిస్ట్ దేశాలలో, ప్రభుత్వ రంగం వారి పారిశ్రామికాభివృద్ధికి ఆదిపత్య పాత్ర పోషించింది. కానీ భారతదేశం, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అయినందున, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో వారి పాత్ర కోసం ప్రభుత్వ రంగం మరియు ప్రైవేట్ రంగం రెండింటినీ న్యాయపరంగా మిళితం చేసిన మధ్య మార్గాన్ని అవలంభించింది. ప్రభుత్వం మొదటి నుండి పరిశ్రమలు, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు మరియు వాణిజ్య రంగాలలో కొన్ని నిర్ధిష్ట రంగాలను ప్రైవేట్ రంగానికి కేటాయించింది. దీని ప్రకారం, 1948, 1956 మరియు 1991 పారిశ్రామిక విధాన తీర్మానాలు దేశ అభివృద్ధి కార్యకలాపాల నిర్వహణలో ప్రైవేట్ రంగానికి నిర్ధిష్ట పాత్రను కేటాయించాయి. ముఖ్యంగా ప్రైవేట్ రంగం నూతన ఉత్పత్తులు, నూతన రకాలు, నూతన ప్రక్రియలు, నూతన డిజైన్లు మొదలైన

వాటిని పరిచయం చేయడంలో డైనమిక్ పాత్ర పోషిస్తుది తద్వారా మొత్తం ఉత్పత్తి ప్రక్రియను నవీకరిస్తుంది.భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క పాత్రను ఈక్రింది విధంగా వివరించవచ్చును అవి:

**19.4.1 ప్రైవేట్‌రంగం మరియు పారిశ్రామికాభివృద్ధి :**

స్వాతంత్ర్యానికి ముందు కాలంలో ప్రైవేట్‌రంగం భారత ఆర్థిక వ్యవస్థలో బాధ్యతయుతమైన పాత్ర పోషిస్తుంది. ప్రైవేట్ రంగంలో పత్తి, మరియు జనపనార వస్త్రాలు, పంచదార, కాగితం, తినదగిన నూనే, టీ మొదలైన వాటని ఏర్పాటు చేసి విస్తరించింది. స్వాతంత్ర్యం తరువాత, జాతీయ ప్రభుత్వం పారిశ్రామికీకరణపై తగినంత ఒత్తిడిని ఇచ్చింది. మెషిన్ టూల్స్, కెమికల్స్, పెయింట్స్, ప్లాస్టిక్, ఫెర్రన్ మరియు నాన్ ఫెర్రన్ మెటల్స్, ఆటోమెబైల్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రికల్ వస్తువులు మొదలైన విస్తృత శ్రేణి వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమలపై పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేట్ రంగం కూడా తీవ్రంగా ప్రయత్నిస్తుంది. ఈ విధంగా, ప్రైవేట్‌రంగం వినియోగ వస్తువుల పరిశ్రమను అభివృద్ధి చేసింది, మన్నికైన మరియు మన్నికలేని రెండింటీని ఉత్పత్తి చేస్తుంది. అదేవిధంగా వివిధ రకాల వినియోగ వస్తువుల ఉత్పత్తిలో స్వయం సంవృద్ధి సాధిస్తుంది.

**19.4.2 ప్రైవేట్‌రంగం మరియు వ్యవసాయ రంగం :**

భారతదేశంలో వ్యవసాయం మరియు ఇతర అనుబంధ కార్యకలాపాలైన పశుపోషణ, పాడి పరిశ్రమ, ఫౌల్ట్రీ మొదలగున్నవి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఎందుకంటె ఇవి స్థూల దేశియోత్పత్తిలో 2022వ సంవత్సరం నాటికి 16% దోహదం చేస్తుంది. వ్యవసాయరంగం దేశంలోని మొత్తం శ్రామిక శక్తిలో దాదాపు 67.0% ఉపాధిని కల్పిస్తుంది. ఇంతపెద్ద రంగం పూర్తిగా ప్రైవేట్‌రంగం యాజమాన్యంలో ఉన్నది. అందువలన వ్యవసాయ రంగం ఇతర అనుబంధ కార్యకలాపాలకు సంబంధించి ప్రైవేట్‌రంగం చాలా ఆదిపత్యం చెలాయిస్తుంది. భారతదేశంలో, వ్యవసాయం వాణిజ్య ప్రాతిపదికన నిర్వహించబడును. ఇది గృహరంగంచే నిర్వహించబడుతుంది. ఎందుకంటే ఈ కార్యకలాపాలు చాలా చిన్న మరియు సన్నకారు రైతుల చేతులలో ఉంటుంది. భారతదేశంలో ప్రభుత్వం అవలంబించిన నూతన వ్యవసాయం వ్యూహం ప్రభుత్వ క్రియాశీల మద్ధతుతో ప్రైవేట్‌రంగం ద్వారా అమలు చేయబడుతుంది.

**19.4.3 ప్రైవేట్‌రంగం మరియు వాణిజ్యం :**

భారతదేశంలో హోల్‌సేల్ మరియు రిటైల్ వ్యాపారం రెండు ప్రైవేట్‌రంగం చేతులలో ఉన్నాయి. భారతదేశం లాంటి పెద్ద దేశంలో భారీ జనాభా ఉన్నందున, మొత్తం వ్యాపార కార్యకలాపాలు సాధ్యమైనంత ఉత్తమమైన పద్ధతిలో ప్రైవేట్‌రంగం ద్వారా నిర్వహించబడతాయి. కానీ ఎదైనా నిత్యావసర సరుకుల కొరత ఏర్పడితే, ప్రైవేట్ వ్యాపారవేత్తలు తమ సహజమైన ధోరణిని ఆశ్రయించడం మరియు అటువంటి వస్తువులను నల్లబజారుకు తరలించడం ద్వారా వినియోగదారుల దోపిడికి దారితీస్తుంది. ఈ విధమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రించడానికి, ధర, వస్తువుల తరలింపు మరియు నిల్వ మొదలైన వాటిపై నియంత్రణల రూపంలో ప్రభుత్వం వివిధ నియంత్రణ అయిన ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (FCI) ద్వారా ఆహార ధాన్యాలను సేకరిస్తుంది. వినియోగదారుల ప్రయోజనం కోసం అవసరమైన వస్తువుల వ్యాపారంలో పాల్గొనడానికి ప్రజా పంపిణి వ్యవస్థ PDS) యొక్క భారీ నెట్‌వర్క్‌ను ప్రవేశపెట్టింది. అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి, ప్రైవేట్‌రంగం క్రీయశీల ప్రభుత్వ మద్దతు ద్వారా దాని ప్రచారంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వానికి చెందిన రాష్ట్రట్రేడింగ్ కార్పోరేషన్, మినరల్స్ మరియు మెటల్స్ ట్రేడింగ్ కార్పోరేషన్‌లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి, అయితే భారతదేశం లాంటి దేశంలో, మొత్తం వ్యాపార రంగంపై ప్రైవేట్‌రంగం ఆధిపత్యం చెలాయిస్తుంది.

**19.4.4 ప్రైవేట్‌రంగం మరియు అవస్థాపన సౌకర్యాలు :**

భారతదేశంలో మౌలిక సదుపాయాల రంగానికి ప్రైవేట్‌రంగం కూడా చురుకైన మద్ధతునిస్తుంది. అయినప్పటికి, మౌలిక సదుపాయాల రంగం యొక్క ప్రధాన ప్రాంతాలు ప్రభుత్వరంగం చేతులలోనే ఉన్నది, అయితే ఇప్పటికి ప్రైవేట్‌రంగం దాని కోసం మిగిలిన ప్రాంతాలలో ఏర్పాటు చేస్తుంది. ముఖ్యంగా రోడ్డు రవాణా, జల రవాణా మొదలైన వాటిలో మొదటి నుండి ప్రైవేట్‌రంగం ఆదిపత్య పాత్ర పోషిస్తుంది. కానీ నూతన పారిశ్రామిక విధానం 1991 ప్రవేశపెట్టిన తరువాత, ప్రభుత్వం ప్రైవేట్‌రంగం భాగస్వామ్యం కోసం విద్యుత్ ఉత్పత్తి, విమాన రవాణా మొదలైన కొన్ని రంగాలలో ప్రభావం చూపుతున్నది. దీని ప్రకారం, 1991 నూతన పారిశ్రామిక విధానం తరువాత కాలంలో, ప్రైవేట్‌రంగం విద్యుత్ ఉత్పత్తి, వాయు రవాణా, జాతీయ రహదారులు మరియు వంతెనలను నిర్మించడం, నిర్వహించడం మరియు బదిలీ చేయడం (BOT) ప్రాతిపదికన మొదలైన నూతన రంగాలలో చురుకుగా పాల్గొంటుంది.

**19.4.5 ప్రైవేట్‌రంగం మరియు సేవల రంగం :**

భారతదేశంలో సేవల రంగం దాదాపు పూర్తిగా ప్రైవేట్‌రంగం నియంత్రణలో ఉన్నది. 2022-23వ ఆర్థిక సంవత్సరం స్థూల దేశియోత్పత్తిలో 6.5 శాతాన్ని అందించిన మొత్తం సంఘం మరియు వ్యక్తిగత సేవలు పూర్తిగా ప్రైవేట్‌రంగం ద్వారా నిర్వహించబడుతున్నాయి. మొత్తం వృత్తిపరమైన సేవలు, మరమ్మత్తు సేవలు, దేశియ సేవలు - వినోద సేవలు మొదలగున్నవి దేశవ్యాప్తంగా ప్రైవేట్‌రంగం ద్వారా మాత్రమే అందించబడుతున్నాయి.

**19.4.6 ప్రైవేట్‌రంగం - భారతదేశ ఆర్థిక వ్యవస్థ :**

భారత ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్‌రంగం కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్‌రంగం యొక్క ప్రాముఖ్యత జాతీయాదాయం మరియు ఉపాధిలో ప్రధాన భాగానికి దోహదం చేస్తుందనే వాస్తవం నుండి చూడవచ్చు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి నికర దేశియోత్పత్తిలో ప్రైవేట్ రంగం వాటాను కలిగి ఉన్నది. మరియు మిగిలినది శాతం ప్రభుత్వరంగం ద్వారా అందించబడుతుంది. వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు, చిన్నతరహా పరిశ్రమలు, రిటైల్ వ్యాపారం మొదలైన వాటిలో ప్రైవేట్‌రంగం పాత్ర చాలా ఎక్కువగా ఉన్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రభుత్వరంగ సంస్థలు మరియు ప్రభుత్వ పరిపాలనతో సహా ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న వారు కేవలం 7.0 శాతం మాత్రమే మిగిలినది 93.0 శాతం శ్రామికుల జనాభా ప్రైవేట్‌రంగంలో నిమగ్నమై ఉన్నారు. ఈ విధంగా, ప్రభుత్వ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టి, దాదాపు 70 సంవత్సరాలకు పైగా ప్రణాళికలను అమలు చేసినప్పటికి, భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికి ప్రైవేట్‌రంగంపై ఆధారపడి ఉన్నది.

**19.4.7 ప్రైవేట్‌రంగం మరియు చిన్నతరహ మరియు కుటీర పరిశ్రమలు :**

భారతదేశంలో చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలు దేశీ పారిశ్రామిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. చిన్నతరహ మరియు కుటీర పరిశ్రమలు మొత్తం ప్రైవేట్‌రంగం యాజమాన్యంలో ఉన్నది. ఈ పరిశ్రమలు ఎక్కువగా శ్రమతో కూడుకున్నవి కాబట్టి, అవి స్థానిక ఉపాధి అవకాశాలను తగిన విధంగా ఉపయోగించుకోగలవు. ఈ పరిశ్రమల ప్రాముఖ్యత మరియు వివిధ సమస్యలను పరిగణలోకి తీసుకొని, చిన్న తరహ పరిశ్రమలు ప్రోత్సాహం మరియు అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నది. ఈ చర్యలలో నగదు మరియు నగదేతర చర్యలు ఉంటాయి. అదే విధంగా భారతదేశంలో, చిన్నతరహ పరిశ్రమల రంగం విస్తరణకు విస్తరమైన సంభావ్యత ఉన్నది. చిన్నతరహ పరిశ్రమల రంగాన్ని ప్రోత్సాహించడం మరియు అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలకు 1991 నూతన పారిశ్రామిక విధానం ప్రాధాన్యత ఇచ్చింది. చిన్నతరహా పరిశ్రమల యొక్క అతి ముఖ్యమైన విశిష్టత ఏమిటంటే, దేశంలోని చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమల యూనిట్లు, వివిధ రకాల ఉత్పత్తులను ఉత్పత్తి

చేయడం ప్రైవేట్‌రంగం యొక్క నియంత్రణ మరియు నిర్వహణలో కొనసాగుతున్నాయి. ప్రైవేట్‌రంగం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, ఈ రంగాన్ని ప్రోత్సాహించడం మరియు అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం అనేక సహాయక చర్యలను చేపడుతుంది. అయితే చిన్నతరహ పరిశ్రమల రంగం ఎక్కువగా లాభాపేక్షతో మార్గ నిర్దేశ్యం చేయబడుతుంది. జాతీయ మరియు సామాజిక లక్ష్యాల గురించి పెద్దగా పట్టించుకోనందున ప్రభుత్వం ప్రైవేట్‌రంగ నియంత్రణ మరియు నిబంధనల కోసం వివిధ శాసనపరమైన చర్యలను రూపొందిచింది. కానీ ప్రైవేటురంగంపై విధించిన అధిక నియంత్రణ మరియు నిబంధనలు ఆర్థిక వ్యవస్థ యొక్క నెమ్మదిగా వృద్ధిరేటుకు దారితీసే వారి అభివృద్ధి మార్గంలో చాలా అడ్డంకులు ఏర్పడతాయి. ఈ సమస్యలను గ్రహించిన ప్రభుత్వం 1991 నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించడం ద్వారా ప్రైవేట్‌రంగం యొక్క నియంతర వృద్ధి కోసం ఆర్థిక సరళీకరణ విధానాన్నిప్రవేశపెట్టింది.

**19.5 భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క పరిమితులు :**

భారతదేశంలో ఆర్థికాభివృద్ధిలో ప్రైవేట్‌రంగం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రైవేట్‌రంగం గత 75 సంవత్సరాలలో దాని సామర్థ్యాన్ని మరియు ఆధిపత్యాన్ని నిరూపించుకున్నది. ఆర్థికాభివృద్ధి పథంలో భారీమైలురాయిని సాధించినప్పటికీ, ప్రైవేట్‌రంగం దాని స్వంత బలహీనతలను వ్యక్తపరుస్తుంది. ప్రైవేట్‌రంగం ఎక్కువగా యజమానుల కోసం లాభాన్ని పెంచే ఉద్దేశ్యంతో మార్గనిర్దేశం చేయబడుతుంది. జాతీయ లక్ష్యాలను మరియు ప్రాధాన్యతలను తక్కువ పరిగణనలోకి తీసుకుంటుంది, కనుక ఇది వినియోగదారుల మరియు దేశం యొక్క ప్రయోజనులకు వ్యతిరేకంగా వెళ్ళే కొన్ని అవాంఛనీయ చర్యలను అవలంభించవచ్చు. భారీస్థాయి యూనిట్లు అవలంబించే అవాంఛనీయ చర్యలు కొన్ని పర్యాయాలు మధ్యస్థ మరియు చిన్న తరహా పారిశ్రామిక యూనిట్ల వృద్ధి ప్రక్రియను అడ్డుకుంటాయి. అంతేకాకుండా, దేశంలోని ప్రముఖ పారిశ్రామిక మరియు వ్యాపార సంస్థలు గుత్తాధిపత్యంగా మారే ధోరని కలిగి ఉన్నాయి. ఇది సంపద మరియు ఆర్థిక శక్తి కొద్దిమంది చేతులలో కేంద్రీకృతమై ఉంటుంది. ప్రైవేట్‌రంగ యూనిట్లు, పెద్ద, మధ్యస్థ మరియు చిన్నవి ఇవి తరచుగా పారిశ్రామిక వివాదాలకు మరియు దీర్ఘకాలిక పారిశ్రామిక అనారోగ్యానికి గురవుతున్నాయి.

**19.6 ప్రైవేట్‌రంగం యొక్క బలహీనతలు :**

భారతదేశంలో ప్రైవేట్‌రంగం ఎదుర్కొంటున్న ప్రధానమైన బలహీనతలను ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**19.6.1 తక్కువ ప్రాధాన్యత గల పరిశ్రమలపై ఎక్కువ ప్రాధాన్యత :**

భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క మొదటి ముఖ్యమైన పరిమితి ఏమిటంటే, గత నాలుగు దశాబ్ధాలలో టెలివిజన్ మరియు ఇతర ఎలక్ట్రానిక్స్, మానవ నిర్మిత ఫైబర్‌ల లాంటి తక్కువ ప్రాధాన్యత కలిగిన వినియోగ వస్తువుల పరిశ్రమల అభివృద్ధి మరియు విస్తరణపై ఎక్కువ పెట్టుబడి పెట్టినది. ముఖ్యంగా రిఫ్రిజిరేటర్లు, ఆటోమొబైల్స్, సుగంధ ద్రవ్యాలు, సౌందర్య సాధనాలు మరియు శీతలికరణ యంత్రాలు మొదలగున్నవి. ఈ విధమైన పారిశ్రామిక ధోరణి దేశంలోని కొరత ఆర్థిక వనరులను కొన్ని అవాంఛనీయ మార్గాలలోకి మళ్లించి, అవాంఛనీయ వ్యర్థాలకు దారితీసింది, ఉన్నత వర్గాల వినియోగ విధానం పెరుగుదల మరియు అంతర్జాతీయ ప్రదర్శన ప్రభావం. ఈ విధంగా, ఆర్థిక వ్యవస్థ యొక్క దీర్ఘకాలిక అవసరాలు ఉద్దేశపూర్వకంగా విస్మరించబడుతున్నాయి మరియు అవసరమైన రంగాల అవసరమైన అభివృద్ధికి ఆటంకం కలిగింది.

**19.6.2. గుత్తాధిపత్యం యొక్క ఆవిర్భావం మరియు ఆర్థిక ఏకాగ్రత :**

1951వ సంవత్సరంలో దేశంలోని ఆర్థిక ప్రణాళికతో పాటు అభివృద్ధి ప్రక్రియను ప్రవేశపెట్టినప్పటి నుండి

ఇప్పటికే ఉన్న కొన్ని పారిశ్రామిక మరియు వ్యాపార సంస్థలు ప్రభుత్వం అందించిన అన్ని సౌకర్యాలను పొందేందుకు మరియు కొన్ని పరిశ్రమలపై దాని నియంత్రణను పొందేందుకు క్రమంగా గుత్తాధిపత్యంగా మారాయి. అన్యాయమైన మరియు నిర్భంద వాణిజ్య పద్ధతులను అవలంబించడం ద్వారా, వారు తమ ప్రత్యర్థులను సజావుగా తొలగించారు. ఈవిధంగా ప్రైవేట్‌రంగం భారీ మొత్తంలో సంపద మరియు ఆర్ధికశక్తి పై నియంత్రణ సాధించాయి. ఈవిధంగా టాటా, బిర్లా, రిలయన్స్ మరియు అదానీలు అగ్రస్థానంలో ఉన్న పారిశ్రామిక సంస్థలు మరియు దేశంలోని అగ్రశ్రేణి ఆర్థిక నాయకులుగా ఉద్భవించారు. వీరు దేశ ఆర్థిక వాటాను వారి స్వంత ప్రయోజనాలకు అనుగుణంగా నియంత్రిస్తాయి. మహాలనోబిస్ కమిటి మరియు గుత్తాధిపత్య విచారణ కమిషన్ చేసిన అధ్యయనం ప్రకారం, దేశంలోని ప్రణాళిక ప్రక్రియ అలాంటి ధోరణిని తగ్గించడానికి బదులుగా గుత్తాధిపత్యాన్ని మరియు ఆర్థిక ఏకాగ్రతను పెంచిందని కనుగొనబడినది.

**19.6.3 నల్లధనం కేంద్రికరణ :**

ఆర్థికంగా ఏకాగ్రత పెరగడంతో పాటు వ్యక్తి గతంగా ఏకాగ్రత పెరగడంతోపాటు వ్యక్తిగతంగా పన్నులు ఎగవేసే ధోరణి పెరగడం వలన ప్రైవేట్‌రంగం చేతులలో భారీగా నల్లధనం కేంద్రీకలతమైనది. ఈవిధంగా నల్లధనం పోగుపడటం మరియు అలాంటి ధోరళిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవడం వలన నిజమైన వనరులు అవాంఛనీయ మార్గాలలో భారీగా పెరిగింది. ఇవి గణనీయమైన వృధా అర్థిక కుంభకోణం మరియు రాజకీయ అవకతవకలకు దారితీసింది.

**19.6.4 పారిశ్రామిక వివాదాలు :**

భారతదేశంలో ప్రైవేట్‌రంగం పేలవమైన పారిశ్రామిక సంబంధాలతో బాధపడుతున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దేశంలో అధిక సంఖ్యలో పెద్దఎత్తున సమ్మెలు మరియు లాకౌట్లను ఎదుర్కొన్నది. దీని ద్వారా విలువైన మానవ పని దినాలను అలాగే ఉత్పత్తిని కొల్పోయింది. దేశంలోని ప్రైవేట్ రంగంలో పారిశ్రామిక వివాదాలు ఎక్కువగా వేతనాలు మరియు అలవెన్సులు, బోనస్, పనిగంటలు, శలవులు, కార్మికుల భాదితులు, కార్మిక సంఘాల గుర్తింపు మొదలైన సమస్యల వలన ఉత్పన్న మవుతాయి. అంతేకాకుండా, పారిశ్రామిక వివాదాల సంభవం చాలా ఎక్కువగా ఉంటుంది.

**19.6.5 పారిశ్రామిక ఖాయిలా :**

భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క మరోక ముఖ్యమైన పరిమితి పారిశ్రామిక మరియు వ్యాపార కార్యకలాపాల యొక్క వివిధ మార్గాలలో పెరుగుతున్న పారిశ్రామిక అనారోగ్యం, భారతదేశంలో ఇంజనీరింగ్ పరిశ్రమ, పత్తి మరియు జనపనార వస్త్ర పరిశ్రమలకు పారిశ్రామిక అనారోగ్యం చాలా సాధారణం. కానీ ఇటివలీ కాలంలో, ఉత్పత్తి స్థాయితో సంబంధం లేకుండా అన్ని రకాల పరిశ్రమలలో ఖాయిలా సమస్య క్రమంగా పెరుగుతుంది. అసమర్ధమైన మరియు అవినీతి నిర్వహణ, సరైన మార్కెటింగ్ వ్యూహం లేకపోవడం, పేలవమైన శ్రామిక సంబంధాలు మరియు లోపభూయిష్ట ప్రభుత్వ విధానం లాంటివి దేశంలో పెరుగుతున్న పారిశ్రామిక ఖాయిలా అధికంగా కారణమైన అంశాలు. ముఖ్యంగా ప్రైవేట్‌రంగం యొక్క ప్రాథమిక పరిమితి ఏమిటంటే, ప్రభుత్వం దేశం యొక్క ఆర్థిక అభివృద్ధి రంగంలో ద్వితీయ స్థానంలో ఉంటుంది.

**19.7 ప్రైవేట్‌రంగం యొక్క సమస్యలు :**

భారతదేశం లాంటి మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో, దేశం ఆర్థికాభివృద్ధి రంగంలో ప్రైవేట్ రంగానికి గణనీయమైన పాత్రను కేటాయించారు. ప్రైవేట్‌రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అనేక సహాయక చర్యలు తీసుకున్నప్పటికీ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ నియంత్రణ చర్యలు ప్రైవేట్‌రంగాన్ని దాని ఉత్పాదక కార్యకలాపాలను వైవిధ్య పరచడానికి

పరిమితం చేసింది మరియు దాని అభివృద్ధి ప్రక్రియలకు ఆటకం కలిగించింది. ప్రైవేట్‌రంగం ఎదుర్కొనే ముఖ్యమైన సమస్యలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

**19.7.1 సుధీర్ఘ ప్రక్రియ మరియు జాప్యాలు :**

ప్రైవేట్‌రంగంపై ప్రభుత్వం విధించిన చాలా రెగ్యులేటరీ చర్యల ఫలితంగా సుదీర్ఘ ప్రక్రియ మరియు నూతన పారిశ్రామిక ప్రాజెక్టుకు తుది అనుమతి పొందడంలో జాప్యం జరుగుతుంది. ప్రభుత్వస్థాయిలో నిర్ణయాత్మక వ్యవస్థ చాలా పేలవంగా ఉంటుంది. సాధారణంగా పెద్ద పెట్టుబడి ప్రాజెక్టు దాని ఫలనకాలం పూర్తి చేయడానికి 7 నుండి 8 సంవత్సరాలు పడుతుంది. ప్రభుత్వ అధికారులలో నిర్ణయాధికారం యొక్క ఫలితం చాలా పేలవంగా ఉంటుంది. సాధారణ నిర్ణయాలు కూడా ఉన్నత స్థాయికి తిరిగి వెళ్లడం వలన నివారించదగిన విధానపరమైన జాప్యాలు, భారీ వ్యయాలు పెరగడం, పెరుగుతున్న వడ్డీభారం మరియు చముురు వినియోగదారులపై అధిక భారం.

**19.7.2 అనవసరమైన నియంత్రణ :**

మొదటి నుండి దేశంలోని ప్రైవేట్‌రంగం నుండి, దేశంలోని ప్రైవేట్‌రంగం అనవసరమైన ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉంటుంది. కొన్ని వస్తువులపై ప్రభుత్వం విధించిన ధరల నియంత్రణలు ఉత్పత్తిని పెంచడానికి నిరాకరణకు దారితీశాయి. ప్రత్యర్థి ఉత్పత్తి దారుల మధ్య పోటీ ఉత్పత్తి స్థావరాన్ని విస్తరింపచేస్తుంది. తద్వారా ధరలను స్వయం చాలకంగా తగ్గించవచ్చు. కానీ భారతదేశంలో కొరత, ధరల నియంత్రణలు, ద్వంద్వ ధరల విధానం లాంటి పరిస్థితులలో అలాంటి వస్తువుల బ్లాక్ మార్కెటింగ్ మరియు హోర్డింగ్ ఏర్పడుతుంది. అంతేకాకుండా, సామర్థ్య నియంత్రణగా సామర్థ్యం యొక్క లైసెన్సింగ్ వ్యవస్థ గుత్తాధిపత్య ధోరణులను నిరోధించడానికి బదులుగా పెట్టుబడిదారులపై అవాంఛనీయ ప్రభావాలను దారితీసింది. అదేవిధంగా 1980వ సంవత్సరం నుండి మాత్రమే అదనపు సామర్థ్యం వినియోగంపై మరియు నూతన సామార్థ్యాల సృష్టిపై అనవసర నియంత్రణలు రద్దు చేయబడినాయి లేదా సరళీకరించడినాయి.

**19.7.3 అల్ప వైవిధ్యం :**

భారతదేశంలో ప్రభుత్వ రంగానికి కేటాయించబడిన ప్రాథమిక, భారీ మరియు మౌలిక సదుపాయల రంగాలలో పాల్గొనడానికి ప్రభుత్వం అనుమతించకపోవడంతో ప్రైవేట్‌రంగం సరిపోని వైవిధ్యతతో భాదపడుతుంది. 1991 నూతన పారిశ్రామిక విధాన తీర్మానం కాలంలో మాత్రమే ప్రైవేట్‌రంగం భాగస్వామ్యం వృద్ధి చెందినది.

**19.7.4 చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు రిజర్వేషన్ :**

అభివృద్ధి ప్రారంభ దశ నుండి, ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమల రంగానికి ప్రత్యేకంగా కొన్ని ఉత్పత్తులను రిజర్వేషన్ రూపంలో కేటాయిస్తుంది, తద్వారా భారీ పరిశ్రమల అన్యాయమైన పోటి నుండి కాపాడుతుంది. అదేవిధంగా ఎక్సైజ్ మినహాయింపు లేదా తక్కువ విధింపు ఉంటుంది. చిన్నతరహా పరిశ్రమల రంగం సరైన అభివృద్ధి కోసం, వారి ఉత్పత్తి సాంకేతికతలను ఆధునీకరించడం, సరైన ఉత్పత్తి మరియు డిజైన్ల నవీకరణకు తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

**19.7.5 ఆర్థిక మరియు నగదు సమస్యలు :**

ప్రైవేట్‌రంగంలోని పెద్ద ఎత్తున పారిశ్రామిక కార్పొరేట్ యూనిట్లు తమ ఈక్విటీలు లేదా డిబెంచర్ల విక్రయం ద్వారా బ్యాంకులు, అభివృద్ధి, ఆర్థిక సంస్థల మరియు మార్కెట్ నుండి తమ నిధులను సమీకరించినప్పటికీ, చిన్న తరహా పరిశ్రమలు వాటి విస్తరణ కోసం నిధులను సేకరించడంలో తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నాయి.

**19.7.6 లాభ నిష్పత్తిలో సమస్యలు :**

ప్రైవేట్‌రంగ సంస్థల యొక్క మరొక ముఖ్యమైన సమస్య దాని నికర లాభ నిష్పత్తిలో తగ్గుదల ధోరణి. దీని ప్రకారం ఈమొత్తం భారతదేశ ప్రైవేట్‌రంగ సంస్థల నికర లాభం మరియు టర్నోవర్ నిష్పత్తి 1994-95 ఆర్ధికసంవత్సరంలో 6.1 వాతం నుండి 1996-97 ఆర్ధిక సంవత్సరంలో 3.2 శాతానికి అదేవిధంగా 1997-98వ ఆర్ధిక సంవత్సరంలో 2.3 శాతానికి తగ్గింది. 2022-23వ ఆర్ధిక సంవత్సరం ప్రైవేట్ రంగం యొక్క టర్నోవర్ శాతం వరకు ఉన్నది.

**19.8 భారతదేశంలో ప్రైవేట్ రంగం అవకాశాలపై సమీక్షా :**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రభుత్వం దేశంలోని పారిశ్రామిక కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రైవేట్‌రంగానికి ద్వితీయ పాత్రను కేటాయించింది. ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలం నుండి ప్రభుత్వం మొత్తం ప్రణాళికాబద్ధమైన పెట్టుబడిలో 47.0 శాతం ప్రైవేట్ రంగానికి కేటాయించబడినది తద్వారా ప్రైవేట్‌రంగానికి చాలా బాధ్యతను అప్పగించడం ప్రారంభమైనది. అదేవిధంగా, ప్రైవేట్‌రంగం కూడా తన పరిస్థితిని మెరుగుపరుచుకున్నది మరియు మూలధన మార్కెట్ నుండి అధికమొత్తంలో నిధులను సేకరించడం ద్వారా మరియు కొన్ని ఇతర దేశాలలో అనేక మిశ్రమ వెంచర్లను ఏర్పాటు చేయడం ద్వారా అధిక వృద్ధి రేటును నమోదు చేసింది. అయినప్పటికి, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే భారతదేశంలోని ప్రైవేట్‌రంగం షెడ్యుల్ కంటే దాదాపు 20 సంవత్సరాలు వెనుకబడి ఉన్నది.

ప్రైవేట్‌రంగం పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసుకున్నది. ఈ చర్యలలో అధిక సంఖ్యలో పరిశ్రమలను స్వయం ఆదారిత యునిట్లకు ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అందించడం, ఎగుమతి వస్తువులను ఉత్పత్తి చేసే పారిశ్రామిక యూనిట్లపై MRTP చట్టం పరిమితుల నుండి మినహాయింపు "జీరో పరిశ్రమ"ల జిల్లాలలో ఉన్న పారిశ్రామిక యూనిట్లకు సులభంగా లైసెన్సులు మంజూరు చేయడం. ముఖ్యంగా లైసెన్సింగ్ విధానాలు, దిగుమతి మరియు దరల విదానాల సరళీకరణ మొదలగున్నవి. ఆరవ పంచవర్ష ప్రణాళికలో ప్రవేశపెట్టబడిన ఈ చర్యలన్నీ ఏడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో మరింత సరళీకరించడినాయి.

అంతేకాకుండా, ప్రభుత్వం 1991వ సంవత్సరంలో ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం ప్రకటించింది. ఇది ప్రైవేట్‌రంగాన్ని గణనీయంగా సరళీకరించింది. 18 పరిశ్రమల చిన్న జాబితా మినహా అన్ని పారిశ్రామిక సంస్థలకు పారిశ్రామిక లైసెన్సింగ్ వ్యవస్థను రద్దు, చేయడం మరియు గతంలో రిజర్వు చేయబడిన "17" పరిశ్రమల జాబితాను '8'కి తగ్గించడం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తూ ఈ నూతన విధానం తీసుకొచ్చిన ప్రధాన మార్పులు. అధిక లాభాలను ఆర్జించే ప్రభుత్వరంగ సంస్థల యూనిట్ల (PSU)లలో, MRTP కంపెనీల పెట్టుబడి నిర్ణయాల ముందస్తు పరిశీలన వ్యవస్థను రద్దు చేయడం, (MRTP) చట్టం, కంపెనీల ఆస్తుల పరిమితిని తొలగించడం, విదేశి సాంకేతిక ఒప్పందానికి ఆటోమేటిక్ అనుమతిని అందించడం మొదలగున్నవి.

**19.9 ప్రైవేట్‌రంగం ఆర్ధికాభివృద్ధి :**

ప్రైవేట్‌రంగం అభివృద్ధి అనునది అంతర్జాతీయ అభివృద్ధి పరిశ్రమలలో ఆర్ధిక వృద్ధిని ప్రోత్సహించడానికి మరియు ప్రైవేట్ సంస్థలను నిర్మించడం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికాన్ని తగ్గించడానికి అనేక రకాల వ్యూహాలను సూచించడానికి ఒక పదం. పేదరికం తగ్గింపులో ప్రైవేట్‌రంగం అభివృద్ధి ముఖ్యమైన భాగం. కార్మికులుగా, జీవనాధర రైతులుగా లేదా వ్యాపారవేత్తలుగా, చాలామంది పేదలు ఇప్పటికే మార్కెట్‌లలో పాల్గొంటున్నారు. పేదలకు అధిక ఆదాయాలను అందించే మార్గాలలో ఈ మార్కెట్‌లను బలోపేతం చేయడం పేదరికంపై పోరాడేందుకు న్యాయమైన మరియు సమర్ధవంతమైన మార్గంగా ప్రైవేట్‌రంగం అభివృద్ధి ప్రధానమైనది. ప్రైవేట్‌రంగం అభివృద్ధి

చాలాదేశాలలో వస్తువులు మరియు సేవలను అందించడానికి, అలాగే సంపద మరియు ఉపాధి కల్పనకు ప్రధాన ప్రాధాన్యతగా మారింది. ప్రైవేట్‌రంగం అభివృద్ధి అనునది మార్కెట్లు మరింత శక్తివంతంగా మరియు న్యాయంగా పనిచేయడానికి సహాయపడటానికి రూపొందించబడిన కార్యకలాపాల శ్రేణిని నియంత్రణ చేస్తుంది. అదేవిధంగా పేద ప్రజలకు ఆర్థిక అవకాశాలను అందిస్తుంది. ముఖ్యంగా, ప్రైవేట్‌రంగం అభివృద్ధి వ్యాపార అభివృద్ధికి పర్యాయపదం కాదు. వ్యాపార లేదా సంస్థలను అభివృద్ధి చేసే ప్రాంతం అయినప్పటికి, ప్రైవేట్‌రంగం అభివృద్ధి ఏదైన ఒక సంస్థ అనగా వ్యాపారం, సంస్థ లేదా ఆర్థిక విభాగం మించినది మరియు మొత్తంగా ప్రైవేట్ రంగంతో వ్యవహరిస్తుంది. అదేవిధంగా ప్రభుత్వాలు మరియు అభివృద్ధి ఏజెన్సీలు ప్రైవేట్‌రంగ అభివృద్ధికి మద్దతు ఇస్తాయి. ఎందుకంటే ఇవి ఆర్థిక వృద్ధిని మరియు పేదరికం తగ్గింపును ప్రోత్సాహిస్తుంది, అదే సమయంలో జీవన ప్రమాణ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రైవేట్‌రంగం మార్కెట్లు ఉత్పాదకతను పెంచుతాయి. పోటీ మార్కెట్లు వ్యాపార యజమానులు మరియు నిర్వాహకులను మరింత ఉత్పాదక ఉద్యోగాలు మరియు అధిక ఆదాయాలను సృష్టిస్తుంది. నియంత్రణ, నిధులు మరియు సేవా సదుపాయాలలో ప్రభుత్వరంగం పాత్రకు అనుబంధంగా ప్రైవేట్‌రంగం కార్యక్రమాలు మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం మరియు విద్యను మెరుగుపరచడం ద్వారా పేదలకు సాధికారత కల్పించే ప్రాథమిక సేవలను అందించడంలో సహాయపడతాయి.

మార్కెట్లను నియంత్రించడంతో పాటు, అభివృద్ధి చెందని మార్కెట్లు, రంగాలు మరియు ఉపరంగాలలో వృద్ధిని కూడా ప్రభుత్వాలు ప్రేరేపించగలవు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దిష్ట రకాల సంస్థల అభివృద్ధికి కూడా మద్దతు ఇస్తుంది. ముఖ్యంగా చిన్న మరియు మధ్యతరహా పర్రిశమలు లేదా మహిళల యాజమాన్యంలోని సంస్థలకు మద్దతు ప్యాకేజీలను అందిస్తుంది. వెనుకబడిన ప్రాంతాలలో ప్రైవేట్‌రంగం అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం స్థానిక ఆర్థిక అభివృద్ధికి కూడా మద్దతు ఇస్తుంది. ప్రైవేట్‌రంగం అభివృద్ధికి ప్రభుత్వ మద్దతు అనేక సాధనాలు మరియు సబ్సిడీలపై ఆధారపడి ఉంటుంది. ఇందులో, పన్ను మినహాయింపులు, మంజూరు పథకాలు, నిర్దిష్ట అభివృద్ధి సేవలు, ఉదాహరణకు, ఆర్థిక సేవలు, శిక్షణ, మెంటర్ మరియు కోచింగ్ సపోర్ట్ మరియు మార్కెట్ సమాచారం మొదలగున్నవి, అదే విధంగా సంస్థాగత యంత్రాంగం ఉదాహరణకు MSMEలు ఉన్నాయి.

**19.11 ముగింపు :**

ప్రైవేట్‌రంగం ఆర్థికవ్యవస్థలో ముఖ్యమైన భాగం ఎందుకంటే ఇది ప్రధాన ఉద్యోగ ప్రదాత మరియు పట్టణ మరియు ఆర్థికాభివృద్ధికి సహాయపడుతుంది. ముఖ్యంగా ప్రైవేట్‌రంగంలో ప్రారంభించే పరిశ్రమలను అవసరమైనప్పుడు మెరుగుపర్చవచ్చు. ఇది లాభదాయకత మరియు వ్యక్తుల ఆసక్తిపై దృష్టి పెడుతుంది. ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రైవేట్‌రంగం కీలకపాత్ర పోషిస్తుంది. సాధారణంగా, ప్రైవేట్‌రంగంలోని కంపెనీలు అనేక ఉద్యోగాలను కల్పిస్తాయి. ముఖ్యంగా ప్రైవేట్ సంస్థలను మార్కెట్‌లోనికి అనుమతించడం ద్వారా సాధారణంగా నిరుద్యోగాన్ని తగ్గించడానికి దీర్ఘకాలిక వ్యూహం. ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. సాధారణంగా, జాతియాదాయానికి ప్రైవేట్ రంగం గణనీయమైన భాగాన్ని అందిస్తుంది. ఈ రంగంలోని సంస్థలు కీలక వస్తువులను మరియు సేవలను అందించం ద్వారా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. ప్రైవేట్‌రంగం వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలను ప్రోత్సాహిస్తుంది. ఈ రంగంలో సంస్థలు ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపకతను పెంపొందించడం మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క భవిషత్తు పురోగతిని నిర్ధారించడంలో అంతర్భాగమైన అంశం. ప్రైవేట్‌రంగం, అనునది లాభాన్ని ఆశించాలనే కోరుకునే సంస్థలతో కూడిన ఆర్థిక వ్యవస్థ యొక్క విభాగం. ప్రైవేట్‌రంగంలోని కంపెనీలు రాష్ట్రాల నుండి చాలా తక్కువ

నియంత్రణలను ఎదుర్కొంటాయి. వినియోగదారుల డబ్బు కోసం పోటీపడుతాయి. ఆవిధంగా పోటీ నుండి ఉత్పన్నమయ్యే సరసమైన మార్కెట్ పరిస్థితుల కారణంగా ధరలు స్థిరంగా ఉంటాయి. ఒక ప్రైవేట్‌రంగ సంస్థ ప్రభుత్వ నిర్వహణ యొక్క ప్రైవేటీకరణ లేదా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా నూతన వ్యాపారాన్ని స్థాపించడం ద్వారా ప్రారంభించవచ్చు. ఈ విధంగా భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క పాత్రను సమర్ధవంతంగా నిర్వహించింది. అదేవిధంగా ప్రైవేట్‌రంగం యొక్క వివిధ పరిమితుల ద్వారా వివరించబడినది. అదేవిధంగా ప్రైవేట్‌రంగం పరిశ్రమల వివిధ సమస్యలను చర్చించటమైనది.

**19.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు :**

(I) వ్యాసరూప ప్రశ్నలు :

1. ప్రైవేట్‌రంగం అనగానేమి? ప్రైవేట్‌రంగం యొక్క వివిధ రకాలు మరియు భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క బలహీనతలను వివరించండి?
2. ప్రైవేట్‌రంగం అనగానేమి? భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క పాత్రను వివరించండి?
3. భారతదేశంలో ప్రైవేట్‌రంగం యొక్క పరిమితులను వివరించండి? మరియు సమస్యలను వివరించండి?

(II) సంక్షిప్త వ్యాస ప్రశ్నలు :

1. ప్రైవేట్‌రంగం ఆర్థికాభివృద్ధి?
2. ప్రైవేట్‌రంగం యొక్క సమస్యలను గురించి చర్చించండి?

**19.12 ఆచూకి గ్రంథాలు :**


1. ఛౌధరి, FL (2006). కరప్ట్ బ్యూరోకసి అండ్ ప్రైవేటైజేషన్ ఆఫ్ టాక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్: పాఠక్ సమబేష్. ఢాకా.
2. బీర్మాన్, జాక్ (2001). ప్రైవేటీకరణ మరియు రాజకీయ జవాబుదారీతనం. ఫోర్ధయ్ అర్బన్ లా జర్నల్ 28(5). 1507.
3. కికేరి, సునీత; నెల్లిస్, జాన్ (2002). పోటీ రంగాలలో ప్రైవేటీకరణ: ది రికార్డ్ టు డేట్, ప్రపంచబ్యాంక్ పాలసి రీసెర్చ్ వర్కింగ్ పేపర్. నంబర్ 2860.
4. గియుసేప్ బోగ్నెట్టి; గాబ్రియేల్ ఓబెర్మాన్ (2008). పబ్లిక్ యుటిలిటీల సరళీకరణ మరియు ప్రైవేటీకరణ: చర్చ యొక్క మూలాలు, ప్రస్తుత సమస్యలు మరియు భవిష్యత్తు కోసం సవాళ్ళు. అనల్స్ ఆఫ్ పబ్లిక్ అండ్ కో అపరేటివ్ ఎకనామిక్స్ 79 (3-4): పేజీలు: 461-485.
5. ప్రిజియా, రాస్ (2005). ప్రైవేటికరణ మరియు మహిళ కార్మికుల అంతర్జాతీయ దృక్పథం. అంతర్జాతీయ మహిళ కార్మికుల అంతర్జాతీయ దృక్పథం. అంతర్జాతీయ మహిళ స్టడిస్ జర్నల్ నెం. 7 పేజీలు. 54-68.
6. హోప్స్, ఎవా. (I); స్మిత్, పాట్రిక్. W. (2010). ప్రభుత్వ వర్సెస్ ప్రైవేట్ యాజమాన్యం: పరిమాణ ఒప్పందాలు మరియు పెట్టుబడి పనుల కేటాయింపు జర్నల్ ఆఫ్ పబ్లిక్ ఎకనామిక్స్ నెం. 94(3-4): పేజీలు: 258-268.


**Dr. P. Mercy Kumari**

పాఠం - 20

# అంతర్జాతీయ ఆర్థిక సంస్థల పాత్ర

**20.0. ఉద్దేశాలు** :

ప్రపంచ బ్యాంకు అనునది ఒక అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. ప్రపంచ బ్యాంకు అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సహాయం చేయుటకు ఏర్పాటు చేశారు.

- ప్రపంచ బ్యాంకు పునర్ నిర్మాణం మరియు అభివృద్ధి కొరకు ఏర్పాటు చేశారు
- ప్రపంచ బ్యాంకు అభివృద్ధి చెందుతున్న దేశాలకు మూలధన పెట్టుబడి సహాయం అందిస్తుంది.
- ప్రపంచ బ్యాంకు ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తుంది.
- ప్రపంచ బ్యాంకు ముఖ్యమైన ఆశయం అవస్థాపన సౌకర్యాలను అభివృద్ధి చేయుట కొరకు కృషి చేస్తుంది.
- ప్రపంచ బ్యాంకు తన సభ్య దేశాల ప్రభుత్వాలకు వ్యవసాయం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాలు, మంచి నీటి సరఫరా, విద్య మరియు వైద్య మొదలైన సౌకర్యాలను కల్పిస్తుంది.
- ప్రపంచ బ్యాంకు తన సభ్యదేశాలకు సాంకేతిక సహాయం, ఆర్థిక, ద్రవ్య సలహాలను ఇస్తుంది.
- ఆసియా ఖండంలోని దేశాలకు సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సాహించడానికి కృషి చేస్తుంది.
- ADB ప్రధానంగా మధ్య ఆదాయ దేశాలకు వాణిజ్య నిబంధనల పై కఠినమైన రుణాలను, పేద దేశాలకు తక్కువ వడ్డీ రేట్లకు రుణాలను అందిస్తుంది.
- ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక సహకారం, ప్రపంచ వాణిజ్య వృద్ధి, వేగవంతమైన సమ్మిళిత ఆర్థికవృద్ధి, పేదరిక నిర్మూలన మొదలైన వాటిని పరిశీలిస్తుంది.
- విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIT) అనగా పెట్టుబడి నిధి లేదా పెట్టుబడిదారుల కలయిక.
- విదేశీవ్యక్తి లేదా సంస్థ విదేశాలలో ఉన్న దేశాలలో పెట్టుబడి పెట్టడాన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI) అంటారు.

**పాఠ్య నిర్మాణ క్రమం**

20.1 పరిచయం

20.2 ప్రపంచ బ్యాంక్ ప్రమేయాలు

20.3 ప్రపంచ బ్యాంక్ చరిత్ర

20.4 ప్రపంచ బ్యాంక్ గ్రూపు సంస్థలు

20.5 ప్రపంచ బ్యాంక్ - ఓటింగ్ శక్తి

20.6 ప్రపంచ బ్యాంక్ - ప్రమాణాలు

20.7 ప్రపంచ బ్యాంక్ లక్ష్యాలు

20.7.1 తీవ్ర పేదరికం మరియు ఆకలి నిర్మూలన

20.7.2. సార్వత్రిక ప్రాథమిక విద్యను అందించుట

20.7.3 లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం

20.7.4 శిశుమరణాల శాతాన్ని తగ్గించుటక ప్రయత్నం చేస్తుంది.

20.7.5 ప్రసూతి ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది.

20.7.6 HIV / AIDS మలేరియా ఇతర వ్యాధులతో పోరాడుటకు సహాయం

20.7.7 పర్యావరణ పరిరక్షణ

20.7.8 అభివృద్ధి కోసం ప్రపంచ భాగస్వామ్యం
20.7.9 పర్యావరణ మరియు సామాజిక రక్షణ చర్యలు
20.8 ప్రపంచ బ్యాంక్ - దశల వారి అభివృద్ధి
20.8.1 మొదటి దశ - 1944-74
20.8.2 రెండవ దశ - 1974-80
20.8.3 మూడవ దశ - 1980-89
20.8.4 నాల్గవ దశ - 1989 నుండి ప్రస్తుతం వరకు
20.9 స్వచ్ఛమైన గాలి లభించే విధంగా చొరవ తీసుకున్నది (CAI)
20.10 ప్రపంచ బ్యాంక్పై విమర్శలు - వివాదాలు
20.11 ఆసియాన్ అభివృద్ధి బ్యాంక్ నిర్వహణ
20.12 ADB లక్ష్యం
20.13 ADB ప్రాధాన్య రంగాలు
20.13.1 విధ్య
20.13.2 పర్యావరణం
20.13.3 పెట్టుబడిరంగం అభివృద్ధి
20.13.4 ప్రాంతీయ సహకారం మరియు సమగ్రత
20.13.5 ప్రైవేట్రంగం రుణాలు
20.14 ఆసియా అభివృద్ధి బ్యాంక్ - పెట్టుబడులు
20.15 ADB నిధులు మరియు వనరులు
20.16 ADB - విమర్శ
20.17 అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF)
20.18 అంతర్జాతీయ ద్రవ్య నిధి పాత్ర
20.19. IMF యొక్క విధులు
20.19.1 మారకం రేటును నియంత్రించడం
20.19.2 చెల్లింపుల లోటును తీర్చడానికి సహాయం
20.19.3 కొరత నగదులను రేషనింగ్ చేయడం
20.19.4 మార్పిడి పరిమితుల తొలగింపు
20.20 IMF ద్వారా రుణం పొందే మార్గాలు
20.20.1 స్టాండ్ - బై- ఏర్పాట్లు
20.20.2 పొడిగించిన నిధి సదుపాయం
20.20.3 పేదరికం తగ్గింపు మరియు వృద్ధి సౌకర్యం
20.20.4 సప్లిమెంటల్ రిజర్వ్ ఫెసిలిటి (IMF)
20.20.5 కంటింజెండ్ నగదు వరుస (CCL)
20.20.6 ప్రత్యేక చముురు సౌకర్యం
20.21 IMF పాత్ర పై విమర్శ

20.22 విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIT)
20.23 విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ప్రయోజనాలు
20.24 విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల ప్రతికూలతలు
20.25 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI)
20.26 భారతదేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల చరిత్ర
20.27 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రాధాన్యత
20.27.1 ఉపాధి కల్పనలో వృద్ధి
20.27.2 ఎగుమతుల పెరుగుదల
20.27.3 వివిధ రంగాల పురోగతి
20.27.4 పోటి మార్కెట్
20.28 FDI భారతదేశానికి ఏ విధమైన ప్రయోజనం చేకూర్చింది?
20.29 ముగింపు
20.30 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**20.1. పరిచయం :**

ప్రపంచ బ్యాంక్ అనునది ఒక అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. ప్రపంచ బ్యాంక్‌ను అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక పురోభివృద్ధికి ఆర్థిక సహాయం అందించేందుకు 27-12-1945న స్థాపించి మరియు 25-06-1946 నుండి తన యొక్క కార్యకలాపాలను ప్రారంభించింది. ముఖ్యంగా ప్రపంచ బ్యాంక్ మూలధన ప్రాజెక్టులను ప్రారంభించే ఉద్దేశ్యంతో అభివృద్ధి చెందుతున్న దేశాలకు రుణాలు లేదా గ్రాంట్లను ఇస్తుంది. ప్రపంచ బ్యాంక్ ముఖ్యంగా మానవాభివృద్ధి, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి పర్యావరణ పరిరక్షణ, మౌళిక వసతులు మరియు ప్రభుత్వ రంగాలపై దృష్టి కేంద్రీకరించిందిఅంతేకాకుండా ప్రపంచ బ్యాంక్ ప్రపంచ వ్యాప్తంగా పేదరికాన్ని తగ్గించుటకు కృషి చేసే లక్ష్యంగా 2016వ సంవత్సరంలో ప్రకటించింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత దేశ పునర్మిణానికై 09-05-1947వ సంవత్సరంలో మొట్టమొదటిసారి ఫ్రాన్స్ దేశానికి 250 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఆ విధంగా ప్రపంచ వ్యాప్తంగా మొదటి రుణ సహాయం పొందిన దేశంగా ఫ్రాన్స్ గుర్తించబడినది.

ఆసియాన్ అభివృద్ధి బ్యాంక్ (ADB) దీనిని 19-12-1966వ సంవత్సరంలో ప్రారంభించబడిన ప్రాంతీయ అభివృద్ధి బ్యాంక్. దీని ప్రధాన కార్యలయం ఫిలిప్పిన్స్ రాజధాని మనీలాలో ఉన్నది. ఆసియాలోనే తోలి పారిశ్రామిక దేశంగా గుర్తింపు పొందిన జపాన్ సారధ్యంలో ADB ని ఏర్పాటు చేశారు. ఆసియాలోని సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి ADB ప్రపంచ వ్యాప్తంగా 31 ఫీల్డ్ ఆఫీసులను నిర్వహిస్తుంది. ADB లో 68 దేశాలకు సభ్యత్వం ఉన్నది. ఇందులో ఆసీయా మరియు పసిఫిక్ ప్రాంతం నుండి 49 దేశాలు ఇతర ప్రాంతాల నుండి 19 దేశాలు ఉన్నాయి.

**20.2. ప్రపంచ బ్యాంక్ ప్రమేయాలు :**

ప్రపంచబ్యాంక్ యొక్క ప్రధానమైన లక్ష్యం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పేదవారికి సహాయం చేయడం మరియు పేద దేశాలకు రక్షణగా నిలుస్తుంది. ప్రపంచ బ్యాంక్ ప్రధానమైన ప్రమేయాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి

- ప్రాధమిక మౌళిక సదుపాలయపై పెట్టుబడి పెడుతుంది. ముఖ్యంగా ప్రపంచ బ్యాంక్ ద్వారా కనీస ఆరోగ్యసదుపాయాలు మరియు విద్యా సౌకర్యాలు కల్పిస్తుంది.

- ప్రపంచ బ్యాంక్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు, సమ్మేళితవృద్ధి, సుపరిపాలన మరియు ప్రపంచ వ్యాప్తంగా నిరుద్యోగ నిర్మూలన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.
- ప్రభుత్వ సేవల కార్యక్రమాలు అందరికీ అందుబాటులో మంచి నాణ్యత కల్గిన సామర్థ్యాన్ని ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా అందించాలి.
- ప్రపంచ వాతావరనాన్ని రక్షిస్తుంది.
- స్థూల అర్థశాస్త్ర వాతావరణాన్ని మరియు సంస్కరణలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలిక పెట్టుబడి విధానాన్ని అవలంభిస్తుంది.
- ప్రైవేట్ పెట్టుబడిదారునలు ప్రోత్సహిస్తుంది.

**20.3. ప్రపంచ బ్యాంక్ - చరిత్ర** :

మౌంట్ వాషింగ్టన్ హోటల్ బంగారు గది (బంగారంతో తయారు చేయబడిన గది)లో అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) మరియు ప్రపంచ బ్యాంక్లు ఉద్భవించాయి. ప్రపంచ బ్యాంక్ వ్యవస్థాపక ఆర్థికవేత్తలైన హ్యారీ డెక్టర్ నైట్ మరియు జాన్ మేనార్డ్ కిన్స్ ప్రసిద్ధిచెందారు. 1944వ సంవత్సరంలో జరిగిన బ్రెట్టన్‌వుడ్స్ సదస్సులో ప్రపంచ బ్యాంక్ మరియు అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) తో పాటు సృష్టించారు. అందుచే అంతర్జాతీయ ద్రవ్యనిధి మరియు ప్రపంచ బ్యాంకులను బ్రెటన్ వుడ్స్‌కవలలు అని పిలుస్తారు. సాంప్రదాయకంగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులుగా అమెరికన్ ఉంటాడు. ప్రపంచ బ్యాంక్ మరియు అంతర్జాతీయ ద్రవ్యనిది రెండూ కూడా వాషింగ్టన్ డి.సి.లో ఉన్నాయి. ఈ రెండు సంస్థలు ఒకదానితో ఒకటి కలిసి పనిచేస్తాయి. ప్రపంచ బ్యాంక్ సభ్యదేశాల సంఖ్య 189 ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడుగా డెవిడ్. ఆర్. మాలాపాస్ 13వ అధ్యక్షుడుగా ఉన్నారు. ఇతని పదవి కాలం 5 సంవత్సరాలు ఉంటుంది. అధ్యక్షుడితో పాటు 25 మంది ఎగ్జిక్యూటివ్ డెరెక్టర్స్, అలాగే 29 మంది వివిధ వైస్ ప్రెసిడెంట్లు ఉంటారు.

**20.4. ప్రపంచ బ్యాంక్ గ్రూపు సంస్థలు** :

ప్రపంచ బ్యాంక్ గ్రూపు అనునది 5 అంతర్జాతీయ సంస్థల యొక్క విస్తారమైన కుటుంబం మరియు ప్రపంచ బ్యాంకు యొక్క మాతృ సంస్థ. వీటిని ఈ క్రింది రకాలుగా వర్గీకరించవచ్చును. అవి

- అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంక్ (IBRD)
- అంతర్జాతీయ అభివృద్ధి సంఘం (IDA)
- అంతర్జాతీయ ఫైనాన్స్ కార్పోరేషన్ (IFC)
- బహుపాక్షిక పెట్టుబడి గ్యారంటీ ఏజెన్సీ (MIGA)
- అంతర్జాతీయ వివాదాలు మరియు పరిష్కారం మరియు పెట్టుబడి సంస్థ (ICSID)

**20.5 ప్రపంచ బ్యాంక్ - ఓటింగ్ శక్తి** :

అభివృద్ధి చెందుతున్న దేశాల యొక్క శక్తిని పెంచడానికి గాను (చైనా) 2010వ సంవత్సరంలో ప్రపంచ బ్యాంక్ వద్ద ఓటింగ్ అధికారాలను సవరించడం జరిగింది. ఎక్కువ ఓటింగ్ ఉన్న దేశాలుగా అమెరికా (15.85%), జపాన్ (6.84%), చైనా (4.42%), జర్మనీ (4.0%), యునైటెడ్ కింగ్డం (UK) (3.75%), ఫ్రాన్స్ (3.75%), ఇండియా (2.91%), మరియు రష్యా (2.77%), ఉన్నాయి. ముఖ్యంగా వాయిస్ రిఫార్మ్ - ఫేజ్-2 అని పిలువబడే ఈ మార్పుల నుండి ప్రయోజనం పొందిన దేశాలలో చైనా కాకుండా దక్షిణ కొరియా, టర్కీ, మెక్సికో, సింగపూర్, బ్రెజిల్, ఇండియా మరియు స్పెయిన్ దేశాలున్నాయి. ప్రసుత్తం అభివృద్ధి చెందుతున్న దేశాలు పూల్ మోడల్ లో ముఖ్యంగా ఐరోపా మద్దతుతో ఉన్నాయి. అదనంగా అతర్జాతీయ అభివృద్ధి సంఘానికి ఇస్తున్న తోడ్పాటుతో పాటు ఆర్థిక వ్యవస్థ పరిమాణంపై కూడా ఓటింగ్ శక్తి ఆధారపడి ఉంటుంది.

**20.6. ప్రపంచ బ్యాంక్ ప్రమానాలు** :

ప్రపంచ బ్యాంక్ 2015వ సంవత్సరంలో మిలీనియం డెవలప్మెంట్ గోల్ఫ్ (MDG's) లక్ష్యాలను అందుబాటులో తెచ్చాయి. ఈ లక్ష్యాలను పాటించుటకు ప్రపంచ బ్యాంక్ కృషి చేస్తుంది. అవి. ఆఫ్రికా మరియు తక్కువ అభివృద్ధిచెందుతున్న దేశాలలో బలమైన మరియు సమగ్ర వృద్ధి, ఆరోగ్యం మరియు విద్యలో మరింత కృషి చేయడం, అభివృద్ధి మరియు పర్యావరణ ఎజెండాల ఏకీకరణ, మరింత బలమైన సహాయం, వాణిజ్య చర్చలపై ఉద్యమం మరియు ప్రపంచ బ్యాంకు లాంటి బహుపాక్షిక సంస్థల నుండి విస్తృతమైన దృష్టి కేంద్రీకరించబడినది.

**20.7. ప్రపంచ బ్యాంక్ - లక్ష్యాలు :**

ప్రపంచ బ్యాంక్ లక్ష్యాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చును. అవి

**20.7.1 తీవ్ర పేదరికం మరియు ఆకలి నిర్మూలన :**

1990వ సంవత్సరం నుండి 2004వ సంవత్సరం మధ్య గల కాలంలో అత్యంత పేదరికంలో నివశించే వారి నిష్పత్తి దాదాపు మూడింట ఒక వంతు నుండి ఐదవ వంతుకంటే తక్కువకు పడిపోయింది. వివిధ ప్రాంతాలలో, దేశాలలో ఫలితాలు విస్తృతంగా మారుతున్నప్పటికీ, ప్రపంచం మొత్తం పేదరికంలో నివసిస్తున్న ప్రజల శాతాన్ని సగానికి తగ్గించే లక్ష్యాన్ని చేరుకోగలదని తెలుస్తున్నది. అదే విధంగా ఆఫ్రికాలో పేదరికం అధికమౌతున్నదని అంచనా వేయబడినది ప్రపంచ వ్యాప్తంగా 90% ప్రజలు పోషకాహార లోపం ఉన్న పిల్లలలో 36 దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి.

**20.7.2. సార్వత్రిక ప్రాధమిక విద్యను అందించుట :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పాఠశాలలో పిల్లలు చేరు శాతం 1991వ సంవత్సరంలో 80% నుండి 2005వ సంవత్సరానికి 88%నికి పెరిగింది. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో దాదాపు ప్రస్తుతం 90% పై బాలబాలికలుపాఠశాల విద్యను కొనసాగిస్తున్నది.

**20.7.3. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం :**

శ్రామిక మార్కెట్లో ప్రపంచ వ్యాప్తంగా మహిళల సమస్యలు నెమ్మదిగా మారుతున్నాయి. అయినప్పటికీ పురుషుల కంటే ఎక్కువ మంది మహిళలు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 60% కంటే అధికంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ గ్రూపు యొక్క లింగ చర్యల ప్రణాళిక మహిళల ఆర్థిక సాధికరితను పెంపొందించడానికి మరియు భాగస్వామ్య వృద్ధిని ప్రోత్సహించడానికి రూపొందించబడినది.

**20.7.4 శిశు మరణాల శాతాన్ని తగ్గించుటకు ప్రయత్నం చేస్తుంది :**

ప్రపంచ వ్యాప్తంగా శిశుమరణాల మనుగడ రేటులో కొంత వరకు మెరుగుపడింది. దక్షిణాసియా మరియు సబ్-సహరా ఆఫ్రికాలో శిశు మరణాల రేటు తగ్గించుట అత్యంత ముఖ్యమైన అవసరం. ప్రధానంగా 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాలను తగ్గించుటకు ప్రపంచ బ్యాంకు తీవ్రమైన కృషి చేస్తుంది.

**20.7.5 ప్రసూతి ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది :**

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం గర్భం లేదా ప్రసవ ఉత్కరించి రెడ ప్రసవ సమయంలో మరణించే మహిళలు లక్షల మంది ఉన్నారు. వీరిలో అధిక శాతం మంది మహిళలు సబ్-సహరా ఆఫ్రికా మరియు ఆసియా దేశాలలో నివసిస్తున్నారు. ముఖ్యంగా ప్రసూతి మరణాలకు అనేక కారణాలున్నాయి. అనేక రకాల ఆరోగ్య సంరక్షణ జోక్యాలు విస్తృతంగా ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో రావాలి.

**20.7.6 HIV / AIDS మలేరియా ఇతర వ్యాధులతో పోరాడుటకు సహాయం :**

నూతన HIV ఇన్ఫెక్షన్లు మరియు AIDS మరణాల వార్షిక సమస్యలు తగ్గుతున్నాయి. అయితే HIV తో నివసిస్తున్న వారి సంఖ్య పెరుగుతూనే ఉన్నది. ముఖ్యంగా 8 దక్షిణాఫ్రికా దేశాలలో అత్యధికంగా ప్రభావితమైన దేశాలలో AIDS

ప్రాబల్యం దాదాపు వస్తున్నాయి. 15% పైగా ఉన్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 300 నుండి 500 మిలియన్ల మలేరియా కేసులు మిలియన్ కంటే అధిక మరణాలకు దారి తీస్తుంది. మలేరియా మహమ్మరిని శూన్య స్థాయికి చేర్చుటకు ప్రపంచ బ్యాంక్ ఆయా దేశాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది.

**20.7.7 పర్యావరణ పరిరక్షణ :**

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అటవీ నిర్మూలన అనేది ఒక క్లిష్టమైన సమస్యగా మారిపోయినది. ముఖ్యంగా జీవ వైవిధ్యం ఉన్న ప్రాంతాలలో ఇది క్రమంగా క్షీణిస్తున్నది. ఈ సమస్య ఇంధన సాంకేతిక అభివృద్ధి కంటే గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలు ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి.

**20.7.8. అభివృద్ధి కోసం ప్రపంచ భాగస్వామ్యం :**

అభివృద్ధి కోసం ప్రపంచ భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయుటకు కృషి చేస్తుంది. దీని కొరకు ప్రపంచ వ్యాప్తంగా దాతృత్వం గల దాతాలు ఆయా దేశాల అభివృద్ధిలో తమ నిబద్ధతను పునరుద్ధించాయి. అతి ముఖ్యంగా మిలినియం అభివృద్ధి గోల్స్ (MDGs) సాకారం దిశగా పురోగతిని వేగవంతం చేసే యందుకు బహు పాక్షిక మరియు స్థానిక భాగస్వామ్యంలో ప్రపంచ బ్యాంక్ గ్రూపు సహకారంపై దృష్టి సారిస్తున్నాయి.

**20.7.9 పర్యావరణ మరియు సామాజిక రక్షణ చర్యలు :**

ప్రపంచ బ్యాంకు ఆర్థిక కార్యకలాపాలు ఈ లక్ష్యాలతో రాజీపడకుండా ఉండేలా చూసుకోవడానికి బదులుగా వాటి సాక్షాత్కారానికి ఈ క్రింది విధంగా పార్యవరణ, సామాజిక మరియు చట్టపరమైన రక్షణలు నిర్వచించబడ్డాయి.

అవి : పర్యావరణ అంచనా, స్థానిక ప్రజలు, అసంకల్పిత పునరావాసం, భౌతిక సాంస్కృతిక వనరులు, అడవులు, సహజ అవాసాలు, పెస్ట్ నిర్వహణ, డ్యామ్‌ల భద్రత, వివాదాస్పద ప్రాంతాలలో ప్రాజెక్టులు, అంతర్జాతీయ జలమార్గాలపై ప్రాజెక్టులు మరియు ప్రైవేటు రంగ కార్యకలాపాల పనితీరు పర్యవేక్షణ ప్రమాణాలు. ముఖ్యంగా టోక్యోలో జరిగిన ప్రపంచ బ్యాంక్ 2012వ వార్షిక సమావేశంలో ఈ రక్షణల సమీక్షలు ప్రారంభించబడినాయి. దీని ప్రకారం ప్రపంచ బ్యాంకు నూతన పర్యావరణ మరియు సామాజిక ఫ్రేమ్ వర్క్‌ను అభివృద్ధి చేసింది. దీనిని 01-10-2018వ సంవత్సరం నుండి అమలు చేస్తున్నది.

**20.8 ప్రపంచ బ్యాంక్ - దశల వారి అభివృద్ధి :**

ప్రపంచ బ్యాంకు అభివృద్ధి దశలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి :

**20.8.1. మొదటి దశ - 1944-74 :**

ప్రపంచ బ్యాంకు ప్రారంభ సంవత్సరాలలో రెండు కారణాల వలన పనులు నెమ్మదిగా మొదలు పెట్టింది. అవి :

ఒకటి. ప్రపంచ బ్యాంకు వద్ద నిధులు సరిపడా లేవు.

రెండు USA ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుకు ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడికి మధ్య నాయకత్వ పోరు.

1947వ సంవత్సరంలో మార్షల్ ప్రణాళిక అమలుకి వచ్చినప్పుడు అనేక యూరోపియన్ దేశాలు ఇతర వనరుల నుండి సహాయం పొందడం ప్రారంభించాయి. వీటిని ఎదుర్కొనేందుకు ప్రపంచ బ్యాంక్ తన దృష్టిని ఐరోపాయేతర దేశాలకు మళ్ళించింది. 1968వ సంవత్సరం వరకు, తిరిగి చెల్లించడానికి తగినంత ఆదాయాన్ని సంపాదించే ఓడరేవులు, రహదార్లు, విద్యుత్ ప్లాంట్ల లాంటి మౌళిక సదుపాయల నిర్మాణానికి రుణాలను ఇచ్చింది.

1974వ సంవత్సరానికి ముందు, పునర్నిర్మాణానికి, అభివృద్ధి కార్యక్రమాలకూ ప్రపంచ బ్యాంకు రుణాలు అందించింది చాలా తక్కువ. ఆ విధంగా ప్రపంచ బ్యాంకు రుణం పొందిన మొదటి దేశం ఫ్రాన్స్, ఆ సమయాలలో అధ్యక్షుడు జాన్

మెక్ క్లోయ్, పోలండ్, చిలిలతో సహా ముగ్గురు దరఖాస్తు దారులలో ఫ్రాన్స్ ఎన్నుకున్నారు. అడిగిన రుణంలో సగం 250 మిలియన్ డాలర్లు దీనిని చాలా కఠినమైన షరతులతో ఇచ్చారు.

**20.8.2. రెండవ దశ - 1974-80 :**

ప్రపంచ బ్యాంక్ 1974-80వ సంవత్సరాల మధ్య కాలంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంపై ప్రపంచ బ్యాంక్ దృష్టి పెట్టింది. రుణ లక్ష్యాలను మౌళిక సదుపాయాల నుండి సామాజిక సేవలు ఇతర రంగాలకు విస్తరించడంతో రుణాల పరిమాణం పెరిగింది. పేదరిక నిర్మూలనకు రుణాలు ఇవ్వడంతో మూడవ ప్రపంచ దేశాల అప్పులు వేగంగా పెరిగాయి. 1976-80 సంవత్సరాల మధ్య అభివృద్ధి చెందుతున్న దేశాల సగటు అప్పు 20% వార్షిక రేటున పెరిగినది. ప్రపంచ బ్యాంక్ గ్రూపునకు, దాని సిబ్బందికి మధ్య తలెత్తే వివాదాలపై నిర్ణయాలు తీసుకోవడానికి 1980వ సంవత్సరంలో ప్రపంచ బ్యాంక్ పరిపాలన ట్రిబ్యునల్ స్థాపించారు.

**20.8.3. మూడవ దశ - 1980-89 :**

1980వ సంవత్సరంలో మెక్‌నమారా తరువాత U.S. ప్రెసిడెంట్ జిమ్మికార్టర్ నామిని అయిన ఆల్డెన్ W. క్లాసేన్ ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అయినాడు. ఇతను పాత సిబ్బందిని తొలగించి నూతనంగా కొంతమందిని నియమించుకున్నారు. అదే విధంగా 1982వ సంవత్సరంలో ప్రపంచ బ్యాంక్ ముఖ్య ఆర్థికవేత్తను తీసుకోవాలన్న నిర్ణయం ఈ నూతన దృష్టికి ఒక ఉదాహరణ. అభివృద్ధి నిధులపై విమర్శలు చేసినందుకు, మూడవ ప్రపంచ ప్రభుత్వాలను అద్దె కోరే దేశాలుగా అభివర్ణించినందుకు నూతన బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్త అయిన అన్నే క్రూగల్ ప్రసిద్ధి చెందాడు.

ముఖ్యంగా 1980వ సంవత్సరంలో మూడవ ప్రపంచ దేశాలకు ఇచ్చిన అప్పులను తీర్చేందుకు నూతన రుణాలు ఇవ్వడంపై అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలను క్రమబద్ధీకరించడానికి రూపొందించిన వ్యవస్థీకృత సర్దుబాటు విధానాలపై ప్రపంచ బ్యాంకు దృష్టి పెట్టింది.

**20.8.4. నాల్గవదశ - 1989 నుండి ప్రస్తుతం వరకు :**

1989వ సంవత్సరం నుండి అనేక సమూహాల నుండి వస్తున్న కఠినమైన విమర్శలకు ప్రతిస్పందనగా, తన అభివృద్ధి విధానాల గత ప్రభావాలను తగ్గించే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు పర్యావరణ సమూహాలకు NGO లకు రుణాలివ్వడం ప్రారంభించింది. మాంట్రియల్ ప్రోటోకాల్స్‌కు అనుగుణంగా, భూ వాతావరణానికి, ఓజోన్ క్షీణిస్తున్న నష్టాన్ని మరియు ఓజోన్ క్షీణించే రసాయనాల వాడకాన్ని దశల వారీగా 95% వరకు తగ్గించడానికి 2015వ సంవత్సరాన్ని లక్ష్య సంవత్సరంగా అమలు చేసింది. 2015వ సంవత్సరం నుండి, అభివృద్ధిని ప్రోత్సహించే క్రమంలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రపంచబ్యాంకు సిక్స్ స్ట్రాటజిక్ థీమ్స్ అనే అదనపు విధానాలను అమలు చేసింది.

ఉదాహరణకు, అటవీ నిర్మూలన, ముఖ్యంగా అమెజాన్, పర్యవరణానికి హాని కలిగించే వాణిజ్యాల లాగింగ్ లేదా మౌళిక సహాయం చేయమని 1991వ సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు ప్రకటించింది.

ప్రజా సంక్షేమం కొరకు ప్రపంచ బ్యాంక్, మలేరియా లాంటి సంక్రమణ వ్యాధులను నియంత్రించడానికి ప్రయత్నిస్తూ, ప్రపంచంలోని అనేక దేశాలకు టీకాలను పంపిణీ చేసింది. 2000వ సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు ఎయిడ్స్ పై యుద్ధం ప్రకటించింది. అదే విధంగా 2011వ సంవత్సరంలో ప్రపంచ బ్యాంక్ క్షయ నిర్మూలనలో భాగస్వామిగా చేరింది.

**20.9. స్వచ్ఛమైన గాలి లభించే విధంగా చొరవ తీసుకున్నది (CAI) :**

స్వచ్ఛమైన గాలి లభించే చొరవ చూపే జ్ఞానం మరియు అనుభవాలను పంచుకోవడం ద్వారా ప్రపంచంలోని ఎంచుకున్న ప్రాంతాలలో భాగస్వామ్యం ద్వారా నగరాలలోని గాలి నాణ్యతను మెరుగుపర్చుటకు వినూత్న మార్గాలను అభివృద్ధి చేయడాని ప్రపంచ బ్యాంకు చొరవ చూపుతుంది. ఇందులో ముఖ్యమైనది ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయిముఖ్యంగా కాలుష్య సంబంధిత వ్యాధులను పరిష్కరించడంలో ఇలాంటి కార్యక్రమాలు సహాయపడతాయి.

**20.10 ప్రపంచ బ్యాంక్‌పై విమర్శలు - వివాదాలు :**

ప్రపంచ బ్యాంక్, దానితో పాటుగా రూపొందించబడిన ద్రవ్య వ్యవస్థ ప్రపంచ ద్రవ్యోల్బణాన్ని ప్రోత్సహిస్తుందని, అంతర్జాతీయ వాణిజ్యాన్ని దేశాలు అదుపు చేసే ప్రపంచాన్ని సృష్టిస్తుందని హెన్రీ హజ్లిట్ వాదించాడు. స్వేచ్ఛా మార్కెట్ సంస్కరణ విధానాలు అని చెబుతూ ప్రపంచ బ్యాంకు ఇచ్చే సలహాలు సరిగా అమలు చెయ్యకపోయినా, వేగంగా అమలు చేసినా, తప్పుడు క్రమంలో అమలు చేసినా, బలహీనమైన పోటీలేని ఆర్థిక వ్యవస్థలలో అమలు చేసినా అది ఆర్థికాభివృద్ధికి హానికరమౌతుందని స్టిగ్లిట్జ్ చెప్పాడు.

ప్రపంచ బ్యాంకుపై సర్వసాధారణంగా విమర్శలలో ప్రధానమైనది, దానిని నిర్వహిస్తున్న పద్ధతి. 189 సభ్యదేశాలకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఆర్థికంగా శక్తివంతమైన కొన్ని దేశాలే దానిని నడిపిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నాయకత్వాన్ని నిర్వాహకులను ఎన్నుకునేది ఈ దేశాలే.

1990వ దశకంలో, ప్రపంచ బ్యాంకు IMF లు వాషింగ్టన్ కన్సెన్సస్‌ను తయారు చేశాయి. మార్కెట్ల నియంత్రణ సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రభుత్వ పరిమాణాన్ని తగ్గించే విధానాలు ఈ కన్సెన్సస్‌లో ఉన్నాయి. వాషింగ్టన్ కన్సెన్సస్ అభివృద్ధిని ఉత్తమంగా ప్రోత్సహించే విధానంగా భావించినప్పటికీ, ఈక్విటీని, ఉపాధినీ విస్మరించడం వలన ప్రైవేటీకరణ లాంటి సంస్కరణలు జరిగిన విధానం పట్ల విమర్శలు వచ్చాయి అని జోసెఫ్ స్టిగ్లిట్జ్ పేర్కొన్నారు.

ముఖ్యంగా ప్రపంచ బ్యాంక్ మరియు ఇతర అంతర్జాతీయ సంస్థలపై విమర్శలు తరచుగా నిరసనలుగా మారుతున్నాయి. ఓస్లో 2002 వ సంవత్సరం నిరసనలు, 2007 వ సంవత్సరం అక్టోబర్ తిరుగుబాటు మొదలగున్నవి. విమర్శలకు మరోమూలం, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా అమెరికనే ఉండటం, నిధులలో అధిక భాగం అందిస్తున్నది అమెరికా కాబట్టి ఈ సంప్రదాయం పెట్టారు. 2012వ సంవత్సరంలో ది ఎకనామిస్ట్ ఈ విధంగా వ్రాసింది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవేత్తలు నగదు, సలహాలను పంపిణీ చేయడానికి పేదదేశాలను సందర్శించినప్పుడు, క్రోనేయిజాన్ని తిరస్కరించాలనే ప్రతి ముఖ్యమైన ఉద్యోగాన్ని అందుబాటులో ఉన్న ఉత్తమ అభ్యర్థితో భర్తీ చేయాలని, అక్కడ ప్రభుత్వాలను చెబుతూ ఉంటారు. ఇది మంచి సలహా, ప్రపంచ బ్యాంకు కూడా దీనినే అనుసరించాలి.

విమర్శకులలో అత్యంత ప్రముఖమైనది రచయిత్రి నవోమి క్లీన్, ప్రపంచ బ్యాంక్ ఇచ్చే రుణాలు, సహాయాలకు అన్యాయమైన షరతులు పెడుతున్నారని అభిప్రాయపడింది. ఇవి బ్యాంకు ఆసక్తులు, ఆర్థిక శక్తి, రాజకీయ సిద్ధాంతాలను ప్రతిబింబిస్తాయి. ముఖ్యంగా ఘనా దేశంకు రుణం ఇచ్చినందుకుగాను, అక్కడి విద్యార్థుల నుండి పాఠశాల రుసుములను వసూలు చెయ్యాలని బలవంతం చేసినప్పుడు, టాంజానియాలో నీటి సరఫరా వ్యవస్థను ప్రైవేటీకరించాలని కోరినప్పుడు, ఆసియా సునామీ తరువాత శ్రీలంలో కార్మిక ఫ్లెక్సిబిలిటీ కావాలని కోరినప్పుడు, ఆక్రమణ తరువాత ఇరాక్‌లో ఆహార రాయితీలను తొలగించాలని ఒత్తిడి చేసినప్పుడు ప్రపంచ బ్యాంకు విస్వసనీయత దెబ్బతిందనిన వోమి క్లెయిన్ విమర్శించారు.

**20.11 ఆసియాన్ అభివృద్ధి బ్యాంక్ నిర్వహణ :**

ADB యొక్క అత్యున్నత విధాన నిర్ధారణ సంస్థ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, ప్రతి సభ్య దేశం నుండి ఒక ప్రతినిధిని కలిగి ఉంటుంది. బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, డైరెక్టర్ల బోర్డ్‌లోని 12 మంది సభ్యులను మరియు డిప్యూటి డైరెక్టర్లను సభ్యులు ఎన్నుకుంటారు. ఈ 12 మంది సభ్యులలో 8 మంది ప్రాంతీయ (ఆసియా - పసిఫిక్) సభ్యుల నుండి ఎన్నుకుంటారు. మిగిలిన వారు ఇతర ప్రాంతీయేతర సభ్యులు నుండి ఎన్నుకుంటారు. ADB ప్రెసిడెంట్ పదవీకాలం 5 సంవత్సరాలు మరియు తిరిగి రెండవ పర్యాయం ఎన్నిక కావచ్చు. సాంప్రదాయకంగా మరియు బ్యాంక్ యొక్క అతిపెద్ద వాటాదారులలో జపాన్ ఒకటి కాబట్టి, ADB ప్రెసిడెంట్ ఎల్లప్పుడు జపాన్ వారే ఉంటారు.

**20.12 ADB లక్ష్యం :**

తనను తాను ఒక సామాజిక అభివృద్ధి సంస్థగా వ్యవహరిస్తుంది, ADB సమ్మిళిత ఆర్థికవృద్ధి పర్యావరణ పరంగా స్థిరమైన వృద్ధి మరియు ప్రాంతీయ సమైక్యత ద్వారా ఆసియా మరియు పసిఫిక్‌లో పేదరికాన్ని తగ్గించడానికి అంకితం చేయబడినది. అవస్థాపన సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పెట్టుబడి మరియు ప్రభుత్వ పాలన విధానాలో వాతావరణ మార్పుల ప్రభావానికి సిద్ధం కావడానికి లేదా తమ సహజ వనరులను మెరుగ్గా నిర్వహించడంలో దేశాలకు సహాయ చేయడంలో రుణాలు, గ్రాంట్లు మొదలగు వాటి ద్వారా ADB సహాయం చేయడం జరుగుతుంది.

**20.13 ADB ప్రాధాన్య రంగాలు :**

ADB యొక్క రుణాలు ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి :

**20.13.1 విధ్య :**

ఆసియా మరియు పసిఫిక్‌లలోని చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలు గత 3 దశాబ్దాలలో ప్రాధమిక విద్య నమోదు రేట్లలో అనూహ్యామైన పెరుగుదలకు అధిక మార్పులు సాధించాయి. అయితే ఆర్థిక మరియు సామాజిక వృద్ధిని బెదిరించే భయంకరమైన సవాళ్లు ఇప్పటికే ఉన్నాయి.

**20.13.2 పర్యావరణం :**

వాతావరణ మార్పు మరియు విపత్తు రిస్క్ మేనేజ్‌మెంట్, ఆసియా మరియు పసిఫిక్‌లలో ఆర్థికవృద్ధి మరియు పేదరికం తగ్గింపుకు పర్యావరణ స్థిరత్వం ఒక అవసరం.

**20.13.3 పెట్టుబడిరంగం అభివృద్ధి :**

ఆర్థికవ్యవస్థ అనునది దేశ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారం ఇది సమాజం అంతటా పంచుకోగలిగే శ్రేయస్సును సృష్టిస్తుంది మరియు పేదవారు మరియు అత్యంత బలహీనమైన ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. మైక్రోఫైనాన్స్, చిన్న మరియు వధ్య తరహా సంస్థలు మరియు నియంత్రణ సంస్కరణలతో సహా ఆర్థిక రంగం మరియు మూలధన మార్కెట్ అభివృద్ధి, ఆసియా మరియు పసిఫిక్‌లలో పేదరికాన్ని తగ్గించడానికి కృషిచేస్తుంది.

**20.13.4 ప్రాంతీయ సహకారం మరియు సమగ్రత :**

ప్రాంతీయ సహకారం మరియు సమగ్రత విధానాన్నిADB అధ్యక్షుడు కురోడా 2004వ సంవత్సరంలో ప్రవేశపెట్టారు. దీనిని జాతీయ ఆర్థిక వ్యవస్థలు మరింత ప్రాంతీయంగా అనుసంధానం అయ్యే ప్రక్రియగా జపాన్ ప్రభుత్వం యొక్క దీర్ఘకాల ప్రాధాన్యతగా భావించబడినది. ఆర్థికవృద్ధిని వేగవంతం చేయడం, పేదరికం మరియు ఆర్థిక అసమానతలను తగ్గించడం, ఉత్పాదకత మరియు ఉపాధిని పెంచడం మొదలైన వాటిలో కీలక పాత్రపోషిస్తుంది.

**20.13.5 ప్రైవేట్‌రంగం రుణాలు :**

అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్‌రీగన్ పాలన ఒత్తిడి మేరకు ADB కార్యకలాపాలలో ప్రైవేట్ రంగానికి రుణాలను అందించే అంశాన్ని ప్రారంభించారు. ADB ప్రైవేట్‌రంగం ఆపరేషన్స్ విభాగం (PSOD) చాలా వేగంగా అభివృద్ధి చెందింది. తద్వారా ADB అతిచిన్న పెట్టుబడి యూనిట్ నుండి అతిపెద్ద స్థాయికి పెరిగింది.

**20.14 ఆసియా అభివృద్ధి బ్యాంక్ - పెట్టుబడులు :**

ADB ప్రధానంగా ఆసియాలోని మధ్య ఆదాయ దేశాలకు వాణిజ్య నిబంధనలపై కఠినమైన రుణాలను మరియు పేదదేశాలకు తక్కువ వడ్డీ రేట్లతో మృదువైన రుణాలను అందిస్తుంది. ADB నూతన విధానం ప్రకారం, రెండు రకాల రుణాలను 2017 జనవరి నుండి ADB సాధారణ మూలధన వనరుల నుండి పొందవచ్చు. ADB యొక్క ప్రైవేట్‌రంగం ఆపరేషన్స్ విభాగం (PSOD) వాణిజ్య రుణాల కంటే విస్తృతమైన రుణాలను అందిస్తుంది. 2017వ సంవత్సరంలో, ADB $ 19.1 బిలియన్ల రుణంగా ఇచ్చింది. అందులో $ 3.2 బిలియన్లు ADB సార్వభౌమత్వం లేని కార్యకలాపాలలో భాగంగా ప్రైవేట్ రంగానికి కేటాయించారు. ముఖ్యంగా ప్రపంచ మూలధన మార్కెట్లలో బాండ్లను జారీ చేయడం ద్వారా ADB తన నిధులను పొందుతుంది. ఇది సభ్య దేశాల సహకారం, రుణ కార్యకలాపాల ద్వారా నిలుపుకున్న ఆదాయాలు మరియు

రుణాల చెల్లింపులపై కూడా ఆదారపడి ఉంటుంది.

**20.15 ADB నిధులు మరియు వనరులు :**

ADB లో పెట్టుబడి భాగస్వామ్య సౌకర్యాలు, ట్రస్ట్‌నిధులు మరియు ఇతర నిధులు ఉంటాయి. ప్రతి సంవత్సరం అనేక బిలియన్లు ADB ద్వారా నిర్వహించబడుతున్నాయి. ADB 5 సంవత్సరాల కాలపరిమితితో ఇండియాన్ రూపాయి లింక్డ్‌బాండ్లను జారీ చేయడం ద్వారా రూ.5 బిలియన్లు లేదా దాదాపు రూ. 500- కోట్లను సేకరించింది. 26-02-2020వ సంవత్సరంలో, ADB రూపాయి లింక్డ్ బాండ్ల నుండి$ 118 బిలియన్లను సమీకరించింది మరియు భారతదేశంలో అంతర్జాతీయ మారకం అభివృద్ధికి మద్దతు ఇస్తుంది, ఎందుకంటే ఇది $ 1 బిలియన్ బాండ్లతో 2021- 30 వ సంవత్సరం వరకు విస్తరించి ఉన్న స్థిరమైన దిగుబడి వక్రతకు దోహదం చేస్తుంది.

**20.16 ADB - విమర్శ :**

ADB యొక్క ప్రారంభ రోజుల నుండి, విమర్శకులు జపాన్ మరియు అమెరికా దేశాల విధానాలు, సిబ్బంది నిర్ణయాలపై విస్తృతమైన ప్రభావాన్ని కలిగి ఉన్నాయని విమర్శించారు.

స్థానిక సమాజాల పట్ల ADB సున్నితత్వంతో ఉన్నదని ఆక్స్‌ఫామ్ ఆస్ట్రేలియా విమర్శించింది. అదే విధంగా ప్రపంచ స్థాయిలో పనిచేస్తున్న పేద మరియు బలహీన వర్గాలకు హానికరమైన ఫలితాలను అందించే ప్రాజెక్టుల ద్వారా మానవ హక్కులను దెబ్బతీస్తున్నాయి.

ADB ఐక్యరాజ్య సమితి వాతవారణ ప్రొగ్రాం నుండి విమర్శలను ఎదుర్కొంది. ముఖ్యంగా వృద్ధిలో 70.0 శాతం కంటే ఎక్కువ మందిని దాటేసింది, వీరిలో అధికంగా ప్రత్యక్షంగా జీవనోపాధి మరియు ఆదాయాల కోసం సహజ వనరులపై ఆధారపడి ఉన్నారని విమర్శించింది.

ADB యొక్కభారీస్థాయి ప్రాజెక్టులు పర్యవేక్షణ లోపం కారణంగా సామాజిర మరియు పర్యావరణ నష్టాన్ని కలిగిస్తున్నాయని విమర్శించారు. ముఖ్యంగా, అత్యంత వివాదాస్పదమైన ADB ప్రాజెక్టులలో థాయిలాండ్ యొక్క మే మోహె బొగ్గు ఆధారిత పవర్ స్టేషన్.

పర్యావరణ మరియు మానవ హక్కుల కార్యకర్తలు ADB యొక్క పర్యావరణ పరిరక్షణ విధానం మరియు పర్యావరణ పరిరక్షణ విధానం, అదే విధంగా స్థానిక ప్రజల కోసం విధానాలు మరియు అసంకల్పిత పునరావాసఫధారణంగా కాగితంపై అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నప్పటికీ, ఆచరణలో తక్కువగా విస్మరించబడుతున్నాయి.

ఆహర సంక్షోభంలో ADB పాత్ర విమర్శించబడినది. ముఖ్యంగా, ADB సంక్షోభానికి దారితీసే హెచ్చరికలను విస్మరించిందని మరియు ఆగ్నేయాసియాలో బియ్యం సరఫరా కొరత లాంటి సమస్యలకు దారితీసే వ్యవసాయంపై నియంత్రణను మరియు ప్రవేటికరణకు ప్రభుత్వాల పై అన్యాయంగా ఒత్తిడి విధించే రుణ పరిస్థితులను సహకరించిందని విమర్శించబడినది.

**20.17 అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) :**

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (IMF) అనునది ప్రపంచ దేశాలకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు ఏర్పాటైన ఒక ఆంతర్జాతీయ ఆర్థిక సంస్థ దీనిని 27-12-1945వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు, ఇది ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ. ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక సహకారం, ప్రపంచ వాణిజ్యవృద్ధి వేగవంతమైన సమ్మిళిత ఆర్థిక వృద్ధి, ప్రపంచ వ్యాప్తంగా పేదరిక నిర్మూలన, సభ్య దేశాల ఆర్థిక సమస్యలను అధికమించడానికి చేయుత, అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలను అడ్డుకోవడం వాటి బారిన పడిన సభ్యదేశాలు వేగంగా కోలుకునేందుకు సహకరించుకోవడం, గత అనుభవాతు పంచుకొని ముందుకు సాగడం లాంచి లక్ష్యాల సాధన కోసం IMF ను ఏర్పాటు చేశారు. ప్రముఖ ఆర్థికవేత్తలు హారీడెక్స్టార్ వైట్, J.M.

కిన్స్‌ల ఆలోచనల ఆధారంగా బ్రెట్టన్‌వుడ్స్ కాన్ఫరెన్స్‌లో దీని ఏర్పాటుకు బీజం పడింది. IMF ప్రధాన కార్యలయం అమెరికా రాజధాని వాషింగ్టన్ DC లో ఉన్నది. ఇందులో భారతదేశంతో సహా 190 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. IMF ప్రధానంగా మూడు విధాల కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఇందులో మొదటిది సభ్యదేశాల మధ్య స్థిరమైన మారకం ఉండేలా చర్యలు చేపడుతుంది. దీని వలన సభ్యదేశాలు తమతమ మారకపు రేట్లను స్థిరంగా ఉంచుకునేందుకు విలుకలుగుతుంది. రెండవ ప్రధాన కార్యక్రమంలో భాగంగా సభ్యదేశాలకు తమతమ బదిలీ చెల్లింపులు సమర్ధవంతగా నిర్వహించుకునేందుకు స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటి ద్వారా ఆర్థిక సంక్షోభాలను నివారించుకోవడం సాధ్యమౌతుంది. అదేవిధంగా ఆర్థిక వృద్ధిని కొనసాగించేందుకు మార్గం సుగమం అవుతుంది. మూడవ ప్రధాన కార్యక్రమంలో భాగం వివిధ దేశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులకు మూలధన పెట్టుబడులను అందిస్తుంది. IMF ఏర్పాటైన నాటి నుండి ప్రస్తుతం వరకు తన సభ్యదేశాలకు 667 బిలియన్ డాలర్ల రుణాలు, గ్రాంట్లు రూపంలో అందించి వాటి ఆర్థిక పురోగతికి సహకరించింది.

స్థూల ఆర్థిక సంక్షోభాల బారినపడిన అన్ని దేశాలకు స్వల్పకాలిక ద్రవ్యరుణాలు, విధాన సంభాషణల ద్వారా సలహాలు ఇవ్వడం మరియు స్థూల ఆర్థిక విధానం, ఆర్థిక మార్కెట్లకు సంబందించి దేశాల సమాచారాన్ని సేకరించడం, స్థూల ఆర్థిక సమస్యలను విశ్లేషించి, స్థిరీకరణ ప్రయత్నాల కోసం రుణాలు ఇచ్చే ప్రధాన అంతర్జాతీయ ఆర్థిక సంస్థగా నిధి ఉండాలి మరియు దీర్ఘకాలిక అభివృద్ధి రుణాల కోసం స్థూల ఆర్థిక విధాన వాతావరణాలపై సలహాలు ఇవ్వాలి.

**20.18 అంతర్జాతీయ ద్రవ్య నిధి పాత్ర :**

అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) 1944వ సంవత్సరంలో బ్రెట్టన్‌వుడ్స్ (అమెరికా)లో జరిగిన ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల ద్రవ్య మరియు ఆర్థిక ప్రతినిధుల మధ్య చర్చల ఫలితంగా స్థాపించబడిన జంట సంస్థలలో ఒకటి. IMF నిధులు, వారి సంబందిత కోటాలను కేటాయించిన సభ్యుల సభ్యత్వాన్ని కలిగి ఉంటుంది. IMF లో 1982వ సంవత్సరం నాటికి 146 దేశాలను, ప్రస్తుతం 190 దేశాలకు సభ్యత్వం కలిగి ఉన్నది. దేశాల మొత్తం సభ్యత్వ మూలధనం \$ 60 బిలియన్లుగా ఉన్నది. కోటాలో 25.0 శాతం లేదా సభ్యదేశం యొక్క అధికారిక బంగారం హోల్డింగ్‌లో 10.0 శాతం పది తక్కువైతే అది బంగారంలో చెల్లించబడుతుంది. మిగిలిన కోటా సభ్యుని జాతీయ కరెన్సీ ప్రకారం చెల్లించాలి. ప్రస్తుతం బంగారం చెల్లింపు అవసరం లేకుండా చేయబడినది. IMF ప్రకారం ప్రతి సభ్యదేశం ఏదైనా 12 నెలల కాలవ్యవధిలో తన కోటాలో నాలుగోవంతుకు మించకుండా విదేశి నగదును కోనుగోలు చేయవచ్చును. సభ్యదేశం విదేశి నగదు మొత్తం హోల్డింగ్ దాని కోటాలో 200.0 శాతానికి మించకుడదు, అనగా IMF యొక్క స్వల్పకాలీక సహాయం కోసం గరిష్ట పరిమితి దేశం యొక్క కోటాతో పాటు దాని బంగారం సహాకారంతో సమానంగా ఉంటుంది. 02-01-1970వ సంవత్సరం నుండి ప్రత్యేక డ్రాయింగ్ రైట్స్ (SDR'S) వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. SDR లు బంగారం మరియు రిజర్వ్ కరెన్సీలు అనగా పౌండ్ మరియు డాలర్‌లకు అనుబంధంగా రూపొందించబడినాయి, SDR లు పూర్తిగా నూతన రూపమైన కాగితపు ద్రవ్యాన్ని సూచిస్తాయి, ఇవి బంగారం లేదా డాలర్‌లాగా పనిచేస్తాయి, అందువలన SDR ను కాగితపు బంగారం (Paper Gold) అని అంటారు.

**20.19. IMF యొక్క విధులు :**

IMF యొక్క ప్రాధానమైన విధులను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి

**20.19.1 మారకం రేటును నియంత్రించడం :**

IMF నిధిలో చేరిన ప్రతి సభ్యదేశం తన నగదు యొక్క సమాన విలువను బంగారం లేదా డాలర్ల పరంగా ప్రకటించాలి. ఈ విధంగా సమానత్వాన్ని కొనసాగించడం ముఖ్య అవసరం. అయితే IMF అనుమతి లేకుండా 10.0 శాతం వరకు మార్చవచ్చును. అదే విధంగా 10.0 శాతం తదుపరి మార్పుల కోసం IMF ను సంప్రదించవలసి ఉంటుంది, దీనిని కేవలం 72 గంటలలోపు ప్రతిపాదిత మార్పుకు అంగీకారం లేదా తిరస్కరణను ఇవ్వవలసి ఉంటుంది. 20.0 శాతానికి

మించిన మార్పులు IMF యొక్క సమ్మతితో మాత్రమే అమలు చేయబడతాయి. అదే విధంగా చెల్లింపుల శేషంలో ప్రాథమిక అసమతౌల్యతను సరిచేయడానికి మాత్రమే. సమతౌల్యాన్ని పునరుద్ధరించడానికి సభ్యదేశాల అంతర్గాత విధానాలు IMF చే జోక్యం చేసుకోబడవు.

**20.19.2 చెల్లింపుల లోటును తీర్చడానికి సహాయం** :

ఒక దేశం యొక్క కరెంట్ ఖాతాలో చెల్లింపుల శేషంలో లోటుతో బాధపడుతున్నప్పుడు, అది తన సొంత నగదుకు బదులుగా దాని లోటును చెల్లించాల్సిన నగదును IMF నుండి పొందవచ్చును. అయితే ఆ విధంగా పొందగలిగే నగదు మొత్తం పై పరిమితి ఉంటుంది.

**20.19.3 కొరత నగదులను రేషనింగ్ చేయడం** :

సభ్య దేశాలు మరియు IMF ద్వారా అధిక డిమాండ్ ఉన్న నగదును వాటి కోసం అన్ని డిమాండ్లను తీర్చలేవు, అవి కొరత నగదుగా ప్రకటించబడతాయి. ఆ విధంగా అవి అవసరమైన దేశాలలో IMF ద్వారా రేషనింగ్ చేయబడతాయి. అలాంటి కొరత నగదుల సరఫరాను రుణం తీసుకోవడం ద్వారా లేదా బంగారం లేదా బంగారం పై కొనుగోలు చేయడం ద్వారా కూడా పెంచవచ్చు. ఈ విధమైన కొరత నగదుల మార్పిడి పై పరిమితులను విధించేందుకు సభ్య దేశాలు అనుమతించబడతాయి.

**20.19.4 మార్పిడి పరిమితుల తొలగింపు** :

ప్రస్తుత లావాదేవిలపై సభ్య దేశాలు మారకపు పరిమితులను విధించకుండా IMF చూడాలి. యుద్ధం తరువాత ఉన్న అసాధారణ పరిస్థితుల దృష్ట్యా, పరివర్తన కాలాన్ని 3 సంవత్సరాలకు పైగా పొడిగించడానికి అనుమతించింది, ఆ సమయంలో సభ్య దేశాలకు అలాంటి పరిమితులను పొందగలవు. ఆ విధంగా చాలా సభ్య దేశాలు తమ పరిమితులను సడలించాయి. అయితే సమీప భవిష్యత్తులో వాటిని పూర్తిగా తొలగించే అవకాశం లేదు.

**20.20 IMF ద్వారా రుణం పొందే మార్గాలు** :

IMF ద్వారా సభ్యదేశాలకు అనేక విభిన్న కార్యక్రమాల ద్వారా సహాయం చేస్తుంది. వాటిని ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి.

**20.20.1 స్టాండ్ - బై- ఏర్పాట్లు** :

IMF ద్వారా రుణాలు ఇవ్వడానికి అత్యంత విస్తృతంగా ఉపయోగించే మార్గం స్టాండ్-బై- ఏర్పాట్లు. ఈ విధానం ద్వారా సభ్య దేశం కోటలో 100.0 శాతానికి సమానమైన నగదు ట్రాంచ్ దానికి రుణం ఇవ్వడానికి అందుబాటులో ఉంటుంది. సభ్య దేశం తన చెల్లింపుల శేషం యొక్క ఇబ్బందులను తీర్చడానికి ఈ నగదు ట్రాంచ్ నుండి రుణం తీసుకోవచ్చు. వనరులను విడుదల చేయడానికి ముందు ప్రభుత్వ వ్యయం మరియు ద్రవ్య సరఫరా లక్ష్యాలకు సంబంధించి నిర్దిష్ట నిబంధనలను నెరవేర్చాలి. ముఖ్యంగా అధిక నగదు ట్రాంచ్‌లలో. స్టాండ్-బై ఏర్పాట్ల ద్వారా రుణం తీసుకునే దేశప్రభుత్వం చెల్లింపుల అసమతౌల్యతను సరిచేయడానికి చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నారు. సాధారణంగా స్టాండ్-బై ఏర్పాట్లు 12-18 నెలల కాల వ్యవధిలో ఉంటాయి. ప్రతి ఒక్క సభ్యదేశం నుండి ద్రవ్యాన్ని స్వీకరించిన 3- 5 సంవత్సరాలలోపు ఈ స్టాండ్ - బై ఏర్పాటు నుండి రుణాల చెల్లింపులు జరుగుతాయి.

**20.20.2 పొడిగించిన నిధి సదుపాయం** :

స్టాండ్-బై ఏర్పాట్లు (12-18 నెలలు) కంటే ఎక్కువ కాలం (3 సంవత్సరాల వరకు) అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయం చేయడానికి 1974వ సంవత్సరంలో విస్తరించిన నిధి సౌకర్యం సృష్టించబడింది. ఇంకా ఈ సదుపాయంలో అభివృద్ధి చేందుతున్న దేశాలు తమ కోటాకంటే ఎక్కువ రుణం తీసుకోవచ్చు. ఈ సదుపాయం క్రింద తీసుకున్న రుణాలను 4-10 సంవత్సరాల కాలవ్యవధిలో తిరిగి చెల్లించవచ్చు. పొడిగించిన నిధి సదుపాయం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలు

దీర్ఘకాలిక చెల్లింపుల శేషం కోసం రుణం తీసుకోవచ్చు. కాబట్టి ఈ పథకం ద్వారా రుణం పొందే సదుపాయాన్నిపొందేందుకు కఠినమైన షరతులను నెరవేర్చాలి. ఈ పథకం ద్వారా రుణం తీసుకునే దేశం ప్రతి సంవత్సరం దాని చెల్లింపు శేషం సమస్యలను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలు మరియు విధానాల యొక్క వివరణాత్మక ప్రకటనను అందించాలి. రుణం తీసుకునే దేశం తీసుకోవలసిన నిర్దిష్ట చర్యలకు సంబంధించి షరతులతో కూడిన సదుపాయం చెల్లింపుల శేషంను వీక్షించడంలో ముఖ్యమైన మరియు మార్పును సూచిస్తుంది.

**20.20.3 పేదరికం తగ్గింపు మరియు వృద్ధి సౌకర్యం :**

పేదరికం తగ్గించడానికి తక్కువ ఆదాయ లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సహాయం అందించడానికి 1999వ సంవత్సరంలో దీనిని ఏర్పాటు చేశారు. దీనికి ముందు, IMF పేద అభివృద్ధి చేందుతున్న దేశాలకు ఎన్‌హాన్స్‌డ్ స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ ఫెసిలిటి (ESAF) అనే కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయం చేస్తుంది. తద్వారా వారు నిర్మాణాత్మక సర్దుబాటు సంస్కరణలను చేపడుతుంది. 1999వ సంవత్సరంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికం తగ్గింపుపై ఎక్కువ దృష్టి పెట్టాలని భావించారు.

IMF 1999వ సంవత్సరంలో మెరుగైన నిర్మాణ సర్దుబాటు సౌకర్యం పేదరికం తగ్గింపు మరియు వృద్ధి సౌకర్యం ద్వారా భర్తీ చేయబడుతుంది. ప్రపంచ బ్యాంక్ మరియు నిపుణుల సహకారంతో పేదదేశం తయారుచేసిన పేదరికం తగ్గింపు వ్యూహ పత్రం ఆధారంగా IMF ద్వారా ఈ కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయం అందించబడుతుంది. దీని ద్వారా ఇచ్చే రుణాలపై వడ్డీ సంవత్సరానికి 0.5 శాతం మాత్రమే ఉంటుంది. అంతేకాకుండా, రుణం తీసుకున్న దేశం ఈ కార్యక్రమం ద్వారా తీసుకున్న రుణాలను 10 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

**20.20.4 సప్లిమెంటల్ రిజర్వ్ ఫెసిలిటి (SRF) :**

తూర్పు ఆసియా మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థిక సంక్షోభానికి ప్రతిస్పందనగా దీనిని 1997వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. ఈ సదుపాయం ద్వారా తమ నగదుల పై మార్కెట్ యొక్క విశ్వాసం అకస్మాత్తుగా కోల్పోవడం వలన ఉత్పన్నమయ్యే అసాధారణమైన చెల్లింపు శేషం సమస్యలను ఎదుర్కొంటున్న సభ్య దేశాలకు IMF ఆర్థిక సహాయం అందిస్తుంది. SRF ద్వారా సహాయం సాధారణ కోటా పరిమితులకు లోబడి ఉండదు, బదులుగా ఆ దేశం యొక్క అవసరాలు, రుణాన్ని తిరిగి చెల్లించే సామర్థ్యం మరియు విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి అనుసరించే విధానాలపై ఆధారపడి ఉంటుంది. SRF ఈ విధానంలో రుణం తీసుకున్న 2.5 సంవత్సరాల కాల వ్యవధిలో తిరిగి చెల్లించాలి.

**20.20.5 కంటింజెంట్ నగదు వరుస (CCL) :**

కంటింజెంట్ నగదు వరుస (CCL) సదుపాయం 1999వ సంవత్సరంలో ప్రారంభమైనది. ఈ విధానంలో దేశాలు ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి, ఇవి చెల్లింపు శేషం ఖాతాలో మూలధన ప్రవాహానికి బాగా కారణమౌతాయి. మూలధన ఖాతాలో రాబోయే సంక్షోభాలను అధికమించడానికి ఒక దేశానికి సహాయం అందించడానికి ఇది ముందు జాగ్రత్త చర్య. వాస్తవానికి సంక్షోభాలు సంభవించినప్పుడు మాత్రమే ఈ సౌకర్యం ద్వారా ఆర్థిక సహాయం అందించబడుతుందని గమనించవచ్చు. ఈ విధానంలో తీసుకున్న రుణానికి తిరిగి చెల్లించే కాల వ్యవధి కూడా 2.5 సంవత్సరాలు ఉంటుంది.

**20.20.6 ప్రత్యేక చమురు సౌకర్యం :**

1973వ సంవత్సరం నాటి అరబ్ చమురు ఉత్పత్తి దేశాలకు తాకిన చమురు సంక్షోభం అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు అత్యంత తీవ్రమైన చెల్లింపుల శేషం సమస్యను సృష్టించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం తాలా తీవ్రంగా దెబ్బతిన్నది. సభ్యదేశాలకు సహాయం చేయడానికి IMF ఒక ప్రత్యేక నిధిని ప్రారంభించింది. దీని ద్వారా తీవ్రమైన ఇబ్బందులలో ఉన్న సభ్యదేశాలకు సహాయం అందించబడుతుంది. దీనినే ప్రత్యేక చమురు సౌకర్యం అంటారు.

**20.21 IMF పాత్ర పై విమర్శ :**

చెల్లింపుల శేషం సమస్యను అధికమించడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సహాయం అందించడంలో మరియు ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడానికి నిర్మాణాత్మక సర్దుబాటును చేపట్టడంలోIMF పాత్ర తీవ్రంగా విమర్శించబడినది. అంతే కాకుండా, 1990వ దశకం చివరలో తూర్పు ఆసియా దేశాలలో ఆర్థిక సంక్షోభాన్ని IMF వ్యవహరించిన తీరుకూడా తీవ్ర విమర్శకు గురైనది.

IMF ద్వారా నిర్మాణాత్మక సర్దుబాటు విధానాలలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో స్వేచ్ఛా మార్కెట్ అధిపత్యం ద్వారా మార్గనిర్దేశం చేయబడినది. ఆర్థికశాస్త్రంలో నోబుల్‌గ్రహిత జోసఫ్ స్టిగ్లిట్జ్ ప్రకారం, ప్రారంభమైనప్పటి నుండి చాలా సంవత్సరాలుగా గణనీయంగా మారిపోయింది. మార్కెట్లు తరచుగా నష్టలతో పనిచేస్తాయనే నమ్మకంతో స్థాపించబడినప్పటికి ఇది ప్రస్తుతం సైద్ధాంతిక ఉత్సాహంతో మార్కెట్ ఆధిపత్యాన్ని మార్చింది. ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుచుటకు వ్యయాలను పెంచడం, పన్నులను తగ్గించడం, వడ్డీరేట్లను తగ్గించడంలాంటి మరింత విస్తరణ ఆర్థిక విధానాలను కలిగి ఉండటానికి దేశాలపై అంతర్జాతీయ ఒత్తిడి అవసరం అనే నమ్మకంతో స్థాపించబడినIMF, నేడు లోటులను తగ్గించడం లాంటి విధానాలలో దేశాలు నిమగ్నమైతే మాత్రమే నిధులను అందిస్తుంది.

అదే విధానం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువ భాగం ఒకే విధమైన ద్రవ్యరాశిగా ఉన్నందున మరియు అదేవిధంగా సక్రమంగా పరిగణించబడేలా వర్తింపజేయబడుతుంది. జోసెఫ్‌స్టిగ్లిట్జ్ -7 దేశాల అవసరాలను తీర్చడం కోసం IMF యొక్క పనితీరును తీవ్రంగా విమర్శించారు. అదే విధంగా IMF ఏర్పాటైనా ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో విఫలమైనది.

జోసేఫ్. స్టిగ్లిట్జ్ ప్రకారం ఒక సగం దేశం స్థాపించబడిన తరువాత, IMF దాని మిషన్‌లో విఫలమైనదని స్పష్టమైనది. ముఖ్యంగా ఆర్థిక మాంద్యం ఎదుర్కొంటున్న దేశాలకు నిధులను అందించడంతో పాటు, గత 25 సంవత్సరాలలో IMF యొక్క ప్రయత్నాలు చేసినప్పటికి, ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభం చాలా ప్రయత్నాలు చేసినప్పటికి, ప్రపంచవ్యాప్తంగా సంక్షోభం చాలా తరచుగా జరుగుతూనే ఉన్నది.

కొన్ని షరతులకు లోబడి పేద అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సహాయం అందించే IMF విధానం తీవ్ర విమర్శలకు దారితీసింది.

**20.22 విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIT) :**

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (Foreign Instituional Inverstors) ఒక విదేశీ పెట్టుబడిరారుడు దేశంలో పెట్టుబడి పెట్టడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి, అత్యంత ప్రత్యక్ష పద్ధతి, వాస్తవానికి, విదేశి ప్రత్యక్ష పెట్టుబడి అయితే, ఆర్థిక వ్యవస్థలో ప్రవేశించడానికి విదేశి సంస్థాగత పెట్టుబడిదారుల లాంటి ఇతర మార్గాలు ఉంటాయి.

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIT) పెట్టుబడి నిధి ఒక విదేశీ దేశంలో రిజిష్టర్ చేయబడినది, అనగా అది పెట్టుబడి పెట్టే దేశంలో కాదు. అలాంటి సంస్థాగత పెట్టుబడిదారులు ఎక్కువగా హెడ్జ్‌ఫండ్స్, మూచ్యువల్ ఫండ్స్, పెన్షన్ ఫండ్స్, జీవిత బీమా బాండ్స్, అధిక విలువ గల డిబెంచర్లు మరియు పెట్టుబడి బ్యాంకులు మొదలైన వాటిని కలిగి ఉంటారు.

FIT అనే పదాన్ని భారతదేశ ఆర్థిక మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే విదేశీయుల కోసం ఉపయోగిస్తారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో FIT పెద్ద పాత్ర పోషిస్తాయి. ఈ విధానంలో విదేశీయుల పెట్టుబడి పెట్టే నిధుల మొత్తం చాలా గణనీయమైనది. కాబట్టి అలాంటి FIT షేర్లు మరియు సెక్యూరిటీలను కొనుగోలు చేసినప్పుడు మార్కెట్ బుల్లిష్‌గా ఉంటుంది మరియు పైకిట్రేండ్ అవుతుంది. వారు మార్కెట్ల నుండి తమ నిధులను ఉపసంహరించుకున్నప్పుడు కూడా వ్యతిరేకం జరగవచ్చు. కాబట్టి వారు మార్కెట్‌పై గణనీయమైన అధిపత్యాన్ని కలిగి ఉంటారు.

**20.23 విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ప్రయోజనాలు :**

విదేశి సంస్థాగత పెట్టుబడిరాదు ప్రయోజనాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి

- FIT లు దేశంలోకి మూలధన ప్రవాహాన్ని పెంచుతాయి.
- FIT పెట్టుబడిదారులు సాధారణంగా రుణం కంటే ఈ క్విట్‌ని ఇష్టపడతారు.
- పెట్టుబడి పెట్టే కంపెనీల మూలధన నిర్మాణాలను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది.
- ఆర్థిక మార్కెట్లలో పోటి పై FITలు సానుకూల ప్రభావం చూపుతాయి.
- మూలధన మార్కెట్ల ఆర్థిక ఆవిష్కరణలకు సహాయం చేస్తుంది.
- FIT లు వృత్తిపరంగా ఆస్తి నిర్వాహకులు మరియు విశ్లేషకులచే నిర్వహించబడతాయి. FIT లు సాధారణంగా దేశంలోని మూలధన మార్కెట్లను మెరుగుపరుస్తాయి.

**20.24 విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల ప్రతికూలతలు :**

విదేశి సంస్థాగత పెట్టుబడిదారుల ప్రతికూలతలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి.

- స్థానిక నగదు (రూపాయి)కి డిమాండ్ పెరుగుతుంది. ఇది ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది.
- ఈ FIT లు వారు పెట్టుబడి పెట్టే పెద్ద కంపెనీల అదృష్టాన్ని నడిపిస్తాయి. కానీ వారి సెక్యూరితీల కొనుగోలు మరియు అమ్మకం స్టాక్ మార్కెట్ పై భారీ ప్రభావాన్ని చూపుతుంది. చిన్న చిన్న కంపెనిలను రైడ్ కోసం తీసుకువెళతారు.
- కొన్ని పర్యాయాలు ఈ FIT లు స్వల్పకాలిక రాబడిని మాత్రమే కోరుకుంటాయి. వారు తమ పెట్టుబడులను ఉపసంహరించుకున్నప్పుడు బ్యాంకులు నిధుల కొరతను ఎదురొంటాయి.

**20.25 విదేశీ ప్రతక్ష్య పెట్టుబడి (FDI) :**

1991వ సంవత్సరం ముందు, ప్రభుత్వం లైసెన్స్‌లు, కోటాలు మరియు అనుమతుల రూపంలో అనేక రకాల నియంత్రణలను విధించింది. ఈ నియంత్రణల ఫలితంగా అనేక లోపాలు బయట్టపడ్డాయని గ్రహించారు. అవినీతి, అనవసం జాప్యాలు మరియు అసమర్థతలాంటివి పెరిగాయి. అందువలన గుత్తాధిపత్యం మార్కెట్ నుండి పోటి మార్కెట్‌కు మారడం చాలా ముఖ్యమైనది. సరళీకరణ, ప్రైవేటికరణ మరియు ప్రపంచీకరణతో కూడిన నూతన ఆర్థిక విధానం- 1991, భారత ఆర్థిక వ్యవస్థలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI)ని ఆకర్షించింది. మార్కెట్ శక్తుల యొక్క ఈ స్వేచ్ఛ ఫలితంగా బహుమితేయ వృద్ధికి దారి తీసింది మరియు దేశ ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన ప్రాత పోషించింది.

విదేశీవ్యక్తి లేదా కంపెనీ విదేశాలలో ఉన్న దేశాలలో పెట్టుబడి పెట్టడాన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI) అంటారు. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా విదేశీమారకం నియంత్రణ చట్టం (FEMA) 2000ల సంవత్సరం నుండి పర్యవేక్షిస్తుంది. ఇది భారతదేశ విదేశీ ప్రతక్ష్య పెట్టుబడి విధానాన్ని నియంత్రిస్తుంది. విదేశీ ప్రతక్ష్య పెట్టుబడులు (FDI) దేశ ఆర్థికాభివృద్ధికి కీలకం విదేశీ నగదు ప్రవేశం భారతదేశం తన మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుటకు, ఉత్పాదకతను పెంచుటకు మరియు ఉపాధిని పెంచడానిరి అనుమతిస్తుంది. FDI అనునది అధునాతన సాంకేంతిక పరిజ్ఞానాన్ని పొందేందుకు మరియు విదేశీ మారక నిల్వలను సమీకరించడానికి ఒక వాహనంగా కూడా పనిచేస్తుంది. అంతేకాకుండా, దేశంలోని విదేశీమారక నిల్వలు విదేశీ మారకపు రేట్లు స్థిరంగా ఉంచడానికి ఏదైనా అననుకూల కదలికను పరిమితం చేయడానికి వీలు కల్పిస్తాయి. ఫలితంగా, ఇది భారతదేశ ఆర్థిక అభివృద్ధికి మరింత అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టిస్తుంది.

**20.26 భారతదేశంలో విదేశీ ప్రతక్ష్య పెట్టుబడుల చరిత్ర :**

FDI యొక్క చరిత్రను వెతికితే మనం స్వాతంత్ర్యానికి పూర్వం ఈస్టిండియా కంపెనీ వచ్చిన కాలానికి వెళ్లాలి. స్వాతంత్ర్యం తరువాత, విధాన నిర్ణేతలు విదేశీ పెట్టుబడి మరియు MNC కార్యకలాపాలకు సంబంధించిన ఆందోళనలపై శ్రద్ధ చూపడం ప్రారంభించారు. FDI వ్యూహం జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవడానికి రూపొందించబడినది మరియు ఇది అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందేందుకు మరియు విదేశీ మారక ద్రవ్య వనరులను సమీకరించడానికి FDI ని ఉపయోగించాలని భావిస్తుంది. FDI విధానం కాలానుగుణంగా మరియు ఆర్థిక రాజకీయ పాలనల ప్రకారం మారుతూ వచ్చింది.

**20.27 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రాధాన్యత :**

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రాధాన్యతను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి.

**20.27.1 ఉపాధి కల్పనలో వృద్ధి :**

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు మరింత గణనీయమైన సంఖ్యలో FDI లను ఆకర్షించాలనుకునే ప్రధాన కారణం ఏమిటంటే, ఇది దేశంలో ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది, తద్వారా యువతలో ఉపాధిరంగం విస్తరణను సృష్టించడం మరియు వారిని నైపుణ్యం పెంచుటలో సహాయపడుతుంది.

**20.27.2 ఎగుమతుల పెరుగుదల :**

విదేశీ సంస్థలు, విస్తృతమైన ప్రపంచ వ్యాప్త మార్కెటింగ్ నెట్‌వర్క్ మరియు ప్రపంచ వ్యాప్తంగా దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో సహాయపడే మార్కెటింగ్ డేటాను కలిగి ఉన్నాయి. ఫలితంగా,FDI ఆయా దేశాల యొక్క ఎగుమతుల పనితీరును పెంచే ఎగుమతి ఆధారిత కార్యక్రమాలను ప్రోత్సాహిస్తుంది.

**20.27.3 వివిధ రంగాల పురోగతి :**

వివిధ రంగాలలో పురోగతి అభివృద్ధి కోసం, ఒక దేశానికి ఆధునాతన సాంకేతికత మరియు దానిని సక్రమంగా ఉపయోగించుకునేంత నైపుణ్యం ఉన్న వ్యక్తులు అవసరం. దేశంలో అధునాతన మరియు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడంన మరియు దానిని సమర్ధవంతంగా ఉపయోగించుకునేలా ప్రజలకు నైపుణ్యాలను నేర్పించడం ద్వారా FDI ఈ అంతరాన్ని తగ్గించినది

**20.27.4 పోటి మార్కెట్ :**

దేశీయ మార్కెట్‌లో ప్రవేశించడానికి అంతర్జాతీయ సంస్థలను ప్రోత్సహించడానికి మరియు దేశీయ గుత్తాధిపత్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. స్థిరమైన వ్యాపార వాతావరణం తమ ఉత్పత్తులను మరియు ప్రక్రియలను క్రమం తప్పకుండా అభివృద్ధి చేయడానికి అనుమతిస్తుంది, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులు మరింత సరసమైన ధరలతో ఎంచుకోవడానికి మరింత సమగ్రమైన వస్తువులను కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు.

**20.29 FDI భారతదేశానికి ఏ విధమైన ప్రయోజనం చేకూర్చింది? :**

గతాన్ని పరిశీలించినట్లయితే, విజయవంతమైన విషయంగా నిరూపించబడినది. కోవిడ్ మహమ్మారి సమయంలో, 2020 - 21 సంవత్సరంతో పోల్చినట్లయితే 19.0 శాతం వృద్ధి సాధించింది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ జారీచేసిన తాజా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) డేటా ప్రకారం, భారతదేశం 2021-21 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో $ 81.72 బిలియన్ల FDI లను పొందినది. ఇది 2019 -20 ఆర్థిక సంవత్సరంలో $ 74.39 బిలియన్ల నుండి పెరిగింది.

FDI ని ప్రోతోహించడానికి భారతదేశంలో ప్రభుత్వం బీమారంగంలో FDI లను 49.0 శాతం నుండి 74.0 శాతం వరకు పెంచడానికి 2021వ సంవత్సరంలో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వరంగ యూనిట్లతో సహా మొత్తం 44 భారతీయ సంస్థలతో కలిపి రక్షణ వస్తువుల ఉమ్మడి తయారీకి FDI అనుమతులు పొందాయని రక్షణ శాఖ 2021లో ప్రకటించింది. 2025 సంవత్సరం నాటికి, భారతదేశ US $ 120 - 160 బిలియన్ల FDI లను పొందే అవకాశం ఉన్నది. గత

దశాబ్దం నుండి దేశ స్థూలజాతియోత్పత్తి (GDP) 6.8 శాతం పెరిగినది, FDI 1.8 శాతం వరకు పెరిగినది.

**20.29 ముగింపు :**

ఈ విధంగా ప్రపంచ బ్యాంకు ఎన్నో విమర్శలను ఎదుర్కొన్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలను ఆదుకొనుటలో ముందున్నది. ముఖ్యంగా ప్రపంచ బ్యాంకు తన పాండమిక్ ఆర్థిక అత్యవసర సౌకర్యాన్ని నెమ్మదిగా స్పందించినందుకు విమర్శించబడినది. ఇది మహమ్మరి వ్యాప్తిని నిర్వహించడానికి ద్రవ్యాన్ని అందించడానికి సృష్టించబడినది. ప్రైవేట్ పెట్టుబడి దారుల నుండి వక్రయించే బాండ్ల ద్వారా పెట్టుబడి చేయబడిన ఈ నిబంధనలు, వ్యాప్తిని ముందుగా గుర్తించిన తరువాత మార్చి 2020లో 12 వారాల వరకు ఈ నిధి నుండి డబ్బులు విడుదల చేయకుండా నిరోదించబడుతుంది. ఆ విధంగా జనవరి 2020వ సంవత్సరంలో విడుదల చేయబోయే నిధుల కోసం కోవిడ్-19 మహమ్మరి అన్ని ఇతర అవసరాలను ప్రపంచవ్యాప్తంగా తీర్చింది.

ADB బ్యాంక్‌లో నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ దాదాపు ప్రపంచబ్యాంకులో జరిగినట్లు ఉంటుంది. సభ్యత్వం ఉన్న ప్రతి దేశానికి తన ప్రాతినిధ్యానిరి తగినట్లుగా ఒట్లు ఉంటాయి. ప్రస్తుతం జపాన్‌కు అత్యధిక సంఖ్యలో షేర్లు ఉన్నాయి. మరియు 15.5 శాతం వాటా ఉన్నది. ADB ప్రధానంగా ప్రపంచబ్యాంక్ నిర్దేశించుకున్న నిలకడైన అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా తోడ్పాటు అందిస్తుంది. ముఖ్యంగా, విద్య, ఆరోగ్యం, రవాణా, ఇంధనం, ఆర్థిక రంగం మరియ వాతావరణ మార్పులు లాంటి అంశాలపై పనిచేస్తుంది. సభ్య దేశాలలో విద్య, ఆరోగ్యంలాంటి రంగాలలోని ప్రాజేక్టుకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు మరోవైపు మూలధన మార్కెట్ వ్యాపారపరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు సహకారం అందించడం ద్వారా సమ్మిళితమైన, నిలకడైన ఆర్థికవృద్ధి సాధనకు ఊతమివ్వడం పై FDI దృష్టి పెడుతుంది. దీనితో పాటు సాంకేతిక పరిజ్ఞానం, ప్రాంతీయ సహాకారం మరియు ప్రభుత్వ ప్రవేట్ భాగస్వామ్యాలు (PPP)లాంటి ప్రత్యేక అంశాలపై ADB దృష్టి పెడుతుంది.

**20.30. మాదిరి పరీక్షా ప్రశ్నలు :**

1. వ్యాసరూప ప్రశ్నలు

1. ప్రపంచ బ్యాంకు అనగానేమి ? వివరించండి ?
2. ప్రపంచ బ్యాంకు ప్రమేయాలను, లక్ష్యాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
3. ప్రపంచ బ్యాంకు గురించి విమర్శనాత్మకంగా వివరించండి ?
4. ప్రపంచ బ్యాంకు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలను ఏ విధంగా సరియైనదో వివరించండి ?
5. ఆసియాన్ అభివృద్ధి బ్యాంక్ గురించి వివరించండి?
6. అంతర్జాతీయ ద్రవ్యనిధి పాత్రను వివరించండి?
7. అంతర్జాతీయ ద్రవ్యనిధి రుణంపొందే మార్గాలను వివరించండి?
8. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల గురించి వివరించండి?
9. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అనగానేమి?

**డా॥ షేక్ అమీర్**